శ్రీ [illegible]

భక్తిరస

శతకసంపుటము

౨.

[illegible]

[illegible]

1972

చెన్నపురి

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు వారిచే

ప్రకటితము.

1926.

PRINTED AT
THE 'VAVILLA' PRESS,
MADRAS.—1[illegible]

ప్రకాశకుల విజ్ఞప్తి.

సహృదయులారా!

ఆంధ్రవాఙ్మయమున వేనవేలగున్న శతకము లను విషయములనుబట్టి విభాగములుగా నొనరించి సంపుటములుగ బ్రచురింపవలెనని యుద్దేశించి ములను ముద్రాక్షరశాలల వారికిని కొన్ని ప్ర తులు పంపవలసియుండి పిమ్మట నదియేమి. శ్రీనగర గురుజాడ అప్పారావుగారివల్ల సహాయమున్న మును పిని శ్రీవిజయనగర సంస్థానాధిపతులగు మహారాజ శ్రీరాజా శ్రీపూసపాటి విజయరామగజపతి నవీనరాజ సన్నిధిమహారాజ బహద్దరువారు శతక ములవ్యయము భరించి శతకసంపుటముల ప్రచుర ణమునకు తోడ్పడుదురని వాగ్దానమొనరించి మమ్ము సర్వవిధముల ప్రోత్సహించి మాయుద్యమ మును సాఫల్యము గాంచెను.

కాని, శతకకవులచరిత్రము వ్రాయుచు శ్రీవం గూరు సుబ్బారావుగారు మాయొద్దనుండి శతకప్ర తులు తీసికొని తిరుగ నొసంగక యున్నందున వ్యయము లడిగినను ఇదిగో అదిగో యని మాయిరువురపొత్తు టచే సంకల్పించిన శతకసంపుటప్రచురణమునకు శ్రీవిజయనగర మహారాజావారి తోడ్పాటుపొం దుటకు అంతరాయము కలిగినది. వ్యయప్రయాస ములకు లోనై వ్రాయించినప్రతులు గాని మరి

ముగిసినను తిరుగ నొసంగకపోవుటచేగాక వంగూరు సుబ్బారావుగారు కీర్తిశేషులగుటకుఁ గూడ విచారించి మరల మొదలెత్తి చిరకాలముక్రిందట సంకల్పించిన శతకసంపుటప్రకటన మిప్పటికి సాగించితిమి. క్రమముగ వేలువేలుసంపుటములుగ భక్తి, శృంగార, నీతి, మతవిషయశతకములతో నింకఁ గొన్ని సంపుటములను బ్రచురింపనున్న మాయుద్యమమున కాంధ్రమహాజనులతోడ్పాటవసరము.

మొదటి సంపుటమున ముద్రితాముద్రితశతకములు 20 సమకూర్చితిమి. ఈ రెండవసంపుటమున 20 సమకూర్చినారము. ఇందలి యముద్రితశతకములన్నియుఁ బ్రచురణార్థము మాకొసంగుటయేగాక శతకములనన్నింటిని సంస్కరించి విపులములగు పీఠికలు వ్రాసి శ్రీ శేషాద్రిరమణకవులు, శతావధానులు తోడ్పడుటచే నిప్పటి కీసర్వాంగ సుందరమగు భక్తిరసశతక మొదటిసంపుటము ప్రచురింపఁ గలిగితిమి.

ఆంధ్రమహాజనుల యాదరణప్రోత్సాహములఁ బట్టి కడమసంపుటములనుగూడఁ ద్వరలోఁ బ్రచురించుటకుఁ బ్రయత్నింప నున్నారము.

తండయార్పేట,
చెన్నపురి.
1-8-1926.

ఇట్లు,
వావిళ్ల. రామస్వామి శాస్త్రులు
అండ్ సన్స్.

విషయసూచిక.

విషయసూచిక

భక్తిరసశతకములు

రెండవ సంపుటము.

[illegible]

పీఠిక.

ఈ సూర్యనారాయణశతకమును వరాహవేంకట నృసింహకవి రచించెను. ఇతఁడు భారద్వాజ గోత్రుఁడు, బ్రాహ్మణుఁడు. జగన్నాయకశతకము రచించిన వరాహగిరి కొండరాజు నితఁడు నేకగోత్రులే గాని యిరువురును తమ పూర్వులను చెప్పికొనక పోవుటచే నిందెవరు పూర్వులో యిర్వురకుఁ గల సంబంధమెట్టిదో తెలియఁగ వీలు కాలేదు.

"శ్రితసంపత్సురవల్లియా నరసవెల్లిగ" అను పద్యములవలనఁ గవి నరసవెల్లిలోని సూర్యనారాయణస్వామినిగూర్చి యీశతకము రచించెనని యూహింపనగును గాని నరసవెల్లి యెచట నున్నదో కవి సంబంధు లెవరేని యటఁ గలరేమో తెలియవచ్చుట లేదు. తత్రత్యులీ విషయమును ప్రయత్నించి కవి జీవితము ప్రచురించుట యవసరము.

ఈ సూర్యనారాయణశతకము భావజటిలముగ సాంస్కృతిక సమాసబంధురముగ నున్నది. కొన్ని చోట్ల పద్యమునంతటి నాక్రమించికొనిన సమాసములు గలవు. భావములు స్వతంత్రములై రమణీయములై యున్నవి. సూర్యభగవానుని తేజోవిభ

వములు, ప్రభావములు, శక్తిసామర్థ్యములు పురాణకథలు ఒక్కొక్కపద్యమున నొక్కొక్క రీతిగాఁ గవి వర్ణించి తనకవితానైపుణ్యము సాటియున్నాఁడు. ఇందలి పద్యములు స్వతంత్రము లనియుఁ బ్రాతస్స్మరణీయములనియుఁ దలంచుచున్నారము.

ప్రశస్తమగు నీశతకము ప్రచురించిన వావిళ్ల వా రాంధ్రజనులకు వందనీయులు.

నందిగామ.
1-1-25

ఇట్లు,
శేషాద్రిరమణకవులు, శతావధానులు.

శ్రీ ర స్తు.

సూర్యనారాయణశతకము.

శా. శ్రీమత్సర్వసురార్యసేవితము లై సేమాంశల
క్ష్యంబులై, ధామధ్వస్తపశుస్థలీవిలసద్భావాం
తంబులై యుండునీ, పాదాంబ్రుల్ గొనియాడ
వృత్తశతకగ్రంథంబు నేఁడింపుగాఁ, శ్రేయమున్ నా
ర్చెదఁ జిత్తగింపు మెలమిన్ శ్రీసూర్యనారా
యణా. 1

శా. భారద్వాజపవిత్రగోత్రజుఁడ నాత్రి శ్రీకృష్ణవంశ్యుం
డవి, ద్యాగస్తుండ వరాహవేంకటనృసింహాఖ్యుం
డ సద్భక్తినిం, పారం గొల్చెద నీకు వృత్తశ
తకం బర్పింతు నాద్యోఘముల్, నేరం బౌచి కృ
పన్ సహింపు మదిలో శ్రీసూ... 2

మ. అరయన్ బావనమైన యాగశతకపద్మబ్రాగ
మాలించినన్, బరమశ్రీలఁ బఠించినన్ బుధులు
నీపాదాంబుజధ్యాతలై, దురితధ్వాంతవిదుష్టిఁ
గాంచి శుభముల్ గోడ్పోఁ ప్రవర్తింతు నీ, చిర
కారుణ్యమతిన్ సుఖింతు రెపుడున్ శ్రీసూ...

మ. శ్రితసంపత్సుమవల్లి యోగవరవల్లిన్ మల్లికా
ద్యుల్లస, ల్లతికావల్లితసాలమాలకుసుమారా

వస్ఫురద్దేముని, ర్మితగేహంబునఁ బద్మినీముఖస
తుల్ సేవింప ధాత్రీసురా, ర్చితలీలాకృతి
నొప్పునిన్నుఁ దలఁతుఁ శ్రీసూ... 4

శా. శ్రీమత్పద్మసముద్భవాదితనువుల్ చేకొందు
నెవ్వాఁడు నా, నామాయల్ గనుపట్టముజ్జగ
ములఁ గావించి రతోపాలయ, వ్యామోహంబున
నొప్పునట్టి నిగమవ్యాలీఢపాదాబ్జు నిఁ, బ్రేమఁ
గన్గొని సంస్మరింతు మదిలోఁ శ్రీసూ... 5

శా. ఛాయాదిప్రియకాంతలఁ మధురభాషాలీలచేఁ
దన్పుచుఁ, గాయం బుజ్జ్వలమై పరిష్కృతపరి
ష్కారంబునై మించ లోఁ, కాయాసంబు లణంచి
దుర్మదబలవ్యాసంగిదైత్యోత్కరా, జేయుస్ఫూర్తి
నెసంగు నిన్నుఁ దలఁతుఁ శ్రీసూ... 6

శా. వేదప్రోక్తనమస్కృతు ల్సలుపుచుఁ బృథ్వీసు
ర ల్మెచ్చి నీ, పాదాబ్జస్మరణైకనిత్యభజనాపారీణు
లై నిల్వఁగా, ఖేదంబు ల్తొలఁగించి వారలకు
నుత్కృష్టాపవర్గం బవి, చ్ఛేదాసక్తి నెసంగు
నిన్నుఁ దలఁతుఁ శ్రీసూ... 7

మ. అకలంకస్ఫటికంబు నూతనజలోద్యద్దీప్తి నాగం
తుక, ప్రకటచ్ఛాయ ధరించినట్లు జలగోళం
బొటఁ జంద్రుండు నీ, సకలోస్రంబులు దాల్చి

షోడశకళాసంపూర్ణుఁడై ధ్వాంతము, లెల్లఁ
బరిమార్పుచుఁ దిరుగఁడే శ్రీసూ... 8

మ. అవనిం భూసురవర్యులవ్విధినిషిద్ధాచారసంస
క్తులై, స్నానాదిక్రియ లగ్నిహోత్రజపముల్
సంధ్యానమస్కారముల్, శివపూజాదికముం
ఘటించి నిఖిలశ్రేయంబు లర్థించుచుం, శివరూ
పుండ వటంచు నెంతురు గదా! శ్రీసూ... 9

మ. భవదస్త్రంబులు కాలవేగమున కుంభద్వాదశ
మభాగంబునఁ, ఖనోద్ధూతము గా ఘనంబు
లగుచుం బాటిల్లి నిష్ఠాతకై, గనాంచనంబు లే
సంగ భూరిజలధారాన్విష్టి గరించవే, స్సవదు
స్సైచ్ఛఁగ సస్యసంపత్తి నొదటఁ శ్రీసూ... 10

శా. లోకాలోకము దాఁటి చంచత్కాలోకస్స్వకా
యప్రభా, సీకం బొప్ప సనేకలోకతిమిరోస్తేమం
బు వారించి యుస్తోకాసక్తి నశేషజాతులనిటి నెం
తో ఖ్యాతిం బెంచు నిఁక విశ్వసా, లీకాఖ్యంబాన సీడు
నిల్పి కొలుతుం శ్రీసూ... 11

మ. ఖనటత్త్వాత్కరదీప్తమూర్తు లగుచుం గన్పట్టు
చంద్రాదులం, గనుఁగొందుం గణకుల్ సుఖా
ర్తిఫలసంధాతల్ గదా యందు గొప్పలైన నూ
హింతురు కాదునే భువనముల్ పుట్టించి రక్షిం
చి త్రుంచి నటించంగలకర్త నీవు గలుగం శ్రీ...

మ. హరిపాదంబునఁ బుట్టి దేవనది పూతాకారయై
తా మహేశ్వరమౌళిన్ విహరించుచాడ్పునఁ
జతుర్వక్త్రాననోత్థంబులై, గిరులై వేదము లా
త్మమండలమునన్ గీర్తించుచున్ నిల్వఁగా,
సిరులన్ బెంపగుచున్న నిన్నుఁ దలఁతున్ శ్రీ
నా... 13

మ. అనలప్రాప్తనిజోచితాహుతులు నీకర్పించి బర్హి
ర్ముఖుల్, వెనువెంటన్ గొనియాడి బ్రహ్మమునిభా
వింపంగ వేడ్కొందే, పునఁ గైవల్యమొసంగు
చుండుఁ గుజనవ్యూహంబుతోఁ గోరిన్, విను
వారందఱు నవ్వకుందురె ననున్ శ్రీనా...14

మ. జలజస్యాదినిజాంగనాముఖసరోజాతంబులం జెం
దిన, శ్రీలసాంగము లైనచూపులఁ గృపాసా
రంబు వర్షించి చం, చలభక్తోత్కరతాపపావకశి
ఖాసంఘంబుఁ జల్లార్చుచున్, జెలువొందన్ గను
పట్టు నిన్నుఁ గొలుతున్ శ్రీనా... 15

మ. స్వకళాచాతురి నైంద్రజాలికుఁడు నానారం
ధ్రమార్గావళిన్, ధకనాళంబులఁ గుంభనీరముఁ
బలెన్ ధాత్రీజలం బెల్ల ది, వ్యకరాఘంబునఁ
బూని యభ్రమయి యయ్యున్ విసర్జించు
చున్, నిత్యతృప్తిన్ బెంపొందిన నిన్నుఁ గొలు
తున్ శ్రీనార్య... 16

మ. హరిదశ్వాళి జవప్రవృత్తిఁ గాంచి యరుణోద్యద్దీ
ప్తిఁ జెంపారి నిశ్శరత్కోటుల్ జయశబ్దపూర్వోదన
మస్కారంబు లర్పించ నంబరమార్గంబున నేగు
నీరథగతప్రస్ఫీతచక్రంబు ముఖ్యతకున్ మించు
సువర్ణరథంబు రయాన శ్రీసూ... 17

శా. రక్తశ్వేతవినీలవర్ణముల నీరంధ్రంబులై గాలత్రయాంగ
త్రస్వాకృతి దండనాయకులు మార్గంబున్ [illegible] ప్ర
భావ్యక్తిన్ దర్శ్యాగమార్థ [illegible] ముము! నీదోర్గ
గంబుఁ జెల్వంగ్ర పూ, [illegible] త్రస్వాంతము [illegible]
జూడఁదగునే శ్రీసూ... 18

మ. జలకుంభాంగరసీమలందు నధముం [illegible]
తూర్పార్చి, [illegible] ప్రతివిధ
వ్యాపారముల్ [illegible] శ్రీవిభా
నై మునిముఖ్యార్ఘ్యసార్థ్యరూపంబు [illegible]
గన్నెత్తుడు నీ [illegible] ఖుల్ శ్రీసూ... 19

మ. త్రుటిచే [illegible] నరుండ [illegible]
రామున్ నమసు, [illegible] ముల్
సమము [illegible] కల్పాంతరగణ్యంబు [illegible] గాదు
బడు [illegible]
[illegible] శ్రీసూ.

మ. జగతిన్ వార్షికవృష్టి సంపూర్ణితవ్యాపారముల్ [illegible]

క్షోన్నతిన్, జగము ల్లిఖ్యించన నీవయిం బోధ
ముదున్ వర్తించుచున్నన్ జిహ్వాగ్రస్థ గృహాసుం
దుజలంబున్ సంతతి సద్భక్త్యనురక్తి పాటింపుచో,
నిగమంబుల్ దెలుపంగ శక్యమె నినున్ శ్రీ...

మ. మునిదిగ్భర్తలు విష్ణుశంకరులనం బూజ్యాం దజాం
డంబికా, వనజాతేక్షణ యోగమాయఖదరప్రాకా
గ్రగణ్యుండ వీ, వనుచుం బల్కుపురాణశాస్త్ర
ములు సత్యం బంచు నార్యుందు గో, రినగోర్కు
ల్ గొనసాగ నిన్నుఁ గొలుచున్ శ్రీమా...౧౨

శా. వేదంబుల్ భవదీయబింబగము లై వెల్గొంది యే
వేళ నీ, పాదధ్యానము సేయుచున్ గనుచు ని
న్భావింపలేకున్నచో, భేదజ్ఞానము చేత నాకెటు
లాకో వేద్యంబు లై యుండు ను, శ్రీదాకారము
లై ననీదుపదముల్ శ్రీమా.... ౧౩

మ. కులిశాబ్జాంకుశఖడ్గచక్రజలరుట్కోదండమత్స్య
ధ్వజా, ద్యలఘుప్రస్ఫుటరేఖ లొప్ప విమలోద్య
ద్రక్తకాంతిచ్ఛటా, కలనోత్కృష్టము లై యజా
దినుమనోగమ్యంబు లై కూడి వర్తిలు నీదివ్య
పదంబు లాత్మఁ దలంతున్ శ్రీమా... ౧౪

మ. ఉదయాద్రిన్ గనుపట్టి గిట్టి జలజవ్యూహాంబు
తో జంతువుల్ మునదెంతన్ ఘనుసూనాహార

మము గాలోకాంధకారంబుతోఁ, బదిముట్టఁగ విద
ళింపుచుఁ భువనబంధుత్వంబు వాటించుచున్, మృదు
పాదాంబుజముల్ దలంతు మదిలో శ్రీసూ...

శా. ఆయుర్దాయ మొసంగి మానవులు పుణ్యాపుణ్య
రూపక్రియల్, సేయంజూచుచు సాక్షివై నిలిచి
యత్యంతప్రభావోన్నతిఁ, గాయంబుల్ వదిఁ
ద్రుంచుచుఁ యముండవై నాకాదిలోకస్థితుల్,
చేయప్రక్రియ సంఘటింతువు గదా శ్రీసూ...

మ. సుతదారాద్యసనంబె ముఖ్యమని యెంచుఁ
శాశ్వతం బందు సంతత మ్మజ్ఞాని బుధుండు శోక
రహితానందామృతోద్యోగసం,గతి కర్తవ్య ము
టందు నాగమశిఖాగమ్యత్వదంఘ్రిద్వయా,శ్రిత
చిత్తంబున నర్తనంబు సలుపుఁ శ్రీసూ... 27

మ. అరుణత్వంబును బంకజాతదళనవ్యాపారముఁ
శ్రీమనో,హరరూపంబును దేవతామకుటరత్నా
ఘుప్రతిచ్ఛాయయుఁ, దరదత్రాసిధనుర్ముఖప్రబల
నానాచిహ్నము లొప్పు నిం,దిరి నీవుఁ భవదం
ఘ్రు లొక్కరణిఁ శ్రీసూ... 28

మ. ఘనిదాఘవ్యథఁ జిక్కి చాతకము సంతోషించి
నీలాభ్ర దర్శనముఁ గోరినమాడ్కి భూరిభవసం
తాపార్తి నే నెంతయుఁ, బరఁగ గుందుచు నిష్ట

మొండికె యిడిన ప్రార్థించి కేవలంబు జా,చిన
యుష్మద్దయ దక్క నొండు గలదే శ్రీ మా...

మ. ఇలఁ దీవ్రాతపబాధ కోర్వక నరుం డెంతే వడిన్
బాఱి చెంతల నున్నట్టికుజంబుఁ జేరుగతి నానా
ఘోరసాంసారిక,జ్వలనజ్వాలలఁ జిక్కి మానవుఁ
డు సంతాపార్తి నీపాదముల్,విలసద్భక్తిఁ దలంచి
కొల్చును గదా శ్రీ మా... — 80

మ. కలికాలంబున భక్తియోగమహిమన్ గైవల్య
మర్థించి యార్యు లమేయశ్రవణక్రియాదిము
ఖులై యుష్మత్కథాజాలమున్,బలుమాఱున్ బఠి
యించి నిత్యము భవత్పాదాంబుజధ్యానము,ర్మిలిఁ
గావింపుచు ముక్తు లౌదురుగదా శ్రీ మా... 81

మ. అరవిందప్రభవాభవప్రముఖసర్వామర్త్యవర్యుల్
భవ,త్పరమప్రాభవసాగరోర్మికలనాప్రాదుర్భవాం
భఃకణో,త్కరగ మొక్కమ్మడిఁ గ్రమ్మినన్ వివశులై
కన్పింతు రే నెంత చె,ద్వరఁ గారుణ్యముతోడఁ
బ్రోవఁ దగదే శ్రీ మా... 82

శా. మాయాపింఛికఁ దాల్చి కౌతుకముతో మాయా
విచందంబునన్,ద్రోయన్ రాని తమోవిభూతి
జగతిన్ దోరంబుగా నింపి రేఁ,బాయన్ మాల
మెఱుంగనీక మహిమన్ సర్గాదికృత్యంబులన్,
జేయం జాలిననీ కొనర్చు నతుల్ శ్రీ మా... 83

శా. నీనామస్మరణంబుచేత దురితానీకంబు మాయ్యన్నప్ర
హ్లాద్యానుజ్ఞ్యాలల శుష్కదావముగఁ దగ్ధస్మీకృ
తంబై జనం, దా నత్యంతవిశుద్ధబుద్ధి నగు నీదాసుం
డు హృత్కాసారసా, నీకుం జేయుండు నిర్భయుండుగ
గదా. శ్రీసూ... 84

మ. అమనోవాక్పరిపాద్యుఁ డంచు శ్రుతు లుదగ్ర
చ్ఛక్తిఁ జెల్వంగ నస్త్రప్రవృత్తిఁగా మదిలో స్మరిం
చుచు సహాస్యమూర్తిఁ గీర్తించినఁ, సుమనీషుల్
దగ నంద్రు దోషము ఘటింపఁగా నవి స్వాం
తయుగ్, విమలజ్ఞానఫలోపలబ్ధిఁ గొలుతుఁగా శ్రీ
సూ... 85

మ. అథ వేఛాస్యవారిని చండికలలో నాద్యంత హీనం
చున్, శక్తిప్రవృత్తి గుణాతీ హేతువని వేద్యం
గోరియున్న ద్విద, ప్రభవప్రాభవముల్ గణించుచు
మదిఁ బ్రార్థించి చెల్వంగి ఘోరభవాంభోధిఁ
దరింపఁ జేసెదో కదా శ్రీసూ... 86

శా. కామక్రోధముదాదిశత్రువులు నీచే నష్టమైపోవఁ
చే, లోమాలిన్య మొనర్పఁ దక్కులుచు చిత్తంబొప్ప
ధనిర్ముక్తమై, నీమంత్రంబు జపించి నీచరణముల్
నిత్యంబు సేవింతుగా, శ్రేయుఁడ బంధవిముక్తిఁ
గాంతురుగదా శ్రీసూ... 87

శా. ప్రావృట్కాలము దోఁచువేళ నదికాభ్రశ్రేణు
లభ్రంబునన్ భావింపం బ్రభవించుమాడ్కిఁ దరి
తోఁ నానాప్రవృత్తుల్మదిన్ బ్రోవుల్గట్టి జనించుబద్ధు
లగుజీవుల్ముక్తులౌచున్ భవత్సేవన్ జేసి పడిన్
సుఖింతురు గదా శ్రీసూ... 38

మ. భ్రమ శక్తిన్ గనుపట్టు రాజతములీలన్ దోఁచు
నీయందులోకము లజ్ఞానసమృద్ధి నందు బుధవర్గం
బెంచి తత్త్వప్రబోధము రంజిల్ల భవత్పదాంబు
రుహముల్ ధ్యానించి నీలోన వారి మహాబ్ధిం
బలె నైక్య మొందును గదా శ్రీసూ... 39

మ. మృగతృష్ణల్మరుభూములందు బలె భవల్లీలాస్వరూ
పంబునన్ జగముల్గన్పడఁ జూచి యజ్ఞుఁడు సదా
సత్యం బటంచున్ మృగంబు గతిన్ నమ్మి భవాం
బురాశిఁ గడవన్ బోలేక తాపత్రయార్తిఁ గడున్
స్రుక్కుచు నిన్నుఁ జెందఁడు గదా శ్రీసూ...40

మ. గరిమన్ వహ్ని జనించి తచ్ఛమనమున్ గావించు
నీరంబువై, ఖరిఁ జిత్తంబునఁ బుట్టి తన్మలినమున్
గన్పట్ట బాధించు మత్సరముఖ్యారులఁ గూడఁ
బట్టి యపరోక్షజ్ఞానఖడ్గంబునన్, శిరముల్ద్రుంచి
నవాఁడె ముక్తుఁడుగదా శ్రీసూ... 41

మ. అకలంకద్యునదీతరంగముల సుద్యత్పంకమున్

బోలెం దా, నశకారుణ్యముచేఁ దయం బూఁగి
సత్వం బుద్భవమైనచో, నాకయద్వైతవిశిష్టవృ
త్తిఁ గనుచుఁ యోగప్రభావంబు దా,ల్చినదుఁ
భక్తుఁడు ముక్తి నొందునుగదా శ్రీసూ... 42

శా. కీలాఘంబున బుద్బుదంబుగతి నగ్నిం ధూమముం
బోలె నుు, ద్వైతం బైతగు నీస్వరూపమున నా
విర్భూత మైనట్టిమా, యాలీలన్ గాని సృష్టి
రక్షణలయవ్యాపారము ల్సేయుచున్, గేలివృ
త్తి నొసంగునిన్నుఁ దలఁతున్ శ్రీసూ... 43

మ. భువనంబుల్ ముకురంబునందు బలె మదిన్ బోలెఁ
జూపట్టు నం, చవలోకింతురు భక్తియోగమున
నార్యవ్రాత మత్యంతమున్, భవనంబుష్ఠు ల్భణ
యించి సైంధవ మునన్వద్వీచిరం బోలె నీ, శివ
రూపంబున నైక్యమొందుదు గదా శ్రీసూ. 44

మ. మధుమాసంబునఁ బుష్పరాజి వనసీమన్ బోలె
నీసత్కృపన్, శిథిలీభూతతమస్కుఁడై నుగు
ణము ల్సేవింప నీసేవకుం, దధిగోత్కృష్టనదీనద
ప్రతతి యయ్యాదిరాధిస్త్రోవన్ బలెన్, పృథివిన్
యోగపదంబు గాంచునుగదా శ్రీసూ... 45

శా. నీతేజఃపటలం బశేషభువనానీకస్థమై ప్రాలుచో,
ధీతిన్ గూటకు జేరుచుమాకముటులన్ విజ్ఞానము

భావ్యమై, నీతత్త్వం బెఱుఁగరా రనఘా తెలియన్
వీక్షింపఁ గాలేక నిన్, శ్రీరంగవీథిం దలంచి కొ
ల్చునుగదా శ్రీసూ... 46

మ. ద్విజరాజప్రభచే సుమార్గమతులన్ విద్యావిశా
షోన్నతిన్, భజనీయస్ఫుటరూగవైభవగతుల్
భావింపఁ గన్పట్టుదా, సజనుం డుత్తమకాంత
నాథునిబలెన్ భావంబులో నిల్పి నిన్, వృజనా
త్యేకమునీషుఁ గొల్చునుగదా శ్రీసూ... 47

మ. ఈతి సర్వేక్షిత నీకు జీవునిఁ గ్రించిద్దత్వమున్
శాశ్వతము, స్మృతి సమ్మాయ యవిద్యయున్ కా
రుగ నానాదేహముల్ గట్టి దా, రతులజ్ఞానస
మృద్ధి సేయము జన్మాదు ల్వొసర్జించుచున్, గృత
కృత్యప్రతుడై యుండును గదా శ్రీసూ... 48

మ. తమి కల్యాణము చేఁ దానుపాయుకరణిన్ ద్వాద్రా
పథుం జేరి వి, శ్వము గన్పించునటంచుఁ జిత్త
సరణిన్ భావింతుచో స్వప్నతు, ల్యములై లో
కము కాలముల్ క్రియలు కర్తల్ కల్ల రానం
దుఁ గా, రిమితోఁ దెల్పర తత్త్వలోభకలితుల్
శ్రీసూ... 49

శా. లోకంబు ల్గల లోక[illegible]ంగి మది నాలోచించు
తత్త్వప్రబోధ భావ్యుల్ [illegible] హృదయు

గధ్యానోచితసాన్వంతనా, లేకుం దెప్పుడు యుష్మ
దీయకృప కోలిన్ శాస్త్రుఁ డౌదు న్ సమః, స్సేకం
బొప్పఁగ ముక్తిఁ గాంచురుగదా శ్రీసూ...౬౦

శా. వైరాగ్యంబును దత్త్వబోధమును శశ్వద్యోగ
ముం గల్గి నం, సారసక్తిఁ దొలంగుదుర్ బుధ
మి నిస్సంగాత్ములైనట్టివా, రాద్యాధ్యాత్మరభావ
ముల్ గనుచు నందానందముల్ గాంచుటల్,
చేరన్ రానిభవత్కృపామహిమగా శ్రీసూ...

మ. శమయుల్ సత్య మహింసయున్ సమతియున్
సర్వేంద్రియౌఘ్రాణముల్, శమముల్ ద్యాగ
ము గల్గి నిశ్చలతపశ్శక్తిన్ బ్రవర్తింపకే, మ
దిన్ భక్తి జనింప నీచరణసద్ధ్యానబుద్ధిన్ జరిం
చి మహానందము నొందఁ గంటె జగతిన్ శ్రీ
సూ... ౬౨

మ. సగుణుం డంచును నిర్గుణుం డనుచు శాస్త్రజ్ఞుల్
వివాదింపుచో, సగుణవ్యక్తియు నీవు నిత్య
మయి సత్యస్ఫూర్తిఁ గనుపట్టు శా, స గుణశ్రీక
లితుండవేని జగముల్ గన్గొంచు మెచ్చన్ ద
యా, దృగనీశావృతుఁ జేరి సన్నుపవే శ్రీసూ.

మ. శ్రుతిశాస్త్రంబు లెఱింగి బోధములకున్ శుద్ధాం
తరంగుండునై, మతిమత్పంగతి గాంచి మోగవ

రణిన్ మన్నింపుచున్ బోవమం, చతులశ్రాంధి
ని నిన్భజించు విబుధుం డంభోధి నప్పాయసా,
కృతి దోఁపన్ భవదైక్య మొందును గదా
శ్రీసూ... ౮౪

శా. యోగస్యందన మెక్కి సత్వగుణమాతోఁ జేతుఁ
డై యీషణ, త్యాగాస్త్రాసన మెక్కుపెట్టి హృ
దమోఘాస్త్రంబు సంధించుచున్, రాగు త్నె
చ్ఛంగనీపయిం బరవుముద్ధ్యం బట్టి నిర్వాణలక్ష్మీ
గేహంబునఁ గట్టివైతువుగదా శ్రీసూ... ౮౫

మ. మునిసభ్యు ల్వెఱఁగంది చూడఁ దమితోఁ బూర్వ
క్రియాపాశముల్, గొని యజ్ఞానపరంపరాయువ
నికన్ గొట్టాడఁగా నిల్పి జీవనికాయోచితసాల
భంజికల భాస్వత్ప్రీతి నర్తింపఁజే, సిన నిన్నెంచి
భజింప శక్యమగునే శ్రీసూ... ౮౬

మ. జలధిన్ గ్రుంకినవాఁ డశేషతటినీస్నానవ్రతో
ద్భూతస, త్ఫలముల్ గాంచినమాడ్కి సర్వ
దివిషద్వార్యాకృతిన్ మించుని, న్నలఘుప్రీతిభ
జించువాఁ డఖిలదేవాగణ్యకారుణ్యదృ, క్కీలకా
బద్ధముఖాబ్జుఁడై తిరుగఁడే శ్రీసూ...

శా. సంతానద్రుమ మర్థికిం బలె నశేషస్వీయభక్తాళి
త్యంతేష్టార్థ మొసంగు నిన్నుఁ బిలిచి యనాదిత్య

నిం గొల్చుచుఁ, భ్రాంతిఁ భూపతిఁ జేరఁ
బోక సుఖంబుఁ బ్రార్థించువాఁ డజ్ఞులఁ, జిం
తింపంగ తమేమి మోహావశుఁ డై శ్రీసూ... 58

మ. మును నీపాదసరోజభక్తుఁ డగు రాముం డా
ర్తవిప్రాంగనా, మునిపత్నిం గయ వనాటముఖ్యుల
మదిఁ మోదంబు రెట్టింపఁగఁ, గ్గోని కైవల్యపదం
బొసంగె భవదంఘ్రుల్ వేడ్కఁ జింతించువా
రి నుపేక్షించుట నీకుఁ బాడి యగునే శ్రీసూ.

మ. ధనదారాత్మజసక్తి లేక మదిలోఁ ద్వైతాద్వయం
కేయునా, స్పనముం గోరి యొనర్చువాఁ డల్ల డు
దంచత్కర్ణరంధ్రంబులఁ, వినునే కాలలోయ
కంధరవిలంబిస్వర్ణఘంటావళీ, నినదానవ్యాతడీయ
కంఠరవముఁ శ్రీసూ... 60

శా. శాంతిఁ గ్రోధము లోభ మస్థిరమతిఁ సత్సం
గతి న్మత్సరం, బంగర్మోహము దత్త్వగోష్ఠిని నిది
ధ్యాసప్రవృత్తి న్మదం, బెంతే కామము దేహధర్మ
కలనాదృష్టి న్వదారించి నీ, చింత న్వర్తిలువాఁడె
ముక్తుఁడుగదా శ్రీసూ... 61

మ. హరిసంరక్షణముఁ సుధాకరధరుం డంతంబు
సర్గంబు వా, క్పరుణీభర్తయుం సల్పుటల్ బుధులు
వక్కాణింతు రాకృత్యముల్, వరముక్తిప్రదుండా

శృతి ప్రభలు దోఁచఁగ౯ జేతు వీవంచు నెం,చిరి
వేదాంతవిశారదుల్ నిజముగా శ్రీసూ... 62

శా. నే నెంతే మదిఁ జింతఁ జెందుటకు నై నీ విట్టు
లంతంతకు౯, నానానూనుధనాంగనాదిభవబంధ
శ్రేణి బంధించిన౯, దీనత్వంబున భీతి గాంతు నె
భవద్భృత్యుండు మీఁద౯ సమీ,చీనస్ఫూర్తిఁ
బునర్భవంబు గను నే శ్రీసూ... 63

శా. నే నేరత్ప్యేఁడ రక్షకుండ వెవ్వడు౯ నీవే యటం
చన్యుల౯,గానంబోక భవత్పదాంబురుహముల్
గాంక్షించి సేవించుదు౯,నానా త్యాగముఁ జేసి
సాఁడ నిఁక న న్పాలింపకున్న౯ మనో,లీనాస్మత్ప
రితాప మెన్నవశమే శ్రీసూ... 64

మ. స్మరణం బెప్పుడు సేయుచు౯ మనుజు లస్మత్పా
దము ల్గొల్చిన౯,గరుణం బ్రోచుచు వారికెల్లనప
వర్గం బిత్తు నేనంచు మేల్,బిరుదోక్తు ల్వాచియిం
చు ని న్విడచి పెర్మి౯ బిదల౯ వేఁడఁగా, సిరి
లాభించునె ముక్తియు౯ గలుగునె శ్రీసూ ..

మ. తానుభో క్తవ్యముగాక కర్మనుముదాయం బార
బ్ధాంతం భూ,జను లక్లైనను జన్మముల్ దనునె?
తత్సరంచి [illegible]ంబు ద, [illegible] కృత్యంబులు
[illegible] ముక్తిలభ్య మగునే [illegible] నిశ్చించి [illegible]
[illegible]న వేదోక్తములు [illegible] శ్రీసూ...

శా. తూలం బై భవదాగ్రహంబున మరుద్గోత్రంబు
తూఁగాడు న, త్తూలం బైన సుమేరుశై నిలుచు
నీతూర్ణప్రసాదోన్నతిన్, గాలాదుల్జనియించ
నెల్లజగముల్ గావించి రక్షింపవా, కే లోకే
శముఖుల్ ద్వదన్యులగుదుర్ శ్రీసూ... 67

శా. లోకంబుల్ గలిగింపఁ బెంపఁ జెరుపన్ లోలుం
డవై చిత్తము,దాకాంక్షించినమాత్ర మక్ష
మై సత్యస్ఫూర్తి వర్తించుచో, నీకాలంబు
రణేచ్ఛ మాన కదురై హింసించుచుండేవా కే,
చీకై కొంకక వధ్యులౌదు రిగుగదా శ్రీసూ...

శా. నీకారుణ్యము లేక ప్రాగ్భవకృతానిత్యక్రియా
రాశి బ్రహ్మకారంబు సహించి మానవుల కత్యం
తార్తిసౌఖ్యోన్నతుల్, చెదూరంగ నటించు
తావకమరీచివ్యాప్తి లేకున్న సు, ద్రేకస్ఫూర్తిఁ
దమిస్రముల్ పెరుగవే శ్రీసూ... 69

మ. శితనారాచపరంపరల్ దెరల కక్షాంత్రకాపోన్న
తిన్, త్రితకాంబుల నిల్ త్రికాలముల నాం
పన్ జూడు మ్యుం దేవారై, త్వదతిన్ విప్రవిసర్జకా
ర్యలమహాయన్ దాటించి నీమంత్ర మూర్తిత
క్తిన్ నిసు మించి వర్తిలుఁ గదా శ్రీసూ...

---

* రథుల్.

శా. పాపంబుల్ ప్రచరించె నం చలుక నద్భావింప
వేమో కృపా, లోపంబుల్ గనుపింప నీపద
యోరుడ్భావనాసక్తి న, ప్పాపంబుల్గలవే య
పథ్యవికృతుల్ పథ్యసేవాగతిన్, జేవు స్వా
పును గాక యెట్లు నిలుచున్ శ్రీసూ... 71

మ. కపటప్రక్రియ సేవకున్ మనుప కే కాలంబు
నేకాకృతిన్, జపలస్వాంతులు కాక తావక
పదాబ్జాతార్చనల్ సేయు మం, చుపదేశించితి
వస్మదాదులకు సజ్ఞాపింప శక్యంబె నీ,కృప
లేకబ్బునె ముక్తి పౌరుషగతిన్ శ్రీసూ... 72

శా. అన్నుండై స్వభటుండు ప్రోవు మనుచున్ గేల్మో
డ్చి ప్రార్థించుటల్, గన్నారం గనుఁగొంచు లేక
యునన్ గారుణ్యమున్ దాల్చవా, పన్నత్రా
ణపరాయణుం డనుచు సంభావించి యామ్నా
యముల్, నిన్నె భక్తింగ నుతించి పల్కఁదొ
డఁగన్ శ్రీసూ... 73

శా. [illegible] వేడుకొనుచున్ నీదివ్యపా
దాబ్జముల్, భావింపం దాకొంటి నన్నిఁక
దయన్ బాలింపు లేకున్నచో, దేవా! నాగతి
కేమి నన్ను జను లుద్ఘోషించి నిందింపరే, సేవా
సంగతి చాలకింపవలె నో శ్రీసూ... 74

మ.అనుకంపారసదృష్టి ము న్నఖిలభవ్యశ్రేణి రక్షిం
పవే, నను రక్షింపకయున్నవాఁ గలుగనే
నైష్ఠుర్యాద్యైవమ్యముల్, జను లెంచఁగ సమున
న్నతినై నిలిచి కాంతిన్ బహుపాపంబుఁ జేసిన
ని న్నుత్తముఁ డెల్ల మెచ్చుర మదిన్ శ్రీసూ...

శా.దుర్గజ్ఞానవిరక్తి సత్త్వగుణసద్వర్గసుశ్రేణి
కిన్, రాగం బొప్పఁగ ముక్తిసౌఖ్య మిది నన్
రక్షింపకున్నన్ గృపా,దుర్గుణైశ్వర్య విడలన్
విడిచి భాగ్యోదారుల న్మన్నగాఁ, గ్రీఁగంటన్
గనుఁగొందుఁ బ్రోవ నగునే శ్రీసూ... 76

మ.ద్విరదంబుల్ రథముల్ ధనంబులు మణుల్ కేళీ
లు రాజ్యంబు ము,న్నిదము లుఖ్యమలు చేలము
ల్నిసువడిన్ దెచ్చుంచుఁ గాంక్షింప నే,మురుసంసా
రసముద్రతారణవిధానోద్యుక్తయుక్తాత్మ, స్థిర
బుద్ధిన్ దయసేయు మంటి నెవ్వుడున్ శ్రీసూ.

శా.ఏలా వేదపురాణశాస్త్రములు ని న్నెప్రార్థనేనిం
పనన్,బ్రాతేందుప్రభఁ దీకటుల్ బలె నఘవ్రాతం
బు నిర్మూలమై, ప్రాలన్ ముక్తిపదంబుఁ గాంతు
రనుచున్ వాక్రుచ్చు నే నర్గలిన్, శీలం బొప్ప
భజింతు నీచరణముల్ శ్రీసూ... 78

మ.ఘనము ల్నిదము తైనజన్మములు మత్కృత్యాన

కాలంబులై, వెనుకన్ గల్గినఁ గల్గనీ హృదయ
మే వేళన్ భవత్పాదచిం, తనమున్ దప్పకయల్పు
చుండుటకు నానోటన్ బ్రసాదింపవే, చనఁటు
ల్లన్గాని చిత్తవీథి నగవన్ శ్రీసూ... 79

మ.తనువు ల్వీడుచు ము న్నశేషనిరయస్థానస్థితానే
కయాతనలన్ బల్మి భుజించినాఁడ నిఁకఁ దద్బా
ధ ల్విజృంభించినన్, గని చింతింపనుగాని నీభ
టుఁడ నానాదుర్గతుల్ చేరఁగాం, చి నటించున్
జనులాడుచుండ నగతున్ శ్రీసూ... 80

మ. నిగమాంతంబు లనేకరూపములచే నీతత్త్వ
మూహించుచోఁ, బొగడం జొచ్చితి ముంద
బుద్ధి సకటా బోధ్యుండ వెట్లౌదువో, తగ
బోధం బెటు లబ్బునో తెలియ దీతత్త్వంబు
గాంతుంచుచున్, మిగులం గొల్చెద నీపదంబు
లెలమిన్ శ్రీసూ... 81

మ. జననీగర్భగుహాంతరాళనిరయస్థానంబులం బున్న
[illegible] లో[illegible] మదిలోఁ
దల్చి[illegible] [illegible]చింతనము స్మారక చేయు
చుంటి నిఁక [illegible]దృక్సింధువీ, చినికాయంబు
నటింపఁ బ్రోవఁదగదే శ్రీసూ... 82

మ. శ్రుతిశాస్త్రంబులు [illegible] భవబాహ్యాదక్షి

మంత్రంబు దుష్కృతవిచ్ఛేదక మందు నీదుప
దముల్ సేవ్యంబులందుఁ దిరస్కృతదేవుండవు
నీవటంచు మదిలోఁ జింతించి నిన్నాక్కసంస్మృతి
బంధం బెడఁబాపు మంచుఁ గొలుతున్ శ్రీసూ.

శా. కాయంబెల్లఁ గృశించె వాతకఫరోగం బెంత
యున్ దుస్తరం, బాయుండెన్ మదిన్ జపత్వ
మొనవెన్ వ్యాపించెఁ జిత్తంబు దుర్వ్యవసాయా
మంబుల నతుము ల్దరగఁగన్ బ్రాపించె నీభృత్యు
నిన్, జేయన్ రాదె విదేహముక్తిఁ బిదున్ శ్రీ.

మ. జలజాతున్ గనకాంబరున్ సకలభూషాభూషి
తాంగున్ మహా, జ్జ్వలతూణాసిధనుర్ధరున్
గమలాసీనం నివ్యపాదాబ్జుఁ బుష్కలతేజోనిధి
నాదిదేవు నిను సాష్టాంగప్రతిష్ఠ నంచున్ దలం,
చి లసద్భక్తి భజింతు మానసమునన్ శ్రీ...

మ. కలలోఁ దాఁచినచిత్తవృత్తులగతిన్ గన్పట్టు నక్షా
నభావ్యలు జీవ్యఘటయింద్రియ్యములు నీ వా
క్కంత కర్తృత్వబుద్ధిఁ బొందున్ గని వారి క
ర్మఫలముల్ దోడ్తోఁ బ్రసాదింప కర్మిలిఁ బ్రోవం
దగదే యవార్యగ లనుచున్ శ్రీసూ... ౩౬

మ. హరి తేజోమయ పద్మినీరమణ లోకాధ్యక్ష
పద్మాక్ష భాస్కర మృత్యుంజయ శంకరా
శ్రుతిశిఖాసంభావ్య విశ్వంభరా, సురవర్యానత

లాతు కేశవ మునిస్తుత్యాంఘ్రిపంకేజ సుస్థిర
సంజ్ఞారమణీశ లోకనయనా శ్రీరా... 87

శా. ఛాయావల్లభ దుష్కృతాంతక మహా
భద్రసంధాయకా, ధ్యేయాకార శివస్వరూప
శుభటా త్రిస్తోమ విచ్ఛేదకా, మాయాతీత ముకుం
దవాసరమణీ మార్తాండ నక్తంచరా, తేయా
ద్వాదశరూప చండకిరణా శ్రీరా... 88

శా. అంతా దేవతలా హరిత్కరికరోగ్రాఖండదోర్దం
డసం, క్రాంతేష్వాసవిముక్తకాండజలధారాధ్వ
స్తమందేహక, ల్పాంతవ్యక్తమహాతారకనిష్ఠు తత
మస్తామర్త్య మర్త్యావళీ, చింతాసంతతి నిర్దళం
చెడుతటీ శ్రీరా... 89

మ. కలశే నీసరిపేల్ప దిగ్గజములా గంగాధరాంభో
జభూ, బలభిద్వామనముఖ్యనిర్జరశిరోభాస్వత్కి
రీటాగ్రభా, గలసద్రత్నసముంచిత శ్రుతిశిఖాగ
మ్యప్రభాభూషితాం, ఘిృయుత స్వకభూరిదు
ష్కృతగణా శ్రీరా... 90

మ. సరివే ల్పెచ్చట లేడు నీదు శుచిమద్వ్యాప్తప్రాగ
మాఖ్యాసభా, సురవిజ్ఞానకళావిలోలహృదయ
క్షోణీసురాలోక్యదు, ర్భుగభానూత్కరచండదుం
డలవినిర్గద్దివ్యదుగ్వారిత, క్షీరకాండోద్ధరపూరి
తోరుతిమిరా శ్రీరా... 91

మ. మెఱపుల్పోడ్పున సంపద ల్పొదలు నెమ్మేను ల్ఘనచ్ఛాయలై, వరగుణ సంసృతిసౌఖ్యముల్ బహువిధస్వప్నంబులై తోఁచు బంధురభోగంబులు బుద్బుదంబులగతిఁ బొల్పొందు నెవ్వార ల, స్థిరరూపంబులు వీని నమ్మనగునే శ్రీసూ.

మ. శరణం బంటిభవత్పదస్మరణదీక్షాప్తిసూల్కొంటి మత్సరమోహాదుల నంటకుంటి మతిమల్కాంగత్య మిమ్మంటి నే, మఱుపాటింతయుఁ గానకుంటిఁ దొలికర్మశ్రేణి పోఁగంటిఁ జెచ్చెరఁ దావత్రయిఁ బాపుమంటి నెపుడు శ్రీసూ... 24

మ. ధనలుబ్ధత్వము దీఱెఁగామముఖ చేతశ్శత్రువుల్వీ ఱె సజ్జనసాంగత్యము మీఱెఁ బుత్రతతివాత్సల్యంబునుం బాఱెఁ దన్కనకాంతల్ గడతేఱ నెల్లపుడు సత్కృత్యంబులెల్లఁ ఘటించి నినుం గొల్చితి నన్నుఁ బ్రోవవలదే శ్రీసూ... 24

శా. విత్తప్రాప్తిగతు ల్దలంపక సదా విద్యావినోదంబున, మత్తుండై దినకృత్యముల్ సలుపుచు మాన్యద్విజేంద్రాళిచేఁ, జిత్తస్థైర్యము గల్గి నీదు పదముల్ సేవించుభూదేవుఁ డు, దృత్తిన్ ముక్తిపదంబు గాంచును గదా శ్రీసూ... 25

మ. మనుజుం డర్థముఁ గోరి నీచరణముల్ మన్నింప

కర్థించుచుఁ, ధనికశ్రేణుల నాశ్రయించి పేదవై
దైన్యంబు దీపింపఁ దన్నుఁ దయంబుగ జనులెల్ల
హాస్యములుఁ సేయఁ బ్రాప్తి లేదంచు నేఁ,
చినవంతఁ బలుచింతఁ జెందునుగదా శ్రీనా...

మ. తనయుల్ పుత్త్రులు నన్నలుఁ సతియు మిత్త్రశ్రే
ణియుం గొల్వఁగా, ధనికత్వంబునఁ దత్సుఖంబు
తనకుఁ దక్కొల టంచుఁ మనంబున హర్షిం
చుచు మూఢుఁ డంతకభటుల్ పోరాడు వేళఁ
జనిం,చినభీతిఁ గడుందుఃఖ మొందునుగదా శ్రీ.

మ. నృపులం గొల్చుచు వేషధారి యగుచుఁ
జేరంబు లశ్రాంతముఁ,జపలత్వంబునసల్పుచుఁ
పరగృహస్థానేచ్ఛ వర్తించుచుఁ, విపులద్ర
వ్యముఁగూర్చి మోదమునఁ బృథ్వీదేవవంశ్యుండు
దాఁ,గృపణుండై చెడుఁ గాదె నిన్నెఱుఁగమిఁ
శ్రీనా... ౨౪

మ. కృతపాపంబులు లెక్కపెట్టక మహాపీనాకృతిఁ
దాల్చి దానతతిఁ గైకొనుచుఁ దురన్నముల
నంతఃప్రీతి భక్షించుచుఁ, వ్రతము ల్గోరక
యాహ్నికక్రియ లొగిఁ వర్జించి విప్రుండు సం,
చితవిత్తంబునఁ దృప్తిఁ జెందక చెడుఁ శ్రీనా.

మ. పతిసద్ధ్యేయు నచింత్యకాయు సుమహామా
[illegible] [illegible] ర్జితదైతేయు నతాదితే

యు ధృతశాత్కేయుఁ జగద్ధేయు సం, భృతతి
గ్మాంశునికాయు సద్గుణగణామేయుఁ హృతా
పాయు స,త్కృతరాధేయు సహాయు నిన్నుఁ
గొలుతుఁ శ్రీ... 100

మ. ధృతచక్రాబ్జనిషంగచాపు విలసత్కీర్తిప్రభావంచి
తా,మృతసంతానకలాపు ఖండితభట శ్రేణీబృ
హత్పాపు ధీ,రతతిధ్యేయసురూపు సత్యమధురా
లాపుఁ నతశ్రీపు వ,ర్జితకోపుఁ సుకలాపు
నిన్నుఁ గొలుతుఁ శ్రీసూ... 101

మ. అవితాంభోజభవాండుఁ గిల్బిషకదళ్యారణ్యవే
దండు ర,త్నవిచిత్రార్జునకుండలద్యుతిసముద్యద్గం
డుమం దేహదా,నవసేనాదళనోన్ముఖప్రబలనానా
కాండుఁ గాండాదిభూ,రివిహారార్హవిచండుని
న్నుఁగొలుతుఁ శ్రీసూ... 102

మ. నతశక్రాదికిరీటకోటిమణిసంతానస్ఫురత్పాదుదా
రితభక్తాఖిలఖేదు మానిజనతా,శ్రీదుఁ మహా
మోదుఁ బా,లితమర్యాదు విపత్సుహృద్ధృయద
మార్గీనాదు దివ్యాస్త్రని,ర్జితనానావలలాదు
నిన్నుఁ దలఁతుఁ శ్రీసూ... 103

మ. సురవర్యస్తుతనాము భవ్యసుగుణస్తోముఁ సమ
స్తాశ్రితో,త్కరసంతాపవిరాము లోకభయకృ
త్సంగ్రాము నానావిధా,భరణోద్దాము సుధాము

సత్కులసరస్వతోస్సేము నిష్కాము భూరిరమా
లంకృతధాము నిన్నుఁ దలఁతున్ శ్రీసూ...104
మ. శతపత్త్రాయతనేత్రు సర్వసుమనస్సంస్తుత్యచారి
త్రు దు, ష్కృతసంఘాతలతాలవిత్రు మునిరాడి
ష్టాటవీచైత్రు ని,ర్జితమందేహనిశాటగోత్రుఁ గిరణ
శ్రేణీలసద్గాత్రు సం,శ్రితలోకావనసూత్రు నిన్నుఁ
దలఁతున్ శ్రీసూ... 105
మ. కుతుకంబొప్ప నమస్కరింతు మతి నీకున్ సేవక
శ్రేణికిన్,ధృతదివ్యాయుధపాణికిన్ మణిగణో
దీర్ణప్రభాపుంజరం,జితగాంగేయశతాంగమాలికిన్
సరోజినీవ్యాదికాంతాలికిన్, గృతకృత్యుం డని
వేడ్క సన్నుపవే శ్రీసూ... 106
శా. ఈమోదన్ భవదీయభూరిదయ నే నెంతే
సుఖశ్రేణిచే, నామోదించి నిరామయప్రకృతి నై
వర్షించుచున్ శాపచిం,తాముక్తింగని ముక్తి
కాంత మదిలో స్తంభింప నీపాదముల్, వేమా
రెంచి భజించుచున్ దిరిగెదన్ శ్రీసూ... 107

శ్రీసూర్యనారాయణశతకము సంపూర్ణము.

పీఠిక.

ఈశతకము రచించినది కొమఱ్ఱాజు వేంకటశివుఁడని గ్రంథాంతమునఁగలపద్యమువలనఁ దెలియుచున్నది. ఈవేంకటశివునివ్యవహారనామము వెంకటప్పయ్య యనియు కృష్ణామండలములోని పెనుకంచిప్రోలువాస్తవ్యుఁడనియు ఆంధ్రవాఙ్మయమునకు జీవకళల బ్రసాదించిన - కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావు, ఎం.ఏ, గారికీకవి జనకుఁడనియుఁ దెలియుచున్నది.

వేంకటశివుఁడారువేలనియోగిబ్రాహ్మణుఁడు. లింగధారిమతములోనివాఁడు. ఉద్భటారాధ్యవంశపరంపరలోని యారాధ్యులీకవిగురుకుటుంబములోనివారు. ఈకవి మునగాలసంస్థానప్రభుత్వము గావించి యిప్పటిమునగాలప్రభువులగు శ్రీనాయని వేంకటరంగారావు బహద్దరువారిని దత్తులుగాఁ దీసికొనిన లచ్చమ్మారావుగారివద్ద మంత్రిగానుండి చిరకాలము రాజకీయవ్యవహారములలోఁ బాలుగొనెను. ఈకవి మఱి కొన్ని శతకములు జ్యోతిషగ్రంథములు రచించినటుల శతకకవులచరిత్రము పేర్కొనుచున్నది గాని యాపుస్తకములనామములే తెలియవచ్చుటలేదు. అందులకుఁ బ్రయత్నించి కృషిచేయవలసియున్నది.

ఈశతకమునఁ బేర్కొనఁబడిన రాజలింగస్వామి రేపాలలోని యర్చాదైవతము. రేపాల మునగాల

సంస్థానములో మునగాలకు ఐదుమైళ్ళదూరములో నున్నది. విచారింప నాయూర రామలింగస్వామిదేవళము గలదని తెలిసినది. కవి వీరశైవుఁడైనకతన రామశబ్దసహితముగ లింగశబ్దము నుచ్చరింపనొల్లక రాజలింగమని పేర్కొనినటులఁ దోఁచుచున్నది. మతావేశపరవశు లిటులఁ జేయుటలో నించుకేనియు వింతలేదు.

ప్రకృతశతకము నూటయిరువదియేడు సీసపద్యములతో నిండియున్నది. శతకకవిత ధారాశోభితమై సులభసాధ్యమగు భాషలో మృదుమధురముగా నున్నది. అందందు వ్యాకరణదోషములు గూడఁ గలవు. వేంకటశివుఁడు మతావేశము గలవాఁడగుటచే నీశతకమున శివునికంటె దైవము లేడనియు నితరదైవతములు శివభక్తులనియు నీశ్వరశబ్దవాచ్యుఁడగు శివుఁడే నిఖిలదేవస్తుత్యుఁడనియు భస్మము రుద్రాక్షలు బ్రాహ్మణుఁడు ధరించితీరవలెననియుఁ గొన్ని పద్యములలో బోధించెను. మఱికొన్ని పద్యములలో స్కాందాదిపురాణములనుండి విషయసంగ్రహము గావించి శివపరేశ్వరత్వము పలుమాఱు స్థాపింప యత్నించెను. గంగ విష్ణుపదోద్భవియనుసంశయము, బ్రహ్మతలఖండించుటచే శివునకు బ్రహ్మహత్య వచ్చినదనువిషయము శివుఁడు మోహి

నిని జూచి యపభ్రంశముగ వర్తించెననునంశము భస్మాసురకథ సహజమతాభిమానము నాధారపఱచి కొని ఖండించినాఁడు. శివునకు నీశ్వరత్వమారోపించుటయే కర్తవ్యముగాఁ బెట్టుకొని యీకవి పలుతావుల నితరదైవతదూషణము బ్రాహ్మశాఖలలోఁ జేరినయితరులనింద విరివిగాఁ గావించియున్నాఁడు.

పరమతనిందాగర్భితముగ శ్రీగిరిమల్లేశ, వీరభద్రశతకాదులు రచించిన కొమఱ్ఱాజు రామలింగకవి యీవేంకటశివునకుఁ బినతండ్రి యగుటచేఁ గాఁబోలు అన్యదైవదూషణమునఁ దండ్రినటులుండుననుచున్నాఁడు. మొత్తముమీఁద నీరాజలింగశతకమును వీరశైవమతసిద్ధాంతబోధకమని చెప్పవచ్చును. ఇందు బసవేశ్వర, సోమనాథ, మల్లికార్జునాది వీరశైవులు నెలకొల్పిన సంప్రదాయములు లక్ష్యమునందుంచి వ్రాయఁబడినపద్యములు పెక్కులు గలవు. శైవమతప్రతికూలురు కొందఱు పురాణములలో శివునకుఁ గలయీశ్వరత్వము లోపింపఁజేయుటకుఁ గొన్ని కల్పితకథలుఁ జేర్చిరనియు భాగవతమునఁ బోతరాజునైతము విష్ణుమతాభిమానవశమునఁ గొన్ని శివప్రాముఖ్యముఁ దెలుపుకథలు లోపించెనని యీక్రిందిపద్యములోఁ దనయభిప్రాయము తెలిపియున్నాఁడు.

సీ. భాగవతంబునఁ బాత్రుఁడై కవి
వాస్తవంబులు కొన్ని వదలినాఁడు

... ...

దక్షాధ్వరమునకు దనుజారి వచ్చిన
లేదని చెప్పెను

... ...

శ్రుతియుఁ బలుకుట పోతన చూడఁడేమొ. (చూ. ౧.౨.౫)

ఇటులె మతావేశములగు నంశములకు నితరమతనిందలకుఁ దార్కాణలు కాంచనగును. కేవలమతధర్మములు దెలుపు శతకకదంబములో నీశతకమొకటియైయున్నది. చిరకాలముక్రింద నీశతకము తప్పుల తడికగా ముద్రింపఁబడి యుంటచేఁ గవిభావానుసారముగఁ గొంత సవరించి శుద్ధప్రతి సిద్ధపఱచి యీశతకము ప్రచురించితిమి.

ఈశతకకర్త రమారమి 40సంవత్సరముల క్రిందట లింగైక్యము నొందెను. శైవమతోద్బోధకమగు అన్యవాదకోలాహల మంతప్రౌఢముగా నీశతకము లేకున్నను ఇందలిపద్యములు సుబోధకములై మతావేశమున కనుగుణమ్ముగ నుద్రేకకరములుగా నున్నవి. ఈకవి యితరగ్రంథములకొఱకాంధ్రులు యత్నించిన వీరశైవమతగ్రంథమండలికి దోడ్పడినటు లగును.

నందిగామ } ... ఇట్లు భాషాసేవకులు,
1-1-26 } శేషాద్రిరమణకవులు, శతావధానులు.

ఓమ్.

కొమఱ్ఱాజు వేంకటశివకవిప్రణీత

రేపాల రాజలింగశతకము

సీ. శ్రీగిరీశ్వర నీదుసేవ ముక్తికిఁ ద్రోవ
నీనామ మఘవార్ధి నిల్పునావ
సిరులిచ్చు చెలిపొందుఁ జేసెఁగా నీకావ
త్రిపురవాసులఁ ద్రుంచు కలివె కేవ
మునిపుత్త్రుమొఱ విని చనితివా దయఁ గావ
మామసుదలగొట్టు మాటలావ
చలిమలసుత నేలఁగలవాఁడవే నీవ
వేల్పులు జాలిరే విషము ద్రావ
గీ. సకలసురలందు బ్రాహ్మణజాతివీవ
చావుపుట్టుక లేకట్టిసామి గావ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ
రాజితశుభాంగ రేపాలరాజలింగ. 1

సీ. నీవు బట్టినవిల్లు నేటైనఁబల్ గట్టు
పసమీఱు మీవారి బుసలగొట్టు
నీజటాజూటంబు నిల్వ గంగకుఁబట్టు
నఱిమేను పార్వతికైనదెట్టు
నీరథచక్రముల్ నిలువకరుగు రట్టు
నీముఃఖంబున కగ్ని నీటిబొట్టు

నీగళచ్ఛాయకు నీగును చలినట్టు
విను నీనివాసంబు వెండిచట్టు
గీ. మట్టుమీఱిననీచర్యలెట్టు కట్టు
పఱచి వాక్రువ్వఁగను బల్లపడుటదెట్టు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత... 2
సీ. చలిమలసుత నీకు వలసినపెన్ రాణి
ముసలియెద్దే మీకు మిసిమి ఘోణి
ఆకాశమే మీకుహాళ్ళరమ్యమగువేణి
చాలదు మీకథల్ జదువ వాణి
అంబరంబయ్యె మీ కఖిలదిశాశ్రేణి
పరమేశ మీకయ్యె శరధితూణి
భక్తసంరక్షణాస్పదమగు మీపాణి
తలఁప మీపేస్వాలు బలుపరాణి
గీ. లీల గణియింప వేదము లేనిరాణి
మీకరంబుననున్న దే మేలిద్రోణి
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత... 3
సీ. నాసలికన్నాకకు బుసబుసమనునిల్లు
కన్నెవడినాఱ్పపై గంగబల్లు
సగముజేసెఁగదయ్య సత్తి నిన్ బల్ పెల్లు
తలకెక్కె మరుగాలు తగనిగోల్లు
వంచితే వంగక దెంచినఁ దెగువిల్లు
గండిగా వలపటిబండికల్లు

పెద్దకొంఘురునకెట్లు పెండ్లి గానిదిగుల్లు
దండిపాములపొత్తు గుండెరఘుల్లు
గీ. ఇట్టిగృహభార మహహా మీాకెట్టు జెల్లు
చున్నదో కద జేరు మాయున్నయిల్లు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత... 4

సీ. కల్పవృక్షము గొప్పకలముగాఁదగె నోయి
యంబుధిజలము లేనయ్య † శాయి
భూమిఖండములె సంపుటముగాఁ బడె హాయి
వనజసంభవురాణి వ్రాయుతాయి
మీాచరిత్రంబులు మించినవామ్నాయి
సంపూర్తి లిఖియింపఁ జాలదోయి
ఇతరులు లేఖనకెత్తుదురే చేయి
శక్త్యనుగుణనుతుల్ జేయమాయి
గీ. ఇవియు ఘననుగ శుభముల నిమ్ముభాయి
బ్రోవవలె గాశ దయ బేర్మి భావయాయి
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...5

సీ. బసవపురాణంబు బండితచారిత్ర
యనుభవసారంబు నఖిలశ్రుతుల
సహితచతుర్వేదసారంబు సోమేశ
భాష్యసద్గ్రంథముల్ సవ్యరీతి

† శాయి=సిరా.

రచనాధికారి వై రయమొప్ప పరవాద
భీకరుండనఁగను బృథివిలోన
రుద్రుఁడయ్యు బ్రతాపరుద్రునిసభ విష్ణు
వాదుల నోడించి వారికెల్ల
గీ. శైవదీక్షలొసంగిన శంకరుండు
పాల్కురికిసోమునకు నేను బ్రణుతిఁ జేతు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...౬

సీ. బసవాద్యసంఖ్యాత్యభక్తులఁ గొనియాడి
విఘ్నేశ్వరునిఁ జాల వినుతిఁ జేసి
వరదధీచ్యాదులఁ గరమొగి గణుతించి
నూతనశివభక్తనుతి యొనర్చి
నీమీఁదభక్తిని నే నేర్చునట్టులఁ
జెప్పఁబూనితినయ్య నీసపద్య
ములు గాన నిర్విఘ్నముగ జేయఁగా మీరె
కర్తలు తప్పులు గలిగియున్నఁ
గీ. బరసవేది యయస్థినితిభర్మమైన
పగిది మత్కావ్య మిల శ్రేష్ఠమగునుగాక
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...7

సీ. శంకర పరమేశ శాశ్వత సర్వేశ
కాలకాలాంతక గరళకంఠ
చంద్రశేఖర భీమశాంకరీహృదయేశ
శర్వ మహాదేవ శరనిభాంగ

ఫాలనేత్ర గిరీశ పంచాక్షరీరూప
భవహర పురహర భక్తవరద
గంగాధర సురేశ కంజాక్షసన్నుత
భుజగభూషణ దీనపోష సోమ
గీ. యనుచుఁ బఠియించువారికి ఘనతమీఱ
మోక్షసత్రంబు లేసినదీక్ష నీదె
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...8
సీ. వేల్పులందఱిలోన విప్రుండ వీవని
సకలవేదంబులు చాటుచుండు
కమలాక్షునుతు నీదుకంటను సమయింప
బ్రతికింపఁగలిగెనే బాలు నతఁడు
కమలాసనునితల ఖండించితివిగదా
మొలపించుకొనుశక్తి గలదె తనకు
గరళము భక్షించుతరి పంచియిమ్మని
సరివేల్పు లీకొనఁజాలి రెవరు
గీ. పశుపతివి నీవు సురలంతపశువులగుట
కివియె సాక్ష్యంబులగునయ్య భువనములకు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...9
సీ. సర్వేశ త్రిపురముల్ సాధించుపనికైన
సాధనంబులు వ్యర్థసాధనములు
ఫాలానలకరాళలీలలచే రిపుల్
ప్రగ్గిమాలిరి ధర బొగ్గులగుచు

రథము గుఱ్ఱంబులు రథ సారథియు ముల్కి
నుండి రైనది కార్య మెుండు లేదు
అధికారము లోనంగు కథఁజూడ వారల
మన్నించువిధముగా నెన్నఁదగును
గీ. దేవదేవ మహాదేవ దివిజరాజ
నామకుఁడ వీవె యితరుల నేమి చెప్ప
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత. 10
సీ. విధి కపాలంబును వింతగాఁ బేరులై
చాల మీయురమున వ్రేలుచుంట
మీనకూర్మవరాహమానవహరివామ
నం బిన నైదుజన్మంబులందు
శౌరిని శిక్షించి శరణన్న రక్షించి
కొమ్ముకర్పరయురు గోమరు పొంత్రి
మును చర్మకోలెమ్ముదృష్టమౌగు ర్తులు
గాఁగ మీరుధరించఁ గలిగియుంటఁ
గీ. చావు పుట్టుక లేనట్టిస్వామి వగుట
కివియె సాక్ష్యంబులై లేవె భువనములకు
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...
సీ. గ్రామాధికారిని గని యాశ్రయించిన
దేశవివాదలు దీర్పఁగలఁడె
దేశాధికారిని దినమాశ్రయించిన
లోకవాదము దీర్పఁ జూకఁగలఁడె

లోకాధికారిని నీకు మ్రొక్కెదనన్న
సర్వేశుపగిదియఁజాలఁగలఁడె
తమతమయధికారతారతమ్యంబులఁ
గొలఁదిగా ఫలమీయఁగలరుగాక
గీ. పశుపతిత్వముగల మీకుఁబలెను పశువు
లైనసురలోపఁగలరె నెద్దానికైన
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. బాదరాయణి తాను వారణాసీస్థుల
శపియింపఁదలఁచిన చంద్రమౌళి
కోపించి పొమ్మన్నఁ గ్రోధియై ప్రతికాశి
కట్టినఁ జెడియె నాకాలమందె
పద్మపురాణంబు బల్కెనాఁ డొకకొంత
వ్యాసకాశీఫలవ్యాప్తినొందె
నని స్కాందమునఁ జెన్నదదియుఁ గాదనిరేని
వైష్ణవులైనను వ్యాసకాశి
గీ. లోనఁ జావంగఁగోరరు మానుషంబె
హరియట వ్యాసుఁడనఁగను హర్షపడరొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...18
సీ. హరవృషమధ్యంబునందుండి వ్యాసులు
భుజమునెత్తి ప్రమాణపూర్వకముగ
నారాయణునకన్న వేఱెదైవములేఁడు
ముక్తాతికినియను మూర్ఖమతిని

నెత్తిన బాహువు లెత్తినట్లుగ వాక్కు
స్తంభనంబైనచో ధైర్యమెడలి
ప్రార్థింప హరివచ్చి పరమేశ్వరుఁడు తన
కర్తగాఁ జెప్పినకారణమున
గీ. విశ్వనాథుని గొనియాడి విగతభయదుఁ
డయ్యె ననిచెప్పె స్కాందంబు నమితముగను
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత... 14
సీ. దారుకావనఋషుల్ దైవంబు లేఁ డని
గర్వించినను వారిగర్వమణఁప
హరిభార్యగా మీరు నాముని పల్లెకు
వచ్చి నిర్వస్త్రులై వారిమనము
లుభయలు దొంగిల నోర్వక ఘూర్ణించి
వ్యర్థప్రయత్నులై వారు బ్రహ్మ
కడకేగిచెప్పినఁ జెడితిరి వారలు
హరిహరులనవిని యంతవచ్చి
గీ. శౌరిపీఠంబు లింగంబు మీరుగాఁగఁ
దలఁచి లింగార్చనలుచేసి ధన్యులైరి
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. పద్మనాభుండును బద్మజుండునుగూడ
ఘూర్ణించుకొన వారికలఁతఁదీర్ప
దేజోమయంబైన దివ్యరూపంబునఁ
దోఁచితి రదిచూచి తోయజాతుఁ

డరిగె పదముగన శిరముజూడఁగ బ్రహ్మ
నడచెను గనలేక వెడలివచ్చి
నిజకరిద్రైయె విష్ణు నిన్ను మెప్పించెను
నిజములాడక విధినిందితుండు
గీ. నయ్యె భువిఁ బూజలేకుండ నయ్యె మొగలి
రేకు మీపూజ కర్హంబుగాకపోయె
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. గతజన్మమున మిమ్ము మతిఁదలంపమి తప్పు
తప్పనియీజన్మ తనకుఁజెప్పు
నిప్పుడు మిముఁ గొల్వ నెఱిఁగితి నిదిముప్పు
ముందుజన్మంబున మొదలెముప్పు
పుట్టుటలేకున్నఁ బూజలే దదితప్పు
తప్పులుమూఁడు నాతలన నొప్పు
తప్పులొప్పులుగాఁగ దయసేయుటే మెప్పు
భక్తసంరక్షణాస్పదుఁడ వెప్పు
గీ. డఖిలలోకేశ సర్వేశ యఘువినాశ
నీటనెత్తము పాల నేనేటనొత్తు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. లూతయే వేదంబు లూతగాఁజదివెను
శాస్త్రముల్ భుజగ మేచాయజూచె
గజరాజు యేవిద్య గష్టతనేర్చెను
ఎలుక తా నేమంత్ర మెంతజేసె

కాటకోటిం బెట్టికవితఁ జెప్పఁగఁజాలె
గోడగూచి యేనీతిఁ బోడమి పెరిగె
నిమ్మవ్వ యేపాటిసొమ్ము నీ కిడెనయ్య
సాంఖ్యతొండఁడు యోగసరణిఁ గనెనె

గీ. శాస్త్ర ముఖ్యంబులివి భక్తకారణముగఁ
దలఁప మీకృప మోక్షంబు గలిగెగాని
భావభవభంగ గౌరిహృత్పద్మ భృంగ, రాజిత...

సీ. ఘనమృకండజుపైనిఁ గల్గినప్రేమయు
గన్నప్పయందలి గౌరవంబు
బసవేశ్వరునియందుఁ బ్రకటమౌ మీదయ
చెన్న బస్వనిమీఁదఁ బన్ను కరుణ
పాల్కురికిసోమేశుపైఁ బడ్డదృష్టియుఁ
జేరమరాయుపైఁ జెలఁగుకృపయు
మలహాణకవిపయి మన్ననగరికాల
చోళరాయనిపైని దాళిజాలి

గీ. గూడనామీఁదనుంచు మేజాడనైన
నేఁడు మీపాదములు విడనాడఁజాల
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. ఫక్కియందును రెండుచక్కనిబొల్లివి
శూలచక్రము లొక్కజాలుగలవి
గొల్లవ్రేతల మానికుంజరసతులను
జెఱచినా రిద్దఱు శిశువాకట

ఆలిపై యాండ్లను నార్జించుపనికిని
నుభయలచిత్తంబు లొక్కరీతె
సురలరక్షింపను నరభోజనులఁ జంపఁ
బూనినా రిరువురిపూన్కి సరియె
గీ. చావుపుట్టుక గలిగినసామి శౌరి
చావుపుట్టుక లేనట్టిసామి వీవు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. పంచాక్షరీమంత్రపఠనంబు పఠనంబు
పరమేశునందలిభక్తి భక్తి
శివునిబూజించెడిచేతులు చేతులు
కరకంఠునకు మ్రొక్కుశిరము శిరము
శ్రీగిరీశ్వరుఁ జేర్చుచిత్తంబు చిత్తంబు
శ్రీగిరిజాధీశుసేవ సేవ
భవుభక్తవరులది భజనంబు భజనంబు
వామదేవునుతించువాక్కు వాక్కు
గీ. అనుచుఁ దెలియక కొందఱు నధము లితర
మార్గములఁబోయి పుట్టుచు మడియుచుంద్రు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. ఇక్షుఖండంబున కొన్ని వంకరలున్న
దానిమాధుర్యంబు దరుగనట్లు
గంగోదకంబులు గలుషంబులై యున్న
జలమహాత్త్వం బేమితలఁగనట్లు

గోపుపాడుగున నెన్ని గోమారులుండిన
క్షీరంబులకు రుచి చెడనియట్లు
బాలుని వవ్యక్తభాషలై యుండిన
జననిజనకుముద్దు ప్రగ్గనట్లు
గీ. మత్కవిత్వంబునను తగ్గుమాటలున్న
భక్తిరసమధురంబు లోపంబుగాదు
...భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. దీర్ఘాయువులులేవు స్థిరమతులాలేవు
లేవు శాస్త్రజ్ఞానభాగవతులు
దుశ్చరిత్రలుపోవు దొంగనీతులుపోవు
పోదు కామక్రోధపుంజ మెపుడు
యాగంబులాలేవు త్యాగంబులాలేవు
లేదు సత్సంగతి లేశమైన
పాపంబులాలావు వాపోకలాలావు
లావుకు జన సేవ లక్షవిధుల
గీ. కలియుగంబిది యీరీతి ఘటనపడెను
మామహాదేవయన బ్రోవవా మహేశ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. అఱువది వేలేండ్లు నాయువు తండ్రికిఁ
బదియు నొక్కటివేలు ప్రతికిఁ బట్టి
ముగురుభార్యలతోడఁ దగసుఖించెను దండ్రి
కొడుకు పత్నికుఁడై కుత్తలమేలె

తంత్రిస్వర్గముకేగి దనుజాలమర్దించె
భూమిలో దశముఖు బొడిచె గొడుకు
ఆదియుగములయందె యాయాయితరముల
తారతమ్యత యెంతొ తక్కువయ్యె

గీ. నాయురర్థబలంబులు నంతకంత
కవనిఁ దగ్గుట కాశ్చర్య మరయఁ లేదు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. వాలినిఁ జాటుగాఁ గూలనేసినకాన
నెలుకవేటున కూరి యొగురవలసె
బలినంటఁగట్టినపాపంబునకు రాముఁ
డరిపాశబద్ధుఁడై యడలవలసె
కురురాజకొడుకులఁ గూల్చినయఘమున
హరికులక్షయుఁడౌట జరుగవలసె
మునిపత్నిహత్యకై మురవైరి జగతిలోఁ
బుట్టుచు బెరుగుచు గిట్టవలసె

గీ. నంతవారికిఁ గృతకర్మ మనుభవంబు
గలిగె నింకెవ్వరికిఁ దప్పఁగలదు కర్మ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. శ్రీకృష్ణుభార్య లంచితగుణ లెనమండ్రు
భర్తపోయిననిరాఁద బ్రతికి రకట ?
గోవిందుపిమ్మట గోపికలందఱు
బోయలకవగూడఁ బోయి రకట?

శ్రీహరిచేఁ గర్మదేయుఁ బ్రాప్తము లేక
ననుదేవుఁ డిల్లఁగావలెను నకట ?
పాండవుల్ శౌరికి బంధులు భక్తులై
కడు యిడుముఁబడుల్ గాంచి రకట?
గీ. అంతవారికిఁ గృతకర్మ మనుభవంబు
గలిగె నింకెవ్వరికిఁ దప్పఁగలదు కర్మ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. అవిముక్తయుండుండు నప్పండుగాకుని
కర్మచే వ్యాసులు [illegible]
బృంగనుకోటిచిత్తవృత్తి రా[illegible]
సీతావియోగతఁ జెందవలెను
ననుజుఁడు [illegible]మనఘుఁడున బద్ధుండు
కాళ్లుచేతులు కొండిగాఁగవలెను
గౌతముభార్యను గామించి సురరాజు
తనువెల్ల రోఁగుడై మనఁగవలెను
గీ. నంతవారికిఁ గృతకర్మ మనుభవంబు
గలిగె నింకెవ్వరికి తప్పఁగలదు కర్మ
..భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. బ్రాహ్మణ్యమునకుఁ దగు భస్మధారణయును
భస్మోపనిషదర్థఘటికిఁ గనరొ
వ్యాసవాల్మీకులు వారి గ్రంథంబులు
భసితమాహాత్మ్యంబుఁ బలుకుచుండఁగ

ర॰ యాగముంబులు వాయాడ భస్మము
గొనియాడుచుండుట వినను రాదొ
వేదముల్ స్మృతులును వివిధంబుల భస్మ
ధారణ ముఖ్యముగా దారి విసరొ
గీ. జగతి విప్రులు గొందఱు నిగమ మెఱిఁగి
భస్మ ధరియింప రెట్టిదౌర్భాగ్యగుణమొ
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజలి...
సీ. ముఖబాహుజాలకును సుఖము త్రిపుండ్రంబు
వైశ్యుల కగుజామీ వర్తులంబు
నర్ధచంద్రనిరీతి హార్షంబు నాలవ
జాతి యితరులకెల్ల జాతి యూర్ధ్వ
పుండ్ర మంచని భస్మ బూయువిధంబులు
బహుగ్రంథములయందుఁ బలుకఁబడిరొ
నన్యజాతులకైన నాయూర్ధ్వపుండ్రంబు
భస్మచే నినిగదా పథముగలిగె
గీ. జగతి విప్రులు గొందఱు నిగమ మెఱిఁగి
భస్మ ధరియింప రెట్టిదౌర్భాగ్యగుణమొ
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజలి...
సీ. ఉపనీతుండగువేళ విపరీతమే నయా
భువి నాందిముఖవిప్రభోజనము
భస్మధారణ గోచి పంచశిఖల్ [illegible]
దండంబు భిక్షయుఁ దనర [illegible]

మంత్రోపదేశంబు మఱి యగ్ని ముఖమున
గద చేయునవి దీని క్రమముచూడ
రుద్రచిహ్నలఁజేసి రూఢిగా ద్విజుఁడయ్యెఁ
గానిచో బ్రాహ్మఁడుగాఁ డతండు
గీ. జగతి విప్రులు గొందఱు నిగమమెఱిఁగి
భస్మ ధరియింప రెట్టిదౌర్భాగ్యగుణమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. ఉపనయనాగ్ని యందుండుభస్మముఁ దాల్ప
కుండిన సిద్ధిలేకుండు నగ్ని
వైశ్వదేవాగ్నిలోపల నుండుభస్మంబు
ధరియింపకుండినఁ జెడును కర్మ
ప్రేతకార్యములందుఁ బెట్టంగవలె భస్మ
బెట్టకుండినప్రేత తిట్టఁగలఁడు
క్రతుకర్త యగువాఁడు క్రమముగా భస్మంబు
దాల్పఁడేనియు సేయఁదగఁ డతండు
గీ. జగతి విప్రులు గొందఱు నిగమమెఱిఁగి
భస్మ ధరియింప రెట్టిదౌర్భాగ్యగుణమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత... 81
సీ. వాల్మీకి కుంభజ వాసిష్ఠ గౌతమ
వ్యాస పరాశర వామదేవ
పర్వత దూర్వాస భరత మార్కండేయ
కణ్వ దధీచ్యాదిమునులును

విధి విష్ణు రవి చంద్ర బుధ బృహస్పతి శచీ
పతి ముఖులగునట్టిపరమసురలు
బలి బాణ రావణ బహుళేంద్ర తారక
శూర పద్మాసుర సోమ హరులు
గీ. భస్మ ధరియించి రని గ్రంథబహుళమున్న
వినియు దెలియరు కొందఱీ వెఱ్ఱియేమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. భస్మనిషేవణ భస్మధూళనములు
భస్మధారణమనఁ బరగుమూఁడు
విధులలో స్నానంబు వెనుకజన్మాఘముల్
మొదలంట జెడుటకు ముఖ్యమగును
తనుగుణంబులదోషతతి నణంగింపఁగాఁ
జాలు నుద్ధూళనసంజ్ఞక్రియయు
వేధదుర్లేఖలు వెడలింప మోక్షంబు
లొసఁగ ధారణకును బొసఁగుశక్తి
గీ. భస్మమునుగూర్చి దగుగ్రంథబహుళమున్న
వినియుఁ దెలియరు కొంద ఱీవెఱ్ఱియేమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ,రాజిత...
సీ. భూతభేతాళముల్ పొరిబుచ్చఁగలశక్తి
బ్రహ్మరాక్షసులను బట్టుధాక
కామినీగ్రహములఁ గవిరన్నఁగలతీవి
మోహినీగ్రహముల ముంచునాహా

శివవైష్ణవు లెల్లు జేరరానిమహత్తు
జైనబౌద్ధులద్రుంపఁ జాలుగుణము
శాకినుల్ ఢాకినుల్ జడిసెడి రౌద్రంబు
శివభక్తులకు సిరుల్ సేయుగరిమ
గీ. భస్మమునకె కాక యొంటికి నీపగిదిగలదె
వినియు దెలియరు కొందఱ టీవెఱ్ఱియేమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. తపసియై వనమునకుఁ దర్లిపొయ్యెవేళ
దాశరథియు భస్మధారియయ్యె
మోక్షార్థియై శైవదీక్షఁగొన్నప్పుడు
దాశరథియు భస్మధారియయ్యె
రామలింగము నిల్పఁ గామించినప్పుడు
దాశరథియు భస్మధారియయ్యె
అశ్వమేధముఁ జేయునవసరంబందున
దాశరథియు భస్మధారియయ్యె
గీ. వ్యాసవాల్మీకకావ్యముల్ వసుధలేవె
చూచియుఁ దెలియఁజాల రిచోద్యమేమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...85
సీ. భస్మంబు ధరియింపఁ బాపముల్ విడిపోవు
భస్మంబు సిరులొసఁ పరసవేది
భస్మంబు రోగార్తిభంజనకరమగు
భస్మంబు వైరులఁబట్టఁ జేయు

భస్మంబు త్రైలోక్యపద మబ్బఁగాఁజేయు
భస్మంబు సుగుణముల్ బాదుగొల్పు
భస్మంబు సుజ్ఞానపదముఁ జూపఁగఁజాలు
భస్మంబు మోక్షమన్ ఫల మొసంగు
గీ. ననుచు మొఱలిడు వేదంబు లధికముగను
వినియుఁ దెలియరు కొంద ఱీవెఱ్ఱియేమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...36
సీ. జలమిశ్రితసుభస్మ మిలను బూయఁగవలెఁ
గాలత్రయంబున ఘనగృహస్థు
తక్కినయాశ్రమతతిసతుల్ బొడి భస్మ
ధరియింపవలె శ్రుతిధర్మ మిదియ
శాస్త్రోక్తమగు విరజాభస్మముఖ్యంబు
హార్షమౌ వైశ్యదేవాజ్ఞజంబు
గాకున్న శ్రోత్రియాగార యోగాగ్ని దా
భూతియు ధరియింప నీతియనుచు
గీ. శ్రుతులు స్మృతులును జెప్పుటఁ జూచి యెఱిఁగి
భస్మధరియింపఁ వొల్ల రీపాపమేమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...37
సీ. భస్మధారణవిధి పరిమితిఁజెప్పెదఁ
బంచశిఖల్ వక్త్రబాహుమూల
ములను భ్రూమధ్యమంబునఁ దగునాసికా
మూలంబు ద్విశ్రవోమూలములను

యురమున స్తనముల నుదరమందున నాభి
జాను పృష్ఠంబున జంఘలందు
రత్నకోటిరహారరత్నకాంచిగళముల
భుజయుగ్మమునఁ గరమూలములను
గీ. భావపులమధ్య నూరువు పాదములను
ముప్పదారగుస్థానముల్ ముఖ్యమగును
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత....
సీ. నియతి రుద్రాక్షోపనిషదర్థములు విని
రుద్రస్వరూపిగా రూఢిగలిగి
యామ్నాయములయందు నాగమంబులయందు
రుద్రాక్షధారణ భద్రమనుచు
సకలవిధులఁజెప్పె శాస్త్రాళి మొదలైన
శక్తిసంఘము మహానిసముదయంబు
దేవదానవకోటి భావశుద్ధినిదాల్చి
నారుగా రుద్రాక్షపేరు లభవ
గీ. తొలమి రుద్రాక్షధారణ గలుగునదని
భక్తిగను ప్రెల్కినను మోక్షపదవిగల్లు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. పదునాల్గుముఖములు పదునాల్గుభేదముల్
పదినల్వు రధిపతుల్ పదియు నాల్గు
విని తొంగపద్ధతుల్ తనువున ధరియించు
విధులు వెతింగింతు వివరముగను

ముదమొప్పఁగా నేకముఖముఖ్యమైయుండు
నదరుగా దొరకును నచటనచట
నూర్ధ్వమధోముఖయుక్తిని గనవలె
నూర్ధ్వముఖంబైన నొప్పియుండు

గీ. ధన్యమైయుండు రుద్రాక్షధారణంబు
నిగమమంత్రోక్తి బూజింపఁ దగినదగును
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. సకలపాపంబులు సమయింపఁగాఁజాలు
ధరణిలో రుద్రాక్షధారణంబు
సతతంబు కాశివాసముచేయుఫలమిచ్చు
ధరణిలో రుద్రాక్షధారణంబు
నిరతంబు శ్రీశైలనిలయపుణ్యముకొద్ది
ధరణిలో రుద్రాక్షధారణంబు
పరగ శివజ్ఞానపరునిగావించును
ధరణిలో రుద్రాక్షధారణంబు

గీ. రుద్రరూపంబుగా మది రూఢిగల్గి
తనువునందున రుద్రాక్షఁ దాల్పవలయు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. శంకర మీయక్షజాతంబులగుటను
రుద్రాక్షనామంబు రూఢియయ్యె
సంసారదుఃఖముల్ సంహరింపంగను
రుద్రాక్షనామంబు రూఢియయ్యె

దుష్టులదుఃఖించి తొలఁగునట్లుగఁ జేయ
రుద్రాక్షనామంబు రూఢియయ్యె
భవులకు మోక్షసంప్రాప్తిఁ గూర్పుటఁ జేసి
రుద్రాక్షనామంబు రూఢియయ్యె
గీ. జగతి రుద్రాక్షతో సరిచేయఁదగిన
పూసలే లేవు కల వన్న దోసమయ్యె
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...

సీ. శంకర దేవేశ జ్వలన పద్మాసన
కాలాగ్ని రుద్రుండు కార్తికేయుఁ
డన వాసుకియు వినాయక భైరవుఁడు శౌరి
యీశాన భాస్కరుఁ డలమి స్కంద
హరుఁడును పదినల్వు రధిపతుల్ రుద్రాక్ష
లకు నేకముఖ మొదల్ ప్రకటముగను
శ్రీగలరుద్రాక్ష లాగమంబులయందుఁ
గొనియాడఁదగిరౌ నీకుతలమందు
గీ. శాస్త్రసమ్మతి రుద్రాక్షసరులు దాల్ప
వలయు మోక్షంబు నే ప్రొద్దువలయు వారు
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...

సీ. శిఖను నొక్కటియును శిరమున ముప్పది
రెండు మూర్ధ్నిని మాలనిండుగాన
ముప్పదారును కర్ణముల నాఱు, గంఠంబు
నందు ద్వాత్రింశతి నమరవలెఁ ప్రా

మున నైదుశతములు ఘనబాహువులకును
బదియాఱు బదియాఱు బదియు రెండు
బది రెండుగరముల బరగ నష్టోత్తర
శతమౌను జపమాల హితవుమీఱ
గీ. రెండునూఱుల ముప్పదినుండు మెండు
వరకిరీటంబు నీరీతి వలయుఁ దాల్ప
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. శిఖ నేకముఖియును శిరమున ద్వాదశ
ముఖియు నేకాదశముఖియు మూర్ధ్న
మునకు శ్రుతులపంచముఖి సప్తముఖి దశ
ముఖి షష్ఠముఖి యష్టముఖియుఁ గంఠ
మునకు నురోదేశమునకుఁ జతుర్ముఖి
తగు బాహువులఁ ద్రయోదశముఖియును
ద్వాదశముఖి మణిబంధనంబునకుఁ జతు
ర్దశముఖి జపమాల తనువహించు
గీ. నన్ని ముఖముల రుద్రాక్షలగు కిరీట
మునకు నని తెల్పుకొనరయ్య ముదముమీఱ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. కాయశోషణ జేసి కష్టమందుటకంటె
పంచాక్షరీమంత్రపఠన మేలు
కాశీగయాదులు గలయదిరుగుటకంటె
పంచాక్షరీమంత్రపఠన మేలు

పవనబంధనఁ జేసి బాధలొందుటకంటె
పంచాక్షరీమంత్రపఠన మేలు
సాంఖ్యయోగాదులజాడఁ బోవుటకంటె
పంచాక్షరీమంత్రపఠన మేలు
గీ. పాపము హరించు ఘనమోక్షపదవినిచ్చు
పరమపంచాక్షరీమంత్రపఠన మిచ్చు
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత... 46
సీ. ధర యజుర్వేదమధ్యతారహారములోన
పంచాక్షరం బనుపతకమలరు
ప్రథమద్వితీయముల్ ప్రకృతియుఁ బిమ్మట
రెండును బురుషుఁడు నుండి కొదువ
సంయోగమగు శివశక్తియుక్తము మంత్ర
ములకెల్ల జననిగాఁ దలఁచవలయు
గురుమూర్తిదయఁ బేర్మిఁ గొని న్యాసధ్యానాది
కములతో జపియింపఁగలదు ముక్తి
గీ. గాన నీమంత్రరాజంబుఁ గాంక్ష సేయు
వారె మోక్షాధికారులు వేయునేల
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...
సీ. పంచాక్షరీమంత్రపఠనవేదియు నొప్పు
నిను వేడుకొననేల నీలకంఠ
ఘనతపంచాక్షరీ కల్పకం బబ్బిన
నిను వేడుకొననేల నీలకంఠ

చిత్రపంచాక్షరీ చింతామణియు గూడ
　　నిను వేఁడుకొననేల నీలకంఠ
భవ్యపంచాక్షరీ పారిజాతంబచ్చె
　　నిను వేఁడుకొననేల నీలకంఠ
గీ. నిన్ను నన్నుగఁ జేయఁగా నేర్చినట్టి
మంత్రరాజంబు దొరకింది మాకుఁ కేమి
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. మహితపంచాక్షరీ మహిమయుఁ దెలుపంగ
　　వాణిపతికినైన వశముగాదు
మహితపంచాక్షరీమహిమయుఁ దెలుపంగఁ
　　బలుకుఁజేడియకైనఁ దెలియఁబడదు
మహితపంచాక్షరీమహిమయుఁ దెలుపంగఁ
　　జిలువఱేఁడైనను బలుకలేఁడు
మహితపంచాక్షరీమహిమయుఁ దెలుపంగ
　　జంభారికైనను శక్తిలేదు
గీ. గాన పంచాక్షరీమంత్రఘనతఁ దెలుప
మంత్రరూపుండనగు నీవు మాకుఁగలవు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. పంచాక్షరీమంత్రపఠనఁ జేసినయంత
　　బ్రహ్మహత్యాదులు బాయఁగలవు
పంచాక్షరీమంత్రపఠనఁ జేసినయంత
　　నుపపాతకము లవి యుండఁబోవు

పంచాక్షరీమంత్రపఠనం జేసినయంత
సంసారదుఃఖముల్ సడలఁగలవు
పంచాక్షరీమంత్రపఠనం జేసినయంత
మాతృగర్భావస్థ మఱగిపోవు
గీ. తల్లి దాతయు నేతయు దండ్రియగుచు
భుక్తిముక్తులు దయసేయుమూల మిదియ
..భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...
సీ. కుంభసంభవువల్లఁ గొనియు పంచాక్షరి
దశరథరాముండు దా జపించె
దూర్వాసుదయ సేర్చి తొల్లి పంచాక్షరి
శౌరియు రాముఁడు జపితలైరి
తండ్రియు దయసేయ తపసియై పరశురా
ముఁడును పంచాక్షరి నుడివెగాదె
వరదధీచ్యాదులు గరము పంచాక్షరీ
మంత్రంబు జపియించి మహిమగనిరి
గీ. మంత్రసంతతి కిది మూలమంత్రమయ్యె
నిహపరసుఖంబు లిచ్చుట కిదియె త్రోవ
..భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...61
సీ. పంచాక్షరీ యనుబలువైన నావచే
దరిలేనిదుఃఖాబ్ధి దాఁటవచ్చు
పంచాక్షరీయను ప్రబలవజ్రాయుధము
ఘోయని భవలతల్ గోయవచ్చు

పంచాక్షరీ యనుభానుదీప్తులవల్ల
నిరయమ స్తకమును నణుకవచ్చు
పంచాక్షరీ యనుబహుళమహానగ్ని చే
ఘనజవనాటవిఁ గాల్పవచ్చు
గీ. మోక్షలక్ష్మిప్రదాయకదీక్షితంబు
మహిని పంచాక్షరియె యన్యమంత్రమేల
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. ప్రణవయుక్తంబుగాఁ బంచాక్షరీమంత్ర
పఠనంబు దగునయ్య బ్రాహ్మణులకు
నితరవర్ణంబుల కెల్లసుందరులకుఁ
బ్రణవహీనంబుగాఁ బఠన మేలు
అష్టాదశావర్తి నక్షరలక్షగా
జపియింప సిద్ధినిఁ జెందవలయు
ప్రతిపునశ్చరణకు బ్రాహ్మణభోజనా
ద్యఖిలవిధులు జేయ సుఖముగలుగు
గీ. మోక్ష మఱచేతిదై యుండు దీక్షలేక
చేసినను మేలె పాపముల్ చెడుట నిజము
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. గతజన్మసుకృతసత్కారణంబునఁ జేసి
గురుఁడు పంచాక్షరిగరిమ నొసఁగు
గతజన్మసుకృతసత్కారణంబునఁ జేసి
పంచాక్షరీమంత్రపఠనగల్గు

గతజన్మసుకృతసత్కారణంబునఁ జేసి
పంచాక్షరిని సిద్ధిఁ బడయనగును
గతజన్మసుకృతసత్కారణంబునఁ జేసి
పంచాక్షరియె మోక్షపదముఁ జూపు
గీ. దుష్కృతుల కిది గల్గుట దుర్ఘటంబు
సుకృతమతులకు దొరకుట సులభమగును
... భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. పంచాక్షరీమంత్రఫలమె కా క్రీడికిఁ
బాశుపతాస్త్రంబు బడయనగుట
పంచాక్షరీమంత్రఫలమె కా చక్రికి
ద్రౌణియస్త్రజ్వాలఁ దప్పనిడుట
పంచాక్షరీమంత్రఫలమె కా రాముండు
దశముఖుఁ జెగటార్చుదశను గనుట
పంచాక్షరీమంత్రఫలమె మార్కండేయుఁ
డవనిదీర్ఘాయుష్య మమరనుంట
గీ. భారతము శివగీతలు భాగవతము
స్కాందమాదిగ గ్రంథముల్ సాక్షిగలవు
... భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. శైవపంచాక్షరీజపమును ముఖ్యంబు
విమలమంత్రోద్ధారవిధియు వినుఁడు
మొదల నకారంబు ముందు మకారంబు
పిదప శికారంబు గదిసి వకార

వాకారము యకారమై ఖరి లిఖయింప
పంచాక్షరంబులై ప్రబలుచుండు
ప్రణవంబుతోఁగూడి భవ్యషడక్షరి
యగునని షణ్ముఖుం డధికప్రేమ
గీ. మున్నుఁజెప్పెను గొందఱు మూర్ఖులగుచు
విప్రు లుపదేశమంద రివింతయేమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. బ్రాహ్మణజనములు భక్తితోడను లింగ
మును మేనదాల్చుట ముఖ్యమనుచు
వేదాగమంబులు నాదారకను బల్కు
చున్నవిభక్తిచే విన్నఁజాలు
విష్ణ్వాదిసురలును వేత్తలౌమునులును
మణిదారుమృచ్ఛిలామయముశైన
లింగముల్ ధరియించి రంగుగాఁ బూజలు
చేయుట వ్యాసులు చెప్పినారు
గీ. ధరను గొందఱు దనులింగధారణంబు
గాకపోవుట వారిదుష్కర్మ గాక
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. ధర యిష్టలింగంబుఁదగు స్థూలమునకును
సూక్ష్మమునకునౌను శుభము ప్రాణ
లింగంబు మూఁడవయంగమౌకారణ
మున భావలింగంబు ముదమువిూఱ

ధరియింపవలెనని మొఱయును శ్రుతులన్ని
తెలిసి తెలియనివారిఁ దెలుపుటరిది
యాణువాదిమలత్రిహరణంబు గావించి
మాంసపిండంబును మంత్రపిండ
గీ. ముగను చేసియు గురుమూర్తి నిగమసూక్తి
శిష్యునకు లింగధారణఁ జేసి బ్రోచు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రామలిం..

సీ. లింగధారిఁ గని లొంగి మ్రొక్కినఁ జాలు
పాపాటవులు గాలి భస్మమగును
లింగధారిఁ గని లొంగి మ్రొక్కినఁ జాలు
దుఃఖాంబుదములన్ని తూలిపోవు
లింగధారిఁ గని లొంగి మ్రొక్కినఁ జాలు
జన్మబీజము మొదలంట నుసిపోవు
లింగధారిఁ గని లొంగి మ్రొక్కినఁ జాలు
బుణ్యపదార్థనిధుల్ పొంగుచుండు
గీ. ననినచో లింగధారణ ఘనసుభక్తి
నైనవారలు మాహాత్మ్యమగుట యరుదె
భావభవభంగ, గౌరిహృత్పద్మభృంగ, రామలిం..

సీ. అంగమందున లింగ మమరియుండినవాఁడు [illegible]
[illegible]
అంగమందున లింగ [illegible]
శాంతవిప్రుండైన [illegible]

అంగమందున లింగ మమరుచున్నట్టివాఁ
డనువర్తనుండైన యమునివరుఁడె
అంగమందున లింగ మమరియుండనివాఁడు
వరసోమయాజైనఁ బరమఖలుఁడె
గీ. నసెడియర్థంబు స్కాందంబునందు గలదు
వినరు చదువరు కొంద ఱీవింతయేమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత ...
సీ. తనువులు మూఁటను దగినవస్త్రంబుల
మూఁడులింగంబుల ముడిచికట్టి
ఇష్టంబు ప్రాణమం దింపుగా లగియించి
భావమందునఁ జేర్చి పరిణమించి
తనయందు లింగంబు దాను లింగమునందుఁ
జొచ్చి లోవెలుపల నిచ్చ మఱచి
లింగంబు తానయై లింగవర్తనుఁడైన
లింగైక్యసమరసలీనుఁ డగును
గీ. నట్టిపురుషుని సాంగత్య మతనిసేవ
గలుగు మీకృపగలిగినఘనులకెల్ల
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. అద్వైతసిద్ధైరనాతని ఘటవర్త
నములు ద్వైతంబులై యమరుచుండు
గాని స్థూలాంగంబు గలయంతమట్టును
స్థూలలింగంబందుఁ దొలఁగకుండ

ధరియించి పూజింప ధర్మమైయుండును
స్థాలంబు లింగమై శుద్ధిఁ గనదు
కొదువరెంటను నీశుఁ గూర్చితియని చెప్పి
బొదలాది దేవుని బుట్టలందు

గీ. దాచి పూజింపఁదగదు సద్వైతు లిట్లు
సేయ దేవార్చనలు సిద్ధిఁ జెంద వెపుడు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. ద్వైతుఁడై యుండె నద్వైతుఁడై యుండెను
దనువర్తనలకును దలఁగనపుడు
తనదైవమెప్పుడు దన కలినాభావ
సంబంధిగా నుంచఁజాలవలయు
నట్లుసేయక సంతులందు శౌచాలయందు
నుంచి పిల్లలపూజ నుంచి వచ్చి
నామనిచెప్పుట నగుబాటుగా కిది
శ్రేష్ఠవర్తనమని చెప్పఁదగదు

గీ. దేవుఁ డొకఁ డైవసరె స్థాలదేహమందుఁ
జేర్చి విడనీక గొల్చుట శ్రేష్ఠమగును
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. శివునిప్రసాదంబు శ్రేష్ఠంబుగాదని
భుజియింపఁ గొందఱు [illegible]
వారుదు మా [illegible] మగుంబుగాదు
[illegible]

జ్ఞానహీనం బిది సత్యవాక్యముగాదు
శివునిపై వేద్యంబు శిరము మొదలు
పాదయుగ్మముదాఁక భక్తితోఁ బూసియు
భుజియించెఁ గృష్ణుండు పూర్వమందు
గీ. ననుచు శ్రీభాగవతమున వినఁగఁ జెప్పె
నింద్య మనువారలే బుద్ధిమాంద్యు లకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...64

సీ. పిత్రర్పితాన్నంబుఁ బ్రియమొప్ప భోక్తలు
బ్రాహ్మణోత్తములు చేయఁ బనికివచ్చు
ధర పితామహులకూడు ధన్యులౌభోక్తలు
బ్రాహ్మణోత్తములు జేయఁ బనికివచ్చు
ప్రపితామహాన్నంబు భవ్యులౌభోక్తలు
బ్రాహ్మణోత్తములు జేయఁ బనికివచ్చు
విష్ణ్వర్పితాన్నంబు వేత్తలౌభోక్తలు
బ్రాహ్మణోత్తములు జేయఁ బనికివచ్చు
గీ. గాని శర్వప్రసాదంబుగాదు గొనఁగ
ననెడిదుష్టులమాటలు వినఁగఁదగదు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత....

సీ. శ్రాద్ధకాలంబున శ్రద్ధతోఁ బెట్టెడు
పిండత్రయంబుచేఁ బ్రేత లంత
సుగతిగందు రటన్న సూత్రంబు లున్నవి
మధ్యపిండము పుత్రకాముఁడయ్యె

నాపిండ మాకర్త కర్ధాంగి యగుసతి
సేవింపవలె నని చెప్పె శ్రుతియుఁ
దత్ప్రసాదము గొన్న తరుణియు సంతాన
వంతురాలగు నని వార్తగలదు
గీ. శివప్రసాదంబుగొనఁగ నిషిద్ధమెట్లు
భక్తిహీనులవాదముల్ పాటిగావు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత..
సీ. పంచభూతంబులు బరమేశ్వరప్రసాద
మైయుండె వ్యతిరిక్తమైనదెద్ది
అష్టమూర్తులు భవునంగసంభవులైరి
హరప్రసాదులెగాక యన్యులెవరు
చరచరాస్పదమైనజగములో శ్రీకంఠు
వరప్రసాదముగానివస్తువెద్ది
విష్ణు విధాతాది వేల్పులు శివభక్త
పరులుగా కున్నట్టివార లెవరు
గీ. భవప్రసాదమహత్వంబు భాగవతము
శైవస్కాందాదిగ్రంథముల్ చాటుచుండు
...భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. హరునకు శివభక్తు లర్పించుభూషలు
ఛత్రచామరములు సకలవాహ
నంబులు హారముల్ నానావిధంబుల
వస్తువుల్ నైవేద్యవాసన లవి

యివి యనర్హంబులో నెవ్వరుగొనరాదు
గొనినచో నరకాబ్ధిఁ గూలఁగలరు
శివభక్తులైయుండి శివునిఁ బూజించుచు
శివుప్రసాదము దినఁ జెల్లకున్న

గీ. పత్రపుష్పఫలంబులు పక్వములును
హరుని వేదనభు క్తి కనర్హమగునె
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...

సీ. ఏమంత్రన్యాసాదు లామంత్రమునకును
దగవని చెప్పినఁ దథ్యమగునె
యజ్ఞపురోడాశమాయాజ్యులకుఁగూడఁ
దగదని చెప్పినఁ దథ్యమగునె
పితృశేషమును గర్త ప్రీతిభుజింపంగఁ
దగదని చెప్పినఁ దథ్యమగునె
శివునిప్రసాదంబు శివభక్తులకుఁగూడఁ
దగదని చెప్పినఁ దథ్యమగునె

గీ. యొప్పవచ్చునె యీమాట దప్పుగాక
భస్మరుద్రాక్షధారులౌ వారు లధమ
గతికిఁ బోఁగోరి నిందించుకథకుఁ జూరిరి, భావ.

సీ. బిల్వవృక్షముఁజూచి ప్రీతితో మ్రొక్కిన
నరునకు దోషముల్ నశ్యమగును
బిల్వవృక్షంబును ప్రేమతోఁ బూజించు
మనుజుండు సురలకు మాన్యుఁడగును

బిల్వవృక్షము వేసి పెంచినపుణ్యుండు
హరగణంబులయందు నధికుఁడగును
బిల్వబిల్వమటంచుఁ బ్రేమచే స్మరియించు
వారిపాతకములు వారితములు
గీ. నని పురాణంబులందున్నఁ గనరు వినరు
కొందఱజ్ఞులు నిదియెట్టిచందమొకొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. కాశికాపురమందుఁ గాలభైరవుకన్న
మకరమందుఁ బ్రయాగమాధవులను
గాంచిన మాంగల్యగౌరిదర్శనమైన
సేతువుకేగిన శేషగిరియుఁ
జూడగన్నఁ గేదారమున గంగఁ ద్రావినఁ
గోటియజ్ఞము లొకమాటు సేయఁ
గలిగిన నొకలక్షకన్యల దానంబు
సేయనబ్బినఁ బుణ్యసిద్ధియంత
గీ. నేకబిల్వార్చనంబున నిత్తుననుచుఁ
బాదరాయణిమొదలైనవార లనిరి
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. బహుళాష్టమిని బిల్వపత్త్రంబుతో మిమ్ము
నర్చింపఁ బాతకహరణమగును
శివరాత్రిరోజున భవ నీస్మరణతోడ
బిల్వార్చనము సేత ప్రీతికరము

లక్షబిల్వార్చిన దక్షులై చేసిన
వారన మీరన వేఱులేదు
ప్రతిసోమవారంబు భక్తితో బిల్వంబు
చేఁ బూజసేయ విశేషమగును
గీ. నేకబిల్వమహాత్వ మమేకముగను
బాదరాయణి మొదలైనవార లనిరి
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. బిల్వవృక్షముక్రిందఁ బ్రేమతో వైశాఖ
కార్తికంబుల భక్తిగలిగి యొక్క
విప్రున కెవ్వరువిందుఁజేసిన కోటి
బ్రాహ్మణభోజనఫలము గల్గు
మారేడుతరుమూలమహిని లింగార్చన
నొకరోజుజేసిన సకలకాల
ములను లింగార్చన సలిపినవాఁడుగా
ఫలమబ్బు సందేహఫణితి వలదు
గీ. సత్యమిది సత్యమిదియును సత్యమనుచు
బాదరాయణి మొదలైనవార లనిరి
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. మారేడుదళములు నూరిలో లేకున్న
తత్కాష్టఫలములు దగునుబూజ
కవియు దొరకమియైన నావృక్షమూలము
దమరిన మృత్తికనైనఁ గ్రమము

నది యసంభవమైన నస్యపత్రంబులు
మారేడుపత్రిగా మానసమున
భావించి పూజింపఁ బాపముల్ విడి పుణ్య
ఫలమిచ్చు సంశయపడితివలదు
గీ. సత్యమిది సత్యమిదియును సత్యమనుచు
బాదరాయణి మొదలైనవార లనిరి
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. భృగుపత్ని నన్యాయముగఁ జంపినందున
శపియించె భృగుముని శౌరి నపుడు
నదికారణముగాఁగ నాహరి తావచ్చి
పుడమిపై పదిమార్లు బుట్టవలసెఁ
బుట్టుట గిట్టుట పురహరుగొల్చుట
భాగవతము జెప్పఁబడినదయ్యె
మితిమించి పలుమారు కుతలమందునఁ జక్రి
జననమందికథల్ చాలఁగలవు
గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొంద తేలకొ మిముఁ గొల్వకుండు రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. జలచరంబులలోన శ్రావ్యముగాఁబోలు
మత్స్యమై జన్మించె మాపరుండు
వేదంబులు హరించువిద్వేషుఁ బొరివుచ్చి
తెచ్చి శ్రుతులు వేధ కిచ్చినాఁడు

మత్స్యకేశ్వరుఁ డనుమారారి నతిభక్తి
భువిని ప్రతిష్ఠించి పూజచేసె
మత్స్యపురాణంబు మన్నించి విని మత్స్య
లంకకుఁజని చూడ శంకదక్కు.

గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొంద తేలకొ మిముఁ గొల్వకుంద రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. రెండవజన్మకు దండిదికాఁబోలు
తాఁబేలునయ్యె నాదైత్యవైరి
దైత్యులు సురలును దర్పునంభోరాశి
మునుఁగు తిప్పకు వీఁపు మోపినాఁడు
తూర్పుసంద్రముపొంత నోర్పుతోఁ గూర్మేశు
నిల్పి సద్భక్తుఁడై కొలిచినాఁడు
కూర్మపురాణంబుఁ గూర్మిచేఁ జదివినఁ
గూరేశుఁజూచినఁ గునుకువిడును

గీ. ఆదివిష్ణువు శివభక్తుః డగుట నిజము
కొంద తేలకొ మిముఁ గొల్వకుంద రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత....

సీ. అడవిమృగములలో వడిగలదని హరి
ఘనవరాహంబుగాఁ గలిగినాఁడు
ఇదియు మూఁడవజన్మ మిందు హిరణ్యాక్షుఁ
జంపి జగతి మేలు నింపినాఁడు

శ్రీవరాహేశ్వరు శ్రీగిరిపై నిల్పి
మించినభక్తి సేవించినాఁడు
ధర వరాహపురాణతాత్పర్యమును వరా
హేశుఁ జూచియున్నైన నెఱుఁగవచ్చు
గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొండ తేలకొ మిముఁ గొల్వకుండు రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. ప్రహ్లాదుకొఱకు స్తంభంబున నరసింహ
రూపుగా జన్మించి శ్రీపతియును
ప్రహ్లాదుతండ్రిని బట్టి గోళ్లనుజీరి
పరలోకగతునిగాఁ బంపినాఁడు
శేషాచలంబున శ్రీనృసింహేశుని
స్థాపించి పూజలు సలిపినాఁడు
బాదరాయణిపల్కు భవ్యస్కాందము నృసిం
హేశ్వరంబునుజూడ నిపుడుగలవు
గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొండ తేలకొ మిముఁ గొల్వకుండు రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ లచ్చిపెనిమిటి గొప్పబిచ్చమెత్తుటకునై
అదితికి సుతుఁడుగా నవతరించి
బలిని యాచించియు బలిని బంధించియు
బలిరాజ్య మింద్రునిపరము జేసి

వామనేశ్వరు హిమవంతంబుపై నిల్పి
యర్చించె భక్తితో నహరహంబు
వామనేశ్వరుఁడును వ్యాసగ్రంథంబులు
నేఁడును సాక్ష్యమై నిలచియుండె

గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొంద తేలకొ మిముఁ గొల్వకుందు రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిల...

సీ. సూనసాయకుతండ్రి శుభముహూర్తంబునఁ
బరశురాముం డన బ్రభవమొంది
తరిమి రాజుల నెల్ల తరతరంబులవారి
నిరువది యొక్కమా ఱేరి చంపఁ
బరశురామేశ్వరం బనఁ బెక్కుచోటుల
శివుని బ్రతిష్ఠించి చేసెఁ బూజ
నతఁడుగొల్చినపురహరునివాసంబులు
జగములోఁ గనుఁగొనఁ జాలఁగలవు

గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొంద తేలకొ మిముఁ గొల్వకుందు రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిల...

సీ. దశరథరాజునకు తనయుఁడై శ్రీవిష్ణు
రామనామంబున రహిఁ జెలంగె
వానరసేనతో వారధిబంధించి
దశకంఠకంఠబృందములఁ ద్రెంచె

శివదీక్షితుండునై శివగీతలు గ్రహించి
పరశివజ్ఞానియై ప్రబలె నిలను
సేతువుదగ్గఱ శ్రీరామలింగేశు
నిలిపి యంతశ్శుద్ధి గొలిచినాఁడు

గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొంద ఱేలకొ మిముఁ గొల్వకుంద రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. కమలాక్షునంశనే గలిగెను యదువంశ
వార్ధిచంద్రుఁడు హలపాణియనఁగ
దుష్టదానవులను దులిచివేసి యనేక
శిష్టసంరక్షణఁ జేసినాఁడు
విద్యార్థియై పోయి విశ్వేశు పురిలోన
సాందీపుకడఁ దానుఁ జదివినాఁడు
తనపేర లింగంబుఁ దగ వారణాసిలో
స్థాపించి పూజలు సల్పినాఁడు

గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొంద ఱధములు మిముఁ గొల్వకుంద రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. వసుదేవసుతుఁడునై వాసుదేవుండన
జన్మించె శ్రీవిష్ణు జగతిలోన
శివుని బ్రసాదంబు స్థిరమతి భోగించి
దూర్వాసుకృపఁ గాంచె తోయజాక్షుఁ

దలిప్రయాసమునోర్చి మతినిల్పి హరుఁగూర్చి
తపమాచరించుట ధన్యుఁడయ్యె
చక్రంబుగలిగె నవక్రపరాక్రమ
శీలియై వైరులఁ దూలఁబుచ్చె
గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొంద ఱధములు మిముఁ గొల్వకుందు రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. కృష్ణుండు కాశిలోఁ గృష్ణేశలింగంబు
నిలిపినాఁ డిప్పుడు గలదు చూడఁ
జంద్రజూటునికృప జాంబవతీదేవి
సాంబునిగనినది సకలమెఱుఁగుఁ
బార్థివలింగంబు పార్థకృష్ణులు పూజఁ
జేయుట వ్యాసులు చెప్పినాఁడు
నరునితోఁ గైలాసనగరంబునకుఁ గృష్ణుఁ
డేఁగి మీకును మ్రొక్కు టాగడంబె
గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొంద ఱధములు మిముఁ గొల్వకుందు రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. పూర్వకాలంబునఁ బురుషోత్తముఁడు వచ్చి
పురహరుఁగని మ్రొక్కి పరమతత్త్వ
విధిఁ దెల్పుమనికోర విశ్వేశ్వరుఁడు శైవ
దీక్షితుగాఁ జేసి తేజమెసఁగఁ

పరమగుహ్యం బగుపరతత్త్వమును జెప్ప
నదియు నీశ్వరగీత లనఁగ వెలసెఁ
గూర్మపురాణంబుఁ గోరి చూచిన నందు
నమరు నీశ్వరుగీత లఘహారంబు

గీ. ఆదివిష్ణుపు శివభక్తుఁ డగుట నిజము
కొందఱధములు మిముఁ గొల్వకుందు రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత....

సీ. కరకంతుఁ బూజింపఁ గమలసహస్రంబు
నిత్యంబు హరికిని నియతమందు
నొక్కనాఁ డొక్కటి లెక్కకుఁ దక్కినఁ
దననేత్రకమలంబు దానవారి
శివునకు నర్పించి శివుని మెప్పించియుఁ
గమలాక్షుఁ డనుపేరుఁ గాంచినాఁడు
ధర మహిమ్నాదులు దత్కథ నేటికిఁ
దెలుపుచున్న విగడా పలుకులేల

గీ. నాదివిష్ణుపు శివభక్తుఁ డగుట నిజము
కొంద తెలకొ మిముఁ గొల్వకుందు రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...87

సీ. శ్రీహరియంశను శ్రీపరాశరసూనుఁ
డుదయించి కాశిలో నుండుటయును
విశ్వేశుఁ బూజించి వేదవిభాగంబు
సేయుచో హరుసుతి సేయుటయును

దన గ్రంథములయందు తక్కినసురలంత
శివభక్తులని యొప్పి చెప్పుటయును
గొప్పసాక్ష్యం బది కొదువయేమున్నది
పలుమాఱు తర్కింపఁ బనియుఁ గలదె
గీ. ఆదివిష్ణువు శివుభక్తుఁ డగుట నిజము
కొంద ఱధములు మిముఁ గొల్వకుంద రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. జైనవంశమునందు జన్మించి మాపతి
బుద్ధనాముఁ డనఁ బ్రసిద్ధుఁ డయ్యె
భువనేశ్వరంబున బుద్ధేశ్వరునిఁ గొల్చి
శివభక్తులకు నెల్ల శ్రేష్ఠుఁ డయ్యె
బుద్ధేశ్వరప్రసాదభుక్తిలేక యతండు
నేఁడును భుజియింపఁ బోఁడు నుండి
శ్రీజగన్నాథంబు సేవింపఁ బోయిన
భువనేశ్వరముఁ జూడఁ బోకపోరు
గీ. ఆదివిష్ణువు శివుభక్తుఁ డగుట నిజము
కొంద ఱధములు మిముఁ గొల్వకుంద రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. కల్కిజన్మము ముందుగాఁ గలదందురు
గతకల్యుగంబులఁ గల్కి వేష
మమరె శ్రీశునకని యనియె గ్రంథంబులు
నాతండు శివభక్తుఁ డగుచు జగతి

గల్కేశ్వరంబులు గలవు పెన్నానది
తీరమందున మున్ను సారసాక్షుఁ
డారూపమునఁ గొల్చినట్టివె యైయుండు
లేకున్న నా పేరు గాకయుండు

గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొంద ఱధములు మిముఁ గొల్వకుండు రకట
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...

సీ. దనుజమూర్తికి ధర్మునకునుబుట్టి
నరుఁడు నారాయణనామములను
బదరీవనంబునఁ బశుపతికై ఘోర
తప మాచరించిరి దనుజవైరి
యంశలువీరలు హరికృపాకలితులై
ధర్మవిరోధులదండనంబు
సేయఁజాలిరి వీరిచరిత భారతమందు
భాగవతమునందుఁ బలికినారు

గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొంద ఱధములు మిముఁ గొల్వకుండు రకట
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...

సీ. పాండురంగంబనఁ బ్రబలమైనస్థలంబు
పడమటిసీమలోపలను గలదు
విఠ్ఠలఁ బేరుతో విష్ణు వచ్చటనుండు
నాశ్రితరక్షణాయత్తుఁడగుచు

శివదీక్షితుండైన శ్రేష్ఠత్వమునఁ జేసి
విశ్వలేశ్వరుఁడయ్యె విస్ఫుటముగ
శిరమున లింగంబు ధరియించియున్నాఁడు
వలదన నెవ్వరివశముగాదు
గీ. ఆదివిష్ణువు శివభక్తుఁ డగుట నిజము
కొంద ఱధములు మిముఁ గొల్వకుందు రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. బ్రహ్మప్రతిష్ఠలు బ్రహ్మేశ్వరంబులు
ఘనముగా భూమిపైఁ గలవు గలవు
ఇంద్రప్రతిష్ఠలు నింద్రేశ్వరంబులు
ఘనముగా భూమిపైఁ గలవు గలవు
వరుణప్రతిష్ఠలు వరుణేశ్వరంబులు
ఘనముగా భూమిపైఁ గలవు గలవు
సూర్యప్రతిష్ఠలు సూర్యేశ్వరంబులు
ఘనముగా భూమిపైఁ గలవు గలవు
గీ. అట్టివారలు శివభక్తు లగుట నెఱిఁగి
కొంద ఱధములు మిముఁ గొల్వకుందు రకట
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. తమపేరు శివునితో దంటించి లింగముల్
స్థాపించి రమరులు దనుజవరులు
భోగులు గరుఁడులు భూమీశ్వరులు మునుల్
యక్షగంధర్వులు యతులు శక్తి

సంఘంబు సిద్ధులు స్థావరంబులు భూమి
ఖేతాళవిచయ మీపృథివిలోన
నాయాస్థలంబుల నాయావిలింగముల్
గనుగొన్నఁ గన్నులకర్వ్వదీఱ
గీ. వీరలందఱు శివభక్తిపారమతులు
శివుని గొల్వక గొందఱు జెడు టదేమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. అదితినందనుఁ డైనయావామనునిపాద
కమలమందున గంగ గలిగె నవియు
విష్ణుపద్భవయన వెలసినయాగంగ
హరుఁడు జటాజూటమందు భక్తి
దాల్చినాఁ డనియెటిదబ్బఱమాటను
వినరాదు దోషంబు విస్తరించు
గంగపుట్టుక వేలు గంగాధరుండౌట
కారణం బది వేలుగలదు మొదలఁ
గీ. బూర్వపక్షంబు జెప్పెదఁ బొందుగాను
వెనుక వినుమింతు సిద్ధాంతవివరమెల్ల
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. మునిశాపవృతమైన మురవైరిజన్మముల్
బదివిధంబులు నందు బంచమంబు
వామనంబగు గంగ వామనుపదమున
బుట్టక పూర్వమేపుట్టె జలము

గతకాలమున గంగగనుపడకుండిన
జగమువర్తన మెట్లు జరుగఁబడును
మత్స్యకూర్మంబులమాట నేమనవలె
నీరులే కవి యెట్లు నిలువఁగలిగెఁ
గీ. గాన జలములు బూర్వమే కలవటంచు
నొప్పుకొనవలె లే దింకఁ దప్పుకొనఁగ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. బలి వామనునిపాదపద్మముల్ గడుగంగ
జలము లెక్కడనుండి సంభవించె
వటునిపాద బ్రహ్మ యెటులఁ బ్రక్షాళించెఁ
దనవద్ద నుదకంబుఁ దాచకున్న
వామనుండే ముందొ వార్ధిమథనమె ముందొ
కూర్మావతార విరాగుఁ డెటులఁ దెల్పు
బలిని జన్మంబులో పలఁగదా యాచించె
జన్మమెట్టుల సాగె జలములేక
గీ. కాన జలములు బూర్వమే కలవటంచు
నొప్పుకొనవలె లే దింకఁ దప్పుకొనఁగ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. బలికొఱకై పుట్టుపని తనపనిగాని
కలదె గంగోద్భవకారణంబు
బలియింటికినిబోవుపని తనపనిగాని
కలదె గంగోద్భవకారణంబు

బలిని భిక్షించెడిపని తనపనిగాని
కలదె గంగోద్భవ కారణంబు
బలిని నిగ్రహపెట్టుపని తనపనిగాని
కలదె గంగోద్భవ కారణంబు
గీ. కారణములేనిచో గంగ కలుగు టెట్లు
యూరు లేకున్న పొలిమేర యుండు టెట్లు
... భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. హరిపాదమున గంగ యది పుట్టకుండిన
హరిపదపూత యైనట్టిగంగ
పశుపతి దాల్చినవాడు శూలియటంచన
నొప్పునా యది గొప్పతప్పుమాట
పున్నెకయుడుగున మిన్నకయుడుగునె
గోలిచిన జలవాసములను విడచి
కొలిచెనే గతమందు జలము లెన్నడు పాద
ప్రక్షాళనము సేయ బడగలేదె
గీ. విష్ణుపదపాదమునకని చేరె గంగ
దాచికొనినాడొ యదియేనా తనకుగూడ
... భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత ...
సీ. ఘన త్రివిక్రమమింతకాల్ గడుగకున్న
మిన్నేరు లేదొకో [illegible]
యై లేదా లేకున్న [illegible]
జరిగెనో పూత [illegible]

వారలుద్రావిరి వామనుపదముకుఁ
బ్రక్షాళనము సేట్లు పనికివచ్చె
హరి వామనుండైన నాకాలమెన్నఁడు
బంచభూతంబులప్రభవ మెపుడు
గీ. నాలుగవతత్త్వ మిది వటుకాలుసోకి
పావనంబయ్యె నను టిది బాడిగాదు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. ఆది కనాదియా నాకాలమునఁగదా
గంగ నాదలఁదాల్చెఁ గాలకంఠుఁ
డదితిగర్భంబున హరిబుట్టి యింద్రుని
తమ్ముఁడై నదినంబు దలఁచిచూడ
ధర భగీరథరాజు తనవారికోటికై
భాగీరథిని దెచ్చుపర్వమెన్నఁ
గాలభేదంబులు గనుపించె భాగీర
థీజన్మకాలంబె దేవదేవ
గీ. నకును గంగాధరత్వంబు ప్రకటమనుట
నేర కనుమాటలేగాని నిజముగావు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. ఆకాశవీధికి హరిపాదమునకును
విష్ణుపాదంబని వెలయుపేరు
శౌరికిఁ గప్పకుఁ జెలఁగి సింహాంబుకు
హరి యనుచె ద్రొక్కటగును జగతి

హరి కప్పుఁగాఁబోవఁ డాకాశవీధియు
హరిపాదమనిచెప్ప నలవిగాదు
ఆకాశమునుండి నవనికి దిగుగంగ
కను విష్ణుపద్భవ యనఁగఁ జెల్లు
గాక హరికిని గంగ కలుగ లేదెన్నఁడు
గలిగినదనుమాట కల్ల కల్ల
తే. బ్రహ్మ నడిగిన నీరిలఁ బడిరె నదియె
విష్ణుపది యనునదియునై వెలసె నేమొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. భాగీరథినిఁ జూచి భక్తితో నర్చింప
శుద్ధుఁడౌననుట ప్రసిద్ధిగలదు
భాగీరథికిఁ బోయి భక్తిస్నానముఁ జేయ
శుద్ధుఁడౌననుట ప్రసిద్ధిగలదు
భాగీరథీజలపానంబుఁ జేసిన
శుద్ధుఁడౌననుట ప్రసిద్ధిగలదు
భాగీరథినిఁ గని ప్రస్తుతి జేసిన
శుద్ధుఁడౌననుట ప్రసిద్ధిగలదు
గీ. పరమభాగీరథికి హరిపాదమునను
సిద్ధిగలదను శాస్త్రప్రసిద్ధి లేదు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. భాగీరథినిఁ జొచ్చి ప్రాణంబు విడిచిన
శుద్ధుఁడౌననుట ప్రసిద్ధిగలదు

భాగీరథిని శల్యపాతంబుఁగల్పిన
శుద్ధుఁడౌనను ప్రసిద్ధిగలదు
భాగీరథినిఁ బిండపతనంబుగల్గిన
శుద్ధుఁడౌనను ప్రసిద్ధిగలదు
భాగీరథినిఁ దిలల్ బట్టి తర్పణమేర్చు
శుద్ధుఁడౌనను ప్రసిద్ధిగలదు
గీ. పరగ భాగీరథికి హరిపాదమునను
సిద్ధిగల దనుశాస్త్రప్రసిద్ధి లేదు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. సరయువులోఁబడి చనియెఁగా రాముండు
తనపాదపూతై తగియెనేమొ
వార్ధిలో హరిబడి వరదనువచ్చుట
తనపాదపూతై తగియెనేమొ
పరశురామునితండ్రి పరభుక్క్రియలకుఁ
దనపాదపూతై తగియెనేమొ
దివ్యతిరుపతులందు దేవార్చనములకుఁ
దనపాదపూతై తగియెనేమొ
గీ. గంగచే హరి పూతుఁడౌ కథలుగలవు
గంగ శౌరిపదంబునఁ గలుగుటెట్లు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. ఆదికాలంబున నంబిక హరినేత్ర
కమలముల్ మూసిన కామవైరి

ఫాలనేత్రమువిప్ప ప్రళయాగ్ని జగములఁ
బర్విన హిమసుత భయమునంది
కనులమూతయుమాని కరములు దివియఁగా
నానందజలములు నంగుళములఁ
బదియుజారెను నవి పరగ నాప స్తత్వ
సంబంధు లీరీతి సంభవించి
సీ. గంగ జగములు ముంచఁగ నంగజారి
సురలు వేఁడిన నిడె జటాజూటమందు
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...
సీ. కమలాసనుఁడు మది గర్వించి మించినఁ
దలద్రుంచినాఁడ వొక్కతలపోయె నోయి
నాల్గుమోములవాఁడ నా బిరుదయె ప్రస్త
మేరమీఱక తాను మెలఁగుచుండె
బ్రహ్మను దలఁగొట్ట బ్రహ్మహత్యయు శివు
నంటినదని మూర్ఖులందు రకట
బ్రహ్మహావని వెట్టు బ్రహ్మహత్యఘటించుఁ
జచ్చిన మఱిగదా వచ్చుహత్య
గీ. యనుచుఁ దెలియంగఁజాల రాయంగహీన
తయును మృతియౌనె పరికింపఁదగదె దీని
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...
సీ. గంగలోఁబడి ద్విజుల్ గాలంబుఁజేసిన
గంగకు హత్యయు గలుగదయ్యె

నగ్నిలో విప్రులు నాహుతులైనను
నగ్నికి హత్యయు నంటదయ్యె
పడమటిగాడ్పుకు బ్రాహ్మణుల్ జచ్చిన
గాలికి హత్యయు గలుగదయ్యె
భూమిగ్రుంగిన గొప్పభూసురుల్ మడసిన
భూమికి హత్యయు బొందదయ్యె
గీ. గాని వాణీశు నొకతల గత్తిరింప
నెట్లుదవిలెనొ హత్య యీనీతియెట్లొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. ధరదినప్రళయము జరిగినప్పుడు విప్ర
సంఘమరణము లెన్ని జరుగలేదు
బ్రహ్మప్రళయమునందు బాడబుల్ బహుమంది
ప్రాణహింసను బొందఁబడఁగలేదొ
విష్ణులయంబున వేదవేత్తలు చాల
జీవముల్ విడుచుటఁ జెల్లలేదొ
ప్రళయకర్తృత్వము బరమేశునకుఁదక్క
నొరులకు లేదన్నయుక్తి వినరొ
గీ. యెప్పుడును హత్యజెందక తప్పుసేయు
విధిని దండింప హత్యను విధులుగలవొ
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. కండకావరమున గర్వించి నిందించు
నట్టిదక్షుని తలఁగొట్టినప్పుడు

నాజన్మమం దున్న వారితలం దెగంగోసి
తీసి గుండంబులో వేసినపుడు
పూర్ణుండ నాచార్యుని బోసీక పడవేసి
పాడిబోడిగాఁ బండ్లఁబొడిచినపుడు
పలుకుఁ జేడియ నంటఁబట్టి చేకత్తితో
ఘోరంబుగా ముక్కుఁ గోసినపుడుఁ
గీ. చెప్ప లేరైరి హత్యగాఁ దప్పుసేయు
విధిని దండింప హత్యను విధులుగలవె
..భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. దశకంఠుహత్యను దప్పింప రాముండు
నిలమీఁద రామేశు నిలిపినట్లు
పరశురాముండు రాజవరులఁ జంపినహత్య
జీర్ణింప శివునిఁ బూజించినట్లు
బ్రహ్మాదిసుత అంతపాపముల్ హరియింపఁ
గుతలమందు మహేశుఁ గొలిచినట్లు
బ్రహ్మహత్యయుఁ బాయఁబరమేశ్వరుఁడు మున్ను
నేదేవు నర్చించి యూగెననినఁ
గీ. చెప్పఁజాలరు నోరెత్తి తప్పువాదుఁ
జేయువారల యెన్నికఁ జేయనేల
..భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. భస్మాసురుం డనుపాపాంతకముగల
వ్రాసుఁ డనురక్కసుఁ డొకఁడు మున్ను

మీ రిచ్చువరమున మీ శిరంబునఁ దన
కరము బెట్టెదనన్న బలుగుఁజూపి
వైకుంఠమునకేగ వైకుంఠుఁ డాశత్రుఁ
బరిమార్చినను మీరు బ్రతికినార
లని భాగవతమున ఘనమనిజెప్పెను
సత్యమిది యనినమ్మఁజాలినట్టి
గీ. యితరసాక్ష్యంబులా లేవు నిందుకైనఁ
బూర్వపక్షంబు లిత్తు నపూర్వఫణితి
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. మృత్యుంజయత్వంబు నిత్యత్వకాలాంత
కత్వంబు మీకును గలదటంచు
వేదాగమంబులు వినుపించుచున్నవి
యనృతంబులనగను నలవిగాదు
పుట్టుకగలవారు గిట్టకదప్పదు
పుట్టుటలేనిచో గిట్టుటెట్టు
కోరిన నిచ్చిన మారక నిశ్చయు
లగువారి కుపయోగ మగునుగాక
గీ. వృకున కిచ్చినవరమున నకట మీకు
భయముగల దన తగుహేతుపథము లేదు
..భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...
సీ. వరము వేఁడు వృకుండు వానిశిరంబును
వానికరస్పర్శవలన వ్రక్క

లగుచుల్లు కోరెడు నడుగక యిచ్చుట
పొసఁగదు యీమాటపొందిలేదు
వానికస్పర్శవలననె వానికి
మృతిగల్గె ననుమాట సతముగాదు
పొసగింపుకథగాన పసలేనిరీతులు
గలుగ నుడివెనంచుఁ దలఁపవచ్చు
గీ. వీరభద్రునికథవలె వేదమందు
వృకునిచరితంబు నిజమైనప్రకటపడదె
భావభవభంగ గౌరీహృత్పద్మ భృంగ, రాజిత..
సీ. ధరలోన నేదేవుఁ దలఁచి జంపించిన
వచ్చి ప్రత్యక్షమై వారిమునిచి
యంతర్హితముగను టదిసహాబమొకడ
యంతర్హితుం డగునట్టిశక్తి
గలవాని కేటికి వలసెఁ బరాజితుం
డగుటకు వృకునకుఁ దగనోసంగు
వరముఁ బరీక్షింప వైకుంఠమునకును
వచ్చిన వైకుంఠవాసుఁ డడలి
గీ. తలఁప దయఁజేసి వృకుఁజంపఁ గలుగుశక్తి
నతనికిచ్చితి రని చెప్పనగునుగాక
భావభవభంగ గౌరీహృత్పద్మ భృంగ, రాజిత...
సీ. శాస్త్రవాక్యతమైన శ్రమలనుభవించుట
ప్రబలవైరులగని పారిచనుట

శంకరుకృపచేత జయములనొందుట
గర్వించి శిక్షలగనుట మనుట
భాగవతమున హరిపాటులు బలుమాఱు
గనుజెప్పకయె మాన తనకు వల్ల
లేక బోవుటనుండి యాకవిహృదయంబు
క్షోభించి తన కిదేలాభ మనుచుఁ

గీ. బూని బదులుగ వృకకథ లేనిదొకటి
జేర్చియుండిన నిజమని చెప్పరాదు
భావభవభంగ గౌరిహృత్పద్మభృంగ, రాజిత...

సీ. మింటిపురములమూఁటి మంటగలిపిననీదు
కంటిసెగల్ వృకుఁ గాల్పఁదగవె
పలుమాఱు బ్రహ్మాండవిలయాగ్నులౌ నీదు
కంటిసెగల్ వృకుఁ గాల్పఁదగవె
పుష్పబాణుని మేను బూదిఁజేసిననీదు
కంటిసెగల్ వృకుఁ గాల్పఁదగవె
వృకునకు వరమీయ వృకుఁడు నిన్బాధింప
నొరులు నివారింప నుండిరంట

గీ. నమ్మఁగారాదు నిజమైనకమ్మవిల్తుఁ
దండ్రి మీకును భార్యయౌతఁటని గలుగు
ప్రేమచేఁ దక్కువకు నోర్చి కామివగుచుఁ
గీర్తిపరుఁ జేయ నారీతిఁ గెరలితేమొ
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ, రాజిత...

సీ. శూరపద్మునకంటె శూరుండుగాఁ జెప్పఁ
దగదు వృకాసుర జగతిలోన
సింహవక్త్రునకన్న శ్రేష్ఠుండుగాఁ జెప్పఁ
దగదు వృకాసుర జగతిలోనఁ
దారకాసురుకంటె దండివాఁడని చెప్పఁ
దగదు వృకాసుర జగతిలోన
వృకునకు వరమీయ వృకుఁడు నిన్ బాధింప
నొరులు నివారింపఁ జరితయగుట
గీ. నమ్మఁగారాదు నిజమైనకమ్మవిల్తు
దండ్రి మీకును భార్యయాతరిని గలుగు
ప్రేమచే దక్కువకు నోర్చు కామివగుచు
కీర్తిపరుఁ జేయ నారీతిఁ గాలితేము
భావభవభంగ గౌరీహృత్పద్మ భృంగ, రాజిత...
సీ. అష్టమూర్తులు భవునంగసంభవమని
వేదముల్ బలుకుట వినియు వినియు
బద్మసంభవునకుఁ బరమేశ్వరుఁడె పుత్త్రుఁ
డని చెప్పెదరు కొంద అధమమతులు
విధిసూనుఁ డనుపేరు విశ్వేశ్వరునకును
నమర నిఘంట్లలో నమరవలదె
నగచాపుని సహస్రనామంబులందైన
స్రష్టజుఁడనుపేరు జరుగకుండ

గీ. శ్రుతుల నీవార్త వినరాదు సతముగాని
వాదములు సేయవలదన్న వారువినరు, భావ...

సీ. స్రష్టముఖంబున సాక్షాత్కరించిన
జనకత్వ మతని కేసరణిగలదు
స్తంభమందు నృసింహసంభవంబయ్యెఁగా
స్తంభంబుహరికిని దండ్రియగునె
స్తంభంబునకు శౌరి తనయుఁడంచన బల్క
వచ్చునె యీమాట మెచ్చఁదగునె
యిట్టిలత్యంబులు గట్టిగాఁ బరికింప
కున్న లాభం బేమియున్న దిందు

గీ. ధాత యతిభక్తి మిముఁగూర్చి తపసియైన
నతనిముఖమందుఁబ్రత్యక్ష మైతిరంటె,భావ...

సీ. వసుదేవనందను వాసుదేవుండని
పిలచినట్లుగ మిమ్ముఁ బిల్వకుండ్రె
యదితిసూనుని నింద్రు ననుజన్ముఁడాయని
పిలచినట్లుగ మిమ్ముఁ బిల్వకుండ్రె
పద్మమం దుదయింపఁ బద్మజుఁడాయని
పిలిచినట్లుగ మిమ్ముఁ బిల్వకుండ్రె
దశరథపుత్రుని దాశరథీయని
పిలచినట్లుగ మిమ్ముఁబిల్వకుండ్రె

గీ. ధాతకును మీరుపుట్టుట తథ్యమేని
నిజమెలుంగక యనుట దుర్నీతిగాక, భావ...

సీ. భాగవతంబునఁ బాశికుఁడై కవి
వాస్తవంబులు గొన్ని వదలినాఁడు
పెక్కులేటికి లెక్కపెట్టి వ్యర్థపుశ్రమ
నొక్కటి నుడివెదఁ జక్కఁగనుఁడు
దక్షాధ్వరంబుకు దనుజారివచ్చిన
లేదని చెప్పెను గాదు నిజము
వేదమం దీకథ విరళమైయున్నది
వేగిరమై వీరుండు విష్ణుశిరము
గీ. వెలిచి యాహవనీయాగ్ని వేసె ననుచు
శ్రుతియుబలుకుటఁ బోతనచూడఁడేమొ, భావ...
సీ. పద్మాక్షుఁ డొకతరి పద్మాక్షియై సుధా
భాగనిర్ణయమునకు భారపడెను
విష్ణుప్రకృతి భగవిధము రూపంబని
వేదాగమార్థముల వినఁగవచ్చు
శివుఁడు పురుషుండని చెప్పెను శ్రుతులన్ని
ప్రకృతియుఁ బురుషులు భావశుద్ధి
గన నభేదులు భేదగతులునై తోఁతురు
మాన్యమోహినికిని మగఁడవీవ
గీ. కాన నిన్న భిలషించిన గలిగెఁ గొడుకు
సూఁతురా మోహినికివారు గూఱుతుగారె, భావ.
సీ. మోహినీదేవికి మొదటిబిడ్డండయ్యె
భైరవుం డతఁడీశ భవనములకుఁ

ముద్దుగూఁతురుగదా మోహినికిని శాస్త్ర
 కువలయేక్షణ లెల్ల కోవెలలకు
నధికారులై యుంట యందఱెఱింగినపని
 కాదన లేదన గలుగనెవరు
ఆయన్న చెల్లెండ్రు హరిరాణి నే వావి
 పిలువంగ వలయునో పలుకరెవరు
గీ. విష్ణు శివునకు భార్యయై వెలసెననియు
ధర మహిమ్నంబు జెప్పుటనరులువినరొ, భావ...
సీ. భృంగాఖ్యుఁ డనెడువాఁ డంగనయైసంతుఁ
 గనుట భారతమందు గలుగలేదొ
యిళుఁ డింతియై గురు నిందుపుత్త్రునిగూడి
 సంతతిగను టదిసతముగాదొ
వీర లిట్లగుటకుఁ గౌరిరె యాదిమ
 దంపతుల్ జేసినదారిగాదొ
తనప్రకృతియై యున్న దనుజారి నారీతి
 స్త్రీనిజేయ సుఖింపఁ జేతగాదె
గీ. మోహినియు శివునిమాయలో మునెసుదు
విష్ణువాదులు జెప్పుట వెఱ్ఱిగాక, భావ...
సీ. శ్రీయుద్భటారాధ్య శేఖరుం డగువీర
 భద్రాఖ్యగురుకరభవ్యశిరుడ
గురులింగజంగమచరణ సేవానంద
 శైవుఁడ సంప్రాప్తషట్థ్సలుండ

దేశికానుగ్రహదివ్యలింగాంగైక్య
సంధానసమరససంపదుఁడను
త్రివిధప్రసాదానుభవయోగసుఖకర
విమలహృత్కర్ణికావికసనుఁడను
గీ. భువి కొమ్మరాజు వేంకటశివుఁడనంగ
వెలసి రచియించితిని బ్రోవవలయు దయను, భావ.
సీ. మత్కావ్యకన్యను మనుమీయవలెనని
తలఁచితి మీకన్న ధన్యులెవరు
సురలంత తక్కువతరము కులములయందు
భుజగభూషా నీవె భూసురుఁడవు
సిరికి నీకన్నను శ్రేష్ఠులెవ్వరు వెండి
బంగారుకొండలపతివి గావె
శాశ్వతుల్ గారయ్య సకలవేల్పులు శ్రుతి
సిద్ధంబుగాను శాశ్వతుఁడవీవె
గీ. కనుక నిచ్చితి మత్కృతికన్యనిపుడు
గొనియు సల్లాప సౌఖ్యంబు లనుభవింపు
భావభవభంగ గౌరీహృత్పద్మభృంగ
రాజితశుభాంగ రేపాలరాజలింగ. 127

రేపాలరాజలింగశతకము
సంపూర్ణము.

పీఠిక.

ఈశతకమును రచించినది దిట్టకవిరామచంద్ర కవి. ఇతఁడు కాశ్యపసగోత్రుఁడు. రంగారాయచరిత్రమువ్రాసిన నారాయణకవికుమారుఁడు.

రఘుతిలకశతకము కందపద్యములలోఁ గడుమనోహరముగా వ్రాయఁబడినది. కవి నిరర్గళధారాశోభితుఁడగుటచే భక్తిరసము గురియునటులఁ జక్కనిపోకడలతో శతకముఁ బూర్తిచేసియున్నాఁడు. ఒకపద్యమును జదివితిమేని శతకమంతయుఁ బూర్తి చేయనిది తోఁచనంత సరసముగా నీశతకము వ్రాయఁబడినది. ఇందలిపద్యములయందు శ్రీరాముని దివ్యలీలలు సజీవముగాఁ జిత్రితములై యుంటచే ముముక్షువుల కియ్యది ముఖ్యముగాఁ బఠనార్హము గా నున్నది.

ఈకవిజీవితము విపులముగా మహిషాసురమర్దని శతకములో నుంటవలననిచట నుదాహరింపక మానితిమి. రామాయణమునందలి ముఖ్యాంశములు శ్రీరామునిదయాశాంతాతిమానుషలీలల నుద్బోధించునంశము లొక్కటొక్కటి యొక్కొక్కపద్యమున మనోహరముగాఁ గూర్పఁబడియున్నందునఁ

బద్యములన్నియు భక్తులకు సంతోషకరములనుటకు సందియ మించుకేనియుఁ గలుగదు.

శతకమకుటము చక్కనిగమనికతోనుంటవలనను బద్యమును దదనుగుణముగా ధారాశోభితమైయుం టవలనను శతకవాఙ్మయమున కిది యొకవిశేష మని చెప్పనగును. ఈయమూల్యాముద్రితశతకము మే మెత్తేలుత ప్రకురింపఁగలుగుట మాయదృష్టము.

ఈశతకమాతృక మాకొసంగి గ్రంథముద్రణము నకు సానుభూతిఁ జూపిన శతకకర్తవంశీయులగు మ-రా-రా-శ్రీ, దిట్టకవి సుందరరామయ్యశర్మ పాక యాజిగారి యెడఁ గృతజ్ఞులము.

నందిగామ. } ఇట్లు,
1-1-25 } శేషాద్రిరమణకవులు, శతావధానులు.

శ్రీ ర స్తు.

దిట్టకవి రామచంద్రకవికృత

రఘుతిలకశతకము.

క. శ్రీరామా యనినప్పుడు
కోరిక ఫలియించె. మాకుఁ గోసలతనయా
దారక మార్తాండకులో
ద్ధారక రఘుతిలక నిటలతటనటదలకా. 1

క. నానాఁటికి నానోటికి
తేనై చెఱకై యనంటి తెఱఁగై వెఱఁగై
యానంద మొసఁగు నీయభి, ధానము... 2

క. నాతల్లి జానకీసతి
నాతండ్రివి నీవు మీకు నందనుఁడను న
న్నే తెఱఁగునఁ బ్రోచెదో సం, త్రాతవు... 3

క. ఎల్లజగంబుల కాదిమ
వల్లభుఁడవు పోషకుఁడవు వర్ణించెద ని
న్నుల్లము రంజిల్లఁ గుభృ, త్తల్లజ... 4

క. తీండ్రించు మొదటివెలుఁగని
యం ద్రార్యులు నిన్ను మినుకులట్లులఁ బలుకం
గుండ్రాతి నాతిఁ జేసిన, తండ్రీ... 5

క. కలుషాజవంజవార్ణవ
ములు దాఁటఁగ నీక నుపాయములు దొరకవు నీ
విల సన్నుతిఁ దక్కఁగ నిను, దలఁతుఁగా... 6

క. ధరణిం బురణింపఁగ నీ
కరణిం గరుణించుదొరలు గలరె? గుణమణీ
భరణీ దురితమహార్ణవ, తరణీ రఘు... 7

క. పాటించి నిన్నె కొలిచెద
హాటకగర్భాండకల్పనానూనమహా
నాటకవిశిఖవిపాటిత, తాటక... 8

క. శశిధరవిధిముఖులకుఁ బ్రా
యశముగ నీయశము పొగడనగునే? యుగప
ద్దశవిశిఖగళితదశగళ, దశగళ... 9

క. దండము భవదంఘ్రులకు స
జాండసహస్రాద్భుతత్రిదాయకపటుదోః
ఖండీకృతభీమధను, ర్దండా... 10

క. గర్గాదివినుత బ్రోవవె
భర్గసమోదగ్రరూపభార్గవఘటిత
స్వర్గపథమథనవిలస, న్మార్గణ... 11

క. ఈహా భవన్నుతియెడ నా [illegible]
కాహావసమయప్రకల్పితానామజగ
న్మోహనరూపహనూమ, ద్వాహన... 12

క. వర్ణింతు నీగుణంబు లు
దీర్ణమహాముక్తి కామధేనుసమూధః
పూర్ణపయఃపుషితాశ్రిత, తర్ణక... 13

క. కల్యాణమతివిగద కౌ
సల్యాసద్గర్భజలధిశశధర నీని
స్తుల్యచరిత్రము త్రిజగ, త్కల్యము... 14

క. అజ్ఞానలవముపోకని
ప్రజ్ఞావిభవంబు నాదుభావంబున కీ
వాజ్ఞాపింపవె పాలిత, తదజ్ఞా... 15

క. స్వామీ యేమనిపొగడుదు
నీమహిమ లనంతములు మనీషకుహితమై
కామించితి నీయడుగుం, దామర... 16

క. 'రామా' యనువర్ణద్వయి
లోమఱిపాపములఁ దోలు లోనికిచొరకుం
డా 'మా' కవాటమగు శుభ, ధామా... 17

క. నీయంతప్రభువు కలుగుట
కే యుపమలవోఁచిరో సుమీ జగతిం ద్రే
తాయుగమర్త్యులు హితఫల, దాయక... 18

క. నాయయ్య నీవు జానకి
నాయమ సౌమిత్రి నాచినయ్య కుశలవుల్
మాయన్నలు నీవాడఁగ, దా యింక... 19

క. సంసారరిరంసాపరి
పాంసుజలములిడిచి మోక్షఫలసుధ దెలుపన్
హంసము తారకమంత్రో, త్తంసము... 20

క. పేర్చినకృపచే నను నీ
కూర్చినసేవకులలోనఁ గొండొకనిగ నే
ర్పూర్చవె నీకథ లీచెవిఁ, దార్చితి... 21

క. ఏనోము నోఁచినను నీ
మానితపాదాబ్జభజన మదినోఁచవలెన్
లేనియెడ విడునె కర్మవి, తానము... 22

క. ఆసించితి భవదర్చా
భాసురభాగ్యానుభవము భావంబున నేఁ
జేసినతపమెట్టిదొ నీ, దాసుఁడ... 23

క. పరులకు నేఁగా నీక నై
న్నొరు లెవ్వరు గడనసేయ రోపికచే నీ
పరసి భరియింపవలె నా, దరణన్.... 24

క. సరసిజభవునకు దుర్లభ
మరయఁ ద్రయీధర్మములకునైన నశక్యం
బిరవుగ నినుబొగడఁగ నా, తరమా... 25

క. వెలయ రసజ్ఞకు రుచిగాఁ
జెలఁగును నీనామభజనఁ జేసెద నోహో
నిలచి వెలంగవె యిఁక నా, తలఁపున... 26

క. ఏతపముననో నీని
ర్హేతుకసంజాయమానకృపవలననొ నీ
ఖ్యాతిమదిగలిగె నోశివ, తాతీ రఘు... 27

క. ఓపరమపురుష శుభమయ
ప్రాపయి రక్షించునీదుపదభజనాని
క్షేపము నామదిలోవలఁ, దాపితి... 28

క. అన్యునిగాఁ జూడకు నను
మాన్యునిగావించి బ్రోవుమా పరహితసౌ
జన్య మొనగూర్చి కరుణా, ధన్యా... 29

క. మునుపటితనువున నిను గొ
ల్వనిదోసముచే జనింపవలసె నిపుడు గొ
ల్చినవాఁడనైతి నీకృపఁ, దనువుము... 30

క. మునుజేసిననేరము మొ
క్కిన మఱతువు ధనము లర్థి కిడి మఱతువు న
న్నును నట్ల మఱువకుము నీ, తనయుఁడ... 31

క. వినయవివేకము లెఱుఁగని
మనుజాధము నన్నుఁగరుణ మన్నింపవె యో
దనుజాంతక యోదశరథ, తనయా... 32

క. దండితదృప్యద్రిపువే
దండాదండధరు దరిమి దయచే నను నీ
దండఁగఁ జేర్పవె ధృతకో, దండా... 33

క. జ్ఞానం బెఱుఁగనివాఁడను
మానవుఁడను మందమతిని మన్నింపవె నీ
వానిగఁగొను కాంచనపరి, థానా... 34

క. శరణాగతపరిరక్షణ
బిరుదాంకుఁడ వీవు నేను భీతాత్ముఁడ నన్
గరుణింపవేని కలదా, దరియిఁక... 35

క. వేడుక దీనులఁబ్రోచెడి
వాఁడవు నను దీనుఁ బ్రోవవా యిది తగవా
శ్రీదాశతసుందసతీ, తాడన... 36

క. ఏరీ నీసరివేలుపు
లీరేడుజగంబులకును హితమతిశ్రితులన్
నేరుపున మనుపు మహాధవ, తారివి... 37

క. కందోయికి విందుగ నినుఁ
గం దోయిమహానుభావ కనుపట్టవె నా
ముందర సుందరహాసవు, దందడి... 38

క. దురితాగతపరితాప
స్ఫురితాపగఁ బడినపాలసుల దరిజేర్పన్
దొర దొరకునె నీవలె నీ, ధరణిన్... 39

క. నరు నక్రూరుఁ గుచేలున్
వారిపై పరికించినట్లె యాదుకొనవె నన్
నరు నక్రూరుఁ గుచేలున్, ద్వారగతి... 40

క. నేర్పున నోర్పున సిరు లొన
గూర్పఁగ దరిఁజేర్ప నీవ గుణనిధివి యశం
బేర్పడ సుందరతాశత, దర్పక... 41

క. బంధురకరుణాపూరధు
రంధరుఁడని నమ్మినాఁడరా నాయెడలం
దంధనము చేయకు సుహృ, ద్బాంధవ... 42

క. నేమమున నిన్నె కొల్చితి
పామరుఁడను గరుణఁజేసి పాలింపవె యిం
కేమర నీయడుగుందెలి, తామర... 43

క. బంధురతరైహికాంధుగ
తాంధుం దరిఁజేర్పవే దయారసవల్లిం
బంధించి తిగిచి వేయకు, దంధన... 44

క. మెఱుపు సురోహిత మిరుగడ
దొరసిన ఘనమనమహీజతో లక్ష్మణుతోఁ
బెరయునినుఁ జూచు టెపుడో, తఱి యిఁక...

క. సరిగలరె శూరు లిఁక నీ
కరయంగాఁ బరశురామునంతటిజోదుం
దురమున వెఱపించితి వి, ధ్ధరణీశ... 46

క. కరుణింపవలయు నే నీ
వరసుతుఁడను నెనరుగూర్పవలెఁ దండ్రివి నీ
వరయ ననుఁ గన్నతల్లియె, ధరణిజ.... 47

క. నెఱ భ్రత్యత్వంబైనను
వెలుపల మనిపలికి కరుణ వెదజల్లి కరం
బిరిసిన దురితంబుల విడఁ, దలుమవె... 48

క. తీఱదయా ధీర దయా
సారము వెదజల్లి నన్ను సాకకయున్న నే
వారక భవకలుషం బఘు, తారక... 49

క. ఆదుకొనవైతి విదివఱ
కాదమదైవాగ్రయాయి యాలంకోరి వ్వ
యాదోధిమధ్యసేతూ, తాపదన... 50

క. ఓయయ్య రాఁగదవె నా
చాయకు ఫలదానవిహితశబరీసద్యః
శ్రేయస్కర విశ్రేయస, దాయక... 51

క. ఇప్పటికి నీదుహృదయం
బప్పా నాయెడలఁ గరుగదా యెంగద న
న్నెప్పుడు బ్రోచెదవో దయ, తప్పక... 52

క. నాయెడల నీకు దయరా
దాయేగదా పరమనియమతాపసనిచయ
శ్రేయోభూయోజయసం, ధాయక... 53

క. ఇంకనే దయరాదా నీ
కింకరుడన హితవిశేషకృతకోపాలని
శ్శంకానుక్రోశనిశా, తంక... 54

క. కొఱగానిబుద్ధి నెఱిఁగి
యెఱుఁగక నేఁజేయునట్టిహీనపుఁబనులన్
జెరిగినదురితలతల్ తెగఁ, దఱుఁగవె... 55

క. ఎన్ని దురాశలఁ బొరలినఁ
బున్నెము రానేర దాదిపురుషుని నిను బు
ద్ధి న్నిలిపినాఁడ విజయొ, త్పన్నా... 56

క. తనలేమి యొరులకలిమికి
జనుఁడు వెతంగుడుచుఁ బూర్వజన్మంబునఁ జే
సినఫలమెంతో యంతియ, తనగతి... 57

క. ఖలమతులనైన సిరులన్
బొలుపొందిన పుణ్యులండ్రు పుణ్యులనైనన్
గలుగనిచోఁ జులుకనఁగాఁ, దలఁతురు... 58

క. స్నిగ్ధభవత్పద భజనా
దుగ్ధరసం బెఱుఁగనేరుతురె మోహార్ఘురీ
దిగ్ధులు సంసారానల, దగ్ధులు... 59

క. ఉడుతయొకఁ డిసుము సేతువు
నిడినంతనఁ గరుణజేసి యేలితివఁట యీ
యెడ నాయెడఁ గృపసేయుట, తడవా... 60

క. శరణన్న యంతమాత్రనె
పరికించి విభీషణునకు బహుతరవిభవ
స్థిరసుఖ మొసఁగినయఖిలో, త్తరుఁడవు... 61

క. పగఁజేసిన కాకాసురుఁ
దెగఁజూడక ప్రోచినట్టిదేవర వని నిన్
బొగడిన ననుబ్రోవమి యిది, తగునా... 62

క. ఖగము లొకరెండుబోరఁగఁ
దగవును బాలించి వానిదరిఁ జేర్చిననీ
యగణితకరుణాదృతికే, తగనో... 63

క. బాఁపఁడు గొట్టినశునకము
వాపోవుచు మొఱలుబెట్ట వాత్సల్యముచేఁ
బాపితివి నివిరి మానస, తాపము... 64

క. వాలంపగములతాకునఁ
దూలి సముద్రంబు వేఁడఁ దోడనె వానిన్
లాలించితి వహహా నీ, తాలిమి... 65

క. బవరమునఁ బడినకోఁతులఁ
బవనజుచే మందులొసఁగి బ్రతికించిన మే
టివి యల్పమె నీకరుణా, ద్రవిణము... 66

క. తపమొకశూద్రుఁడుచేసిన
నెపమున విప్రసుతుఁ డీల్గ నెఱి జీవితుఁగాఁ
గృపఁజేసితి వతులశుభ, స్థపదా... 67

క. నీటన్ ఱాల్దేలుట విపి
నాటులు భటులాట గలుగునా భువి మున్నే
నాటన్ గొదవా మఱినీ, ధాటికి... 68

క. నిరతిశయ నీకృపగల్గినఁ
దిరముగనికిమాత్రమైన దృఢవృద్ధి కలుగ
గుటినీపుషితోటజవట, తరుతతి... 69

క. కలుములు లేములు జనులకుఁ
గలలోపలివార్తలట్ల కపటంబగు నిం
దలఁచుట చెడనిపదార్థము, తలకొన... 70

క. అమితంబగుసంసార
భ్రమనొందక నిన్ను నమ్మి భావించినయీ
క్రమముననె పునర్జనిసి, ద్ధముగద... 71

క. కరుణింపవయ్యా నన్నో
సరసిజభవశంకరాది సకలనిలింపో
త్కరపరమవారసుమహా, తరళా... 72

క. మీనమవై సోముకు నం
భోనిధి బోర్లించి వేదములు నలువకు నిం
పూన నొసంగినసుగుణని, ధానివి... 73

క. కూర్మతచే గిరిజలనిధి
యూర్మికలం దేల్చి యమృతమొసఁగి సురారిం
గూర్మిం బ్రోచినదూనృత, ధర్మివి... 74

క. వారాహరూపమున నమ
రారిహిరణ్యాక్షుఁ దునిమి యవనివిషాణో
ద్ధారతఁ జేసినజగదా, ధారక... 75

క. నరసింహామూర్తిగ గొని
పరువెత్తు హిరణ్యకశిపుఁ బ్రహ్లాదునకై
పరిమార్చితివి భవాంబుధి, తరణివి... 76

క. వామనుఁడవగుచుఁ ద్రొక్కితి
మోమోటములేక బలిని మూఁడడుగు లిలన్
గామించి మనిపితివి సు, త్రామున్... 77

క. అతులపరశ్వథధారన్
గృతవీర్యతనూజుఁ దునిమి కృతయుగమున నొ
ప్పితివి భృగూద్వహ రామా, ధృతిచే... 78

క. కలన భృగురాముని విలుగొను
చెలిమిన్ విరాళందుమహిమ లేకంబగుటన్
గళ కళలోఁ గలిపికొనన్, తలఁచుట... 79

క. ద్వాపరమున సుజనులకుం
బ్రాపై యదుకులమునందు బలరాముఁడవై
దీపించితి వమితాఖిల, తాపస... 80

క. ఉద్ధవిడి బయటిపల్లెల
ముద్దియలం గుట్టుచెఱిపి పాలతిండిగమిన్
సద్దడఁతు వింక బుద్ధతఁ, దద్దయు... 81

క. వారింతువు మ్లేచ్ఛుల నిక
ధీరతచేఁ దామ్రపర్ణితీరంబున నీ
వారయఁ గల్కి తనూ, ధారత... 82

క. క్రౌంచక మోహినివై మఱి
వంచించితి వసురవరుల వడి సురలకునై
నించితి వమృతము సుగుణా, దంచిత... 83

క. త్రిపురములు గూల్చునప్పుడు
త్రిపురారికిఁ గొండవింటదివ్యాస్త్రమవై
నిపుణత నెఱపితివి పరం, తపుఁడవు... 84

క. అమరాసురయుద్ధమహీ
గామరున జీవాతుఁ జెసము గ్రోలితివి మహో
త్తమగతి వైకుంఠంబునఁ, దమకర... 85

క. నిపుణత నీవేగద జగ
దపకారుల సగరసుతుల నందఱఁ బొలియన్
శపియించిన కపిలుం డను, తపసివి... 86

క. భారతపంచమవేదము
హారచనన్ నీతిమార్గ మలవరచినయా
పారాశర్యుఁడ వీవెర,దారహి... 87

క. ఇప్పటికి నేను జేసిన
తప్పులకు మితంబు లేదు తాలిమి చే నా
తప్పులు సహియింపుము దయ, తప్పక... 88

క. నాకోర్కె నెవఁడు తీర్చును
నీకొమరుఁడనైతి నింక నెనరుంచవలెన్
శ్రీకరరవివంశాబ్ధిను, ధాకర... 89

క. ఆసించితి నీకరుణకు
దోసిలి యొగ్గితి భవాబ్ధి తొలఁగితి వెతలన్
బాసితి కుశలుఁడనైతిన్, దాసున్... 90

క. బాల్యుఁడ నిన్నుఁ దలంపన్
బ్రాల్మాలితి నిన్న నేఁడు బలికెద నీకుఁ ద
ప్పుల్మఱచి కరుణసేయుము, తాల్మిన్... 91

క. ఇల దశరథతనయుఁడవై
యొలమిం బదకొండు వేలయేం డ్లుండుటయున్
మెలఁగుదు భక్తులఁబ్రోవన్, దలఁచుట రఘు...

క. రామా రవివంశాంబుధి
సోమా సుగుణైకధామ శుభకరనామా
శ్రీమహితవిభవజితసు, త్రామా... 93

క. రాజీవబాంధవాయుత
తేజోనిక్షేప యప్రతీపసురూపా
రాజితకారుణ్యసము, ద్భ్రాజిత... 94

క. విశ్వామిత్రమఖాహిత
విశ్వపలాశాశితూల విశ్రుతపటలీ
శశ్వద్ధూనన నవపృష, దశ్వా... 95

క. ఆసారసత్కృపామృత
కాసార! గుణాంతరంగకమనీయగుణ
వ్యాసంగవిముఖజనసం, త్రాసద... 96

క. గహనాటసైన్యసేవిత
గుహనామకిరాతవినుత గుణధూర్వహానా
కుహనాసురవంశవనీ, దహనా... 97

క. ప్రాచేతసకవికవితా
వ్యాచిక్రంసాభిరామ హర్షితహృదయా
యాచకకాంక్షాఫలసం, ధాచణ.... 98

క. మామవ తవ దాసోహం
కామితఫలద ప్రభావకరుణాసింధో
త్వామేవ నహి శరణ్యం, ధామగ... 99

క. శ్రీమద్భామశుభప్రద
నామక త్వా మంతరేణ నహి శరణం మే
మా ముద్ధర భద్రాచల, ధామా... 100

క. ప్రాచుర్యసమధికమునీ
షాచణ దిట్టకవిరామచంద్రునిశతకం
బాచరణ సేయనగు భ
ద్రాచలరఘుతిలక నిటలతటనటదలకా. 101

రఘుతిలకశతకము

సంపూర్ణము.

పీఠిక

ఈశతకగ్రంథకర్త దిట్టకవిరామచంద్రకవి. ఇతఁడు వాసిరెడ్డి వేంకటాద్రినాయఁడువారి యాస్థానకవిగఁ జిరకాల మమరావతిలో నివసించెను. అమరావతిలోని యమరేశ్వరాలయమునందలి మహిషాసురమర్దనినిగూర్చి యీశతకమును గవి రచించెనని వంశీయులు చెప్పుచున్నారు. ఈకవి శకుంతలాపరిణయము, సేతుమాహాత్మ్యము, రామకథాసారము రచించిన దిట్టకవిపాపరాజుగారి మనుమఁడు. రంగారాయచరిత్రమువ్రాసిన నారాయణకవిపుత్త్రుఁడు. ఈరామచంద్రకవి నిగ్రహానుగ్రహసమర్థుఁడు, ధూర్తుఁడు. ఇతనికవిత నిరర్గళధారాశోభితమై మనోజ్ఞముగానుండును. ఇంతవఱ కీకవిగ్రంథములలో నీక్రిందివి మాత్రము లభించినవి:

1. ఉద్దండరాయశతకము
2. రఘుతిలకశతకము
3. రాజగోపాలశతకము
4. మహిషాసురమర్దనిశతకము
5. హేలావతిదండకము
6. ప్రబంధములోని కృత్యాదివాసిరెడ్డివారి వంశచరిత్రము.

హేలావతిదండకము రెండవభోగినీ దండకమువలె మన్నది. రచనయుఁ గవితయు ధారయు హృదయంగమముగానున్నది. కృత్యాదియే ప్రబంధమునకు ముందుభాగమో నిరూపింప వీలు కాదయ్యెను. రామచంద్రకవి సత్కారము జరుగనిచోటులఁ దిట్టుకవిత నుపయోగించి బెదిరించి బహూకృతు లందిన గడుసరి. ఈయననుగూర్చి యనేక విచిత్రకథలు వాడుకలో నున్నవి. కవి తనప్రగల్భము నొకచోటులఁ జెప్పుకొనియున్నాఁడు.—

క. దిట్టకవి రామచంద్రుఁడు
దిట్టిన బ్రాయైనఁ బగులు దీవించిన యా
చెట్టైనఁ జిగురుఁ బెట్టును
గట్టిగఁ దొల్లింటిభీమకవి కాఁబోలున్.

ఈకవిచాటు పద్యములు సమకాలికులనుగూర్చిన ప్రశంసాపద్యములుగూడ మాకుఁ గొన్ని లభించియున్నవానిని వరుసగాఁ బ్రచురించెదము. రామచంద్రకవి నివాసము కృష్ణామండలము నందిగామతాలూకాలోని గొట్టుముక్కల. కాశ్యప గోత్రము. కవికాలము గ్రహించుటకు గ్రంథాధారము లంతగా లభింపలేదు. కవివంశీయులవద్దనుండి వ్రాయించి

తెప్పించినసనదు కొంతవఱ కాధారము కాఁగలదని యిట నుదాహరింతుము.

"శ్రీమత్సకల గుణసంపన్ను లయ్యు శ్రీమహామేరుస మానధీరులయిన దేవరాజు వెంకటాచలంకు నారయ్యగారు దండం ష్ట ౧౧౭౯ ఫసలి॥ మ॥ పెదముద్దాలి॥ వ॥ వుయ్యూరు తాలూకు దిట్టకవి రామచంద్రుఁడిగారి మాన్యము హ॥ సా॥ పంట్లకు సాలాబాదుచొప్పున సర్వదుంబాలా శెలవు యిచ్చినాము. మహాన్నులు కమామిషు చేయించొక్కొని కొంచ్చపోనియ్యవలెను. వికృతినా॥ సం॥ జ్యేష్ఠ శు ౨ నారయ్యవ్రాలు"

ఇది నూజవీటిసంస్థానోద్యోగి కవిమాన్యము ఫల సాయము విషయములో ఠాణేదారునకు వ్రాసిన యాజ్ఞాపత్రము. ఇట్టివె ఫసలి ౧౧౮౫, ౧౧౮౯, ౧౧౭౦ లోనివిగూడ కవివంశీయులవద్ద మేము చూచి యున్నారము. ఇపుడు 1334-వ ఫసలీ కావున మనకు లభించినవానిలో మొదటి యాజ్ఞాపత్రము ఫసలి 1168 సం. సనదు ఇప్పటి 166 సంవత్సరముల క్రిందఁ బుట్టియుండును. కవి యప్పటికి 20 సంవత్స రములవాఁడైనచో కవిజన్మకాలము క్రీ. శ. 1781 ప్రాంతములయం దైయుండును.

కవిగ్రంథరచనకాలము సమకాలికులను జీవితమునుగూర్చి ప్రత్యేకించి వ్రాయనున్నారముగావున నిందు విరమించితిమి.

ఈశతకమునందలి భావములు సరళముగ హృదయంగమముగ నున్నవి. ధారయు నిరర్గళముగ నున్నది. ఇట్టి యుత్తమశతకము కవివంశీయులగు విజయరామశాస్త్రులవారు తాళపత్త్రగ్రంథములనుండి చిరకాలముక్రిందట నెత్తివ్రాసిరి. అందుఁ గొన్ని స్ఖాలిత్యము లుంటచేఁ గవ్యభిప్రాయానుగుణముగ సవరించి శుద్ధప్రతి నేర్పఱచితిమి.

ఈకవికృత గ్రంథములన్నియు ముద్రణమునకు నొసంగి శుద్ధప్రతి పీఠికవ్రాయుటకు మాకవకాశము కల్పించిన కవివంశీయులగు దిట్టకవి సుందరరామయ్య శర్మ పాకయాజిగారును, శతకసంపుటములలో నీయమూల్యగ్రంథములఁ జేర్చిన శ్రీవావిళ్ల వేంకటేశ్వర శాస్త్రిగారును ఆంధ్రులకృతజ్ఞతకుఁ బాత్రులు.

నందిగామ.
20-4-25

ఇట్లు భాషాసేవకులు
శేషాద్రిరమణకవులు, శతావధానులు.

శ్రీరస్తు.

దిట్టకవి రామచంద్రకవిప్రణీత

మహిషాసురమర్దనిశతకము.

ఉ. శ్రీవనితాసరస్వతులు చిత్తమెలర్పఁగఁ గ్రేవలన్
భవ, ద్భావమెఱింగి సేవనెఱపన్ సురపంక్తి
భజింప లోకముల్, వావిరి నేలు నీకు నను
వారము మ్రొక్కెదు హృద్యపద్యగ, ద్యావళి
నామతించి మహిషాసురమర్దని పుణ్యవర్ధనీ. 1

ఉ. ఔనని యాజగజ్జనకుఁడైన మహేశునకంటె
లెస్సగాఁ, బూని సమస్తలోకములు పోషణ
జేసెడి తల్లివౌకదా, జానుగ నన్ను షణ్ముఖుని
చాడ్పున మన్ననసేయవమ్మ నీ, కానతిసేతునమ్మ
మహిషా... 2

ఉ. తారకపర్వతాగ్రపరితఃపరిపుష్పితసత్కదంబకాం
తారసభాంతరస్థలసుధాకర రత్నమృగేంద్రపీఠి
పైఁ, జేరి జగంబు లేలుశశిశేఖరగేహిని వైన
నిన్నుఁ జె, న్నార భజింతునమ్మ మహిషా... 3

చ. అమరులు నీకుసైన్యతతు లాగమముల్ స్తుతివంది
పాఠకుల్, రమ చెలికత్తె శారదచిరంటి సురా
లయముఖ్యసర్వలో, కములకు నీవ యీశ్వరివి

కావున మ్రొక్కెద నీపదాబ్జదా, స్యము దయ
సేయవమ్మ మహిషా... 4

చ. శుభములొసంగ సత్కరుణఁజూడ నెఁకెవ్వరు
నీకెచెల్లు వి, శ్వభరిత యోకదంబ వనవాసిని
యోసువికాసినీ నిజం, బభినుతిజేతు నీపదము
లాత్మఁదలంచి యహర్నిశంబు నా,కభయమొసంగు
మమ్మ మహిషా... 5

చ. అకలుషవృత్తి . నిన్గొలుచునంతనె యెంతటి
వానికైన న, మ్మికజనియించి కష్టముశమించి ఫలిం
పకయున్నె మేలుమేల్, ప్రకటసుఖంబు కంబుసు
గళాబగళా యఖిలాండకోటినా, యకివిగదమ్మ
మహిషా... 6

చ. నిమిషముమాత్ర మింతె మది నిన్నుఁదలంచిన
వాని కెన్నఁడున్, శ్రమజనింపఁబం దెన్నఁడు
సుఖంబుగ సన్మణిపీఠి నిల్పితా, నమితసువర్ణపుష్ప
ముల నర్చనఁజేసెడు పుణ్యమూర్తిభా,గ్యము
తరమా నుతింప మహిషా... 7

ఉ. నీసరివేల్పువేరె మఱినిన్నదినమ్మినవానికెన్నఁడున్,
వీసరపోవ దెన్నఁడును విశ్రుతసంపద యోకదం
బసం, వాసిని యోమదంబ ననువారము నీకరు
ణారసంబుఁ జే,రాస యొనర్చినాఁడ మహిషా...

చ. దమికుల మర్చకావళి కదంబవనంబు నివాసమిందు
ఖం, డము తలపువ్వు భూషణ మనంతుఁడు చేతు
లకుం ద్రిశూలచ, క్రములును బ్రహ్మాదండభిదు
రంబులు సాధనముల్ మహోగ్రసిం, హముగద
వాహనంబు మహిషా... 9

ఉ. ఆసరసీజనేత్ర హరహాటకగర్భుల కెన్నరానినీ,
వాసిదలంచిచూడఁగ నవాఙ్మతి మానసగోచరం
బగునె, నీసరిమేటి నీవెకద నీకొకలక్ష్యమె చండ
ముండభం, డాసురఖండనార్తి మహిషా... 10

చ. శరణని వేఁడినాఁడ ననుసాదు మటంచుః దలంచి
నాఁడ నీ, వరతనయుండనౌట ననువారము
నెమ్మది నమ్మినాఁడ నుం, దరకరుణాకటాక్షకలితా
లలితాలలితారిగర్భసం, హరవికటాట్టహాసమహి
షా... 11

ఉ. ఎక్కడవాఁడవీ వనక యించుక నీకరుణారసంబు
నా, దిక్కునఁ బాదుకొల్పి ప్రణిధిస్థితిగైకొని
రిక్కలోవిడం, ద్రొక్కవె యిక్కదోయములు?
మ్రొక్కెద మ్రొక్కెదఁ బెక్కుమాఱు లో,
యక్క భరింపవమ్మ మహిషా... 12

ఉ. జన్యత నాయెడంగలదు సత్యముగా జననీప్రభా
వసౌ,జన్యము నీవుదాల్పు మిఁక సంశయమేటికి

నీకృపాప్తిచే, ధన్యుఁడనైతి నీమృదుపదంబులు
నమ్మినవాఁడనైతినీ,కన్యుఁడఁగానుసుమ్మమహిషా.

ఉ. ఎల్లిదమేల యమ్మ కృపయేర్పడ మార్పడఁ జూడ
నట్టినా, తల్లివి నీవెగాన బహుధా భవదంఘ్రుల
నాశ్రయించె నా, యుల్లము నెల్ల వేలువుల
నొల్లక వేల్లితపుల్లమల్లికా, హల్లకనీలవేణి
మహిషా... 14

ఉ. ఎవ్వనిపట్ల నీకరుణ యించుకగల్గునో వానికి
న్నైతా, నివ్వటిలుఁ సిరుల్ యశమునిండు
కృతార్థతగల్గు శాత్రవుల్, దవ్వగుచుంద్రు సత్య
ముగదాయిది కావున నిన్నెగొల్తునో, యవ్వ
నిరంతరంబు మహిషా... 15

ఉ. పొందుగ స్తన్యపానపరిపూరితుఁడై గుహుఁడు
బ్బి ముందటఁ, జిందులుద్రొక్కఁ దన్ముఖశశింగని
ముద్దొనరించి మానసా, నందముతోఁడఁ గన్గొ
నెడినాఁటిదయాదృతి నాపయిఁ విని, వృంద
మొనర్పవమ్మ మహిషా... 16

ఉ. అమ్మలయమ్మ నీ వలరుటమ్ములవాఁ డగువాని ద్రే
ల్చురో, స మ్మలరారువెండిమలసామికి నేలిక
సానివమ్మ నా, యమ్మగునీకు భక్తజనతావనమో
మలరాచపట్టినా, యమ్మవు నీవెసుమ్ము మహి...

ఉ నీమహనీయసత్కరుణ నిర్మలమౌగద నీప్రభావ
ముల్, స్థేమమెలర్ప సేవకవిధేయములౌగద
ప్రోవు మింక నన్నికచేసి యోలలిత యోభ్ర
మరాంబిక యోభవాని యో, హైమవతీమదంబ
మహిషా.... 18

ఉ. మానుగ నీవు నీశ్వరుఁడు మత్పితృదేవతలైనఁ
జాలు మీ, కేను తనూభవుండనయి యింపుగ
మీకరుణామృతంబు నే, బూనెడివాఁడ్ను తెప్ప
నుచుఁ బోరొనరించి గ్రహింతునమ్మ మీ, కానతి
సేతునమ్మ మహిషా... 19

ఉ. దక్షత నన్నపూర్ణయును ధన్యయశంబువహించి
కాశిలో, భక్షణ సేయఁ దం చమృతపాయస
మాశౌనువారికెల్లఁ బ్రత్యక్షముగా నొసంగు
చుఁ బ్రియంబున లోకను లేలుశ్రీవిశాలాక్షివి
నీవెసుమ్ము మహిషా... 20

ఉ. పోలఁ గపాలమాలికలు బూని విభూతిధరించి
మించి శ్రీశైలమునందు శంకరునిసన్నిధిఁ బెన్ని
ధివోలె లోకముల్, పాలనసేతు వీవు ప్రతిభ
భ్రమరాంబ యనం దనర్చి యో, శైలబిలార్చి
తాంఘ్రి మహిషా... 21

ఉ. తోరపుహేలచేఁ గనకదుర్గయనఁ బెజవాడ

లోపలఁ, జారుసువర్ణమూర్తివయి శైలతలం
బున నిల్చి కాత్యాని, ధ్ధారణధర్మమర్మకు వరంబు
లొసంగినతల్లి నిన్నుఁ జె, న్నార భజింతునమ్మ
మహిషా... 22

చ. చలమున లంకలోపలను శాంకరినావిలసిల్లి రక్క
సుల్, గొలువ సమస్తలోకములఁ గూరిమినేలు
దువమ్మ చిన్నివె, న్నెలదొరపూవుపెన్నెఱుల
నెక్కొనుతల్లి తనూలతాజితా, త్యలఘుసువర్ణ
వల్లి మహిషా... 23

ఉ. తాళదళైకకర్ణికలు దాలిచి వేసలి చందమా
మయుఁ, వ్యాళకలాపముల్ చిఱుతవన్నియ
చీరెలు భూతిరేఖలుఁ, జాల నలంకరించు
కొని చక్కనిబొబ్బమెకంబునెక్కి వ్యాహ్యాళి
యొనర్చుతల్లి మహిషా... 24

చ. అమృతపయోధితీరమ్మున నంచితకాంచనరత్నవీ
థిపై, నమరులుగొల్వ బిల్వవనమందు సురద్రుమ
మూలసీమ సంభ్రమమెసఁగఁ వసించి గరిమఁ
జగమేలుచునున్న నిన్ను ని,త్యము భజియింతు
నమ్మ మహిషా... 25

ఉ. కోమలనీలవర్ణపటగుప్తనితంబిని వై సువర్ణ రే
ఖామహనీయతాళదళకర్ణికనింపుదలిర్పఁబూని సో

ద్దామధృతిన్ జగత్త్రయము ధన్యతనేలెదుతల్లి
నీవెకా, శ్యామలనాఁదలిర్చి మహిషా... 26

ఉ. సంకుమదాభిచర్చితకుచద్వయ యోరమణీయర
త్న తా,టంకని యోనిశాకరవిడంబనకృన్ముఖబింబ
యోమహే, శాంకవిభూషణాంగి భవదర్భక
నం గరుణించుపట్ల ని,ట్లంకిలి సేయుటేల మహి...

ఉ. లాలితరత్నవీణ నుపలాలనఁ జేయుచు మందహా
సయు,క్తాలపనైకగీతముల నర్మిలిఁ బాడుచు శంభు
సన్నిధిన్, జాలవిలాసమొప్ప సురసంజలరంజిల
నాట్యకేళిచే, హాళిదనర్చుతల్లి మహిషా... 28

ఉ. స్వాదురసాప్తిగీతములు సల్పెడువేళ విలాసవై
ఖరిన్, మేదుర నీపపుష్పపరిమిశ్రితచందనపుష్ప
మాలికల్, మోదముచే ధరించి నయముం
బ్రియముం బ్రకటించి శంభుచే, నాదృతిఁగాంచు
తల్లి మహిషా... 29

ఉ. ఆతతసత్కృపాప్తి ననునాదృతిసేయఁగదమ్మ శే
ఖరీ, భూత సుధాంశుబింబ పరిభూషితమాలిక
వైనశ్రీజగ,న్మాతవు నీవు శంభుఁడనుమాపితవేద
ముల్పట్లుపల్కు నా,హా తలిదండ్రులంచు మహి...

ఉ. కామమహీపతిస్ఫురితకార్ముకదూషవిరా...
భ్రూమహనీయవల్లికకుఁ బుష్పమ...

రోచనా, ద్దామలలామ మాస్యమునఁ దాల్చిననీ
మహనీయమూర్తినే, నామతి సేతునమ్మమహి...

ఉ. మంజులఫాలికాకలిత మౌక్తిక కాంతులసంతతుల్
నెఱా,రంజిలుగండభాగముల వ్రాసినకస్తురి గ్రాలు
తేంట్లమ్రోఁ, తం జిగిమైనతంత్రి నినదంబునగీతము
..లుగ్గడించునీ, కంజలి సేతునమ్మ మహిషా... 82

ఉ. తావల మొప్ప వల్లకిని దంత్రులగోటను మీటు
నప్పుడెం,తో వెస గర్ణభూషణము లుయ్యాల
లూఁగఁ గ్రమక్రమంబునన్, గేవలమాధురీమ
హితగీతులఁ బ్రీతుని జేతు వీశ్వరున్, పావని
శుద్ధిగూర్చి మహిషా... 83

ఉ. దివ్యసురామదోచ్చలిత దీర్ఘదృగంచలమైనమో
మునన్, నవ్యములైన మోదకకణంబులు దోఁచె
ననం దనర్చి సం,భావ్యము లైనముత్తెము
లభాసిలు ముంగరగల్గుతల్లి నీ, వవ్యయమూర్తి
వమ్మ మహిషా... 84

చ. నలువున మందమందమగునవ్వున ముమ్మరమైన
మోమునన్, సలలితమౌక్తికాప్తిదగు సద్రద
పాళికిఁ జాటలచ్ఛద,చ్ఛలనతఁదాల్చి వీడియపుఁ
జాయల వాతెఱసొంపు చెంపునిం,పల రెడుతల్లి
నీవ మహిషా... 85

ఉ. ఆకమనీయదివ్యనవయౌవన చంద్రకళోదయంబు
చేఁ,బ్రాకటలీలయఁ జలధిపై కొనఁ దత్పరిదృశ్య
కంబు బి,బ్బోకవదాత్మకంధరము బొల్పెసలారఁ
దనర్చుతల్లి నీ,యాకృతిసంస్మరింతు మహిషా...

చ. విలసితరత్నముద్రికలు వ్రేళ్లధరింపఁ దదీయదీధి
తుల్,వలకొని సాంధ్యరాగములధర్మముఁ దాలి
చి కెంజిగుళ్లలీ,లల నఖపం క్తికిం జిలుగులత్తుకగాఁ
గళలుబ్బుతల్లి న, న్నలరఁగఁ జేయవమ్మ మహి
షా... 87

ఉ. మేదురరూపయౌవనసమృద్ధియనం దనరారువా
ర్ధికిఁ, జోదపుఁబూఁతగల్గు చనుగుత్తులవ్రేగునఁ
దూఁగుకౌనుపై, ఖేదములొంతరుల్ తరళవీచులు
గా విలసిల్లుతల్లి న,న్నాదుకొనంగదమ్మ మహి
షా... 88

చ. పరగ గభీరనాభి యనుబావికిఁ గ్రేవఁ దనర్చు
నాచుక్రొం, బారయననొప్పు నాయుదరభూషణ
మైవిలసిల్లుసత్కటీ,నిరుపమసూత్రనిక్వణన నిర్జిత
మారగుణార్భటీ మనో, హారనిధి వైనతల్లి
మహిషా... 89

చ. చెలువుగఁ బద్మరాగములు చెక్కినచక్కని మేఖ
లన్ సముజ్జ్వలముగుశ్రోణిచేఁ గనకశైలనితంబ

ము ధిక్కరించి పిక్కలచెలువంబుచే మరునికా
హాళకాండధులన్ హసించుదో, హాలతేఁగలట్టితల్లి
మహిషా... 40

చ. వికసిత కింశుకప్రసవవిశ్రుత తామ్రపటాభిగుప్తస
క్థిక మృదుభావలక్ష్మిపరికీర్తిత కుంకుమపంకలిప్త
హా, స్తికకరలక్ష్మిఁ గేర శివదేవుని గేహిని వైనలో
కనాయకివిగదమ్మ యమ్మ మహిషా... 41

చ. జయజయ దేవతామణివిశాలసమంచితపీఠవా
సినీ, జయజయ గంధసారఘనసారసుధారసమంజు
భాషిణీ, జయజయ శంకరార్ధతనుసంగవిలాసిని భా
స్వరాస్వరీ, హయముఖసన్నుతాంగి మహి
షా... 42

చ. జయ జనయిత్రి శోభనవిశాలసుగాత్రి తుషారవ
చ్ఛిలో, చ్ఛ్రియవరపుత్రి నిత్యజలజప్రసవాంచిత
నేత్రి సత్కృపా, నయరసపాత్రి నిన్నిఁక ననారి
తముం భజియింతు నన్ను నవ్యయదయఁ జూడ
వమ్మ మహిషా... 43

ఉ. ఆదర మొప్ప శంకరుని యర్ధశరీరము నాశ్రయిం
చి భాగ్యోదయలీల మాధవునిసోదరివన్న ప్రసిద్ధి
గాంచి యష్టాదశపీఠముల్ భువి ప్రసన్నత శక్తి
జగంబులేలు నాద్యదిమశక్తిని మహిషా...

ఉ. సోదరి వంబుజాక్షునకు శూలికి నేలికసాని వమ్మ
వా, వేదికి ముద్దుకోడలవు విష్ణుపతిప్రియమాత
వెన్న, గా నీదయచేఁగదా నిఖలనిర్జరకోటులకుం
జయంబు న, న్నాదృతి సేయవమ్మ మహిషా...45

ఉ. తోరమెలర్పఁగాఁ గనకదుర్గయనన్ బురుహూ
తికాంబనా, నారయ జోగులాంబ భ్రమరాంబ
యనన్ మొదలైనలీల లిం,పార వహించి కాంచి
మొదలైనపురంబులనిల్చి విన్నపం, బారసి బ్రోతు
వమ్మ మహిషా... 46

చ. ఘనముగఁ గాశికాపురిని గాంచిన నుజ్జయినిం గి
బురాపురం, బున బెజవాడలోనఁ బరిపూర్ణకృపా
రసపుణ్యమూర్తివై, జనసుతకీర్తిచే నిలుచుచా
ద్భున నాహృదయంబునందు నీ, వనయము నిల్వ
వమ్మ మహిషా... 47

ఉ. వారిబలప్రభావమున హైమవతీ బగళాముఖ
ప్రచం, డారుణాభైరవీ ప్రముఖనామములన్ నవ
కోటిరూపముల్, ధీరతఁ దాల్చి ముఖ్యతుండ దీ
కొని లోకము లేలుచుంటి కా, మారిపదూటివీవు
మహిషా... 48

చ. అకలుషపారిజాతనగ మల్లిక మొల్లలునాగవల్లి
నా, సుకరముగాఁగ శంభుని విశుద్ధశరీరము

గాంగఘలింబు వజ్రకీళను శక్రనీలమణి ప్రభ్యనరీతిఁ
దనర్చు నిన్ను బ్రహ్మాదుల్ దరమా నుతింప
మహేశా... 49

ఉ. చేకొని నీసతీత్వము ప్రసిద్ధిగ సార్థతదాల్పఁ బ్రా
ణనాథాకృతి నాశ్రయించుతఱి నర్మిలిలోఁగు
... పంత్రకంత ... కృతిఁ బూని, దీనికి మహాం
... జలజా ... ప్రవాహాకృతి సాక్షిగాదె
మహేశా... 50

చ. ముకురము కేలఁ బూని నిజమూర్తిసమాశ్రితస
... పరీక్షఁ జూపి మగవారలన
... వారెరా, యిక యది యెంతమాత్ర
... బ్రాహ్మణా, యిక నల
... మహేశా... 51

ఉ. శోభితమా జపస్ఫటికసూత్రముద్రిప్పెద పుస్త
... ముళ్ళి లక్షణ మెప్పుడు
... శాత ముక్రింద నాత్మకనులంబున
... ... మాహేశ ... జయింతు ...
... మహేశా... 52

ఉ. ప్రేమదలిర్ప నందియును భృంగి మొదల్ గణా...
... నాదలు ... బృందాధి
... మొదల్ ... మహేశా...

ణవినిద్రము భక్తజనావనక్రియా, యామదయా
భిరామ మహిషా... 53

చ. ఇభముఖకార్తికేయులను నిద్దఱు పుత్త్రుల పిప్ప
టన్ భవత్ప్రభవుఁడ లాఁతిగాఁ దలఁపఁ బాడి
యె తల్లిని గావునన్ సదా, విభవము వేఁడినాఁ
డఁ గనువిచ్చి కనుంగొనిన న్నమ్మటంచు నా,యభి
మత మీయరమ్మ మహిషా... 54

ఉ. వేదపురాణశాస్త్రములు వేయుముఖంబుల నిన్
భజించు న,వ్వేది యెఱుంగఁజాలఁ డతివిశ్రుత
మైనభవత్ప్రసాద మా, పాదన మాచరింతువు
కృపారసదృష్టిని గారవించి యిం, ద్రాదులకున్
శుభంబు మహిషా... 55

ఉ. లోక మనేకలీలల విలోభము లేక భరింతు వా
శ్రితో, త్సేకశుభంబు నీకరుణచేత ఫలించుచు
నుండు దేవతా, నీకము నీకుటుంబ మిదినిక్కము
నిన్ను భజించుపట్ల న,వ్యాకులబుద్ధినిమ్ము మ...

చ. సురలకు జీవకఱ్ఱవు త్రిశుద్ధిగ మానిజనాళికిన్
సుధా,సరసివి దీనపోషణవిచారము నీకుస్వభావ
సిద్ధమై, పరగినచిహ్నమాఁగద ప్రసన్నవు నీవనిన
మ్మినాఁడ న,న్నరసి భరింపవమ్మ మహిషా.... 57
ఉ. ముప్పదిమూఁడుకోట్లసురముఖ్యులు మానులు చేరి

కొల్వొసఁగన్, దప్పుల సత్కృపారసము నింపుచు
సంపదలిచ్చుతల్లి ని,న్నెప్పుడు సంస్మరింతు ప్రియ
మేర్పడ వన్నన సేయవమ్మ మా,యప్పవు నీవ
సుమ్మ మహిషా... 58

ఉ. ఈధరణీతలంబున నిఁకెవ్వరు సత్కరుణానుభూ
తిచే, సాధులఁ బ్రోచుసాధకులు సత్యము మజ్జన
యిత్రివైతి వో, భూధరరాజపుత్త్రిమణిభూషణ
భూషితసన్నుతాంగి వి,ద్యాధర పూజితాంఘ్రి
మహిషా... 59

ఉ. నీమహనీయ తేజమది నీరజబాంధవు నిగ్రహించు
నీ, తామరసప్రసూనముఖధన్యత జాబిలి మేల
మాడు నీ,భూమదయారసం బమృతపూరము నే
రము తెంచుచుండు నో, శ్యామలకోమలాంగి
మహిషా... 60

ఉ. మిక్కిలిసత్కృపన్ ధృణము మెరవుచేసెదితల్లి
వేటచే నక్కట పెక్కుసంపదల నాసయొసర్చ
తివమ్మ మ్రొక్కెటల్, నెక్కము సుమ్మ నీచరణనీ
రజములన్ శిరసావహింప నా,[illegible]లమ్మ
మహిషా... 61

ఉ. కారణమా త్రివిశ్వ మురభస్మరబోధ నిక్కపారస
స్ఫారస[illegible]

రిం, పారఁగ నీవయేడ్గడ మహర్షులకెల్ల నిరంతరం
బు నీ, హారకుభృత్కుమారి మహిషా... 62

ఉ. బంధురతారహారచయభాసితకంధర యోమదం
బ యో, సింధురయాన యోమణివిశేషకలాప
లసద్భుజాగ్ర యో, గంధిలపుష్పదామపరికల్పిత
కైశిక యస్మదీయభా, వాంధత మాన్పవమ్మ మ
హిషా... 63

ఉ. దేవకుటుంబినీమణులు దిక్పతికాంతలు మ్రొక్కి
చెక్కులన్, వావిరివ్రాయుపత్త్రికలవశ్యము సస్య
మటన్న శంకచే, భావనసేయు నిర్జగలపాదనఖేం
దువులొప్పుతల్లి ర, క్షావనటల్ నశింప మహి...

చ. హరిహయముఖ్యదిక్పతు లహర్నిశ మానతి
సేయఁ దన్మనో, హరమకుటాగ్రవజ్రఘృణు
లర్ఘ్యము పాద్యము గంధ మక్షతల్, నెరివిరు
లంచుఁ జాలఁ గరుణింతువు నమ్మినవారిపట్ల నీ, క
రమరలేదు సుమ్ము మహిషా... 65

చ. మహతివహించి నారదుఁడు మంధరమధ్యమతార
కంబులన్, బహుళములైనగీతములు పాడఁగ
నచ్చరలాడఁగా శుభా, వహముగ నోలగంబమరి
వత్సలతం జగమేలుతల్లి ని, న్నహరహముం
భజింతు మహిషా... 66

చ. వినుతముకుందకుందముఖవేష్టితవై యమరీభుజం
గకో,ఘన లిరువంకలంగొలువ భైరవసేవితవై
తనర్చి హెచ్చినకృప సింహపీఠికవసించి జగత్త్ర
యమేలుతల్లి నిన్ను మదినమ్మి భజింతు మ...

చ. వరుసదలిర్ప తారకులు వామమొదల్ గలశ
క్తులు సముద్ధురగతి సప్తమాతృకలు తుంబు
రునారదముఖ్యులు భవచ్చరణము లాశ్ర
యింప నవిశంబుఁ గుతూహలలీలచే మనో,హా
రత వహించుతల్లి మహిషా... 68

చ. సకలవచోవిశారదము చందురకళాజితబంధుజీవకిం
శుకము శుకంబు పాణిపయి శోభిలి చాటువు లు
గ్గడింపఁ దత్ప్రకటితవాక్యమాధురి భావము
న మదమందుతల్లి నిన్ను కలుషభక్తిఁ గొల్తు
మహిషా... 69

ఉ. కారణమీవమాకు మముగావ పటంబుదలం
చినంతనే, ఘోరరణస్థలి దనుజకోటులగీటణం
గించి మించునీ,శూరత యేమిచెప్ప బలసూదన
ముఖ్యుల నిర్వహించి చెన్నారఁగఁ జేసినావు
మహిషా... 70

ఉ. ఊర్జితసంపదల్ ప్రియ[illegible] నొసంగి దయా
రసైకసమ్మార్జన [illegible]

గదమ్మ సర్వథా, వర్జితకల్మషుండనయి వర్ధిలఁజేయఁ
గదమ్మ సాత్వికో, పార్జితకీర్తులిమ్ము మహిషా...71

చ. అమర భవత్పదాబ్జముల కానతులై నుతి సేయు
వారికిన్, సముచితధర్మసంగ్రహణసత్వవిచారప
రోపకారకా, ర్యముల యెడాట మంచు ననయం
బు జయంబు లెగాని యంతరా, యము లివిలేవు
సుమ్ము మహిషా... 72

ఉ. ఎంతని సన్నుతింతు నిఁక నేగతి నీపదపల్లవంబు
లర్చింతు భవత్కృపారసవిశేషము లేగతిఁ గాం
తు జాడ్య మిం, తింతనరాదు నామది కవాసవా
నంబు వహించుభారకం, బంతయు నీదె సుమ్ము
మహిషా... 73

ఉ. మందుఁడ భావిదర్శనసమర్థుఁడఁగాను భవత్ప్రభా
వముల్, పొందుగ సంస్మరించుటకు బుద్ధిదలిర్పదు
జ్ఞానహీనుఁడన్, నందనుపట్ల తల్లి కొకనాఁడును
నేరము లగ్గమౌనె నా, యందును నట్ల నీవు
మహిషా.... 74

చ. ఖలులకు వేయుసంఖ్యలముఖంబులు వేయుభుజా
యుతం బసం, ఖ్యలుకరవాలముల్ గలుగఁగన్పడు
చుందువు శిష్టకోటికిదూ, ర్మ్కల కమృతస్వరూప
ము కదుం బ్రకటింతువు సత్కృపచే ద్వ్యథా, యు
లరెడుతల్లివీవు మహిషా... 75

ఉ. ఈ త్రిజగంబు లేలుటకు నీశ్వరి నీవు విమర్శనీ
యమ్మగా మాతృకవీవు నంతటికి మానులు వేల్పు
లు నీప్రభావముల్, నేతురె సన్నుతింపుటకు
నీవిభుఁ డాదిమదైవమూర్తి నీఖ్యాతియు మాఘ
నంబు మహిషా... 76

ఉ. అప్రతిమాభిమానదిధివర్ధులకర్థ మొసంగుపట్ల నీ
కుప్రథితప్రభావగుణశుద్ధికృపారసమిశ్రితంబు వి
శ్వప్రభువామభాగమున శాశ్వతరీతిఁ జరించు ని
త్యాసత్యప్రసవాంబ నీవు మహిషా... 77

చ. అనిమిషకోటికిన్ రణసహాయముగైకొని నిల్చి జి
హ్వాచే, దనరంగ రక్తమూర్పుఁగొని తత్పునరుద్భ
వరీతి మాన్పుదున్, సునిశితదంతకోణముల శుం
భనిశుంభుల ద్రుప్పినట్టిని, స్మనిశము సంస్మరింతు
మహిషా... 78

ఉ. భానుఫలంబుగాఁ దలఁచి పావనిమ్రింగి తదుష్ణ
త్రాగుడున్, గ్లానివహించి ప్రాలుపెడఁ గంధి
నెదుర్కొని పట్టి ఔమ్మునన్, బ్యాధి తనూజుఁ
డందుఁ జలమున్ బలమిచ్చి కృపం జనూరసం,
బానఁగ నిచ్చినట్టి మహిషా... 79

చ. భృశకలితైకభక్తి [illegible]
దన్నినోవశత [illegible]

నించి మించి ప్రాయశముగఁ గాళిదాసుని మ
హాకవిగా నొనరించినట్టినీ, యశము నుతింతుసమ్మ
మహిషా... 80

ఉ. నీరథు లేదు నొక్కటిగ నిండినయంతటికన్న మి
న్నయ్యె, పారములేని నీకరుణఁ బ్రస్తుతిఁజేయఁద
రంబె యేరికిన్, సారగణాహిజాలమనుజప్రజసం
చితసంపదాగమ, ద్వారము నీసమర్చ మహిషా...

ఉ. చిత్రవిచిత్రవైఖరులఁ జేకొని భక్తుల నావరించి
సర్వత్ర మహాత్మ్యధీత్వఫలవైభవకార్యవిశుద్ధు
లిచ్చు సా, విత్రియు నాసరస్వతియుఁ బృథ్వియు
వైష్ణవియున్ భవాని గా, యత్రియునాఁగ నీవె
మహిషా... 82

ఉ. అంబుధిసప్తకంబు బలమై జలముబ్బి జగద్వినాశ
మై,నం బరికించి కంధరమునన్ బ్రియుఁగైకొని
వారణాసి శూ,లంబుననుద్ధరించి ప్రబలస్థితి శాశ్వ
తవైన శ్రీప్రసూ,నాంబవు నీవు కావె మహిషా...

ఉ. ఏతొడఁ జూచినం గలదె యింకొకప్రాపకమర్థికో
టికిన్, బాయక తల్లివై సకలభాగ్యము లిచ్చిన నీ
వె యీావలేక, శ్రేయములైన నీవె కులశీలవిశే
షములైననీవె దీర్ఘాయువులైననీవె మహిషా...

ఉ. కొండలపిండుదండిదొరకూతురి వై కరివేల్పు

తోడువై, తిండికి మెండు చేదుగల తెల్లనిసామికి
గేస్తురాలవై, దండిగ నాలుగైదు మెయిదాలువు
కోట్లసీటుబూని బ్రహ్మాండము లేలుతల్లి మహి
షా.... 85

ఉ. ఎంచి తలన్ మెలంగు చెదలేటిని గొంచక మంచు
కొండపై, డించి *తపంబుసల్పెడికడిందివిగావున
నీకు సాము మేన్, బంచెదు వేల్పు డెందమనుపా
లకుళంబున నోలలాడురా, యంచవు సుమ్ము నీవు
మహిషా... 86

ఉ. గంగయొడన్ విరాళి యధికంబగు సీతని కంచు
నెంచి స్వర్గాంగములన్ సువర్ణనలినోచితిజూపి
మరల్ తరంగలీ, లంగనుపట్టు శశాలికిఁ జలంబొ
నరింతువు నీ వగణ్యవు, ణ్యాంగనవాగదమ్మ మహిం
షా... 87

ఉ. ఉల్లమెలర్ప నిన్గొలుచుచుండెడివుణ్యులపట్ల నె
వ్వారే, ప్రల్లదులై శఠత్వమునఁ బాపపుఁబల్కులు
పల్కుచుండ్రో యా, కల్లరులన్ వధించుటకుఁ గ
న్నైలసేయక మాన విజ్జగం, బల్లలనాడునట్లు మహి
షా... 88

ఉ. సన్నుతి సేయఁగాఁదరమె చక్కని కాటుక కంటి
చూడ్కి య, త్యున్నతమై కురంగము సముజ్జ్వ

లతం బ్రకటింపుచుండఁగాఁ, బున్నమచందమా
మవలెఁ బొల్చి పయోజములన్ హసించునీ,యు
న్నవనెమ్మొగంబు మహిషా... 89

చ. ఘనమగుమీనరూపమునఁ గన్నులుకూర్మతఁజేఁ
బ్రపాదముల్, తనరుమృగేంద్రవృత్తి నవలగ్న
మునెన్నిన నెన్ను నేమొ య,వ్వనజదళాక్షుఁడొ
క్కరుఁడు వారల కన్యలకెన్ననౌనె నీ, యనుప
మసౌష్ఠవంబు మహిషా... 90

చ. ప్రకటితవజ్రరేఖగలపాదతలంబునఁ గాసరాసు
రం,గకవికశృంగముల్ నురుముగాఁ దునుమా
డుచుఁ ద్రొక్కిపట్టినా,యక మృగరాజునెక్కి
కొలువై యలరారెడినిన్నుఁ బూజసే, యక
యుఁకమాన సుమ్ము మహిషా... 91

చ. హలకులిశాంకచిహ్నితము లంచితవర్తులశుద్ధపా
ర్ష్ణికం, బులు ఘనవిద్రుమోపమసముజ్జ్వలగుల్భ
ము లభ్రతారకా,కలితనఖాంకురంబు లభిగణ్యా
ములైనభవత్పదంబు లిం, పలర భజింతునమ్మ మ
హిషా... 92

ఉ. దభ్రత యింతలేక సతతంబుభజింతు భవత్పదాబ్జ
ముల్, శుభ్రకళాకలాపపరిశోభితహాస్యముఖా
రవింద యో,విభ్రమహావభావరసవేల్లితసంభ్రమ

శాంభవాత్మ యో, యభ్రసమావలగ్న మహి
షా... 93

ఉ. ఆతతవేదశాస్త్రమహిమాన్వితులై విలసిల్లుకుం
భభూ, గౌతమముఖ్యులెవ్వరును గానరు నీవిల
వత్ప్రికావ మ, జ్ఞాతను నేను గాంచఁగలనా
దయచేసి కృతార్థుఁజేయు వి, ఖ్యాతికి నీవనుమ్ము
మహిషా... 94

ఉ. నీమహిమంబు లెన్నుటకు నీరజసంభవుఁడైన నఁ
బూనలేఁ, డే మనుజుండ సత్త్వగుణహీనుఁడ దీ
నుఁడఁ బూననేర్తునే, మామకసాపరాధవిధి మా
న్పుట కెల్లను నీదెభార మో, హైమవతీమదంబ
మహిషా... 95

ఉ. అక్కమలాసనాదులకు నైనఁ బరీక్ష యొనర్పరా
ని నీ, వెక్కడ నీయశోజలధి యెక్కడఁ దత్తద
గాధశోధనం, బెక్కడ నాకు నెంచఁ బడు టెక్క
డ యిట్టి నశక్యసాహసం, బక్కజమౌఁగదమ్మ
మహిషా... 96

చ. హరిహయశాఖలేఖిని మహాంబుధి కజ్జలపాత్ర
భూతలాంబరములు సంపుటస్థలులు పంకజసంభ
వమూర్తివక్త్రలే, ఖరిహరిదశ్వుఁ డట్లయినఁగాని
లిఖింపఁదరంబె నీమహో, హరగుణజాలసంఖ్య మ
హిషా... 97

చ. నిరతము నీకథామృతము నిశ్చలతన్ భజియింపఁ
గంటి నీ, చరణసరోరుహాంబులకు సాగిలిమ్రొ
క్కులిడంగఁగంటి నీ, పరమదయారసప్లుతికిఁ బా
త్రుఁడనైతి నిఁకేమిశంక నా, కరయఫలించెఁ గో
ర్కి మహిషా... 98

చ. నిను వినుతింతునందు నొకనిక్కువుమిక్కిలిసత్క
విక్రమం,బునఁ బనివూనినాఁడఁ జలమూని విపీ
లికకొండఁదాల్పఁబూ,ననగతిగాదె యింతటికి నీ
కృప భక్తులపై సుధారసా,యనముగిజంబుసుమ్ము
మహిషా... 99

ఉ. వారిజసంభవాద్యమరవర్గ మనర్గళలీల నీకథల్
ధీరత సాగమార్థఫణితిన్ నిరతంబు గృతుల్ ర
చింపఁగా, నే రచియించునల్పకృతి నీకిది గణ్య
మె యైననఁగాని నీ, కారయ తుల్యబుద్ధి మహి
షా... 100

ఉ. శ్రీరమణీవిశేషగుణచిహ్నితవీవుభవత్కృపాప్తిచే
ధీరుఁడ కశ్యపాన్వయుఁడ దిట్టకవీంద్రుఁడ రామ
చంద్రుఁడన్, గారవమొప్ప వృత్తశతకంబురచిం
చితి దీని సన్మణీ, హారముగా గ్రహింపు మహి
షాసురమర్దని పుణ్యవర్ధనీ. 101

మహిషాసురమర్దనిశతకము సంపూర్ణము.

పీ ఠి క.

సుప్రసిద్ధుఁడు దిట్టకవినారాయణకవి కీశతకకర్త యగు రామచంద్రకవి కుమారుఁడు. ఈకవి సమగ్రజీవితము మహిషాసురమర్దనిశతకమునఁ జేర్చియున్నారము గాన నిందు దిఙ్మాత్రముగా నుదాహరించుచున్నారము. ఈ రామచంద్రకవికవిత నిర్దుష్టముగా నిరర్గళధారాశోభితమై మనోహరముగానుండును. ఇతనిగ్రంథము లింతవఱకు మాకీక్రిందనుదాహరించినవి మాత్రము లభించియున్నవి. ఇంకను బ్రయత్నించినచోఁ గొన్నిగ్రంథములు లభింపవచ్చునను నాసగలదు. 1. మహిషాసురమర్దనిశతకము, 2. గోల్కొండముక్కులరాజగోపాలశతకము, 3. ఉద్దండరాయశతకము, 4. రఘుతిలకశతకము, 5. వాసిరెడ్డివారిచరిత్రము, 6. హేలావతిదండకము, 7. చాటుపద్యములు.

రామచంద్రకవి చిరకాలము వాసిరెడ్డివారిసంస్థానమునందు వేంకటాద్రినాయఁడువారి శాస్థానకవియై యుభయభాషాపండితుఁ డని పేరుగాంచెను. ఇతనిచాటుపద్యములఁ బట్టిచూడఁ గాలక్రమమున నాకాలమునఁ బేరుపడియున్న వెలమసంస్థానములన్నింటిని జేరి ధనార్థియై రాజాశ్రయముతోఁ గాలముగడిపినటుల ద్యోతకము కాగలదు.

ఉద్దండరాయశతక కర్తయగు దిట్టకవిరామచంద్రకవి యిప్పటికినూరుసంవత్సరములక్రిందట నుండియుండును. ఇంతవఱ కీకవిగ్రంథములుగాని సుప్రసి

ద్ధమగునామముగాని యాంధ్రలోకము ఎఱుంగ కుంట పరితాపకరము.

రామచంద్రకవి నూజవీటిప్రభువుల సంస్థానము లోనిదగు మద్దాలి కేఁగి యటఁ గలయుద్దండరాయస్వామినిగూర్చి యీశతకము ను రచించెను. శతకమునందు భక్తిరసము ప్రధానస్థానమునొందియున్నది. శతకమంతయు జకారప్రాసముతో నున్నప్రాసస్థానములలోఁ గవి వెదకికొనక క్రొత్తపదములను సందర్భశుద్ధిగా సమకూర్చి తనకవితాప్రాగల్భ్యము వెల్లడించియున్నాఁడు. ఈశతకమునందలి పద్యభావములుగూడ మనోహరభక్తజనహృదయాకర్షణముగానున్నవి. ఈకవి సాహిత్యమందేగాక యద్వైతమతసిద్ధాంతములందుఁ గూడ జితశ్రముఁడని యీశతకమునందలిపద్యములు చెప్పుచున్నవి.

మాకుఁ బూర్వతాళపత్రగ్రంథమును బట్టి వ్రాయఁబడినవ్రాతప్రతి జీర్ణమయ్యమైనది లభించినది. ఇంక నువేతుంచిన నీప్రతిగూడ నదృశ్యమగునేమో యని ప్రత్యంతరసహాయములేకున్నను ఎటులో శుద్ధప్రతి నొకవిధముగా సిద్ధపఱచి ముద్రణమునకు నొసంగఁగలిగితిమి. ద్వితీయముద్రణమున శతకమును సర్వవిధముల సంస్కరింపవలెనని యున్నది.

నందిగామ. } ఇట్లు భాషాసేవకులు,
5-2-25 } శేషాద్రిరమణకవులు, శతావధానులు.

శ్రీరస్తు.

దిట్టకవి రామచంద్రకవికృత

ఉద్దండరాయశతకము.

మ. అజకాంతన్ భజియించి భాగవతులం బ్రార్థించి
దండంబునన్, గజవక్త్రుం బ్రణుతించి తోంటిక
వులం గైవారముల్ చేసి ప్రేమ జోహా
ర్జోహా రటంచు సాగిలి మొదన్ మద్దాలి యుద్దం
డరా, య! జయ శ్రీసువిధేయ! భక్తజనగేయా!
నిత్యభాగ్యోదయా. 1

మ. త్రిజగత్పూజ్యము లైననీపదము లర్థిన్ సేవ
గావింతు నిన్, భజియింతున్ నిరతంబు మ్రొ
క్కుదు మదిన్ భావించి కీర్తింతు సామజసంర
క్షక విశ్వకారక హరీ మద్దాలి... 2

మ. భుజముల్ ఫాల మురంబు చేతులు పదంబుల్
భూమి మోయంగ సాగి జలూకాగతిచేఁ
బ్రణామశతముల్ గిలింతు గైకొమ్ము ప్రేమ
జెలంగన్ భవదీయదాసుఁడఁ జుమీ మద్దాలి...

మ. వ్రజకాంతాహృదయేశ సన్మునిజనవ్రాతాత్మసం
వేశ నీడజరాజధ్వజపోషితేంద్రజనిరూఢప్రా
భవోపేత ధర్మజరాజ్యప్రతిపాదనాత్మ యుత
శ్రీమద్దాలి... 4

మ. సజలాంభోధరతుల్య నైల్యకలనాచంచత్తనూ
ధామ శౌర్యజితామర్త్యవిరోధిభూమ విధిము
ఖ్యాదిత్యనక్షత్రసోమ జటివ్రాతనుతైకనామ
వహామాం మద్దాలి... 5

మ. భజనీయైకమహాచిదంబర పదాంభస్సిక్తహే
మాద్రి ధన్విజటాడంబర కాంచనాంబర సదావి
శ్వంభరా గోపసామజయానాహృదయాబ్జబం
భర నమో మద్దాలి... 6

మ. అజగవ్యర్చిత మానిచర్చిత సమస్తాదిత్యసంప్రా
ర్థితా సుజనారాధిత తత్త్వబోధిత ముముక్షు
స్తుత్యశోభా పులోమజిదశ్మప్రభ యుగ్రసేన
సులభా మద్దాలి... 7

మ. ద్విజరాజాంబుజమిత్రనేత్ర సకలాధిష్ఠానహృ
త్పాత్ర వారిజసంభూతనిజాగ్రపుత్ర కరుణా
బృందిష్ఠచారిత్ర వ్యోమజటాజూట సదాత్మ
విచిత్ర నృహరీ మద్దాలి... 8

మ. రజనీవల్లభభానునేత్ర త్రిజగద్రాక్షిష్ఠచారిత్ర

నీ,రజగేహైకకళత్ర భవ్యగుణపాత్ర నన్ని
కలఁ నీచక, ర్మజడత్వంబులఁ బాపి ప్రోవఁగదె శ్రీ
మద్దాలి... 9

మ. ద్విజరాజధ్వజ దివ్యవందిత సదాదేదీప్యమానా
త్మ దేవ జగన్నాథ ముకుంద మాధవ హరీ
వందారుమందార స,మ్మఁజనుల న్నిన్ను దయామయ
యాత్మఁడవయా మద్దాలి... 10

మ. గజరాడ్రక్షక నాకుఁగన్పడవె నేగన్గొందు నీపా
దపం,కజముల్ నీవదనారవిందమును నీక
న్దమ్ములుం గాముబో, మజయంతాదుల గేరుచ
క్కదనము మద్దాలి... 11

మ. రజతక్ష్మాధరగేహసాయక భవద్రాజత్ప్రభా
వంబు ల,క్కజముల్ ద్రౌపదియార్తిచే సరసి
జాక్షా యన్నమాత్రానఁ బ్రేమజిగుల్లొత్తఁగ
మానము న్నిలిపితౌ మద్దాలి... 12

మ. అజహాత్ప్రాభవ తెల్పవే స్మృతి యవిద్యారూ
పపుంజీనువా, లుజ్జారం దృష్టికి నంతరంబిడదు
తల్లోపంబు లేకున్న భీ, మజరాయుఃగ్రథనంబుజీవ్ర
నకగుల మద్దాలి... 13

మ. విజయక్షేమదనీదయంగద జయావిఖ్యాతిసంసా
రప, ఘజపంకాంబుధు లింకిపోవుటకు నీసంసేవ

పేరింటి గ్రీష్మజగత్ప్రాణము కారణంబుగద
శ్రీమద్దాలి... 14

మ. వ్రజమున్ దాయస ముజ్జగించి నినుఁ జేరం
దారిగల్పింపవే, రజతాధారము పూతిగంధల
హారీరూఢంబు జంత్రంపుబో, మ్మజుమీఁదేహ
ము దీనినమ్మఁదగునే మద్దాలి... 15

మ. అజరుద్రాదులు నిన్నుఁగొల్తురమరుల్ ప్రార్థిం
తురే ప్రొద్దు నెల్లజగంబుల్ సృజియించుకర్తవు
దయాలంకారచిత్తుండ వాత్మజతుల్యంబుగనన్ను
బ్రోవుము కృపన్ మద్దాలి... 16

మ. వృజినంబుల్ హరియించి నన్నెపుడు సంహృష్టా
త్ముఁ గావించి నిన్, భజియింపన్ మతిబుట్టఁజేసి
కృపచేఁ బాలింపవే చందమామ జిగిం జేకొని
కల్వమొగ్గవలె శ్రీమద్దాలి... 17

మ. త్యజియింతున్ భవబంధముల్ మనములో
నర్చింతు నీపాదముల్, విజయంబందుదు మోక్ష
లక్ష్మివలనన్ వేమాఱు సంగ్రామకర్మ జరాసంధ
మదాపహారి నృహరీ మద్దాలి... 18

మ. గజఘోటీ ముఖసంపదల్ సతములా కా వీశరీ
రంబులే, నిజముల్ వ్యర్థములంచు రోసి మును
మున్నే యైహికాగమ్యకా, మ్యజిగీషన్ భజి
యించి కాంచవలె నిన్ మద్దాలి... 19

మ. సృజియింపన్ సృజియించి మేలొసఁగ నిర్జింపం
బ్రజామానసాం,బుజవాంఛల్ సఫలంబొనర్ప
విఫలంబుం జేయనీవేని కా,మజగద్వ్యాపారకమూల
కర్తవు భళీ మద్దాలి... 20

మ. సుజనత్వంబరి దేహిమత్తుఁడయి సంక్షోభింపఁగా
నేల ని,త్యజాగుప్సాస్పదమాజవంజవసుఖం బా
హాభవద్ధివ్యనా, మజపం బేమర కాత్మనిల్పవలె
శ్రీమద్దాలి... 21

మ. యజనామ్నాయతపోజపవ్రతము లత్యంతంబు
వర్ధిల్లభూ,వ్రజ కానంద మమందమై పరగి సంప
త్పారిజాతంపుఁగొ,మ్మ జిగుర్పంగరుణించుకర్తవు
గదా మద్దాలి.... 22

మ. గజ మేదేశికునొద్ద శిక్షుఁగనె సాకల్యంబుగాఁ
గుబ్జ యే, ద్విజు నాచార్యునిగాఁగఁజేకొనె భవ
ద్దివ్యామృతప్రాయ నా,మజపప్రాప్తికి సాత్వికంబె
గురువౌ మద్దాలి... 23

మ. అజనుఃశ్లాఘ్యసుఖంబు గైకొనెద భూయఃస్వా
యదానందనం, దజనీసత్వగుణస్ఫురత్స్ఫటికర
త్నంబందు మతూర్వక, ర్మజపారోచులలోఁ
గొనంగదవె శ్రీమద్దాలి... 24

మ. ధ్వజమై వాహనమై పతంగపతిగొల్వన్ బిల్వ

రాసెజ్జయం,దు జరీపుట్టముగట్టి కొల్వాసఁగి
తోడ్తో చెంగటం గల్మిశ్రీ,మ్మ జతై నిల్వ జగం
బు లేలుదువు శ్రీమద్దాలి... 25

మ. యజమానత్వమొసంగి జ్ఞానశిఖియం దత్యంతము
త్కల్బిషం, బజరూపంబుగ వేల్వఁ జేయవె
త్వదీయాంఘ్రిద్వయీభక్తిసో,మజలంబాని పవి
త్రమూర్తినగుదున్ మద్దాలి... 26

మ. వ్యజనచ్ఛత్రముఖోపచారకలన వ్యాపారులై
భక్తి వి,శ్వజనుల్ గొల్తురు నిన్ సహేందిరు
సురల్ స్వర్గంబునందున్ బులో,మజతో నింద్రు
నివోలె నుర్వీరపయిన్ మద్దాలి... 27

మ. ఇజగుంజెంది కుచేలుఁ డర్థియయి నిన్నీక్షింప నే
తేరఁ ద,ద్ద్విజవర్యున్ ఫలితార్థుజేసితివి నిన్ దే
హీయనన్ నీశుభా,త్మజతుప్రాయముగాఁ గడం
గుటరుదే మద్దాలి... 28

మ. నిజమాయన్ విధి వే గలంపఁ గలఁడే యింద్రా
త్మతన్ నీవు వే,సృజనల్ చేసితి వెల్లవత్సముల
నిన్ శీలింపఁగా లేక బ్ర,హ్మ జితప్రాభవుఁడయ్యె
మత్తుఁడగుచున్ మద్దాలి... 29

మ. అజమీళుం డొకవిప్రదాసియెడ రత్యాసక్తుఁ
డై కాలమెం,తజనంగాఁ దుది మోక్షమిచ్చితివి

యోనారాయణాయంచు నాత్మజుని జీరినదాన
శ్రీతమతివై మద్దాలి... 80

మ. విజనంబైనమహాటవిన్ శబరి యావిర్భూతస
ద్భక్తిచే, భుజియింపన్ ఫలమీయ దానికిడవే
పుణ్యంబు శ్రీరామనా, మజనాధీశ్వరరూపధే
యమున ముఖ్ మద్దాలి... 81

మ. నిజదాసావనసాభిమానుఁడవయా నీ వాజిలో
సోమద, త్తజు కేలూడిచి సాత్యకిన్ మనిపి తత్యం
తంబు సోలింపు సా, మ్మజనింపంబడియున్న వేళ
కృపచే మద్దాలి... 82

మ. భుజదర్పంబున ద్రోణిసుప్తవధకై బూనంగ
నీవెన్నిభూ, భుజులట్లుండఁ ద్రోలంగఁ దెచ్చితివి
నిన్ బూజించువారౌట ధర్మజభీమార్జున మద్ర
సూనులఁ గృపన్ మద్దాలి... 83

మ. ఋజుతత్త్వం బరినిన్ వాసింపఁ ఖలు నాభృత్యాత్ము
గాఁ గూల్తువా, రజకుం దూడుట మల్లుల్ గ్లుట
మదారంభంబుచే జాసి స్వామజముం ద్రుంగుట
కంసమూలముగదా మద్దాలి... 84

మ. కుజనుల్ నిన్ను భజింపలేక తమకోర్కుల్ వేరు
గా గేరికే, రిజవుంబల్కులు బల్కుచుం జెడుదు
రుర్విన్ నారకావాసభీ,మజలూకావృతదేవాఁ
డై పరమునన్ మద్దాలి... 85

మ. రజతస్వర్ణముఖాఖిలార్థకృతగర్వగ్రస్తులై మత్తు
లై, భోజుఁగుల్ నిన్ను భజియింపలేక తనువుల్
బోవన్ దమం బాత్మఁ గ్రమ్మ జముం జేరుదు
రెన్ని జన్మములకున్ మద్దాలి... 36

మ. అజరాధీశ్వరుఁ డైననీకు పరిచర్యల్ సేయఁ బ్రా
ల్మాలినం, బిజుగొట్టైన్ దుదిముట్టఁ డజ్ఞానకుఁ
దదివ్యజ్ఞానహీనంపురి, మ్మజెడన్ నిన్ భజియింతు
రౌషధమిఁకన్ మద్దాలి... 37

మ. అజనాషాఢకమండలుల్ గమిచి ధర్మాయత్తులై
గౌతమీ,త్రిజగత్కారముఖాఖిలర్షులు నినున్
బ్రేతింపఁగాలేరు ధర్మజిఘాంసుల్ దరిముట్టుటె
ట్టులో యిఁకన్ మద్దాలి... 38

మ. కుజముల్ రాజసతామసంబులు త్వదంఘ్రుల్
గూర్చు మన్మానసాం,బుజ మేలనోలు; పునర్భవైల
బిలతుగ్మోక్షంబు తద్వృత్తియు,గ్మజయత్వంబు
వహించి సల్పఁగదె శ్రీమద్దాలి... 39

మ. గుజుగుంట్లం గడ తేర్పలేని వెడకోర్కుల్
గోగుటల్ వట్టిభే,షజముల్ పీటనశింప దక్షత
భవత్సం సేవసిద్ధింపుజా, ల్మజనశ్రేణికతత్క్షణ తామ
యమరున్ మద్దాలి... 40

ప. అజరస్థాపితకల్పకంబవయి కుయ్యాల్యాలింపవే తాా

యధో,క్షజ నిన్నె నెదనమ్మినాఁడ నీక మత్కాలు
ష్యముల్ బాఱఁజిమ్మ జుగుప్సల్ జెడబాప
కర్తవు జుమీ మద్దాలి... 41

మ. గజవక్త్రుండు భుజంగమాధిపతి గంగాద్వీపినీభ
ర్తనీ,రజసంజాతుఁడు భారతీసతియు నీప్రాంచ
త్కథల్ బ్రేమసా,మజటాగానములన్ భజింతు
రెపుడున్ మద్దాలి... 42

మ. యజురాదిశ్రుతులెల్ల నిన్ బొగడు నాహాయంద్రు
నీకీర్తిక,య్యజుడున్ భారతి నీదుతారకము
జిహ్వాగ్రంబులన్ మేనకా,త్మజయున్ శంభుఁడు
దాల్చి పొంగుదురు శ్రీమద్దాలి.... 43

మ. విజితత్వంబున నొంద దీమఁదవావిర్భాతి
యో పెంపొచతు, ర్భుజ తచ్ఛాంతికి తావకీనకరు
ణాపూరంపుఁబాలేటిచె, మ్మజమీ నమ్మినవాఁడి
కొంబుద మిఁకన్ మద్దాలి... 44

మ. గిరిగాడెట్టులొ యట్లజీవుఁడును దర్గేహంబె దే
హంబు త,ద్విజ మాలోపల జ్యోతినుంచుకొని
యుద్దీపించునట్లే యజి,హ్మాజగజ్జ్యోతినినిన్నుఁ గాం
చవలెలో మద్దాలి... 45

మ. గజగండస్థలివోలె నెమ్మన మశక్యంబైన దుర్వాం
ఛవే,రిజిలందూ లెడుదీని మాన్పభవదంఘ్రిస్వర్ధు

మూలైకసీ, మజవాక్సృష్టికి నందనీయఁగదె శ్రీ
మద్దాలి.... 46

మ. గజపుష్పాంచితదివ్యదామములతోఁ గల్యాణచే
లంబుతో, భుజకీర్తుల్ మొదలైనసొమ్ములమితోఁ
బొల్పారునీలంపుబో, ష్మజిగిఁన్ గన్పడవయ్య మ్రొ
క్కులిడెదన్ మద్దాలి... 47

మ. స్వజనుంగా గరుణించి నీస్మృతుల కస్మన్మాధచే
తఃపశు, వ్రజముంజేసి యొసంగవే యిపుడు
ప్రత్యక్షంబు తాపత్రయో, ష్మజెడన్ త్వత్పదదర్శ
నాప్తి మనెదన్ మద్దాలి... 48

మ. అజపుత్రాదిమునుల్ భవన్మహిమ మేకాంతం
బుగాఁ గాన నో, టజముల్ జేరి జపించి కాన రతి
దౌష్ట్యప్రక్రియాలబ్ధపా, ష్మజడీభూతుఁడ నేను
గాంచఁగలనా? మద్దాలి... 49

మ. అజరద్వీపినిగన్న పాదకమలంబాసించితిన్ జూప
వే, రజనీనాయక సోదరీరమణ యోరాజీవపత్రా
క్ష న, ష్మజువిూ దృశ్యము నశ్య మైహికమునన్
మద్దాలి... 50

మ. అజకంఠస్తనమై పరోపకృతిసేయన్ లేని మద్దేహ
య్యష్టిజనింపన్ ఫలమేమి దీనినిఁ గవిన్ సేవింపఁ
గైకొమ్ము జన్మజుగుప్సంబెడబాసిసార్థకముగన్
మద్దాలి... 51

మ. రజనింజోలె యవిద్య నెమ్మదికి నిద్రంగూర్చు
విద్యాసమృద్ధి జగచ్ఛ్రుతుండవోలె తెల్పనిదుం
దద్విజ్ఞానహైన్యత్రియా, మజనంజేయవె తెల్పఁ
గైకొని యెదన్ మద్దాలి.... 52

మ. విజిఘుత్స్వత్వము నద్ధురాష్టిభవ ముద్వీతంబుగా
నూతనాం, బుజసౌందర్యము లైననీదుపదముల్
బూజింతుఁ గారుణ్యభూ, మిజలాసారము నాప
యిన్ గురియవే మద్దాలి... 53

మ. అజ నీదర్శనముబ్బుటెప్పుడో యనేమాస్రోతముం
తంతేడోం,కి జరంగెన్ గనుపట్టు మిప్పుడయినన్
గీర్తించి మైనిండభ, ర్మజలం బుబ్బి ప్రసింప మ్రొ
క్కులిడెదన్ మద్దాలి... 54

మ. సుజనుంగాఁ గరుణించి నామదికి సంశుద్ధిం బ్ర
సాదించి లో, కజనన్యాశ్రయవత్సవత్సశకటా
కారాసురద్వాదశా, త్మజరక్షింపవె మోక్షదాత
వయి శ్రీమద్దాలి... 55

మ. ప్రజిహావల్లికి పొంథుఁ దోరసిలు తేవన్ గర్వికిన్
నీవుగా,వు జగత్పూర్ణుండవయ్యు సాధుగుణభ
వ్యం బ్రోతు వజ్ఞానధూ, మజగర్వాంధుడ నెట్లు
బ్రోచెదవో నన్ మద్దాలి... 56

మ. అజశృంగీకితవార్క ముక్తిఫలవాంఛాయోగ్య

సంసారమహా, ర్ణవజదుర్వాంఛలుమాన్పి యొ
క్కయెడ వేడ్కంబొలె నీదివ్యనా, మజపం
బూనఁగ బుద్ధినియ్యఁగదె శ్రీమద్దాలి... 57

మ. గుజగుంట్లెంతయుదీరకై హీకపుసంకోచంబుచేతం
గజీ, బిజిగా చింతలె పుట్టసాగెనిఁకనిన్ బేర్కొం
టకే ట్లిట్టిచ, ద్మజుగుప్సం బెడబాపి సాదఁగదె
శ్రీమద్దాలి.... 58

మ. గజబంధి న్నృపమానమై యిహ మసౌఖ్యప్రాప్తి
నొందింప సా, గె జుగుప్సంబడఁజాల నింకభవదం
ఘ్రిద్వంద్వసేవానికా, మజగన్మోహనబుద్ధి నాకొ
సఁగవే శ్రీమద్దాలి... 59

మ. భుజమధ్యంబున లచ్చి పార్శ్వయుగళిన్ భూ
మీళ లుప్పొంగ భ, క్తజనుల్ గొల్వఁగ నోల
గంబమరునిన్ గన్గొందుఁ గన్నార షో, మజటా
జూటనుతాత్మ కన్పడఁగదే మద్దాలి... 60

మ. గజమెట్లట్లుగనేను కర్మఫలనక్రగ్రస్తతన్ బొం
ది యా, ధిజబాధంబడియున్నవాఁడఁ గరుణాధీ
నుండవై భావిజ, న్మజుగుప్సాంతదవస్థఁ బాపఁగదె
శ్రీమద్దాలి... 61

మ. మృజమున్మున్నుగశుద్ధిదేలిచెద సామీ మోమిఁ
కన్ నీమహా, భజనాగాంగఝురీరసంబొసఁగవే

బల్మాఱుమత్కల్మషా, త్మజపత్క్షాళనమాచరించు
టకునై మద్దాలి... 62

మ. భజమానత్వదుపాస్తిమగ్నమతినై భాసిలినట్లున్
సదా, భజనత్వం బొనఁగూర్పవయ్య సుమనోబం
హిష్ఠ సద్భక్తివ, ర్మజధైర్యంబున ధిక్కరించెద
యమున్ మద్దాలి... 63

మ. విజితాయాసముగాఁగఁ బంచతయు నిర్వ్యాధాప్తి
గా జీవనం,బు జగద్వందితయుష్మదంఘ్రిభజనా
పూర్ణంబుగా నిర్మలా, త్మజటివ్రాతనుతాత్మ నా
కొసఁగవే మద్దాలి... 64

మ. గిజిగిట్లాడెడిదీనతన్ బరులకై కేల్సాచుటే కాని
నీ,కు జత్తైమ్రొక్కఁడు దీనికిత్తిరిపెవుంగోరాట
మున్ వేరి పా, మజిలాయించుటమాన్పు మ్రొ
క్కులిడెదన్ మద్దాలి... 65

మ. విలసత్క్షీరరసానుభూతివలె నీవిఖ్యాతివర్ణింప
నిం, పుజెలంగన్ దయచేసి నిల్పఁగదె నాబుద్ధిం
జిదానందధా,మ జగత్సన్నుతనామ శాశ్వత
తమా మద్దాలి... 66

మ. భజనాభావుఁడనౌట నతీగతుగా భావింతువే
మో సమ,స్తజగద్భర్తవు నీకు ద్వేషిగలఁడా సర్వం
బు నీసృష్టియా,త్మజుఁగాఁగై కొనకున్న దిక్కుగల
దా మద్దాలి... 67

మ. కుజనాఖ్యాకుఁడ నేను నీవు సదను క్రోశప్రభావుం
డ వింక జడత్వం బెడలించి నాకునిధివై కన్పట్టి
ప్రోత్కృష్టక ర్మజనుంగాఁ గరుణింపనున్నఁగలదా
మద్దాలి... 68

మ. అజఘుస్యత్వదుపాస్తిరాకొసఁగవేయాత్మేశభూవ
హ్నివాయు జలాకాశగుణాన్వితంబయిన యీ
యుచ్ఛిష్టదేహంబుక ర్మజమే నిత్యము భక్తిని
త్యథనమే మద్దాలి... 69

మ. నిజమొప్పారఁగ నాదుకందొవకు నానెయ్యంబు
వేరింటనాప్పుజకోరంబునకున్ మదీయహృదయం
భోరాశికిన్ జందమా, మజామీ నీపదపద్మ దర్శ
నమీఁకన్ మద్దాలి... 70

మ. భజనీయాత్మక నావిశుద్ధ వివరింపం బుద్ధి స
న్నాసిర్తిజుమీ నిన్ను నెఱుంగఁదోఁచు నెడఁ
గీర్తింతున్ సదా వేదుబ్రాల్మజనుండన్ ద్వాద
సుజ్ఞయెట్టులో యీఁకన్ మద్దాలి... 71

మ. వ్రజముల్ గూడుక గోపగోపికల నిర్వ్యాజైక
భక్తిన్ బలానుజ నీసేవలానర్పు భాగ్యమున
కొన్నోఁచిరో జన్మజన్మజఘుస్యత్వము బాసి
భాసిలుటకై మద్దాలి... 72

మ. కుజరూపంబుల నేమినోచెనాకానీకుం గానలోను

న్నయా, భుజపత్రద్రువు లారసాలతరు లావున్నా
గముల్ పీచియు, మ్మజనం జల్లని సేవసేయుట
టకునై మద్దాలి... 73

మ. ప్రజలెల్లట్లుగ నీవు గోపికలు బెంపన్ సొంపు
గైకొంటకే, భజనల్ జేసినపుణ్యమో గృహావనీ
ప్రాంచజ్జపాకుంద పో, మజయాంజాతిలవంగలుం
గములకున్ మద్దాలి... 74

మ. వ్రజడింభచ్ఛటఁగూడి నీవడవిత్రోవంబోవుచో
దర్భగు, ల్భజముల్ నీపదపద్మముల్ తమపయిం
బర్వం బవిత్రస్వనా, మజగత్స్వార్థములొటకేను
కృతమో మద్దాలి... 75

మ. గజనిమ్మల్ సురపొన్నలుం బనసలుం గన్నేరు
లున్ మున్నుగాఁ, గుజముల్ గాన; సపల్లవీక
భవదంఘ్రుల్ దోహదాచారధ, ర్మజసంభావనఁ
గాంచనోచుట హా మద్దాలి... 76

మ. రజనీచారుఁడు సీతఁ గొంచు జన తద్రక్షఃపతిన్
దాఁకి పీఁక జటాయుఃఖగమిొన్గై నీకొఱకుం
దత్కాయంబు సంగ్రామకర్మజితంబొటకు నెంత
పుణ్యఫలమో మద్దాలి... 77

మ. నిజవిత్తంబులు సార్థకంబులుగ నిన్ సేవించి
యర్పించి యిం, పుజనింపన్ జరియించుపుణ్య

లకుఁ దత్పుణ్యంబు నీరెత్తుని, మ్మఱిగుళ్లో త్రిఫలిం
చునట్టులుగదా మద్దాలి... 78

మ. వ్రజముఖ్యుం డొకఁ డేకతంబ తనకున్ వాలా
యమై నెమ్మనం, బు జెలంగం బొలిగద్ద నెక్కిన
దొరా బోసేతురమ్మన్న యా,మజతై రాఘుజియిం
పవత్తువఁట శ్రీమద్దాలి... 79

మ. భజనాభావమతిన్ మదాంధులయి సంపన్మోహ
బుద్ధిం గిజా,గిజ నెన్నాళ్లును దన్నుకున్నఁగలదే
క్షేమంబు సంసారశ,ర్మజనశ్రేణుల కూర్థ్వసిద్ధి
వలనన్ మద్దాలి... 80

మ. అజరాస్థానవిలాసినీ రతిసుఖవ్యాపాదనవ్యక్తవి,
శ్వజిదాదుల్ భవదంఘ్రిభక్తివలె మోక్షశ్రీద
ముల్ గావు నో,మజనున్ నీపదసేవ సువ్రత
ముగా మద్దాలి... 81

మ. యజనంబుల్ పదివేలుచేసిన యనిశ్చైర్యం ద్రాశ్ర
యంబింతెకా,ని జనిన్ మాన్పెడులోకమబ్బదు
తదున్మేషంబు నిన్ గొల్వబ్రే,ముఁ జిగుర్కొన్న
యనంతరంబునఁగదా మద్దాలి... 82

మ. ద్విజుఁడైనం బ్లవుఁడైనఁగాని వినుగీర్తింపం బ్రవు
ణ్యాత్ముఁడౌ, కుజనత్వంబున మత్తుఁడై సిరులు పె
క్కుల్ గల్గి కౌనుంభరో,మజముల్ గట్టినపుణ్యా
మూర్తియగునే మద్దాలి... 83

మ. ఖజకాదండమెఱుంగునే మృదులశాకస్థాయినై
యుండి వేల్లజతిక్తాదిరుచుల్ సుప్రాయకున కేలా
కల్గు సద్బుద్ధిసౌ, మ్యజనుశ్రేణులపొందునంత
మనినన్ మద్గాలి... 84

మ. భుజియింపన్ నవనీతమై యమృతమై పూదే
నెయ్యై నారికేళజలంబై గుడమై రుచించు
మృదుపాకంబైన నీరామనామజపం బెంతటి
యోగ్యభోగ్యఫలమో మద్దాలి... 85

మ. ఋజుబుద్ధిన్ నినుసంస్మరింపఁగలుగున్ శ్రీశైలకాశీ
నివాస జగన్నాథ గయాప్రయాగసువిశేషం
బుల్ మహాదానధర్మజపాధ్వర్య తపోవ్రతైక
ఫలముల్ మద్దాలి... 86

మ. త్రిజగద్భర్తయథేష్టసేవ్యుఁడు మనోధిష్ఠుండగ
ణ్యార్థదాయి జితక్రోధుఁడు నీవలెం గలుగునే
యింకొక్కనాథుండు కర్మజకాలుష్యము బాయ
నిన్నెగొలుతున్ మద్దాలి... 87

మ. అజునిం బొక్కట గన్న వేలుపవు నీయం దాపదు
ద్ధారకాఖ్యజగద్గేయముగాఁ బ్రసిద్ధమగు నీకన్నం
గృపాశాలి ప్రేమజెలంగం భరియించు టెట్లు
గును శ్రీమద్దాలి... 88

మ. అజహార్దంభవిజృంభమాణవిపులాజాండంబుదీపై

కరూ,పజతేజంబున వెల్గఁజేసెడు భవద్భావంబు
వర్ణింపఁ బ్రహ్మజుఁడైనఁ భవుఁడైన నోపఁగ
లఁడా మద్దాలి... 89

మ.భజనీయైకనిగాఢహుంకృతులు సంభావించి వం
దారువా,గ్మిజనశ్రేణికి విద్యలిత్తువు హాయగ్రీవా
కృతిఁ నీవు సా, మజచర్మాంబరపూజితాంఘ్రి
యుగళా మద్దాలి... 90

మ. విజయుఁ భీమునివెంటదోడ్కొని రణోర్వి
భీముచేతఁ గిరి,వ్రజనాథుం బొలియించి చేసితి
వి నిర్వ్యాజార్థసంసిద్ధి ధ,ర్మజునింగూర్చిటు యు
క్త్యమాణునిగ శ్రీమద్దాలి... 91

మ.అజరద్భావసుఖోదయాప్తి తనసామ్మైనప్పుడే ని
న్నుపం, చజనుండెంచవలెఁ దదారభటి ప్రాస్వం
తైన యుద్ధామభీ, మజరాభారము తోఁచనీయ
దు సుమీ మద్దాలి... 92

మ. త్రిజగంబుల్ భరియించి ప్రోతు వెపుడుఁ
దేవావళుల్ మెచ్చ నం, డజనుఃకూర్మ వరాహ
సింహ వటుగా ట్సంతానజిద్రామ రా, మజిన
శ్రీకలికిస్వరూపములచే మద్దాలి... 93

మ. త్యజియింతుఁ జనినీకృపారసముచేతఁ భీతతం
శాసి దీ, నజనాధారక నిఁభజించునెడలఁ

నాబుద్ధికిఁ యాతయా, మజమందత్త్వము నొం
దనియ్యకుము శ్రీమద్దాలి... 94

మ. ధ్వజినీసంగ్రహ మెంత యున్న బహువిత్తంబు
న్న దివ్యాశుగ, వ్రజమున్నఁ దనవెంటరాదు య
మునోర్వఁ రాదు నీదివ్యనా, మజపం బిచ్చినదా
న సర్వసుఖమే మద్దాలి... 95

మ. భుజగాధీశశయాన యానవిజితాంభోజాత శ్రీ
మద్గదా, గ్రజ మన్నామకతర్ణకంబులర నీకారు
ణ్యపుంబాల గుమ్మజడిం దేల్పవె కామధేనువవ
లెఁ మద్దాలి... 96

మ. ఇజుగుంగూర్చి శరీరయాత్రకయి భూభృత్తీర
ముల్ జేరి చాల జుగుప్సంబడి యుష్మదీయచర
ణాలానంబునం జిత్తసా, మజ మిన్నాళ్లకు నేఁడు
కట్టుబడె శ్రీమద్దాలి... 97

మ. ప్రజనశ్రీ వహియించె మత్సుకృతసంపత్కామ
ధేనూత్తమం, బు జనింపంబడు నీకృపార్భకము
తన్మాలైకనిర్వాణధా, మజసౌఖ్యామృతసిద్ధి నా
కుఁగొదువా మద్దాలి... 98

మ. రజముంబోలె విధూతమై యఘము బోలఁ
సన్మనుండై జనుం, డు జరాత్వం బరుదెంచి జీర్ణ

మతి తోడ్తోరాక మున్నె ప్రణా, మజపస్తోత్రము
లం భజింపవలె నిఁక మద్దాలి... 99

మ. వజరాల్ దీరిచి వేరుగూర్చుగతికై వారంవుపద్యం
బు ల, క్కజమొప్పఁగ సృజియింపనయ్యె నివిగో
గై కొమ్ము కారుణ్యథా, మ జోహారుల్ పచరించు
వేలకొలఁదుల్ మద్దాలి... 100

మ. ప్రజమై యొప్ప వరింపు మత్కవిత యోసర్వేశ
యోదైవత, ల్లజ సంభావనసేతు నీపదము లీలా
భక్తిపేరింటికమ్మ, జవాదిం దులకించుపాద్య
విధిచే మద్దాలి... 101

మ. ద్విజరాడ్వాహన నేను దిట్టకవిసూతిన్ గశ్యప
ర్షీంద్రగో, త్రజుఁడన్ నామము రామచంద్రుఁడు
భవద్దాసుండ నాయందుఁబ్రే, మజిగుర్పన్ శతకం
బు గైకొనుము శ్రీమద్దాలి యుద్దండరా,య!
జయ శ్రీసువిధేయ ! భక్తజనగేయా ! నిత్య
భాగ్యోదయా!. 102

ఉద్దండరాయశతకము సంపూర్ణము.

శ్రీ ర స్తు.

దిట్టకవి రామచంద్రకవికృత

గోట్టుముక్కల

రాజగోపాలశతకము.

శా. శ్రీభద్రస్థితు లాశ్రితావళుల కక్షీణానుకంపన్
సదా,లాభప్రాప్తులుగా నొనర్చు నజులీలామో
హానాకారమూ,ర్యాభీరున్ నినుగూర్చి మ్రొ
క్కుదు ననల్పాకల్పతల్పాయిత, క్ష్మాభృత్పన్నగ
గోట్టుముక్కలపురాకా రాజగోపాలకా. 1

శా. హేలాసమ్మిళితత్రిమూర్తిరుచియా హేరం
బుఁ బ్రార్థించుచున్, గాళీదాసమయూరమాఘ
ముఖులం గైవారముల్ చేసి నిన్, వాలాయం
బుగఁ బూజసేతుఁ గవనవ్యాపారవిస్తారవా,గ్జా
లాబ్జంబుల గోట్టుముక్కలపురాకా రాజగోపా
లకా. 2

శా. చక్రీ చక్రిశయాన; యానజితాంచత్పూర్ణతా
రాపతీ, నక్రగ్రస్తగజేంద్రరక్షణమతీ! నానాప్ర

పంచాకృతీ, శక్రాశ్మద్యుతిసాగరైకవసతీ సన్మౌని
హృత్పుండరీ, కక్రీడాగతి గొట్టు... 3

శా. అకలంకాశ్రితసౌఖ్యదాయక సమస్తాజాండభాం
డాధినాయక! యంభోజదళాయతాంబక!విమూ
ఢావేద్యమాయావిడంబక! సాధువ్రజతాపకృ
త్పృథిబలదృప్యద్దైత్యకాండైకత, రక్షక సద్రక్షక
గొట్టు... 4

మ. వరనాభీజనితాదిశిల్పక! ప్రభావప్రాభవానల్పకా!
తరితానంతమనోవికల్పక ! యశోదానందకృత్క
ల్పకా, స్థిరసంకల్పక! వేదజల్పక! మహాశేషాహి
రాట్తల్పకా, కరుణాకల్పక గొట్టు... 5

మ.పరమాభీరక! భవ్యభారక! మహాబ్రహ్మాండభాండ
స్థలో, దరనిస్తారక! విశ్వకారక! యశోదాదా
రకా! వేదభూ, ధరసంచారక! సద్విచారక!
సముద్యద్భక్తమందారకా,కరుణాధారక గొ...

మ. అజరుద్రాదులు నిన్నెఱుంగుటకు నింతైనఁ
సమర్థింపలేరు జగత్పూర్ణుఁడ వన్నిరూపములు
నీరూపంబులైయుండు నిఁక, భజనం బ్రీణితు
సేయ నావశమె నాభాగ్యంబు నీచిత్త మో,
గజరాడ్రక్షక గొట్టు... 7

మ. అసమప్రౌఢి సితాసితద్యుతుల నెయ్యంబారగా

రామకృష్ణసమాఖ్యాయుతులై జనించి యదువం
శస్వాములౌ మిమ్ముఁ బద్యసమృద్ధిఁ భజియింతు
దంభహారిరూపారంభ! సంపుష్టరాష్ట్రసనాథార్భక
గొట్టు... 8

మ. సురలానందము నొంద నందునకుఁ జక్షుఃప్రీతి
గా; గోపమందిరసీమఁ బసికందువై వెలయు
మీదివ్యామృతాకారవి, స్ఫురణఁ గన్గొన
నేమినోఁచిరొ మహాశూద్రీమణుల్ చింతలే,
క రమానాయక గొట్టు... 9

శా. సారోద్ధారపునూనెలంటి, పునుగుం జవ్వాది
మైనూన్చిపన్నీ రాపై జలకంబొనర్చి కృపనెంతో
గోపికల్ మిమ్ముఁ గన్నారం గాంచుట కెంతభా
గ్యమొకో నందాభీరమాయానరాకారభ్రామిక
గొట్టు... 10

మ. అమరఁ మిమ్మొకపుత్త్రమాత్రులని నెయ్యంబార
నూహించి చిత్రముగాఁ బుత్త్రమహోత్సవం
బులు యశోదానందు లానందభావముతోఁ
జేయుట జన్మజన్మకృతసేవానిష్ఠులౌటంగదా, కమ
లాకాముక గొట్టు... 11

మ. జగదీశానులు రామకృష్ణులు చికీర్షాభవ్యలంచుం
బ్రియంబుగ వాక్రుచ్చుచు మీకు నామకర

ణంబుల్ సేయు తన్నంచభా,గ్యగురుత్వంబు భజిం
పశక్యమె కర్ణాగ్రాంచద్ధనుశ్శంఖచ,క్రగదానందక
గోట్టు... 12

శా. సారప్రౌఢిమ పూతనాస్తనగుళుచ్ఛంబుల్ వడిం
బీల్చి; త,ద్ఘోరాకారము రూపుమాపినసమగ్రున్
నిన్ను సేవింతు; వి,స్ఫారత్తారకనామసర్ణఫలక
భ్రాజిష్ణు జిహ్వాగ్రవ,ద్ధౌరిత్ర్యంబక గోట్టు... 13

శా. హంసల్ జోడుగఁ గూడియాడుగతి నందాగా
రసీమన్ వ్రజో,త్తంసుల్ మెచ్చఁగ వాసుదేవయు
గళత్వవ్యక్తిఁ జిట్టాడుమీ, సంసద్బాల్యవిలాస
ముల్ గనుట కుత్సాహించెదన్ జూపవే, కంస
ధ్వంసక గోట్టు... 14

మ. నిరతిన్ మించిన కాకపక్షములఁతో నిండారువేన
న్వ్వతీ, వరజాంబూనదచంద్రహారములతో వర్ధి
ష్ణులై నందగో, పురవీథిం జెలఁగాడుమీ చిఱుత
రూపుల్ చూపరావే;సుదా,కరుణావార్ధికగోట్టు.

మ. అలరన్ సువ్రతమెంతజేసిరొ వసంతారామసీ
మన్ జిగు,ళ్లలిన్ మేసెడుబాలకోకిలలయట్లుంబ
ల్కు మీతొక్కుఁబ, ల్కులు చెన్నారఁగ వీను
లన్ వినుటకుం గోపాంగనారత్నముల్, ఖల
దుర్ధర్షక గోట్టు... 16

శా. భావంబందు మిముఞ్ స్వవర్ణికులుగాఁ బాటించి
గోపాంగనల్, కేళిఞ్ బొత్తులనారగించుచు సమ
ష్టిఞ్ సేవగావించుత, త్కైవల్యంబు నుతింపశక్య
మె సుహృత్సంరక్షణారంభ దీ, క్షావిస్తారక
గోట్టు... 17

శా. భాగై మించినపాలు వెన్న పెరుగుల్ పైమీఁగడ
ల్ గోపక, న్యాగారంబులు సొచ్చి మెక్కుచును
శౌర్యప్రౌఢిఁ గ్రీడించుమీ, నైగారంబు నుతింప
నాకు వశమా నా ధూయమానాభ్రగ, ర్వాగు
ర్వాంఘ్రికగోట్టు... 18

శా. ఏమీ యీనవనీతచౌర్యమని త ల్లెంతే విమర్శింప
న, మ్మా! మన్నింపుమటంచు చూపవె విముక్తా
స్యుండవై లోజగత్, స్తోమంబెల్లఁ దనూఘనా
ఘనతటిద్రూపీ భవత్కాంచన, క్షౌమోద్దామక
గోట్టు... 19

శా. చాలఞ్ నీపయిచోరవార్తవిని యిచ్చఞ్ నీప
దాంభోజముల్, ఱోలంగట్టెను దల్లియంద్రు తలి
దండ్రుల్ నీకునుం గల్గియుం, డ్రా? లీలామయచిత్స్వ
రూపివట క్రీడానాట్యరంగస్థల, త్కాళీయాహి
క గోట్టు... 20

శా. ప్రీతిఞ్ మద్దు లులూఖలానియతి నుక్త్వాం

గూల్చి తదృతుసం, జాతద్వంద్వవిముక్తిఁ జేసి
తివి నీసామర్థ్య మూర్జావన, ఖ్యాతిశ్రీఫితము చక్ర
భానుపరిధూతామర్త్యవిద్వేషిసం, ఘాతభ్రాం
తక గోట్టు... 21

మ. గరిమం గోవులు గోపబాలకులు చొక్కంబాబ
లంబాసిరుల్, బురణింపన్ వనికేఁగుచోఁ దారత
నంబున్ దప్పదాయెన్ నిజం, బరయన్ గొల్లఁ
డవై ననాఁడును హిరణ్యాక్షుక్షయార్థైకసూ,కర
తాభూమిక గోట్టుముక్కల... 22

శా. ధీరప్రౌఢిభజింతు నాయెదుట నెంతేమాధురీ
సాధురీ, తీరావంబగు పిల్లగ్రోలు ముకుము త్రెం
బౌ దలం బింఛ మిం, పారన్ గన్పడవయ్య సా
ధుజనతాపాగ్నిచ్ఛటాటోపకృ, త్కారుణ్యోద
క గోట్టు... 23

మ. మురళీనాదవినోదమాధురికి సమ్మూర్ఛావిధిం
జొక్కుచున్, గరమొప్పారెడు ధేనుకోటియెడ
నీకారుణ్యపూరం బభం, గురతన్ మించునితాం
తకుంతల మిళద్గోపాదధూళీసము, త్కరపిష్టాత
క గోట్టుముక్కల... 24

శా. కుంజాగారములందు గోపవనితల్ గోపాలకుల్
మీరలున్, బుంజంబై వసియించి చల్దికబళం

బుల్ ప్రేమ నన్యోన్యహా, స్త్రాంజల్యంతరభక్తి కై
కొనుట లయ్యా వేడ్క కౌనా శర, త్కంజాతాం
బక గోట్టు... 25

మ. పవితుల్యాంబగు పాదసంహతి తృణావర్తున్ బ
కున్ వత్సదా, నవునిన్ ఘోటకధేనుకాదిఖలు
లన్ మర్దించి నందాదివల్లవులం బ్రీతుల సేయుని
గుణకథల్ వర్ణింతు హైరణ్యరాం, కవదివ్యాం
శుక గోట్టుముక్కల... 26

మ. అమరన్ లేఁగల బ్రహ్మ వంచనము సేయన్ వాని
నన్నింటి నం, దముగాఁ గల్పనసేసి నీవు నలువన్
వంచించి తం డ్రాదిదై, వము నీవేకద యీశ్వరీ
త్రితయిలోవక్షస్స్థలాలానభా, క్కమలాధేనుక
గోట్టు... 27

మ. తిరమై గోగణ మొక్కనాఁడు వనవీథిన్ మేఁత
లాడంగ భీ,కరదావాగ్నులు జుట్టుమన్న సుధ
వేడ్కం గ్రోలుచందాన బం,ధురదావాగ్నులు
గ్రోలి గోవులను తద్గోపాలురన్ బ్రోచితా, గరు
డారోహాక గోట్టు... 28

శా. నాకౌకస్సమమైన విప్రతతి నానాయాగముల్
సేయ నీ, వాకొన్నట్లుగఁ జేసి తత్సతులు మృష్టా
న్నంబొసంగన్ శుభో, త్సేకం బెల్ల నొసంగినాఁ

డవఁట నీచిత్తం బమూల్యంబు లో,కైకత్రాణక
గోట్టు... 29

మ. మమతం గోపకు లింద్రయాగ మొనరింపన్ వారి
వారించి శై,లమువై పూజలుగాంచి గోగణము
నెల్లన్ బ్రోవవా! కాలవ,ర్షము రాకుండ నగేంద్ర
మెత్తి సురలార్వన్ భక్తసంరక్షణ, క్రమసంచా
రక గోట్టు... 30

మ. క్రమమొప్పారఁగ గోపకన్యకలు వస్త్రంబుల్
విసర్జించి య,య్యమునన్ నీరములాడ మ్రుచ్చి
లి తదీయక్షౌమముల్ గొంచుభూ,జముపైఁ బ్రాఁ
కితివంద్రు గోగణపరిక్షా ప్రక్రియాజాగరూ,క మ
హోవాంశిక గోట్టు... 31

మ. నిబిడాపీతమరందతుందిలమిళిందీగీతరీతిన్ నెరా,
సొబఁగా నీమురళీరవామృతము లెచ్చోఁవిన్న
గోపీస్తన,స్తబకంబుల్ పులకింపుచుండు శిఖి
పింఛాలాంఛితాళిప్రభా,కబరీభారక గోట్టు...

శా. ఎంచన్ శక్యమె నీవిమర్శపసి నెందే మేఁతలాశిం
చుచోఁ, బంచాస్యంబులకైనఁగాని తలఁజూపన్
రామి గావింతువో, ప్రాంచద్గోనిచయాభివర్త
నగతిప్రౌఢిన్ స్వనద్ఘంటికా, కాంచీదామక
గోట్టు... 33

శా. ఉత్కంఠతఁ బ్రజసుందరుల్ మనములోనూహిం
చ వాంఛల్ సదా, సత్కారించుచుఁ దృప్తిసేతు
వట యెంచఁగ శక్యమే! నీసము, ద్యత్కారుణ్యము
బాణదైత్యబహుబాహాఖండనోద్దండరం, గత్కాం
డీవక గొట్టు... 84

మ. వలపుల్ నిల్పగలేము నీవుగృపమద్వార్యుండవౌ
మంచుల్, లలుగల్పించెడిగోపకామినుల నెల్లంగౌఁ
గిటం జేర్చి యి, చ్చలుబూరింతువు క్రీడసల్పి; రతి
కాంతాలోలగోపాంగనా, కలితస్నేహాక గొట్టు.

మ. అమరుల్ తాపసు లాగమాంతనిబిడేహఁ గాన
లేనట్టినిఁ, రమణుల్ గాంచుట కెట్లునోఁచిరో
మహారణ్యంబుశోధించి సం, భ్రమ మొప్పఁ బవినుతి
క్రియాముఖరరుద్రాదిత్యగంధర్వయ, క్షమహా
రాజిక గొట్టు... 86

శా. శ్రీరంజిల్లఁగ నీవు నీపిఱుఁద నారీరత్న మారీతివి
స్తారస్నిలసువర్ణమాల్యవిధి రాసక్రీడ లాడించు
మీ, తారుణ్యంబు మదిఁ భజింతు వ్రజకాంతా
నేత్రనీలోత్పల, గ్లౌరూపాత్మక గొట్టు... 87

శా. ఆవిర్భూతధృతిఁ సుదర్శనసమాఖ్యాహీంద్ర
మే తెంచి నం, దావాసంబునఁ జొచ్చి నందుని
మహౌద్ధత్యంబుచే మ్రింగ నెం, తోవేగంబున

దానిజంపి కృప నందుం బ్రోవవా మందర గ్రావో
ద్ధారక గోట్టు... 38

మ. అమరం గంసనియుక్తఘోటకముఖేంద్రా రాతి
జాతిన్ సువిక్రమమొప్పార వధించి పుచ్చు
టిది నీకర్తవ్యభారంపుఁ జం, దమెకా! దుర్జనఖండ
నార్థపరిలుంఠత్పూతనాపూర్వరం, గమహానాటక
గోట్టు... 39

మ. తనకున్ మోక్షసుఖంబునిచ్చుటకు నుద్దామ
స్థితిన్ వోడితె, మ్మనిపంపించినమూఢ్కి నీకడకు
నోయ్యన్ క్రూరుఁడైయుండి సజ్జను నక్రూరుని
బంపె కంసుఁడు సదాసంచారయోగ్యత్రయీ, ఘు
నశృంగాటక గోట్టు... 40

మ. ధ్రువభక్తిన్ వినుదోడుకొంచుఁజనియక్రూరుండు
కాళిందియం, దవగాహంబొనరించి తజ్జలమునం
దమ్మేటిమీలీల లుత్సవమొప్పారఁగఁ గాంచె
ఫాలఫలకాబ్జాతభ్రమచ్చంచరీ, కవినీలాలక
గోట్టు... 41

శా. దభ్రావేతగుణైకతత్త్వమగు నుద్యద్దివ్యతేజంబె
యీా, విభ్రాజిష్ణులు రామకృష్ణులన ద్వైవిధ్యం
బునన్ బోల్చుమీా, సౌభ్రాత్రంబు భజింతు నెమ్మ
ది సుధాసంధానసంతృప్తలే, ఖభ్రూసంసత్గోట్టు.

మ. తమకంబొప్ప తిరస్కరించు రజకుం దండించి; మే
లైనవస్త్రములెల్లఁ ధరియించినావు మధురా
ద్వారంబునన్ నీవెకా, సముఁడౌ సాంబనిమిత్త
హస్తినగరీసర్వంసహోత్పాటనో, గ్రమహాసా
లిక గోట్టు... 43

మ. జిగిరంజిల్లుసువర్ణభూషణములిచ్చెన్ బాయకుం
డింపుసొంపుగఁ బూదండ లొసంగె నర్మిలి
సుదాముం డుజ్జ్వలద్గంధచర్చఁ గడుంకూరిచెఁ
గుబ్జ మీకుఁ బరమార్థజ్ఞానసంపత్తి చే, ఖగరా
ఘోటక గోట్టు... 44

మ. నరసింహాకృతి దానవద్విపకళానాశంబు గావిం
చునీ, బిరుదస్ఫూర్తికి లక్ష్యమౌకువలయాపీడా
దులే? ముష్టికా, సురచాణూరకఠోరదుర్భర శిర
స్థూణాళ్ళనిర్ఘాతభీ,కరసంగ్రాహక గోట్టు... 45

శా. దృగ్లోభత్వమొనర్చె నీమృదులమూర్తిస్ఫూర్తి
సంపత్తి ని, త్యగ్లానిన్ హరియించె నీగుణకథా
తత్త్వంబు; నీమాధురీ,వాగ్లిలల్ వినసొంపులయ్యె
మధురావాసప్రజాశ్రేణికిన్, కర్ణావతంసక గోట్టు.

మ. అనుమానింపక మేనమామయని మోహంబింత
యున్ లేక తా, మునుమున్ ముష్టికముఖ్యమల్ల
పతనంబుల్ విన్నవాఁడౌట యీ,సున గర్జిల్లెడి

సాధుసజ్జనబిభూంసుం గంసు నిర్జింపవా, కనకత్సా
మక్ష గోట్టు... 47

శా. తాళంబుల్ ధరియించి నారదుఁడు గీతంబుల్
పఠించెన్ శతో, ద్వేలప్రౌఢిమ నాడి రచ్చరలు
దోృవీథిన్ బ్రవర్షంబులై, రాలెం బుష్పాలు
కంసహింసనసుఖ స్రంబందు రాధామృగా,తాలీలా
దిక గోట్టు... 48

శా. కారాగారమునందు నున్న జనవర్గంబుంగటాక్షిం
చి వి,స్ఫారతేజఃప్రౌఢిమ నుగ్రసేనునకు రాజ్యప్రా
ప్తిగావించి దో,స్సారశ్రీమధురన్వసించితివి చం
చచ్చంద్రికాకారశ్రం, గారస్మేరక, గోట్టు... 49

మ. అమరుల్ మానివరుల్ సమస్తనృపతుల్ హా
ర్షింప సంభారక, త్వము చే యాదవసింహులై
మధురలో వర్ధిష్ణులై నిత్యసం, భ్రమముల్ గాం
చుమిముక్ భజింతు మదిలో బ్రహ్మాదిగీర్వాణ
లో,కమహాపూర్విక గోట్టు... 50

మ. పరమామోదధురీణబుద్ధి వసుదేవప్రార్థనం జేసి
స,ద్గురుఁడౌ గర్గమహామునీశ్వరుఁడు కోర్కుల్ నిం
డి వైవార సు,స్థిరతన్ మిమ్ముపవిత్రవంతులుగఁ
జేసెన్ దానసద్వ్యశ్శుభం,కర విజ్ఞానిక గోట్టు...

మ. ప్రవణన్ సర్వజగద్గురుత్వకలనన్ బాటిల్లు

మీఁకున్ మహోత్సవమొప్పారఁగ విద్యలెల్ల
గరపెన్ సాందీపుఁ డాచార్యధ, ర్మవిశేషంబున
నెంతవింత గిరిశబ్రహ్మాదిదైవప్రతీ,క్ష్యవిరాడ్రూ
పక గోట్టు... 52

మ. అణుమాత్రంబున దక్షిణార్థమని నిన్ బ్రార్థింపఁ ద
త్సూను మా, రణమైపోయినవానిఁ దెచ్చి గురు
నారాధించునీకార్యమై, పుణి వర్ణింపఁగ నీప్రసి
ద్ధికి నెట్టాపాందార వందారుర, క్షణతాత్పర్య
క గోట్టు... 53

శా. భావంబందు విరోధవహ్ని దహియింపన్ వచ్చి
పల్మాఱు రో,షావేశంబునఁ దారసించిన జరాసం
ధున్ బరాభూతనా, నావైదగ్ధ్యునిజేసినావు వ్ర
జకాంతానిత్యకారుణ్యలే,ఖావాత్సల్యక గోట్టు.

మ. గుణహీనుండయి తారసించుయవనుం గొంపో
యి యున్మీలితే, క్షణుఁడౌ నమ్ముచికుందుచేత న
తనిం జంపించి తదూర్ఘావర, ప్రణతుల్ గైకొని
ప్రీతినొందిననినున్ బ్రార్థింతు సన్మానిర, క్షణ దా
క్షిణ్యక గోట్టు... 55

శా. నీపాండిత్యము లెక్కసేయ తరమే నిర్మించినా
వౌ మహా,కూపారంబున ద్వారకాపురము కో
ర్కుల్మీఱఁ దత్సంస్మృతిం, బాపౌఘంబు తొలంగు

పెంత సకలబ్రహ్మాండనిర్మాణదీ, క్షాపారస్త్వక
గోట్టు... 56

మ. సరసీజాసనునాజ్ఞ నాత్మతనయు౯ సౌదామినీవి
గ్రహు౯, వరకన్యామణి నిచ్చె౯ రైవతుఁ డనర్ఘ్యా
చీనజ౯ రేవతి౯, నిరతి౯ శీరికి నిత్యనామభజ
నానిత్యోపకారప్రియం, కరవైమానిక గోట్టు.

మ. కృపణు౯ జైద్యునిదోలి తద్విహితురుక్మిం జాల
భంగించి శౌ, ర్యపటుత్వంబునఁ దెచ్చి రాక్షసవి
వాహస్ఫూర్తిచే రుక్మిణి౯, విపులప్రేమవరించి
నాఁడవు శుభాప్తి౯ గోపికాచిత్తస్నై, కపరా
స్కంధిక గోట్టు... 58

మ. అభయ౯ శ్రీసతులౌట రుక్మిణియు సత్యాజాంబ
వత్యర్కజా, తరుణుల్ లక్ష్మణయు౯ సుదంతయు
సుభద్రామిత్రవిందల్ శుభ,స్థిరత౯ నీసతులైరి
ఘోషనిలయశ్రీ రాజ్యధారాదిత, స్కరతాధూ
ర్తక గోట్టు... 59

మ. త్రిజగద్బాధకు నుగ్రదైత్యు నరకుం దీవ్రాజిరం
గంబులో, ధ్వజినీయుక్తముగాఁగఁ ద్రుళ్లడఁచి
తద్బంధీకృతానేకభూ,భుజకన్యామణుల౯ వరించి
తివి సంపూర్ణానురక్తి౯ గదా, గ్రజ దైత్యాం
తక గోట్టు... 60

మ. పదియార్వేవురుగోపకన్యకలునుఁ భార్యాష్టకం
బుఁ శుభాభ్యుదయంబొప్పఁగఁ బుత్రపౌత్రనిచ
యంబుఁగల్గు తత్తత్ప్రియ, ప్రదసంసారివి నిత్య
భక్తి నిరతవ్యాసాంబరీషాదిభ, క్తదయాకారక
గొట్టు... 61

మ. అనయంబుఁ నిను పారిజాతకుసుమం బర్థింప
మేలంచుఁ జ, య్యన నింద్రాదులఁగెల్చి తెచ్చితివి
సత్యావాంఛితార్థంబు నం, దనమందారము వల్ల
వీనిచయ చేతఃపంజరాంతర్మిళ, ద్ఘనకేళీశుకగొ
ట్టు... 62

మ. ప్రసభప్రౌఢిప్రసేనుజంపెనని సత్రాజిత్తు నీయరిదు
నిం,దస మర్థించినఁ దచ్ఛమంతకనిమిత్తంబేగి యు
గ్రాజిలో, వెసభల్లూకపతింజయించి మణినీవేయి
చ్చితో భక్తము, ఖ్యసమాసాధ్యక గొట్టు... 63

మ. సముదంచద్గతి నీవు పాండుసుతపక్షంబైన కౌరు
ణ్యసం, భ్రమ మేపారఁగ హాస్తినాపురముఁ జేరం
బోవు నెయ్యంపుఁజం,దమువర్ణింపఁ బరంబె! సాము
జపరిత్రాణార్థచక్రప్రశి, క్షమహావక్రక గొట్టు.

మ. ఖచరాధీశ్వరుఁ దోలి ఖాండవవనగ్రాసంబు గాం
డీవిచే, శుచికిఁ దచ్చుచిచేత గాండివధనుస్తూ
ణీరముల్ క్రీడికిఁ, బ్రదురంబొప్ప నొసంగఁజే

సినసినున్ బ్రార్థింతు నంభోరుహా, క్ష చిదానందక
గొట్టు... 65

మ. అనిలో బాణుని శోణిపట్టణమునం దబ్జాక్షుఁ
డీశుం జ, యించెనటం ద్రాతఁడెనీవు నీవెయతఁ
డత్యైకసువ్యక్తు లొ, య్యన మీాలోపల హై
చ్ఛుతగ్గులనికద్దా! సాధుసత్కార్య ద, క్ష నృహా
ర్యత్షక గొట్టు... 66

మ. త్రిజగత్కంటకు బాణదైత్యు ననిలోఁ దీవ్రంబు
గాఁ దాఁకిత, ద్భుజముల్ ద్రెంచి యుషాసమేతు
ననిరుద్ధుం దెచ్చి యొప్పారునిన్, భజియింతున్
బదపద్మసంజనితశుంభద్వాహినీదిగ్ధభ, ర్గజటా
వాటిక గొట్టు... 67

మ. సరటాకారము వశానిశాపకలనన్ సంప్రాప్తమైనం
బరం, పరశోషిల్లుచు నిన్ భజింప నృగునిం బా
లింపవా! కూపగ, హ్వారముం బాపి కృతార్థు జేసి
భళిరే! యార్తార్తపీడానిరా, కరణవ్యాపక
గొట్టు... 68

మ. ఎవరైనన్ మిమునింద జేసిన జయం బెట్లొందుఁ
దా! రాజనం, బు వెసన్ మిమ్ముహసించి రుక్మియు
మిమున్ సోల్లుంఠనం బాడి య, ద్వివిదుండున్
నశియింపరే హాలధరోద్వృత్తిన్ సురారాతి
శుష్కవనీపావక గొట్టు... 69

మ. యమునం దా వసియించుబోటి కిల వ్రయ్యల్ చేసి
రప్పింపఁడే, రమణన్ రాముఁడు లాంగలాగ్ర
మున మీరాజత్వ ప్రభావంబు ల,య్యమరశ్రేణు
లకైన నెన్న వశమౌనా ! సంగరాభంగశా,ర్ఙమ
హాకార్ముక గోట్టు... 70

మ. నిమిషార్ధంబున సూతునైమిశమునన్ నిర్జించినన్
శౌనకా,దిమునుల్ వేగహలాయుధుం డతని నెం
తేజీవితుం జేసె లో,కము లెన్నన్ నిబిడానురాగ
మున రంగద్రుక్మిణీదత్తహృ,త్కమలారాత్రిక
గోట్టు... 71

మ. కురురాజన్యుఁడు భీతినొంద హాల మత్యుగ్రం
బుగన్ సాచి త,త్పురి యొడ్డేర్పడ గడ్డయెత్తె
బలభద్రుం డంద్రు;మీ శౌర్యమై ,ఖరి మీ కేతగు
గాక యొడ్డకగునా కౌంతేయ సద్భోగభా,గ్య
రమాస్థాపక గోట్టు... 72

మ. అరిభావంబుననైనఁగాని నిను నిత్యం బాత్మఁ
జింతించినన్, బరమానందపదంబు సంభవిలు
కార్పణ్యంబుచేఁ బౌండ్రకుం,డరియై నిన్నె భజిం
చి ముక్తిఁగనె దేహాంతంబునన్ గాలపు,ష్కర
ముక్తేచక గోట్టు... 73

మ. గరిమన్ నిన్ను బరీక్షసేయ భవదాగారంబులన్

జేరి నిర్జరమానీంద్రుఁడు మోసపోయెను భవ
ద్రాఘిష్ఠమాయాసముత్కరపాథోనిధియందుఁ
గూలి దరిజెందఁగ లేక సాధుప్రియం, కరసంకల్పక
గొట్టు... 74

శా. రంగద్ధర్మజరాజసూయమఖసంరక్షాప్తికై భీము
చేతం గర్వాంధుజరాసుతుం గెడపి తద్రవ్యం
బుసాధించి ప్రీతిం గౌంతేయుల దన్పినాఁడవు
భళీ దివ్యాంగవల్లీమిళ, ద్గాంగేయాంశుక
గొట్టు... 75

మ. పటిమం ధర్మజుచేతఁ బూజఁగొనునిం భర్జించి
చైద్యుండు దుర్ఘటముల్ బల్కిన తచ్ఛిరంబు
సభవారల్ మెచ్చ చక్రాహతిం, ఘటికామాత్ర
ములోన ద్రుంచితివి నక్రగ్రస్తఖిన్నేభసం, కటని
ర్మోచక గొట్టు... 76

మ. అమృతాంధఃపథగామి సౌంభకపురస్థాభీలసా
ల్వాదులం, సమదాటోపులద్రుంపవే సుజనతా
సంరక్షణార్థంబు చక్రముసారించి సురావనార్థ
బహుధాకర్తవ్యుడై తేయసంఘుసృగాఖేటక గొ
ట్టు... 77

మ. చెలువొప్పారఁగ నీకుఁజేరెఁ డటుకుల్ చిక్రోడ
భక్తిక్రియాకలనం దెచ్చి కుచేలుఁ డర్పణమొ

సంగఁ వానికీనేర్చితా, పాలుపొందఁ గృపచే
సమస్తవిభవంబుల్ దేవకీగర్భశం, ఖలసన్మార్తిక
గోట్టు... 78

మ. స్ఫుటసద్భక్తియుతాత్ముఁ డైనబహుళాశ్వుఁ
నిత్యసత్యవ్రతో,ద్భటురాజర్షినిగాంచిపూజగొని
తద్భావంబునఁ నీవు ప,ర్యటనంబందితివార సన్ము
నిమునీషారామ నిస్ఫూర్తిసం, ఘటనాచైత్రిక
గోట్టు... 79

మ. అకలంకస్థితి తల్లి వేఁడిన వరం బాలించి పాతా
ళలో, కకృతావాసులతన్మ్రతాగ్రజుల వేడ్కఁ
దెచ్చుసద్యఃకృపా,ర్థికులఁ మిమ్ముభజింతు పార్థ
శుభకృద్గీతారహస్యప్రసం,గకళాబోధక గోట్టు.

మ. కుహనామానితవచ్చి యాదవులగ్రకోకఁ సుభ
ద్రఁ మహా,మహుఁడై చేకొని పోవునర్జునుని
సన్మానించు నీసౌహృదం,బహహా! యెన్నఁదగం
బెహంసడిభకానోన్యస్యఘ్నతాహేతువి,గ్రహస్ఫు
క్తాయిక గోట్టు... 81

మ. అబలాగర్భము గావబూని యని గాయఁ
లేమికిఁ రోసిబా,డబుడెగ్గాడిన మాన్పి తత్సుతు
లజాడల్ జూపి సత్కీర్తినొం, దబడెఁ పార్థుఁడు
నీసహాయపటిమఁ దైత్యఘ్నతోదృష్టివి, క్లబ
బృందారక గోట్టు... 82

మ. కపివంశాగ్రణి యైనవాయుజునితో గర్వించి
గాండీవిమో, సపడన్ గ్రీడికి బాగొసంగ హను
మన్ సాధించి పార్థధ్వజా, ధిపుఁగావించితి వక్ష
యచ్ఛదసమృద్ధిద్రౌపదీమానభం, గపరిత్రాణక
గొట్టు... 83

మ. దవముఁ బోలె మహర్షిభిక్షయని రాఁ దచ్ఛాం
తికై ద్రవ్యమున్, లవమాత్రార్పిత శాకపారణ
మువల్లన్ సేయవా తృప్తి! మే, ల్గవయం బ్రాణుల
కెల్ల ఖండనకళాఖండీభవద్దంతవ, క్రవిదూరాదిక
గొట్టు... 84

మ. కురురాజన్యుఁడు వాసవాత్మజుఁడు కోర్కుల్
మీఱఁగా నిన్ను సం, గరసాహాయ్యము వేఁడ
రాజునకు వేడ్కన్ సేనలంబంపి నీ, వరయన్
సారథివైతి వర్జునున కత్యంతాప్తిచేఁ గోటిభా,
స్కరతేజస్విక గొట్టు... 85

మ. అమరం గౌరవకోటికెల్ల పటుశౌర్యప్రౌఢిమన్
విశ్వరూ, పముజూపించుచు విందుసూతజుఁ డౌన
ద్వన్ భోక్తవై రాయబా, రమువాటించిననిన్
భజింతు హితసంసారార్థలీలాధృతాం, గమృ
షాలౌకిక గొట్టు... 86

మ. అసమప్రౌఢిమ సైంధవుం గెడప దీక్షాయత్తుఁ డైన

ట్టెయిం, బ్రసుతుం బ్రీణితుసేయఁ దజ్జయనిమిత్త
వ్యాప్తికై యవ్విభా, వసునిం గప్పితి వెంతవింత!
భజనాపారీణతద్ఘ్నాపవ, ర్గసుఖప్రాపక గోట్టు...

మ. అమరం గర్ణుని నాగపాశమును ద్రౌణ్యాభీలది
వ్యాస్త్రముల్, సముదంచద్ధృతరాష్ట్రజృంభణ
ము గాంధారీవిచారాగ్నియుల్, క్రమయత్నం
బులమాన్పి పాండవుల వేడ్కం బ్రోచినావార
భ, క్తమనోరంజక గోట్టు... 88

మ. విలసద్భవ్యభవత్తనూభవులకుల్ విద్యాగురుల్
మూఁడుకో, టులపై నెన్బదివేలమందియట తో
డ్తో వారికిల్ సంఖ్యసం, ధిలగాఁ బుత్త్రకు లెన్ని
యర్బుదములో నీకగ్రపుత్త్రీభవ, త్కులవాంసా
శ్వక గోట్టు... 89

మ. ఉరుశౌర్యాఢ్యుఁడు రుక్మిణీసతికిఁ బ్రద్యుమ్నుం
డు నమ్మేటికిల్, వరపుత్త్రుం డనిరుద్ధుఁ డాఘనున
కావజ్రాభిధానాంకుఁ డీ, సరణిల్ వంశసమృద్ధిగ
ల్గిన మహాసంసారి వారార సా, గరజామాతృక
గోట్టు... 90

శా. నీజాగ్రత్స్థితి సాధురక్షణకళానిత్యంబు నీలీల
నా, నాజంతుప్రజజన్మపోషణలయానందంబు నీ
మాయ భా, షాజాన్యాదిదురాసదంబు యదు
వంశక్షీరవారాశిరా, కాజైవాతృక గోట్టు...

శా. ఆభీలాసురవంచితుం డయినబ్రహ్మన్ వేదవి
ద్యావున,శ్లాఘామోదితుఁ జేయునీకు ఝషలీలా
మూర్తికిన్ దీనర, తూఘారంబు వహించు టెంత
పని; హాస్తన్యస్తగోవర్ధన, క్ష్మాభృత్కందుక
గొట్టు... 92

మ. రుచిరప్రేమ గుచేలు సుద్ధవుని సత్క్రూరున్ బరి
క్షిత్తు న, మ్ముచికుందుం గరుణించినట్లు పరమా
త్మున్ గాంచనాంచన్మహా, విచయున్ నిన్ను భజిం
తు నెమ్మదిని లక్ష్మీనిత్యభోగానురా, గచిరంభా
వుక గొట్టు... 93

మ. అలబృందావనవీథి ధేనువుల నెయ్యంబారఁ
బాలించు వే, ళల నీ వందోకగోవుగ నప్పడిన వెళ్ళం
దోలితో నేను న,ట్టుల నజ్ఞానిని నన్నుబ్రోవు మిఁ
కఁదోడ్తో భక్తరతూసమా,కలితారంభక గొట్టు.

శా. తోరంబైనమదీయభాగ్య మది యెంతో కాని మ
జ్జిహ్వాకున్, సారస్యంబుగఁ గ్రోలఁగాఁగలిగ
యుష్మన్నామచింతాసుధా, పూరం బాప్తతచేఁ
బ్రథానగరద్భూలోకవైకుంఠశ్రీం, గారద్వా
రక గొట్టు... 95

శా. సంప్రీతిన్ నినుసంస్మరించెదను మత్స్వాంతం
బులో నిల్వవే!, సుప్రజ్ఞానిధులైనభక్తులమదిన్

షాంపాప్పఁగా నీవు ని,త్యాప్రామాణ్యవిధిఁ బసిం
తువని యం ద్రంగీకృతాచత్పిశం, గప్రావారక
గొట్టు... 96

శా. నీసౌందర్యగుణంబు లెంతు మదిలో నిన్నే
నుతింతుఁ జెటా, నీసంకీర్తనలాచరింతునను నీని
త్యానుకంపాసుధా, కాసారంబునఁ దేల్పు మిం
క కమలాగండస్థలీపత్రరే, ఖాసంలేఖక గొట్టు...

శా. వాలాయంబుగ నిన్నె కొల్తు నినుఁ గైవారంబు
గావింతు నీ, లీలల్ వర్ణనసేతు నీదుకథ లాలిం
తుఁ జే భవత్సత్కృపా, ప్రాలేయప్లుతుఁ జేయవే
నను రమారామామణీపాదలా, క్షాలిస్తాంబక
గొట్టు... 98

మ. నవనీతాత్తుఁడ వీవు నేగ్నపణుఁడఁ జే నన్నెల న
శ్రద్ధనే, యవిచారింపకుఁ బ్రేమనిల్పుము కరం
బర్థింతుఁ గైకొమ్ము మ, త్కవితారామము శౌన
కాదిమునిబృంవసాంద్రంతమాకందవృ, క్షవిరాజత్పి
క గొట్టు... 99

శా. శ్రీమన్మూర్తివి నీవు నిఁ జే దలఁతు నీచే సంపదల్
గాంతు నీ, కైమోడ్పుల్ పచరింతు నీవలనమో
క్షప్రాప్తిసాధింతు నీ, కామోదంబుగఁ గూర్తు
నామనసు నీయందే సుమీ సత్యరే, ఖామాహా
త్మ్యక గొట్టు... 100

శా. శ్రీమత్కాశ్యపగోత్రదిట్టకవివంశీయాఢ్యుఁడన్
రామచం, ద్రామాత్యాంకుఁడ నీకథల్ శతకప
ద్యారూఢివా క్రుచ్చితిన్, స్వామీ యీశతకం
బు గైకొనుము నీసామర్థ్య మత్యంతమౌ, గా మ
త్ప్రేమక గొట్టు... 101

మ. పరగం గ్రిందటిజన్మజన్మముల నిన్ బ్రార్థింప
లేనైతి ని, న్నరరూపంబునఁ గొల్వగంటి నిటతో
నాకబ్బసన్ముక్తి సు,స్థిరమై యర్జునసాహసార్థభగ
వద్గీతాగహాస్యప్రియం, కరవాచాలక గొట్టుము
క్కలపురాకా రాజగోపాలకా. 102

గొట్టుముక్కల రాజగోపాలశతకము

సంపూర్ణము.

పీఠిక.

ఈశతకము రచించినకవి దిట్టకవి రామయోగి దీక్షితులు. ఇతఁడు కాశ్యపగోత్రుఁడు. నందిగామ తాలూకా గొట్టుముక్కలనివాసి. చిరకాల మీకవి నూజవీటిలో నారయప్పారావు బహద్దరువారి యాస్థానమునందుఁ బౌరాణికుఁడుగ నున్నటులఁ గవివంశీయులు చెప్పుచున్నారు. ఇక్కవి రంగారాయచరిత్రము రచించిన నారాయణకవిమనుమఁడు. ఈయన తండ్రి సుందరరామసూరి. తాత యాదవరాయకవి. జనకపితామహులప్రతిభావిశేషములు తెలియవు.

రామయోగికవి సంస్కృతమున నసాధారణపండితుఁడు. ఒకమా టీకవి తమప్రభువర్యునితోఁ గాంచీనగరమునకేగి యటనున్న మహాపండితులతో వ్యాకరణశాస్త్రమునఁ జాలదినములు వివదించి విజయమంది బ్రహ్మరథము పీతాంబరసత్కృతి నూటపదియాఱురూపాయలు సభాసత్కారము సేలువులు బహూకృతిపొంది గృహాభిముఖుఁ డాయెనఁట. నాఁడుమొదలు నేఁటివఱకుఁ గాంచీనగరవాసులు

ఆంధ్రులు విద్యావాదములలో గడుసరులనియు నెవరిచే జయింపఁబడని కాంచీనగరపండితుల నాంధ్ర నియోగి జయించెననియుఁ జెప్పుకొనుచుందు రని కవి వంశీయులు చెప్పుచున్నారు. వ్యాకరణశాస్త్రపా రంగతుఁడును పండితోత్తముఁడు నగు రామయోగి రచించిన యీ శతక ప్రశస్తినిగూర్చి ప్రత్యేకముగా మేము చెప్పవలసిన దేమియు లేదు. ఇక్కవి సంస్కృ తమునఁ బెక్కుగ్రంథములకు వ్యాఖ్యానములు మతవిషయికఖండనగ్రంథములు రచించెను. కవి తన యుత్తరవయస్సులోఁ దనగ్రంథసముదాయముతో మచిలీపురమునందు నివాస మేర్పఱచికొనెను. ఉప్పెనవచ్చుటచేఁ గవివ్రాసిన గ్రంథములన్నియుఁ జరాస్తియంతయు సముద్రార్పితమైనదనియు నెటులో దైవవశమున రుక్మిణీపతిశతకముమాత్రము బైటప డినదనియుఁ గవివంశీయు లెఱింగించిరి. మాకులభిం చినరుక్మిణీపతిశతకమాతృక కొండపల్లి పీచుకాగి తములపై అగురుసిరాతో వ్రాయఁబడియుండెను. పుస్తకము ఒకటిరెండుమాఱులు సముద్రస్నానము గావించినటులె యుండెను. కొన్నిచోటుల వర్ణ ములు పద్యపాదములు చెరిగిపోయెను. కావుననే

పూర్వ గ్రంథములన్నింటికిఁ బ్రత్యంతరములు వ్రాసి నలేఖకులు దీనిని ముట్టుకొనరైరి. ఇఁక నుపేక్షించిన యెడల నీపుస్తక మదృశ్యమగునేమో యని శ్రమ చేసి యథాశక్తిని శుద్ధప్రతిని సిద్ధపఱచి ముద్రణ మున కొసంగఁగలిగితిమి.

ఈకవివ్రాసిన రెండుశ్లోకము లొకజీర్ణపత్రము మీఁదనుండఁగ యథారూపముగ వ్రాసితిమి. ఈశ్లో కద్వయమువలన నీకవి సంస్కృతకవితానైపుణ్యము బోధకాఁగలదు.

శ్లో. మేఘస్స్వనీరదఘనాఘనతా ప్రసిద్ధి
స్సంపశ్య కేవలఘనం సరదం ప్రసిద్ధం
శ్రీనారయప్రభువరం సరదం ప్రసిద్ధం
సంపశ్య కేవలఘనం ముఖవర్ణ భేదీ
మోఘోభవ త్యనుపమోహి సరాజవర్యః.

శ్లో. విరాజతే లోకవిరాజిరాజతా
విభాకరే సంస్థితి మేతిహంసతా
సరాజహంస స్సమదీపిసర్వదా
సదాఖ్యయా నారయ భూపవర్యః.

ఈకవి కాంధ్రకవితయం దంతనైపుణ్యములేదు. కాని సుప్రసిద్ధకవి వంశజుఁడును పండితోత్తముఁడు

నగుటచే నీశతకమును రామయోగి మనోజ్ఞముగ వ్రాసియున్నాఁడు. చిరకాలమునుండి మూలఁబడి యున్నయీశతకము శుద్ధప్రతి వ్రాసికొనుట కిచ్చి ముద్రణమున కవకాశము కల్పించినఁ గవితమ్ముని కుమారు లగుదిట్టకవి సుందరరామయ్యశర్మపాకయాజి గారిని బ్రశంసించుట ధర్మము.

కవి రమారమి యేఁబది సంవత్సరములపై కాలమున నూజవీటిలో మరణించెను.

నందిగామ. 1-4-25 } ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు, శతావధానులు.

శ్రీ ర స్తు.

దిట్టకవి రామయోగిప్రణీత

రుక్మిణీపతిశతకము.

ఉ. శ్రీకర సారవాగమృతశీకర చారుకలాకరాస్యచా
మీకరచేల భీకర సమీకరమాకర వారిజాత
మై,త్రీకర పాదపల్లవసుధీనుతమానిత దీనమా
నవా,నీక రథాంగబంధురజనీకరలోచన రుక్మిణీ
పతీ. 1

చ. జలధరనీలగాత్ర దనుజవ్రజకంఠఖనిత్ర కల్యవా
గలఘుసుపర్వరాణ్ణుతియుతాత్మవిచిత్ర చరిత్ర
వర్తులా, కలితకళత్ర పాపలతికాశితదాత్ర పతత్రి
నేతృప,త్త్ర లలితవక్త్ర సంకుమదరాజితచిత్రక
రుక్మిణీపతీ 2

ఉ. బాల నిశాకరాకలితఫాల దయాసువిశాలలో
లనీ,లాలకజాల గైరికసమంచితచేల తమాల
భూమిజా,తాలలితాంగజాలపవయాన భవస్తుత
శీల దేవతా,పాల విరోధికాల శిశుపాలవిషా
లక రుక్మిణీపతీ. 3

ఉ. దండితవైరితండహిమధామ సమంచితతుండవా
జిర్వాట్కాండ విశాలకుండలయుగద్యుతిమండిత
గండసుత్తవేదండపిచండ సద్మగతదండక పాతక
సంతమిశ్రమార్తాండ సమస్క్రియాపరసుధాశ
నిమండల రుక్మిణీపతీ. 4

ఉ. భూసురవారతోష పరిపూర్ణసుధాసముభాష
దేవతాగోసముదాయపోష జితఘోరతరాద్భు
తదోష భూషణోద్భాసితవేష దాసజనపంక
జపూష చతుర్ముఖాదిశస్తాసమసన్మనీష విబుధా
హితశోషణ రుక్మిణీపతీ. 5

ఉ. అంగజరూపసన్నుతసితాంగ విహంగతురంగ స
త్కృపాపాంగరథాంగసంగ పరిపాలితదేవకదంబ
మానసారంగతమఃపతంగ కలుషాంగద భంగర
థాంగభీతిమత్సంగరరంగఖండితనిశాకరపుంగవ
రుక్మిణీపతీ. 6

ఉ. దేవ మహానుభావ ఖనదీధరసన్నుతభావ దైత్యవి
ద్రావ భయానకౌఘగదదావ సమంచితభూరి
కంకణారావ ముఖాంబుజాతవిసరన్నయ
భావ కరాంగుళీధృతగ్రావ దయాకటాక్షపరిర
క్షితసేవక రుక్మిణీపతీ. 7

ఉ. రక్షితనాగభాసురపరాగ భయంకరశౌర్యవేగ

సం, శిక్షితదైత్యపూగ మునిసేవితపాదపరాగ
సత్కృటా, క్షుక్షుణయోగ యోగబలఖండితకిల్బి
షరోగ రాగర, క్షక్షపణానురాగ కృతదైవత
భోగక రుక్మిణీపతీ. 8

ఉ. రాజితతేజ గుప్తగజరాజమనోజ్ఞకళామనోజసా,
మ్రాజబిడౌజ వక్త్రసదృశాంబుజరాజనికారిలోచ
నాం,భోజ దయాకటాక్షపరిపోషితగోపసమాజ
భక్తగో, భూజ గృహీతసర్వజనపూజ గదాగ్రజ
రుక్మిణీపతీ. 9

ఉ. కోమలనీలదేహ మునికుంజరనిర్మలచిత్తగేహ పు
త్రామితమోహ భక్తనివహాపదుషర్బుధవారివా
హ ఘో, రామరవైరిదాహ విశదాననవాహవి
పూరితవ్రజ,స్తోమలసత్సమీహ నతశోకతమోప
హ రుక్మిణీపతీ. 10

చ. చతురవచఃకలాప మణిచారుకలాప మనోజరూ
ప స, స్తుతిపరమేరుచాప పరిశోధితదారుణపాప
గోప దు, ర్మతిదురవాప ఘోరరిపురాడ్తతిగర్వ
విలోప శాపసం, హృతమునితాప భక్తజనహృ
త్కమలాతపరుక్మిణీపతీ. 11

ఉ. పాతకకాననవ్రజనిపాతసుహేతి వినాశితామ
రా, రాతి మనోహరాకృతివిరాజితనాథవిచింతన

ప్రణ, త్రాతతభీతి వర్ధితపదాబ్జయుగా,శ్రితమాన
వౌఘస,ద్యుతి ముఖాంబుజాతపరిభూతనిశాపతి
రుక్మిణీపతీ. 12

ఉ. విశ్వనివాస విశ్వకర విశ్వవిదూరక విశ్వవంద్య
మో, శాశ్వత విశ్వరూప భవశాసననిర్మలనిర్వి
కార లో, కేశ్వర దేవదేవ నిను సెంతటివాఁడ
నుతింప నోపత, త్ర్యశ్వపురాణపూరుష చిదాత్మ
నిరంజన రుక్మిణీపతీ. 13

ఉ. బంగరుచేలగప్పి సదపాంగవిలోకనలీలనొప్పి న
వ్యాంగదముఖ్యభూషణసమంచితవేషముతోఁ డఁ
గూడి సా,సంగమునందుఁ బూనిననయంబున నా
కు భవత్పదాంబురు, ట్సంగతి నీయఁగో రెదను
సారసలోచన రుక్మిణీపతీ. 14

ఉ. దండము గోపయావతకదంబకుచస్థలపత్రలేఖనా
ఖండచమత్క్రియాంచితనఖక్షతచందిరఖండలా
లిత, (?)తార్క్ష్యాండజలోచనావృతసకాశసుదేశలస
త్కువేల సత్త్రాండవవర్తి నేత్రయుగతామర
సాంఘ్రిక రుక్మిణీపతీ. 15

చ. దరదరవిందలోచన సుధారసభాసురవాసమో
ధరా,ధరధర దారితారి జనతారక తారపటీరహీ
రకుం, దరసమరాళగౌర యశతామరసోదర

భ క్తసాదరా, ఖరకరచారుతేజ భవకాననపావ
క రుక్మిణీపతీ. 16

ఉ. తమ్ముల కెమ్మెచే మలినదమ్మగునెమ్మొగముల్ గర
మ్ము భ, వ్యమ్మగుసొమ్ము కెంజిగురుటమ్ముల వేలుపు
టమ్మకుల్ నివా, సమ్మగుటొమ్ము నెమ్మిపురిసమ్మిళి
తంబగువేణికుందదం, తమ్ములు గల్గుదేవ మిము
దల్చెద నెమ్మది రుక్మిణీపతీ. 17

ఉ. పాతకతూలసంహతికిఁ బావకకీల నిరంతరంబు కం
జాతభవాప్తబంధుపునిశాకరకోటికిఁ జిత్తభీకరం
బాతతభూతసంతతుల కానగణింపఁగ నీదునామ
మౌ, రా!తలఁపంగ రక్తకజరాజితపాదక రుక్మిణీ
పతీ. 18

ఉ వందనమాచరింతు సురవందితసుందరపాద దేవకీ
నందన భక్తచందన సనందముఖస్తుత మానసో
కజేం, దిందిర మందహాసమునఁ దీరగుతావకవక్త్ర
కంజ మిం, పొందఁగఁజూపు మీకనులనొప్పుగఁ
జూచెద రుక్మిణీపతీ. 19

ఉ. సంచితపుణ్యరాశి యగుచంద్రనిభానన నీవుగల్గఁ
గాఁ, గొంచెపుదేవతాతతులఁ గొల్తురు ధీబల
హీనతఁ బయో, దంచితగాంగసైకతమునందు
జలార్థము ద్రవ్వులీల స, త్కాంచననూపురోల్లసి
త కమ్రపదాంబుజ రుక్మిణీపతీ. 20

ఉ. భక్తచకోరజాలపరిపాలనచంద్ర ధురావహంబు
లై, దిక్తటసంచరద్రుచుల దీప్తములై భవదీ
యపాదసు, వ్యక్తనఖాంకురంబు లనయంబును
మామకచిత్తవీథి సం, సక్తతనొందఁజేయఁగదె
సారసలోచన రుక్మిణీపతీ. 21

ఉ. నందునియందు నాద్రుపదనందినియందు యశో
దయందు నా,మందలయందు మానిజనమండల
మందును భీష్మునందు నే,చందమునన్ గనంబ
డెనో చక్కనిమీకరుణాకటాక్ష మా,చందము
నమ్ము దైచ్ఛికము సల్పుము నీ విఁక రుక్మిణీపతీ.

ఉ. శంకరమిత్ర నీచరణసారస మాత్మనిరంతరంబు
ని,శ్శంకఁ దలంచువారల కసాధ్యమొకించుక లేద
టంచు నే,భాంకరణంబు మీఱఁగ శుభంకరభేరి
గజంబునెక్కి యా,తంకము లేక సాటెదను దార
గుణాకర రుక్మిణీపతీ. 23

ఉ. కోరితి మీపదాంబుజము కూరిమిచేఁ బరదేవ
తాతతిఁ,జేర నదెట్లటన్న; మదసిక్తమతంగజగం
డమండలీ, చారుతరస్థితింబరగుషట్పద మొందును
గాక యుజ్జ్వల,త్సైరిభ మొందునే వికచసారస
వాసన రుక్మిణీపతీ. 24

ఉ. మిమ్ముల నమ్ముకొంటి నిటమీఁద మఱెవ్వరివేఁడ

నంటి మీ,తమ్ముల గేరునెమ్మొగ ముదంచితరీతిని
జూపుమంటి నా,సొమ్మును నీవయంటి మధుసూద
న నన్గరుణింపుమంటి నా, నెమ్మది మీపదాబ్జముల
నిల్పుమటంటిని జానకీపతీ. 25

చ. గజపతిఁ బ్రోచినాఁడవని కామినికోర్కులొసంగి
తంచు స,ద్విజునికు చేలునేలితనివించు భవచ్ఛర
ణంబు వేఁడితిన్, భజనము జేయువారలఁ గృపా
మతిఁ బ్రోచెడితండ్రి పాతక,వ్రజములడంచి బ్రో
వఁగదె పంకజలోచన రుక్మిణీపతీ. 26

ఉ. చల్లడముల్ జెఱంగు నిరుచక్కిఁ జెలంగెడుఘట్టి
జాళువా, పిల్లనగ్రోవి ముత్యముల పేరును మేల్మొ
లనూలు మించులన్, గల్లయొనర్చు కుందనపు
ఖండువయొప్పఁ గళిందజాతటిన్, సల్లలిత ప్రచా
రములు సల్పినదేవర రుక్మిణీపతీ. 27

చ. పరమపవిత్ర తావక సుపాదసరోజపరాగరాజి
సం,వరణధురీణతామహిమ భాసిలు గోపకుమా
రపేటికా, స్ఫురదురుభాగ్యరేఖల సమున్నతిఁ
బెంపునుతింపశక్యమే?, హరిహయ హేమగర్భని
టలాక్షులకైనను జానకీపతీ. 28

ఉ. పంకజనేత్ర మీపతితపావననామ సుధారసంబు
ని,శ్శంకత నానుసత్పురుషసంతతి కెంతపనుల్ పరే

తర్యాటిక్కింకరచక్రవాళకముగీటడఁగించుటమో
క్షలక్ష్మిచే, సంకలితత్వమొందుటయు సారసలో
చన రుక్మిణీపతీ. 29

ఉ. శక్ర విరించి శంభునుతి చక్రవిరాజిత భూరి
భూష నిర్వక్రపరాక్రమక్రమ నివారిత వైరి
భవల్ల సత్కరో, పక్రమణప్రభావము గృపా
మతి మాకు నొసంగుమయ్య యో,నక్రవినాశ
సంతుషితనాగకులాధిప రుక్మిణీపతీ. 30

ఉ. నెమ్మది నమ్ముకొంటి శయనీకృతశేషఫణామణి
ప్రభా,సమ్మిళితాత్మదేహరుచిచక్రవిడంబితగోత్ర
భిద్ధనుస్సమ్మహితాంబువాహ విలసద్ద్యుతితావక
దివ్యపాదపద్మములు భక్తమానవుల దాపుడు
సొమ్ములు రుక్మిణీపతీ. 31

ఉ. దండము దేవదేవ హరి దండము కుండలదీప్తిసమ్మి
శ్రద్గండ మహాత్మ యోవికచకాండజలోచన
యోముకుంద యో,దండితరాక్షసప్రకరదండము
దండము దండమయ్య యో,కుండలితల్ప మంజు
రుచి కోమలవిగ్రహ రుక్మిణీపతీ. 32

ఉ. నీరధిలోన భూరితరనిర్మలనై జరుగావళుల్ మహా
చారుత మీఱఁజొచ్చి ఘనసారసమేత మదో
త్కటత్రయీ, చోరక సోమకాసురనిషూదన

తఁ దోలుపల్కులోలిమై, వారిజగర్భు నందిడిన
వారిచరాత్మక రుక్మిణీపతీ. 83

ఉ. కవ్వముగాఁగ మందరనగంబు భుజంగమరాజు
రజ్జుగా, నివ్వటిలం బయోదధి ననేకసురాసుర
కోటి మొత్తమై, క్రొవ్వునఁ ద్రచ్చుచుం; బినపఁ
గొందలమందఁగ నద్రి కూర్మతఁ, నివ్వేలఁ
గొందఁ దాల్చి కరుణించితి వారల రుక్మిణీపతీ.

ఉ. భీకరసూకరాత్మకత బిట్టదరంగ నజాండభాండ
ముల్, వీఁక ధరిత్రిఁజుట్టి యతివీరు హిరణ్యని
లోచనుఁ మహోద్రేకముతో విఘాతమొన
రించి విషాణమునందు నీధరఁ, జోకయొనర్చి
పూని మునుచొప్పౌనునుంచితి రుక్మిణీపతీ. 85

చ. పటపటలీనఁ గంబమున బల్విడివెల్విడి శాతహే
తిను, తక్కటనఖరాగ్రఘాతకలధౌతకశిప్వరివిగ్ర
హాంత్రసంఘటితశిరోధివై విబుధకంటకనూతిని
బ్రోచితీవెకా, పటునరసింహరూపత నుపర్వులుమె
చ్చఁగ రుక్మిణీపతీ. 86

ఉ. వేదపురాణశాస్త్రముఖవిద్య నమేయత దేవతావ
నా, పాదనమంచు వామనత బాగుగఁబూని పద
త్రయంబు స, మ్మోదముతోడ దైత్యకులము
ఖ్యబలీంద్రుని వేఁడి లోకము, త్యాదరణంబునన్
బలికి నర్పణజేసితి రుక్మిణీపతీ. 87

చ. పరువడి రాజసంఘములఁబట్టి కఠోరకుఠారధార
తో, నిరువదియొక్కమాఱువధియించి భయంక
రతత్తనూత్కరో, త్సరదురురక్తపూరదివిషన్న
దిఁ బైతృకతర్పణంబు నిం, పరయఁగఁజేసి భార్గ
వతభాసిలితౌగద రుక్మిణీపతీ. 38

ఉ. దేవతలుబ్బఁగాఁ బిత్రునిదేశమునన్ బహుజం
తుసంతతో, గ్రావనికేఁగి యందనుచరాయితవా
యుసుతుండవై లస, ద్రావణకుంభకర్ణముఖరాక్ష
సవీరవినాశనంబు స, ద్భావతఁజేసి రాఘవతభాసిలి
తౌగద రుక్మిణీపతీ. 39

చ. హలహతిచేఁ గళిందతనయాపరిభేదనమాచరించి
దో, ర్బలమలరంగ దుష్టమతి బాలిశధేనుకము
ష్టికాసురా, విలయమొనర్చి లోకములవిశ్రుతిఁ
జెందినయోగ్రసాధనా, కలితకరుండవై బలతఁ
గాంచినదేవర రుక్మిణీపతీ. 40

ఉ. సుందరరూపతా త్రిపురసుందరులన్ వరియించి
బౌద్ధతన్, బొంకి రయంబునన్ ద్రిపురపూర్వసు
పర్వులఁ జంపునప్పుడా, చందురుదాల్చుదేవరకుఁ
జాపశరాసనసాధనంబు లా, నందముమీఱఁగా
ననినొనర్చితివౌగద రుక్మిణీపతీ. 41

చ. తురగము నెక్కి ఘోరతరదుష్కృతసాంద్రమలీ

మసంబునా, తరతమతావిహీనభువి దార్క్యని చే
త నసిన్ ధరించి సత్వరతఁ దురుష్కసంతతిహాతం
బొనరించి బుధావనంబుచేఁ, బరగినకల్కిరూపము
న భాసిలుదేవర రుక్మిణీపతీ. 42

ఉ. మీఱుమనోజుమేనిపస మీఱుసొబంగులతీఱు
ముత్తెపుం, బేరుసదీడితవ్యమగుపేరు మతంగజ
చారుయానమున్, దూరు నొయారినెన్నడ; వి
ధున్ రుచిగేరుమొగంబు సౌరునున్, వారిజ
జాదిరతుగలవారుగదా హరి రుక్మిణీపతీ. 43

ఉ. వాసవుఁ డల్కమీఱి జడివాన మహాశనిసంయు
తంబుగాఁ, జేసిన గోపకుల్ భయముజెంది
పరుంగునునొందఁ గందుకా, భ్యాసకలీలఁ గేల
గిరివర్యముబూని సమస్తబంధుతన్, వేసటఁదీర్చి
కాచితిని వేగ జనార్దన రుక్మిణీపతీ. 44

ఉ. ఘోరదరిద్రతాభరవిఘూర్ణితమానసుఁడౌ కుచే
లుఁ డా, దారివచింపఁగా భవదుదంచితపాదస
రోజచింతనా, గౌరవమొప్పఁగాచి పిటకంబులు
చేరెడుదెచ్చినన్ మహేంద్రోరుపరార్థసంపదల
నొందఁగఁ జేసితి రుక్మిణీపతీ 45

ఉ. వేణునినాదవిశ్రుతిని వ్రేతలమానసముల్ హరిం
చి యా, జాణలఁ జిత్తభూపరవశత్వయుతాత్మ

లఁజేయుచుఁ గా విని, ఘ్రాణమనోజకేళికల రంజిలఁ
జేసిన మీకథాసుధఁ గా, మానసపాత్రమందు
నియమంబుగ నానెద రుక్మిణీపతీ. 46

ఉ. ముద్దియలెల్ల మొఱ్ఱలిడ బుద్ధులు సెప్ప యశోద
ఱోట ని,న్నొద్దికమీఁఱ గట్ట మదినోడక వేఁగొ
ని తెచ్చి దానిబ, ల్మద్దులరెంటిమధ్యనునమర్చి య
గల్చినవేల్పుపెద్ద నీ, సుద్దుల నెన్న రద్దు లజశూలి
మహేశులు రుక్మిణీపతీ. 47

ఉ. నమ్మను నెమ్మనంబున ననాథజనావన నిన్ను మిన్న నే
నిమ్మహి నన్యదైవముల నెన్న నమందమరందబిందు
జా,లమ్మున నొప్పు నవ్యకమలంబున సమ్మద మొందు
తుమ్మెదల్, క్రమ్మఱి యొనంగ నేర్చునె వికర్తనమం
దున రుక్మిణీపతీ. 48

చ. కరమున పాదపద్మము ముఖంబునఁ జేర్చి పయఃప
యోధిని,ర్భరరమణీయలీల వటపత్రముపై శయ
నించి యోగమా, ర్గరతిని సర్వలోకతతిరక్షణ
మందున జాగరూకతం, బరగిన దేవదేవ నను బా
గుగ నేలుము రుక్మిణీపతీ. 49

ఉ. ద్రోణసుతప్రయుక్తఖరరోపముచే వాతినొంది
కుంది ని, ప్రాణకుఁడై జనన్యుదరసంగతుఁ డా
యభిమన్యుసూతి ని,ర్వాణఫలప్రదాత యదువర్ధ

న కృష్ణ ముకుంద యన్యనిన్, జాణతనంబునన్
వినుతిసల్పినఁ గాచితి రుక్మిణీపతీ. 50

ఉ. వ్రేతలచేలముల్ మిగులవేడుక మ్రుచ్చిలి తెచ్చి
వారి న, త్యాతతమానభంగమున నానతశీర్షలఁ
జేయుచున్ మనో, జాతనికేతనంబులకుఁ జాటు
గనుంచ కపాలమందునన్, జేతులుమోడ్ప వస్త్ర
ములు శీఘ్రత నిచ్చితి రుక్మిణీపతీ. 51

ఉ. చిన్నతనంబునన్ విసవుచేపునఁ బాలనొసంగు
పూతనన్, మన్నిగొనంగఁజేసితివి మద్దులఁగూల్చి
తి బండిసాకునన్, భిన్నముగాఁగఁదన్నితి వభీ
రుత నీచరితంబు నెన్నఁగాఁ, బన్నగభూషణుండ
యినఁ బొల్పడనేర్చునె రుక్మిణీపతీ. 52

ఉ. కొన్నిదినంబులజ్ఞతను గొన్నిదినంబులు శైశవం
బునన్, గొన్నిదినంబులంగనల కూరిమినిన్ మఱి
కొంతకాల మ,త్యున్నతచింతచే వగలనొందుచు
నుందురుగాక నెన్నఁగా, నెన్నఁడు మీపదాబ్జ
ముల నెన్నరు మూర్ఖులు రుక్మిణీపతీ. 53

ఉ. నీవెధనంబు బంధుఁడవునీవె సఖుండవునీవె తల్లి
యున్, నీవె గురుండు దాతయునునీవె శరణ్యుఁ
డవంచు నెమ్మదిన్, దేవరవారిపాదములు దిక్కు
నినమ్మితి నింకనైన నన్, గావుము దేవదేవ హరి
కంజవిలోచన రుక్మిణీపతీ. 54

ఉ. బంధువులేమిచేయుదురు భార్యయుఁదల్లియుఁదం
డ్రియైననుఁ, బంధురసత్కృపామతి శుభంబు
మతేమియొనర్తు సుగ్రసీ, రంధ్రపరేతరాట్కృ
తదురాపదలొంద భవత్పదాబ్జసం, బంధమెతక్క
నన్యసదుపాయముగల్గునె రుక్మిణీపతీ. 55

ఉ. పాణితలంబునందు మృదుభవ్యనినాదతరంగయు
క్తమా, వేణువువేణియందుఁ బరివీతములైనమ
హాశిఖండముల్, నాణెపుముక్కుముత్తెముగనం
బడ నందునిమందయందునన్, జాణతనంబు మీ
ఱ రతిసల్పినదేవర రుక్మిణీపతీ. 56

ఉ. కందసమానగాత్ర పరకందఖనిత్ర మునీశకీరమా
కంద మురారి శౌరి హరి కందళితప్రథితార్ద్రి
భావుక, స్కందకుమారగీతయశకందర రక్షిత
గోసమూహ మా, కందము జూపు మీవ్రజ
లకందఱకున్ గతి రుక్మిణీపతీ. 57

ఉ. పంకజపత్రవారివిధి పారదభంగి నిరంతరంబు
నా, తంకయుతంబునై వగలఁదాల్చుశరీర మని
త్యమం చెదన్, గొంకక మీపదస్మృతిని గోరిన
వారలకున్ బరేతరా, ట్కింకరభీతిఁ జెందదఁట
కృష్ణ మురాంతక రుక్మిణీపతీ. 58

ఉ. ఏమితపంబు చేసెనొ కరీశుఁడు నందుఁడు పూర్వ

జన్మమం, దేమిమహావ్రతంబు జను లెంచఁగఁజేసె
నా గోపకాఘ మే, మేమి యొనర్చినో యవి
యు నెన్నికఁజేయ విరించిశంభుసు, త్రాము లశ
క్యమే హారిణతామరసేక్షణ రుక్మిణీపతీ. 59

ఉ. శ్రీస్తనభూరిభూమిధరసీమల నండలనుండి సర్వ
లో, కస్తవనీయవైభవముగాంచి ఘనత్వనిరూ
ఢినొందు కృ, ష్ణస్తనయిత్నుతల్లజమనన్ సుఖజీ
వనమొందఁజేయు మో,కౌస్తుభరత్నజంభరిపుకా
ర్ముకశోభిత రుక్మిణీపతీ. 60

ఉ. మాధవ శౌరి శార్ఙ్గి వనమాలి మురారి మనో
జ్ఞహారిని, ర్బాధవిహారి చక్రి హరి భావుకశీలి ఘ
నాభమూర్తి పృథ్వీధరధారి పత్రిపతిపీతి సుధీర
చితామితస్తుత, స్వాదుతరాకృతీ విబుధజాలకృ
తానతి రుక్మిణీపతీ. 61

ఉ. కొంకక కృష్ణకృష్ణ యనుకోరికకున్ మతిబుట్టున
ట్లుగా, శంక యొకింత లేక మురశాసన! మీపదప
ద్మ మాత్మలో, నంకముగాఁగఁజేయ నిసితాంగ
తురంగుని దూరుచుందు!న, న్నింక భవత్ప్రసాద
మున నేలుము దేవర రుక్మిణీపతీ. 62

ఉ. బాలత నాయశోదచనుబాలు రయంబున నాను
చున్ విలో,లాలకజాలమాంద్యమున కందముల్

నఁగ నూపసక్తజం, బాలముతోడ నందునినివా
సము ముంగిట నాడుచుండుగో,పాలకవేషధా
రివగు బ్రహ్మమువీవవు రుక్మిణీపతీ. 63

ఉ. ఏకమతిన్ భవత్స్మరణ మెప్పుడుజేయక యంత
మందునన్, బైకొని కాలకింకరులుబాధలుపెట్టెడి
కాలమబ్బినన్, శోకమునొందినన్ గలదె చోర
తబూని తుదిన్ నిబద్ధుఁడై, కాకలనొందనేమిటికిఁ
గంజవిలోచన రుక్మిణీపతీ. 64

ఉ. బంధురసత్కృపామతిని బంకజలోచన మీపదా
బ్జసం,బంధినిజేసి నన్నితరబంధములన్ విడఁజేయు
మయ్య! యీ,దంధనమేలనయ్య!ఫలదాయక!నా
యక నీవెదిక్కరయో, కంధరనీలవర్ణ ననుగావుము
వేగమె రుక్మిణీపతీ. 65

ఉ. ఆడుచు గోపకామినులయంబరముల్ మఱపించి
తెచ్చి బల్, పోఁడిమిమీఱఁగా గుబురుపొన్న
లనెక్కిన దేవదేవ నన్, వేడుకమీఱఁగా నెపుడు
వీడకనేలుము పూర్ణతారకా, రాడమలాస్య
కృష్ణ యదురాజశిఖామణి రుక్మిణీపతీ.

ఉ. అన్యులవేఁడఁ దావకపదాబ్జమె మాకికఁ దోడు
నీడఁగా, ధన్యతనొందువాఁడ మిముదల్చుమహా
త్ములవీడ దుష్టరా,జన్యులఁ జూడఁ గామ్యముల

సౌఖ్యపుజాడలంగూడ నన్నుస, ద్ధన్యులకాపదం
బునిధి దాటంగనోడవు రుక్మిణీపతీ. 67

ఉ. వేసటంజెంది వేసములు వేయివిధంబులుగా నొన
ర్చుచుఁ, బీసమడబ్బుచొప్పునను విత్తములెన్
గడించినఁ దుదిఁ, గాసును వెంటరాఁగలదె
కాండజనేత్ర గణించినఁ భవ, ద్భాసురపాద
భక్తి వసువారముదక్క వ రుక్మిణీపతీ. 68

చ. పిలిచినఁ బల్కవేమిటను బేదలపాలిటిదైవరా
య నిఁ, గొలచెద నింకనైన ననుగూరిమినే
లుము నేలవేసియుఁ, బలుచందనంబునీకు విదె
పాల్పడకుండునె లోకమందునఁ, బలుచెలమేల
నాపయిని పంకజలోచన రుక్మిణీపతీ 69

ఉ. సుందరఫాలమందిడిన చొక్కపుఁగస్తురిచుక్క
యందు నం,దందు నుయాలలూగుచు సమంచిత
కాంతిని రావిరేక చె,న్నొందఁగ నందమందిరము
నొద్ద నమందముగా యశోదనా,నందముఁజెందఁ
జేయు యదునాయక కేశవ రుక్మిణీపతీ. 70

ఉ. ఆసలఁజెంది విత్తముల నన్యులకీయక యంత్యమం
దునఁ, గాసునుజెందలేక నరకంబులనొంది తపిం
చుచుంద్రునీ,దాసులునై నిరంతరపదద్వయభక్తిఁ
జెలంగువారికిఁ, వేసటలేల చెందుయదువీరశి
ఖామణి రుక్మిణీపతీ 71

ఉ. భూతికి ధాతవై స్థితివిభుత్వమునొందఁగ నచ్యు
తుండవై, ఘాతమునొంద శూలివయి గణ్యత
నొందుసమస్తరూపునిఁ, మాతరమానుతింపనిను
మాధవనీపదపంకజద్వయిం, జేతులు మోడ్చి నింక
నను జేకొని కావుము రుక్మిణీపతీ. 72

చ. పరువులుగోరి విత్తములపాలిటి యాసలనొంది
మోహాసం, పరణము చేత చిక్కుపడువ్యర్థునాడు
మదిఁ భవత్పదస్మరణముచే నిరంతరము సద్గతి
నొందఁగఁజేయుమయ్య యో, సురవరమానిజాతన
తశోభితపద్యుగ రుక్మిణీపతీ. 73

చ. క్రతుశతముల్ మనోహరముగా నొనరించిన
సంతతంబు సు, వ్రతములొనర్చినఁ సురతరంగిణి
గాహన మాచరించినఁ, గోతుకక మీపదంబు
లను గొల్చుటకుఁ సమమానె యెన్నఁగా, నత
సురమానిజాల నినునమ్మితి నెమ్మది రుక్మిణీపతీ.

చ. సరసిజనేత్ర మీకథలు సైపక దుర్మతికర్ణవీధి
దు, స్తరతరఘంటికారవము సల్పినరాక్షసవీరు
మున్ను సత్కరుణదలిర్పనేలితివి కారుణికోత్తమ
తావకీనపత్స్మరణ యొనర్చువారలను సాకుట
కష్టమె రుక్మిణీపతీ. 75

ఉ. అష్టమిరోహిణీభమున నంచితలీలల రోహిణీసు
ద, త్యష్టమగర్భమందున రయంబుమరఁ జనియిం

చి లోకసం,తుష్టిగ దుష్టకంసు ననిదున్మి యపక్ర
పరాక్రమంబుసన్,శిష్టజనావనం బెలమిఁ జేసినదే
వర రుక్మిణీపతీ. 76

ఉ. ధీరదయాసరిద్వర సుధీరచిత్తవ మానివిత్తకా,
సారసితాంగ చారుతర సారసలోచన భక్తవా
రమం,దారధరాధరోద్ధరణ తారకరాడన హేళలన
శ్రీయా,పారగతాస్యమండలశుభంకర కేశవ రు.

ఉ. మీచరణంబులన్ మదిని మేలొదవన్ బచరించు
వాని కు,గ్రాపద లేల చెందును బుధావన లోకని
లోచనార్చిసం, దీపనమొందఁగ,జీఁకటులతిత్వరితం
బునఁ గాక నిల్చునే, పాపవిదూర కృష్ణ నారి
పంకజలోచన రుక్మిణీపతీ. 78

ఉ. పాపము నొందువేళఁ బరిపంథిభయంబగువేళ
భూరిఘో,రాపదలబ్బువేళ వికచాంబుజలోచన
నీవు భక్తవ్రా,త్తాపములన్ మరల్చి నిరతం
బవనంబొనరింతువందురో,తాపసచిత్తగేహాయది
తథ్యము సేయవె రుక్మిణీపతీ. 79

ఉ. ప్రాణభయంబు చేనయినఁ బాపసమాగమచింత
నైన ని,స్త్రాణము చేతనైన సుకృతప్రతిపత్తిని
నైన సద్విని,ద్రాణమనంబుచే మిము నిరంతర
మెవ్వఁడు సంస్మరించు న్నా,ణాణ భవత్పదాబ్జము
లచక్కి వసింపఁడె రుక్మిణీపతీ. 80

ఉ. మిమ్ములఁ గొల్చి నమ్మి మనుమేటి భవాభియుతా
త్ముఁడైన గ, ర్మములఁ జెందఁ డెట్లన నమంచనిష
త్పరసంస్థమైననుం, గుమ్మరపుర్వు పంకమునఁ గుం
దునె నెమ్మది నెంచిచూడఁగా, నిమ్మహి దేవదేవ
రజనీశవిలోచన రుక్మిణీపతీ. 81

ఉ. దీనశరణ్య కృష్ణ నతదేవముకుంద మహానుభావ
దు, ర్దానవగర్వసంహార మదావళరక్షకయంచు మి
మ్ములన్, మానసమందు వేఁడిన నమందదయామ
తితోడ ద్రౌపదిన్, మానముగాచి దుర్దశల మా
న్పితివౌగద రుక్మిణీపతీ. 82

ఉ. నిత్యనిరాదిమధ్యలయ నిర్గుణవిశ్వనివాసవేదసం,
స్తుత్యదయాప్రభావభవతూలధనంజయసత్వభూ
తసం, భూత్యురువర్తనాంతకరభూతపతిప్రము
ఖావిచింత్య యో, ప్రత్యయరూప నిర్మల నిరం
జన మాధవ రుక్మిణీపతీ. 83

చ. కరమనురక్తి మీచరణకంజము లాత్మ దలంచు
వారికిన్, సురుచిరమోక్షసంపదలు చొప్పడు టేమి
విచిత్రమౌ భవ, చ్చిరతరవైరభావమును జెందియుఁ
జైద్యముఖావనీపతుల్, పరమపదంబు గైకొనరె
పంకజలోచన రుక్మిణీపతీ. 84

ఉ. దండము కృష్ణ నీకు యమదండన మింకిటఁ జేరనీకు
నీ, దండమె రక్షరేకు హరిదాసుని నన్విడఁబో

కు మోపత, త్కాండచయాపరాకు భవకాననసం
స్థితి బల్చి కాకు వే, దండమురీతి నాకీక ముదం
బొనరింపుము రుక్మిణీపతీ. 85

ఉ. చక్రముఖామరుల్ వినుతిసల్పఁగ నట్టియపార
సత్క్రియఁ, జక్రముఁజేతఁబూని రభసంబున
నక్రము సంహరించి స్వక్రవికాస ముప్పతిల
వారణనాథునిగాచుసత్కృపా, పక్రమ దేవ
దేవ హరి పంకజలోచన రుక్మిణీపతీ. 86

ఉ. శారద మేఘపార్వణనిశాకరపారదశారదానిలా
హారతుషారకుందశరహారశతారకతారతారమా
రారివరామరేభరజతాద్రిపటీరసమానకీర్తిసంపూ
రిత దిగ్విభాగసురపూజిత కేశవ రుక్మిణీపతీ. 87

ఉ. ఓయదునాథ కృష్ణపురుహూతముఖామరవంద్య
చక్రి నా, రాయణ వేదవేద్య కరిరక్షణ కేశవ శౌరి
ఘోరదైత్య, తేయసమూహభంజన సుధీనుతమా
ధవ దేవదేవ ప, ద్మాయతనేత్ర హాటకసమంచి
తశాటిక రుక్మిణీపతీ. 88

ఉ. దాసచకోరచంద్రహరితామరసేక్షణ భూరివా
సఘో, రాసురవారసంహార దయాకర కేశవ
చిన్మయాత్మ కం, జాసన పాకశాసనముఖామరవం
ద్య నిరంజన స్వభూ, భాసురరూపచక్ర మురభం
జన శ్రీధర రుక్మిణీపతీ. 89

ఉ. బోటులతోడ నాటపరిపూర్ణవికాసముతోడ నా
డుచుఁ, జాటునకేగి కన్నుఁగవఁజక్కఁగగీటుచు
మాటిమాటికిన్, నీటుదలిర్ప గోపరమణీమణి
పంక్తుల వెన్నదొంగవై, బూటకమొంద దేవ
హారిపుణ్యపురాతన రుక్మిణీపతీ. 90

ఉ. మామనవిన్ మదింగొనుము మామతసంస్తుతశీ
ల పూర్ణిమా, మారుచిరాస్య శౌరి హరి మామ
నసప్రదానలోల హే, మామలచేల కృష్ణ
యసమామహితప్రథితప్రభావ మే, మా! మిము
సన్నుతింపఁగను; మామకదైవము రుక్మిణీపతీ. 91

ఉ. హార మనోజ్ఞసంవిదుపహార మదాంధసురారివా
ర సంహార సమస్తహేయపరిహార విరించిపు
లోమజేశ మా, హారమణాశ్వసన్నుతవిహార
సుశోభితవత్సభాగ నీ, హారమయూఖవక్త్రహారి
యంచితనామక రుక్మిణీపతీ. 92

చ. పరుసముసోకి లోహము సువర్ణతఁజెందునటుల్
భవత్కథా,విరచితమైనపద్య మదివిశ్రుతమూఢజ
నోక్తమైనను, సురుచిరమై చెలంగి పరిశుద్ధసు
వర్ణతఁ బొందకుండునే?, పరువడి వించినన్ వి
కచపంకజలోచన రుక్మిణీపతీ. 93

చ. పరమమునీంద్రవంద్యమురభంజన కృష్ణ హరీ ము
కుంద మందరధర దీనరక్షక సుధారసభాషణ

చంపకోత్పలా, ప్రరుచిరమాధురీభరితభాషిత
భాసితసూనమాలికా, విరచిత పూజగైకొనుము
వేగ జనార్దన రుక్మిణీపతీ. 94

ఉ. కొందఱు నిర్గుణుండనుచుఁ గొంద ఱమేయగు
ణుండవంచు ని, న్నందురు నందు నిందు ననయం
బును నిశ్చితబుద్ధిలేనివ,మ్మందఱ యోగ్యమార్గము
ల నందఁగఁజేసి భవత్కృపాయుతిన్, మందతఁ
బాపి బ్రోవుమ రమాధిప కేశవ రుక్మిణీపతీ. 95

ఉ. మాయనుగూడి లోక మసమాయనవైఖరిఁగూర్చి
యబ్బయు, మ్మాయనుమాయనున్ వచనమా
యన యాయనయున్ మొదల్గర,మ్మాయను నాది
గాఁగఁబదమంజరియున్ నిఖిలార్థజాతమున్,మా
యనె పెంచి యంతయును మాయఁగఁజేసినదేవ
నీపయిన్,మాయనురక్తి నేర్పరుపుమా యని వేఁ
డెద రుక్మిణీపతీ. 96

ఉ. ఏమనియేర్పరింతు మదినేమనిపాడుదు యుష్మదీ
యమా, యామహిమంబుఁ గన్గొనఁగ నంబుజజ
న్మశచీపతీశము, ఖ్యామరరాజికేనియు నగమ్య
ము విస్తృతఘోరపాతక,స్తోమ మడంచి నన్ను
దయఁజూడుము కేశవ రుక్మిణీపతీ 97

ఉ. కృష్ణ ముకుంద శౌరి హరి కేశవ మాధవ వా
సుదేవ చం, ద్రోష్ణకరాంబక ప్రకలితోరువిచిత్రచరి

త్ర భూరిరా, జిష్ణువిహార నందసుత సేవకరత్నక
దేవదేవ స, త్కృష్ణ సుమంగళాంగ హరి గీష్పతి
సన్నుత రుక్మిణీపతీ. 98

ఉ. గోపకగోపికాజనము గోపదరీతిభవాబ్ధి దాఁటఁగా
నోపికతో భజించుభువనోద్భవశోభనపాదయు
గ్మముల్, బాప తమఃపతంగదశపాల్పడ మామక
మానసంబునన్, జూపఁగదయ్య యోభువనసుం
దరరూపక రుక్మిణీపతీ. 99

ఉ. యోగము లెన్మిదింట నవయోగము చెందఁగనీక
చక్రసం, యోగఫణీంద్రమస్తకము నూర్ధ్వముఁ
జేసి ఫణాసుధాప్తిచే, నూగఁగనీని దేహముల
నొప్పుమునీంద్రులచిత్తవీథులన్, రాగిలుపాదప
ద్మము శిరంబునఁ జేర్పుము రుక్మిణీపతీ. 100

ఉ. యాదవరాయ భక్తవరయాదవరాయసుపౌత్రుఁ
డన్ దయా, శ్రీదగుణాభిరామజనశేఖరసుందర
నూరిపుత్రుఁడన్, మీదయరామయోగియను మే
లగునామముగన్న నేను మీ, మీఁదగ చించుపద్య
ముల మేలుగనందుము రుక్మిణీపతీ. 101

రుక్మిణీపతిశతకము సంపూర్ణము.

పీ ఠి క

ఈశతకము రచించినకవి శిష్టు సర్వశాస్త్రి. ఈ యన సర్వకామదాదిమహాప్రబంధములు వ్రాసిన షడ్దర్శనీపారగులగు శ్రీశిష్టు కృష్ణమూర్తిశాస్త్రిగారి కుమారుఁడు. వాసిష్ఠగోత్రుఁడు, ఆపస్తంబసూత్రుఁడు. కాసలనాటి వైదికబ్రాహ్మణుఁడు.

శ్రీశిష్టు కృష్ణమూర్తికవి సంస్కృతాంధ్రములయందు బహుగ్రంథములను రచించి యాకాలమున సుప్రసిద్ధములైయున్న మాడుగుల, శ్రీకాళహస్తి, పిఠాపురము, కిర్లంపూడి లోనగు సంస్థానములయందమితగౌరవసత్కారముల నంది యనన్యసాధ్యమగు ప్రజ్ఞావిశేషముచే దిగ్గజమువలె విజృంభించి చరించినటులఁ దెలియవచ్చుచున్నది. ప్రకృతశతకకర్తయు కృష్ణమూర్తిశాస్త్రిగారిపుత్త్రుఁడు నగు నీసర్వశాస్త్రిగారు తండ్రియంత లోకవిఖ్యాతవిద్వాంసులు కాకపోయినను ఉభయభాషలలో సరసమగు సాహిత్యము, అవధాననైపుణ్యము, గ్రంథరచనాప్రతిభ కలవారై కొంతకాలము కాళహస్తిసంస్థానాధీశ్వరులగు శ్రీదామెర వేంకటపతిరాజన్యుని యాస్థానమునం దాదరసత్కారముల నొందుచు నుండెను.

ఈజ్ఞానప్రసూనాంబికశతకము కాళహస్తివారియాస్థానములో నున్నపుడు రచింపఁబడినదియే.

సర్వశాస్త్రి తనతండ్రిగారు గతించిన రెండుసంవత్సరములకు అనఁగా క్రీ॥ శ॥ 1872 సంవత్సరమునఁ గీర్తిశేషుఁడయ్యెను. ఈయనవ్రాసిన పుస్తకములలో జనాదరణపాత్రమైనది యమరుక ఆంధ్రీకరణము. ఇది చిరకాలముక్రింద ముద్రితమైనది. ఇపుడీప్రతులు సైతము లభించుటలేదు. జ్ఞానప్రసూనాంబికాశతకను నిర్దుష్టముగ ధారాశోభితముగ నున్నది. కవి యుభయభాషలలో నిరంకుశుఁడనుట కిందలి పద్యములే తార్కాణముకాగలవు. తెలుగుభాషలో నిట్టి సర్వాంగసుందరములగు శతకములు చాల యరుదుగా నున్నవనుట సత్యదూరముకాదు. ఈశతకమును జక్కసంస్కరించి యీభక్తిరసశతకసంపుటమున కలంకారప్రాయముగఁ జేర్చితిమి.

ఇట్లు,

చెన్నపురి. 26-1-1926

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

శ్రీరస్తు.

శ్రీ శిష్టు సర్వశాస్త్రికవిరచిత

జ్ఞానప్రసూనాంబికాశతకము.

శా. శ్రీమద్దామరవేంకటక్షితిపతి క్షేమంకరప్రక్రి
యో, ద్దామాత్మీయదయారసప్రసరసిధ్యన్మంజు
లాపాంగవీ, క్షామందస్మితసుందరాస్యమెలమి
న్గన్పట్టఁ బ్రత్యక్షమై, సామంజస్యమెసంగఁబ్రోవు
ము ననున్ జ్ఞానప్రసూనాంబికా. 1

శా. శ్రీమాన్యం బగుకాళహస్తినగరీపీఠంబున న్సజ్జ
న, క్షేమప్రక్రియఁ గూర్చుచు న్సకలశక్తిస్తోమ
ము ల్గొల్వఁగా,లై వ్వమాన్యస్థితినున్న నిన్విడిచి నే
నన్యాశ్రయం బొల్ల నన్, సామాన్యంబుగఁ
జూడకమ్మ పుడమిన్ జ్ఞాన... 2

మ. దిగధీశు ల్నినుఁ గొల్చి రక్కసులఁ బ్రోదిం దో
లి యాత్మప్రథా,నగతిం గాంచి సమస్తభాగ్యము
ల సన్మానంబులం బొంది రె, న్నఁగ వేమాట లిఁకే
ల యొంతయును నానావాంఛితార్థాప్తికై, జగతీ
సంతతి నిన్భజించునుగడా జ్ఞాన... 3

మ. పరమానందముతోడ నిన్ను మదిలో భావించి సేవించి స, ద్వరము ల్గాంచి యగస్త్యముఖ్యులహహా వారాశ్యుపస్పర్శన, స్ఫురణాదిం బ్రథఁ జెంది రీవు గరుణం జూడంగ దుస్సాధము, స్తర దుష్ప్రాపము లేలగల్గు జగతిన్ జ్ఞాన... 4

మ. ధరణిం గల్గినగొప్పగొప్పపదము ల్తత్తద్విశేషంబులుం, బరికింప న్మదిఁ దోఁచె నేఁటికి నిను న్భావించి సేవింప నే, పురుషార్థంబును గల్గు నంచును మనస్సాక్షి న్వచింతు న్సదా, పరమాధాయక సత్కటాక్షకలితా జ్ఞాన... 5

మ. తరమే నీమహిమంబు లెన్నఁగ నసద్భావంబు లేకుండ న, ప్పరమామ్నాయము లాఱునుం గని తలంప న్దుస్తరప్రక్రియన్, దిరమై మించుపథంబునం దగు నశీతిన్యాసము ల్సేయు భా, స్వర మంత్రజ్ఞులఁ బ్రోచితీవ కదవే జ్ఞాన... 6

మ. కలుము ల్నిత్యము లంచు నమ్మిమదిలో గర్వించి యుద్ధారుణిం, గలమూఢాత్ములు నిన్నుఁ గొందఱు గనంగారాక నీసేవలం, దొలఁగింపం దలపోసి దుర్గతులపాలందుం జెందువారేకదా, జలజాత ప్రతిమానమానసకళా జ్ఞాన... 7

మ. అకలంకంబగు నీదు సేవకయి మాన్యానూనమా

ణిక్యమౌక్తికపంకేరుహారాగ విద్రుమముఖాగ్ర
యోజ్జ్వలద్రత్నయుక్తకరాంభోరుహపాత్రికా
కలన నిత్యంబు న్నినుం గొల్వరా, సకలామర్త్య
సతీతతిం దనుపవే జ్ఞాన... 8

మ. చెలువ ల్మిన్నొకసారి చేరి చెలిమి న్సేవింప
సౌభాగ్యముం, దెలివి న్సంతతి నిత్యసంపదయుఁ
బాతివ్రత్యముం గల్గఁజేసి లసద్దివ్యదయాకటా
క్షముల వాసిం గూర్తు వంతంతకుఁ, జలజాతా
సనముఖ్యాదైవతసుతా! జ్ఞాన... 9

శా. ధైర్యశ్రీ మది నూలుకొల్పి సతతోద్యద్భక్తి
యుక్తిజ్ఞనా, శ్చర్యప్రక్రమ మొప్ప మెప్పఁగను
బూజాప్రక్రియం గాంచి యైశ్వర్యప్రాప్తి
మదంబుఁ జెందక సదాసక్తి న్సముద్యత్తప,
శ్చర్యం బూనినవానిఁ బ్రోతువుగదా జ్ఞానప్రసూ
నాంబికా. 10

మ. లలితంబై తగునీమహామహిమ వాలాయంబు
వర్ణింపఁగాఁ, గలనా నేనని యూరకుండ కిపు
డీకావ్యంబు సేయంగ నిమ్ముల నేనెంచితి నీభ
రం బడరు పెంపుం జెంది యిందీవర, స్థలనాపాద
నలోచనద్వయకళా జ్ఞాన... 11

మ. చకితాత్మీయజనాంతరంగ భయసంసర్గాపనోదక్రి

గ్యా,ధికమందస్మిత సుందరాస్య హిమరుగ్దీప్తిప్ర
సారాంచిత, ప్రకటానర్గళసుప్రభావవిలసద్భవ్యా
కృతిశ్రీయుతా, సకలామర్త్యచయావనక్రమ
హితా జ్ఞాన... 12

మ. జయలక్ష్మీకరమైననీమహిమచే సంప్రాప్యము ల్సం
పదల్, భయము ల్దూరము లౌ నటంచు మదిలో
భావించి నీసద్దయా, శ్రయముం గాంచి ప్రియా
ర్థము ల్గను టవశ్యం బేరికిం జూడ భా,చయని
ర్ధూతనభోంబుభృత్పటలికా జ్ఞాన... 13

శా. ఆత్యాలస్యముఁ జెంది నీభజనమం దాసక్తి
యింతైన స,ద్వృత్త్యానందము గల్గఁ జెంద కెపుడు
న్సత్సంగతిం గాంచకే, నిత్యం బంచును సంసృతిం
దలఁచి మానిత్వంబుతో నుంటి నా, సత్యా
దిత్యనుతా దయ వ్దనుపుమో జ్ఞాన... 14

మ. కలరా నీసరివేల్పు లీజగతిలోఁ గల్యాణకల్యా
త్మతన్, వెలయింపం దగువా రటంచు సరిగా
విజ్ఞానముంజెంది నే, వలనొప్ప న్భవదీయపాద
యుగళీవర్తిష్ణుధీవృత్తి నై, చలనంబందకయుంటిఁ
బ్రోవఁగదవే జ్ఞాన.... 15

శా. మార్గంబు ల్పదివేలు లోకమున సన్మాన్యస్థితిం
జెందఁ ద,ద్దుర్గాధ్వప్రతిపత్తిమాని విగళద్దోషా

లినై మించి సుదర్శనస్తుత్యతఁ గన్న నీభజన సల్పం
బూనితి న్నిత్యముꣳ, స్వర్గాధ్యక్షసుతాంఘ్రి
ప్రోవఁగవవే జ్ఞాన... 16

మ. స్థిరకీర్తి న్వెలయంగఁ జేయు నియతశ్రేయోని
వాసిత్వముం, బరగంజేయు సువర్ణరత్నముఖసం
పల్లిలలం గూర్చు దుస్తరదుఃఖంబులఁ బాఱఁ
దోలి మఱి సంతానాదిసౌఖ్యంబులుꣳ, సరవి
న్నించుచు మించు నీభజనమో జ్ఞాన... 17

శా. చిత్తాయత్తము లైనకోరికల వాసిం గూర్చి
భక్తాళికిం, బత్తాదృగ్విభవంబుఁ జేర్చి రిపుల
న్దండింపఁగా నేర్చి దుర్వృత్తంబు ల్దొలఁగింపఁ
జేర్చి ఘనసంవిన్మార్గము న్దాల్చి నీసత్తం దెల్లను
నేసి ప్రోవఁగదవే జ్ఞాన... 18

శా. జంబాలంబును బోనిపాపముల నోజందాఁకకుం
డంగ దూరంబై పోవఁగఁజేయ మెట్టునెడఁ
దీర్ఘంబై తగం జేయ శాపంబు న్వస్తియుఁ
దక్షిణంబునని చూప న్నీదు శ్రీచక్రరాజం
బర్చించు మహాత్ముఁ డోపునుగదా జ్ఞాన... 19

మ. ననవిల్తుం గనుమంటలో మిడుతకూనంబోలె
మండింపఁ జూచిన జేజేగమి గచ్చువిచ్చయి కడ
లేనంగఁ జెంత న్వసించిన నీవంతనవంతలోఁ

గోనక వాసిం బూచిరా మేన నిచ్చనజ స్వాత్రితి
నిన్నుతింపఁ దరమే జ్ఞాన... 20

మ. అలశ్రీపట్టనసీమలో బహులసాలాంతస్థలోద్యా
నపంక్తులలో మందమరుత్కిశోరకసముద్ధూతా
గ్రకాదంబవాటిలిం గేళిక సల్పు నిన్నుఁ గని
పాటింపంగ రాలేమి నిచ్చలు నిం దెల్లరు
గోల్వవచ్చిరిగదా! జ్ఞాన... 21

శా. చింతారత్నగృహాంతరశమున వాసి స్వాశ్రిత్వావి
ష్ణ్వాదిమంచాంతస్థానాయిని వై జగంబుల సము
ద్వల్లీల రక్షింప నట్లంతం బొందఁగఁ జేయ నీవా
కత్తైవే యాధారశక్త్యాత్మత, సాంతత్యంబున
నున్నదానవుగదా జ్ఞాన... 22

మ. మనసా చంచల మింద్రియప్రతతి దుర్మార్గప్రవృ
త్తంబు నిత్యనిరోబాధత మించు నీపదసపర్యం
జేయుపర్యాయ మెట్లు నయం బంది గ్రహించు
వాఁడ నమరాలోకాభినంద్యప్రభాం, చనవ
త్కాంచనరత్నభూషణయుతా జ్ఞాన... 23

మ. చలువ ల్లల్లడఁ జిల్కగట్టునకు నెంచం గూఁతు
రై మించు నీ వెలమి న్వృత్తుల యుత్తలంబులను
మాయింప న్సమస్తావనీ, తలవందోళ్యజ్ఞ్వాలభోగ
భాగ్యముల నందంజేయు మేల్చూపులం జలువ
ల్లల్లఁగఁజేయు టబ్బురమొకో జ్ఞాన.... 24

శా. కైలాసాచలసీమసంగతలసత్కల్పద్రుమాకల్ప సీ
పాళీపాళివిహారకృన్మధుకరీ వ్యాహారవీణాకళా
లోలీభూతవితంద్రమంద్రరసవల్లోలంబ కేళీవసీ
జాలాక్రీడితకౌతుకాంచితమతీ జ్ఞాన... 25

మ. సరళం బైనమతంబుఁ జెంది నియమాసక్తాత్ములై
సంతతాంతరపూజాపరమాదరంబుఁ గనియుద్యద్భావుకజ్ఞాను లై, స్థిరయోగంబున విన్నెకొల్చు
సుజనుల్ శ్రేయోవిశేషాప్తి హెచ్చ రమా
వాప్త నివాసు లై వెలయరే జ్ఞాన... 26

శా. నీవే సిద్ధివి నీవె బుద్ధి వనుచు న్నిర్వ్యాజభక్తి
క్రియాప్రావీణ్యంబున సంతతంబు నిను సంప్రా
ర్థించు ధీరు ల్నను, ప్రావన్యుత్తమసిద్ధిబుద్ధికలనా
వాప్తి ప్రమావశ్యయోషావశ్యాదికలీలల న్వెల
యరే జ్ఞాన... 27

మ. నినుఁ జిత్తంబున సంస్మరించుచు నరణ్యానీసర
ణ్యంతరంబున నైనం జనువేళ వ్యాఘ్రచయ
ముం బోత్రివ్రజంబుం దర, క్షునికాయంబును
సింహసంతతియు మ్రుచ్చు లోర్వఁగాఁ జేసి దా,
సనితాంతోన్నతిఁ జేయు దీవ కదవే జ్ఞాన... 28

శా. పారావారము నీదశక్య మని చెప్ప న్వచ్చు
ధాత్రీధరో, ద్ధారం బూనవి యెంచవచ్చు నటులన్

ధాత్రీస్థలీరేణువుల్, తారావారము లెక్కపెట్టఁ
దగు లోఁ దర్కింప నీసత్కళా, స్ఫారశ్రీగరి
మల్ గణింపఁ దరమా జ్ఞాన... 29

మ. భవదీయాంఘ్రిసరోరుహద్వయమునం బ్రవ్యక్త
భంగి న్విహా, రవిలాసస్థితినుండి యెల్లెడల సర్వ
ప్రక్రియ ల్మాని యే, కవళం బయ్యె మదీయమ
త్యళిని నింకం బ్రోవుమమ్మా జన, స్తవనీయో
న్నతిఁ గల్గఁజేసి యెపుడున్ జ్ఞాన... 30

శా. నీవే దిక్కని నీదుసన్నిధిని నే నిత్యంబు సేవార్థి
నై, భావం బన్యగతం బొనర్పక వసింపం బెంపు
దీపింప సం, భావింపం దగునమ్మ భవ్యమతి సంప
త్త్యాదుల న్నించి వాం, ఛావిశ్రాంతి నొనర్ప
నెవ్వరిఁక శ్రీజ్ఞాన.... 31

మ. నయమార్గంబున భూప్రజం దనుపఁగా న్యాయ
క్రియాసంగతిం, బ్రియసామంత మహాప్రధాన
హృదయప్రేమాతిరేకంబు నే, య యశోలక్ష్మీ
దనర్పఁ జేయఁదగు నీయర్చల్ ప్రభుశ్రేణికు,చ్ఛ్రి
యసంధానసమేధమానకరుణా జ్ఞాన... 32

మ. వెనకయ్య న్వలచేత డాపలికయి న్వెన్కయ్య
వెన్కయ్య లా, లనలం బుజ్జవ మొప్ప నివ్రుచు
మదాలస్యంబున న్నిల్చు నీ, వెనుకై వ్వామర

సుందరు ల్నిలిచి తీసిం గన్గొనం గంటి ని, చ్చున
నుం దావృశరీతిఁ బ్రోవగదవే జ్ఞాన... 33

శా. నీనామం బొకసారి నెమ్మనమున న్నేకొల్పిన న్రా
జన, న్మానంబు న్నిగమాగమో క్తిపదవీ నానార్థ
నిశ్చాయక, త్వానూనప్రతిభావిశేషమును నిత్యం
బేకదా భక్తదుర్, జ్ఞానోచ్చాటనపాటవస్ఫుటక
థా జ్ఞాన... 34

శా. సాకంబైన భవద్దయారసమున న్సాధింపఁగా
వచ్చు దు,ర్వారారాతినికాయము న్సకలసంపల్లీల
లు న్మున్నుగాఁ, జేరన్ హెచ్చఁగవచ్చు నేరికయిన
న్ శ్రీకాళహస్తీశయో, షారత్నంబ మదాబ
శాంభవినుతా జ్ఞాన.... 35

మ. ప్రసరచ్ఛీతలతావిశేషముల సంపాదించుని న్నే
ఱురా, త్రిసతీశాంశము నాదల న్నిలిపియుం
డెంపేదుతాపంబునన్, విసవు న్మేంతరి నీదు మోవి
రసము న్వేమాఱుఁ గ్రోలంగఁ దా,నసిగా నిల్చె
ను సర్వలోకవినుతా జ్ఞాన... 36

శా. లీనప్రజ్ఞలకుం బ్రకృష్టధిషణాలీలావిశేషాప్తి
య, న్యూనోక్తిప్రథమానశాస్త్రపదవీప్రోజ్జృం
భమాణప్రథా, ధీనశ్లాఘ్యవదావదత్వమును
సంధిల్లుంగదా తావకా, ర్చానిష్ఠాగరిమంబు
గల్గుకతనన్ జ్ఞాన... 37

మ. విరతి స్త్రీపదపద్మపూజనవిధానిష్ణాతుఁడై సంత
తం, బరసాన్యామరసేన నాదరములో నల్పం
బుగా నైనఁ జూన్న రహిం జూడక యేకభక్తి
నిను లోన న్నిల్పువాఁ డీచరా, చరసంపూర్ణ జ
గత్తతి న్నిగులు నోజ్ఞాన... 38

శా. పంచాస్త్రుండు త్వదీయసన్నిధిని నీభర్తం బ్రయ
త్నంబుతోఁ, బంచాస్త్రిం బెదరింపఁబోయి త్రుటి
లో భస్మంబు దానయ్యె న, న్నుంచే యింతలు
పుట్టె నంచు దయఁ దద్యోగంబునం గన్గొనం,
జంచద్దర్పకకోటి నించితి వవుఁ జ్ఞాన... 39

శా. పారావారసుతాదిలేఖసుదతీ పారంపరీగీతికా,
పారానంద పురంధ్రివర్గనియత ప్రాంచద్వివా
హాంగణో, దారామోదయుతాత్మబాంధవసతీత
త్యాశ్రితస్వాంతిక, స్ఫారాచారకృతిప్రమోద
భరితా జ్ఞాన... 40

శా. ఆసా మిక్కిలి గల్గి యున్నది మహాహంకార
మా మెందువి, శ్వాసం బెందును లేదు పూర్ణ
ము నృశంసత్వంబు సత్యార్థవి, న్యాసం బన్నది
వాసె విట్టిజడుని న్నఁ బ్రోవఁగాఁ ద్వత్కృపా,
శ్వాసం బొక్కటిదక్క వేఱుగలదే జ్ఞాన... 41

శా. విశ్వాతీతపరాక్రమక్రమ సమస్తావిర్భావితనిత్య

ప్రభా, వైశ్వర్యాహమికావిశృంఖలవిహారాత్యం
తభీతద్యుమ, ద్విశ్వాస్యేతరచండఖండనదిశా
విశ్రాంతజన్యప్రభా, శశ్వద్విశ్వశ్రుతశక్తి వీవక
దవే జ్ఞాన... 42

మ. ఫల మొక్కింతయు నీని వేల్పుల భజింపన్ దాన
నేమా నటం, చెలమి న్నిన్నె సమగ్రభక్తిపథ
సాహిత్యంబుతోఁ గొల్వని, చ్చలు నన్నుం గన
కున్న నెవ్వరికి శశ్వల్లీలఁ బోషింప ని, శ్చలకా
రుణ్యకటాక్షవైభవయుతా జ్ఞాన... 43

శా. శోణాంభోరుహజైత్ర పాదయుగళీశోభాకృదు
ద్యన్మణి, శ్రేణీహంసకమంజుగుంజితసమాకృష్టావ
దాతచ్ఛద, కల్యాణాకర్ణనమోదమాన హృదయా
గచ్ఛద్యుపతిక్వన్నర, స్త్రైణాలోకనహృద్యసుం
దరగతీ జ్ఞాన... 44

మ. నునుమైచాయలు దాసనంపునన చెన్నుం బూని
మిన్నందఁ గ్రొన్ననయమ్ముం గొని తుంటవింట
నెలమిన్నుం టొప్పఁగాఁ జేసియుం, పునముల్లోకము
గెల్చు వశ్యముఖవై పొల్పొందు నిన్ గొ
ల్చెదన్, జననీ సర్వజగత్ప్రమోదజననీ జ్ఞాన...

మ. కపురంపు న్విడె మాననంబున సమగ్రస్థాలము
క్తాసరా, నుపమాలంకృతి చన్నవం గటితటి న్హాం

బట్టుఁ బుట్టంబు సన్నపు మైపూఁత భుజంబుల
న్వేలయు నున్న న్నిన్నుఁ గన్గొన్న నచ్చపుఁ
బ్రేమఁ గిరీటుండు వీడఁ డహహా జ్ఞాన... 46

శా. జేజేరాయనితాలచెల్వమున మైచెల్వొందు బల్వే
లుపుల్, రాజాస్యల్ లలువంకలం గొలువులోనం
గొల్వ బృందారకుల్, ర్వీజోద్భూతపరిస్రుతాలస
గతి న్వీణాకల న్మించి వాచాజాలాతిగవైఖరి
న్మైఅసితా జ్ఞాన... 47

మ. ఘనవృష్టిన్ భువి సస్యజాతము సమగ్రప్రక్రియ
న్మొల్కలెత్తి నవోదగ్రఫలం బొసంగుగతిఁ
దద్దివ్యానుకంపాకటా, క్షునికాయంబున సర్వ
సంపద యుదర్కప్రాప్తిఁ గల్గించు దుర్జనదౌరా
త్మ్యనిరాసకారిమహిమా జ్ఞాన... 48

మ. జయశబ్దం బొనరించుచు న్దివిజులోజ న్మంగల
న్నివ్వదివ్యయమివ్రాతము సామగీతులనయంబు
న్వీనుల న్నింపహృద్దయక్రీఁగన్నులనంకురింపను
రల్ దైన్యంబు వోఁ ద్రోసి నిశ్చయసౌభా
గ్యము నింతు వీవకదవే జ్ఞాన... 49

మ. పలుమాఱు న్నిను భక్తియుక్తి భజియింపంగోరి
వేళాప్తిసీ, కొలువుం గూటముఁ జేరి తావకదృ
గంహూరత్కృపాపూరసం, కలితోదారతరార్థ

కావ్యరచనాకల్యాత్ములౌ వారిలోఁ, జలనం బేద
నను్నుఘటింపఁ గదవే జ్ఞాన... 50

మ. ముదమొప్ప న్మది నిన్నుఁజేర్చి భయసమ్మోహంబు
లాక్కుమ్మడిం, బొదలం దావక సాదుకార్చన
కథాపూతాత్ములై నిత్యని,ర్మదవృత్తి న్భజియించు
వారు చెలువారం గాంతు రిష్టార్థముల్, చదువు
ల్పెక్కులు చిక్క నేమిఫలమో జ్ఞాన... 51

మ. సతతంబు న్దురితావహంబయిన సంసారంబునం
బుత్రమి,త్రతరుణ్యాదివిచారయోగమున నైరం
తర్యదుఃఖక్రియా, యుతుఁడై చేఁప్పడుకన్న
నిన్ను మదిలో నొందించి నందింపఁగా, జతనం
బైనను జాలు నంచుఁ దలఁతుఁగా జ్ఞాన.... 52

మ. క్రతువు ల్నూ ఱొనరించి యింద్రుఁడయి స్వారా
జ్యంబు పాలించి సం, భృతమందారతరుప్రసూన
శుభికాభిష్టుత్యకోటీరకో, టితచే మించి సుధర్మ
నున్నతేఁడు బల్గీవిం ద్వదీయాద్భుత, క్రతుశీలుం
బురుషింపలేఁడు గదవే జ్ఞాన... 53

మ. కమలాభారతు లిర్వురు న్సరటులం గైఁబూన
వేల్పుం గొమల్,క్రమమొప్పం గొలువంది కట్టె
దుటఁ జొక్కం బైనగీతప్రసం,గము సల్పం గొ
లువున్న నిన్నుఁగని శక్రాదు ల్భజింతు ర్గదా,
కమలారాతికళాభియాతివదనా జ్ఞాన... 54

మ. చదలాక్ష్మమ్మడి మ్రింగఁగా మనమునం జర్చిం
చుచు న్మించు దుర్మద నక్తంచరయోధవీరప్రభ
నత్రా నారదుం డాట పాటదలిర్పం గనుఁగోఁగ
దైత్యహతిగాటంబైన తేజంబునం గదనప్రక్రియ
మింతు రెవ్వ రహహా జ్ఞాన... 55

మ. వికలంబై చకితాత్ముమై యసురరాడ్వీరాళిప్రాసా
సిశక్తికతారాదిక సాధనవ్రజము భీతి న్పాఱఁ
గా వైచి నేరక నీచేరువ వచ్చినా మనుజు
దూరం బంధఁగాఁ దోలి తా, సకలామర్త్యనికా
య గేయచరితా జ్ఞాన... 56

శా. పాలి న్నీకు సభక్తికంబుగను సాష్టాంగంబు
లర్పించి యా, శాలీవిశ్రుత తావకీనచరితాక్రాంత
శ్రుతి న్మించి య, న్యాలాపంబుల మాని తావక
సమాఖ్యాపారముం జేయుచో, జాలం జేటికి
నన్నుఁ బ్రోచుటకు నై జ్ఞాన... 57

శా. నింద ల్సేయుదు రెందఱో ధరణిలో నీరోధదో
షోక్తి న్నా, నందం బందుదు రెందఱో సుగుణసం
తానంబు ల్లెక్కించి యీ, చందంబు ల్మదిఁ దెల్ప
నీదయ మదాసక్తి న్విజృంభింపఁ ద్వ, చ్ఛందం బెట్టి
దో తెల్పవమ్మ వడిగా జ్ఞాన... 58

శా. ధీరశ్రేణికి మెచ్చు సేయుం కవితాస్థేమంబు నేమం

బుతో, రారాజద్గుణరాజరాజసభల న్రంజిల్ల వా
గ్వైదుషీ, పారావారులు నీకటాక్షమహిమావా
ప్తింగదా ధారుణిన్, స్ఫారఖ్యాతివహింతు రెంత
యును శ్రీజ్ఞాన... 59

మ. జగతి న్మేదిని నెన్న మానుషము దుష్ప్రాపంబు
పై నందులోన గణింపందగు నాల్గువర్ణముల
లోనం బుట్టు టబ్రంబు పెంపగుబ్రాహ్మణ్యము
దానిలో నచట పర్యాయంబునన్ జ్ఞానయోగగు
రుత్వంబు భవత్కటాక్షముననో జ్ఞాన... 60

మ. సమదానేకమతంగజావళియు నానానేయవా
రంబు నుత్తమరథ్యాళి రథంబులు న్సమరవిద్యా
పాండితీమండితా, సమయోధావళి రత్నకాంచ
నసమంచత్పుత్రదారాదియో, గను నీపూజల
భించునోజ నిజమో జ్ఞాన... 61

మ. భరమా నీకు మదర్థసంఘటనశుంభద్భావసంభూ
తసత్కరుణాపూరతరంగసంగసతతో దంచత్క
టాక్షాంచల, స్ఫురణాపాదన మేల జాల మింక
హెచ్చుం బల్కు లేలా భవ, త్స్మరణం గల్గని
దేమిగల్గుభువిలో జ్ఞాన... 62

మ. తెలియన్రాదిల నీమహామహిమ బుద్ధింజాడ
బ్రహ్మాదిది, వ్యలకైన న్నిజమంచు నాగమపద
వ్యక్తు ల్వంచింపంగ వీనులలో సోకియుం

గొంతవర్ణనము నేనుం జేయుదంచుం దద్యాకల
నాయత్తుండ నైతి నీభరమె సూ జ్ఞాన... 63
మ. సమయం బిద్దియటంచు నే నెఱిఁగి నీసాన్నిధ్య
ముం జెంది నేమముతో సేవయొనర్పఁజాలఁ
గవితామార్గంబునం బ్రౌఢిమం, గ్రమమొప్పం గని
నాఁడఁగాను జడుఁ డింక నీవెఁడటంచు న్ననున్,
సమతం గన్గొని వేగ ప్రోవఁ గదవే జ్ఞాన... 64
మ. నలుమోముల్గలవేల్పుఁ గన్నదొర యెన్నన్నీకుఁ
దోఁబుట్టుక, ల్వేలరాతుపక్కతలంగలాఁ డోడయఁ
డేలంజాలు నీవిజ్జగ, మ్ములనానిమ్ముల నిన్నుఁగొ
ల్వఁ దలఁపుంబూనం దగు న్లోక ము, త్కలికా
మాత్ర నుతింతు నన్నుఁ గనవే జ్ఞాన... 65
శా. పొంగట్టు న్వేలుదాల్పుమేన నటరైె పొల్పొం
దునిజ్జూచియా, బంగార్పట్టపు వేల్పు రాణి యిటు
లై పల్వన్నె నవ్వెన్నువా, త్తం గానంగదె యం
చు ముచ్చట నెడందం జెంద మేల్తీవిసా,గంగా
జాణతనంబు నూనితిగదా జ్ఞాన... 66
మ. వెలయు న్నీకరుణావిశేషము సదావిఖ్యాతమై
భ_క్తకో, టులయం దంచుఁదలంచి యెందుఁ బొ
రపాటు న్లేక నిన్నుబ్జాసే, య లలిం జాలను నీవె
ప్రోవఁదగవా నగ్రస్ఫురద్ధాడిమీ, కళికాగుచ్ఛ
సద్వృత్తకాంతికలితా జ్ఞాన... 67

శా. ఈవేలోకముల న్సృజింప నెలమి న్బోషింప డిండింప ని, త్యావిర్భూతమహాప్రభావయుతవై యాత్మేశుని న్సాఖ్యలీ, లావిష్టాత్ముని జేయుదం చు నిగమవ్యక్తోక్తి నేవింటి న, న్గాచం జాలవా కో నమస్మునివరా జ్ఞాన... 68

శా. బంధూకప్రతిమాళికస్థల కనద్భాస్వత్ప్లాకరేఖా జగ ద్బంధూదుప్రభుకర్ణపూరయుగళీ భాస్వచ్ఛ్రుతీ సత్కృపా, బంధూరస్థితి నన్నుఁ జూచుచుఁ గళాపాండిత్యముం బాణిక, ర్కంధూరీతిగ నేర్ప రింపఁ గదవే జ్ఞాన... 69

మ. తెవి వాక్చింతయు లేనివాఁడని నసుం దీక్షై చెడంజేయకు, జ్వాలమైనట్టి భవత్కటాక్ష మిఁక నాపైఁ బర్వ సర్వంసహా, వలయస్థాఖిలసత్కవీం ద్రతతిలో వర్ధిష్ణునిం జేయు ము, త్కళికావత్క మలానుతాకృతియుతా జ్ఞాన... 70

మ. చరణాబ్జాపరభక్తరక్షణపరాసక్తి న్నినుం గొ ల్వఁగా, నరుదా సంపద లబ్రమా ముదము ల త్యాశ్చర్యమా పుత్రపా, త్రరమావత్త్వము చిత్రమా పరజనారబ్ధాంతరాయప్రతీ, కరణం బంబుజగర్భసన్నుతపదా జ్ఞాన... 71

మ. ధరణి న్నిశ్చలమైన నీకరుణ నిర్దంభోదితం బైన య, ప్పరమాహ్లాదవినోది గాంచు నియతప్రఖ్యా

తి నీతిక్రమ, స్థిరతం బ్రాజ్ఞ్యసమస్తసంపదలవృద్ధిం
బుద్ధియోగోల్లస, త్సరసానందకవిత్వసంపదయు
శ్రీజ్ఞాన... 72

శా. శ్రీచక్రార్చన సేయుచు న్సతతసస్ఫీమస్థిరత్వోద
య, ప్రాచుర్యప్రథమానభక్తినియతప్రజ్ఞావిశే
షం బటుల్, వాచామాధురి నీదునామపఠన
వ్యాకోచకావ్యక్రియా, సాచివ్యంబును గాం
చు మందుఁ డయినన్ జ్ఞాన... 73

మ. కలికాలం బిది దీనియం దొకఁ డనేకప్రక్రియా
యుక్తిని, శ్చలభక్తి న్నినుఁ గొల్వలేఁడు జనుఁ
డాశాయోగమా మెందుత్రో, వ లనేకంబులు
విఘ్నయోగములకుం బాటిల్లు నీభక్తిలోఁ, గలు
గంజేయఁగ నీవదిక్కు గదవే జ్ఞాన... 74

మ. అలసత్వం బధికంబు గ్రంథములు పర్యాయంబునం
జూడఁగాఁ, గలనా లెక్కకురాని వెట్లయినఁ జ
క్కం జేసి చూడంగ నం, దలితాత్పర్యము దుర్ల
భం బనుచుఁ గానంజాలకున్నాఁడఁ ద్వత్కాలి
తానుగ్రహ మొక్కఁడుండఁ గొఱఁతా జ్ఞాన...

మ. గలు శ్రేయఃప్రదీయసత్కరుణకై భావించిప
సేవించెదం, దగ నిన్నిట్టిది చూచి వీఁడు మద
సుధ్యానైకతాత్పర్యని, న్నగలాఁడంచు మమ్మిం ద

లంచి కరుణాసాంతత్యసంబంధస, జ్జగతిం బ్రోవఁ
గ రావిదేమి యకటా జ్ఞాన... 76

మ. కలి నంతంతకు ధర్మకర్మపథసంస్కారంబు మా
సె న్మహా, బలవంతంబయి కానిపించె నహావా
మాన్యావమానక్రియా, కలనల్ నీకరుణాకటా
క్షమున విక్కాలంబు దోలందగుం, జలనం బిం
తయుఁ జెందకుండ జననీ జ్ఞాన... 77

మ. ప్రియము ల్వెల్కిన నప్రియంబులని సంప్రీతి
న్వగ జెందకే, మయినం జూచుచు నీయనుగ్ర
హముగా నాంతర్యమం దెంచుచు, న్భయ మొ
క్కింతయులేక నిన్ను మదిలో భావింపఁగా బుద్ధిని
శ్చయ మి మ్మోజననీహితార్థజననీ జ్ఞాన... 78

మ. సరసాలాపవిలాస హాసరచనాచాతుర్యసుస్థైర్య
భా, స్వరదివ్యస్వరరీతిసంతతతతవ్యాసంగదివ్యాం
గనా, పరిపాటీగణనావినోదవిలసద్భవ్యాదరో
ద్యత్కిన్నరా, చరణాంభోజనతామరప్రజహితా
జ్ఞాన... 79

మ. స్ఫుటతారానికరస్ఫురచ్ఛుచిమణీ శోభాంక
హారావళీ, ఘటితోత్తుంగకుచద్వయాపరిలస
త్కంజాతగాగారుణో,ద్భటకూర్పాసవిభాసమా
నకురువిందశ్రేణి కాప్రోల్లస, త్కటకాలంకృతపాద
పద్మయుగళీ జ్ఞాన... 80

మ. అగరాజాత్మజతావకీనకరుణాయత్తంబు ముల్లోక
మెం, చఁగ నీదైనమహావిభూతివశమే సర్వామ
రశ్రేణికై, నగణింపన్ భవదీయసద్విభవ మీ
నాకెట్లు వర్ణింప నా, జగతీనిర్భరగర్భగోళకలి
తా జ్ఞాన... 81

శా. జల్పాకామరకామినీకృతకథాసారస్యలీలాకళా
నల్పోదంచితమందహాసలలితస్వాస్యానలోకా
హిపా, కల్పాత్తేష్టసహాసికాఘటనకృత్కాదంబ
వాటీకనత్కల్పోద్యానవిహారకేళిరసికా జ్ఞాన...

శా. సర్పాధీశ్వరతల్పసోదరి జగజ్జాలాభినందోక్తిమ
ద్దీర్పత్యాదినుతాత్మచాతురి త్రిలోకీసుప్రసిద్ధాం
గనా, దర్పాపాకరణాత్మసుందరి నినున్ ధ్యా
నింతు నే నెప్పుడుం, గర్పూరాగురుకుంకుమాం
కితకుచా జ్ఞాన... 83

శా. భద్రాపాదనముఖ్యమై తనరు నీభక్తి న్నమస్తా
ర్థసం, పద్రాజిప్రద మంచు నెంచి జగతీపాలుర్
దదాయత్తులై, సద్రూఢిన్ భజియింతు రేనటు
లు గాంచం జాల సేవాస్థితిం, గద్రూజాతకలాప
కంజనయనా జ్ఞాన... 84

మ. విడువ న్నీపదసన్నతిక్రమగతి న్వేదార్థసూక్తి
స్థితిం, గడవ న్లోకమున న్వదాన్యతతి నెక్కాలం
బు నేమైననుం, దడవ న్నతత్యముగాఁగఁ బల్కెదఁ

ప్రశస్తం బైననీసత్కృపం, గడువంత ల్దూలఁగింప
వమ్మ జననీ జ్ఞాన... 85

శా. చింతారత్ననివాసవాసరసికా శ్రీపుర్యుదారాసి
కాశాంతాత్మాంతరసీమసాధువసతీ శ్యామాభిరా
మద్యుతీ,సంతాపాపహృతిప్రవీణచరణా శత్రుచ్ఛి
దాకృద్రణా,స్వాంతాంతర్విలగజ్జగత్పటలి కాజ్ఞాన.

మ. చెడుమార్గం బని యించుకైన మదిలోఁ జింతిం
పకే నెప్పుడుఁ, విడనాడందగు చెయ్వులన్ని
యును నువ్విళ్లూరుచుం జేసితిం, బోడగానం బదు
పారతి న్మదిని దప్పు ల్గూడ కొక్కమ్మడిఁ, గడ
కంటం గని ప్రోవుమమ్మ దయతో జ్ఞాన... 87

మ. స్ఫుటమై నీకరుణారసం బెవనిపై సోఁకు న్వెసఁ
ధాత్రివాఁ, డటవీవీథుల శత్రుమధ్యమున నుదన్వ
ద్వారిపూరాంతరో, త్కటవీథీనిచయంబునం బడి
న వేగం బ్రోతువౌ నీవె ధూ, ర్జటివామాంగనివా
సభాసురతనూ జ్ఞాన... 88

మ. నవకావ్యంబు రచించి ప్రాజ్ఞులును నానావృత్త్యా
లంకారరీ, తివిశేషంబుల మెచ్చువచ్చునటు లుద్దీ
పింపఁగా నర్థసం, భవసారస్యముఁ దెల్పలే రివు
డు నామాటెంత యొక్కింతనా, కవితం గైకొను
మమ్మ యెట్టులయినన్ జ్ఞాన... 89

మ. తపముం జేయుచు నీమనంబునకు సాంతత్యంబు

గా సంతసం, బెపుడుం జేయఁగఁజాల నీమనుజ
పం బెంతే నొనర్పందగం, గృపఁ బుట్టించు మ్మృ
దూక్తి నేనెట్టుఁగ నొక్కింతైన నీపిప్పు డొక్క
పరిం జూడు మహేతుకోదితదయా జ్ఞాన...

మ. అమరీలోకము వేళవేళలఁ ద్వదాయత్తస్థితిన్నే
వసల్ప మహానందముతోడఁ గొల్వయిన నీపా
దంబు లర్చించున, ట్టి మహాభాగ్యము నారదా
దులకుఁ బాటింపం దగుంగాక నిక్కముగా ని
న్గొలువంగఁజాల రితరుల్ జ్ఞాన... 91

మ. వశమా మాదృశులైనవారలకు నిన్ వాక్రు
చ్చి వర్ణింప నీ, యశముం బేర్కొని సంస్తుతింప
మతి నీయత్నీణకారుణ్యాలే, శశతాంశం బయి
నన్లభింపక జగత్సంభావ్యసృష్టిక్రియా, శశతానం
దశతాభినంద్యచరణా జ్ఞాన... 92

మ. జయ మాతంగి! మణీవిపంచివిలసత్పస్తస్వరీసజ్ఞ
రీ, నయసంద్రావితమేరుశైలగత నానారత్నవాః
పూరసం, చయనానారుచిమద్ధునీశతసహస్రప్రా
స్తనవ్యక్రియా, జయ నిర్ఘాతసమస్తదైవతభయా
జ్ఞాన... 93

మ. సవినోదోద్యతసంయుతాయుతకరా సక్తిస్ఫు
రద్వీక్షణా, దివిశేషాభిమతప్రకార మృదుగీతి
స్ఫూర్తిరేఖాజవా, ధ్యవిహారాభినయప్రపంచని

యతవ్యాపారరంభాదిలా, స్యవిలాసోన్నతిదర్శ
నాద్రుతిమతీ జ్ఞాన... 94

మ. దయ యొక్కించుక నాపయి న్నిలిపి నీదాసుండ
నౌనన్ను ని, ర్భయునిం జేసి సమస్తకార్యముల
నభ్రం బైనసాఫల్య మూ,న్చి యనన్యాదృశ మైన
తెల్వి దయతో నీఁజాలు దీవే కదా, జయసమ్మో
దితదేవతాపటలికా జ్ఞాన... 95

శా. పంచాస్యంబు హాయంబుగా సముదసంప్రాప్తాసు
రవ్రాతముఁ, గొంచెం బైనను జిక్కనీక దును
ముం గోదండపాండిత్యలీ,లాంచత్పాణివిలాసవై
తనరు నీయబ్రంపుశక్తి న్నమి, త్సంచారాంచిత
శక్తిసేన లెఱుఁగుఁ జ్ఞాన... 96

మ. కమలాదేశకృదాయతాక్షియుగళీ కల్యాణభూ
భృద్రుచి, క్రమనిర్ఘోటనపాటవోరసిజయోగ శ్రీ
సమేతావదా,తమణీహారవిరాజమానగళ మిథ్యా
మధ్యమా పూర్ణిమా, కమనీయేందువిభాసమా
నవదనా జ్ఞాన... 97

మ. కలరా వేల్పులు నీకు సాటి యనఁగాఁ గన్గొం
గ లే రేల ప, ల్కులు నీవే ననుఁ బ్రోవఁగావలె
దొసంగు ల్బాలుఁగాఁ దోలి నా, వలన స్నేరము
లున్న నీమదిని జేర్పంబోక రక్షింపుమీ, జలజా
తప్రభవాంగనాదివినుతా జ్ఞాన... 98

శా. నానాపుష్పఫలావళీసతతదానప్రోల్లసద్భవ్యసం,
తానానోకహమధ్యవీథ్యుదిత విస్తారస్ఫురచ్ఛా
ఖికా,ధీనానేకమధువ్రతీపరభృతీదివ్యశ్రవస్సౌఖ్య
ద,స్వానోద్యానవిహారకేళిరసికా జ్ఞాన... 99

శా. సందేహం బొకయింతయేని మదిలో సంధింప
కెవ్వేళ నీ,వందాగువ్రజరక్షణక్షమదృశా వ్రాతం
బపేక్షించి య,స్పందప్రక్రియ నున్నవాఁడ ననుఁ
బక్ష భారంబు నీదే కదా,ఛందోవీథి విహారలాలస
మతీ జ్ఞాన... 100

మ. లలితాష్టాదశపీఠికాకలితలీలారూపవై జపత్కృ,
త్ఫలదానాప్రతిమప్రభావవిలసత్కారుణ్యపూరం
బు దో, ల్కలలిం దాదృశహేలలం దగు
నినుం గాంతుంగదా యిందని, ష్కలుషంబై
తగుభక్తియుక్తి జననీ జ్ఞాన... 101

శా. శ్రేయస్సంతతధామ దామరకుల శ్రీవేంకటేం
ద్రాజ్ఞఁ బ్రజ్ఞాయత్తోచితి సర్వశాస్త్రి యిటు లో
య్యంజేసె జ్ఞానాంబికా, గ్రీయానుగ్రహలీలఁ బ
ద్యశత మీరీతిం బఠింపక జనుల్, ధీయుక్తస్థితి
నన్ని విద్యలఁ బ్రశస్తిం జెంది పెంపెక్కరే.

జ్ఞానప్రసూనాంబికశతకము సమాప్తము.

పీఠిక.

ముకుందశతకము వ్రాసినకవి దూపాటి తిరుమలాచార్యులు. ఇతఁడు లోహితసగోత్రుఁడు. దూపాటికొండమాచార్యులు రంగనాయకమ్మలకు జ్యేష్ఠకుమారుఁడు. తిరుమల సింగరాచార్యగురువర్యుని శిష్యుఁడు. ఈకవి సంస్కృతాంధ్రములందుఁ దనజనకునివద్ద విద్యార్థిగ నిరర్గళపాండిత్యము నార్జించి కవితారచనమున మిగులఁ బ్రతిభఁ గాంచెను. ఈకవి రావిపాటి రామశతకమను పేరుతో రామాయణకథ నంతయు సీసపద్యములు 108 లో నిమిడించి వేఱొకశతకము వ్రాసియున్నాఁడు. ముకుందశతకమునందలికవిత చిత్రముగుగమనికలతో మనోహరముగా నున్నది. ప్రతిపద్య మొకవిశేషముతోఁగూడి శ్రావ్యమగు నడకతో వీనులకు విందుఁగొలుపుచున్నది. కవితలో లాక్షణికవిరుద్ధములగు లోపములు గానరావు.

ఈకవి నివాసస్థానము బాపట్లకు పదిమైళ్లదూరమున సముద్రతీరమునందున్న ఓడరేవు. చిరకాలమీకవి యటనుండి వయస్సుదీరినపిదపఁ దన యెనుబదవయేడు పరమపదవి చేరెను. ఈకవి సోదరుఁడగు శేషాచార్యకవి ప్రౌఢకవి. ఈయన రంగధాము, నకరి

కంటి నృసింహాదిశతకములు, శకుంతల ధనంజయవి లాసాదిగేయప్రబంధములు వ్రాసినాఁడు. యూపి తామహులగు శేషాచార్యుల కీతిరుమలాచార్యకవి యగ్రజాతుఁ డగుటచేత నే మీకవిజీవితము నీవిధ ముగాఁ దెలుపఁగలిగితిమి. కవిమనుమ లిపుడు ఓడ రేవులో నివసించియున్నారు. ఇంక నట నేమేని పుస్త కము లుండెనేమో విచారింపవలసియున్నది.

ఈకవి గతించి యిప్పటికి ముప్పదిసంవత్సరములు దాఁటినవి. తిరుమలాచార్యుఁడు స్ఫురద్రూపి యని యు ఆజానుబాహుఁడనియు సంగీతసాహిత్యవిద్యా కుశలుఁడని మాపెద్దవాండ్రు చెప్పుచున్నారు. శతక వాఙ్మయములో నెన్నఁదగిన వానిలో నీముకుంద శతక మొకటిగ నున్నది.

నందిగామ. } ఇట్లు భాషాసేవకులు,
5-2-25 } శేషాద్రిరమణకవులు, శతావధానులు.

శ్రీ ర స్తు.

దూపాటి తిరుమలాచార్యప్రణీత

ము కుం ద శ త క ము.

అంత్యనియమపద్యములు.

క. శ్రీకర లక్ష్మీచిత్తవ
శీకర సద్గుణజితాబ్ధిశీకర కారు
ణ్యాకర తేజోవిజితవి
భాకర దాక్షిణ్యయుక్తభావముకుందా. 1

క. బందీకృతసురబృందా
మందస్మితవిజితకుంద మహితానందా
సుందరతనుజితకందా
నందితముచికుంద నతసనంద ముకుందా. 2

క. దనుజసముదాయశిక్షా
సనకాదిమునీంద్రపక్ష సజ్జనరక్షా
వనజభవాండాధ్యక్షా
వనరుహపత్రాక్ష విపులవక్ష ముకుందా. 3

క. మానవపావనరామా
మానేషుశతాభిరామ సుగుణస్తోమా

మానిజనహృదయధామా
దానవజనభీమ కుసుమదామ ముకుందా. 4

క. పవనజనుతపరితోషా
కవిసముదయపోష రత్నఖచితవిభూషా
భువనమనోహరవేషా
భవజలనిధిశోష మధురభాష ముకుందా. 5

క. శతపత్త్రపత్త్రనేత్రా
శతధృతిసన్నుతచరిత్ర శశినిభవక్త్రా
శతకోటిమదనగాత్రా
శతకోటిధరారినివహజైత్ర ముకుందా. 6

క. సురుచిరకౌస్తుభహారా
శరనిధిగంభీర కామ సదృశాకారా
మురరిపువిపినకుఠారా
సురమునిమానససరోజసూర ముకుందా.

క. పరమమునిహృదయశరణా
పరిపాలితదేవవరుణ భవభయహరణా
సురుచిరరత్నాభరణా
శరణాగతభరణ కమలచరణ ముకుందా.

క. బృందారకరిపుకదనా
వందారుబుధాళిహృదయవనరుహసదనా
కుందముకుళాభరదనా
మందస్మితవదన మదనమదన ముకుందా. 9

క. సవినయవినతతనూజా
సువదనజితరాజ ధరణిసురసురభూజా
కవినుతపాదసరోజా
రవిశతశతతేజ దైవరాజ ముకుందా. 10

క. పశుపతివిదితవిలాసా
విశదాబ్జవికాస హాసవిద్యుద్వాసా
దశరథరాజోల్లాసా
దశవదననిరాస ముదితదాస ముకుందా. 11

క. కమనీయాంబుధరాంగా
కమలాహృత్కమలభృంగ ఖగపతురంగా
విమలాంతరంగ దానవ
సముదాయవిభంగ మౌనిసంగ ముకుందా. 12

క. గగనమణిసుప్రతాపా
నిగమాంతోల్లసితరూప నిత్యశ్రీపా
అగణిత సుగుణకలాపా
జగదవనధృతోగ్రరూపచాప ముకుందా.

క. అనుదినరక్షితదీనా
సనకాదిమహామునీంద్రసంఘాధీనా
కనకోజ్జ్వలపరిధానా
దనుజారణ్యానలాభిధాన ముకుందా. 14

క. ద్యుమణికరోల్లసితాంబుజ
రమణీయముఖప్రభావరాజితచంద్రా

కమలజభవముఖవర్ణిత
శమదమశాంతాదిసుగుణసాంద్ర ముకుందా. 15

ఏకసమాసపద్యములు.

క. కులిశసరోరుహకేతన
కలశరథాంగాబ్జమకరకల్పమహీభూ
హలయవజలచరరేఖా
విలసన్మృదుపాదవినతవేద ముకుందా. 16

క. ద్రుహిణాండాంతస్థితజల
దహనపయోనిధిసమీరతారాపథభూ
గహనాద్రికమలబాంధవ
తుహినకరోల్లసితలోకతుంద ముకుందా. 17

క. పారదశారదనీరద
నారదమౌక్తికసుపర్వనగహయగజక
ర్పూరేందుకుందసుమశివ
క్షీరహిమసమానకీర్తిబృంద ముకుందా. 18

క. సురగరుడోరగవిద్యా
ధరరక్షోయక్షసిద్ధతపనోడుపకి
న్నరగంధర్వానిలకిం
పురుషస్తుతిపాత్రసుగుణ(?)బృంద ముకుందా. 19

క. కమలాననహైమవతీ
రమణాశుగకిన్నరాధిరాజపయోరా

డమరేంద్రకర్బురానిల
శమనాదిసుపర్వవినుతచరిత ముకుందా. 20

క. హీరాబ్జరాగమౌక్తిక
చారుమణిప్రకరతప్తజాంబూనదకే
యూరమకుటాంగుళీయక
హారాదివిభూషభూషితాంగ ముకుందా. 21

శ్లోకరూపపద్యములు.

క. రామం రావణదనుజవి
రామం జనకాత్మజాభిరామం సుజనా
రామం వంచితభార్గవ
రామం త్వాం హృది సదాస్మరామి ముకుందా.

క. శాంతం సన్మునిహృదయని
శాంతం పద్మజభవాదిసంస్తుతిభరితా
శాంతం స్థాపితసుజనా
శాంతం త్వాం హృది సదాభజామి ముకుందా.

క. కాండావాస పిచండా
కాండోద్భవ కాండరూప ఖగసంతతిరా
ట్కాండమహావహ సునిశిత
కాండ విదారితనిశాటకాండ ముకుందా. 24

క. గోమద్గోరుహగోయుగ
గోమర్దితదనుజజాల గోకులపాలా

గోమధ్గోనిలయార్చిత
గోమజ్జారాధితాంఘ్రిగోజ ముకుందా. 25

క. శ్రుతివిదితగతిని వైష్ణవ
మతముద్ధరణంబొనర్చి మహినొప్పిన శ్రీ
యతిపతిని మతిని సతతము
స్తుతు లతులితముగ నొనర్తు సుగుణముకుందా.

క. వరతిరుమలవంశాంబుధి
పరిపూర్ణసుధాకరుండు పరమాదార్యా
కరుఁడగు సింగరసద్గురు
నిరతము సేవింతు మదిని నిల్పి ముకుందా. 27

క. అందంబై కవిహృదయా
నందంబై యొప్పునందనందనగుణస
త్కందశతమనెడు వికసిత
కుందకుసుమసరములిత్తు గొనుము ముకుందా.

దశావతారవర్ణనము.

క. శకులాకారము గైకొని
సకలామరులెన్న వేదసముదాయము సో
మకునిబరిమార్చి బ్రహ్మకుఁ
బ్రకటముగా నొసఁగలేదె పరమముకుందా. 29

క. అమరాసురు లన్యోన్యము
క్రమమున క్షీరాబ్ధితరువ గమకించుతఱిన్

గమఠాకృతి మందరగిరి
సమధికత వహింపలేదె సదయముకుందా. 30

క. ధరణీమండలమెల్లను
సుర లద్భుతమందఁ జాఁపచుట్టినగతి దాఁ
బరగించిన హేమాక్షుని
హరియింపఁగలేదె దంష్ట్రివగుచు ముకుందా. 31

క. డింభకవిద్వేషినిగని
స్తంభమున నృసింహాలీలఁ దాల్చి తునుమ వే
అంభోరుహాసంభవభవ
జంభాంతకముఖులు వినుతిసలుప ముకుందా. 32

క. బలిదైత్యుని మూఁడడుగులు
బలిమిని భూదానమడిగి ప్రాబల్యమునన్
జలజభవాండము రెండడు
గులు గొలువవె వటుఁడవై వికుంఠ ముకుందా.

క. పరశువు గైకొని నృపులను
దురమున ముయ్యేడుసార్లు దునుమాడి యశం
బరుదుగ జగములునిండఁగఁ
బరపవె భార్గవుఁడవగుచుఁ బరమముకుందా. 34

క. దశరథునకుఁ బుత్త్రుఁడవై
దశవదనముఖోగ్రదైత్యతతి నణఁచినసీ
యశమును గొనియాడఁగ నల
దశశతవదనునకునైనఁ దరమె ముకుందా. 35

క. ముసలహలంబును గైకొని
వసుధం గలదుష్టదైత్యవర్గము నెల్లన్
గసిమసఁగఁజేసి త్రుంచవె
రసికులు కీర్తింపఁగ బలరామ ముకుందా. 36

క. కాంచి చతుర్ముఖషణ్ముఖ
పంచముఖసహస్రముఖులు భక్తి మెయిం గీ
ర్తించఁగ మెలఁగెదునినుసే
వించెద గోపాలకృష్ణవేష ముకుందా. 37

క. శుద్ధాత్ములఁ ద్రిపురాసుర
శుద్ధాంతాంగనలవ్రతము చూఱలుగొనవే
బౌద్ధావతారమున సుర
సిద్ధాదులుపొగడ భక్తసేవ్య ముకుందా. 38

క. కలికి మహారూపుఁడవై
ఖలులగుమ్లేచ్ఛులనుదునిమి కారుణ్యమునన్
గలిదోష మడఁతువొగడ
సలలితఘననీల సుగుణజాల ముకుందా. 39

క. దశరూపములను బూని త్రి
దశులు నమోనమ యటంచుఁ దద్వేళల నీ
యశముఁ గొనియాడఁగా దు
ర్దశలను బాపుదువుగాదె దయను ముకుందా. 40

దశమస్కంధపూర్వోత్తరభాగ కథాసూచకపద్యములు.

క. వసుదేవుఁడు దేవకియును
వసుదేవముఖుల్ నుతింప వాత్సల్యమునన్
వసుమతి నినుబుత్త్రునిగాఁ
గుసుమాయుధరూప కనరె శౌరి ముకుందా. 41

క. నందయశోదామిథునము
నందనుఁడవటంచు నిన్ను నమ్మియుఁ బరమా
నందాబ్ధిమగ్నమై లోఁ
జెందినప్రేమాతిశయముచేత ముకుందా. 42

క. కృష్ణాష్టమియం దిలపై
కృష్ణాఖ్యను జననమొంది కితవతతిని వ
ర్ధిష్ణుఁడవై తునిమితివౌ
యుష్ణాంశునిశాశతేజ మొప్ప ముకుందా. 43

క. సుజనచకోరము లలరఁగఁ
గుజనాంభోజాతతతి ముకుళతవహింపన్
ద్విజరాజవంశశరధికి
ద్విజరాజవు కావె దివిజనినుత ముకుందా. 44

క. కలుషధ్వాంతము విరియఁగ
విలసితపుణ్యాంబుజములు వికసిల్లఁగ భూ
తలమున శ్రీకృష్ణాఖ్యను
జలజాప్తునివిధముగానవె సదయ ముకుందా. 45

క. నీచిన్నారికరంబులు
నీచారుపదాంబుజములు నీచిఱునగవుల్
నీచక్కఁదనము పొడఁగని
వాచస్పతికైనఁ బొగడవశమె ముకుందా. 46

క. రాజిలుచు నిన్ను గోపక
రాజాస్యలు శయ్యనునిచి రాగముతోడన్
జోజోయని పాడుదురఁట
రాజీవదళాక్ష లోకరక్ష ముకుందా. 47

క. రుచిరాకారముచే విష
కుచయగురక్కసినిబట్టి కూల్చితివఁట నీ
ప్రచురప్రభావములు సుర
నిచయముగొనియాడ శరదనీల ముకుందా. 48

క. నిండిన తేజము గదురఁగఁ
జండోగ్రనిశాశకోపసంయుక్తుఁడవై
బండినిగూల్చితివౌ నీ
దండితనం బెన్న నెవరితరము ముకుందా. 49

క. సల్లలితమృదులకరపద
పల్లవములు దగుల నెలమి పాల్గ్రోలితటం
ముల్లోకంబులు ముఖమునఁ
దల్లికిఁ గనఁబఱుపలేదె దయను ముకుందా. 50

క. చక్రానిలదనుజుఁడు నిను
విక్రమమునఁ గొనుచు గగనవీథిజనుతఱిన్

శక్రాదులు గొనియాడ న
వక్రతఁ గూల్చితివి భక్తవరద ముకుందా. 51

క. పలుకుల నమృతరసంబులు
చిలుకఁగఁ బాదాంబుజములఁ జిఱుగజ్జెలు ఘల్
ఘలుఘలుమని మ్రోవఁగ గం
తులువైవవె శైశవంబుదోఁప ముకుందా. 52

క. పన్నగరాజునకైనను
సన్నుతి జేయంగరానిజన్నంబుల నీ
కెన్నఁడు తృప్తియు లేదఁట
వెన్నలు మ్రుచ్చిలుట లెంతవింత ముకుందా. 53

క. వాత్సల్యముతోడను గో
వత్సములను మేపుచుండి ప్రబలత మెఱయన్
వత్సాసురుఁ దునుమవె శ్రీ
వత్సాంకితవక్ష సుజనపక్ష ముకుందా. 54

క. ఒకకొండరీతిగ భయా
నకరూపముదాల్చి తిరుగు నానాగతులం
బకదైత్యుని దునిమితివొ
సకలాశ్రితజాల దివిజపాల ముకుందా. 55

క. ఖరుఁ డఘదైత్యాధముఁ డజ
గరగతిమార్గమున కెదురుఁగా నిలువఁగ భీ
కరకరములఁ జీల్పవె చూ
పరు లద్భుతమొంద భక్తపాల ముకుందా. 56

క. కాళియఫణిఫణములపై
హేలాగతి పాదచిహ్నలేర్పడ నటనల్
వాలాయముగ నొనర్పవె
జాలిం దత్సతులు నుతులు సలుప ముకుందా. 57

క. వత్సార్భకతతి నజుఁ డతి
కుత్సితమతియగుచు నొక్కగుహానిడి చన త
ద్వత్సరము తత్తదాకృతి
వత్సలతవహింపలేదె వరద ముకుందా. 58

క. నతుఁడై భయభక్తుల నా
చతురాననుఁ డప్రమేయసౌందర్యశ్రీ
యుత తావకరూపముగని
స్తుతులొనరింపంగలేదొ సొలసి ముకుందా. 59

క. యమునాజలములఁ దోఁగెడి
కమలాస్యలహాస్య మెసఁగఁ గన్గొని తచ్చే
లములఁగొని మరలనీయవె
విమలాత్మకలగుచు నిన్ను వేఁడ ముకుందా. 60

క. సురపతి కోపాన్వితుఁడై
పరుషోపలవృష్టి వ్రజముపైఁ గురియుతఱిన్
వెఱవకుఁడని గోవర్ధన
గిరియెత్తవె యొక్కలీలఁ గేల ముకుందా. 61

క. మానితయమునాతటభూ
కాననమున గోగణంబుఁ గాచుచు మురళీ

గానమొనర్పఁగ నిను వ్రజ
మానవతుల్ గోరలేదె మదిని ముకుందా. 62

క. బృందావనమున గోపక
సుందరులను రాసకేళి సొక్కించి మహా
నందమునఁ గూడియాడవె
బృందారకు లలర సుగుణబృంద ముకుందా. 63

క. ముజ్జగములు కుదురుగ బల్
బొజ్జన ధరియించునిన్నుఁ బొలుపుగ వ్రజయో
షిజ్జనము వలచె మోహా
మజ్జనమున విటుఁడవనుచు మమత ముకుందా.

క. ఇరుగడలను గోపికలును
పరగఁగ మధ్యమున నుభయపార్శ్వంబుల నీ
వరుదుగ నిలువవె మండల
సరణిన్ రాసోత్సవంబు సలిపి ముకుందా. 65

క. ముద్దులుగులికెడుపలుకుల
వద్దికను భ్రమించి గోపవనితామణు లే
ప్రొద్దు నినుగూడుదురుగద
సద్ద్విజమునీంద్ర దేవసాల ముకుందా. 66

క. పరిపరివిధముల మెలఁగుచు
దురమున వృషశంఖచూడతురగాసురులన్
బరిమార్చి దుష్టనిగ్రహ
మరుదుగ నొనరింపలేదె హరి ముకుందా. 67

క. వక్రాత్ముండగు కంసుం
డక్రూరునిగాంచి యోమహాత్మ చని మహా
విక్రములగు బలకృష్ణుల
నక్రూరత్వమునఁ బిలువమనఁడె ముకుందా. 68

క. వచ్చిన యక్రూరునిగని
విచ్చేసె మహాత్ముఁడనుచు వేడ్కఁదలిర్పన్
బొచ్చెములేని సపర్యల
హెచ్చుగఁజేసితివిగాదె యోలమి ముకుందా. 69

క. స్యందనమునఁ దోలుతను గా
ళిందీజలములను నీదులీలాకృతి కా
నందింపఁడె యక్రూరుఁడు
వందనములొనర్చి దాసవరద ముకుందా. 70

క. మధురాపట్టణసురుచిర
మధురాధర లపుడు నీదుమదనాకృతియున్
మధురాలాపంబులు బహు
విధములఁ గొనియాడలేదె వేడ్క ముకుందా.

క. కంసముఖదుష్టభూపన్ను
శంసుల చక్రాదిదివ్యసాధనములచే
హంసతురగుండు మేలన
హింసింపఁగలేదె జగములెన్న ముకుందా. 72

క. జననీజనకులఁ గనుఁగొని
వినయమున నమస్కరించి విపులాహ్లాదం

బొనరించి యుగ్రసేనుని
జననాథుని జేయలేదె సదయ ముకుందా. 73

క. బృందారకగురుసముఁడగు
సాందీపునివలన వేదశాస్త్రంబుల నా
నందమున నేర్చి గురునకు
నందనునొసఁగవె భళీ! యనంగ ముకుందా. 74

క. కనికరముతోడ గోపక
వనితల నోదార్చుకొఱకు వాత్సల్యమునన్
బనుపవె యుద్ధవు వ్రజమున
కనవరతదయాంబురాశివగుచు ముకుందా. 75

అష్టభార్యలవివాహము.

క. క్రూరులగు చైద్యముఖనృప
వీరులను నిరాకరించి విశ్వజననియౌ
శ్రీరుక్మిణీసతీమణి
నారూఢిపరిగ్రహించి తౌర ముకుందా. 76

క. జాంబూనదరుచిరాంగియుఁ
గంబుగ్రీవయు విశాలకమలాక్షియునౌ
జాంబవతిం గైకొనవే
యంబుజశరకోటిసుందరాంగ ముకుందా. 77

క. సత్రాజిత్తుఁడు తనప్రియ
పుత్త్రికయగు సత్య నెలమి పూజించుచు స

త్పాత్రుఁడవని నీకొసఁగఁడె
మిత్రత్వము జగములందు మెఱయ ముకుందా.

క. ఇందీవరలోచన నీ
లేందీవరచికురపద్మినీశసుత సదా
నందద సద్గుణయగు కా
ళిందీసుదతిని గ్రహింపలేదె ముకుందా. 79

క. కమనీయరూపఘనవి
భ్రమసుగుణవతీలలామ పరమానందన్
రమఁబోలు మిత్రవిందను
సుమహితమతి గొనవె మహిమ జూపి ముకుందా.

క. భగ్నంబొనర్చి నృపతుల
నగ్నిప్రభనొప్పు శౌర్యమలర శుభశ్రీ
లగ్నంబునఁ జేకొనవే
నాగ్నజితిన్ లోకపూతనామ ముకుందా. 81

క. రుద్రాదులెన్న జలచర
ముద్రితయంత్రంబుఁ దునిమి మోహనలీలన్
భద్రన్ శమదమసుగుణస
ముద్రం గైకొనవె కృష్ణమూర్తి ముకుందా. 82

క. వనరుహలోచన చంద్రా
నన సద్గుణమద్రరాజనందన యగుల
క్ష్మణ నటుగైకొంటివిగద
జననాథులుమెచ్చ దివ్యచరిత ముకుందా. 83

క. షోడశసహస్రరమణుల
వేడుకఁ బరిణయమునొంది వివిధాకృతులన్
గూడి పరమాద్భుతంబుగఁ
గ్రీడింపవె నరకదనుజు గెలిచి ముకుందా. 84

క. పతిశుశ్రూషామతులగు
సతులకు నీకుదయమైన సవినయశౌర్యా
న్వితులగు సుతులగణింపఁగ
శతధృతిశర్వులకు వశమె సదయ ముకుందా. 85

క. శిశుపాలదంతవక్త్రుల
నిశితసుదర్శనముచేత నిర్జించి వెసన్
యశము జగంబులు నిండఁగ
విశద మొనర్చితివి వేదవేద్య ముకుందా. 86

క. అటుకులు కుచేలుఁ డొసఁగఁగఁ
దటుకున భక్షించి లోకతతికందని స
త్పటుతరసంపదలొసఁగితి
వఁట నీదాసత్వమెన్న నరుదు ముకుందా. 87

క. నిను ద్రౌపది కౌరవసభ
ఘనపరిభవమొంది కృష్ణ కావుమటన్నన్
గనికరముతోడ వెలువకు
మని యక్షయపటము లొసఁగితౌర ముకుందా.

క. నతుఁడై బహుతరదైన్యా
న్వితుఁడై భూసురుఁడు నిన్ను వేఁడిన గృపమున్

మృతులైనసుతులఁగ్రమ్మఱ
బ్రతికించి యొసంగితౌర పరమముకుందా. 89

క. శ్రుతులు నిను మాగధులు భూ
పతిఁ నెటుగీర్తింతు రటులఁ బటుతరభక్తిన్
నుతులొనరింపవె సతతము
చతురాననవినుతపాదజలజ ముకుందా. 90

షోడశోపచారపూజ.

క. ధ్యానమొనర్చెద మామక
మానసకంజాతపీఠమధ్యంబున నీ
సూనశరమృదుపదంబులు
మానసముననిల్పి శ్రీరమాప ముకుందా. 91

క. ఆవాహన మొనరించెద
శ్రీవనితారమణిఁ గూడి చెలువారంగా
వేవేగరమ్ము మామక
సేవకుఁడని కనికరంబుచేత ముకుందా. 92

క. భాసురకాంచనమణిసిం
హాసన మొసఁగెదను బంకజాక్షకృపను నీ
వాసీనుఁడవై బ్రోవుము
శ్రీసతితోఁగూడి గుణధురీణ ముకుందా. 93

క. ముదమున నర్ఘ్య మొసంగెద
సదయుఁడవై గొనుము దివిజసన్నుతచరితా

విదురముఖభక్తవరదా
మదనశరోల్లసితరూపమహిత ముకుందా. 94

క. విద్యాధరముఖసురనుతి
వేద్య కృపారసనివేశ విశ్వేశ్వర శ్రీ
విద్యోతనగై కొను మిదె
పాద్యం బొసఁగెదను భక్తపాల ముకుందా. 95

క. నాచిత్తంబుజపీఠిని
నీచక్కనివిగ్రహంబు నిల్పి నతుఁడనై
యాచమనీయం బొసఁగెద
వాచస్పతివినుతగొనుము వరద ముకుందా. 96

క. అభయప్రద జగదద్భుత
విభవసమస్తాగమాంతవేద్య రమేశా
ఇభరాజవరద గై కొను
మభిషేక మొనర్చెదను కృపాబ్ధి ముకుందా. 97

క. సీతారమణికళత్రా
శీతాంశుఖరాంశునేత్ర చిత్రచరిత్రా
పీతాంబర మొసఁగెదఁ గొను
చేతోమోదాతిశయము చేత ముకుందా. 98

క. కందర్పసదృశవిగ్రహ
మందరసముద్ధైర్య సంకుమదకలితశ్రీ
చందనమలఁదెదఁ గై కొను
మందముగా మానసాబ్జ మలర ముకుందా. 99

క. మొల్లల జాజులఁ బొగడల
మల్లెలఁ జేమంతిపూల మరువక తులసీ
పల్లవముల సంపెంగల
ఫుల్లాంభోజముల సేతు పూజ ముకుందా. 100

క. ధూప మొనర్చెద సర్వ
వ్యాపక పద్మాక్ష గరుడవాహన ధర్మ
స్థాపక లక్ష్మీనాయక
గోపాలస్వామి కృపను గొనుము ముకుందా.

క. శ్రీరాజనం బొనర్చెదఁ
గారుణ్యాకరరమేశ గైకొనుపారా
వార గభీరపరాత్పర
సూరిజనావనశమాదిసుగుణ ముకుందా. 102

క. క్షీరాన్నము దధ్యోదన
మారూఢిగ వడలు సుఖియ లతిరసములు నిం
పార పులిహోర పొంగలి
కూరిమి నర్పింతుఁ గృపను గొమ్ము ముకుందా.

క. ఏలాలవంగవరహిమ
వాలుకసత్క్రముకచూర్ణ వర్ణితమగు తాం
బూలమొసంగెదఁ గైకొను
శ్రీలలనారమణ మృదులశీల ముకుందా. 104

క. అంగీకరించి కృప ను
ప్పొంగుచు నొసఁగెదను మంత్రపుష్పము విద్య

త్సంగరిపుభంగ గరుడతు
రంగదయాస్వాంతరంగ రంగ ముకుందా. 105

క. సీతావల్లభ వలఁగొని
ప్రీతాత్ముఁడనై నమస్కరించెదఁ గరుణో
పేతాంతరంగ మామక
పాతకము లడంచి బ్రోవు పరమ ముకుందా. 106

క. దూపాటికొండమార్యసు
ధీపుంగవునకును సుతుఁడఁ దిరుమలకవినా
దీపించినాఁడ నీకృప
నీపద్యావళి యొసర్చి తెలమి ముకుందా. 107

క. సతతము తావకనామాం
చితశతకము జదువుజనులసిరి సంతతులన్
శతవత్సరములు విభవా
న్వితులుగఁ గృపసేయవయ్య వేడ్క ముకుందా.

ముకుందశతకము సంపూర్ణము.

పీ ఠి క.

శివశతకము వ్రాసినకవినామము తెలుపుపద్యములు మేము ప్రత్యంతరము వ్రాసికొన్నమాతృకలో లేవు. మాకుఁ జిక్కినప్రతి యొక్కటియే యగుటవలనను నూటయెనిమిదిపద్యములకు నందింకఁగొన్ని కొఱంతపడియుండుటవలనను ప్రత్యంతరసహాయము లేకుంటవలనను రచయితను నిర్ణయింపవీలు లేకపోయినది. శతకకర్త పద్యములలోనివిషయములను బట్టిచూడ వీరశైవుఁడని తోఁచుచున్నది. చెన్నబసవఁడు, బసవేశ్వరుఁడు, శివనాగుమయ్య, నిమ్మవ్వ, ధూర్జటి, ఉద్భటారాధ్యుఁడు లోనగువీరశైవుల నీకవిస్తుతించుట యీయూహకుఁ దార్కాణముగా నున్నది. కవి వీరశైవుఁడని నిరూపింప వీలు చిక్కినది. కవికాలమును గుఱించి ప్రయత్నింపనొకస్వల్పావకాశ మీశతకమునఁ గలదు.

ఈశతకమున రచయిత వీరశైవులగు శివభక్తుల ప్రభావముల నెన్నుచు ఆంధ్రకవులలో నగ్రేసరుఁడగు ధూర్జటికవి నిటులఁ బ్రశంసించినాఁడు.

క. చెలిచంటిమీఁదఁ జేయిడి
చెలువొప్ప శివా యటన్న చేడియ నవ్వం
చలపట్టి శివుని జూపిన
చెలువుని ధూర్జటిని దలఁతుఁ జెన్నొంద శివా.76

ఈపద్యములోనికథ ధూర్జటికవి కారోపించి చెప్పువాడుక కలదు. కావున నిందుచేఁ బ్రకృతశతక కర్త పదునాఱవశతాబ్ది కీవలె నున్నాఁడని స్పష్ట మగును.

ఈశతకములోని 4-5 పద్యము లించుక మార్పుగ కృష్ణశతకమునందును 10-వ పద్యము కొంచెము మార్పుగా భాగవతమునందును గలదు. మిగిలినపద్యములలో 7-వ పద్యము తెలుఁగుసమస్యలను చిన్నిపొత్తములోఁ గలదు. తెలుఁగుసమస్యలను పొత్తములోనిపద్య మిది.

క. కందర్పహరుఁడు నరుతోఁ
బందికినై పోరిపోరి పరిపూర్ణకృపం
గ్రందైన హరుని జూటపుఁ
జందురులో నిల్చి నేల చంగలిమేసెన్.

యోచింప సమస్యపద్యమునే శతకకర్త సంగ్రహించినటులఁ దోఁచును. ఇంతకు మిగిలినపద్యములు స్వతంత్రము లనియే యూహింపవచ్చును.

శతకములందలిపద్యములు శివలీలలు శైవులప్రభావములు తెలుపుచున్నవి. పద్యములు భావములతోనిండి మంచినడకతో నలరారుచున్నవి. ఇందు లక్షణలోపములు మాత్రము తఱచుగాఁ గానవచ్చుచున్నవి. ఇత్వ అత్వములకుఁ బ్రాయికముగ యతి గూర్పఁబడియున్నది. గణనియమముగూడఁ బాటింపనితావులు కొన్నిగలవు. జీర్ణమై ఖిలముగానున్న యీయముద్రితశైవశతకమును ముద్రణమునకుఁ బ్రత్యంతరము వ్రాసికొనినవకాశము కల్పించి గ్రంథప్రచురణమునకుఁ దోడ్పడిన కో. వీరబసవయ్యగారు ప్రశంసాపాత్రులు.

ఈశతకమునందలి వీరశైవులలీలాదికములుఅన్యవాదకోలాహలములోనిపద్యము ననుకరించుచున్నవి. భక్త్యతిశయముచే ఛందోనిబంధనలు పాటింపక కవితచెప్పుటచేఁ గవి యిందుదోషములను గమ

నించియుండఁడేమో! ప్రత్యంతరము చిక్కవలకుపే క్షించినచో నీశతకము నశించునేమో యని యథాశక్తి సవరించి ప్రచురించితిమి.

ఇట్లు భాషాసేవకులు
శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

చందిగామ.
1-1-25

శ్రీ రస్తు.

శివశతకము.

క. శ్రీశాంకరీమనోహర
పాశాంకుశ ఖడ్గపాణి ప్రమథాధిప కీ
నాశస్తుత దురితౌఘవి
నాశాంకుశ కోర్కులిమ్ము నమ్మితిని శివా. 1

క. వేదములు నాల్గుహయములు
నాదరముగ చర్నకోల నగణితప్రణవం
బావేదసారథాటకుఁ
జేవెవరికి నీకుఁదక్క జగదీశ శివా. 2

క. వలనొప్ప సూర్యచంద్రులు
నలరథచక్రములు విష్ణువంబుగ, జ్యాయై
వెలయఁగను నాదిశేషుఁడు
వెలువడునే మేరువిల్లు వినుతింతు శివా. 3

క. నీవేతల్లివి దండ్రివి
నీవేనాతోడునీడ నీవేసఖుఁడౌ
నీవేగురుఁడవు దైవము
నీవే నే నన్యు నెఱుఁగ నిజమిదియు శివా. 4

క. ఓకారుణ్యపయోనిధి
నాకాధారంబవగుము నమ్మితి నెపుడున్
నాకేలయితరచింతలు
నాకాధిప సర్వలోకనాయకుఁడ శివా. 5

క. అండజవాహన వినుతా
ఖండలముఖపూజితాంఘ్రికంజాతయుగా
చండాంశుకోటితేజా
భండనరిపుమదవిభంగ భస్మాంగశివా. 6

క. కందర్పహరుఁడు నరుతోఁ
బందికినై పోరిపోరి పరిపూర్ణకృపం
గ్రిందైన నీదుబూటక
మెంతైనంగలదె నిన్ను నేమందు శివా. 7

క. పవనము వశగతిజేసియు
వివశత్వమువిడచి యాత్మవిజ్ఞానముచే
వివరించి చూపులోపల
శివకళ యెఱుఁగంగవచ్చుఁ జిన్మయుఁడ శివా. 8

క. నాగేంద్రచర్మచేలా
నాగాభరణాంచితోగ్ర నవ్యశరీరా
నాగారివాహజనకా
నాగారివాహవినుత నమ్మితిని శివా. 9

క. నీపాదకమలసేవయు
నీపాదసరోజభక్తి నిరతులయొద్దల

స్నేపారనిష్టజనదయ
నేపావనమాదు నన్ను నెనగూర్చు శివా. 10

క. బ్రహ్మతల గొట్టినాఁడవు
బ్రహ్మాండములోన నీకుఁ బ్రతియెవ్వ రికం
బ్రహ్మేంద్రామరవందిత
బ్రహ్మానందంబొసంగి బ్రతికించు శివా. 11

క. త్రివిధప్రసాదమహిమను
పవిధరునకు వశమె. పొగడ భర్గునికృపచే
భవదూరు లైనవారికి
శివయోగులమహిమలన్ని సిద్ధించు శివా. 12

క. మూలము లేదు శరీరికి
మూలముగలదంచు లోకమూలముచేతఁ
మూలంబగు పంచాక్షరి
మూలముగ నెఱుఁగువాఁడె ముక్తుండు శివా.

క. మార్కండేయునికొఱకై
మార్కొని లయకాలయమునిమడియఁగఁదన్నం
బేర్కొని సురలు నుతింపఁగఁ
గోర్కులు సమకూర్చినట్టి గుణమణివి శివా. 14

క. కమలములు వేయిలోపలఁ
గమలమునొకటియును లేక గమలాక్షుండుం
గమలమని నేత్రకమలము
గమలక నర్చించె మిమ్ము గణుతింతు శివా. 15

క. హాలాహలమదియెంతో
హేలాగతి బెచ్చుపెరిగి యెక్కుడఁ దానై
కోలాహలంబు చేయఁగ
నేలాగున మ్రింగవచ్చు నితరులకు శివా. 16

క. మదనారి జేసిపురములు
గదనంబునఁ ద్రుంపలేక కమలజముఖ్యుల్
అదనెఱిఁగి మిమ్ము వేఁడిన
విదితంబుగ నొక్కకోల వేసితివి శివా. 17

క. కాముఁడు దనపోఁడిమితోఁ
గామింపఁగఁ జేయఁదలఁచి కామశరాళిన్
హేమించి వేసె నీపై
సామాన్యమె నిన్ను గెల్వఁజాలుటకు శివా. 18

క. ఇందీవర హితజూటా
బృందారక మౌనిబృందపూజితచరణా
కందర్పకోటిరూపా
సుందరభసితాంగవేష సుశ్లోక శివా. 19

క. అంగన కర్ధశరీరము
సంగీకారముగ నొసఁగి యానందముతోఁ
బొంగుచునుండెడి వేల్పులు
రంగుగ నెవరైనఁగలరె రహిమీఱ శివా. 20

క. ఒకసారి నీదునామము
వికటీకృతశ్వేతుఁడేమొ వివరించుటచేఁ

ప్రకటించుపాపసంఘము
నకటా హరియింపఁబడియె నదియేమొ శివా. 21

క. ఎంబన్న సేయుహాస్యము
నంబికి గుంటెనయునడచునడపడి నీకున్
అంబలిపై భ్రమపుట్టుట
పంబినవేడుకయు నిదియుఁ బరమాత్మ శివా. 22

క. చెల్లుబడి యెంతగలిగిన
భల్లాణుని సతిని గోరఁ బాడియె నీకున్
చెల్లరె చెల్లని దిదియును
సల్లలితులజాడగాదు సర్వజ్ఞ శివా. 23

క. పువ్వులుటువ్విన మదనుని
జివ్వన భస్మంబుచేతురే తగవగునే
నవ్వుచు సాంఖ్యము టాల్గన్
ఉవ్విన మోక్షంబొసఁగ విరుద్ధంబు శివా. 24

క. పులియేమిచేసె పుణ్యము
సలలితముగ సామజంబు సౌఖ్యంబేమో
పలుపాముపలుకుఁదోడా
చెలువలరఁగ మోక్షమెట్లు సిద్ధించు శివా. 25

క. తిన్నఁడు దిన్నఁగ నీకున్
ఎన్నికతోఁ బెట్టినట్టియెంగిలి పొలసుల్
పన్నగభూషణ రుచియే
మన్ననతో నేలినావు మమ్మేలు శివా. 26

క. పిట్టవ్వ బెట్టుపిట్టకుఁ
గట్టడిచేసికొని నీవు గావేరివెసం
గట్టిగఁ గట్టితి వందురు
కట్టడివిగదన్న నన్నుఁ గరుణించు శివా. 27

క. చిఱుతొండభక్తునింటను
బఱువడి శిశుమాంసమడిగి భక్షించిననీ
మఱుగెల్లఁ దెలిసివచ్చెను
నెఱుఁగుదు నీగుట్టు లేలు మిఁకనన్ను శివా. 28

క. మోకాలుమేఁకపెంటిక
శ్రీకోమలికుచము నీకు శ్రేష్ఠంబయ్యెన్
లోకాధినాథ నీదగు
నాకారము జూపునాకు నదియేమొ శివా. 29

క. కొంకక దుర్మదవృత్తిని
సంకల్పించితిని బాపసంచయమెంతో
వంకలునెన్నఁగఁ దగదిఁకఁ
బంకజభవవినుత నన్నుఁ బనిగొమ్ము శివా. 30

క. వెలిబెట్టె నొక్కభక్తుఁడు
బలుమఱు రోఁకంటిబాధ బాల్పడె నొకఁడున్
బలుబాధ లేల నీకున్
జెలువుగ నన్నేలరాదె శీఘ్రముగ శివా. 31

క. తటవటలేటికి జేసెదు
కటకట మహాదేవ కోటకాటనిఘనునిన్

ఎటువలె మునురక్షించితొ
యటువలె నన్నేలరాదె యవ్యక్తశివా. 32

క. పటుతరపాపము లన్నియు
నెటువలె భరియించువాఁడ నేమెఱుఁగ నయో
కుటిలుఁడను ఘోరకోపుఁడఁ
గటికితనంబేల నన్నుఁ గరుణించు శివా. 33

క. సంసారసంగ మంతయు
హింసాధికమంచు మదిని నెంచియు నే నీ
సంసారభ్రాంతి నుండితి
హంసాస్పదబ్రోవవయ్యా యాశ్రితుఁడ శివా. 34

క. ఒల్లరె యిహసుఖచింతల
నొల్లరు పరదారధనము లొల్లరు సతులన్
ఒల్లరు పరనిందాస్తుతి
నొల్లరు నీభక్తిపరులు నుమనాథ శివా. 35

క. చేసితి పరదైవస్తుతి
జేసితిఁ బరసతులపొందుఁ జేసితి హింసల్
జేసితిని నోపినంతయుఁ
జేసినతప్పెల్లఁ గావు చిన్మూర్తి శివా. 36

క. నీకంటె నధికుఁడెవ్వఁడు
నాకంటెను మూర్ఖుఁడెవఁడు నగచాపధరా
నీకుంటెనవారలలోఁ
జేకొంటిని నన్నుఁ గల్పు చిద్రూప శివా. 37

క. ఏనుఁగు నిచ్చినయప్పుడె
మానుగ నంకుశముదాఁప మర్యాదగునే
ఏనొంటి నుండఁజాలను
లోనొదును నీదుభక్తలోకులకు శివా. 38

క. పామరము విడువఁజేసియు
వేమఱు నీభక్తకోటివిమలపదంబుల్
నీమమున నాదుతలపైఁ
బ్రేమను భరియింప బుద్ధిఁ బుట్టించు శివా. 39

క. కులమెల్లరు స్థలమెల్లరు
కలుషము విడనాడి భక్తిఁ గైకొందు రిలన్
ఫలమెల్లరు బలమెల్లరు
కలుతురు నీలోన మనసుగలిసియును శివా. 40

క. లోకేశ భక్తవత్సల
చేకొను నాతప్పులెల్ల శర్వాణిధవా
కాకోదరకరకంకణ
నీకోమలరూపుఁజూపు నిక్కముగ శివా. 41

క. ఖండేందుమౌళి కావుము
కుండలకోటీరహార కోమలదేహా
ఖండలవందిత శ్రీవర
కాండా నన్నేలకుండఁ గాదింక శివా. 42

క. పరమేశ పార్వతీపతి
వరద త్రియంబక మహేశ వాగీశనుతా

శరదభ్ర శుభ్ర దేహా
శరజన్ముని జనక కావు సత్వరము శివా. 43

క. వేదంబులు గననేరక
వేదనతోఁ బెక్కుగతుల వివరింపంగా
భేదించి నీదుతత్త్వము
ఆదిపరబ్రహ్మ పొగడ నలవగునె శివా. 44

క. శ్రీధవ వేధలకైనను
నాధీనముగాదు నీదునాద్యంతంబుల్
భేదించి యిట్టిదన నుమ
నాథా నేనెంతవాఁడ నన్నేలు శివా. 45

క. కైలాస శైలమందిర
శైలాత్మజనాథ మౌనిసేవితచరణా
శైలారివంద్య కాంచన
శైల ధనుఃపాణి నిన్ను స్మరియింతు శివా. 46

క. గోరాజవాహపూజిత
గోరాజవిరాజమానగుణరత్ననిధీ
హేరాజరాజరాజిత
హారాకోటీర శంబరాంతకుఁడ శివా. 47

క. హాలాహలలాంఛనగళ
హేలాధవదహననేత్ర యిందుకిరీటా
కోలాహలాంతకాంతక
లీలావీరావతార లీనాత్మ శివా. 48

క. శితికంఠశూలపాణీ
ప్రతిలేరిఁక నీదుసాటిపద్మభవాదుల్
అతిదీనుఁడ నన్నేలుము
సతతము నీపాదసేవ సమకూర్చు శివా. 49

క. ఫాలాక్ష పాపనాశన
చాలా వేఁడితిని నింకఁ జలపాదితనం
బేలా నీపదభక్తుని
కేలా యిహకష్టసుఖము లీశాన శివా. 50

క. అక్షయ గురుపాపక్షయ
దక్షాధ్వరనాశ దావదవశిఖినేత్రా
యక్షేశ మిత్రమైత్రిని
రక్షింపఁగదయ్య అయ్య రహిమీఱ శివా. 51

క. నిక్షేపము నాపాలిటి
యక్షేశసఖుండవు పార్వతీశుం డనుచున్
ఆక్షేపించక కొల్చెద
నీక్షణమే నన్నుఁ బ్రోవు మీశాన శివా. 52

క. శంకర పాపభయంకర
కంకాళకపాలహస్త గౌరీరమణా
ఓంకారమంత్రమయహార
హంకారవిదూర మోక్ష మబ్బించు శివా. 53

క. భవదూర భర్గభయహర
పవనాశన యీశ భక్తపాలన శర్వా

భువనైకపోష పశుపతి
పవిధరవందిత మహేశ ఫాలాక్ష శివా. 54

క. కృషిఁజేసితి బహుకాలము
వృషభధ్వజ మిమ్ముఁగూర్చి వేమాఱు మదిన్
వృషగాదు నన్ను నేలుము
విషధర ఫణిరాజభూష వినుతింతు శివా. 55

క. విశ్వేశ విశ్వరూపక
విశ్వాత్మక వేదవేద్య వేదాంతమయా
విశ్వంబులోనివారలు
శాశ్వతముగ మిమ్ము గొల్వఁజాలుదురె శివా. 56

క. శివనామము శుభమిచ్చును
శివనామము జనులకెల్ల చెలువము లెచ్చున్
శివనామ మొసఁగు నాయువు
శివనామము మోక్షమొసఁగు సిరులిచ్చు శివా.

క. సూనశరాసనవైరీ
మానుగ నీపాదభక్తమండలి యిండ్లన్
బూనుకొని నిలువఁజేయుము
జానుగ నాజన్మఫలము సఫలంబు శివా. 58

క. ముదమున నీపదభక్తుల
సదమలపదసరసిజమ్ముల సతతము దూరే
మదనారి నాదుశిరమునఁ
గదసినపావనముగాదె కామించి శివా. 59

క. ఎన్నెన్నిజన్మములకున్
బన్నగధర నీదుభక్తిపరిపూర్ణునకున్
జెన్నొందఁ సేవజేయఁగఁ
గన్నకుమారునిగ నన్నుఁ గరుణించు శివా. 60

క. నీకంటె నెవ్వరింకను
నాకంటికి నితరచింత నగపడదుగదా
నీకంటకంబుమానియు
శ్రీకంఠా నన్ను నేలు శీఘ్రముగ శివా. 61

క. పంచముఖ నిన్నునమ్మితి
వంచనచేయక మహేశ వరద పినాకీ
అంచితముగ సాయుజ్యము
సంచితముగ నాకు నొసఁగు సర్వేశ శివా. 62

క. దారువనమునులభామల
ధీరుఁడవై కూడి యితరదేవుళ్లకునున్
మేరువవై వరమిచ్చిన
పారుఁడ నిన్నెన్నవశమ పరమేశ శివా. 63

క. గొడగూచిపాలుద్రావఁగఁ
గడుపున క్షుధదీఱలేదొ కడుమోహంబో
తడబడక విసముమ్రింగిన
బడుగవు నిన్నేమనందు పరమేశ శివా. 64

క. సత్తెక్కయింటికేగియు
నత్తెను పలుమాటలాడి యావిడచేతన్

మొత్తఁబడితి వింకేమనఁ
గుత్తుకవిషమున్నవానిగొట్టుదురు శివా. 65

క. మాయ న్మాయలఁబెట్టిన
మాయకుఁడవు నీవుగాని మదినమ్మితి నే
మాయలవాఁడనుగా నిఁక
మాయింపుము నాదుదురితమార్గములు శివా.

క. కంబళినంచును నొకరికిఁ
గంబళిగప్పుకొనివచ్చి కైలాసంబున్
శంబరవైరికి వైరీ
సంబరమున నిచ్చినట్టి సర్వజ్ఞ శివా. 67

క. హరుఁడే దైవమటంచును
నిరవొందఁగ సభలయందు నెగ్గించినయా
వరగురుని మల్లికార్జును
వరదుని నామదిని నెపుడు వర్ణింతు శివా. 68

క. లక్షతొంబదియాఱును
నక్షయగణములనుగూడి యాబిజ్జలునిన్
శిక్షించి భక్తిజూపు స
లక్షణబసవన్నఁ గొల్తు లక్షించి శివా. 69

క. ఫాలాక్షభక్తవితతియు
నేలాగున గోరువారు నీలాగుననే
మేలయినచీరెలిచ్చెడి
శీలున్ మడివాలుఁదలఁతుఁ జిత్తమున శివా. 70

క. అచ్చొత్తినగొత్తకునై
విచ్చలవిడి ద్రోహిఁ జంప విపులేశుసభన్
విచ్చేసి శివునిసాక్షిగ
మెచ్చిచ్చినకిన్నరునకు మ్రొక్కెదను శివా. 71

క. బసవండిచ్చినయాసతి
పసగలభక్తుండు చెన్నబసవనితలపై
వెసనిడుకొని చెల్లించెడి
యసమానుని మదిఁదలంతు నఖిలేశ శివా. 72

క. వేదంబులు శునకముచే
వాదంబున జదువజేసి వప్పించినయా
భేదుండగు కక్కయ్యను
భేదం బెడబాసి గొల్తు బెంపొంద శివా. 73

క. కులహీనుఁ డీతఁ డన్నను
గులజులు చూడంగ ప్రేళ్లుకోసినపాలున్
అలిగురిసినట్టిపుణ్యుని
సలలితు శివనాగుమయ్య స్మరియింతు శివా. 74

క. కంచేడువాడవారలఁ
గొంచక కైలాసమునకుఁ గొంపోయిన ని
ర్వంచక నిమ్మవ్వను నే
వంచనలేకయె నుతింతు పరమాత్మ శివా. 75

క. చెలిచంటిమీఁదఁ జేయిడి
చెలువొప్ప శివాయటన్నఁ జేడియనవ్వన్

జలపట్టి శివునిజూపిన
చెలువుని ధూర్జటిని దలఁతు చెన్నొంద శివా. 76

క. శ్రీచందనంబు కావడి
నేచందమునైన దెచ్చి యిదిగో ధూపం
బోచంద్రజూట కొనుమను
నీచందపు మోహియుణ్ణి నేగొల్తు శివా. 77

క. వటవృక్షభూతములకుం
బటుతర కైలాసమిచ్చి పరగినపుణ్యుం
డట నుద్భటార్యగురునిఁ
ఘటికుని నామదిని దలఁచి గణుతింతు శివా.

క. ఘటనాఘటనసమర్థులు
కుటిలురసద్భావపరులు కొందఱు ప్రమథుల్
పటుతరముగ లెక్కింపను
నెటులోపును శేషుఁడైన నీశాన శివా. 79

క. తోఁచినమట్టుకు వర్ణన
నేచేసితి నన్నమాట నేర్పడదుగదా
యోచించు బ్రహ్మయైనఁ
వాచకుఁ డెవఁడింక నిన్ను వర్ణింతు శివా. 80

క. భసితము పాపవినాశని
భసితము పరమార్థదాయి ఫాలాక్షుకృపఁ

భసితము బెట్టిన మనుజుఁడు
శశిమౌళీ శ్రేష్ఠుఁడతఁడు చర్చింప శివా. 81

క. భూతిధరించినపుణ్యుఁడు
పాతకమెడబాసి హరునిపజ్జనెయుండున్
భూతి యైశ్వర్యకరమగు
భూతేశునకైనదరమె భూతెన్న శివా. 82

క. పరమేష్ఠిఫాలమందున
నరునకుఁ జెడువ్రాఁత వ్రాయ నవిదుడిచియుఁ దాఁ
బరగశుభమిచ్చుభసితము
నరుడార మహాత్మ్యమెన్న నలవగునె శివా. 83

క. భూతివలన భూతంబులు
భేతాళులు భీతిఁజెంద భీకరగతులన్
భూతేశుని ప్రియమగుటం
బాతకహతిభూతి పరమపావనము శివా. 84

క. రుద్రాక్షమహిమ దెల్పఁగ
రుద్రునిచే నగునో కాదో రూఢిగ నరులున్
భద్రముగఁ దాల్పవలయున్
రుద్రా రుద్రా యటంచు రుద్రాక్ష శివా. 85

క. ఏకముఖి మొదలుగాఁగల
లోకములో ముఖములుండు రుద్రాక్షలకున్

బాకారి బ్రహ్మహరిముఖు
లేకాకృతి వానిదాల్తు రెల్లపుడు శివా. 86

క. రుద్రాక్షు నరుఁడు దాల్చియు
రుద్రునిలోకంబునందు రూఢిగనుండుర్
రుద్రమగు యమునిబాధలు
ఛిద్రముపై తొలఁగుఁగాక శీఘ్రముగ శివా. 87

క. పంచాక్షరి భవహరమగుఁ
బంచాక్షరిమంత్రరాజపరిపూర్ణంబౌ
పంచాక్షరిచ్చు మోక్షము
పంచాక్షరి పంచముఖుఁడు పరికింప శివా. 88

క. వేదంబునట్టనడుమ ను
పాదించుచు శివునికంటె పరుఁడున్నాఁడా
భేదింపలేఁడు పరమని
వాదించుచు నుండు నితరవర్ణములు శివా. 89

క. ఐదక్షరములుగూడఁగ
పైదై ప్రణవంబు బల్కు పరశివుమహిమల్
ఏదైన దానిసరియే
వాధింతురె దీనికితరవాదకులు శివా. 90

క. పరధనముల హరియించితిఁ
బరభామలభ్రాంతిపడితిఁ బరిపరిగతులర్

బరభక్తి కాసజెందితిఁ
బరమపరా నన్నుబ్రోవు పరమేశ శివా. 91

క. ఉదరము పోషించుటకై
సదమలమతి నిన్నుగొల్వఁజాలక చాలా
విధములను నదిరిపడితిని
మదినుంచక నన్నుబ్రోవు మదనారి శివా. 92

క. శివశంకర శివశంకర
శివశంకర యనుచు నెపుడు సేవింతు మదిన్
శివశంకర శివశంకర
శివశంకర బ్రోవుమయ్య శీఘ్రముగ శివా. 93

క. సిరియురమునఁ గలహరియును
బరమేష్ఠియు నీదుపాదపద్మములు తగన్
గురుతుఁ గనజాలరైరట
ఉరులింగ మహేశ భక్తయోగీశ శివా. 94

క. వరసాయుజ్య మొసంగఁగ
మఱిమఱివేఁడితిని నన్ను మన్నించుము నే
దురితాత్ముఁడ దుర్జనుఁడను
గరుణామృతదృష్టిఁజూడు కలికంఠ శివా. 95

క. మురహరుఁడు నేత్రకమలము
మురియుచు నర్పింప నీవు మెచ్చుటగాఁగన్

పరచక్ర మొసఁగి బ్రోవవె
శరణాగతరక్షకుఁడవు జగదీశ శివా. 96

క. పరమాత్ముఁడవని గొలిచిన
సురపతి కైశ్వర్యమొసఁగి శుంభద్గతిచేఁ
గరుణించలేదె దీనుఁడ
దరిజేర్పుము నీలకంఠ దయయుంచి శివా. 97

క. కరచరణాద్యవయవములు
గరము సలక్షణతనుండు కాలంబిదె నీ
స్మరణకుఁ బాత్రునిజేయవె
వరమార్కండేయుభాతి పరమేశ శివా. 98

క. మరణాంతకసమయంబున
హరహర దలఁచెదనో లేక యటుగాదో నా
కెరవిప్పుడె చెప్పఁగదే
కరకంఠా నీదురూపు గాన్పించి శివా. 99

క. ధరలో దాతలనేకులఁ
బురహర సృష్టించినావు భూతేశుఁడ నీ
సరిలేరటంచుఁ జాటెదఁ
బరమాత్మా జగమునందుఁ బ్రఖ్యాతి శివా. 100

క. చిరతరభక్తిని గొల్వఁగఁ
బరమానందమును బొంది ప్రావీణ్యతచే
నరులకు భక్తియు ముక్తియుఁ
గరుణించేదారవు నిన్నుఁ గనుగొందు శివా.

క. సురసేవ్యుఁడ నీపదములు
కరవీరలఁ దుమ్మిమల్లికాకుసుమములన్
విరజాజిపూల కనకాం
బరపూవుల పూజజేసి గణుతింతు శివా. 102

క. పరుఁడని యెంచక నేద
బ్బఱలాడఁగలేను నీదుపదయుగ్మము నా
శిరమునఁ జేర్పుము మ్రొక్కెదఁ
బరశివ నావిన్నపంబుఁ బాలించు శివా. 103

శివశతకము సంపూర్ణము.

పీఠిక.

ఈశతకమునకు మాతృక జీర్ణాతిజీర్ణమగు వ్రాత ప్రతి భువనగిరి (నిజాము రాష్ట్రము)లో లభించెను. ప్రతికాగితముపైఁ జిరకాలముక్రింద వ్రాయఁబడి యుంటచేఁ గాకితములు చివికి వర్ణస్వరూపము నశించియుండెను. వ్రాఁతలోపములుమిక్కుటముగాఁ గలవు. లేఖకుఁడు భాషాపరిచయుఁడు కాకపోవుటచేఁ దెలియక కొన్నిచోటులఁ బద్యభాగములలో విడచిపెట్టెను. ఇట్టి జీర్ణాతిజీర్ణమగుప్రతి మామిత్రులగు మక్కపాటి వేంకటరత్నకవిగారివద్దఁ గైకొని పఠింపఁ గవి గొప్పవాఁడై యుండుననియు లేఖక లోపములచే శతకప్రశస్తి మాటుపడెనని నిశ్చయించి ప్రత్యంతరము మిగుల శ్రమమీఁద వ్రాసితిమి. పిదప వేంకటరత్నకవిగారి సహాయముతో మాతృకానుసారముగఁ బ్రత్యంతరమును సవరించితిమి. మూలమునందె. కొన్నిపద్యము లన్వయదుష్టములై యుంటచేఁ గవ్యభిప్రాయము తెలియరామిచే నటులెయుంచి సామాన్యములగు లేఖకప్రమాదములు సవరించితిమి.

ఈశతకరచయితయెవరో యేకాలముననుండెనో కాలమేదియో యెఱుంగనగు నాధారము లిందుఁ

గానరావు. శైలిని బట్టిచూడ శతకము ప్రాచీన మనుటలో సంశయము లేదు. శతకమునందలి "నాగేంద్రాఖ్యుఁడ" ననుపద్యమువలనఁ గవి నాగసమాఖ్యుఁడని తెలియును. పదమూఁడవ శతాబ్దిలో రేచెర్లగోత్రీయుల యాస్థానమునందున్న నాగనాథుఁడే శతకకర్తయై యుండునేమో తెలియదు.

త్రయ్యంతార్థము, జియ్యాళ్వారు, శ్రీసూక్తి, ప్రపన్నులు లోనగు పదములవలన నీకవి విశిష్టాద్వైతియని తోఁచును. ఈశతకమునందలి పద్యములు శ్రావ్యముగ మనోజ్ఞముగ నున్నవి. శతకమునందు సహజముగాఁ గానవగు వ్యాకరణదోషములుగూడఁ గలవు. గాని గుణగణమునందవి గణనీయములుగావు. ఈయుత్తమశతక మింక నుపేక్షించిన నంతరించునేమోయని యథోపలభ్యముగ సంస్కరించి యిప్పటికీసంపుటమునఁ బ్రచురింపఁగలిగితిమి. ఈకవి నిజాము రాష్ట్రమునందలి ఓరుగల్లు ప్రాంతనివాసియై యుండును.

ఇట్లు భాషాసేవకులు
శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

నందిగామ.
1-1-25.

శ్రీ ర స్తు.

రమాధీశ్వరశతకము.

శా. శ్రీ దేవీ కుచకుంభసమ్మిళిత కాశ్మీరంబు వక్షో
మణిన్, దాఁ దాస్యంబు ఘటింప వామకరపద్మ
స్పర్శనాలింగన, స్వేదాంభోరుహదివ్యమూ ర్తియ
గు లక్ష్మీవిష్ణుదేవుల్ మిముల్, వేదాంతుల్ మది
గాంచి మ్రొక్కుదురు గోవిందా రమాధీశ్వరా.

శా. క్షోణిన్ మర్త్యుఁడు మోక్షసాధ్యపదవిన్ గో
విందనామాంకని, శ్రేణిన్ గాంచుటఁ జూచి
మీనుతులు నేఁజేయంగ మైకొంటి నా, వాణీ
దేవియు మీప్రసాదగరిమన్ వాక్యంబు లంది
చ్చుచో, వీణాపుస్తకపాణియై నిలుచు గోవిందా
రమాధీశ్వరా. 2

శా. నాగేంద్రాఖ్యుఁడనోడుఁగాని ముఖముల్ నాకే
మి వేయున్నవో, భోగానంద సువర్ణధర్మ గుణసం
పూర్ణప్రభావుండనో, ధీగంభీర పదశ్రుతిస్ఫురణ
గీర్తింతున్ వచోరూఢి నీ, వే గీర్వాణమునీంద్ర
వంద్యపద గోవిందా రమాధీశ్వరా. 3

మ. జయనారాయణ వాసుదేవ కమలాక్షా పద్మనా
భా ధనం, జయ సన్మిత్రపవిత్రగోత్ర హరి కృష్ణా
రుక్మిణీశా సదా, ద్వయనిష్ఠాపరుఁడైనసాత్వికున
కుఁ బ్రత్యక్షమైయుందు శ్రీ, ప్రియ నీవుఁ
హృదయాబ్జమధ్యమున గోవిందా రమాధీ
శ్వరా. 4

మ. నవనీతప్రియ భక్తపాలన జగన్నాథా హృషీ
కేశ కేశవ దామోదర దేవకీతనయ కంజాతాక్ష
దేవేశ మాధవ వైకుంఠనివాస భూధర ముకుం
దా భక్తచింతామణీ, వివిరాక్కేతన తేనమోఽ
స్తు హరి గోవిందా రమాధీశ్వరా. 5

శా. ఓకంజాతదళాక్ష చక్రధర సర్వోత్కృష్ట సర్వ
జ్ఞ శాం, తాకారా ఫణిరాజతల్ప పరమాత్మా
కోటికందర్పమూర్తీ కళ్యాణగుణాభిరామ శర
శార్ఙ్గీ నన్ను రక్షింపరా, వే కంసాంతక నామ
నంబునకు గోవిందా రమాధీశ్వరా. 6

శా. శ్రోత్రానందము మిమ్ము విన్న ప్రతిమారూపం
బు వీక్షించినఁ, నేత్రానందము మీకథాసరణి
వర్ణింపంగ వాక్సిద్ధి మీ, గాత్రధ్యానము చిత్త
శుద్ధి సకలాంగప్రీతి మీభక్తి యో, వృత్రారా
తినుత ప్రతాప హరి గోవిందా రమాధీశ్వరా. 7

మ. గుహునాత్మన్ శబరీని కేతనమునన్ గోవర్ధనా
ద్రిస్థలిన్, గ్రహరాజద్విజరాజబింబముల రంగ
క్షేత్రవాటిన్ మహీ,మహిళా శ్రీకుచ మధ్యదే
శముల నామ్నాయాంతవీథిన్ బలెన్, విహరిం
పంగదవయ్య నామదిని గోవిందా రమాధీ
శ్వరా. 8

శా. కొన్నంబుణ్యము మీపదోదక నిగ్గుల్ దేరు
మీమూర్తిఁ గ, న్గొన్నన్ బుణ్యము నామరత్న
ములు పెక్కుల్ వాని నేపాటి పే, ర్కొన్నన్
బుణ్యము మీపదార్చకులలోఁ గూర్చుండి తా
వీనులన్, విన్నం బుణ్యము మీకథాకృతులు
గోవిందా రమాధీశ్వరా. 9

శా. ఏజాతైనను నేమి మిమ్ము మదిలో నేప్రొద్దు చిం
తించి హృ, త్పూజాదీక్షితుఁడైన మానవుఁడు
పో పుణ్యాత్ముఁ డెల్లప్పుడున్, రాజీవాయతనేత్ర
మీకృపకు దూరంబైన సద్విప్రుఁడున్, వేజన్మం
బులఁ గాంచు నేసుగతి గోవిందా రమాధీ
శ్వరా. 10

శా. త్రెంపంజాలుదుఁ గర్మబంధముల నాధివ్యాధు
లం గెల్తు నే, జెంపంగొట్టెదఁ బంచభూతముల
నిర్జింతున్ మహామోహమున్, గుంపుల్ గూడిన

పాపపుంజముల నుగ్గుల్ సేతు మీాబంటునై, వెం
పర్లాడుదుఁ గాలకింకరుల గోవిందా రమా
ధీశ్వరా. 11

మ. నిఖిలామ_ర్త్య కిరీటసంఘటిత మాణిక్యప్రదీపా
వళీ, ముఖ నీరాజ విరాజమాన సుమహాముగ్ధేం
దుసంకాశ ప, న్నగపం_క్తిప్రభచేత నాహృదయ
సంతాపంబు వారింపుమీా, వికసత్పూజ్యపదార
విందహారి గోవిందా రమాధీశ్వరా. 12

శా. కేడీలాడు మదీయపాతకములన్ గెంటించి మ
త్కా_ర్యముల్, పీడల్ పెట్టినఁ బెట్టనీక బలిమిన్
విప్పించి నీవింక యే, జాడన్ బోవక నిల్వఁగావ
లయు నాసంకల్పసౌధా_గ్రమో, వీడుంబంటు
భవత్పదంబులకు గోవిందా రమాధీశ్వరా. 13

శా. వేదాంతోపనిషత్ప్రపంచములనన్వేషించి తర్కిం
చి మీా, పాదధ్యానపరాయణాత్ములకుఁ దప్పన్
మోక్ష మెవ్వారికిన్, లేదంచున్ సకలప్రమా
ణములఁ దోల్లేసాటరే దిక్కులన్, వేదవ్యాసప
రాశరాదికులు గోవిందా రమాధీశ్వరా. 14

మ. సురభూమీారుహ నవ్యపల్లవచయస్ఫూ_ర్తిన్ వి
డంబించి శం, కర జూటా_గ్ర సరిత్సముద్భవ శర
త్కాలారుణాంభోరుహా, స్ఫురణల్ మించి ర

హించు మీపదయుగంబుఁ నామనోవీథిలో,
విరివింబొంది చరింపఁగావలయు గోవిందా ర
మాధీశ్వరా. 15

మ. అపవర్గప్రద నిర్మలస్థల మయోధ్యన్బాసి నీరం
ధ్రపా, దపఘోరాటవి పర్ణశాలకడ సీతాదేవి
వాంఛింపఁగాఁ, గపటాకారమృగంబు వెంటఁబడి
వీఁకంబాఱు మీపాదముల్, విపులాభూషణ
ముల్ దలంచెదను గోవిందా రమాధీశ్వరా. 16

మ. మతినేఁగొల్చెద శంఖచక్ర నలినీ మత్స్యాది
రేఖావిరా, జితమై తీర్థగరిష్ఠమై శ్రుతివధూ
సీమంతసిందూర రం,జితమై దేవకిరీటకీలిత మణి
శ్రేణీ నవీనప్రభా,న్వితమై యొప్పెడి మీపదద్వ
యము గోవిందా రమాధీశ్వరా. 17

మ. రుచిరస్ఫూర్తి దలంతు నామది నుమారుద్రాబ్జ
గర్భేంద్ర వా,ఙ్నిచయాగమ్యములై నమజ్జన
సుఖాన్వితంబులై రాధికా, కచభారప్రభవప్ర
పూజితములై కన్పట్టు బృందావనీ, విచరత్తావక
పాదపద్మములు గోవిందా రమాధీశ్వరా. 18

మ. ధ్వజ వజ్రాంకుశ శంఖచక్ర హల మత్స్యచ్ఛత్ర
కోదండ పం,కజ కల్పద్రుమ కుండలాది శుభరే
ఖాలంకృతంబై లస,ద్వ్రజకాంతా కుచకుంకు

మాంకిత భవత్పాదద్వయం బాత్మలో, విజయ
స్ఫూర్తి చెలంగఁ గొల్తు హరి గోవిందా రమా
ధీశ్వరా. 19

శా. రంగద్వేద శిరోంచితంబులు సదారాధింపఁగా
యోగిరా, డ్భృంగంబుల్ మకరందబిందువుల
సంప్రీతాత్మతఁ గ్రోలఁగా, గంగాకారణ పాద
పంకజము మోక్షశ్రీలనం జాలదే, వెంగాత్ముల్?
మదిగాన లేరు హరి గోవిందా రమాధీశ్వరా.20

శా. శ్రీదై వారఁగ నామదిందలఁతు లక్ష్మీఫాలకస్తూ
రికా, స్వాదంబుల్ నరయోగిబృందహృదయ
జ్ఞానామృతస్వర్ధునీ, నాదంబుల్ నవరత్ననూపురి
తనానాధాతుశబ్దక్రియల్, వేదంబుల్ భవదీ
యపాదములు గోవిందా రమాధీశ్వరా. 21

మ. విలువల్ వేతురుగాక రత్నచయముఁ వీక్షించి
తచ్ఛాస్త్రవే, త్తలు మీపాదసరోరుహద్వితయ
చింతారత్న రించ్ఛోళికిఁ, బలుమాఱుఁ
మతిగట్టి పన్నగపతి బ్రహ్మేంద్రరుద్రాదులుఁ,
వెల యంతింతని తేల్పఁగాఁగల రె గోవిందా
రమాధీశ్వరా. 22

మ. అవతంసం బఖిలాగమంబుల కపాల్యాశాపనిర్ము
క్తహేతువు లక్ష్మీకరలాలితంబు విబుధస్తోమా

మరానోకహంబు వియత్సింధుజనిప్రదేశము
భవత్పుణ్యాంఘ్రియుగ్మంబు నే, వివిధోపాయ
ములఁ భజింతు హరి గోవిందారమానాయకా.

శా. జ్ఞానంబొందఁగ నీవ మానసమరాళంబుఁ భవ
త్పాదుక, ధ్యానానందసుధాబ్ధివీచికల నోలా
డఁ బ్రబోధించుచో, మేనుబ్బఁ బ్రమదాశ్రు
వుల్ దొరఁగ నామీఁదఁ దయల్ వారుచో,
వీనుల్ నిండును మీకథామృతము గోవిందా
రమాధీశ్వరా. 24

శా. చూడ్కుల్ తావకపాదపద్మమధుపస్తోమాభి
రామంబులై, వేడ్కఁ గ్రీడలుసల్పఁగా శమద
మావిర్భావయోగీంద్రు లే,మాడ్కి న్నిన్ను
భజింతు రానిగమకామ్యజ్ఞానిగాఁ జేయవే, వీ
డ్కొందుఁ భవరోగదుఃఖముల గోవిందా
రమాధీశ్వరా. 25

శా. కంబుగ్రీవము కౌస్తుభాభరణముల్ కర్ణాంతవి
శ్రాంతనేత్రంబుల్ చారులలాటముఁ వదనప
ద్మంబుఁ సునాసాపుటీ, బింబోష్ఠోరుకిరీటకుండల
ములుఁ బీతాంబరంబుం గడుఁ, వెంబైయుం
డఁగ నిల్వు నామదిని గోవిందా రమాధీశ్వరా.

శా. కోటీరాంగదకుండలప్రభల దిక్కుల్ తేజరిల్లఁ

గటీ, శాటీకాంతులు క్రొమ్మెఱుంగులఁ దిరస్కా-
రంబు గావింపఁగా, సూటిఁ ణాహ్వాదయంబు
లో నిలువు మోసూనాస్త్రకోదండమా, ర్వీటం
కారభయప్రశాంతికర గోవిందా రమాధీశ్వరా.

శా. కౌసల్యాత్మజ రామనామమున వేడ్కల్ మీఱ
వాల్మీకిహృ, త్కాసారంబున రాజహంసముగతిం
గన్పట్టి రక్షించుచునీ, వ్యాసంగంబు దలంతు
నోయదుకులాధ్యక్షా దయన్ జూపరా, వే
సర్వేశ్వర నామంబునకు గోవిందా రమాధీ
శ్వరా. 28

శా. ప్రాణస్థానమునందు నెల్లపుడు నే భావించెదన్
వీరాయురో, మాణిక్యంబును నాసికాభరణమున్
మందస్మితంబున్ జపా, శోణశ్రీమధురాధరంబును
గనచ్ఛాబ్జనేత్రంబులున్, వేణీబంధము పింఛ
దామమును గోవిందా రమాధీశ్వరా. 29

శా. ఉల్లంబందుఁ దలంతుఁ బాదనలినీయుగ్మంబు
మాణిక్యమున్, ఇల్లాలుం గలవక్షమున్ గటి
తటీ హేమాంబరస్ఫూర్తియున్, అల్లోనేరె
డుపండుచాయ తిరుమే నాదివ్యభూషావళిన్,
విల్లున్ శంఖగదాసిచక్రముల గోవిందా రమా
ధీశ్వరా. 30

శా. అస్వర్గస్థుఁడు ముక్తుఁడౌ నిదిరహస్యజ్ఞానసారంబు
శుద్ధస్వాంతో జ్జ్వలపుండరీకపురమధ్య స్వర్ణసిం
హాసనుఁ, భాస్వత్కౌస్తుభ రత్నహార తులసీ
పద్మాంకితోరస్థలుఁ, విస్వామిధ్వజు మిమ్ముఁ
గొల్తు హరి గోవిందా రమాధీశ్వరా. 31

శా. షట్కోణాక్షరమంత్రరాజనిలయుఁ జక్రాబ్జపుం
డ్రేక్షువి, భ్రాట్కోటీర లతాంతబాణమురళీ
పాశాంకుశుఁ వాహినీ, రాట్కన్యాదిసమేత
షోడశ సహస్రస్త్రీమనోనాథు ప్రావృట్కా
లాంబుదదేహు నిఁ గొలుతు గోవిందా రమా
ధీశ్వరా. 32

శా. ఇష్వాంభోజగదాసిచక్రధర శ్రీహేలాకుచద్వం
ద్వహా, రిష్యాంగోత్పలకాంచితాగ్రమదనోర్వీ
ఫల్గునస్యందనా, భీష్మాదరంజితహస్తనిర్మలిత వి
జ్ఞానప్రపూర్ణాంచితా, విష్వక్సేనఖగేంద్రసేవ్య
జయ గోవిందా రమాధీశ్వరా. 33

శా. ఖద్యోతప్రతిమానకౌస్తుభమువక్షంబందు రంజి
ల్లఁగా, హృద్యంబై వనమాలికావిరచితశ్రీగంధ
మింపొందఁగా, నుద్యత్కాంతులు వింతలై చెలఁ
గ నాయుల్లంబులోనుండు మీ, విద్యుత్స్తోఘస
మానభావమున గోవిందా రమాధీశ్వరా. 34

మ. అసమానాకృతి దేవకీవిమలగర్భాంభోధిచంద్రుం డవై
నా, వసుదేవాత్మతపఃఫలంబనఁగ దేవా నీవు జన్మించుటన్, వసుధన్ బూవులసోనవానగురిసెన్ వర్ణించి రద్దేవతా, విసరంబుల్ సురదుందుభుల్ మ్రోరసె గోవిందా రమాధీశ్వరా. 35

మ. బలిమిన్ బూతన మీగృహంబునకుఁ దాబాలెంతయైవచ్చి పాత్రులలోఁ బాపని నిన్ను నెత్తికొని వాదుల్ దాదులాడన్ హాలా, హాలపూర్ణంబగు చన్ను నీకొసఁగి మోతూవా పురాలైనచో, వెలయన్ భక్తులు ముక్తులౌటరుదె గోవిందా రమాధీశ్వరా. 36

చ. రమణన్ మృత్తిక నేలతింటివి కుమారా బుద్ధి కాదంచుఁ గ్రోధముతోడన్ మిముఁగొట్టఁబూని నయశోదాదేవికిన్ మీముఖా, బ్జమునన్ బద్మభవాండపంక్తులు విరాజత్స్ఫూర్తిగావించి సా, ధ్వీమణిన్ విస్మయమందఁజేసితివి గోవిందా రమాధీశ్వరా. 37

శా. విందుల్ వచ్చిరటంచు గోపతరుణుల్ వేభంగులన్ వచ్చి మో, విందే నెల్వడియంగ ముద్దుగురియన్ వేంచేసి మాకొఁగిటన్, విందైనాఁడవటంచు నెత్తుకొన నీపీబంధమున్ జేర్చుటల్, విందున్ భాగవతాదిశాస్త్రములగోవిందా రమాధీశ్వరా.

శా. వాదీంద్రుల్ బహుశాస్త్రకోవిదులు తత్వజ్ఞానభి
న్నాత్ములై, నేదేనే?మనంగనెయ్యేది ఘనోనేత్రేం
ద్రియాగమ్యమై, నీదివ్యాకృతినిల్చుపద్మజభవా
నీశంకరాద్యంతమై, వేదాదిప్రణవార్థరూపమున
గోవిందా రమాధీశ్వరా. 39

శా. జనులింపొందఁ ద్రివిక్రమాకృతి సురస్వర్లోక
పాతాళముల్, ఘనవిస్ఫూర్తినతిక్రమించి దివిష
ద్గంగానదీజహ్నుక, న్యను భోగావతి గన్న దేవ
భవదీయంబైనపాదాబ్జముల్, వినుతింతుఁ బ్ర
ణుతింతు నెంతు హరి గోవిందా రమాధీశ్వరా.

మ. ఘుటికాసిద్ధునిభంగి వెన్నఁదినఁగా గోపాంగనల్
రాచలోఁ, గిటిలోఁ జెప్పఁగఁబోయినఁ వెఱచి
మ్రొక్కేవానిచందంబునఁ, దిటమై యడ్డము
వచ్చి వింతరతులఁ దేలించి చోరత్వముఁ, విట
రాజత్వము జూపినాఁడవట గోవిందా రమాధీ
శ్వరా. 41

మ. ఘనమై మీపదకాంతికాళియఫణాగ్రస్థానమా
ణిక్యదీ, ప్తిని మాయింపఁ దదీయకాంతలు మహా
భీతాత్మలై దుష్టనా, శనముంజేసితి వింకఁజాలు
బతిభిక్షఁబాన మిమ్మన్న ద, ద్వినయోక్తుల్ విని
యాదరించితివి గోవిందా రమాధీశ్వరా. 42

శా. చూడారత్నకిరీటకుండలరుచుల్ శోభిల్లఁ గా
సారస్యం, క్రీడాసక్తల గోపకన్యకల నాక్షేపిం
చి తద్వస్త్రముల్, గూడా నెత్తుకపోయి తీరవి
లసత్కుంజాధిరూఢుండవై, క్రీడాశూన్యలఁ
జేయవే సతుల గోవిందా రమాధీశ్వరా. 43

శా. క్షోణీజంబులిగిర్చె మేఁతలుడిగెన్ గోవత్ససం
ఘంబు బా, షాణంబుల్ కఱఁగెన్ భుజంగములు
చంచద్భక్తినాడెన్ వ్రజ, శ్రేణీరాగరసంబు వెల్లి
విరిసెన్ శృంగారలీలాభవ, ద్వేణుధ్వానము సో
కినంతటనె గోవిందా రమాధీశ్వరా. 44

శా. చాణూరుం దెగటార్చి ముష్టికుని తేజంబెల్ల
మాయన్ రణా, క్షోణిం గూలఁగవైచి కంసు న
తులక్రోధాతిరేకంబునన్, ప్రాణంబుల్ గొని యు
గ్రసేను మథురన్ బట్టంబుగట్టింపవే, వేణీమాధవ
గోపికారమణ గోవిందా రమాధీశ్వరా. 45

శా. శౌర్యాడంబరలీల కుండినపురిన్ జైద్యాదులన్
సంగర, స్థైర్యాటోపముజూపి పోదరిమి మోదం
బొప్పఁగా రుక్మిణీ, భార్యారత్నము దెచ్చుకొం
టివి భవత్ప్రఖ్యాతసౌందర్యదో, ర్వీర్యప్రాభవ
మెన్న నాతరమె గోవిందా రమాధీశ్వరా. 46

మ. యదువంశోత్తముఁడైన నిన్నుఁ గ్రతుపూజార్హుం
డుగాఁడన్న దు, ర్మదునిఁ జైద్యుని జేతిచక్ర
మునఁ దన్మస్తంబు వేద్రుంచి ద్రౌ, పదిమానం
బును గాంచి శక్రజునకుఁ బ్రత్యక్షమై విందవై,
విదురాక్రూరుల మెచ్చినాఁడవట గోవిందా
రమాధీశ్వరా. 47

శా. సద్యోముక్తికరంబు పావనము సంసారాబ్ధిపో
తంబు సం, పద్యోగంబు విరించిపంచముఖసంభా
వ్యంబు మంత్రోత్తమం, బబ్జారాధ్యము భక్త
లోకపరమాహ్లాదంబు సౌమ్యక్రియా, విద్యా
సారము మీశుభాహ్వయము గోవిందా రమా
ధీశ్వరా. 48

శా. సుశ్రవ్యంబులు పుణ్యమూలములు వస్తుజ్ఞానసా
మర్థ్యయో, గశ్రీకారములుఁ సుధాసదృశముల్
కైవల్యసోపానముల్, మిశ్రంబుల్ నిగమాంత
సారములలో మీనామసంకీర్తనల్, విశ్రాంతం
బులు దివ్యదేశములు గోవిందా రమాధీశ్వరా.

శా. కత్తుల్ మోహలతావిభంజనకృతిఁ గైవల్య
వృత్తింపుఁ బూ, గుత్తుల్ యుక్తులు సర్వమంత్ర
ములకుఁ ఘోరాహితశ్రేణికిఁ, మిత్తుల్
భక్తులునారదాదులకుఁ బామీనామసంకీర్తనల్,

విత్తుల్ యోగిహృదాలవాలముల గోవిందా
రమాధీశ్వరా. 50

మ. సుమనస్సిద్ధరసాయనంబుఖలరక్షోరామబాణంబు
సం,యమిచింతామణి సత్యవాగుపనిషత్ప్రా
ణేశ్వరం బాదిగా, జమ్మృగాంకంబు రమాచ
కోరహిమతేజం బైనమీనామ మా, విమతా
హివ్రజగారుడాంబకము గోవిందా రమాధీ
శ్వరా. 51

మ. అధరీభూతసమస్తమంత్రనివహం బజ్ఞానసంసా
రవా, రిధిసంశోషణబాడబానలము వైరిగ్రావ
దంభోళిజ, న్మధునీతారణ కారణోత్తమము
మీనామంబు జంభద్విష, ద్విధిరుద్రార్చితపా
దపీఠ హరి గోవిందా రమాధీశ్వరా. 52

మ. మహాపాపాత్మకుఁ డయ్యజామిళుఁడు కర్మజ్ఞాన
మోక్షక్రియా, రహితుండయ్యుఁ బ్రయాణ
వేళ సుతు నారాయన్నమాత్రన్ సుఖా,వహ
కైవల్యపదం బొసంగితి మనోవాక్కాయసమ్య
క్తపో,విహితాచారుల కేమొసంగుదువొ గోవిం
దా రమాధీశ్వరా. 53

మ. శివునిం బార్వతి నాపగేయుని గజశ్రేష్ఠున్
వశిష్ఠున్ శుకున్, ధ్రువుఁ బ్రహ్లాదు బలిన్ విభీ

షణుని నక్రూరుఁ నరుఁ నారదుఁ, రవిజుఁ
శేషుని నంబరీషుని బరబ్రహ్మణ్యులంజేయవే,వివ
రింపఁ భవదీయనామరుచి గోవిందా రమా
ధీశ్వరా. 54

శా. అప్రత్యక్షకథానిరంకుశులు మాయావాదదూ
రుల్ వివేకప్రామాణ్యవచోనిరూఢులు సమీ
క్షాజ్ఞాన విద్యాధరుల్, గోప్రఖ్యాతనితాంత
కీర్తులు జితక్రోధుల్ భవచ్ఛేదకుల్, విప్రాచా
ర్యమతప్రవర్తకులు గోవిందా రమాధీశ్వరా.

శా. సప్రేమాతిశయంబుతోడ గురువిశ్వాసంబునఁ
బూర్వజ,న్మప్రారబ్ధములూడ్చి పుణ్యుఁడగుపో
మర్త్యుండు తన్మంత్రసే,వా ప్రాబల్యము బోయ
వానిఁ గృపతో వాల్మీకిఁగాఁ జేయవే, విప్రశ్రే
ష్ఠులకెల్ల నెక్కుడుగ గోవిందా రమాధీశ్వరా.

మ. నిగమార్థజ్ఞులు నిత్యసత్యచరితుల్ నిర్మత్సరుల్
నిష్పృహుల్, సుగుణాఢ్యుల్ సురలోకపూజి
తులు సుశ్లోకుల్ సుధర్మాన్వితుల్, నగధీరుల్
నలినాప్తతేజులు సదానందాత్మకుల్ వైష్ణవుల్,
విగతక్రోధులు విష్ణుసేవకులు గోవిందా రమా
ధీశ్వరా. 57

మ. క్రతుకర్మంబుల సందడింబడరు తీర్థస్నానముల్

గోర దు,గ్రతపోదాంభికవృత్తికిం జొరరు
లోకభ్రాంతిదూరుల్ మహా,కృతకృత్యుల్
నిగమార్థకోవిదులు మీ శ్రీపాదనీరేరుహ,
ద్వితయధ్యానపరాయణాత్మకులు గోవిందా
రమాధీశ్వరా. 58

మ. భగవద్భక్తజనప్ర(ముక్తమగు) తత్పాత్రావశి
ష్టాన్నముల్, తగు వేడ్కఁ భుజియించి ముక్త
తనుఁడై దాసీసుతుం (డీడ్యుఁడౌ) పగిదిఁ నార
దుఁడైనవాఁడనిన నీభక్తిప్రభావంబు లు,ర్వి
గణింపం గడునద్భుతంబులగు గోవిందా రమా
ధీశ్వరా. 59

మ. పరమానందముతోడ మిమ్ము మదిలో భావించి
నిల్వంగ భూ,వరుఁడుంగాంచె నిమిత్తమాత్ర
మ్మున నే వైకుంఠమన్నట్టిచోఁ, జిరకాలంబు భవ
త్పదంబులు మదిం జింతించుపుణ్యాత్మకుల్,
విరజావాహిని దాటుటేమరుదు గోవిందా
రమాధీశ్వరా. 60

శా. అగ్రత్వంబొకయింతలేక సముఁడై యత్నప్రయ
త్నంబుతో, యగ్రాహ్యంబులుమాని దేశికక
టాక్షారాధనసంపన్నుఁడై, జాగ్రత్స్వప్నసుషు
ప్తులందు మిముఁ గాంచుం గొల్చుపుణ్యుండు

ద్వా,విప్రగ్రామణ్యుఁడు విష్ణులోకమున గోవిందా
రమాధీశ్వరా. 61

శా. బౌద్ధగ్రాహ్యకుమంత్రతంత్రముల సంపాదించి
బోధించుదు, ర్బుద్ధుల్ తెల్పినత్రోవలం జనక
సంపూర్ణాగమాంతార్థ వా,సిద్ధాంతంబు స్పష్టం
బుగాఁ దెలిసి మీసేవానుకూలాత్ముఁడై, వృద్ధా
చారపరుండు గావలయు గోవిందా రమాధీ
శ్వరా. 62

మ. నడువంగావలె విష్ణుతీర్థములకున్ నారాయణా
బ్రహ్మమున్, దడవంగావలె మీప్రసాదము
మహాతాత్పర్యచిత్తంబుతో, నడువంగావలె
హీనకర్మచయమున్ నానావిహారంబులన్, విడు
వంగావలె మీప్రపన్నులకు గోవిందా రమా
ధీశ్వరా. 63

శా. పాట్టాసత్యమనా ప్రసిద్ధమిదియేపో ధన్యులై
యుందురే, పుట్టనొల్లరు చావనొల్లరు జగ
త్పూజ్యుల్ భవత్సేవకుల్, ధట్టప్రౌఢకృతాంత
కింకరగదాదండానలజ్వాలచే, బెట్టంబొందక
సార్వకాలమును గోవిందా రమాధీశ్వరా. 64

శా. శ్రీరామానుజదేశికోత్తమ మహాసిద్ధాంతమార్గ
క్రియా, సారాచారవిశేషతీర్థతనుఁడై ప్రాంతం

బులో నెప్పుడున్, క్రూరతత్వంబు శమింపకుండిన
వివేకుల్ చూతురాపుణ్యునిన్, పీరేమన్న పురా
తిశైత్యమది గోవిందా రమాధీశ్వరా. 65

శా. గోత్రంబొక్కటి కేలనూనితివి మాగోత్రంబు
వారందఱున్, గోత్రానేకపరాయణుండవనఁగా
గోత్రంబు వారందఱున్, చిత్రంబౌగదయేమిచె
ప్పుదుఁగురుక్షేత్రంబునందోత్రమున్, వేత్రంబుం
గొని తేరుదోలితివి గోవిందా రమాధీశ్వరా. 66

శా. మాయింతున్ దురితంబులన్ గురుకృపన్ మ
త్కీర్తిచంద్రప్రభల్, గాయింతున్ భవదీయపద్య
ములుదిక్కాంతాకపోలంబులన్, వ్రాయింతున్
బరవారణాంకుశము మారామానుజుండంచు
నే, వేయింతున్ జయభేరి లోకముల గోవిందా
రమాధీశ్వరా. 67

మ. అదలింతున్ గుటిలారిసంఘములఁ బ్రాణాంపాన
సంధానినై, కదలింతున్ నిజమూలకుండలిని
మోక్షశ్రీఫలప్రాప్తికై, బొదలింతున్ భవదీయ
మూర్తిలతికన్ బోధాలవాలంబుగా, విదలిం
తున్ బహుజన్మదుఃఖముల గోవిందా రమాధీ
శ్వరా. 68

శా. త్రెంతున్ బ్రాకృతకర్మబంధముఁ బ్రబోధింతున్

భవద్భక్తి గల్పింతుఁ మానసభద్రపీఠము సమ
ర్పింతుఁ విభూషాదు లర్పింతుఁ శ్రీగురుమం
త్రమార్గమునఁ జర్చింతుఁ మహామూర్తి సేవిం
తుఁ నీచరణాంబుజద్వయము గోవిందా రమా
ధీశ్వరా. 69

శా. ఒప్పింతుఁ నిజధర్మకర్మచయముఁ యుష్మత్ప్రి
యార్థంబుగా, రప్పింతుఁ భవదంఘ్రియుగ్మము
మనోరాజీవపీఠంబుపై, మెప్పింతుఁ మహనీయ
భాగవతులఁ మీపాదభాస్వంతుచే, విప్పింతుఁ
హృదయాంధకారమును గోవిందా రమాధీ
శ్వరా. 70

శా. విఘ్నేశుండు సనత్కుమారుఁడు చతుర్వేదం
బులుఁ బ్రహ్మాయుఁ, విఘ్నేశానుజుఁడైనషణ్ము
ఖుఁడు దేవీయుక్తుఁడై వేడుకఁ, విఘ్నేశుఁ
డగఁగన్నతండ్రి మిము మీవిఖ్యాతివర్ణింపఁగా,వి
ఘ్నం బెన్నఁడు లేదు మీకృతికి గోవిందా రమా
ధీశ్వరా. 71

మ నిజరూపంబున నింతవాఁడవని వర్ణింపంగ నొం
డేల స, ర్వజగత్పూర్ణుఁడ వౌట సాటుగద దూ
ర్వాగంధపుష్పాక్షతల్, గజచర్మాంబరజూటకోట
రమునఁ గాన్పించె మోకాట నా,విజయుండీశ్వ
రపూజనేయుటయు గోవిందా రమాధీశ్వరా,72

మ. ఫలితౌదుంబరశాఖిచందమున నీబ్రహ్మాండజా
లంబులో, గలమీఁదివ్యవిభూతిజీవులను వక్కా
ణింప శక్యంబె తత్ఫలసంకీలితతన్మహీరుహామహా
త్వంబెన్నఁగా శక్యమే, విలయార్కానలకోటి
తేజహరి గోవిందా రమాధీశ్వరా. 73

శా. ఐశ్వర్యప్రదమంత్రతంత్రములు వశ్యాకర్షణో
చ్చాటనల్, విశ్వాసంబునఁజేయఁబూనక సదావి
జ్ఞానసంపూర్ణుఁడై, శశ్వన్మోక్షఫలప్రదాతయగు
నాచార్యాన్వయగ్రామణిన్, విశ్వశ్రేష్ఠునిగా
నెఱుంగవలె గోవిందా రమాధీశ్వరా. 74

శా. త్రయ్యంతార్థవిచారగవ్య భగవత్సంబంధదీ
క్షాంగిద్వయి, జియ్యాళ్వారిమహాప్రబంధనిగమశ్రీ
సూక్తినిం దేలియున్, లియ్యంబైనరుచిప్రపన్ను
లయెడన్ లేకున్నఁదచ్చిహ్నముల్, వెయ్యారైన
ను మీఁదుమిక్కిలివి గోవిందా రమాధీశ్వరా.

మ. అమితంబవ్యయమాదిమూలరుచిరం బానంద
కందంబును, త్తమమాచార్యకటాక్షలబ్ధపరిశుద్ధ
జ్ఞానవిద్యానిధా, నము పంచోపనిషత్స్వరూప
ము ప్రపంచజ్యోతియంచున్ మిము, న్విమలా
చారధురీణులెన్నుదురుగోవిందా రమాధీశ్వరా.

శా. వింటిన్ నీభుజశక్తిదానవులదోర్వీర్యంబు మా

యింపంగ బూ, వింటగా లోకము లెల్ల గెల్చు త్రిజ
గదీశ్వరుండు మీపట్టి పూ, వింటగా బుట్టినప్రౌఢ
మీకరుణచే నిన్నింటికిగా గర్తయే, వెంటగా
మీసవతన్యదైవములు గోవిందా రమాధీ
శ్వరా. 77

మ. శ్రితమంత్రాక్షరదివ్యమంగళమహాశ్రీమూర్తి వే
దార్ణవా,మృతసారోపనిషత్స్వరూపవనసీరేజాత
భృంగంబు సం,భృతపాపౌఘదవానలాంబుదము
భూరిబ్రహ్మకైవల్యసం,వృతమంచుగా మిము నా
ర్యు లెన్నుదురు గోవిందా రమాధీశ్వరా. 78

మ. బడిగా వేల్పులనెన్న నేటికి కితఁడే బ్రహ్మణ్యదైవం
బు క, వ్వడికిం జూపఁడె విశ్వరూప మని దివ్య
జ్ఞానసంపన్ను లెప్పుడు మీమూర్తి భజింతు
రాత్మల భవాంభోరాశిలోనుండియుగా, వెడ
మాయం బెడబాసి ధైర్యమున గోవిందా రమా
ధీశ్వరా. 79

మ. పొగచుట్టుండినవహ్ని చందమున నీభూలోకపూ
ర్ణుండవై, జగదుత్పత్తికి రక్షణంబునకు శిక్షావృ
త్తికిం గర్తవై, పొగడగా మించితి వెల్లలోకము
లలోఁ బుష్పంబులంగల్గుతా, వగ వెన్నంగల
నేతిచందమున గోవిందా రమాధీశ్వరా. 80

శా. వాగర్థంబులభంగిఁ బాయకజగద్వ్యాప్తుండవై
ప్రాణిలోఁ, జేగంబోలి శరీరకోశములలో
జీవాత్మవై యాత్మవై, యోగం బెప్పుడు కల్గియుం
డక సముద్యోగంబునన్ ముక్తికై, వేగం బేటికి
భక్తకోటికిఁక గోవిందా రమాధీశ్వరా. 81

మ. అభయంబన్న బలిన్ విభీషణు ధ్రువున్ ఆచంద్ర
తారార్కమ్మై, విభులై యుండఁగ మూఁడులో
కములకున్ వేదాంతరాయుండవౌ, ప్రభుర
త్నంబవుపుణ్యమూర్తివి జగద్రక్షాధురీణుండ వీ,
విభవంబున్నదె యెల్లవేల్పులకు గోవిందా
రమాధీశ్వరా. 82

శా. తృష్ణాదూరులు నిత్యశాంతులు బృహద్వేదాం
తసారైకవ, ర్తిష్ణుల్ సత్యతపోగరిష్ఠులు సమా
ధిజ్ఞాననిష్ఠుల్ మహా, జిష్ణుల్ వ్యాసపరాశరా
దులు మదిం జింతింతు రెల్లప్పుడున్, విష్ణుబ్రహ్మశి
వాఖ్యుఁడంచు మిము గోవిందా రమాధీశ్వరా.

శా. త్రిణ్మార్తిన్ శశిఁగన్న దేవు నణుమాత్రీభూతు
లం జేయుమీ, ప్రాణ్మాహాత్మ్యముగల్గనట్టిపరమబ్ర
హ్మణ్యజీవాత్మనై, త్రిణ్మోహాదులఁజిక్కినాఁడ శర
ణార్థింజూచి రక్షింపు మీ, విణ్మాత్రోజ్జ్వల దేహ
భాజనుని గోవిందా రమాధీశ్వరా. 84

మ. గయకుం బోవగనేల కాశికి చనంగానేల భాగీ
రథీ, నియతస్నానముఁ జేయనేటికి మనోనేత్రం
బున దత్త్వని,శ్చయరాద్ధాంతనిరూఢి నిన్నుఁ
గనుఁగో సర్వజ్ఞుఁడౌగాదె భూ,వియదంభోనల
వాయురూపధర గోవిందా రమాధీశ్వరా. 85

శా. రంజిల్లన్ భవదీయరూపము మనోరంగంబునం
గాంచి మీ,యంజం డాగినయోగికిం బొడము
సమ్యజ్జ్యోతిసంసక్తియున్, కంజాతాక్షులు దివ్య
రత్నములు బంగారంబులున్ జీరలున్, వింజా
మర్లును వాహనంబులును గోవిందా రమాధీ
శ్వరా. 86

శా. పణ్యాహారశిలోంఛవృత్తియుఁ దపోవ్యాపార
ముల్, పంచభి,క్షాన్యాయంబులు తీర్థయా
త్రలు మహాశాస్త్రార్థవాదంబులున్, సన్యాసత్వ
ము రిత్త మీచరణకంజధ్యానరూఢిన్ మనో,
విన్యాసంబునఁ గూడకున్న హరి గోవిందా రమా
ధీశ్వరా. 87

మ. ఘనకర్పూరము మెత్తినన్ బురదలోఁగన్ బూ
సినన్ భిక్షుసే,యను రాజాన్నము దెచ్చిపెట్టి
నను కూరాకే సమర్పించినన్, తనుదీవించిన
తిట్టినన్ దడయఁ డెంతన్ లక్ష్యశీలుండు తా,విని

చౌదుఁగ గని గ్రుడ్డియుఁగ వెలయ గోవిందా
రమాధీశ్వరా. 88

శా. బోధాగ్రంథము లాదరించి చదువంబోఁబోక
మిథ్యామనో, వ్యాధింజెందక నిత్యముఁగ శ్రుతి
విరుంధచ్ఛాయయాఁ కాలుసే, బాధంబొందక
మిమ్ముగొల్వవలె సద్భక్తుండు సంతోషియై, వేద
స్తుత్య పదారవింద హరి గోవిందా రమాధీ
శ్వరా. 89

శా. ఆధారంబు నపాన మూర్ధ్వగతి నత్యంత ప్రయ
త్నంబుతో, స్వాధిష్ఠానము మీఁదికిం జొనిపి
ప్రాణాపానముల్ కుంభక, ప్రాధాన్యంబున నిర్వ
హించి సుగుణబ్రహ్మానురక్తిఁ మనో, వీథిఁ మి
మ్ము భజింతు రుత్తములు గోవిందా రమాధీ
శ్వరా. 90

శా. క్రోధావేశనిరూఢమానసులుదుర్గోష్ఠీసమేతుల్
మనో, బోధాయుక్తులు సర్వవర్జితులు ప్రాపుల్
సత్వరగ్రస్తులై, సాధుప్రాణులహింసనేతురు వృ
థాసంసారమాయాపురీ, వీథీనాటక మాత్మ నమ్మి
హరి గోవిందా రమాధీశ్వరా. 91

శా. అక్రూరస్థితినుండఁగాపలయు రాజాస్థానమధ్యం
బునఁగ, వక్రింపంబని లేదు ధర్మపదవిఁ వక్రింపఁ

గావచ్చినన్, శుక్రాచార్యులకన్నుఁ బోఁజూనుపవే
సూటిం గుశాగ్రంబుచే, విక్రీతాఖిలలోకజాత
మున గోవిందా రమాధీశ్వరా. 92

శా. అభ్రప్రాయశరీరకామకృతకర్మాయత్త సంసార
శం, కుభ్రాంతాత్మకులైన వంచకులనేకుల్దవ్వందవ్వ
శీలుర్ పర, శ్వభ్రాన్వేషణబుద్ధితో సమధికాశా
పాశనిర్వ్యాఘ్యథధీ, విభ్రాంతుల్ మిముఁ గొల్వ
నోపుదురె గోవిందా రమాధీశ్వరా. 93

శా. కొండల్ వంటికవీశ్వరుల్ శతకముల్ కోటాన
కోట్లుంతరున్, మెండై నిన్నును జెప్పఁబూనిరిగ
దా మీసాటిరాదొక్కటే, వండేనేర్పులఁ జె
క్కుభంగులరుచుల్ వర్తింపవే శాకముల్, వెం
డిన్ నామన వాలకింపఁదగు గోవిందా రమాధీ
శ్వరా. 94

శా. అచ్చంబైనభవత్ప్రసాద మతిభక్త్యావేశపూ
ర్ణాత్ముఁడై, నిచ్చంగ్రోని మర్త్యుఁడేమఱక నిన్నే
కీర్తనల్ చేయవా, క్రుచ్చంగాఁబనియేమి పాతక
ము లాక్రోశింపవే పోవుచో, విచ్చున్మార్గ విరాళి
మాన్యగతి గోవిందా రమాధీశ్వరా. 95

శా. మిన్నుల్ ముట్టిన దుగ్ధవార్ధినడుమన్ విహారుం
ట ప్రేపల్లెలో, వెన్నల్ నేతులుపాలుమ్రుచ్చిలుట
కున్ వేడ్కయ్యెనో మీకు, నోయున్నా గోపవధూ

టులంగలసి సయ్యాటంబులాడంగ నీ, విన్నా
ణంబులు విన్నఁ జోద్యములు గోవిందా రమాధీ
శ్వరా. 96

శా. ఇండ్లన్ గాపురమున్న గోపికల పాలిండ్లంటినా
వంచు రో, కండ్లన్ రోళ్లను బాఁదినన్ వెఱపుమీ
కావంతయున్ లేక పెం,డ్లిండ్లన్ జేయనివత్సలన్
బలిమిఁ గూర్చిన్ విప్రభావంబు లా, వేండ్లున్ మా
డలు పోల బెట్టితివా గోవిందా రమాధీశ్వరా.99

శా. రోలం గట్టిన తల్లి కోలఁగొలఁదిన్ మ్రోవంగ చే
యెత్తినన్, రోలంబాలకఁ జూచి భీతకుఁడవై రో
లుద్ధతిన్ లాగి మీ, హేలాసత్త్వముఁ జూపి పే
ర్లు పెకలన్ యిర్మద్దులన్ ధాత్రిపై, ప్రీలంగూ
ల్చితి పిన్నపాపఁడవె గోవిందా రమాధీశ్వరా.

శా. వెళ్లన్ దోలుక పోయి లేగల రణోర్విన్ మేపి
కాళిందిలో, నీళ్లం బెట్టఁగఁ బోయి చల్దిగుడువన్
నీతోడి గోపార్భకుల్, వెళ్లం జూచుచుఁ గండ్లు బె
ట్టుకొని మీ వెన్వెంట నే తేర ను, వ్విళ్లూరించుట
నామది దండలఁతు గోవిందా రమాధీశ్వరా. 101

శా. హస్తాబ్జంబుల వేణుదండమధురాస్వద్ధంబు గావిం
చి మీ, కస్తూరీతిలకంబు లేఁజెమట దోఁగన్ గాన
ముల్ చేయవే, అస్తోక స్తనభారముం గదల నా

ట్యంబాడుగోపాంగనా, వి స్తీర్ణాతీసరోజమిత్రుఁ
డవు గోవిందా రమాధీశ్వరా. 102

శా. కాళిందీతటిసీనవాంబుజపరాగచ్ఛన్నబృందావనీ
కేళీ పుష్పితమాధవీమృదులతాగేహంబులన్
వల్లవీ, నాళీకాక్షుల నాదరించితి వనూనాలింగలీ
లానిశా, వేళన్ సంగమసౌఖ్యముల్ మఱపి గో
వింబా రమాధీశ్వరా. 103

మ. శివుఁడున్నాఁడు పురోపకంఠమున నాచేతుల్
సహస్రంబు నే, భవపాదాంబుజభక్తులందసముఁ
డన్ బాణాసురాఖ్యుండ నా, సవతెవ్వాఁడని
ధిక్కరింపఁగను హస్తద్వంద్వముల్ సిక్కఁగా,
వివశుంజేయదె మీసుదర్శనముగోవిందా రమా
ధీశ్వరా. 104

శా. చంచత్కాంచనకర్ణకుండలభుజాసంఘుర్ణివై వే
ణువున్, కించిత్కుంచితకోమలాధరముతోఁ గీ
లించి మీటింపుచున్, కాంచీదామనిబద్ధరత్న
రుచి మత్కళ్యాణచేలంబుతో, వేంచేయంగదవ
య్య నామదిని గోవిందా రమాధీశ్వరా. 105

మ. ప్రకృతిభ్రాంతవిమూఢచిత్తులకుఁ జేరన్ రాక
ధర్మార్థకా, మకృతాచారుల కందరానిమునిగ
మ్యంబైనకైవల్యమున్, సకృదుచ్చారితతావకీన

మనురాజ్యం బిచ్చు నీథాత్రిపై, వికృతింబొందె
డివేళ జీవులకు గోవిందా రమాధీశ్వరా. 106

శా. వింటం జెల్లదు విష్ణునామమని విద్వేషంబుతో వీ
నులం, ఘంటల్ గట్టి ఘణంఘణంఘణఘనంగా
భూమివర్తించు నా, ఘంటాకర్ణున కిచ్చినాఁడవు
భవత్కైవల్య తేజంబులం, వింటే మోక్షముగ
ల్గుటేమరుదు గోవిందా రమాధీశ్వరా. 107

శా. గట్రాలం బెనుకానలం గుహల గంగాసింధుదే
శాదులం, వట్రాగావుల దేహమెల్ల బడలం
వర్తింపుచుం మేరువుం, జుట్రానెన్న ?విమార్గుల వ
చ్చినను నస్సిద్ధుండుగాఁడేని నా, వేట్రావాని
ప్రయాస మంతయును గోవిందా రమాధీ
శ్వరా. 108

రమాధీశ్వరశతకము సంపూర్ణము.

పీ ఠి క.

భక్తచింతామణిశతకమును వ్రాసినకవి కూచిమంచి సోమసుందరుఁడు. ఈకవి కోనసీమయందలి సప్తగోదావరిమధ్యముననున్న పలివెలగ్రామనివాసి. కవి తననివాసస్థానమును నీశతకమునం దీవిధముగాఁ జెప్పెను.

> పల్వేలపూర్ధామ... ప. 5.
>
> మహాగౌతమీవిలసత్తీరతలస్థపల్వేలపురీ
>
> విఖ్యాతవాసుండ... 108

ఈకవి వ్రాసిన యితరగ్రంథములలో కొప్పులింగేశ్వరశతకము మాత్రము ప్రకృత ముపలభ్యమై యున్నది. సోమసుందరకవిని గూర్చినవృత్తాంత మింత కెక్కుడు తెలియరాదు. ఈకవి సుప్రసిద్ధులగు కూచిమంచి తిమ్మకవి జగ్గకవి సోదరుల కావలివాఁడై యుండును. ఎంతకాలముక్రింద నీకవి యుండెనో యేయేగ్రంథములురచించెనో తెలియుటలేదు. పల్వేలపురీవిఖ్యాతవాసుండ ననుటచే నీకవిపల్వేలనివాసి యని స్పష్టముగాఁ దెలియుచున్నది. కవి కూచిమంచి తిమ్మకవివంశీయుఁడు గావున కౌండిన్యసగోత్రుఁడ నియు నాపస్తంబసూత్రుఁ డనియుమాత్రము తెలిసికొనవచ్చును.

పలివెల సుప్రసిద్ధమగు శివక్షేత్రము. ఇట రెడ్డివీరులు నెలకొల్పిన శాసనములు పెక్కులుగలవు.

భక్తచింతామణిశతకమున మొదటి యిరువది మూఁడుపద్యములలో నంత్యనియమాలంకారముం టచేఁ బద్యములు చదువఁ జవులూరుచున్నవి. కడమపద్యములలో శివలీలలు పురాణకథలు నభివర్ణింపఁబడినవి. శతకమునందలి కవితాధార మనోహరముగ నిరర్గళముగా నున్నది. కవి యీశతకమునందు మత్తేభవృత్తములు శార్దూలవృత్తములు వ్రాసి, య ట్టుల వ్రాయుటకుఁ గారణ మీక్రిందివిధముగా మనోహరముగాఁ జెప్పియున్నాఁడు.

> నీవు వెలయన్ మత్తేభశార్దూలచర్మములం బ్రీతి
> వహింతు గాన నిపుడే మత్తేభశార్దూలపద్య
> ముల నీ కుపహార మిచ్చితి...

కవి తాను నియోగియు బీదవాఁడునై యుంటచేఁ గాఁబోలును ఎనుబదియొనిమిదవపద్యమున నియోగియై జనించుటయు నందు దరిద్రుఁడగుటయుఁ బాపహేతువని చెప్పినాఁడు. పద్యములందలి భావములు శైలి మనోజ్ఞముగా నుంటచే నీశతకములసంపుటమునం దీభక్తచింతామణిశతకమును జేర్చి ప్రకటించితిమి.

ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

నందిగామ
23-10-25.

శ్రీ ర స్తు.

కూచిమంచి సోమసుందరకవికృత

భక్తచింతామణిశతకము.

శా. శ్రీమద్భూమిధరాధిరాజతనయా చిత్తాంబుజ
ద్యోమణీ,వ్యామోహార్ణవతారణైకతరణీ బాలేం
దుచూడామణీ, ప్రేమాభ్యంచితకంకణీకృతఫణీ
బృందారకగ్రామణీ, స్వామీ నామదిఁ బాయ
కుండు శివసాంబా భక్తచింతామణీ. 1

మ. నతగీర్వాణ మురారిబాణ కృతనానాలోకనిర్మా
ణ సం,తతసర్వోపనిషత్ప్రమాణ త్రిజగత్కల్యా
ణ సద్భక్తసం,తతిసంత్రాణధురీణ పుంగవలస
త్కంషాణ భాస్వన్మహా, పతితోద్ధారకళాప్రవీణ
శివసాంబా భక్తచింతామణీ. 2

శా. రాజద్దివ్యధునీతురుంబ మునిహృద్రాజీవరోలంబ
నా, నాజీవాత్మభిదావిడంబ పరమామ్నాయస్త
వాలంబ నీ, రేజాతాక్షమహాకదంబ దురితా
ద్రిప్రచ్ఛిదాశంబ వి,భ్రాజద్భక్తజనావలంబ శివ
సాంబా భక్తచింతామణీ. 3

మ. ఘనవైశ్వానరదృగ్లలాట విలసద్గంగాజటాజూట
పా, వనరౌప్యాచలకూట వేదచయభాస్వద్ఘోట
లోకవ్రజా, వనలీలాధృతకాలకూట హతగర్వ
గ్రస్తదోషాట శో, భనచంద్రార్ధకళాకిరీట శివ
సాంబా భ... 4

మ. నలినీబాంధవకోటిధామ రిపుసేనాభీమనిష్కామ
ని,ర్మలధామా హతకామవిద్వదభిరామారామ
సుత్రామ గీ, తలసన్నామ విపద్విరామ నిజభక్త
స్తోమ సుక్షేమ ప,ల్వలసద్గ్రామ లలామధా
మ శివ... 5

మ. విలసద్భద్రతురంగ రంగదజహద్విజ్ఞానయోగా
తిని, ర్మలయోగిప్రియసంగ సంగరరిపుప్రాణా
నిలాహారకృ, ద్బలవద్బాణభుజంగ జంగమపురీ
దాహక్రియాచంగ ప, ల్వలపుర్యంబుజసంగిభృం
గ శివ... 6

మ. స్వవశోద్యజ్జగదండ దండధరగర్వధ్వాంతమా
ర్తాండ తాం, డవలీలాధుతకాండ కాండచయ
దీర్ణక్రూరవేదండ జ్ఞే, యవిధాసంవిదఖండ ఖండ
శశిచూడాలంక్రియాభోగవై, భవవిఖ్యాతసుర
ప్రకాండ శివ... 7

మ. అలఘుశ్రీకరసుందరాంగ కరుణోదారాంచితా

పాంగని,స్తులకారుణ్యయుతాంతరంగ హిమవ
త్పుత్రీపరిష్వంగ మ,త్తలతాంతాశుగగర్వభంగ
మునిహృత్పంకేజసారంగ ని,ర్మలగంగాకలితోత్త
మాంగ శివ... 8

మ. నిలయీభూతబుధాంతరంగ త్రిజగన్నిర్మాణర
క్షాదిని, స్తులకార్యాభినయప్రశస్తవిచలద్భ్రూ
భంగ భక్తవ్రజో, జ్జ్వలచిత్తాంబుజమత్తభృంగ
సముదంచత్కోటికందర్పకో, మలరేఖాయుత
మంగళాంగ శివ... 9

మ. జలజాతప్రభవాచ్యుతాదిసుమనస్సందోహసం
స్తూయమా, నలసన్మంగళదివ్యవేష గిరికన్యా
చిత్తసంతోష యు, జ్జ్వలబాలేందుకళావిభూష
కరుణాసంపోషితాశేషని, ర్మలకారుణ్యసుధీవిశే
ష శివ... 10

మ. కలశీసంభవగౌతమాత్రిశుక మార్కండేయభృ
గ్వాదిమౌ, నిలలామావళిగీయమానమహిమో
న్మీలత్సుధామాధురీ, లలితాత్మీయకథాప్రసంగ
శ్రితకైలాసాంచలోత్సంగ భూ, వలయాభంగ
శతాంగ లింగ శివ... 11

మ. స్వవిభానిర్జితకోటిసూర్య పరతత్త్వజ్ఞానదాచా
ర్యలో, కవితానావనకార్య దీనజనరక్షావిశ్రుతా

దార్య వి, ష్ణువిధీంద్రాద్యనివార్య వీర్యసకలస్తో
త్రార్హచాతుర్య భ, వ్యవిమోక్షప్రదకీర్తిధుర్య
శివ... 12

మ. కలిదోషఘ్ననిజప్రసంగ త్రిజగత్కందాయమా
నాంగ దు, ష్కలుషాదభ్రతమఃపతంగ బుధ
హృత్కాసారచక్రాంగని,శ్చలసుధ్యానపరాయ
ణార్యభవపాశప్రచ్ఛిదాచంగ కే, వలవిజ్ఞానమ
యాత్మసంగ శివ... 13

మ. కృతనానాజగదింద్రజాల త్రిజగద్గీతాభిధాజా
ల సం, తతభక్తావనలీల ఘోరభవసంతాపార్తిని
ర్మూల వ, ర్ధితసత్కీర్తివిశాల శైలవరపుత్రీలోల
దీనావనా, ప్రతిమోద్యత్కరుణాలవాల శివ. 14

మ. పరతత్త్వోపనిషద్విహార వినమద్భక్తౌఘమందార
దు, స్తరసంసారభయాపహార జగదాధారా
గుణోదార భా, సురనామామృతసార నిర్మలప
రంజ్యోతిర్మయాకార స, త్త్వరజోముఖ్యవికా
రదూర శివ... 15

మ. నిజమాయాకృతసర్వలోక వినమన్నిత్యామృ
తాలోక వి, శ్వజగత్పాలనజాగరూక దివిషద్వం
ద్యాంఘ్రినాళీక భ, క్తజనాస్తోకతమోవిమోక
పరిధూతస్వాశ్రితానేక జ, న్మజరామృత్యుభవై
కశోక శివ... 16

మ. పరసంత్రాసకరప్రతాప శమితబ్రహ్మాదిసంతాప
దు,ర్భరమోహాంధతమఃప్రదీప విలసద్భర్మాద్రిరా
ట్చాపశ్రీ,కరసత్కీర్తికలాప నిత్యనిజభక్తవ్రాతని
క్షేప చి,త్పరమానందమయస్వరూప శివ... 17

మ. నతభక్తవ్రతకల్పభూజ విలసన్నానాజగద్బీజ ర,
క్షితగీర్వాణసమాజ పావనతరశ్రీమత్పదాంభో
జ వ,ర్ణితకోటిగ్రహరాజతేజ కరుణానిర్వ్యాజ
దీనావన, వ్రతపారీణ సురారిరాజ శివ... 18

మ. సవిలాసాగతదక్షయాగ భవమోక్షప్రాభవా
భోగ హై,మవతీసంగతవామభాగ సకలామ
ర్త్యావనోద్యోగ సా,ధువరానందకరాత్మయోగ
దృఢచేతోభూవపుర్దాహసం, భవభస్మోల్లసితాం
గరాగ శివ... 19

మ. అవనీభృత్తనయాకళత్ర సమరజ్యాఖండితామి
త్ర దు,ర్భవదుఃఖాంబుధియానపాత్ర సితభాస్వ
ద్గాత్ర పంకేజబాం,ధవచంద్రానలనేత్ర నిర్మల
జగత్కల్యాణచారిత్ర స,త్ప్రవరస్తోత్ర జగత్ప
విత్ర శివ... 20

మ. అమితశ్రీకరసుప్రసాద నిజభక్తాభీష్టదాహ్లాద
య్యా, గమసంచారవినోద దీనజనరక్షానంతతా
మోద దు,ష్టమహాపాపవిభేద ఘోరభవపాశ

చ్ఛేద బ్రహ్మాచ్యుత, ప్రముఖాభ్యర్చితపాద
శ్రీద శివ... 21

మ. పదపద్మార్చకకల్పవృక్ష త్రిజగత్పాపచ్ఛిదాద
క్ష దు, ర్మదదైతేయవిపక్ష విశ్వలయనిర్మాణావ
నాధ్యక్ష చం, ద్రదినేంద్రజ్వలనాక్ష భక్తనివ
హాభ్యుద్భూరిసన్మంగళ, ప్రదరాజత్కరుణాక
టాక్ష శివ... 22

మ. ధవళాంచద్దరహాస మానిహృదయాంతర్వాస
నిస్సీమవై, భవకైలాసనివాస భూరినిజసద్భక్తా
వనోల్లాస స, త్ప్రివరస్వాంతవికాస భాస్వదఖి
లబ్రహ్మాండభాండావళీ, భవరక్షాలయకృద్విలా
స శివ... 23

శా. మున్నా ఘోరహలాహలాగ్ని త్రిజగంబుల్గాల్ప
నీవంతట, న్వెన్నుండాదిగ వేలుపుల్మొఱలిడ న్వే
వచ్చి నీవావిషం, బన్నాఁడాని జగంబుఁ గాచి
తటయన్నా యెన్న నీకన్న నా, పన్నత్రాణపరా
యణుల్గలరె సాంబా భ... 24

శా. సారోదారసుభక్తి బాణుఁడు నమస్కారంబు
గావించి యిం, పారన్వేఁడిన వానియింట సకు
టుంబారూఢిగానుంటి వి, ట్లేరీ భక్తమనోరథం
బు లిడువా రివిశ్వమం దెంతయు, న్బారంజూచిన
నీవకాక శివ... 25

మ. క్షితిలోఁ బల్మఱు బోయకన్నఁ డిడునుచ్ఛిష్టోప
హారంబుల, బ్రతిమప్రీతిఁ బరిగ్రహించి యపవర్గ
ప్రాప్తుఁ గావించితౌ, పతితోద్ధారకళానిరూఢబి
రుదప్రఖ్యాతికిం జూడ నీ, ప్రతిలేఁ డెవ్వఁడు
దైవకోటి శివ... 26

శా. రిక్తాచారుఁ డొకండు పేర్మి శివరాత్రి న్వేశ్య
తోఁగూడి సం,సక్తిం దత్కుచసీమ నీకు నొకపు
ష్పంబుంచి యర్పించినన్, రక్తిం బ్రోచితి వౌర
భక్తసులభప్రఖ్యాతి నీయందెసు, వ్యక్తంబైనది
గాని లే దెచట సాంబా భ... 27

మ. అరుదార న్శివరాత్రియందొకఁడు చౌర్యాసక్తి
యుష్మద్గృహాం, తరదివ్యస్థలి జాగరూప్తి గను
మాత్రన్ముక్తుఁడై యేగని, న్నిరతాసక్తి భజించు
వారికరుదా నిర్వాణలక్ష్మీవిని, ర్భరసంశ్లేషసు
ఖాబ్ధిఁ దేలుటకు సాంబా భ... 28

మ. సురలాస న్సురగ్రోలు వేళ గములౌచు న్వచ్చి
రే గాని వా, రరయన్ లోకహితార్థ మాగరళ
మింతైనం దినంజాలరె, వ్వారు లోకేశ్వర నీవు
దక్క నిఁక విశ్వత్రాణ సామర్థ్యమె, వ్వారికైన
న్గలదా త్వదన్యులకు సాంబా భ... 29

శా. భక్తింబాయక ఫల్గునుండు భజియింప న్మెచ్చి దేవీ

సమా, యుక్తిన్నీవు కిరాతవేషమునరా నుద్వృ
త్తిఁ బోరాడి య, వ్యక్తుండై ప్రహరించినంత
వరలాభంబిచ్చినావయ్యా నీ, భక్తానుగ్రహ మేమి
చెప్ప శివ... 30

మ. గరిమ న్నీశరణంబునొచ్చినను మార్కండేయు
రక్షించి దు, ర్భరవైవస్వత భీతిమాన్పి తఁట నీ
వాత్సల్య మెన్నంగ నా, తరమా నీచరణానతార్థి
జనసంత్రాణైకదీక్షావిని, ర్భరభాస్వద్బిరుదంబు
నీకతగు సాంబా భ... 31

మ. అలకాధీశునకిచ్చినావు నవసంఖ్యాకాక్షయశ్రీని
ధుల్, జలజాతాక్షునకిచ్చినావు నిజభాస్వద్దివ్య
చక్రంబుఁ బెం, పలర న్వ్రజికొసంగినావతులది
వ్యప్రాభవం బౌభళీ, బళి నీసాటివదాన్యుఁ
డేఁడి శివ... 32

శా. బాధామర్షతబ్రహ్మమూర్ధముఁ దృణప్రాయంబు
గాఁద్రుంచియు, న్గాఢంబౌకృప సాలెపుర్వునకు
మోక్షంబిచ్చియుణ్ మించితౌ, రూఢిం జెప్పఁగ
నేల తక్కినసుపర్వ ల్నిగ్రహానుగ్రహ, ప్రౌఢి
న్నీకు సమాన మెవ్వారిఁక సాంబా భ... 33

మ. గురుపత్నీగమనోగ్రపాతకకళంకుండైన చంద్రుం
డు నీ, శరణన్నంతనె నెత్తిఁబెట్టుకొని వాత్స

ల్యంబు సంధిల్లఁగాఁ, బరిరక్షించితి విట్టియా
శ్రితకృపాపారీణు లింకెందునుం,బరికింప న్మఱిలే
రిఁకెవ్వరును సాంబా భ... 34

శా. లేరే వేలుపు లెందఱేని మిగుల న్లెక్కింప వారె
వ్వారుం, గారుణ్యంబున భక్తవత్సలత మోక్ష
ప్రాభవారూఢినిం, పారం దావకదివ్యసన్మహిమ
లక్షాంశంబునంబోలలే, రౌరా మ్రొక్కిన నీకె
మ్రొక్కవలె సాంబా భ... 35

మ. గ్రహరాజుం గని నీవు పండులురులంగా గొట్టు
నవ్వేళ నే, గ్రహచారంబులుఁ జాలకుండె మఱి
యాబ్రహ్మోత్తమాంగంబు బల్, రహినీచేఁ దెగ
నేవిధాతనొసటన్ వ్రాసె న్భవద్దివ్యస, న్మహిమ
ప్రాభవ మింతెకాక శివ... 36

శా. నీచారిత్రము బల్విచిత్రముగదా నీసేవకశ్రేణికిం
జౌచిత్రాంబరరత్నభూషణసుధాహారాదికంబిచ్చి
నీ,వాచర్మాంబర మస్థిమాలయు విషాహారంబుఁ
గైకొంటి వా, హా చాతుర్యము చెప్పఁగాఁ
దరమె సాంబా భ... 37

మ. అణుమాత్రంబుఁ దలంప వాద్విజవధాద్యత్యం
తఘోరాఘముల్,కణమైనం బరికింపఁబోవు ఘన
రాగద్వేషలోభాదులన్, గణనంజేయవు జాతిధ

ర్మవిధిభంగంబుల్ రవంతేనియుం, బ్రణతాభీష్టవ
రంబు లిచ్చుతటే సాంబా భ... 38

మ. గరిమ న్విప్రుఁ డొకండు చేత శివలింగంబుంచి
పూజింప నం,తరుపం దజ్జనకుండు గాంచి పడఁదన్న
న్వాఁడు క్రోధాప్తిఁ ద, చ్చరణంబుల్దెగఁ ద్రుంచి
తత్క్షణమ యస్వప్నాకృతిం జెందె నీ, పరిచర్యా
మహిమ ల్విచిత్రములు సాంబా భ... 39

మ. బలభిన్ముఖ్యమరుత్కిరీటమణి దీపశ్రేణి నీరాజితో,
జ్జ్వలపాదాబ్జుఁడవైన నీకు సరిపోల్పన్ దైవము
ల్లేరు శ్రీ,వెలయం గన్గొననీకుసాటి మఱినీవేగాని
విశ్వంబులోఁ, బలుకు ల్వేయునిఁకేల చాల
శివ... 40

శా. శ్రీ రాముండు కపిస్వరూపదివిషత్సేనాసహాయా
దిసం,భారుండై శతయోజనాయతముగా బంధించి
యున్నట్టి యా, వారాశిం దమి నొక్కగ్రుక్క
గను ద్రావం గుంభజుం డోపుటే, పార స్నీపద
భక్తిసన్మహిమ సాంబా భ... 41

మ. తనర న్సర్వసుపర్వులందుఁ బరతత్త్వం బెవ్వరో
సత్యభా, వనతోఁ దెల్పుమటన్న వ్యాసుఁడు
"నదైవం వాసుదేవాత్పరం", బని చేయెత్తివ
చింప నంత నిజబాహాస్తంభనంబైనన, ర్వనిరూఢిం
బరతత్త్వమీవనఁడె సాంబా భ... 42

మ. పురసంహారమఖాపహార నలినోద్భూతోత్తమాం
గచ్ఛిదా, స్మరచాపాంతకనాశ మృత్యుజయభీమ
క్ష్వేళపానాదిదు, ష్కరకృత్యంబులు నీవొనర్చు
కతనన్సర్వేశ్వరుండంచునని,న్బరమామ్నాయము
లెంతయుం బొగడు సాంబా భ... 43

మ. తలఁదావంచుకొనె న్ఫణీంద్రుఁడలిచింతన్వాగ్వరా
రోహావె, ల్వెలఁబాఱె విధియేమితోఁపకయె
నిర్విణ్ణాత్ముఁడై నద్దెస, ల్గలయం గన్గొనుచుండె
గీష్పతియు శంకన్మౌఢ్యముంబూనె ని, న్వలనొప్ప
న్వినుతింపఁజాలమిని సాంబా భ... 44

మ. అలవిత్తేశుఁడు మిత్రుఁడై విమలరౌప్యాహార్య
మావాసమై, బలుమేల్బంగరుకొండ మేటిధ
నువై భాసిల్లు నాసర్వమం, గళ భార్యామణి
యైన నిన్గొలుచుభాగ్యం బబ్బునే యీజగ,
ద్వలయంబందును నెంతవారికిని సాంబా భ...45

శా. కళ్యాణాత్మక మైనచాప మురుభోగశ్రేష్ఠమా
నారి సా, కల్యాణూన రమానివాస మగు సత్కాం
డంబు భద్రప్రదా, మూల్యంబై తగువాహ
నంబు గల నిన్బూజించిన న్భాగ్యసా, ఫల్యం
బౌటరుదే ప్రసన్నులకు సాంబా భ... 46

శా. సత్యజ్ఞానసుఖస్వరూప మగునీ శశ్వన్మహా

త్త్వంబు దా, నత్యంతాద్భుతమై పవిత్రకరమై
యజ్ఞానవిధ్వంసియై, నిత్యశ్రీకరమై చెలంగు
నిదిగో నిక్కంబు సర్వశ్రుతుల్, ప్రత్యక్షం
బుగఁ జాటుచుండు శివ... 47

మ. వెలయ న్సర్వసుపర్వరూప మగు నీ విశ్వస్వరూ
పంబు కే, వలరూఢి న్భజియింపలేక బహుదైవ
భ్రాంతిఁ బెక్కండ్రుమూ, ర్తులసేవింపఁగ వారి
కిం దదుచితోద్యోగానురూపంబుగా, ఫలదానం
బిడు మేటి వీవకద సాంబా భ... 48

మ. అరయ న్భూజలవహ్నివాయుఖరవీంద్వాత్మాష్ట
కంబెన్న నీ, పరమూర్త్యష్టకమై యెసంగ నిఖిల
బ్రహ్మాండభాండోత్కరం,బు రహిం దజ్జలబుద్బు
దోపమములై పుట్టు న్ననుం గిట్టు నీ, పరమానం
దమయస్వరూపమున సాంబా భ. 49

శా. లీలానిర్మితనైకకోటిఘననాళీకోద్భవాండచ్ఛటా,
మాలాజాలవిరాట్స్వరూపమగు నీ మాహా
త్మ్య మింతైన నా,నాళీకాక్షచతుర్ముఖాద్యమరులె
న్నంజాల రెన్నాళ్లకుం, బ్రాలేయాచలకన్యకార
మణ సాంబా భ... 50

మ. తనియ న్నేటిమనోరథార్థములఁ బొందన్వచ్చు
నుద్యద్విప,ద్వనధుల్దాఁటఁగవచ్చు న శ్రమతవిశ్వం

బెల్లఁ దెల్లంబుగాఁ, గనఁగావచ్చు సకృజ్జపంబు
ననె వీఁకన్ శైవపంచాక్షరీ,మనురాజం బఖిలార్థ
సాధనము సాంబా భ. 51

శా. చేతోవీథిభవత్పదాంబుజముఁ దాఁజింతించి యెం
దేగినన్,భూతప్రేతపిశాచ రాక్షసగణంబుల్ పోవు
దవ్వై యసం, ఖ్యాతాపన్నిచయంబడంగు నిర
పాయాత్యంతసన్మంగళ, వ్రాతంబు ల్సమకూడు
నిక్కమిది సాంబా భ... 52

మ. నుదుట న్భస్మ మలంకరించి యటుతన్ రుద్రాక్ష
ముల్దాల్చి లీ, లదలిర్ప న్భవదీయదివ్యచరితల్
గానంబు గావించుచు, న్ముద మొప్ప న్విహరించు
వానిఁ గని తా మోహాతిరేకంబుచే, వదలంజాల
దు ముక్తికాంత శివ... 53

శా. నీలీలాచరితావళు ల్వొగడువానిం జూచి భీతా
త్ములై, జాలింబొందుచుఁ గాలకింకరులు తత్సా
మీప్యమందుండకే, చాలంగాఁ బరువెత్తిపోదు
రఁట మించన్ దవ్విగా నోజగ, త్పాలారాధిత
పాదపద్మ శివ... 54

శా. నీదాక్షిణ్యము నీకృపాతిశయము న్నీభక్తవాత్స
ల్యము, న్నీదీనార్థిజనైకపోషణము నీ నిర్వాణ
సంధాన మిం, కే దైవంబులయందుఁ గాన మిఁక

వేయేలా గణింపంగ నీ, పాదాబ్జంబులఁ గొల్చి
ముక్తుఁడగు సాంబా భ... 55

శా. నీకర్పించినపత్త్రపుష్పఫలపానీయంబు లుద్యన్మదా
స్తోకేభేంద్రమనోజవాశ్వ విలసత్పూర్ణేందుబిం
బాననా, ద్యాకారంబులఁ బుట్టి పూర్వభవవిద్యా
యుక్తిం బ్రాక్ప్రాజక, ప్రాకారంబులఁ బాయ
కుండునఁట సాంబా భ... 56

మ. పరుసం బౌపులితోలు పైనిడి చితాభస్మంబు మైఁ
బూసి య, బ్బురమౌపున్కసరు ల్ధరించి జగము
ల్పుట్టించుచుం ద్రుంచుచుం, బరమాయాకలితేం
ద్రజాల మరుదొప్పంజేయఁగాఁ గాటికా, పరివై
యుండితివౌ బళీబళిర సాంబా భ... 57

మ. ధరణి న్రాజశిఖామణిం గొలిచి వేదండాశ్వర
త్నాంగనా, స్థిరభాగ్యంబులఁ గాంచునందు రది
యెంతేవింతగాదా దిగం, బరు నాయాదిమభిక్షుని
న్గొలిచి శశ్వత్ప్రాభవప్రోల్లస, త్పరమైశ్వర్య
ముఁ గాంచుచుండ శి... 58

మ. వివిధామ్నాయపురాణశాస్త్ర మనుసద్విద్యారహ
స్యంబులన్, హవనాదిక్రియల న్పవిత్రయాగముఖ
దివ్యక్షేత్రరాజంబుల, న్వివరింప స్సకలప్రపంచ
మును నీవేకాని విశ్వంబులో, భవధన్యం బిసు
మంత లేదుగద సాంబా భ... 59

మ. జలజాతాక్ష చతుర్ముఖత్రిదశభాషాశేషవాచస్ప
తుల్, పలుకన్నేరరు నీప్రభావలవముం భావిం
పలే రట్టిచో, నిల నేనెంతటివాఁడ నీదుమహిమం
బెన్నంగ నోలింగ భ, వ్యాలసద్భూరిదయాంత
రంగ శివ... 60

మ. ఫలపర్ణాంబుసుమంబులిచ్చిన ననల్పశ్రీత్రిలోకీ
సము, జ్జ్వలసామ్రాజ్య మొసంగి నీవు తుదమో
క్షంబిచ్చుచుండంగ నీ, సులభోపాయ మెఱుం
గలేక మనుజుల్ క్షోభింతురే మొక్కొ-యు,త్పలి
నీబంధుకళావతంస శివ... 61

మ. చెనకన్వచ్చి మనోజుఁ డంతటనె భస్మీభూతుఁడై
పోయె నీ, సున దక్షుండు నిరాకరించి చటులా
స్తోకార్తిపాలయ్యెఁగా, న నిఁ కెవ్వండు శివాపరా
ధ మణువైనం జేసి చేటొందకే, మనఁగా నేర్చు
జగంబులోన శివ... 62

మ. క్షితినానావిధమర్త్యకోటిఁ దమవాసిం బ్రోవఁ
గాఁబూని దై, వతముఖ్యుల్దగుపాళ్లువెట్టికొని
రిబ్భంగిన్; యతుల్విష్ణుపా, ల్కఱ్ఱితుకర్త ల్పతమ
న్యపాలు శ్రుతిధర్మజ్ఞుల్ చతుర్వక్త్రుపా, ల్పతి
తానీకము నీదుపాలు శివ... 63

మ. అలఘూదారతఁబూనునాయెడను నీ కర్పించితిన్

మేను నీ, చుల యాచింపఁగ లేను నీవెగతియంచు
న్నమ్మియున్నాను దీ, నులతోఁ బంతముమాను
నీకిపుడు నబ్బో శివ న్వశంబౌను న, న్వలదన్న
న్నిను మానఁబోను శి... 64

శా. ఏదైవంబులవంకఁ జూడ నిఁక నేనెట్లైన నిన్వీడ నీ
వేదిక్కంచిటు లున్నవాఁడఁ బలుకు ల్వేయేల
నీవాఁడ నీ, వాఁదేలా ననుఁగన్నవాఁడ యెపుడు
న్బల్గాలు నాతోడ నీ, పాదంబు ల్నెరనమ్మినాఁడశివ.

శా. ప్రారబ్ధం బను బల్నెపంబొకటి నాపై వేసి యాపై
మహా, దారాపత్యధనాదిపాశముల చేతంగట్టి దు
ర్వారసం, సారాబ్ధిం బడఁద్రోసి నీవటు తటస్థప్రౌఢి
తోనుండియ, య్యారే చిత్రము చూతువౌర శివ,

మ. చెలిమిం గుబ్బలిరాచకూఁతు రఱమైఁ జెన్నొప్ప
లేనవ్వవె, న్నైలనిగ్గు ల్దిశలెల్లఁ గప్పఁ జెలువౌ
నీరూపు బాగొప్ప నా, కలలోనైనను జూపుమప్ప
యడుగంగారాని దేతప్ప న, న్నలఁతం బెట్టిన నేమి
గొప్ప శివ... 67

మ. శివనామం బొకసారె భక్తివిభవ శ్రీ మీఱఁగాఁ
బల్కిన, న్వివిధాపన్నిచయంబడంగుఁ దతదు
ర్విఘ్నౌఘము ల్గుంగు నుత్సవము ల్పెక్కుచె
లంగు నిత్యపరతత్త్వశ్రేయముప్పొంగుఁ ద, ద్భవ
బంధంబులు ద్రుంగు నిక్కమిది సాంబా భ...68

మ. సవనవ్రాత మొనర్ప నేల పశుహింస ల్సేయఁగా
నేల యో, గవిధానంబులు పూననేల తనువిం
కంజేయఁగానేల తా, వివిధాభీష్టములొందవచ్చు
సుఖరై విశ్వేశ సద్భక్తితో, భవదంఘ్రిస్మరణం
బుఁ జేసి శివ... 69

మ. ఖలసాంగత్యము గాదు చేసినను దుఃఖంబీకనే
పోదు పెద్దలసాంగత్యముమానరాదు మతభేదం
బుల్ వృథావాదు ని, శ్చలసారం బగునీదుభ
క్తి వరమోక్షప్రాప్తికింబోదు మో, హాలతల్
దుంపక ముక్తిలేదు శి... 70

మ. పరుల న్బాధలొనర్చి బల్ధనముసంపాదించి విఖ్యా
తికై, ధరలోఁ జేసిన యట్టిధర్మములు వ్యర్థంబై
చనుంగాక సు, స్థిరతంబొందునె సర్వభూతపరి
తృప్తుం జేయుటేనీమహా,పరిచర్యాకరణంబుగాదె
శివ... 71

మ. క్షితిలోఁ గొందఱు వారివారిమతముల్ శ్రేష్ఠం
బు లన్యంబులొ, మతముల్గావనిచెప్పుచుందు రిది
నీమాయావృతభ్రాంతి సం, తతనానావిధజంతు
సంతతిహృదంతర్యామివౌనీకు సమ్మతి గానట్టిమ
తంబునుంగలదె సాంబా భ... 72

మ. అరయ న్నీ వపరోక్షత న్నిఖిలభూతాత్మస్వరూ

పుండవై, పరిపూర్ణస్థితినుండఁ గన్గొనక నిన్భావిం
తు రెందోజనుల్, పరమేశా భవదీయమాయఁ
దెలియంబద్ధోద్భవాదిత్యగో,పరమేశాదులకైనఁ
బోలదఁట సాంబా భ... 73

మ. విపరీతార్థకుతర్కవాదములచే విజ్ఞాన మొప్పా
రునే, కపటాచారవిడంబనక్రియలచేఁ గైవల్య
మే తెంచునే, చపలాశావిషయోపభోగములచేఁ
జల్లారునే తృష్ణ నీ, యపరోక్షానుభవంబు లేక
శివ... 74

మ. కలివేళ న్విధిచోదితక్రియలొగింగావింపఁగా లేక
తా, రలసుల్గొందఱు తత్త్వవేదులము మేమం
చు న్సుకర్మంబులి, మ్ములఁగావింపరుగాని భోగ్య
విషయంబు ల్మానగాలేరు ని, మ్ఫలదంభోక్తుల
ముక్తిచేకుఱునె సాంబా భ... 75

మ. నరుల న్మోసముపుచ్చి సొమ్ముగొన నానాశాస్త్రవా
దంబులు, న్వరవేదాంతవిశిష్టయుక్తులును దం
భప్రాప్తవేషంబులుం, గరమొప్పారునుగాని
సద్గురుకటాక్షంబింత లేకున్న నీ, పరతత్త్వం బె
ఱుఁగంగరాదుగద సాంబా భ... 76

శా. మీనం బెప్పుడు నీటనేమునుఁగుఁ దా మేషంబు
పర్ణాశనం, జేనిత్యంబొనరించుఁ బాము పవనం బే

గ్రోలు నేప్రొద్దు న, ద్దాన న్యానికి నేమిపుణ్యాఫ
లమొందంగల్గెనట్లౌను నీ, ధ్యానం బించుకలేని
సత్క్రియలు సాంబా భ... 77

శా. దేవా తావకభక్తిలేనినరుఁ డేతీర్థంబులం గ్రుంకి
నన్, గ్రావాగ్రంబులపై వసించినను యోగశ్రే
ణిసాధించినన్, గైవల్యార్హుఁడు గాఁడతం డితర
కాంక్షల్మాని నిన్నాత్మలో, భావింపంగలవాఁడు
ముక్తుఁడగు సాంబా భ... 78

మ. తనవారొక్కరుఁగూడ రారు యమబాధ ల్మాన్పఁ
గాలేరు మున్, ధనకాంక్షం దనుగూడినారు
తుదఁ జెంతన్నిల్వఁగాఁబోరు గా,వున వైరాగ్య
ముమీఱు ధీరులతిభవ్యుల్ వారు నీభక్తిభా,
వనచే ముక్తికి జేరువారు శివసాంబా భ... 79

మ. ధరణిం గోరకయున్నఁ బోవు సుఖముల్ తాఁగో
రిన న్రావు గాఁ,పురముల్నిత్యముగావు సంతప్ర
జగుంపుంబోకలేపోవు నీ, శరణన్న న్విడనాడలే
విడియె మోక్షప్రాప్తికిందావు ద,బ్బుఱవేసంబు
లు మెచ్చవీవు శివసాంబా భ... 80

మ. తిరమై దేహమునిల్చునా శమనుఁడిం దే నిల్వఁగా
నోర్చునా, సిరిదానిల్కడ సేయునా యెపుడువా
సి న్వెన్నెలల్గాయునా, ధరసంసారము నిత్యమా

తెలివినొందన్లేక మున్నెన్నఁడో, పరమార్థంబొన
రింతు నేననిన సాంబా భ... 81

మ. చెదరున్ దృష్టిమనీషయుం జెదరు బల్జీర్ణంబులై
యంగము, ల్వూడలున్ దంతము లెంతయుం దలు
శీలంబంతము న్నేచను, స్మదిమింజిక్కిన వేళఁ జిత్ర
మిదియే మోతృష్ణ దానొక్కఁడే, వదలంజాలదు
గాని మానవుని సాంబా భ... 82

శా. జ్ఞాతిద్రోహులు బంధుఘాతకులు హింసాసత్య
శూన్యుల్ దయా, వీతస్వాంతులు సాధుబాధ
కులునై వేధించుచున్నాఁడు ని, ర్భీతిం దాఁ గలి
పూరుషుండిపుడు ధాత్రిన్నీవు పేక్షించిన, స్వాతం
త్రీ బ్రదుకెట్లు సాధులకు సాంబా భ... 83

మ. ధనమే సాధనమెల్లకార్యములకుం దర్కింపసత్కీ
ర్తి జీ, వనమే పావనమెల్లలోకములకు న్వర్ణింప
నీపాదపూ, జనమే భాజన మెల్లభద్రములకుం
జర్చింపఁగా నేరికి, న్మనమే కా ఘనమోక్షకార
ణము సాంబా భ... 84

మ. ధర సత్కీర్తికి దానమే మిగుల సద్వస్తుప్రాప్తికిం
బోనమే, సరసత్వాప్తికి గానమే కలహనాశస్ఫూ
ర్తికి న్మౌనమే, గరిమావాప్తికి మానమే నిరత
మోక్షప్రాప్తికిన్ జ్ఞానమే, పరఁగుంగా కిఁకఁగా
న మేక్రియల సాంబా భ... 85

మ. నిను మెచ్చించుట భక్తిసే జనులకు న్నైలోట
సత్యోక్తిసే, తనకు న్బంధము రిక్తిసే పరమభ
ద్రస్ఫూర్తి సద్యుక్తిసే, కననిశ్చింత విరక్తిసే సక
లదుఃఖప్రాప్తి సంసక్తిసే, మనముం బట్టుట
యుక్తిసే యగును సాంబా భ... 86

శా. ఆయుర్దాయము సెల్లి మర్త్యులు సదా యా
మ్యాలయం బొందుటల్, శ్రేయస్సంపద నొ
క్కేడ న్నరులు నిశ్శ్రేయస్కులై యొక్కెడం,
గాయక్లేశము నొందుట ల్గనియు రాగద్వేషము
ల్మాన రీ, మాయాపాటవ మేమిచెప్ప శివ...87

మ. జగతిం జూడ నియోగియై మొదలఁ దా జన్మిం
పనేరాదు కర్మగతిం జన్మము గాంచెనేని బ్రదుక
న్రాదట్లు జీవించిన,న్వగతో నిర్ధనుఁడౌట గాడ
దటులైన న్వేగ మిలా్వసిగో, ప్వగతిం దాపసియై
చరింపఁదగు సాంబా భ... 88

మ. నినుసేవింపక పొట్టకూటికి జను ల్నిత్యంబుమూ
ఢాత్ములై,ధనికద్వారములందుఁగొల్చెదరు తత్క
ర్మంబునేమందు గా, ననమందుండెడు కొండచి
ల్వకు శిలాంతర్వర్తి యాకప్పకు, న్మననాహా
రముఁ దెచ్చి నీవిడవె సాంబా భ... 89

మ. పుడమిం బెక్కువనంబుల న్మధుఫలంబుల్ స్వా

బు పానీయము,ల్గడునొప్పారు లతావితానములు
సౌభాగ్యంబౌగుహావాసముల్, గడిమింబ్రోచెడి
దాతవీవు గలుగంగాc గూటికై దీనతం, బడి
యాచింపcగ నేల దుర్మదుల సాంబా భ... 90

మ. ఇరవందం జడలందు గంగగల నీకీభూజలస్థానము
న్నిరతిం జాబిలిపువ్వుcదాల్చు దొరవౌ నీకీధరా
పుష్పముల్, గురులోకత్రయదీపకుండవగు నీకుం
దీపము మెచ్చుగా, వరయcగ భక్తి యొకండు
గాని శివ... 91

మ. పరగ న్మన్మథదేహదాహ విలసద్భస్మాంగరాగం
బున, బ్బురమౌ బ్రహ్మకపాలమాలికలు సద్భోగీం
ద్రభూషాచయం, బిరవొందం ధరియించు మేటి
వగు నీకీగంధమాల్యాదులం, బరితోషంబొనరిం
చువాcడెవcడు? సాంబా భ... 92

శా. శంకాతంకములేక శంకరున కీషత్స్వామ్యమొం
దంగలే, రింకేవేల్పులటంచు దివ్యకరిపై హేమ
ధ్వజంబెత్తి యీ,పంకేజప్రభవాండమెల్ల వినిపిం
పc భూరిభేరీమహా, ఝాంకారంబులు నిండc
జాటెదను సాంబా భ... 93

మ. బలువింతౌ బరువింత యీ నవక యీబంగార
పుంగట్టుచి, ల్వలతేని న్వలతేనితంద్రి నొక కేల

న్విల్గొనం బమ్ముగా, బలిమిం బూనిన మేటివీవు
ననుఁ జేపట్టంగ వ్రేఁగౌనె యా, బలిపుత్త్రాంగణ
పారిజాత శివ... 94

మ. సకలస్థావరజంగమాత్మ వని యశ్రాంతంబు నిన్నేఁ
డ నీ, వకటా నాదుమొఱాలకింప విపు డాహా
కేవలస్థాణుమూ, ర్తికి నే మ్రొక్కినచందమయ్యె
శివుఁ డెంతేసుప్రసన్నాత్ముఁడన్, ప్రకటఖ్యాతికి
సంశయంబౌదవె సాంబా భ... 95

మ. వ్రతనిష్ఠల్ సురభూసురార్చనలు దివ్యక్షేత్ర
యాత్రల్ శ్రుతి, స్మృతిధర్మంబు లొకింత యేనె
ఱుఁగ మీ శ్రీపాదపద్మంబులే, మతిలో నమ్మితి
నేననన్యరతినో మాతండ్రి శంభూసతీ, పతి నీవే
గతి కావవే నిరతిసాంబా భ... 96

శా. తుంగాబ్ధాంబుకణంబు లెన్నఁదగు భూధూళిం
గణింపం దగు, న్నింగిం జుక్కలు లెక్కవెట్టఁ
దగు నింతేగాని నాతప్పులె, న్నంగాగా వీఁక నీ
వుగా కొకరు న వ్రత్తించు హారేరిఁకె, బ్బంగిం
బ్రొచెదో నీవ దిక్కు సుమ సాంబా భ... 97

మ. పరఁగన్ శంభుఁడు దీనబంధుఁడని చెప్ప న్విమ్మి
యాస న్నిరం, తరము న్నే మొఱలిడ్డఁ బల్క వి
దియెన్న న్మోసమో లేక మున్, ధరనేఁ జేసినదో

సమో కరఁగ దన్నానీమనం బింతయో, పరకారు
ణ్యాసముద్ర రుద్ర శివ... 98

మ. పరదైవంబవు నీ వటంచు మది నీపాదాబ్జముల్న
మ్మి నేఁ, బరదైవంబుల వేఁడలే దెపుడు నాపై నీవు
పేక్షించినం, బరఁగంగా ననుఁ బ్రోచువా రెవరిఁ
కఁక భక్తావనాంచద్దయా, పరమూ_ర్తి శరణాగ
తా_ర్తిహార సాంబా భ... 99

శా. నీవేతల్లియుఁ దండ్రియు న్విభుఁడుసన్మిత్రుండుఁ
జుట్టంబులు, న్నీవే దాతవు దైవముఁక గురుఁడు
నా నిర్వాణనిక్షేపము, న్నీవే నాదగు తోడునీడ
మఱియు న్నీవే సమ_స్తంబు గా, భావింతు న్భవ
దన్య మే మెఱుఁగ సాంబా భ... 100

శా. నీపాలంబడితి న్నిరంతరము నే నీపాదముల్నమ్మి
తి, న్నీపద్యావళిఁ బాడుచుంటి నెపుడు న్నీకంటె
న న్నెవ్వరుం, గాపాడం దొరలేఁ డటంటి నిది
నిక్కం బింక నీచి_త్తమో, పాపగ్రావవిభేదశంబ
శివ... 101

శా. నీవిఖ్యాతచరిత్రము ల్వీను చెవుల్ నీపూజకై
హ_స్తముల్, నీవాసంబుల కేగు పాదయుగము
న్నిన్గాంచుమేల్చూపు నీఁక, గై వారం బొనరించు

జిహ్వయును నీకై మ్రొక్కు మూర్ధంబు ని,న్భా
వింపంగల బుద్ధినాకొసఁగు సాంబా భ... 102

శా. నీకీర్తిశ్రుతి నీకథాశ్రవణము న్నీపాదసంసేవ
యు,న్నీకళ్యాణగుణానువర్ణనము నీ నిత్యాను
సంధానము, న్నాకుం బాయకయుండునట్లొసఁగు
మన్నా జన్మజన్మంబుల, న్భాకారిస్తుతపాదపద్మ
శివ... 103

మ. పరుల న్వేఁడకయుండ వేఱొకఁడు నన్బ్రార్థించిన
న్వానికిం, బరఁగ న్లేదనకుండ నామనము నీపా
దారవిందైకసం,స్మరణం బేమఱకుండ నీవరము
లిమ్మా నాకు శశ్వత్కృప, న్వరదా శంకర సుప్ర
సాద శివ... 104

మ. నమదార్త్యైకశరణ్య నీవు వెలయ న్మత్తేభశార్దూల
చ,ర్మములం బ్రీతివహింతు గాన నిపుడే మత్తేభ
శార్దూలవృ,త్తముల న్నీ కుపహార మిచ్చితిని
భక్తవ్రాత మేమిచ్చినం, బ్రమదం బొప్పఁ బరి
గ్రహింతుగద సాంబా భ... 105

మ. తనయు ల్మాటలు సూటి నేరక తమిం దప్పొప్పు
లెల్లాడిన న్జనకు ల్మోదముతోడఁ జూతు రటు
లే సర్వేశ నీవీజగ,జ్జనకుండౌట మదుక్తిలోపము
ల నెంచంబోక వాత్సల్యభా,వనిరూఢిం గరుణిం
చి కైకొనుము సాంబా భ... 106

మ. వితతశ్రీకరసత్పదార్థగరిమ న్విఖ్యాతి శోభిల్లు నీ
శతకం బెవ్వరు వ్రాసినం జదివిన న్సద్భక్తి నాలిం
చిన, న్సతతాభీష్టసమస్తభోగపరమైశ్వర్యంబులం
బొంది శాశ్వతకైలాసపదంబుఁ గాంతు రొగి
సాంబా భ... 107

మ. చెలువౌ నీకృతిఁగూర్చి నీకొసఁగితిన్ శ్రీకూచి
మంచాఖ్యస, త్కులసంజాతుఁడ సోమసుందర
వరాఖ్యుండ న్మహాగౌతమీ, విలసత్తీరతలస్థప
ల్వాలపురీ విఖ్యాతవాసుండ నుజ్జ్వలలీలం దయ
దీనిఁ జేకొనవె సాంబా భక్తచింతామణీ. 108

భక్తచింతామణిశతకము సంపూర్ణము.

పీఠిక.

ఈసీతాపతిశతకము రచించినకవి సాహెబు రాణా రామన్న. ఇతఁడు వీరన్న రాజమాంబలకుమారుఁడు. భక్త్యావేశము రామభక్తి పురస్కరించికొని కవి యీశతకమును మృదుమధురశైలిలో వ్రాసియున్నాఁడు. కవికులగోత్రాదికము జీవితకాలము తెలిసికొనఁదగిన యాధారము లీగ్రంథమునఁ గానరావు. ఒకానొక రీశతకకర్త మాధ్వుఁడని యనుమానము కలుగుచున్నదని వ్రాసిరిగాని గ్రంథమునం దటు లనుమానింపఁదగిన భాగములు గోచరింపవు.

కవి యాధునికుఁ డనుటకు సంశయ ముండదు. ఇందుఁ గొన్నిపద్యములు తొలుత నీతిబోధకములై ప్రజలదుర్నయములను గర్హించునవిగనున్నను మొత్తముమీఁద శతకమంతయు భక్తిరసపూరితమై శ్రీరామస్మరణానుభవముగ నున్నదనుట నిశ్చయము. కవితలో నందందుఁ గ్వాచిత్కముగ వ్యాకరణదోషములు గలవు. శైలి యొకచో నిరర్గళధారాశోభితముగ నొండొకచో గూరుపు బింకము లేనిదిగను గానిపించుచున్నది. కొన్నిపద్యములలో భక్తిరసోద్బోధకములగు సమకాలిక శ్రీరాముని వివిధవిధములఁ గాపాడుమని పలు తెఱంగులఁ బ్రార్థించుటతో గ్రంథకర్త శతకము సంపూర్తి

గావించియున్నాఁడు. యౌవనమునఁ జేసిన పాపములకుఁ బశ్చాత్తాపమునొందుచు లోపముల క్షమించి కైవల్యప్రదాయకుఁడవు గమ్మని కవి రాముని మిగుల స్వతంత్రముగా వేఁడికొనెను. ఇందలిపద్యములు భక్తిరసద్యోతకములై భవతారకములై యలరారుచున్నవి.

కవి యంత ప్రౌఢుఁడు కాఁడు. గ్రంథరచనారంభమున నీశతకము వ్రాయఁబడెనేమో యని ధారావికలము కల్పనాక్లిష్టత పదాడంబరము చూచినఁ దోఁచును. కవితాగ్రంథముగ విమర్శింపక భక్తిరసగ్రంథముగ విమర్శింతుమేని యీశతకము విలువగలశతకములలో నొకటియగు ననుటకు సంశయము లేదు.

అందందు వ్యాకరణదోషములు కలవు. పద్యమధ్యమునందును బాదాదియందును ననవసరములగు పదములు సంబోధనములు కొన్ని కనుపట్టుచున్నను శతకము భక్తిపరతంత్రుల కెంత జదివినను విసువుగలిగింపనంత మృదుమధురముగా నున్నది.

ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

నందిగామ
20_10_25.

శ్రీ ర స్తు.

రాణా రామన్నకవికృత

సీతాపతిశతకము.

శా. శ్రీమద్భూమిసుతామనోహర దశగ్రీవాదినక్తం
చర, స్తోమారణ్యకుఠార సర్వవిబుధ స్తోత్రైకస
త్పాత్ర వి,శ్వామిత్ర క్రతువిఘ్న కృద్దనుజతీవ్ర
స్థేమ సంహారదే,వా మాంపాహియటంచు సంతత
తము నిన్వర్ణింతు సీతాపతీ. 1

శా. కళ్యాణప్రద సచ్చరిత్ర మునిహృత్కంజాతసం
చార కౌ,సల్యాగర్భసుధాబ్ధిశీతకర పాషాణ
స్వరూపాయితా,హల్యాశాపవిదూర సేవకనికా
యాధార రక్షింపవే, కళ్యాణాచల చాపసన్నుత
నమస్కారంబు సీతాపతీ. 2

శా. లీలామానుషదేహ ఘోరరణకేళీసంతతో
త్సాహ ది,క్పాలవ్రాతకిరీట సంఘటిత శుంభద్ది
వ్యరత్నప్రభా, జాలాలంకృత పాదవారిరుహ సం
సారౌఘ గాఢస్ఫుర, త్కాలాంభోధరగంధవా
హాజిత దైత్యవ్యూహా సీతాపతీ. 3

మ. పురుహూతోపలనీలగాత్ర వికచాంభోజస్ఫుర

న్నేత్ర ని,ర్జరసందోహవిరోధియూధకుల దు
ర్వారాటవీ వీతిహో,త్ర రతీశప్రతిపక్షముఖ్య
సురబృందస్తుత్యచారిత్ర వా,సరనాథాత్మజ
మిత్ర నీకిదె నమస్కారంబు సీతాపతీ. 4

మ. ప్రమదం బొప్పఁగ నీశుభాకృతిని హృత్పద్మ
స్ఫురద్రత్నపీ,ఠమునందుంచి నిరంతరంబు మదభీ
ష్టప్రాప్తియౌనట్లు వా,క్సుమజాలంబులఁ బూజ
చేసెదను గైకోవె దయాసాంద్రదై, త్వమదో
ద్రేకహరోగ్రసాయకసమూహారామ సీతాపతీ.

మ. తమి నానేర్చు తెలుఁగు తేటపడ నందంబొప్పఁగా
వాక్ప్రసూ,నములన్ బొందికఁగూర్చి నీకొసఁగె
దన్ మత్తేభశార్దూలవృ,త్తములింపారెడుపుష్ప
మాలికల చందంబొప్పఁగాఁ గాన్క నె,య్యము
నన్ గైకొని ప్రోవుమీ పలుకుతోడై వేగ
సీతాపతీ. 6

మ. పదసంధుల్ గణవృత్తభేదవిరతి ప్రాసాదు లూ
హించియున్, బదపద్యంబులు చెప్పుచొప్పెఱుఁ
గ నీపాదాంబుజధ్యాన మా,స్పదమున్ జేసి
రచించెదన్ శతక మాచంద్రార్కమై ధాత్రి నిం,
పొదవం జేసియుఁ జిత్తగింపు కృప బెంపొందంగ
సీతాపతీ. 7

మ. పరుసం బించుకసోక లోహ మపుడే బంగారమై
నట్లు నీ, వర కళ్యాణగుణ స్తవం బగుట నే
వాక్రుచ్చు కబ్బంబునం, దరయం దప్పులు గల్గి
యున్న నవి యోగ్యంబౌచు నెల్లప్పుడుం, ధరం
జెన్నొందును గాక భక్తజన హృద్యంబౌచు
సీతాపతీ.　　8

శా. కన్యావిక్రయులై ధనంబున కపేక్షం జెంది లోకం
బునం, దన్యాయం బొడిగట్టుకోం దలంచి దుర్వ్య
పారులూహింప సా, మాన్య ప్రాభవ మిచ్చియిం
చిరకటా మర్త్యాళి శిక్షింపలే, రన్యుల్ నీవు స
హించి యుండుటకు చోద్యంబయ్యె. సీతాపతీ.9

మ. తనయుల్ గల్గినం గల్గు సద్గతులు తథ్యంబంచుం
బుత్రార్థులై, మనుధన్యుల్ మదిం గోరియుందు
రిపుడీ మూర్ఖాళి సత్కన్యకా, జననంబైనను విక్ర
యించెద మభీష్టప్రాప్తిగా ద్రవ్యమా, ర్జనం గా
వించెదమంచు నెంతు రిదిమేరా చూడ సీతా
పతీ.　　10

మ. అనఘుల్ తొల్లి జగత్ప్రసిద్ధమగు కన్యాదానస
త్పుణ్యమం, దనురక్తిం ధరజేయుచుండి రిపు డ
ర్థాపేక్షచే దుష్కృతం, బని డెందమ్మున లేక
యాత్మభవకన్యావిక్రయోల్లాసులై, మను దు
ర్మార్గులశిక్షసేయ విది ధర్మంబౌనె సీతాపతీ. 11

శా. పాపంబుల్ దరుచయ్యె సజ్జనుల ప్రాబల్యంబు
లేదయ్యె దు,ర్వ్యాపారాభిరతుల్ ధరన్ బలసి ర
న్యాయంబు హెచ్చయ్యె నీ,వేపాలింపకయున్న
నెవ్వారిక నుర్విం దీనులన్ బ్రోచువా, రాపన్నా
వన ప్రోవవే తడవుసేయన్ వద్దు సీతాపతీ. 12

మ. తలిదండ్రుల్ సుతులన్నదమ్ములు కళత్రంబంచు
నేవేళ మ,ర్త్యులతిభ్రాంతిని జెంది నన్ మఱచి
ప్రొద్దుల్పుత్తురయ్యో యముం,డలుకన్ బాము
లఁబెట్టఁగా నపుడు డాయన్వచ్చి వారింపఁగాఁ,
గలరా వారెవరైన వట్టిభ్రమయౌఁ గా చూడ
సీతాపతీ. 13

మ. బరువై తోఁచ నసాధ్యమైనపని నీపైఁ బెట్టఁగా
లేదు నీ,వరకాసైనధనంబులో వ్యయము సేయన్
వద్దు నాకార్య మె,వ్వరితోనైనను దెల్పుసేయ
మన దేవా వాగ్వరంబౌట కే, జరుపన్ జొచ్చెద
వెట్లో సంగెదవు మోక్షంబింక సీతాపతీ. 14

మ. బరువై తోఁచెనొ లేక నాదురితముల్ పాటిం
చిచూడన్ మదిన్, వెఱపైయుండెనొ వేళగా
దొ మఱి నీవేదిక్కుగా నమ్మి న్నేదిరుగన్ లేదొ కా
డ యేమికారణము నాదీనత్వమున్ బాపవీ, వఱ
కైన న్నీసజానసత్ప్రముఖ దేవస్తుత్య సీతాపతీ. 15

మ. ధరనేఁ జేసిన ఘోరపాపముల నంతంబొందఁగాఁ
జేయ దేవర నీకన్నను లేరువేరొకరు గీర్వాణా
ళిలో న న్ననాదరణన్ దండధరోగ్రకింకరులచే
తం జిక్కఁగానీక నీచరణాబ్జంబుల చెంతఁజేర్పు
ము నమస్కారంబు సీతాపతీ. 16

మ. ధరపై బట్టకుఁ బొట్టకేనొకరి చెంతంజేరి యాచిం
పుచున్, దిరుగన్ జేయకు రోగవేదనల నార్తిన్
బొంతగానీయ కీవరముల్ నాకిహామందొసంగి పి
దపన్ వాత్సల్యమొప్పన్ భవచ్చరణాబ్జంబులు
చూపు నమ్మితి నమస్కారంబు సీతాపతీ. 17

మ. వలదన్నన్ వెనువెంటనే దిరుగుచున్ వారేమి
వంచించినన్, దలవంపై మదిగుంది పొట్టకొఱకై
తపప్పొప్పులొప్పన్ సిరుల్, గలవారిం బతిమాలు
చున్ దిరిగితిం గష్టాత్ములైనట్టి బీదలఁ బుట్టింపఁగ
నేల ధాత పనిలేదా వేరె సీతాపతీ. 18

మ. అడవుల్ ద్రిమ్మరవచ్చు కాల్నడను రే లందు,
న్నదిందాల్మిచే, నుడుకైనన్ జోరవచ్చు బెబ్బులు
లు దా మొండొంటితోఁ బోరుచో, నడుమ న్ని
ల్వగవచ్చు దిట్టముగ నెన్నన్ గట్టిడా లేమిచేఁ,
గడగండ్లంబడరాదు మర్త్యులకు లోకంబందు
సీతాపతీ. 19

మ. సొగసౌవేలుపుతేనితా నిగనిగల్ జూపట్టునెమ్మే
నితో, నగవొప్పారెడు ముద్దునెమ్మొగముతో
సొడెంపుహొంబట్టుశా,ల్జిగిమేనన్ వలెవాటుతో
పుడమిచూలింగూడి తమ్ముండు గొ,ల్వఁగ నీవె
న్నఁడువచ్చి నిల్చెదవు మ్రోలందండ్రి సీతాపతీ.

మ. అడవుల్ ద్రిమ్మరఁబోతివో గడుసులౌ నారక్క
సుల్ మాయలన్, బొడకట్టం దెగటార్ప నేగితివొ
నేర్పుల్ మీఱఁగా భక్తులై, క్కడని న్నాచిన
వారిచే మెసలలేకేచిక్కితో కాక యెక్కడను
న్నావదియేమి పిల్వ బలుకం గారాదె సీతాపతీ.

మ. దరిజేర్పంగలవాఁడ వీవనికదా దైన్యోక్తులం
ద్రౌపదీ, తరుణీరత్నము మత్తసింధురము సంతా
పాంబుధిన్ మగ్నులై, మొఱవెట్టం గరుణించి
నాఁడవనుటల్ ముఖ్యంబుగానమ్మి నీ, చరణాబ్జం
బులచెంతఁజేరితి నమస్కారంబు సీతాపతీ. 22

మ. అడవిం గూరలుగాయలుం దిని యనేకాబ్దంబుల
న్నిష్ఠచే, బెడిదంబౌతపమాచరించి నిను మెప్పిం
పన్ సమర్థుండఁగా, నడియాసం బడియుంటిఁ
బ్రోతువని కాదన్నన్ సరేకాని చొ,ప్పడదీమీఁ
ద భవత్ప్రతిజ్ఞయనినే భావింతు సీతాపతీ.

శా. గోటన్స్మిటఁగవచ్చు నట్టిపనికై కొండంతగాఁజే
సెదీ,పాటింకన్వినుసీకు మోసిన నొనర్పన్లేమెనున్

జౌటము, స్నిటం గొండలు దెల్చుకన్న బళువే
నే వేఁడు కార్యంబు నా, మాటన్న న్వినసైపదింత
తెలిపెన్నర్థంబు సీతాపతీ. 24

మ. ధరపై బట్టకుఁ బొట్టకై యొకనిచెంతం జేరి యా
చింపుచుం, దిరుగం జేసితి వింక సద్గతిని జెందే
మార్గమేమైన నా, కెఱుఁగం దెల్పక పోతి వీవఱ
కఘా! యేమందు నాకర్మమో, కరుణే లేదో
మొఱాలకింపవు పరాకా యింత సీతాపతీ.

శా. నిన్నే న్నాళ్లని వేఁడుకొం దెవరితో నే దెల్పఁగాఁ
బోదు లే, రెన్నఁగ దీనశరణ్యులెవ్వరిఁక నీయా
రేడులోకంబులం, దన్నా! యెన్నటికింక దుర్దశలఁ
బాయం ద్రోచియు న్నన్ను సం, పన్నుం జేసెద
వేమొ తోఁచదిఁకఁ దెల్పన్రావె సీతాపతీ. 26

శా. కాయల్పండ్లును మెక్కి కాన లిరువుల్లా భీతిచే
మానుసు, ల్దాయంబోయినఁ బాఱుక్రోఁతితుటు
మెట్లం గెల్చె రాకాసులం, బాయంజాలనికూర్మి
వారలను జేపట్టంగ నేకాక ము, న్నేయంజాలి రె
వారలింతటిపనుల్ చింతింప సీతాపతీ. 27

మ. తనయుల్సోదరు లాత్మబంధులు సమస్తంబైనవా
రుండియుం, దనకుం బాల్పడు కర్మ మెవ్వరయినం
దప్పింపఁగా లేరు; శౌర్యనిధు ల్పాండవులుండి

యాద్రుపదకన్యారత్న మానిందుకొ,ల్పిన౯ బ్ర
త్యర్థులచేత సిగ్గపుడు గోల్పోలేదె సీతాపతీ.

మ. అడుగంబోవుటకన్న లాఘువము కన్యాదానముం
బోలి చొ,ప్పడదానం బనృతంబుకన్న ఘనపా
పం బర్థియాచించిన, న్వడిదానిచ్చుటకన్నఁ గీర్తి
యును నెవ్వల్పొందుకన్న న్వేత, ల్పడమిన్లేవు
తలంపనీకు సరివేల్పు ల్లేరు సీతాపతీ. 29

మ. ఎలమిం దుర్జనుఁ డున్నచో ఁటెఱిఁగి తా మే
తెంతురెంతే దురా,త్ములు పొందొల్లరు సజ్జనోత్త
మునితో ముఖ్యంబుగాధాత్రి నీఁ,గలు దుర్గంధ
యుతప్రదేశమున కేగంజూచు నేగాకపొం,పలరం
గస్తురిచెంత కేల చను యోగ్యంబెంచి సీతా
పతీ. 30

మ. అవివేకేమి యెఱుంగు సజ్జనుని మర్యాదల్
రసజ్ఞుం బలె, న్నవిసద్యోఘృతశాకసూప మధు
రాపూపాది సద్వస్తుయో,గవిచారంబది జిహ్వకే
తెలియుఁగాక నైద్దుకెట్లబ్బు నా, చవిఁ దానెంత
యుఁ గూడియుండినను గాసంతైన సీతాపతీ.31

మ. జగముల్ బ్రోచెదుప్రోడవైననిను నిచ్చల్గొల్పు
నేనిట్లు నీ,చగతి న్పట్టకుఁ బొట్టకై రొయికదిప్పంచం
జేరఁగానైతి నేనుఁగుపై నెక్కియు దిడ్డిదూరె

డుగతి స్మృష్టాటికాగొప్ప కొద్ది గణింప న్బని
లేదు నాకిఁకను నీదేకాని సీతాపతీ. 32

మ. తురగస్యందన గంధసింధురభట స్తోమాతిదివ్యాం
బరా,భరణామూల్య సువస్తుసంపదలపై భ్రాంతు
ల్దలంప న్భవ, చ్చరణాంభోరుహ చింతనామృత
రసాస్వాదోల్లసచ్ఛ్రీపరం,పరచే నొప్పెడు పుణ్య
శాలికిఁ దృణప్రాయంబు సీతాపతీ. 33

మ. అరవిందాసనుఁ డాదిగాఁగఁ దృణపర్యంతంబు
నీవైభవ, త్కరుణాపాంగ విలోకనంబునను
లోకంబు ల్తమిం బ్రోచు నేర్పరివై యుండియు
నన్నుమాత్ర మొకనిఁ రక్షింపలేవా! యనా,
దరణంజూచినఁ బ్రోచువారెవరు భక్తత్రాత
సీతాపతీ. 34

శా. చోరు ల్దారసమైనచో రిపుజనస్తోమంబు బాధిం
చుచో, ఘోరంబౌ గ్రహచారదోషములు పై
కొన్నట్టిచో భీతిచే, శ్రీరామాయని పల్కుమా
త్రమున నార్తింబాసి పుణ్యాత్ముఁడై, చేరుక
మోక్షము దండహస్తుని బురి జేరండు సీతాపతీ.

శా. లేముల్పొందినవేళ రోగములు జాలిం బెట్టుచో
ఘోరసం, గ్రామంబౌతఱి సర్పవృశ్చిక మహో
గ్రవ్యాఘ్రభల్లూకము, ల్పామిాప్యం బగునప్పు

డొంటిని బిశాచవ్రాతముల్గన్న నీనామోచ్చా
రణగాదె మానవులకెన్నఁ దిక్కు సీతాపతీ. 36

మ. ఒకమాటెంచుకసేపు నీవిమల నామోచ్చారణా
సక్తుఁడౌ, నకలంకాత్ముల ఘోరదుష్కృత సమూ
హంబెల్ల వేగంబికా, పికలై పోవుఁ దొలంగు
దుర్దశతతుల్పీడల్దరింజేరవౌ, సకలైశ్వర్యములం
జెలంగుదురు భాస్వత్కీర్తి సీతాపతీ. 37

మ. నెన రావంతయులేనివాఁడవుగదా నీవాజగన్మాత
సీతనుదప్పించక యగ్నిదూఱుమన డెందంబో
ప్పియున్నట్టి నీకునమ్మ్బల్కుడగండ్లపాల్పఱచుట
ల్గొప్పానె నిన్రవ్వజేసిన మేలేమిఁక నేటికిం దె
లియవచ్చె న్గట్టు సీతాపతీ. 38

మ. శ్రితకల్పద్రుమ నీదుచర్యలు మహాచిత్రంబు
లాభారతీ, పతికైనన్ ఫణిరాజుకైనను నుతిం
పన్శక్యమా దీక్ష, జేసితివౌ వేఁడినశత్రుమిత్రుల
నక్కన్ జేపట్టి రక్షింప; మా, కతఁడేసాక్షి విభీష
ణుండది నిజంబై తోఁచె సీతాపతీ. 39

మ. శరణన్న న్గరుణెంతు నన్నపలుకు ల్సత్యంబులం
చెంచి నీ, మఱుగుజ్జేరితిఁ గల్లలయ్యె నిపుడా
మాటల్నిజంబైన బల్కులనే వేఁడిన నూఱకుండు
దువు యేలానేయఁగా లేని పెద్దతికంపుంబను
లిట్లుపూనవలె భక్తత్రాణ సీతాపతీ. 40

శా. జాలింబొంది యొకప్పుడైన మదినెంచ న్లేదు
నిన్నూరకే, హాళిం బిల్వనిపేరఁటంబరిగి చట్టై
గాసిచేనున్న ప్రో,యాలిం బ్రోచితి వెంత వేఁడినను
మొత్తాలించవేమిట్లు న, న్నీలాగున్ విడనాడిన
న్గలదె మేలేమైన సీతాపతీ. 41

మ. తనకైశ్వర్యముగల్గువేళ హితుల న్దారిద్ర్యుల
న్బంధుల, న్గని కారుణ్యముతోడఁ బ్రోచుచును
లోకఖ్యాతిఁజెన్నొంది స, జ్జనుఁడై చాలఁగ ధర్మ
కీర్తులెలమి న్సాంపాద్యము ల్సేయనే, ర్చునరుం
డేఘనుఁడుర్విసీకృపకుఁ బాత్రుండౌను సీతాపతీ.

మ. కపటస్నేహముచేసి నమ్మికలు వక్కాణించి కా
ర్యార్థులై, యుపలాలింపుచుఁ గార్యమైనతఱి
మేలూహింపకేకిన్కచే, నపుడే లేనినెపంబులెం
తు రెడసేయన్ బూని దుర్మార్గులా, చపలస్వాం
తుల నమ్మికొల్పినను మోసంబౌను సీతాపతీ.

శా. నీకళ్యాణగుణస్తవంబుమదిలో నిక్కంబుగావిం
చుచు, న్లోకు ల్పంకజబాంధవాత్మజభటస్తోమంబు
చే బాధపా, ల్గాకం గాంచనగర్భముఖ్యసురవర్గం
బందగాలేని నీ, లోకంబందు సుఖించియుందుర
నుపల్కుల్వింటి సీతాపతీ. 41

మ. పరమేష్ఠిప్రముఖామరు ల్మనములో భావింపఁగా

లేనినీ, వరయ న్మానవరూపుదాల్చుతతటి భృత్యా
మాత్యసన్మిత్రవై,ఖరులన్జేరి నిరంతరంబు గడు
వేడ్కంగొల్చుచున్నట్టివా,నరులేనోములునోఁచి
నారొ తొలిజన్మంబందు సీతాపతీ. 45

మ. వ్రతముల్దానజపాగ్నిహోత్రములు దేవబ్రాహ్మ
ణారాధన, ల్గ్రతువుల్మంత్రరహస్యముల్సకలస
త్కర్మంబులు నీవ నే, నితరంబేమియెఱుంగ నే
నొకటి ని న్నీరీతిగానమ్మితిన్, శ్రితకల్పద్రుమ
యెట్లుబ్రోచెదవో నీచిత్తంబు సీతాపతీ. 46

శా. చెంతం జేరినఁ గూర్మిలేక యిటు గాసింబెట్టుట
ల్సాడ సా, మంతంబేమనవచ్చు నిన్నిఁక మహా
త్మా లోఁకువౌ వారిపై, బంతంబేమిటికయ్య!
'పిచ్చుకపయిన్ బ్రహ్మాస్త్ర' మన్నట్లు నా, వంత
ల్దీర్చు మొకాలకించుమిఁక దేవా! వేగ సీతాపతీ.

శా. నిచ్చల్బాయకకొల్చి యూరకయపోనిచ్చెన్న నే
నోఁచెనా?, గచ్చుల్మానుము నిన్ను నేవదల లో
కఖ్యాతిగాఁజాటి ని, న్రచ్చన్బెట్టకమాన నమ్ము
ము యథార్థంబింతయున్ జెప్పుచే, నిచ్చేదారిఁక
లేదు వేఁడిన ఫలం బేమయ్య సీతాపతీ. 48

శా. కాసీజాలని మానవాధములపైఁ గబ్బంబులం
జెప్పినన్, గాసింబొందుట మాత్రమేకలుగు నా

కామ్యార్థము న్దోఁచదా, కాసంతైనను సత్కవీం
ద్రులకు భక్తత్రాణ నిన్గొల్చి నీ, దాసుల్గాకయ
భోగమోక్షములు సాధ్యంబౌనె సీతాపతీ.

మ. అరయ న్దుర్జనుఁ డొక్కవేళను మహాహంకారుఁ
డై యూరకే, పరుషోక్తుల్మది నొవ్వబల్కెనని సం
భాషింతురా వానితో, ధరపై సజ్జను లెందునైన
ను యథార్థంబెట్లనం గుక్కకా, ల్గఱవం గ్రమ్మఱ
దానికాల్గఱవ యోగ్యంబౌనె సీతాపతీ. 50

మ. ఉపవాసంబులు తీర్థయాత్రలును మంత్రోపాస
నల్ ఘోరమౌ, తపముల్సేయఁగనేల గాసిబడి
మర్త్యశ్రేణు లుర్విన్ వృథా, చపలత్వంబులు
మాని నిచ్చలమనీషన్నిన్ను సేవించిమో, క్షపదం
బందఁగరాదె సూక్ష్మమున భక్తత్రాణ సీతాపతీ.

మ. ఇనవంశోత్తమ విన్నపంబొకటి నీ వీరీతి నామీఁ
దికి, న్కనుమున్నాడినయట్టినీప్రతిన మానంబూ
నినావేమొ వ,ల్దనువా రెవ్వరునిన్ను సంద్రమొ
డికంబై మేర తాఁదప్పివ,చ్చిన వారింపఁగ నేరికిం
దరము నీచిత్తంబు సీతాపతీ. 52

మ. ఇదిపుణ్యం బిదిపాపమంచు మది నూహింపంగనీ
దెవ్వరిం, గదియ న్ద్వేష మొనర్చుఁ జేఁబడుపను
ల్గానీదు మర్త్యాళి కా,పదకున్మూలము ఛీ దరిద్ర

ము భరింపంజాలఁ గేల్మోడ్చుఁ జే, సెద నాచెం
తకుఁ జేరకుండనిపుడే శిక్షించు సీతాపతీ. 53

మ. అరవిందాప్తకులంబు పావనముసేయం బక్షికం
ఠాదిము, త్క్రూరదైత్యాళినిసంహరింప నిజదాస
శ్రేణులన్ ధాత్రిపైఁ, గరుణందీక్షయొనర్చి ప్రోవ
గను సంకల్పించి కౌసల్యక, బ్బురమొప్పన్ గొ
మరుండవైతివి జగంబుల్మెచ్చ సీతాపతీ. 54

మ. ధరపైనల్పున కొక్కవేళ విధి ప్రాంతంజేసి ప్రా
ప్తించినన్, సిరిదాసంతతభాగ్యశాలిగతి రంజిల్లం
గనెల్లబ్బు బం,గరుత్రోశార్చిన పల్గురాతికిని జో
క్కంబైన వజ్రంపు సొం,పరయన్ గల్గునె యించు
కంతయిన తథ్యంబెన్న సీతాపతీ. 55

శా. అత్రీణోగ్రతపోబలంబునను దైత్యశ్రేణులెం
చన్ సహా, స్రాక్షాదిక్రతుభుక్సమూహమతి దై
న్యస్వాంతులై మ్రొక్కినన్, రక్షింపంగననేకరూ
పములఁ జిత్రంబొప్పఁగాఁదాల్చి యా, రక్షోవీ
రుల సంహరించితివి శౌర్యస్ఫూర్తి సీతాపతీ.

మ. రవివంశంబునఁబుట్టి శంకరుధనుర్భంగంబుగావిం
చి దా, నవసంహారముఁజేసి నిర్జరుల నానందం
బునందేర్చిభూ, రివిభూతింజెలువొందిభక్తులను
ధాత్రింబ్రోచు శ్రీరామమూ, ర్తివి నేనెంతటి
వాఁడ నీమహిమ వర్ణింపంగ సీతాపతీ. 57

మ. బహుజన్మంబులనుండి చేసిన మహాపాపంబుల
న్బాపఁగా, గ్రహదోషంబులడంప దుస్సహ దరి
ద్రవ్యాధులన్ ద్రుంపఁగా, నిహసౌఖ్యంబులొ
సంగిభక్తులమనంబింపొందఁ జేయ న్రఘూ,ద్వహా!
నీనామజపం బెచాలు నిముషార్ధంబైన సీతాపతీ.

శా. ధీరుండై భవబంధము ల్దునిమి ధాత్రింబూజ్యుఁ
డై సంతత, శ్రీరంజిల్లుచు నీయనుగ్రహమున
న్జెన్నొంది యాపిమ్మట, న్జేరున్ మోక్షపదంబు శా
శ్వతముగాసిద్ధంబు వైవస్వత, ద్వారం బెన్నఁడుఁ
దేరిజూడఁడు భవద్భక్తుండు సీతాపతీ. 59

మ. ధరనావంటి మహాపరాధుఁడిఁక మర్త్యశ్రేణిలో
లేడు నిర్జరు లెన్నఁగనునీకుమించనిఁక నా ర్తత్రా
ణదీక్షాధురం, ధరులైనన్ మఱిలేరు సత్యమిఁక
నీదాసుండనై "యన్యథా, శరణం నాస్తి" య
టన్న న్యాయమున నిచ్చల్గొల్తు సీతాపతీ. 60

శా. ఆర్తత్రాణకళాప్రవీణుఁడవు నీ వంచున్ మదిం
దోఁచె నా, ధూర్తత్వంబు సహింపనెవ్వరు సమ
ర్థుల్గారు నీకన్న నేఁ, "గర్తవ్యంమహదాశ్రమం"
బనెడు వాక్యం బెంచినిన్ గొల్చెద, న్మార్తాండాన్వ
యవార్ధిశీతకర న న్మన్నించు సీతాపతీ. 61

శా. వింటిన్నీ సరివేల్పు లేడని జగద్విఖ్యాతిగానన్ను
నీ,బంటున్గాఁ గృపఁజూడుమంటి నొరులం బ్రా

ర్థించ లేనంటివా, కంటెం లేరుదురాత్ములంటి నిజ
భక్తత్రాణ నీదీక్షను, మ్మంటిం కేమనివిన్నవింతు
సెలవీయంగ రాదె సీతాపతీ. 62

మ. మురువౌ పచ్చలతాళికీల్కడియము ల్మొత్తంపు
జోకట్లు నుం, గరము ల్బావిలి రావిరేకయును
వేడ్కం డాల్చి కౌసల్యముం, దర బల్ముద్దులుగు
ల్కుపల్కులను జోద్యంబొప్పఁగా నాఁడు నీ,
చిరుప్రాయం బొకనాఁడుచూపు మది రంజిల్లంగ
సీతాపతీ. 63

శా. చుంచల్లాడఁగ రావిరేక గదలం జోద్యంబుఁ
గా గల్లుగ, ల్లంచుం గజ్జెలు పాదపద్మములమో
యన్మ్రోల నన్నెత్తుకొ, మ్మంచుం జిందులు ద్రొక్కు
చుంజనని కాహ్లాదంబు గావించునా, చంచద్బా
ల మనోహరాకృతిని నిచ్చల్గొల్తు సీతాపతీ. 64

మ. నిడుపౌ చేతులు ముద్దునెమ్మొగము వన్నెల్గుల్కు
నెమ్మేనుసొం, పడరుంగొప్పకనుంగవ న్వెడఁదఱొ
మ్మందంబు వీక్షించి మున్, జడదారు ల్మది మో
హామందిరఁట యాసారైన నీరూపమె, న్నఁడు
నాకన్నులనిండఁజూచి మదినానందింతు సీతాపతీ.

మ. తొలినిన్వేఁడినవారలా నిరపరాధు ల్నేనుగా
నైతినా, యలనీవంచనగంటిదూఱఁబనిలేదాగాని
తపఃప్రపలుం, గొలవారెవ్వరు తేరు నేనొకఁ

డనే గాఁబోలు నీకంతగా, బలుపై యుండిన
మానెనేమయిన మాబాగింక సీతాపతీ. 66

మ. అలదుంగెంజిగిలాగుపైన నడికట్టుందంబుగాఁ
గట్టియు, న్నీలుగోలం గయిబూనిబత్తళికఠీవిందా
ల్చి తమ్ముండునీ, వలనాఁడామునిజన్నముం గ
డపి యాహ్లాదంబుతోనేగు నీ,చెలువంబెట్టిదో
చూపునామనసు రంజిల్లంగ సీతాపతీ. 67

మ. మొదలంటం దెగ మొత్తెదం గొలల గుంపుల్
లేములంబట్టిపైఁ, జదియంగొట్టెద నల్కదీఱ జ
మునిం జక్కాడెదం గొల్లపె, ట్టెద వేల్పుల్దో
రసంపద ల్నలువ నోడింతు న్నిజంబంచునె, మ్మది
లో నెంచెద నీయనుగ్రహము సంపాదించినీ...

మ. జరుగంజొచ్చె దినంబులయ్యెయొ వృథాసంసా
రమోహంబు న్విస్మరువంజేయును మోసపుచ్చు
ట నిజం బౌనెప్పుడో పాముతో, సరసంబయ్యె
ను దీనినే స్తమిఁక నేచందంబునం బాయునా, తర
మా తప్పుకొనంగ నీకరుణచేతంగాక సీతాపతీ.

మ. కదలన్నీయవు మోహపాశములు నీ కళ్యాణ
నామంబుపైఁ, గుదురై నిల్వదు మానసంబడఁగ
దీతుద్బాధ సంపద్భ్రమ, ల్వదలంజాలవు వీని
తోఁ బెనఁగఁజాలఁ వింతసంసారపుం, గుదె నా
కుత్తుక కేలకట్టితివి నాకుందోడు సీతాపతీ. 70

మ. అలుకా పిల్వఁగఁ బల్కవేమిది పరాకై యుం
టివా లేక బీ, దలమాట ల్చెవినాటవా నెనరు లే
దా కాక కార్పణ్యమా, బలువా ప్రోచుట కెవ్వ
రున్ మనవి దెల్పంజాలరా తీఱదా, తెలియం
జెప్పు బిఱాన నెందుకీఁక సందేహంబు సీతాపతీ.

మ. ధరణీపుత్రి నిజాంకపీఠమున నుద్యద్భక్తి వాతా
త్మజుం, డరయ న్రోలను బార్శ్వభాగముల నా
హ్లాదంబున న్సోదరు, ల్సారది న్నల్గడలందు నంద
మెసఁగ న్సుగ్రీవనక్తంచరే, శ్వరతారాసుత
ఋక్షనాయకులు గొల్వన్ రత్నపీఠంబునన్,
గరమొప్ప న్జెలువొందు నిన్నుఁ గన నెన్నండబ్బు
సీతాపతీ. 72

మ. కలకాలంబును జీతబత్తెములకై కాంక్షింపకేఁ
గొల్వ నీ, పలుకే బంగరుగాఁగఁ జేసితివి యేపా
టింక చాలెప్పుడో, నిలువం బెట్టక ప్రోతువా
యింకను కానీ యెట్లుతప్పించుకోఁ, గలవో
చూచెద బంటుపంతమిది భక్తత్రాణ సీతాపతీ.

శా. సామంతుండవె శాంతమూర్తివె కృపాస్వాంతుం
డవే ధాతవే, సామాన్యుండవుగావు నాదు
దురదృష్టం బెట్టిదో నీకడో!, నామీఁదం గృప
బుట్టనీదు నినుం బోనాడంగరా దింక సు,త్రా
మస్తుత్యపదారవిందయుగ భక్తత్రాణ సీతాపతీ.

శా. చేపట్టందగు నమ్మినందుకిఁక నీ చిత్తంబు పోరాడఁగా, నోపక్ మ్రొక్కితి వేఁడుకొంటి గుటిగా నుంటిం తుదిందూఱితిక్, నాపై నిప్పటికైన నేనెనరు గానక్ రాదు నీకింతగాఁ, గోపంబుండిన నిల్వఁజాలుదురె భక్తుల్ శ్రీల సీతాపతీ. 75

శా. ఎన్నాళ్లయ్యెను గొల్వఁబట్టి యొకనాఁ డేమంచి మాటైన నన్నన్నావో మొగమైనఁ జూపితివో డాయక్ వచ్చితో లేక సం, పన్నుం జేసితొ తెల్పు వేమనుట కోపంబైన నన్నింతక, న్ననీ వేమిఁకఁ జేతువైన సరె దీనత్రాణ సీతాపతీ. 76

శా. నామీఁదక్ గృపలేదు నీకు నెనరున్నం బ్రోవవా కారణం, బేమోకాని వృథాపరాధినగున న్నీ దుర్దశాంభోధి వీ, చీమధ్యంబున ముంచి యుంచితివి నాచే నేమగు న్నీతలం, పేమో తోఁచదు నమ్మియుండినఫలం బింతయ్యె సీతాపతీ.

శా. కాయల్గాసెను మ్రొక్కచేతులెపుడుం గైవారము ల్సేయఁగా, నాయెక్ జాలదినంబు లిప్పటికి నెయ్యంబేమియుం లేకయే, పోయెక్ జిత్తము వచ్చునెన్నటికిఁక న్బొచ్చంబునామీఁదనా, న్యాయంబయ్యెనె నమ్మియున్న ననుఁ బోనాడంగ సీతాపతీ. 78

మ. మునునీడెందము వెన్నవంటి దిపుడేమోకాని

నేనెంతవాఁడ, డిసఁ గానంతయు నేటికిం గరఁగకుం
డేఁటి సత్కృపాంభోధి వీ, వనుచుం గొల్చితి
నింతనిర్దయను బాయం దోఁచుచుండం బెఱుం,
గను నీవక్కఱ సేయకున్న నెవరింకం బ్రాపు
సీతాపతీ. 79

మ. నినునేనమ్మికఁ గొల్వనో తలఁపనో నీమాటలే
మైన నే, విననో లాఁతులఁగొల్వఁబోయితినో నీ
వేదిక్కుఁగాఁ జూడనో, ల్లనో నీయాజ్ఞకుమీఱితి
యుండితినో జాలంబేమి నానేర మే, మనుచుం
బ్రోవవా తెల్పునీకిదియసాధ్యంబైన సీతాపతీ.

మ. నిను సేవింపుచునుండఁగా సిరులురానీ లేములే
వచ్చి పై, కొననీ మేలొనఁగూడనీ గ్రహగతు
ల్గుందింపనీ రోగవే, దనలే జాలియొనర్పనీ విను
మహాత్మా నీప్రసాదంబిదే, యనుచుం భావనఁ
జేసి డెందమున నాహ్లాదింతు సీతాపతీ. 81

శా. కాయంబెన్నఁగ నీటిబుగ్గయిది నిక్కం బెన్నఁ
గా చంచల, ప్రాయంబుల్సిరులెంచిచూడఁగయ
థార్థంబింక సంసారమా, మాయానాటకమేది
నిల్కడవృథా మర్త్యాళికెందుసుఖో, పాయం
బేమియుఁ గానరాదదియె మాబాగన్న సీతాపతీ.

మ. సిరులీజాలుదురో మనోరథముల న్సాధింపఁగాఁ
జేతురో, గుఱిగాఁ బ్రశస్త్ర నితం డటంచు మదిలో

గోరంత చింతింతురో, కరుణం బాములకడ్డమయ్యె
దరో మోక్షంబిత్తురో తోఁచదీ, నరుల న్వేఁడెద
రేల సత్కవులు దీనత్రాణ సీతాపతీ. 83

శా. అన్నా విన్నపమైన గైకొనవు డాయన్ రావు
నీమూర్తి నా,కన్నుల్పల్లఁగఁజూప వెన్నిదినము
లైవారము ల్చేసినన్, నిన్నేలాగున నమ్మవచ్చు
నకటా! నిష్కారణం బూరకే, నన్నీలాగునఁ
బాముల న్బరచు టే న్యాయంబు సీతాపతీ. 84

శా. ఓదీనావన! యోపురాణపురుషా! యోచింతి
తార్థప్రదా, యోదైత్యాంతక! యోదయాజల
నిధీ! యోసూర్యవంశాగ్రణీ!, యోదుర్దోషవి
దూర! యోరఘుపతీ! యోలోకసంరక్షకా!,
నాదీనోక్తులఁజిత్తగింపు మిపుడైనంగానిసీతాపతీ.

మ. ఘనులాతొల్లిఁటిసత్కవీంద్రులవలె న్గబ్బంబులం
జెప్పి నే, నినుమెప్పింపఁగ లేనిమాట నిజమే
నెయ్యంపులేశ్రాయపుం, దనయుండాడినమాట
ల న్నైనరురాదాతండ్రి కెందైన న,ట్లనుకంపామతి
నాకవిత్వమున కాహ్లాదించు సీతాపతీ. 86

మ. తడవాయెన్ నినుఁగొల్వఁబట్టి దయలేదా పిల్చి
తేపల్కవెన్నఁడునామువ్చటదీఱఁగా నెదుటఁగా
నన్ రావు నన్నింతక, న్నడసేయన్ వలదిప్పుడే దె

లుపుమీ నానేర మేమున్నదో, తడయక రాదడి
యాసలేటికిఁక భక్తత్రాణ సీతాపతీ. 87

మ. సకలస్థావరజంగమంబులను సూక్ష్మస్థూలరూపం
బులై, ప్రకటంబొప్పఁ జరించు కేవలపరబ్రహ్మం
బ వైనట్టిసేవకకల్పద్రుమ! నాతరంబగునె నిన్
వర్ణింపఁగాఁ జందమామకు నూల్పోగనురీతి
గాక పరికింప న్భక్తి సీతాపతీ. 88

మ. తనువు ల్సంపద లెల్లకాలమును నిత్యంబంచు
మోహాంధులై, జనులేవేళను నిన్నెఱుంగక య
సంసారాంధకూపంబున, న్మునుఁగంజొచ్చెదరింతే
నిన్నెఱుఁగరేమోకాని నీమాయయో, మనుజ
శ్రేణులకర్మమో తెలియదా మర్మంబు సీతాపతీ.

మ. దయనీకెన్నఁడు వచ్చునోయని మహాత్మా చాలఁ
గన్పెట్టియుంటి యథార్థంబిఁక నైననుం గరఁగదా
డెందంబు నీమాటకే, మయినందూఱితినా యనా
దరణసేయం గారణంబేమి నా, పయినీకేమిటికింత
బెట్టిదఁపుగార్పణ్యంబు సీతాపతీ. 90

శా. క్రూరస్వాంతు లసత్యవాదులు కృతఘ్ను ల్నీచ
సేవారతు, ల్దారాపుత్రవిహీను లంధులు పరద్ర
వ్యాపహారు ల్దురా, చారు ల్నిర్ధనులై జనింతురు
ధరన్ జన్మాంతరంబందు నిన్నారాధించనిదుష్కృ
తంబునను మర్త్యశ్రేణి సీతాపతీ. 91

శా. ధీరస్వాంతులు సూనృతవ్రతులు వర్ధిష్ణుల్లసత్కీ
ర్తివి,స్తారు ల్సాధుజనావను ల్సకలవిద్యాపూర్ణు
లై సంతత,శ్రీరంజిల్లుచునుందు రెప్పుడు ధరిత్రి
న్గొల్సిసద్భక్తి ని, న్నారాధించిన యట్టిపుణ్యామున
మర్త్యశ్రేణి సీతాపతీ. 92

మ. తలిదండ్రుల్సినవారైన చుట్టములు దాత ల్మిత్రవ
ర్గంబువే, ల్పులు నీకన్నను వేఱలేరనుచు నాలో
నెంచి నీబంటనై, కొలువఁగ వంచనసేయఁజూచ్చి
తివి లోకుల్మెత్తురా మ్రొక్కఁజే, తులుగోయఁగ
వలదైనఁ గీర్తి యపకీర్తుల్నీవె సీతాపతీ. 93

మ. అనయంబు న్భవదీయపాదకములధ్యానామృతం
బానుచుం,దనివింజెందనిడెందమున్గలిగిసమ్యగ్భక్తి
సేవించుభ, క్తనికాయంబులరీతినిన్గనుటకాత్మజ్ఞాన
సన్మార్గసా,ధనమెట్లబ్బు భవత్కృపామహిమచే
తంగాక సీతాపతీ. 94

శా. దేవా ! లోకశరణ్యమూర్తి! వెస నాదీనత్వము
న్బాపఁగా,లేవా వంచనచేసి నన్నిటుల జాలింబె
ట్టుటేకాని ని, న్నేవేళ న్మదినమ్మియుండిన ఫలం
బింతయ్యొకానిమ్ము రా, జీవాప్తాన్వయవార్ధిశీతక
ర నీచిత్తంబు సీతాపతీ. 95

మ. కరిరాజామకరేంద్రుచేతఁబడి దుఃఖస్వాంతుఁడై
పల్కరు, న్గాఱవెట్ట న్వినివచ్చి బ్రోచుట నిజంబో

కల్లతూ శాస్త్రముల్, ధరపైఁబల్కుటఁ జేసి నమ్మి
తి యథార్థంబై నరకుంచు దబ్బరయైన న్వేడనా
డు మేమి కలయింపంబోకు సీతాపతీ. 96

మ. తొలిపల్కుల్గొనిపోయి సోమకుఁడు సంతోషం
బునన్ వార్ధిలో, పలదూరంగని వానిపెంపడఁ
చి యాప్రాబల్కుల వ్వేళన, ర్మిలిచే నల్వకొసంగి
లోకములు కీర్తింపంగఁ జెన్నొందునీ, చెలువంబై
తగుమత్స్యరూపమునదన్ జేమోద్దు సీతాపతీ.

శా. దట్టంబౌతమిపాలవెల్లిఁ దరువన్ దైత్యుల్ సుర
ల్ కవ్వఁపున్, గట్టున్ గ్రుంగ నెలుంగులెత్తి
వరదా! కాపాడుమంచున్ మొఱల్, వెట్టన్
గట్టుబిరానసెత్తితివి తాఁబేల్వేసమున్బూనినీ, మె
ట్టుందమ్ములఁ గొల్చువారికరుదే మేలాట సీతా
పతీ. 98

మ. కలనన్ దన్నెదిరించ లేరనుచుఁ దాగర్వించి ము
ల్లోకముల్, గలయంద్రిమ్మరుచుండి నేల యవలీ
లంజుట్టి గొంపోవ బి, ట్టలుకన్ బట్టి హిరణ్యా
నేత్రుని వరాహాకారమైత్రుంచి భూ, వలయంబె
ప్పటియట్లనుంచితివి భాస్వత్కీర్తి సీతాపతీ. 99

మ. హరినీ స్తంభములోనఁ జూపుమని ప్రహ్లాదుం గ
రంబొపదన్, బరపన్ ఘోరనృసింహమూర్తివ
యి స్తంభంబందుజన్మించి నిర్జరులగ్గింపఁగనాహి

రణ్యకశిపున్ సంహారమున్ జేయవే?, ధరనీభర్తు
లసాధ్యు లేరికయినన్ దండింప సీతాపతీ. 100

మ. తలపోయన్ జగదేకదాతవు మహాత్మా! మబ్బు
వార్వింపురా, కలుముల్ గెంటకయుండఁ జేయు
టకు లోకఖ్యాతియేనట్లుగా, బలిచేదానము
నేలమూడడుగులున్ బ్రార్థించి గైకొన్ననీ, చెలు
వంబై తగు వామనాకృతికి నే జేమోడ్తు సీతా.

మ. అవనీనాథులఁ బల్మరు న్వేదకి రోషాయత్తవి
స్ఫూర్తినా, హావలీలం దెగఁగూల్చవే నిజకుఠారా
మోఘధారాహతిన్, భవదీయాద్భుతకీర్తిచంద్రి
కలు దిగ్భాగంబులం బర్వభా, ర్గవరామాకృతిఁ
దాల్చి మోదమునభక్తత్రాణ సీతాపతీ. 102

మ. జలజాతాప్తకులంబునందుదయమై సత్యస్వరూ
పంబుచె, న్నలరన్ లోకము లెల్లఁ బ్రోచుచు నిశా
తామోఘకాండంబులన్, గలనన్ రావణకుంభ
కర్ణులను లోకఖ్యాతిగాఁ ద్రుంచిని, ర్మలసత్కీర్తిఁ
బ్రసిద్ధికెక్కితివి శ్రీరామాఖ్య సీతాపతీ. 103

మ. యదువంశంబునఁ గోర్కిదీర సుదయంబై రా
మకృష్ణాఖ్యలన్, ముదమొప్పన్ శిశుపాలకంస
మురచాణూరాదివిద్వేషులన్, గదనక్షోణిని
ద్రుంచి లోకములకున్ గౌతూహలంబిచ్చి నెమ్మ
దిఁ జెన్నొందవె భూరికల్మషవిరామా! రామ! సీ...

మ. అతిచోద్యంబుగ నప్పురాసురులభార్యల్ వేడ్కఁ
గావించుస, ద్వ్రితముల్ మోసముగాఁగఁజేసి
యు సముద్యత్కీర్తిచే నిర్జర, ప్రతతు ల్సన్నుతి
సేయఁగానెగడునీబౌద్ధావతారంబుసం, తతముఁ
బ్రోచునుగాక నాదురితచింతల్బాపి సీతాపతీ.

మ. దురితస్వాంతు లసత్యవాదులగుమర్త్యుల్ ధా
త్రిజన్మించి సం, కరవర్గంబయిపోవ నాఖలుల గి
న్కఁద్రుంచి ధర్మంబు సు, స్థిరతఁ నిల్పవె కల్కి
మూర్తివయి రాజీవాసనస్తుత్య భాస్కరవంశాం
బుధిపూర్ణశీతకర భక్తత్రాణ సీతాపతీ. 106

శా. స్వర్ణత్సౌధరధీర నీగుణకథాజాలంబు సద్భక్తిచే
వర్ణింపఁ మదిగోర యీశతకమే వాక్రుచ్చితిఁ
దీనిసం, పూర్ణానుగ్రహదృష్టిఁ గైకొని ధరఁ
బోషించి సాయుజ్యసౌ, ఖ్యార్ణోరాశిని దేల్చు
మీఁద రఘువర్యారామ సీతాపతీ. 107

మ. పుడమిఁ స్తాహెంబు గాణవంశకలశాంభోరాశి
సంపూర్ణచం, ద్రుఁడు వీరన్నకు రాజమాంబకు
సుపుత్రుండైనరామన్న సొం, పడరంగా శతకం
బొనర్చియు సముద్యద్భక్తి సర్పించెఁ బ్రే, ముడి
చేఁ గైకొని ప్రోవు డెప్పుడును లేముల్బాపి
సీతాపతీ. 108

సీతాపతిశతకము సంపూర్ణము.

పీ ఠి క.

ఈశతకమురచించినకవి రేమెల రామదాసుఁడు. ఇతఁడార్వేలనియోగిబ్రాహ్మణుఁడు. అప్పయసూరి వేంకమాంబలకుమారుఁడు. ప్రతివాదిభయంకరము సింగరాచార్యులవారి శిష్యుఁడు. రావుగంగాధరరామారావుగారి పరిపాలనమునందున్న దుగ్గుదుర్తి గ్రామనివాసి. ఈయంశములు శతకాదియందలి పద్యములవలనఁ దెలియవచ్చుచున్నది. గంగాధరరామారాయప్రభువర్యులు క్రీ. శ 1870 ప్రాంతము లందుండియుంటచే నీకవియు నప్పటివాఁడనియుఁ బిఠాపురసమీపనివాసియనియుశతకకవులచరిత్రకారులు వ్రాసియున్నారు. పీఠికాపురసంస్థానప్రభువులగు నే గంగాధరరామారావుగారికాలమున నీకవి యుండెనో శతకమున విస్పష్టముగఁ దెలుపఁబడక పోవుటచేఁ గవిజీవితకాల మెంతవఱకు నిశ్చితముగ నిర్ధారణముచేయ నయితికాదు.

ఈశతకమునందు భక్తమందారమనఁదగు శ్రీరామమూర్తి యభివర్ణితుఁడయ్యెను. ఇందలిపద్యములు ధారాళశైలితో సులభగ్రాహ్యములై పఠనీయములై యున్నవి. స్వతంత్రభావములు మనోహరముగా నుంటచే నీశతకమును భక్తిరసశతకసంపుటమునందుఁ జేర్పఁబూనితిమి.

ఇందలినీతిపద్యములందుఁ గృతివిక్రయము, కన్యావిక్రయము, అన్యాయవర్తనము, ఈషణత్రయము, యాచ్ఞాదైన్యము, దరిద్రావస్థలోనగునంశములను గూర్చినపద్యములవలన గ్రంథకర్త సంసారకష్టములకు లోనై నానావస్థలకుఁ బాలై భవతారకుఁడగు శ్రీరాముని తారకనామస్మరణమున నీశతకము రచించెనని తోఁచును. భక్తిరసపద్యములలో శ్రీరామునిదయాశాలిత్వము దివ్యమంగళసుస్వరూపము భక్తత్రాణపరాయణత్వము కొనియాడఁబడెను. దశావతారవర్ణనమునుగూర్చియుఁ గొన్నిపద్యములు రచింపఁబడెను.

దాశరథిశతకమునందును రామతారకశతకమునందు శ్రీరామకర్ణామృతమునందువలె నీశతకమునందును శ్రీరామలీలలు మనోహరముగ వర్ణితములైయుంటచే నీశతకము రామభక్తుల కవశ్యపఠనీయము.

ఇట్లు భాషాసేవకులు
శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

నందిగామ.
20-10-25.

శ్రీ ర స్తు.

రేమెల రామదాసకవికృత

మహీజామనోహర శతకము.

ఉ. శ్రీరమణీమనోహర యశేషఋషీశ్వర దేవతా
శ్రితా, ఫ్రూరిత పాదపద్మములకు న్బ్రణమిల్లి
రచింతు నేఁడు సం, సారగభీరఘోరతరసాగర
మేను తరించఁగోరి నీ, తారకనామ కావ్యము
యథావిధిగా మహీజామనోహరా. 1

ఉ. రేమెలవంశసంభవుఁడ రేణిగ నార్వెలగోత్ర
జుండ నో, రామ సురారిభంజన సురార్చితవిగ్ర
హా రామదాసుఁడన్, కామ మెలర్ప నొక్క
శతకంబును గానుకగా నొనర్చి మీ, వామప
దాబ్జముల్ గొలుతు వ్యాసనుతా మహీజామనో
హరా... 2

ఉ. అప్పయసూరి సౌమ్యగుణి నంచితశీలిని వెంక
మాంబనున్, ఒప్పుగఁ బెండ్లి యాడి ధర నుత్తమ
చర్యలఁగీర్తిఁ బొందె యా, కప్పురగంధికిన్ చతు
రగర్భజ రామయనామధేయుఁడన్, దప్పకఁ
జేతు మీభజన దాసుఁడనై మహీజామనో.

ఉ. ధైర్యమును న్మహత్త్వమును ధార్మికమున్ఘనధాన్య
సంపదా, దార్యమహాతపస్విభయదాకృతి పండిత
కోటికి న్సదా, వార్యము సూరినట్టిప్రతివాది భ
యంకరయార్యసింగరా, చార్యులశిష్యుఁడ న్విమ
మలచక్రధరా మ... 4

ఉ. బాధలుమాన్పి ధీరప్రతిపత్తిభయంకరులైన రావు
గం, గాధరరామరావు కరుణారసభావముఁబూ
ని బ్రోవఁగా, మాధవ దుగ్గుదు ర్తిపురమందు
నివాసముఁ జేయుచుందు మో, రాధమనోహ
రా కలుషరాగహరా మ... 5

ఉ. శ్రీరమణీయ మీచరణసేవయు మా కనయం
బొసంగుమీ, తారకనామమంత్రమును దాండ
వమాడఁగ నాదుజిహ్వపై, ధారణఁజేసి నాయ
ఘము తర్లఁగఁజేయుము శేషశాయి మీ, బారి
కిఁ జేరినాఁడసుమి పాపహరా మ... 6

ఉ. పావనరామమంత్రమును పాటిగఁబొందుట యె
న్నఁడబ్బునో, భావమునందు మీచరణపద్మము
లెప్పుడు నిల్పునెన్నఁడో, భూవర మీదయారసము పూర్ణముగా మరివచ్చునెప్పుడో, పావ
నుఁజేయ శక్తుఁడవు పాపహరా మ. 7

చ. పదములునమ్మినాఁడ నతిపామరుఁడంచుఁ దలంప

కయ్యామీా, సదమలపాదపద్మములు సారెకుఁ
గొల్చినవారిదోషముల్, పదపదమంచుఁ ద్రోతు
వట పాయక నామొఱయాలకించి నీ, వదనముఁ
జూపవేమిటికి వాలిహారా మ... 8

ఉ. రమ్మిఁక జాలమేల నను రాపులుఁ బెట్టకు దాస
కాము ని, న్నమ్మితి రామ నీదుదయ నాపయి నిం
చుక రాదదేమి మీా, కమ్మితి దేహమింకనిజ మా
రడిఁ బెట్టకు సూరికాము ని, న్నమ్మికచేతఁ గొల్చె
దను నామదిలో మ... 9

ఉ. ఓరఘురామయంచు బలుకోరికఁ బిల్వఁగ నేల
రావు రా, నేరము చాలఁగల్గినను నీరజనాభ
సహింపఁగాఁదగుꣳ, గూరిమిచేత నీవు నను
ఘోరభవాంబుధిలోన వేసటల్, దూరముఁ జేసి
యేలుమిఁక దోషహారా మ... 10

ఉ. కాముకుఁడంచు నీవుననుఁ గాలభటాళికిఁ జేర్ప
కయ్య యో,తామరసాక్ష దీను నిటుఁ దాపము
నొందఁగనేఁచ నాయమా, కోమలదేహ నామ
నవిఁ గూరిమితో వినరాద నాపయిꣳ, దామస
మేలనీకు నిటు దాసునిఁగా మ... 11

చ. ఘనుఁడవటంచు నమ్మితి నఘాళులఁదోలుము రా
మదాసుని, న్ఘనతగఁ బ్రోవరావ ననుఁగంజదళా

త్తు నిరాకరించుట, న్మనమున యెన్నఁ డెంచకు
రమాపతి యెట్లుఁదలంచినావొ యీ, తనువును
నమ్మలేదుర సదామదిలో మ... 12

ఉ. వాసిఁదొలంగి నీభటులు వ్యాధినిబొందినఁ గీర్తి
యేరిదో, రోసములేక దాసునెడ రూఢిగఁ బ్రో
చెడివాఁడ వంచు నే, దోసిలియొగ్గి సంస్తుతులు
దోషహరా నినుఁ జేయుచుందు నీ,దాసులలోన
నేనొకఁడ దాసుఁడనై మ... 13

చ. కరివరు నేలినావు మునుఁ గాంతుయొకింతయు లేక
కాకముల్, శరణని వేఁడఁగానె దయశాలివి
వై కరుణించినావు నా, మొరవిని కావవేమి
నిను మోదముతో స్తుతిసేయుచుందునో, తరణి
కులేశ యీభవము ధన్యతకై మ... 14

ఉ. చూడఁగ నీపదద్వయమునొంపు నుతింపఁగ నెం
తవాఁడనే, వీఁడను నీదుభక్తియును నేమఱుపా
టునైన నామదిన్, వేఁడెద రామరామయని వే
డుకతోడ భజింపుచుందు నీ,వాఁడను నన్నుఁ
బ్రోవు మిఁక వాలిహరా మ... . 15

ఉ. వాదముజేసి దాసపరివారజనంబులలోన నుండె
ద, న్నాదనినీవు యేవిధము మాయలు జేసిన నీదు
భక్తిచే, నాదరిజేరకుండఁగను నారసిదాసులు

మెచ్చ రో లెద, స్వాదమె మీకునాకు మరివా
లిహారా మ... 16

చ. మరణమునొందు వేళ నినుమాటికి పన్నగశాయి
యంచునే, దిరముగఁబల్కఁజాల నను దీనదయా
పర యేమిజేతువో, యిరవుగనిప్పుడేవదిని యీ
శ్వరపూజిత నీదునామము, త్వరచి తరింపఁగో
రెద సదామదిలో మ... 17

ఉ. జాలముసేయఁగాఁదగదు చాలురనాపయి పంత
మేలరా, జాలియొకప్పుడైన ననుఁ జాలఁగ నమ్మిన
వాఁడటంచు నా,పాలిఁటఁ బుట్టబాయె భవబంధ
ము లేగతిఁ బాపువాఁడవో, దూలితబాధ బెట్ట
కిక దోషహరా మ... 18

ఉ. దాసులు వెంట వత్తురని దానవమారణ వైన
తేయునిన్, వాసిగఁజూచి నీవతని వాహనమౌ
టకుఁ గారణంబగున్, భాసురహస్తిగుత్తములు
పల్లకియుండఁగ వైనతేయునిన్, వాసిగ నెక్కు
టేమిటికి వాలిహరా మ... 19

ఉ. నారదగానలోలతను నామొఱవీనుల నాటదా
యెనో, తారకరామనామములు దాసులుబాడు
చుచుట్టుకుండిరో,పారము లేనిపాతకుని భారము
గావినియూరకుంటివో, నేరము లేదు యుండినను
నేలగదే మ... 20

ఉ. విన్నప మాలకించు పరవీరభయంకర నీదునామ
ముల్, సన్నుతిఁజేయుదాసులకు సాదరమొంతు
మొసంగినావు నీ,కన్న మహాత్ముఁడుఁగా గలఁడె
కానకపోయితి నిన్నినాళ్లు నా,కన్న దురాత్ముఁ
డుఁగా గలఁడె కంసహారా మ... 21

ఉ. చిత్తమునందు నీపయిని చింతయొకప్పుడు మాన
లేదు నీ,చిత్తమునందు నన్మరచి చిక్కులు బెట్టఁ
గనేల రామ మీ,చిత్తము నింత బింకముగఁ
జేసితె దాసుఁడు యెట్లునోర్చు మీ,చిత్తము కొ
ట్లుదోఁచినదా చిక్కుదురా మ... 22

ఉ. ఎంతని వేడుకొందు నిను యేమనిదూరుదు యేమి
జేతురా, పంతము కెంతవాఁడ బలుపంతము జేయ
కు మోర్వఁజాల నీ, వింత శిలాత్మకుండవనియొన్న
డెఱుంగక పోయినాను నే, నింతటిలోన తేలి
తని యెంచకుమీ మ... 23

చ. కరివరునిఁగా విభీషణుని గాకమునుఁగా గుహు
నిఁగా గుచేలునిఁగా, మరియును గుబ్జనుఁగా రవికు
మారుని నాదిగఁగాచినావు గా, నరమరలేక నీ
వునటు నన్నొకనిఁగా దయఁజూడకుందువా, పరమ
మునీంద్ర యోగిజనపాపహరా మ... 24

ఉ. ఏమిరరామ నన్నిటుల నేఛాట - ధర్మముగాదు

యేలరా, పామరుగాచుటే బిరుదు పావనరామ
తలంచి చూచినన్, బామరుగానివాని భువిఁ బా
లనఁజేయుటగాదు కేశవా, నీమది నెంచిచూడు
మిఁక నిక్కమురా మ... 25

ఉ. ఒక్కొకవేళ నిన్మదిని నోరఘువీర దలంపకుండు
వే,రొక్కొకవేళ మీసొగసురూపము జూపుమ
టంచు వేఁడుదున్, మక్కువచేత వీనిని సమత్వ
ము జేయుము నీమనంబులో, తక్కినకోరికేల
పటుదైత్యహరా మ... 26

ఉ. నీదయగాదు నాపయిని నేఁ డెవరిన్ కరుణించమం
దునో, యాదవవంశపావనుఁడ యాదరమిం
చుక పుట్టదాయె నీ, పాద సరోరుహంబులను
భావములోపల వేఁడువారికిన్, నీదగు సన్నిధి
చ్చితివి నే నెరుసా మ... 27

చ. సనకసనందనాది మునిసంఘమె చాలునటంచు
నా మొఱ, ల్దినమును వీనులన్వినియు దీక్షవహిం
చియుఁ బ్రోవకుంటివో, ననునటుగాక చాలగ
ను నాపద బెట్టదలంచినాఁడవో, మనమున నుందు
బుట్టె నిక మాన్పగదే మ... 28

చ. పరులను వేఁడనంటి నినుఁ బ్రార్థనఁజేయుచునుంటి
నిత్యమున్,దరగని పాదసేవయును దాసునకిమ్మను

మంటి శ్రీహరీ, పరమపదం బొసంగుటకుఁ బాత్రుఁ
డనైతినో లేదో చెప్పవే, పరమదయాంతరంగ
బహుపాపహారా మ... 29

చ. పటుతరమైన హాయలకు పన్నగభూషనుత ప్ర
తాపనే, నెటువలె నోర్చువాఁడ జగదీశ్వర నన్ను
ను గావకున్న యా, చటులతరమ్ము నన్నుడుకు
చిమ్ముచునుండెడి పాపవారిధిక్, యెటుదరిజేరు
వాఁడ నిఁక నేలగదే మ... 30

ఉ. ప్రోచిననీవు నన్ను విడఁజూచిన నీకృపఁగోరి
యుండితిక్, భూచరఖేచరాళికిని బోషకకర్తవు
నీవెరామ చైఁ, జూచి కృపాకరుండవని సంతస
మంద భయంబుగోరితే, యోచనబుట్ట దిచ్చుట
కు యోగినుతా మ... 31

చ. శరణని మిమ్ము వేఁడఁగను శత్రునితమ్ముఁడటంచు
నీమదిక్, నిరసన బుట్టకుండఁగను నెమ్మదిగా దయ
నేలినావు నే, నిరతము నిన్నుఁగోరి కరుణించుమ
టంచు భజించి వేఁడఁగా, కరఁగదు నీమనం బెటు
లు కంసహారా మ... 32

ఉ. భావజ శత్రుమిత్ర భవబంధవిమోచన శస్త్రదీ
పికా, పావన నీలగాత్ర నవపద్మదళాయతనేత్ర
శ్రీకరా, బావనమాలసూత్ర ఘనపంకజహావ

రమాకళత్ర నా, భావమునందు కల్మషము బాపఁ
గదే మ... 33

ఉ. రంగదరాతి భీషమణిరాజవిరాజితభూష గోపి
కా, సంగసమగ్రవేష ననయంబున దాసజనాళి
పోష ని, ర్భంగతరంగ సంఘములపాప పయో
నిధి శోషకామ దు, స్సంగతిఁ బొందకుండఁగను
జేయగదే మ... 34

ఉ. దానవసంహరాయ రణదర్పితశూరహరాయ
సేవకా, ధీనదయారసాయ జగదేకవిరాట్స్వరు
పాయ శ్రీరమా, మానసపద్మభృంగ యతిభాసిత
మంగళవిగ్రహాయ నా,మో నమయంచు మ్రొ
క్కెదుదుఁ బ్రోవగదే మ... 35

ఉ. దీనజనాళిఁ బ్రోచుటకు దిక్కెవరింకను సామి
యీవిధిన్, దీనతఁ బెట్టనేల భవదీయకటాక్షము
రాద నాపయిన్, కానిర నిన్ను నమ్మగను కష్ట
ము బెట్టఁదలంచినావుగా, కానకచేసితి న్నఘ
ము గావగదే మ... 36

ఉ. ఎన్నగరాని యాయమునిహింసకు లోఁబడకుం
డ మున్నె వో, పన్నగశాయి కాయమున బల్మి
యు దప్పక మున్నెవో మహో, పన్నశరణ్య కాల
భటబాధలు జెందకమున్నె రామ మీ నన్నాత

పాదపద్మములచాటున నుంచుము ప్రేమతోడ
నా, విన్నప మాలకించు యతివేగముగా మ...

ఉ. రామ యనేకరాక్షసవిరామ సదాసుగుణాలలా
మ నీ,నామసుధారసంబు మరి నాకును దృప్తిని
బొందనియ్యవే, సామజరాజరక్షకుఁడ సంతత
ము న్భజియించి నమ్మితిఁ, కామవికారము ల్లణఁ
చి కావగదే మ... 38

ఉ. చేసితి దుష్టకృత్యములు జీర్ణవయస్కుల జూచి
నవ్వితిఁ, రోసితి సజ్జనుల్పయిని రోసము జేసితి
రామరామ నేఁ,జేసిన నేరము ల్దలఁచి చిక్కులు
బెట్టకు దాసకామ నీ, దాసులలోన నేనొకఁడ
దాసునిగా మ... 39

ఉ. పాపములన్ని నీవు యెడఁబాపెడి సామివటంచు
నమ్మితిఁ, యాపదఁబాపవే పరమయార్తశరణ్య
కృపాకరుండవై, జూపుము నీదురూపమిటు సూ
ర్యజనస్తుత నీవెదిక్కు నుద్దీపిత శత్రుమూర్ధ్నచర
దివ్యశరా మ... 40

చ. మనవి పరాకుగా వినకు భాసుర తేజ మదీయదో
షము, ల్గనిమి నిరంతరంబు కృపతోఁ బరిపాలనఁ
జేయుమయ్య మీ, తనయుని మీఁదయింత ద
య్యదప్పిన్న వేరెని కేమనందు నీ,మనమ్మున కిట్లుదోఁ
చినద మంచిదటే మ... 41

ఉ. నీసరి దైవముల్గలరె నిశ్చయమత్తాధర మానవా
ళిలో, నాసరి పాతకుల్గలరె నమ్మినదైవము నీవె
పాపము, ల్వాసముజెందకుండ నను వేంకటనా
యక జేయుమయ్య యా,బాసును జేయకయ్య
భవబంధహరా మ... 42

చ. అతికఠినుండవీవు బహునాపద బొందినవాఁడ
నేను నీ,మతముకు జాలిబుట్టదెటు మంచిది బం
గరురంగశాయి నా,పతితము మాన్ప వేరొకరు
భారకులెవ్వరు నీవుదప్ప న,న్నితరులు లేరు గా
చుటకు నేలగదే మ... 43

చ. దినముదినంబునందు యతిదీనుఁడనై బ్రతిమాలు
చుండఁగాఁ, గనికరమెంతలేదొ కడకంటినినైన
నుఁజూడవైతి వే, మనఁగలదీర్ఘకోప మిఁకమాని
ననుఁ గృపఁజూడుమయ్య మీ,తనయుఁడఁగాన
నేను ఘనదైత్యహరా మ ... 44

చ. సలలితనీదునామజపసంగతెఱుంగ గిరీశగాను స
ద్విలసిత పాదపద్మభవదించుకరేణు మహాత్వ్రి
భావముఁ, దెలియ నహల్యగాను జగతీవర నీ
మృదుసత్యభాషలఁ, దలఁపఁగ రావణాను
జుని తమ్మునిగాను భవద్విలాసముల్, దెలిపిస్తుతిం
ప నాతరమె దేవనుతా మ... 45

ఉ. నీదగురాకగోరి ధరణీతలమందున స్వాతివాన కర్, మోదముతోడ శుక్తివలె భూమిజనాయ క నున్నవాఁడ న్యామీఁదను నీకు నింతచలమెం దుకు నిన్నునమ్మియుంటి రా,రా దరిఁజేర్చి యే లగదరా కృపచే మ... 46

ఉ. ఫుల్లసరోజనేత్ర ఘనపుణ్యచరిత్ర విభూతిరాజి తా, వల్లవరాజపుత్ర శశివంశజునర్జునమిత్ర గోపి కా, యుల్లసరోజమిత్ర ఘనయోగిజనస్తుతిపా త్రరామ నా, యుల్లములోపల న్నిలుము యోగి నుతామ... 47

చ. దురితభరంబుదోలి మరితుచ్ఛమతంబు వధింపఁజా లి ని, బ్బరపు సుబుద్ధినేలి పటుభానుజదూతలఁ బారదోలి శ్రీ, ధర తవపాదపద్మ సుధధారలు గ్రోలి భజించువాఁడె రా, తరగనిపుణ్యశాలి ఘనదైత్యహరా మ... 48

ఉ. భావజకోటిరూప భవబంధవిదారణరూప పాం డు రా, జీవయశఃకలాప పరచిత్తభయంకరచాప యో మహా, దేవనుతప్రతాప జగదేకవిరాజిత భూప రాగదే, కావగదే ననుం గృపను కంసహ రా మ... 49

చ. వలదు చలంబు నాయెడను వారిజనేత్ర దయాస

ముద్ర న, న్నలసటఁబెట్టి నీకు మరినాయముగా
దని యెంతవేఁడినన్, పలుకవు యింకనే నెవరిపా
లికిఁ జేరుదునయ్య్య యయ్యా నీ,తలఁపునఁ జాలిఁ
బుట్టదెటు దైత్యహారా మ... 50

ఉ. నీపదభక్తిసల్పుచు ననేకములైన దురంతకార్య
ముల్, పాపమనంబుచేత పరభామలకౌఁగిటఁ
జిక్కిచేసితిన్, పాపుడటంచునన్ను యెడఁబాయ
కు సామి తరింపఁజేయవే, తాపము నొందఁజాల
పటుదైత్యహారా మ... 51

ఉ. నీదరిఁ జేరినాఁడ బహునేరములెన్నక నాదరంబు
చే, నాదుభయంబుదీర్చి శరణాగతచిహ్నను
బొందవయ్య రా, మా దయయేలరాదు పర
మాప్తుఁడవంచును కోరియుండితే, ఖేదము బెట్టు
చుండితివి క్రూరహారా మ... 52

ఉ. కోరినకోర్కెలిచ్చెదని కుంభినిలోపల యార్య
లందఱున్, భూరిగఁజెప్పుచుండఁగను బొందుగ
వింటి నిజంబునైతె సం,సారభయంబువాపి ధరఁ
జారుతరంబగు మోక్షమార్గమున్, నేరములెన్నొ
యున్న నిఁకనియ్యగదే మ... 53

ఉ. ఎన్నటికైన నిన్ను మదియందున సంతసపాటు
తోడ నా, కన్నులనిండఁ జూచుటకుఁ గల్గనో

గల్గదొ చెల్పవయ్య యా, పన్నతఁ జెందునయ్య
భవబంధముచేతను బ్రోవవయ్య రా, వన్న పరా
కదేల వినుమా మొఱ్ఱలఁ మ... 54

చ. దురితపయోధిలో మునిఁగి దోరకమున్నె జరాది
రోగముల్, బిరబిరవచ్చి యీతనువు బింకము
నొంచకమున్నె కుత్తుకఁ, గురగురలాడుచుఁ
కఫముఁ గూడకమున్నె భజించ దోషముల్, శర
మునఁ గూల్పవయ్య పటుచక్రధరా మ... 55

ఉ. ధీరత నిన్ను వేఁడుటకు దివ్యచరిత్ర ధ్రువుండఁగా
ను దైై, త్యారిజనార్దనా పరమదైవమయంచు
నుతింపసాగ న,క్రూరునిఁగాను పామరుఁడ కృష్ణ
భవద్విను తేనుఁజేయఁగా, నేరనుఁ జాలమేల కరు
ణించఁగదే మ... 56

ఉ. చేసినదుష్కృతిఁ దునిమిచింతను బాపిటుఁగార
వంబుచే, దాసజనాళిలోఁ గలపి ధన్యత నొందఁ
గఁజేయుమయ్యయో, భాసురచక్రధారి పరభా
సురశౌర్యహతస్వరూప నా, దోసము కొట్టివే
యుటకుఁ దోఁచదుగా మ... 57

చ. పరమకృపానిధే విమలపంకజనేత్ర హరేయటం
చు నిబ్బరమతులై నిను స్మజన పాయకఁజేసిన
వారిపుణ్యముల్, తరమె వచింప శేషునకు ధాత

కునైననునీదునామముల్, మఱవనివాఁడెపుణ్యుఁ
డగు మాన్యుఁడునౌ మ... 58

ఉ. కానుకలివ్వఁజాల కతికంధిగిరీశ ... లట్లనీ,మాని
తపాదపద్మములుభావమునందు భజింపఁజాల నా,
దీనతఁ బాపవేల జగతీధవ చాలఁగ నమ్మియుండి
తిఁక్, దానవసంహారా దురితదైత్యహారా మ...

ఉ. దండధరుండుఁ బెట్టు పటుదండన కేను భయంబుఁ
జెంది నీ,యండను జేరియుంటి నభయంబు ఘనం
బుగ నివ్వవేమి కో, దండకళాప్రవీణ భవదండ
ను జేరిన దాసకోటికిఁక్, దండిగ మోక్షమిచ్చితివి
దైత్యహారా మ... 60

చ. మునునిను వేఁడువారిని నమోఘముగాదయఁజూ
చినావు న,న్నును నటుఁజూడవేమి శరణో రఘు
రామ యటంచు వేఁడుచుఁక్, దినములు దుర్భరం
బుగను దీనదయాపర త్రోయుచుందు నీ, వినవు
యదేమి నామనవి వేదనుతా మ... 61

ఉ. తల్లివి దండ్రివంచు మరిదాత గురుండవటంచు
యేను శ్రీ, సల్లలితంబులైన పదసారసముల్ మది
నమ్మియుండితే, నల్లనిమేనువాఁడ కరుణారసమెం
దుకు బుట్టునయ్య నీ,యుల్లమునిండ కల్మషమె
యోగినుతా మ... 62

చ. మిమునిటు వేఁడుచుండఁగను మెల్లఁగఁ బ్రాణము
లెప్పుడో పునో, కమలదళాక్షు వానినిఁక కాలభ
టుల్ గొనిపోవకుండఁగా, శమనుని కాజ్ఞ నేయు
ము విశాలబలుల్ దరి కావలుంచవే, మమ
యిసుసంటకుండ భవబంధహరా మ... 63

ఉ. రమ్ము విహంగవాహననిరంతరవైరము నీకునాకు
వీ,సమ్మును లేదు నుండినను జక్కని రామ క్షమిం
చి నన్ను మీ,సమ్ముఖమందునున్న మునిసంఘము
లోపల నుంచివేయ దో,సమ్ములు ద్రుంపవే దురి
తసారహరా మ... 64

ఉ. బాములు నెత్తఁజాల నను భావములోపల నుంచ
వేల నా,సామివి నీవు చక్కగను శాంతముచే
తను రావదేల ని,ష్కాముని ఁజేయవేల భవసాగ
ర నీచులనీఁదఁజాల నీ, ధామమునందు దాఁచఁ
గదె దైత్యహరా మ... 65

ఉ. కోపము నాపయిన్ మదినిఁగూరిమిఁ బెట్టదు గావ
రావు నా,పాపము యేమొ గాని యొకమారిట్లుఁ
జూడకనుంటివేమి యో,తాపసబృంద యిారిత
సదాకరినంబు వహించియుండితే, నాపద లెట్లు
బాతు వినుసందసుతా మ... 66

ఉ. ఎంతటివాఁడవయ్య విను మెన్నటికిన్ నిన్నునమ్మ

రాదు నీ, చెంతనుఁ జేరియుండినను చిక్కులు
బెట్టఁదలంచితౌర నే, నింతకు నేమిజేసితిని నీవు
యెఱుంగని ఘోరకృత్యముల్, పంతముమాను
నాపయిని పాపహరా మ... 67

చ. నినుమరినమ్మరాదనుచు నేరములెన్నుచు బల్కి
నాఁడ నీ, మనమున ముద్దువాక్యముగ భావనఁ
జేయుము రోషగించకే, ననుగృపఁజూడు దా
సుఁడ ననాదరణీయుఁడనైతి బ్రోవరా, తనువునిఁ
కే లనిత్యమిది దైత్యహరా మ... 68

ఉ. పొందని కాంక్షల న్విడిచి పూజలొనర్చిన వారి
దోషముల్, కొండలవంటివైన ధరఁగాలి హరిం
చక యున్నె నిత్య మా, ఖండలసంపదల్ భువిని
గల్గకయుండునె ముక్తికాంత కై, దండను నివ్వ
కున్నె తుది దైత్యహరా మ... 69

చ. దశరథరాజగర్భమున ధారుణియందునఁ బుట్టి
యేపునన్, మశకములట్లు దానవుల మారణఁజేసి
సురాలికిన్ సదా,కుశలము నొందఁజేసి జనకోటికి
సంతసమబ్బునట్లుగా, దశదిశలెల్ల నేలితివి దైత్య
హరా మ... 70

ఉ. ఏటికి రామయీవరుస హింసను బెట్టెదు వోర్వఁ
జాల నీ,పాటికినైన నన్ను దయపాలికిఁ బిల్వుము

రంగశాయి నా, కాటలఁ బ్రోచినట్లు ననుఁగావఁగ
రాద చలంబదేలరా, తాటకసంహరా దురితదై
త్యహరా మ... 71

ఉ. శ్రీయుతమోహములో పరమసేవకసాధుజనాళితో
లస, చ్ఛాయలనీను హారసముదాయముతో
నతిశాంతమూర్తివై, రా యభయంబు నియ్యగ
దవే యపరాధినిఁ గావవే జగ, ద్గేయ గుణాల
వాల ఘనకీర్తిధరా మ... 72

చ. పరభయచక్రధారి భవబంధవిమోచనకారి యేల
రా, కరగదు నీమనంబు కనకాంబరధారి యిఁకే
మిజేతు యే, తెఱఁగున నాపదల్ గడతు దీనతఁ
బెట్టుట మంచియేకదా, వరముని యోగివంద్య
బహువ్యాధిహరా మ... 73

ఉ. స్నేహితుఁడైన యావరకుచేలునకున్ ధనసంప
దల్ బహూ, త్సాహముతో నొసంగి మరి దాసు
నిఁగాఁ గృపఁజూచినావు వై, దేహివిభుండ యా
కరణి దివ్యముగాఁ గరుణించకున్న యో, శ్రీహ
రి యెందుఁబోదు నిఁక చింతిలుచున్ మ... 74

చ. కరుణ యొకింతరాదో నను గాచుటకున్ మరివే
శగాదో నా, మొఱవిన నీకు నాదరముఁబుట్టకయు
న్నదో యిట్లుగాక న్నన్, గరుణను జూడకుండు

టకుఁ గారణమేమి దయాసముద్ర నీ, దరిసైన
మెవ్విధిన్నగును దైత్యహరా మ... 75

ఉ. ఘోరము లైనపాపములఁ గూల్పఁగఁజాలిన
మేటివయ్య సం, సారులకెల్ల నీవు సిరిసంపద లి
చ్చెడివాఁడవయ్య నిక్, భూరిగ గొల్చుభక్తు
లకు మోక్షమునిచ్చెడివాఁడవయ్య న, న్వేఱు
గఁ జేసి తేమనుదు వేధనుతా మ... 76

చ. పలుకవదేల యో పతితపావన రామ యటంచుఁ
బిల్వఁగా, నలిగినయట్లు నుంటివిఁక నాదరమెప్పు
డుఁ బుట్టునయ్య నీ,తలఁపున శంకమాని భవదం
ఘ్రులుఁ జూపుము నమ్మియుంటి స,త్ఫలమునుఁ
బొందఁజేయఁగదె పాపహరా మ... 77

ఉ. ఇప్పుడు బ్రోవకున్న మరియెప్పుడు బ్రోతువు రం
గశాయి మా,యప్పవునీవు చాలఁగను యాదర
ముంచి ఘనంబులైన నా,తప్పులు గావు మీయె
డను దైన్యముఁ బెట్టఁగరాదు దీనుఁడన్, దప్ప
కఁజేతు మీభజన దాసుఁడనై మ... 78

ఉ. బంటను దాసపోషబిరుదాంకితరామ పురారిమి
త్ర నా, జంటనుబాయకుండఁగను చక్కఁగ రమ్మ
ని వేఁడుకొంటి నీ,వింటివొ లేదొ నాదుమొఱ
వీనులసోక పరాకదేల నా,దంటకు రావదేల ఘన
దైత్యహరా మ... 79

ఉ. ఎంతని వేఁడుకొందు జగదీశ్వర నాపయిఁ బ్రేమనీ
కుఁ గా,సింతయునైన లేక మరిచిక్కులు బెట్టఁ
గరాదు నామొఱా,లింతువటంచు నమ్మితి నిలింపు
లగుంపుల నేలుమేటి క,త్యంతము భారమా నను
దయామతిఁ బ్రోచుట గానరాదు ముక్, దంతి
నిఁ గావవే కృపను దైత్యహరా మ... 80

ఉ. పాపపుబుద్ధిచేత బహుపాపము లార్జనఁ జేయు
చుక్ దురా, లాపము లాడుచుండెనని రాఘవ
రామ తలంపకయ్య నీ,దాపునఁ జేరియుంటి నను
దాసునిగాఁ గృపఁబూచి నేరముల్, కోపము లే
క బాపఁగదె కూరిమితో మ... 81

చ. కరివరదా రమారమణ కారుణికోత్తమ భక్త
పాల నీ,మఱుఁగునఁజొచ్చియుంటి నను బంటుగ
నేలుము శాశ్వతంబుగా, పరమపదంబునందు
యతిభాతిగ నన్నునుపంగఁగోరితిక్, సరగుననీవె
యాపదము శాంతముచే మ... 82

ఉ. ఏమిర రామచంద్ర నను నేలినవాఁడవటంచు వేఁడి
తే, కామితదాసుకోరికెన్ను గైకొనకుంటివి యిం
చుకైన నే,నేమియుఁ జేయువాఁడ నిను నిష్ఠుర
వాక్యము లాడఁజాల రా,మా మనసందు వాద
మిఁక మానవపుగా మ... 83

ఉ. శ్రీవర మీపదాబ్జములు సేవయొనర్చుచు నమ్మి
యుంటి నా, భావములోన యోపరమపావననా
మ పురారిమిత్ర నన్నావఁగ రాకయుండి చిరకాల
ముఁ జిక్కులఁ బెట్టుచుండితే, నావశమా నె
యోర్చుటకు నాయమచే మ... 84

చ. చిలుకను నొక్కవారసతి చేరికఁ బెంచియు దాని
మాటికిన్, బిలచిన రామరామయని భేదమునే
యక నీవు నంతనా, లలనకు మోక్షమిచ్చిన పురా
ణకథల్ నిజమైతె రామ నేఁ, దలఁచఁగ రావదే
మి ఘనదైత్యహరా మ... 85

ఉ. నాయము గాదు యింతకఠినమ్ము వహించుట రం
గశాయి నేఁ, బాయని మోహజాలములు బంధ
ముచేతను జిక్కి బిల్చితే, నోయనిబల్కరాద
శరణొందిన దాసులఁగావ మేరగా, దాయదువం
శపావన రథాంగధరా మ... 86

ఉ. పాతకిఁ గాచుచే పతితపావనరామ ధరిత్రిలోన
ప్ర, ఖ్యాతినిఁబొందు సామికని గానకఁ జేసిన
దోషసంఘముల్, యాతన బెట్టకుండఁగ దయార
సమున్ మదినుంచి బాపవే, పూతకిసంహారా
దురితపుంజహరా మ... 87

ఉ. మానవకోటిలో దురితమానవుఁడంచుఁ దలంచి

నీమదిఁ, హీనతఁ జేయుచుండితివి యింతియెగా
ని దయాపరుండవై, బూనిన దోషముల్ దునిమి
మోదమునియ్యవు యింతపంతమా, దీనుఁడ నీద
యాంబుధిని దేల్చఁగదే మ... 88

ఉ. నాసరియైనపాతకుల నార్తుల నెందఱేఁ గాచితో
జగ, ద్భాసిని గాను మిమ్ములను దానవసూతి
తలంచినంతనే, భాసురరూపుతో వెడలి భక్తు
నిఁగాచియు నేఁడునన్ను నా, యాసముఁ బెట్టు
టేల దురితాళిహరా మ... 89

ఉ. నేనొనరించుపాపము లనేకము గుంపులుగూడి
యుండె రా, మానుజ వానినెవ్వరును బాపెడి
వారెటు లేరుగాన రా, వే నఘసంఘముల్
దునుమ వేల్పవు నీవె పరాకదేల లే, వే ననుఁ
గావరమ్ము యతివేగముగా మ... 90

ఉ. మేలుగ దాసకోటికి నమేయఫలంబులు నివ్వఁ
జాలి నా, పాలికిరాక నీవు పరిపాలనసేయక రా
మనామ మే, మూలను దాచుకోఁగలవె ముక్తి
ప్రదాయక నాకుఁదెల్పవే, చాలగఁ జిక్కులన్ని
డకఁ జక్రధరా మ... 91

ఉ. ఏనిఁకయెంతవేడినను యేమనవైతివి రామచం
ద్ర యా, దీనతఁబాపి చక్కఁగను దిక్కయి

ప్రేమను గావకుండినఁ, దీనులఁగావ నీవె మరిది
క్కనుమాట లబద్ధమౌనుగా, గాన చలంబు
మాని ననుఁ గావఁగదే మ... 92

ఉ. రామ యనేకనామ బహురాక్షసగర్వవిరామ
ధామ గుణాభిరామ నృపతారకసో
మ వినీలనీరద, శ్యామ శమాభిరామ భవసాగర
మగ్నత నొందకుండఁగా, క్షేమముగాను నన్ను
దరిఁజేర్చఁగదే మ... 93

చ. జలచరరూపమై వడిగ సాగరముఁ జొరఁబారిసు
గ్రతఁ, దలములుచేత యానిగమతస్కరవీరు
నిఁజీరివైచి రంజిలుచును నాల్గువేదములుఁ జేకొ
నిచిక్కులువాపి ధాతకుఁ, దెలిపియొసంగి తీవెక
ద దేవనుతా మ... 94

చ. ఘనమగు మంథరాచలముకవ్వముగా ఫణిరాజు
రజ్జుగా, నొనరించి దేవదైత్యులు పయోనిధిఁ
బూని మథింపుచున్నచో, చనీ యడుగంట కూ
ర్మమయి శైలము దాల్చినవాఁడ వీవెకా, కనక
విశాలచేలధర కంసహరా మ... 95

చ. ధరఁ గని చాపఁజుట్టినవిధంబునఁ జుట్టియుఁ గొం
చుఁబోయి పా, గరమున డాగియున్న కనకాక్షు

నిద్రించి వరాహమూర్తివై, ధరణిని తొల్లిచం
దముగ దక్షిణకొమ్మునయెత్తి గ్రక్కునన్, విరివి
గఁ జేసితీవెగద వేధనుతా మ... 96

చ. కనుగొన దేవబృందముల కద్భుతమైన నృసింహ
మూర్తిచే, దనుజులప్రాణము ల్బెదర స్తంభ
మునం దుదయించి వక్షమే, పున విదళించి హే
మకశిపు న్విదళించి వడిన్ సురారినం, దనుగృపఁ
జూచితివెగద దైత్యహరా మ... 97

చ. పదయుగళంబు భూగగనభాగమునందిడి శౌర్య
ధైర్యసం,పదుఁడగు నబ్బలీంద్రు నొకపాదముచే
తలఁ గ్రుంగఁద్రొక్కి పెం,పొదవఁద్రిలోకముల్
నముచిసూదనుకియ్య వటుండవైన యో, సదమ
లమూర్తివీవెగద చక్రధరా మ... 98

చ. ధరఁగల క్షత్రజాలములఁ దారుణ వీరపరాక్ర
మంబుచే, యిరువదియొక్కమారు పృథివీస్థలిఁ
గూల్చియు వారిరక్తముల్, త్వరితముగాను
పైతృలకు తర్పణమిడియు భూసురాళికిన్,
ధరను నొసంగితీవెగద దైత్యహరా మ... 99

ఉ. ఆలమునందు తాటకిని యంతము నొందఁగ నేసి
యాగమున్, పాలనఁజేసి గౌతమునిపత్నికి శాప

ముమాన్పి రామసీ, తాలలన న్వరించి యతిద
ర్పితు రావణకుంభకర్ణము, ఖ్యాళి వధించితీవె
గద ఖ్యాతిగనో మ... 100

ఉ. నందునియింట కృష్ణహాలినామముతోడుత వృద్ధి
బొంది గో, మ్మందలఁ గాచుచుండి వృషభాసురుఁ
డాదిగ క్రూరదైత్యులన్, మందునిభ్రాంతివీటికి
నమందముగా వసియింపఁజేసి గో,విందుఁడవైతి
వీవెగద వేధనుతా మ... 101

చ. ఇలఁగలమానవాళికి నచింత్యవిరాట్పురుషస్వ
రూపమున్, సులభముగాను నెల్లపుడుఁ జూపఁ
దలంచి దయాలవాల శ్రీ, లలితపు బుద్ధమూ
ర్తివయి లక్షణధామసుభద్రఁగూడిభూ,నిలయుఁ
డవైన సామి కరుణించఁగదే మ... 102

చ. కలియుగమందు సంకరనికాయజనంబును జూచి
పాపసం, కుల మెడలించ రౌద్రముగ ఘోటక
మెక్కి కరాసిఁబూని దు, ష్టులఁ బరిమార్చి వేగ
మున తొల్లియుగంబు లధర్మపద్ధతిన్, నిలిపిన
కల్కి వీవెగద నేరుపుగా మ... 103

ఉ. ఏలినవాఁడ నీవయినియేను బొనర్చిన వృత్తజాల
ములె, మాలికగాను గైకొని యబద్ధములున్న
క్షమింపవయ్య గో,పాలకృపాలవాల భవబంధవి
మోచన నిన్ను నెప్పుడుఁ, జాలభజింపుచుందు
పటుచక్రధరా మహిజామనోహరా. 104

మహిజామనోహరశతకము

సంపూర్ణము.

పీఠిక.

మానసబోధశతకము చిత్తబోధశతకములమూలమున ఆంధ్రలోకమునకుఁ జిరకాలపరిచితుఁడైయున్న తాడేపల్లి పానకాలుకవి యీపార్థసారథిశతకమును రచించెను. ఇతఁడింతియగాక రుక్మిణీపతిశతకము మంగళాద్రినృసింహశతకము లక్ష్మీశతకము లోనగు గ్రంథములు గావించియున్నాఁడు. పానకాలుకవి నియోగిబ్రాహ్మణుఁడు; శ్రీవత్సగోత్రుఁడు. కవినివాసము కొండవీటిసీమలోనిదియుఁ గృష్ణాతీరస్థము నగుతాడేపల్లి. ఇట కవివంశీయులు నేఁటికిని గలరు. కవిజీవితమునుగూర్చినయంశము లటవిశేషించి తెలియరావుగాని కవి యిప్పటికి నూఱుసంవత్సరముల క్రింద జీవించియుండెననియు నితఁడు వైద్యమున మిగులఁ బేరుగాంచినవాఁడనియుమాత్రము తెలిసినది. ఇతఁడు వైద్యనిపుణుఁడనుటకు నేత్రదర్పణమే తార్కాణము కాఁగలదు.

క. పదిరెండుపర్వతంబులు
విదితంబుగ నదులురెండు విభుఁడు నృసింహుం
డదనైనదుర్గ మొక్కటి
పదపడి ముదమలరు తాడెపల్లి ధరిత్రిన్.

నేత్రదర్పణమునఁ బానకాలుకవి సహజముగఁ దనజన్మభూమిని గొనియాడియున్నాఁడు. తాడేపల్లి కొండలసంఖ్యపది రెండు, రెండునదులు పురినొరసిపాఱుచున్నవి. నృసింహుఁడు గ్రామదైవతము. కొండపై నొకపూర్వదుర్గముగలదు. ఉన్నంతలోసరిపుచ్చుకొని మాతృభూమిగౌరవమును వేనోళ్లఁగొనియాడుపానకాలుకవి ధన్యుఁడు. ఇతనికవిత మృదుమధురముగానుండును. ముఖ్యముగా నితనిశతకములలో మానసబోధశతకమున కున్నంతప్రశస్తి మఱియొకదానికి లేదు.

ఈపార్థసారథిశతకము తిరువలిక్కేణిపార్థసారథిస్వామినిగూర్చి రచింపఁబడినది. ఇందలిపద్యములు విష్ణులీలలను గొండాడుచు శ్రావ్యముగఁ బఠనీయముగ మనోహరముగనున్నవి. కవి మంగళగిరిపానకాలరాయనిభక్తుఁడు కావున పానకాలరాయఁడని పేరుదాల్చియుండును. ఇతనికవిత పానకమువలె మధురముగానుండుననుటలోసంశయమించుకేనియు లేదు. కవి తనప్రశస్తిని నేత్రదర్పణమున నిటులఁ జెప్పికొనియున్నాఁడు:—

గీ. అఖిలరాజాధిరాజసభాంతరాగ్ర
పూజితుఁడ సర్వవిద్యావిరాజితుఁడను.

ఈపద్యభాగమువలనఁ గవి రాజసత్కృతులనొం దినటులఁ దెలియుచున్నది. ఆరాజులపేరులఁ దెలిపి యుండునేని కవికాలము సులభముగా గురుతింప వీలుచిక్కెడిది. ఈకవిజీవితచరిత్రమునకు నితనిగ్రంథములకుఁ దాడెపల్లివాస్తవ్యులగు కవివంశీయులు కృషిచేసి భాషాభిమానమును బ్రచురింపవలసినయావశ్యకత విశేషించి కలదు.

అఱువదిరెండుసంవత్సరములక్రింద మదరాసులో ముద్రితమైన దోషవంతమగు నొకజీర్ణప్రతి నాధారపఱచికొని కవియభిప్రాయములనుగుర్తించి సవరించి యెటులో ప్రయాసమీఁద నీశతకమునకు శుద్ధప్రతివ్రాయఁగలిగితిమి. ఇతనికవితలో నందందు స్వల్పలోపములు గలవు. ఇట్టివి పానకములో నెఱ్ఱసులవంటివి. ఇతనిశతకములన్నియు ముద్రితములు కాకుంట పరితాపకరము.

నందిగామ.
1-2-25.

ఇట్లు భాషాసేవకులు
శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

శ్రీ ర స్తు.

తాడేపల్లి పానకాలురాయకవికృత

పార్థసారథిశతకము.

ఉ. శ్రీరమణీమణీశ సువసీకృతమానిమనోబ్జకోశ
శృం, గారవపుఃప్రకాశ మదకౌరవసైన్యవనా
శ్రయాశచా, ణూరగళోగ్రపాశ వృజినోరగసం
ఘపతంగమేశ ఘో,రారిచమూవినాశ సదయా
మృతనీరధి పార్థసారథీ. 1

చ. సమరముఖారిభీమ సుతసాధుజనావనకామమాని
హృ, త్కమలసహస్రధామ వ్రజకంజముఖీకు
ముదాళిసోమ స,ద్విమలగుణాభిరామ పరవీరభ
యంకరనామ దేవతా, విమతవిరామ పద్మభవ
వేద్యదయాంబుధి పా... 2

చ. గరుడతురంగ దివ్యమణికాంచనభూషణభూషి
తాంగ సం,గరరిపురాడ్విభంగ సనకస్తుతదివ్యక
థాప్రసంగ సా,గరతనయాభిషంగ మురగర్వస
మీరభుజంగ దుర్భవో, త్కరతమసఃపతంగ మృ
దుతల్పపయోనిధి పా... 3

చ. పరమకృపాలవాల భవబంధవిమోచనశీల లోక
సం, భరణయశోవిశాల నిజభక్తజనావనఖేల
శాత్రవో, త్కరవిపినాగ్నికీల కనకస్ఫుటదివ్యదు
కూల ధర్మరా,డ్వరసురసాలసద్గుణకదంబపయో
నిధి పా... 4

చ. తరణిశశాంకనేత్ర మదదానవమండలజైత్ర దు
గ్ధసా,గరదుహితాకళత్ర శుభకారణవిశ్వమహా
విచిత్ర సుం,దరఘననీలగాత్ర సురతారకదివ్య
చరిత్ర నీలకం, ధరనుతిపాత్ర పత్రికులనాథర
థీహారి పా... 5

చ. సరసవచోవిలాస విలసత్స్ఫుటకాంచనవాస
భావసం,భరితఘృణావికాస పరిపాలితపాదసరో
జదాస సుం, దరదరపాండుహాస నిరతస్ఫురితా
మితకీర్తిభాస సం, గరరిపుదాణ్ణిరాస మురకంఠ
విలుంఠన పా... 6

ఉ. ఘోరతరారిదూర ఘనకోమలచారుశరీర యా
మునా, తీరవిహార వల్లవసతీజనజార మునీంద్ర
మానసా, గార తుషారహీరకరకంఠపటీరస
మానకీర్త్యలం, కార సుమేరుధీర మురగర్వ
హరా హరి పా... 7

ఉ. శరనిధిరాడ్గభీర హిమశైలసమానసుధీర కోట

కా, మరమణిహార మారసుకుమారశరీర రిపుప్ర హార భా, సురఖగరాడ్విహార రణశూర శ్రుతివ్ర జసార కాననాం, తరకరిదైన్యదూర నిజదాసజ నావన పా... 8

ఉ. నందయశోదనందన సనందనవందన సుందరాంగ సం,క్రందనవంద్యకుందరదరాజిత నందకహస్త సర్వదా, నందముకుంద నందితసనంద జగత్త్రయ తుంద యిందిరా, మందిర మందరోద్ధరణమంజుల భూషణ పా... 9

చ. భవహరణంబులై సకలపాపవిమోచనకారణంబు లై,శివసనకాదియోగిజనసేవ్యములై శుభదాయ కంబులై, భువిఁ బొగడొందుమీచరితముల్గొని యాడెద నన్నుఁబ్రోవు మా,ధవ హరి వాసు దేవ ఖలదానవసూదన పా... 10

ఉ. వ్రేతలకోర్కిదీఱ కడువేడుకతోడ యశోదగ ర్భసం, జాతుఁడవై విదర్భనృపజాతను రుక్మిణి బెండ్లియాడి వి, ఖ్యాతిగ ద్వారకాపురము కాపురమై విలసిల్లి యాదవ, వ్రాతము నేలితీవె గద వాసవసన్నుత పా... 11

చ. హాలహాలపూరితోరుకుచయై పెనురక్కసివ్రేత లెల్ల భీ,తిలఁ జనుదెంచి కృష్ణయివె తియ్యనినా

చనుబాలు ద్రావ నాఁ, కలి నెడలించునీకు
ననఁగా నొకగ్రుక్కకు దానిప్రాణముల్, ద్రో
లఁ గిలఁ గూలఁజేసితివి దుష్టనిశాటిని పా...12

ఉ. గోపవిలాసినీమణులు గొల్వక కొల్వయి వారి
తోడ సల్లాపము లాడు వేళల విలాసము కన్ను
లఁజూడనైతి నా, పాపవశంబుచేత నిఁకఁబల్మఱు
నిన్భజియించుచుందు నో, గోపకరూప కావు
నను కూరిమితోడుత పా... 13

ఉ. చిన్నికుమార మన్ను దినజెల్లున నీకనిపల్కతల్లి లే,
దన్నను నీవునమ్మ వటులైనను చూడుము నాదు
వక్త్రమం, చు న్నిఖిలప్రపంచమును జూపితివో
తలవాకిటన్ గృపా, సన్నమతిన్ యశోదకుఁ
బ్రసన్నుఁడవై మును పా... 14

ఉ. వెన్నలు బాలు నేతులును వేడుకమీఱఁగ గొల్ల
యిండ్లలోఁ, గ్రన్నన ముచ్చిలింప వ్రజకాంతలు
కుయ్యిడ నయ్యశోద ని, న్నన్నన ఱోలగట్ట
నటుమద్దులుగూలఁగ నీడ్చి శాపసం,ఛన్నుల
యక్షరాట్సుతుల సయ్యనఁ బ్రోచితె పా... 15

ఉ. వేడుక చేలము ల్విడిచి వ్రేతలు నయ్యమునాప
గాంబులన్, గ్రీడలు సల్పుచుండఁగని కోరుచు
వస్త్రములన్ హరించి యా, చేడెలమానమెల్లఁ

గొని సిగ్గులుపీడఁగఁజేసి వారుని, న్వేఁడఁగ చీర
లిచ్చితివి నేర్పున క్రమ్మఱ పా...   16

చ. ఇతరములేక వ్రేతలు యథేష్టముగా నినుగూడి
నిత్యముల్, బతిహితబంధుభావములఁ బల్కుచు
క్రీడలుసల్పి వేడ్కలతో,నతులితవైభవాప్తలయి
యంత్యమున న్భవదంఘ్రిపద్మసం, గతలయిముక్తి
గాంచిరి సుఖమ్ముగ ముక్తహరి పా...   17

ఉ. నందునిమందలోన యదునందనులంద అమందభ
క్తిమీ, యందునఁగల్గివారుముదమందఁగసంపద
లందఁజెంది రా, నందము నందనందన సనందన
వంద్య ముకుంద కృష్ణ గో, వింద యటంచు నిన్ద
లఁచి వేడుకమీఱఁగ పా...   18

చ. కుతుకమెలర్ప నింద్రునకు గోపకులందఱు విందు
సేయఁగా, మతిఁ దలపోయఁగూడదని మాన్పఁ
గ నప్పుడు దేవరాజు కో,పితుఁడయి ఱాళ్లవాన
గురిపింపఁగఁ గేలను గొండయెత్తి గో,పతతుల
భీతి వోగడచి పాలనఁజేసితె పా...   19

చ. సుతుఁడవటంచు నందుఁడును జుట్టమవంచును
గోపకామినుల్, హితకరివంచు గోపజను లిష్టస
ఖుండవటంచుఁ బాండవుల్, మతిదలపోయుచుం
దురు రమాయుతమూర్తిని నిన్ను వారలే, వ్రత
ములొనర్చిరో తెలియరాదుగదా మునుపా...

చ. నినుగని కన్మొఱంగి విధి నేర్పున గ్రేపులఁ గోపబా
లురన్, గొని చన ఛద్మవత్సముల గోపకుమార
కులన్ సృజింప న, త్తనయులన్ గ్రేపులన్ గని
ముదమ్మునఁ దల్లు లభేదబుద్ధిచేఁ, గనుఁగొనఁ జేసి
తీవు మును కంసనిషూదన పా... 21

చ. వలువలు గంధమున్ పువ్వులు వంటకమున్ ఫల
ముల్ జలంబు లిం, పలరఁగఁ బాయకాదిజను ల
ర్పణసేయ కటాక్షదృష్టిచే, వెలయఁగఁ బ్రోచి
నాఁడవని పీడక వేడుకతోడ నీకథా,వలిఁ బరికిం
పఁ జిత్రమగు వారిజలోచన పా... 22

చ. పరగఁగ దుస్ససేనుఁడు సభాసదులందఱుజూడ
ద్రౌపదిన్, పరిభవమొందఁజేయ నిను భక్తియు
తంబుగఁ గృష్ణ, వేఁడ న, ప్పరమపతివ్రతామణి
కపారములై తనరారుచేలముల్, కరుణ నొసంగి
కాచితివి కంసనిషూదన పా... 23

చ. కడువడిబాణజాలముల గాసిలజేసెడివానిచూచె
దే, బెడిదపుచక్రధారలను భీష్ముని జంపుదు
నిన్నుఁగాతున, న్విడువిడు మర్జునా యనుచు విం
తగ గంతులొనర్చునట్టినీ, యడుగులు జూపవే
దయ దయామృతనీరధి పా... 24

ఉ. భీమసుయోధనుల్ గన విభీషణరోషవిషాగ్ని తప్తు

లై, భీమతరాహవంబునను బెబ్బులులట్టులఁబోర
నప్పు డా, భీముని గేలిసేయుగతి పెందొడలా
యముదెల్పి శత్రునిన్, హామికఁ గూలఁజేసిన
దయాగుణనీరధి పా... 25

చ. చలమున భీమమాగధులు చయ్యన కయ్యముజే
య నయ్యెడ, న్బలము దొలంగి భీమునకు భం
గము రాఁగఁ దృణంబుఁజీల్చి యా, చెలువున శత్రు
ని న్దునుమఁజేసిన నీమహనీయలీల లిం, పలరఁగ
నెన్న శక్యమె దయామృతనీరధి పా... 26

చ. సమరథులన్ మహారథుల సైన్యములన్ దగఁ
గూర్చి కౌరవుల్, సమరమునన్ బెనంగొనఁగ
శక్రతనూజునకు న్నియంతవై, క్రమమున శత్రు
లన్ దునిమి రాజ్యముధర్మజుఁజేర్చినట్టి నె,య్య
ము గణియింపశక్యమె దయామృతనీరధి పా...

ఉ. పాండవులంప కౌరవసభాస్థలికింజని దుష్టబుద్ధి
మా,ర్తాండసుతానువర్తులయి దర్పమునన్ధృత
రాష్ట్రసూను లు,ద్దండత నిన్నుఁ బట్టుకొనఁ
దారొ్కన వారలు భీతిఁజెంద బ్ర,హ్మాండమునిం
డఁ దాల్చితి భయంకరరూపము పా... 28

చ. వనచరపీడితుండగుచు వారణనాథుఁడు మిమ్ము
వేఁడ నా,తని మొఱ నాలకించి సురతండములచ్చె

రువొందిచూడఁగాఁ, జని మకరిన్ మహోగ్రనిజ
చక్రముచేఁ బరిమార్చి యగ్గజేం, ద్రునిదురవస్థ
బాపితివి తోయజలోచన పా... 29

చ. కమలభవాండభాండములు కల్పనసేయఁగఁ
బెంపఁ ద్రుంప లో, కమునను నీవుదక్క మఱిక
ర్తలు లేరని చాటిచెప్పు వేదములు పురాణశా
స్త్రములు దద్దయు మీమదిగాన నన్యులన్, మి
ము విడనాడి వేఁడఁగలమే? కలనైనను పా...30

చ. కడిమి భవత్కథల్ వినని కర్ణములున్ భవదీయ
కీర్తనల్, నుడువనినోరు నిత్యము నినుం బొడఁ
గానని యట్టికన్నులుం, బుడమిని బాడుబొంద
లనఁబోలునటం చని మాటిమాటికిన్, తడబడ
కేనుచాటెద ముదంబున నచ్యుత పా... 31

చ. సదమలబుద్ధి నిన్ను తృటిసన్నుతిఁ జేసినవాఁడు
సర్వసం, పదలను జెంది పాపములఁ బాయుచు
సంచితపుణ్యుఁడౌచు నా, పదలను జెంద డెప్పుడు
శుభంబులచే మని తా ముదంబునన్, తుదిని
భవత్పదంబుఁ గను తోయజలోచన పా... 32

చ. నలినసఖుండు తాను గగనస్థితినొక్కరుఁడయ్యుఁ
జూడఁగా, జలభరితంబులైన కలశంబులయందు

ననేకరూపుఁడవై, యలరెడుభంగి ప్రాణినివహం
బులయందు ననేకమూర్తివై, వెలయుచునుండు
నీవు మునివేద్య జనార్దన పా... 33

చ. స్థిరమతి మీపదాబ్జములెదిక్కనియెన్నుచు నిత్య
ముక్తులై, పరగెడు శ్రీమహాపరమభాగవతోత్త
ముల న్నుతించి తచ్చరణసరోజతీర్థ మునిశంబును
గ్రోలెద వేఁకమీఱ మద్దురితవిముక్తికై రిపు
విదూర రమాధిప పా... 34

ఉ. కారణకార్యరూపములఁ గన్పడుసర్వము నీవ
టంచు నాసారసంభవాదులును సత్యముగాఁ
దెలియంగలేక నిన్సారె భజింతు రట్టినినుసంస్తు
తిసేయఁగ నెంతవాఁడనో, నీరజనాభ కృష్ణ ఘన
నీరజలోచన పా... 35

చ. పొలుపుగ మీపదాబ్జమునఁబుట్టినబిడ్డను వేడ్క
మీఱఁ దాఁదలనుధరించిశంకరుఁడుచాల్చెశివా
ఖ్యను జిత్రమెన్నఁగా, బలజవళాతు నీమహిమ
సన్నుతిసేయ నశక్యమైన నాకొలఁదికిఁ దోఁచి
నట్లు నినుగోరిభజించెద పా... 36

చ. కడుమధురంబులై యమృతకల్పములై కలు
షాపహంబులై, యడరెడు మీచరిత్రము లహ
ర్నిశల న్వినుచుండువాఁడు తాఁ, నిడుమలఁ బొం

దకెప్పుడు నభీష్టసుఖంబులుగాంచి ధన్యుఁడై, పుడ
మిని భాగ్యవంతుఁడనఁ బొల్పెసఁగుం గదప సా.

ఉ. ఎవ్వనినాభియందు జనియించి విరించి ప్రపంచ
మెల్లఁ బా, నెవ్వనిసత్కటాక్షమునసృష్టియొనర్చు
నమర్త్యకోటికిం, ఎవ్వఁడు మూలమై వెలయు
నెవ్వఁడులచ్చికిభర్తయయ్యె నే,నవ్విభునిన్నుఁగొ
ల్చెద నహర్నిశలుం హరి సా... 38

ఉ. వింటిని మీచరిత్రములు వేడుకమీఱఁగ మిమ్ముఁ
జూడఁగాఁ, గంటి భవత్కటాక్షమున గణ్యము
లేనిభవాబ్ధిఁ దాఁటఁగాఁ, గంటిని దమ్మికంటి రిపు
కంటకదేశ ముకుంద కృష్ణ ము,క్కంటికినైన
నీమహిమ గానఁగ శక్యమె సా... 39

ఉ. కేశవ పద్మనాభ హరి కృష్ణజనార్దన వాసుదేవ ల,
క్ష్మీశ జగన్నివాస నరసింహ మురాంతక చక్ర
పాణి క్ర,వ్యాశనవైరి శార్ఙ్గ నరకాంతక వామ
న తార్క్ష్యవాహ వా, రాశిశయాన నన్గరుణ రంజి
లఁ గావుము సా... 40

చ. అమలినభక్తిచేత కమలాధిప నిన్నెవఁడైనగాని
హృ,త్కమలమునందునిల్పి విహితంబుగ పూజ
లొనర్పువాఁడు న,య్యమభటబాధలం బొరయ

కంత్యమునందు భవత్పదంబు సిద్ధముగను జెందు
నంచు మరిదల్చెద మాధవ పా... 41

చ. ఉరగశయాన దేవ పురుషోత్తమ కేశవ రుక్మిణీ
మనోహర నరమిత్ర మిత్రకమలాహితలోచన
నిర్వికల్పభాసుర నవహేమనేత్ర మధుసూదన
కైటభహారి దేవ నీశరణమటంటిఁ గావు నను
సర్వజగన్నుత పా... 42

చ. గురువులయాజ్ఞమీఱి బుధకోటులమాటలు గోరి
నిత్యముఁ, బరులధనంబుగోరి పరభామల పొంత
లఁజేరిదుష్టులై, తిరిగెడుమానవాధములు దిక్కు
రి యంత్యమునందుఁ బాపమున్, శరనిధిలో ము
నుంగుదురు సత్యముసత్యము పా... 43

ఉ. పాయక నిన్ను సంతతము బ్రస్తుతిజేసిన మాన
వుండును, శ్రీయుతుండై సమస్తజనసేవితుండైపొ గ
డొందుచుండు నారాయణ వాసుదేవ కమలాధి
ప శౌరి జగన్నివాస పద్మాయతచారునేత్ర నర
కాసురమర్దన పా... 44

ఉ. కంటి భవత్పదాబ్జములు కంటిని దేవరశంఖచక్ర
ముల్, కంటినియుష్మదంకగతలక్ష్మిని గన్నులకర్వు
దీరఁగాఁ, గంటిని తావకీనవరకౌస్తుభమున్, లలి

త్రోర్ధ్వపుండ్రముగా, గంటిని నీదువాహనము
గంటిని మిమ్ముల పా... 45

చ. పతితజనావనుండవని పల్కులు నిన్గొనియాడుచుం
డు నే, నతిముదమంద సంతతము నాశ్రితకల్ప
మహీజ దేవకీ, సుత చతురాననార్చిత విశుద్ధయ
శోజ్జ్వలరుక్మిణీసతీ, హితకరసూరిసేవిత యహీన
పరాక్రమ పా... 46

చ. చపలుఁడ బుద్ధిహీనుఁడను జారుఁడ చోరుఁడఁ
బాపకర్ముఁడన్, గపటిని నన్నుఁ బ్రోచుటకుఁ గర్త
వు నీవనినమ్మియుంటి నో, తపనశశాంకనేత్ర నిర
తంబును వేడుకమీఱ శ్రీరమా, ధిప ఖలదూర
దేవనుత దీనదయాపర పా... 47

చ. యదుకులసార్వభౌమ కమలాధిప దీనశరణ్య గో
పికా, హృదయసరోజమిత్ర నవహృద్యఘనామల
గాత్ర కంధిరా, ట్సదన ముకుంద కృష్ణ భవస
న్నుత పన్నగతల్ప నిన్ను సమ్మదమునఁగొల్తుఁ
గావునను మానిజనావన పా... 48

చ. పరులగుణంబులెన్ని తమపాటిజనంబులు నెంచి
చూడఁగా, ధరణిని లేరటంచు నిరతంబును బెద్ద
ల నిందసేయఁగా, దొరకొనుదుష్టమానవు లధో

గతిపాలయి దుఃఖపూరితో, దరులయి రౌరవా
బ్ధిఁబడి తామునశింతురురు పా... 49

ఉ. పావనమైన మీచరణపద్మమరందము గ్రోలు
చున్న నా,భావము హీనదైవములపజ్జ వసింపఁగఁ
బోవనేర్చునే, తావకదాసదాసులకు దాసుఁడ
నయ్యెద నన్నుఁబ్రోవవే, శ్రీవనితామనోహర వి
రించిభవార్చిత పా... 50

చ. హలకులిశాదిలక్షణ సమన్వితపాదసరోజ కృష్ణ
యీ, కలుషములు శాశ్వతంబులని కాయమునిత్య
ముగాదలంచుఁ బాఁ, దెలిసి ధనేషణాదికవిధేయ
మతి న్నడుచంచలాత్ముఁడై, తెలియక చేతనుండు
కడతేరఁగనేరఁడు పా... 51

చ. అనుపమభాగ్యశీలశరణాగతవత్సల దేవదేవ నీ,
వెనసిన సత్కటాక్షమున నెవ్వనిఁజూడవు నెవ్వఁ
డైన ని, న్ననుఁగొనఁ డట్టివాఁడు నరకంబున నింది
తుఁడై వసించునం, చనయము న్నల్తు నామదిని
నచ్యుత కావుము పా... 52

చ. మురహర వాసుదేవ భవమోచన శౌరి జగన్ని
వాస శ్రీధర ముచుకుందపాల ఖలదానవమర్దన
శ్రీరమామనో,హర హరసేవ్య కృష్ణ భవదంఘ్రి

యుగంబను తెప్పచేత నే, దురితమహాబ్ధిదాఁటెదను
దుర్జనసంహార పా... 53

చ. శమదమయుక్తియోగు లనిశంబుయమాదులచే
త నాత్మకా,యములఁ గృశింపఁజేసి హృదయాం
బుజపీఠములందు నీపదా,బ్జములిడి నిత్యముక్తు
లయి సర్వము నీవనితల్తు రట్టిని, న్నమలినభక్తి
నేఁగొలుతు నచ్యుత కావుము పా... 54

పంచాయుధ స్తవము.

చ. ఘనతరనిర్ధళద్రిపునికాయవధూజన గర్భగోళమై
కనదురుకాంతిసంవిజిత కాండజదుర్గమృదపూర్ణ
బింబమై, దనరెడు నీదుచిందమును దద్దయు
భక్తినమస్కరింతు నా, మన మలరంగ సంతతము
మౌనిచయాన్విత పా... 55

చ. పటుతరవిస్ఫులింగము లభంగమహాత్ప్రశయాన
లప్రభా,పటలమువోలె దిక్తటులఁబర్వఁగదారు
ణావృత్తిజన్యలం, పటుఁడగుమేదినీసుతునిబట్టి ధ
రాస్థలిఁ గాల్చినట్టిమీ, చటులసుదర్శనంబునకు
జాగిలిమ్రొక్కెద పా... 56

చ. అమలసువర్ణరత్నకటకాంచితమై సురరాజసేవ్య
మై, సమదనిశాటవీరభటసంచయకాననవీతిహో
త్రమై, యమరెడుయుష్మదుజ్జ్వలకరాబ్జగతోరు

గడాసుదండమున్, బ్రమదమొలర్ప సంతతము
ప్రార్థనఁ జేసెద పా... 57

చ. భవదురువిక్రమక్రమము ప్రోఁథికి నెక్కఁగ దో
ర్భ్యగంబుచే, దివిషుననుస్ఫురించుగతిఁ దేజము
మీఱుచు బాణవృష్టిన, ద్దివిజవిరోధిసంఘముల
ద్రుంచి విరించిముఖాదిదేవసం, స్తవములు గాం
చునీదుఘనశార్ఙ్గముగొల్చెద పా... 58

చ. అతినిశితోజ్జ్వల న్నిజభయంకరరూపవినీలధార
చే, నతులబలాతిరేకమనుజాశనకంఠవిలుంఠనక్రి
యా, చతురతనెన్ని కన్వడసిసంతతముణ్ సురపూ
జనీయమై, క్షితిపొగడొందుయుష్మదసికిణ్ బ్రణ
మిల్లెద పా... 59

దశావతారసూచకము.

చ. జలములజొచ్చినన్ శిఖరిచాటునడాఁగిన ముస్తె
లెత్తినన్, బిలమునగూడినన్ పరులభిక్షము వేఁడిన
రాఘూతివై, యలరినఁగాన కేగిన దురాశలజెం
దిన హానివైన ని, న్నలరుచుఁ గొల్తు నింక కలి
కాకృతివైనను పా... 60

చ. పనిగొనిపద్మసంభవుఁడు భారతితోనిదురింపఁ జో
రుఁడై కనుగొని వేదముల్ గొనుచుఁ గంధిని జొ
చ్చినసోమకాసురు, న్వేసుకొని మీనరూపమున

వేగమె వానివధించి యాశ్రుతుల్, మునుకొని
బ్రహ్మకిచ్చి జగముల్ దగబ్రోవవె పా... 61

ఉ. మందులుజేర్చి పాల్కడలి మంచిఘటమ్ముగ మం
దరాచలం, బంగపుఁగవ్వమై యహికులాధిపు
త్రాడుగ దేవదానవుల్, పొందుగఁ దర్వ నంబు
ధిని భోరున నగ్గిరి గ్రుంగఁ గూర్మమై, సుందరలీలఁ
దాల్చిన యశోనిధివౌభళి పా... 62

చ. ఇలఁగొని యారసాతలము కేగెడిమేలిమికంటిర
క్కసు, న్బలిమి వరాహరూపమునఁబట్టి వధించి
ధరాతలంబు దెం, పలరఁగఁ బంటిమీఁద సకలా
మరులెన్నఁగఁదాల్చి లోకముల్, వెలయఁగ
నేలునీమహిమ వింతగదా హరి పా... 63

చ. హరిమయ మీప్రపంచమని యాడెద విచ్చటఁ
జూపుమంచుఁ జే, జఱచినఁ గంబము న్వగులఁ
జండతరోగ్ర నృసింహమూర్తివై, స్ఫురితనఖాళి
హేమకశిపు న్వడిఁజీలిచి బాలునేలు నీ, చరిత
ములెన్నశక్యమె విశాలయశోనిధి పా... 64

ఉ. వేలుపుమూఁకలందరిమి వేడుకతో బలి యీజ
గత్త్రయం, బేలఁగనెంచి మూఁడడుగులింపుగఁ
గుబ్జతవేఁడి వానిఁ బా, తాళముఁజేర్చి తత్పదవి
తత్క్షణ మింద్రునకిచ్చినట్టినీ, లీలల లెక్కఁబెట్టఁ
గనులే రజముఖ్యులు పా... 65

ఉ. కంటకులైనపార్థివులకంఠము లిర్వదియొక్కపో
రులన్, బంటుతనంబున న్దునిమి పాయక తద్రుధి
రాపగమ్ములన్, వెంటనె పైతృకమ్ము లతివేడుక
దీర్చి భార్గవాఖ్యచేఁ, బంటవలంతిభారమును
బాపితివౌ భళి పా... 66

చ. దినకరవంశజుండవయి ధీరతఁదాటక ద్రుంచి గౌత
మాం, గనుబవిత్రఁజేసి కరకంఠునివిల్లునుమాడి
సీతనో, య్యనవరియించి కాననమునందుఁజరించి
పయోధిదాఁటి రా, వణుని వధించి తీవె రఘువ
ర్యుఁడవై హరి పా... 67

చ. అజహరులెన్నఁగైరవహితాన్వయమందుజనించి
యచ్యుతా, గ్రజుఁడవయించి రేవతి కరగ్రహ
ణంబొనరించి సాధన, వ్రజముఁలుదాల్చి ఘోరస
మరంబున ముష్టికముఖ్యదుష్టులన్, భుజబలిమి
న్వధించి జగము ల్మనసేయవె పా... 68

చ. త్రిపురవరుల్ దురంబుల సతీపతి నొంపఁగ
బౌద్ధమూర్తివై, కపటమునం బదీయకులకాంత
లనిష్ఠలుమాన్పి శైలజా, ధిపునకు సాధనక్ర
మము చెల్పి పురంబులు గూల్చినట్టినీ, విపులచరి
త్రముల్ వినఁగ వింతగదా హరి పా... 69

చ. కరముల శంఖచక్రశరకార్ముకఖడ్గము లుల్లసిల్లఁ

గాఁ, దురగముపై వడిన్బాలిచి దుష్టుల బర్బరపా
రసీకఘూర్జరులను ద్రుంచి ధర్మముధరాస్థలినిల్పఁ
గఁ గల్కిమూర్తివౌ, గురుతరశీలదేవ నినుకోరి
భజించెద పా... 70

చ. కడలిఁజరించి మందరము కవ్వముగాభరియించి
పంటిపైఁ, బుడమిఁధరించి దైత్యసుతుఁ బ్రోచి
బలీంద్రునివంచి రాజులఁ, బొడిచి దశాస్యుఁ
ద్రుంచి హాలము న్గొని బుద్ధతమించి కల్కివై,
యలరెడునిన్ను వేఁడెద దయామృతనీరధి పా.

ఉ. శ్రీరమణీశ యోగిజనసేవిత పాదసరోజమందరో
ద్ధార సుమేరుధీర నిజదాసజనావన ఖేల దీనమం
దార భుజంగరాణ్మృదులతల్ప జగత్త్రితయైక
మోహనా, శౌర కృపాసముద్ర హరి కాళియ
మర్దన పా... 72

చ. పదములఁగిల్కుటందియలు బంగరుదట్టికటీతటం
బునన్, ఎదసిరికౌస్తుభంబఱుతనింపుగఫాలతలం
బునన్మృగీ, మదతిలకంబు నొదలనుమంజులరత్న
కిరీటమూని నన్నదనుగఁ బ్రోవవే దయ దయా
మృతనీరధి పా... 73

చ. నిరుపమనీలదేహ రజనీచరమర్దన గోపికామనో
హార నవనీతచోర వికచాంబుజనేత్ర జగన్నివా

స భా, సురగుణజాల హేమ మణిశోభితహారకి
రీటకుండలా, భరణ విరోధిసంహారణ పాండవ
పాలన పా... 74

ఉ. రంగు మెఱుంగుదువ్వలువ రాజితరత్నవిభూష
ణంబు లు,ప్పొంగుచుఁదాల్చి నీలమణిపోలిక
మే న్విలసిల్ల శ్రీరమా, లింగన వైభవంబలరులీ
లఘుటిల్లఁగ నేగుదెంచి నీ, బంగరు పాదపద్మ
ములు బాగుగఁజూపవె పా... 75

చ. వరద ముకుంద చక్రధర వాసవవందిత వాసుదే
వ వం, వరధరణీధరోద్ధర సనందనసంస్తుత వేద
వేద్య శ్రీధర మురదైత్యభంజన పతంగకులాధి
పవాహ రాధికా, వర వరరత్నసంగతసువర్ణవి
భూషణ పా... 76

ఉ. దొంతరబాములన్వెడలు త్రోవఁగనుంగొనలేక
జాలనై, వంతలఁ బొందుచున్న నను వంచనసేయ
క బ్రోవుమంచు నే, చెంతకుఁ జేరినాఁడ నెడసే
యక సత్కృపతోడఁ గావవే, దంతురశాంతి
దాంతిగుణధామ దయానిధి పా... 77

ఉ. పంకజనాభ ఘోరభవపాశవిమోచన గోపవేష
శే,షాంకశయాన శౌరి సుజనావన దారుణావాస
వేంద్రసా,శంకరశంఖచక్రధరశంకరసంస్తుత దేవ

దేవ నీ, కంకితమైనదీకృతి రయంబునఁ గైకొను
పా... 78

చ. అభవుఁడ వంతరాత్ముఁడ వనాద్యుఁడ వార్య
హితైకసత్కళా, విభవుఁడ వప్రమేయుఁడ వవి
శ్వుఁడ వక్షయతత్త్వబోధసా, నుభవుఁడ వార్త
బంధుఁడ వనుశ్రుతవీర్యుఁడవైననీవు నా, కభయ
మొసంగి బ్రోవవె దయామృతనీరధి పా...

ఉ. నందసునందనందన సనందనవందన కంజనేత్ర గో
విందముకుంద కేశవ త్రివిక్రమ కృష్ణ మురారి
సచ్చిదా, నంద పురందరామరగణస్తుత సద్గుణ
బృంద యిందిరా, మందిర మామకవ్యథలు మా
న్పఁగదే హరి పా... 80

చ. తలఁచుగ గోగణవ్రతనితాంతపఃస్థితుఁడౌ
నృగుండు భూ, సురవరకోపదీపితవచోహతి దు
ర్భరనిర్జలప్రహి..., సరటగతి న్వసింపఁగని శాప
విమోచనుజేసి బ్రోచితే, గుఱుతుగ నీమహామ
హిమ కోవిదు లెన్నఁగ పా... 81

చ. గురుతుగ కంసదాసియగుకుబ్జపటీరసుగంధబంధు
రా, గరుఘనసారలేపనము గైకొని పైకొనిరా
చి సుందర, స్మరశరలీలఁదేర్చి సరసంబగుకోరిక
దీర్చి మోక్షసం, భరితను జేసినట్టినిను భక్తిని
గొల్చెద పా... 82

చ. గురుమతితోఁ గుచేలుఁడటుకుల్ పిడికెండొసంగ భ
క్షించి భా, సురతరమోక్షసంపదలు శోభిలఁగా
దయచేసితౌ భళీ, కరమనురక్తి భూమిసురకా
మిను లన్నమొసంగ వారినా, దరమున బ్రోచు
నీనెనరు దెల్పఁగ శక్యమె పా... 83

చ. అరుదుగ రాజసూయమఖమప్పుడు చైద్యుని
మస్తకంబు ప, ల్లెరమనుచక్రధార నవలీలఁగద్రుం
పఁగ నెల్లవారల, చ్చెరుపడ తేజము న్వెడలి జేరెఁగ
దా నిను నీదుమాయ లె, వ్వరలకునైనశక్యమె
ధ్రువంబుగ నెంచఁగ పా... 84

చ. విరివిగ గోపకామినులవేణువుఁబూని వినోదపం
చమ, స్వరమ్మృదుమాధురీరవ వశస్ఫురితాంగు
లఁజేసి మోహన, స్మరసుఖకేళిదేల్చి సుకుమార
ముల న్విలసిల్లునీదుసుం, దర మరయంగఁ గోరితి
ముదంబునఁ జూపవె పా... 85

చ. విరటుపురంబున స్మదనవేదనకోర్వక కీచకుండు
బి, త్తరి ద్రుపదావనీశదుహితస్థపయర్ణజను వేళను
గ్రుఁడై, కరువలిపట్టి నీదయనుగాదె వధించి
యశంబుగాంచి దు, ర్భరుఁడగు మాగధుణ్దృణ
ముభంగిని జీలిచె పా... 86

చ. మురియుచు దుర్మదాంధమున మోసముగానక
దుష్టచిత్తుఁడై, కురుపతిపాండునందనులఁ గొంచక

వంచనసేయ వానిసం,గరమునఁ గూల్చి రాజ్యము
సుఖస్థితి ధర్మజుఁ డేలుచెల్ల నీ,కరుణనుగాదె నీమ
హిమఁగాంచఁగ శక్యమె పా... 87

ఉ. మన్నులుదిన్న బిడ్డఁడని మాటికి నిన్ను యశోద
బల్కఁ బ,ల్వెన్నలు మెక్కుచోరుఁడని వ్రేత
లు వేమరు అవ్వసేయఁ దా,ర్కొన్న దవాగ్నిమ్రిం
గెనని కొంచకగోపకుమారు లెన్న నీ,చిన్నెలవిన్న
చోద్యము వచింపఁగ శక్యమె పా... 88

చ. పరులను వేఁడనంటి పలుబాములకోరువనంటి నీవ
నా,దొరవనినమ్మియుంటి నెటుదోఁచక వేదనఁ
గొంటి మేటిదే,వరవని వెంటనంటి నిను వర్ణనసే
యుచు వేఁడుకొంటి నా,మొఱవినుమంటి ప్రోవు
మనిమ్రొక్కఁగఁ గంటిని పా... 89

చ. నిరతము నిన్నుఁగొల్చుమహనీయులఁ జెందదుపా
తకవ్రజం, బరయఁగ నంచు దేవ భవదంఘ్రిప
యోజము లాత్మలోన సు,స్థిరముగ నమ్మినాఁడ
ననుచిక్కులు బెట్టఁగనేల ప్రోవవే,పరమదయాం
బుధీ విహగపాలరథీ హరి పా... 90

చ. ఉడుతను లేడినిన్ కరిని నూసరవెల్లి ని గొండచి
ల్వనున్, బడవరిపతినిన్ బడుగుబాపని బూవు
లవాని చాకినిన్, బుడుతని బానిసన్ గడకు

బోయతయింతి నరణ్యచోరునిన్, గడువడినేలు
నీనెనరు గాంచఁగవింతగు పా... 91

ఉ. దండముదండ మద్రిధర దండముదండము పాం
డవావనా,దండముదండ మద్రినుత దండముదం
డము చండవిక్రమా, దండముదండ మబ్జభృత
దండముదండము భండనోత్సుకా, దండముదండ
మార్యహిత దండముదండము పా... 92

ఉ. నీపదపద్మసేవనము నీపదభక్తులతోడి సఖ్యమున్
నీపదపద్యముల్ వినుట నీపయిబుద్ధులు నాకొ
సంగవే,తాపసకల్పభూజనిజదాసజనావన యింత
కంటె నిం, కేపగిది న్గణింపఁగలదే యపవ
ర్గము పా... 93

చ. సురతతిఁజూడ నచ్చరలు సొంపలరింపఁగనాడఁ
గిన్నరుల్, వరలయతాళసంగతుల వారక
గానముబాడ భూసురుల్, వరుసను స్వస్తివాచ
కముల న్గణుతింపుచు వేడ్కరమ్ము నా, దురితము
లెల్లవీడఁ గృపతోడను బ్రోవఁగ పా... 94

ఉ. రవ్వలుజేసి గోపికలు రాయిడిఁబెట్టఁగఁ గావ
వైతివా, చివ్వలొనర్చుదైత్యులకుఁ జెచ్చెరనై
క్యమొసంగవైతివా, క్రొవ్వునతాళ్లనువ్వి జడిఁ
గొట్టిన శక్రునినేలవైతివా, పువ్వులఁ బూజసే
యునను బ్రోవనిదేమిర పా... 95

ఉ. ఒప్పులకుప్పనీవుముదమొప్పఁగనప్పులకుప్పలోన
బల్గొప్పగఁ జిల్విపాన్పునను గోమలితోఁ బవ
ళించి లోకముల్, తప్పక బ్రోతువంచు విదిత
మ్ముగ నొజ్జలుచెప్ప నమ్మి యా, చొప్పున గొల్చు
నన్ను దయఁజూడఁగదే హరి పా... 96

చ. పరుఁడనుగాను రార భవబాధలఁ కోరువలేర నిన్ను
సు, స్థిరముగ నమ్మినార మదిదీనత మానుపవోర
సామి నా, మొఱవినవేర నేను నిను ముఖ్య
ముగా వినుతింపనేర న,న్నారలను బెట్టమేర పరి
పూర్ణదయాంబుధి పా... 97

చ. గురుతుగ సత్యలోకమునకుఁ హనుమంతుని
సర్వలోకసం, భరితునిగా బలిఁ జెలిమిబాయ
క ప్రాణికి మానిరాట్పదం, బరయఁగనర్కజాధిపు
న కామను రాజ్యపదాధికారముఁ, విరివిగఁ గల్గఁ
జేయ దొరవీవనివింటిని పా... 98

ఉ. కంటిని రుక్మిణీసతిని గంటిని సాత్రజితీవధూ
మణిఁ, గంటినిశంబరాంతకుని గంటిని శ్రీబలభ
ద్రదేవునిఁ, గంటినుషాంగనాపతిని గంటినిమీ
పరివార మంతయుఁ, గంటినిఁబిమ్ము మీనెనరుఁ
గాంచఁగఁ గంటిని పా... 99

చ. శరణు సమస్తదేవగణసంస్తుత దివ్యపదాంబుజద్వ
యా, శరణు కళిందజాతట విశాల వనాంతర

గోగణావనా, శరణు వ్రజాంగనావదనసారస
విస్ఫుటలోక బాంధవా, శరణు తుషారహీరఘన
సారయశోనిధి పా... 100

చ. సరసిజనేత్ర రార గుణసాగర రార మురారి రార సుం
దరఘనగాత్ర రార శుకనారదసన్నుత రార గోపికా
సురతవిచిత్ర రార దయఁ జూడవదేర కలంచెదేరనా
దురితము బాపవేర భవదూర దయానిధి పా...

ఉ. ఆతప మర్కుఁ డబ్జుఁడు హిమాంశువు లంచిత
వృష్టి వారిద, వ్రాతమయత్న పూర్వముగఁ బ్రాణుల
కింపొనరించినట్లని, శ్వేతుకజాయమానకరుణేక్షణ
పంక్తుల బ్రోవ నీవెగా, దాతవటంచు నమ్మితి
యథానిధిగా నిను పా... 102

చ. జడుఁడ శఠుండ ధూర్తుఁడ నృశంసుఁడ దుష్టుఁ
డ కష్టుఁడన్దురాత్ముఁడనతి ఘోరకల్మషుఁడ మూ
ఢుఁడ దుర్భవసాగరంబునన్, బడలినవాఁడ నోప
తితపావన మోహారి యో యదూద్వహా, తడయక
బ్రోవవే యనుచు దండము బెట్టితి పా... 103

ఉ. మ్రొక్కెద దేవకీతనయ మ్రొక్కెద సంతతసేవకావ
నా, మ్రొక్కెద దేవదేవ హరి మ్రొక్కెద భావభ
వారి సేవితా, మ్రొక్కెద రుక్మిణీరమణ మ్రొక్కెద
సాత్రజితీమనోహరా, మ్రొక్కెద కంససంహరణ
మ్రొక్కెద గావవె పా... 104

చ. జయజయ దేవదేవ జలజాతభవార్చిత పాదపం
కజా, జయజయ వామదేవ గిరజన్మముఖామర
జాలసంస్తుతా, జయజయ వాసుదేవ నవసారసప
త్రవిశాలలోచనా, జయజయశారదాభ్రసురసా
లయశోనిధి పా... 105

చ. పుడమిని తాడెపల్లికులముఖ్యుఁడ విప్రుఁడ పా
నకాలురాయుఁడ భవదంకితమ్ముగ శతోత్పల
చంపకవృత్తముల్ ముదంబునర రచించినాఁడను
దయామతిగైకొని ధన్యుఁజేయవే, తడయకనం
చుమ్రొక్కెదను దప్పకబ్రోవవె పా... 106

చ. నిరుపమకౌస్తుభాభరణ నీరదనీలశరీర హాటకాం
బర జగదేకవీర భవబంధవిమోచనశూర వాస
వావరజ ముకుంద కృష్ణ యదువల్లభ భూరియ
శోలసద్ధృతీ, తిరువలికేణిపట్టణపతీ గుణనీరధి
పా... 107

ఉ. మంగళ మిందిరాసహిత మంజులనీరదనీలవిగ్రహా
మంగళ మభ్రకేశనుత మానితకౌస్తుభహార
కంధరా, మంగళ మార్యలోకహిత మానిజ
నస్తుత పాదపంకజా, మంగళ మంచు నిన్నెపుడు
మానకఁగొల్చెద పా... 108

పార్థసారథిశతకము
సంపూర్ణము.

పీఠిక.

ఈ రాజశేఖరశతకము చంపకోత్పలమాలికలతో రచింపఁబడిన యుత్తమశతకము. ఇది రచించినకవి సత్యవోలు సోమసుందరకవి. ఈయన నియోగి బ్రాహ్మణుఁడు. వేంకటరాయ మంత్రిపుత్రుఁడు. "శాంకరీవరపరిలబ్ధసారమృదు వాక్కలితాత్తగీతసాహితీపరిచయుఁడనై" అను శతకపద్యభాగమువలన నీకవి సంస్కృతాంధ్రభాషలయందె గాక సంగీత విద్యయందుఁ గూడ నిపుణుఁడని యెఱుంగనగును.

కొలఁదిగ నీతిపద్యములున్నను నుత్తమమైన యీ రాజశేఖరశతకము భక్తిరసశతకములలో నొకటి. ఇందు తేలుతగలపద్యములు కొన్ని యంత్యనియమముతోడను గొన్ని ముక్తపదగ్రస్తముగ వ్రాయఁబడియున్నవి. కవిత నిసర్గళధారాశోభితమై మనోహరముగానున్నది. కులశేఖరాళ్వారులు చెప్పిన ముకుందమాలయందలి యీ క్రిందిశ్లోక మీశతకమున 87-వ పద్యమునఁ గలదు.

శ్లో. కృష్ణ త్వదీయపదపంకజపంజరాంత
మద్యైవ మే విశతు మానసరాజహంసః,
ప్రాణప్రయాణసమయే కఫవాతపిత్తైః
కంఠావరోధనవిధా స్మరణం కుతస్తే.

ఈశతకకర్త ప్రకృతము సజీవిగా నున్నాఁడు. ఈయన వచనకాందబరి లోనగు గ్రంథములు రచించెను. కవిత మృదుమధురము. కవి శతకమున 'సారెకు ముద్దుగులుకెడు లసత్కవితామృదులత్వముక్షుధాధారలు చిలుకపలుకులను దారపుభక్తియు నాకొసంగ రారా' యని చెప్పికొనినటుల నీశతకమునందు మధురశైలియు భక్తిరసభావములు నీశ్వరానుగ్రహమున గడించెనా యని శతకమునందలిపద్యములు చదువునపుడు తోఁపక మానదు. కవినివాసము గోదావరిమండలమునందలి యుప్పాడకొత్తపల్లి యని తెలియుచున్నది.

మేము ప్రచురింపఁబోవు శతకసంపుటమునం దీయుత్తమశతకమును ముద్రించుకొనుట కవకాశము నొసంగి మాయుద్యమమునెడ సానుభూతిఁజూపిన యీశతకకర్తయెడఁ గృతజ్ఞులము. ఆధునికశతకవాఙ్మయమున నిట్టి విలువగలశతకములు చాలతక్కువగా నున్నవనుట యత్యుక్తి కాఁజాలదుగాన నీశతకము నుత్సాహముతోఁ బ్రచురించినారము.

ఇట్లు,

తండయార్పేట చెన్నపట్నం. 16-4-26.	వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

శ్రీ రస్తు.

సత్యవోలు సోమసుందరకవికృత

శ్రీ రాజశేఖర శతకము.

ఉ. శ్రీకర దాసమానసనశీకర హైమవతీముఖాబ్జశో
భాకర సత్ప్రభాకర కృపారసపూరిత మంజుహా
స్యసుధా, శీకర వైరిభీకర విశేషలసద్గుణరత్నపా
ళిర, త్యాకర సర్వలోకసముదారదయాకర రాజ
శేఖరా. 1

ఉ. ఈశ జగత్ప్రకాశ నమదింద్రదిగీశ శరీరకాంతి
సం, కాశ నిశేశకాశ ధృతకాశ గిరీశ ధరాదిసర్వ
భూ, తేశ నిశాటనాశ జగదీశ విలుంఠితకర్మ
పాశ గా, రీశ వియత్సుకేశ పరమేశ కృపాకర
రాజశేఖరా. 2

ఉ. రాజత ధారుణీధర విరాజిత భూతిసువర్ణదుర్గస
ద్రాజ సురారినాగమృగరాజ పదానతభక్తియు
క్తగో, రాజ యశోజితాబ్జఫణిరాజ సఖాంచిత
రాజరాజరా, రాజులకెల్ల నీవెగద రాజవు శ్రీ
కర రాజశేఖరా. 3

ఉ. తారగిరీంద్రధామ ధృతతారకనామ సురాద్రి
ధీమ సం, పూరితభక్తకామ పరిపోషితదేవలలా

మ దానవ, ద్దారుణశత్రుభీమ గజదానవదానవి
రామ శేఖరా, కారశిరస్థసోమ కృతకామ మహే
శ్వర రాజశేఖరా. 4

చ. భవలతికాలవిత్ర నతపాపవిమోచనసూత్ర సార
సో, ద్భవదివిజేశ్వరాదినుతిపాత్ర త్రినేత్ర గుణ
త్రయోల్లస, ద్భువననిదానచిత్ర ఘనపుంగవపత్ర
పవిత్రసత్కథా, శ్రవణవతీకళత్ర ఘనసార య
శోభర రాజశేఖరా. 5

ఉ. అంగజగర్వభంగ శరదభ్రశుభాంగ విలోలస
త్కృపా, పాంగ నగాత్మజాహృదయపంకజభృంగ
యశోజితేంద్రసా, రంగ దయాంతరంగ జలరాశి
నిషంగ మహీశతాంగ శ్రీ, పుంగవరాడ్తురంగ
ఘనపుణ్యగుణాకర రాజశేఖరా. 6

చ. సరసిజజామశేంద్రముఖసన్నుత దివ్యలసచ్చరిత్ర
భీ, కరదురితౌఘకాననని కాయవినాశన వీతిహో
త్ర భా, స్వరఘనసారగాత్ర విలసన్నతిహైమవతీ
కళత్ర కీ, న్నరగణరాజమిత్ర వరనాకధునీధర
రాజశేఖరా. 7

చ. హితకవితాభిలాష సుకవీశ్వరపోష మనోజ్ఞవేష
సం, తతపరితోష దాసజనతాకృతదోష తమిస్ర
పూష సం, భృతఫణిరాజభూష సరసేందుక

రాంచితమంజుభాషణ సం, హ్మాతనిప్రవర్గదోష నత
హృద్వరమందిర రాజశేఖరా. 8

చ. సురగిరిచాప దివ్యతనుశోభితభోగికలాప సార్వ
త్రీ, కరమణివల్లకీప్రముఖగాననినాదపరీతమాధు
రి, భరసరిదంతరీ మునిభాసితభాసురచిత్స్వ
రూప సా, దరసరసానులాప నిజదాసదయాకర
రాజశేఖరా. 9

ఉ. మంజులభక్తలోకకృతమానిత గానరసానుకూల
స, ద్రంజితకంజజాదికపరాత్పరతత్వపరార్యజాల
ద్వి, డ్భంజనపాటవాంచిత విభాసురకోటిలసత్త్రి
శూల స, త్పుంజహృదబ్జఖేల నతభూరికృపాకర
రాజశేఖరా. 10

ఉ. పన్నగరాజకంకణ ప్రసన్నజనావన భక్తియుక్తి
సం, పన్ననమత్కవీంద్రభవపాపవిమోచన దేవ
తాధిరా, ట్సన్నుతప్రోల్లసచ్చరణ సాగరతూణ
రమేశబాణ యా, పన్నజనార్తిసంహరణ భవ్య
కృపాగుణ రాజశేఖరా. 11

చ. నిగమసమూహఘోట బలనిర్జిత ఘోరనిశాట
పాపహృ, ద్గగనతరంగిణీకుముదకాండముదావ
హచంద్రికాధగ, ద్ధగితదిశాంతరాశహిమధామ
కిరీట ప్రసన్నఖేట భ, ద్రగరజతాద్రికూట నగ
రాజసుతేశ్వర రాజశేఖరా. 12

చ. తొలుతను విఘ్ననాయకునిఁ దోరఁపుభక్తిఁ దలం
చి భారతీ, లలనకు మ్రొక్కి లక్ష్మికిఁ జెలంగుచు
నంజలిఁజేసి నెమ్మదిఁ, గులుకుచు సర్వమంగళను
గొల్చి పితామహాలు నెంచి యారమా, కలితు ను
తించి నేఁడు శతకం బొనరించెద రాజశేఖరా.

చ. వలనుగ రాజతాద్రియు నివాసము హేమన
గంబు చాపముగ, గలధనివైన నీకు మరి కాన్క
లి కేమి యొసంగువాఁడఁ, నలరఁగఁజంపకోత్ప
లసుమావళుల న్మధుబిందుబృందముల్, జిలుకఁ
గఁగూర్చి నీ కిడెదఁ జేకొను శ్రీకర రాజశేఖరా.

ఉ. సారెకు ముద్దుగుల్కెడు లసత్కవితామృదుల
త్వము న్సుధా,ధారలు జిల్కుపల్కుల నుదార
పుభక్తియు నాకొసంగ రా,రా! రజతాద్రివాస!
నగరాజసుతాహృదయేశ సాహితీ, సారమెలర్ప
నీమహిమ సన్నుతిచేసెద రాజశేఖరా. 15

ముక్తపదగ్రస్తచంపకము.—

సరసకవీంద్రసన్నుతలసత్పదపారస సారసాంబకా,
పరిమితబాహువిక్రమనివారణ వారణదైత్యఖం
డనో, త్కర కరలగ్న మేరుగిరికార్ముకకార్ముకసక్త
భార్గవీ, వర వరబాణ బాణహతపాపపురాసుర
రాజశేఖరా. 16

చ. పలుమరు శబ్దగుంభనలు భవ్యసుధారసబిందు
బృందముల్, జిలికినరీతి వాగ్రచనచే సుకవిత్వ
మొనర్ప నేర్పియు,జ్జ్వలభవదీయపాదనుతిసల్పని
జన్మము జన్మమే మహీ, స్థలి నటుగాన నిష్టకృతి
సల్పెద శ్రీకర రాజశేఖరా. 17

ఉ. నారదముఖ్యసన్నుత సనాతన తావకసత్కథా
సుధా, వారిధినంతయుం దవిలి పానముసేయఁగ
నెవ్వఁడోపు భా, గీరథినీరముల్ గను లొగిన్
మశకంబులు గ్రోలుచుండవే, కూరిమి తృప్తి
యుం దులగగోత్రసుతావర రాజశేఖరా. 18

చ. తరికిట తాంధణాంకిణతత జ్ఝెణుతద్ధిమితాంగతక్కు
ఝేఘుం, తరి యని తాళలీలల మృదంగ ధిమిద్ధి
మినిక్వణార్భటిన్, సరసనాథుల్ క్రమాక్రమత
సల్పుచుఁ బొల్పుగురీతి శుద్ధనా, హరి నివె గీతి
సేతు భవదుత్తమనామము రాజశేఖరా. 19

చ. కురువక మాధవీ వకుళ కుంద శిరీష లవంగ
యాలకీ, సరళలతా వితాన ధర సారస పాటల
జాల మాలతీ, గురుతర పారిజాత నవకోరక
చారులతాంత భూజనుః, పరివృతరాజతాద్రిమ
ణిభాస్వరమందిర రాజశేఖరా. 20

ఉ. చారు నమేరు నీప హరిచందన నింబ కదంబ

జంబు జం, బీర మధూక బిల్వ కరవీర తమాల
రసాల సాల మం, దార మహామహీరుహావితాన
విరాజితరాజతాద్రిసం, చార శుభప్రచార భవ
సాగరనాధర రాజశేఖరా. 21

ఉ. సారస చక్రవాక విలసత్కలహంస జలాటకు
క్కుటీ,వార విహార ధీరసురవారవధూకుచలిప్త
చందనో, దార మృగీమదాతిపరిభావనగంధిల
వాఃప్రపూరకా, సారపరీతరౌప్యగిరిసన్మణిమం
దిర రాజశేఖరా. 22

చ. లలితమృదంగవాదనక లాతతనాదఘుమంఘు
మిత శ్రుతుల్, గలయుచు రంగురక్తియునుఁ గ్రా
లలయాతతగీతసాహితీ, కలనఁ జెలంగఁ బాదము
ల గజ్జెలుకట్టి ప్రదోషతాండవం, బలర నొనర్చు
నట్టి త్రిపురాసురసంహార రాజశేఖరా. 23

చ. నిటలతటాంజలిప్రణతనీరజగర్భశిరఃకిరీటసం, ఘ
టితమసారనీలరుచికాండమదాళిపరంపరాంచితో
ద్భటభవదీయపాదనవపంకజయుగ్మము సర్వసంప
దల్, పటుతరలీలఁగూర్చు నిజభక్తుల కిద్ధర
రాజశేఖరా. 24

ఉ. సారయశోజితాబ్జఘనసార తుషార పటీర హీర
మం, దార శతార తార దర తారక పారద

నారదాభ్రకా, సార మరాళ హార శర శారద
నారద శారదా సుధా, సార దయాకరా వినత
సన్ముని శేఖర రాజశేఖరా. 25

చ. లలితకటాక్షవీక్షణకలాపముచేఁ జెలువొందు
మోమునన్, గులికెడు మందహాస మది గ్రొ
శిరస్థితచంద్రచంద్రికల్, గెలువఁగ నేగులీలఁ
దులకింపఁగఁ దానకసమ్మదప్రభా, కలితకలావి
లాస మెదఁ గాంచెద శ్రీకర రాజశేఖరా. 26

ఉ. సారలవంగ సత్క్రముక శారదసార సమేతకమ్ర
పీఠీ రసభార గంధవహడింభకవార విరాజితాన
నాం, భూరుహ వల్లభారచిత ఘోటవిలాసకలాప
దీపనో, ధారరతిప్రచార నిజదాసదయాకర
రాజశేఖరా. 27

ఉ. సాంకవగంధసార ఘనసార మృగీమదరేణుగం
ధివా, మాంకసుచో త్తరీయజనితాంచితశీతల
వాతధూతమిా, నాంకవిలాసకేళిజనితాయతని
ర్మలఘర్మబిందుబృం, దాంకితదేహజశ్రమని రామ
యవిక్రమ రాజశేఖరా. 28

ఉ. నాయక తావకీనగళనైల్యము సన్మదషట్పదభ్ర
మన్, జేయునటంచు శాంకరి హసింపఁగఁ జంప
కనాసవీవు నీకీయెడ నట్టిభ్రాంతిగలదేయనినవ్వ

చుఁ బ్రాణనాయకిన్, డాయఁగఁజేర్చి ముద్దిడఁ
గడంగెదు శ్రీకర రాజశేఖరా. 29

చ. కలువలదండలు న్వాలె నిగారఁపుమిన్కుల నీను
పేరులన్, గళమునఁ బూనినాఁడవని గౌరి రహి
న్బరిహాససూక్తులన్, బలుకఁగఁ గల్వదండ
లనవచ్చును నీచిఱునవ్వువెన్నెలన్, గులుకునటం
చుఁ బల్కెదవు పూర్ణ దయాకర రాజశేఖరా.

చ. గళముననొప్పు నబ్బెడఁగుకప్పుమరాళిని దెప్ప
గా మషీ, జ్జ్వలదరహాస మెల్లెడలఁ జల్లని వె
న్నెలనిగ్గుఁ గుప్పగాఁ, జిలుకలువల్కురీతి సుధఁ
జిల్కఁగఁ బల్కెదు గౌరిముద్దుప, ల్కులగమి
యొప్పఁగా మిగులగుల్కెడు శ్రీకరరాజశేఖరా.

ఉ. కీర మయూర కోకిల శుకీ కలహంస శకుంత శారి
కా, వార కలధ్వనుల్ గలిగి భాసిలుచుండెడు
పువ్వుఁదోఁట వి, స్తారపురాకృతాతిభవతారక
తావకసత్కథాసుధా, ధారలు గ్రోలుపూట
యు ముదంబిడు శ్రీకర రాజశేఖరా. 32

చ. సుర లతిభీతులై శరణుఁజొచ్చిన వారల నాదరిం
చుచున్, మురహారుని న్వసుంధరను భూరిమహీ
ధరము న్మహాంబుధిన్, శర మరదంబు చాపము
నిషంగము గాఁగ ధరించి యాజిలో, నురవడిఁ
ద్రుంచి తౌర త్రిపురోద్ధతదైత్యుల రాజశేఖరా.

ఉ. తావకసంస్తవార్హ లలితంబగు వాక్పటిమన్ గన్న
ల్ ధనా, తావకస్తుతై కదర్యముదాలిన్నపాలుగ
పాలుసేతురాహా! వియదాపగాసలిల మబ్బిన
పట్టున నింబభూజమున్, దానిరుచి నెంచు
నలబాలిసులట్లను రాజశేఖరా. 34

చ. రసమును గుర్తెఱుంగఁ జతి రమ్యకవిత్వము
జూచి మెచ్చలేఁ, డసహన మొంది గుండు న
హాహా! సుకవిత్వ మొనర్ప లేఁడస,ద్విసరము సేయు
నట్టియవివేకికిఁ బాండితియుండుగాక యిం,వ్వసుమ
తియందు నిందలకుఁ బాలగు నాతఁడు రాజ
శేఖరా. 35

ఉ. కొండెము సెప్పఁ బండితుఁడు కొండొక విద్య
నెఱుంగఁ డెంతయు, న్మొండితనంబు మెండు గడు
మూర్ఖుఁ డనార్యుఁడు తిండిపోతు నీ,చుం డతిబు
ద్ధిహీనుఁ డగు పోమరి సత్కవినింద సేయుచో,
నుండఁడు కొందుమీఁదుల నహో రిపుభీకర
రాజశేఖరా. 36

చ. పరులకు విద్య నేర్పుటకుఁ బాల్పడఁ డొక్కఁడఁ
జెప్పనేనిఁ దా, మరుగిడి తెల్పు మత్సరుఁ డమా
న్యుఁడు పల్కినపల్కినిల్పఁగా, దారకొనికయ్యా
మాడుటకె తూగును గుచ్చితుఁ డట్టివానికిన్,

ధరను బ్రతిష్ఠ లేదుగద దాసవరప్రద రాజ
శేఖరా. 37

ఉ. మానితగీతరీతియును మందరమధ్యమతారకం
బులుగ్, దాన వితానసంగతులుఁ దాళగతుల్
గడురంగురక్తియుగ్, గానవిహీనఁ గానము
సుగంధవిహీనతఁ జెందునట్టి యా,సూన మపా
త్రదానమును సొంపువహింపదు రాజశేఖరా.38

చ. మనమున నొక్కతీరు పలుమాటల పైకొకరీతి
చేయఁబూ,నిన దొకదారిగా నిటుల నీతిదూలం
గి మెలంగువారితో, జను లతిమైత్రిసల్పుదురు
సద్గుణధుర్యుని నిప్పు రాజకుం, డనుచును
గంటఁజూడ రహహా!సుగుణాకర రాజశేఖరా.39

చ. విరివిగ నోటఁ దా ననుభవించక దీనుల కివ్వన
ట్టివాఁ, డతిమురితే భూమియందిడినయర్థ మనర్థ
కమకాఁ జువిరా తుదిగ్, మరుగునఁ దాగియుండి
మధుమక్షికముల్ దగఁగూర్చు తేనెదా,బరులకుఁ
జెందురీతి నగుభవ్యగుణాకర రాజశేఖరా. 40

చ. సతతము యాచకావళికి సారధనంబిడుచో వదా
న్యుఁడౌ, చతురుఁడు తత్క్షణం బొసఁగ సయ్యన
లేదని తెల్పువాఁడె బల్, చతురతరుండు లేద
నఁడు జాలము సేయుచు నిచ్చురీతి సం, తతమును
త్రిప్పువాని యభిధానము గానము రాజశేఖరా.

ఉ. కోరికతో ధనాఢ్యుఁ డని కుత్సితు నల్పుని దుష్ట
చిత్తునిన్, జేరినవార లీప్సితము పెంది సుఖింపరు
పోనిఁ గాంతు రా, చారుఫణాగ్రభాగవిలసన్మణి
రాజము గల్గి వెల్గినన్, క్రూరభుజంగముం గవ
యం గూడునె శ్రీకర రాజశేఖరా. 42

చ. నరులు స్వదేహశోషణ మొనర్చిన దానన ముక్తి
గల్గునం, చరయుదు రెంతవింత యహాహా! యవి
వేకము వారి నొంచు ని, ద్ధర నొకపుట్టపై మిగు
లఁ దాడనసేయఁగ నంతమాత్ర న,య్యురగ మణం
గునే నతదయోదయ శ్రీకర రాజశేఖరా. 43

ఉ. భూతి శరీరమంతటనుఁ బూసి జటాజినవల్కలాం
గుఁడై, శీతజలాతపాదుల సహించుచు వేషము
బూను దాంభికుం, డాతతభక్తియుక్తుఁడగు నప్ప
రతత్వపరు న్వలెన్ సుమా, భూతపతీ! భవత్పద
ముఁ బొందునె శ్రీకర రాజశేఖరా. 44

చ. విమలతరప్రబోధముగ వేదము శాస్త్రపురాణ
పుంజముల్, గ్రమమున నభ్యసించి యటఁ గర్మ
విమోహితుఁడై జనాళికిన్, శ్రమఁగొని బోధసే
యుచును సత్పరతత్వము గానలేడు దా, నమరి
యుఁ దర్వి పాకరసమాననికైవడి రాజశేఖరా.

ఉ. ధీరుఁడు భక్తికల్గి భవదీయకృపావశుఁడౌటశాస్త్ర

ములన్, గోరి పఠించి సారమును గూరిమిమీరఁగ
గ్రహించి పిమ్మటన్, ధారుణి కర్షకుం డెటుల
ధాన్యమునెంచి పలాలసంహతిన్, దూరము సేయు
నట్టిగతిఁద్రోయును శాస్త్రము రాజశేఖరా. 46

చ. అనిశము లంతరాయము లనంతములై విలసిల్లు
శాస్త్రముల్, మనుజులకాయువల్పము సమర్థతఁ
గల్గుటదెట్లుగావునన్, ఘనమగు శాస్త్రసారము
ను గైకొను ధన్యుఁడు నీదు సత్కృపన్, వన
మున దుగ్ధ మంచవలె భక్తియుతాదర రాజ
శేఖరా. 47

చ. శిరమువహించుఁ బువ్వులను జెల్వుగ నాసిక యా
సుగంధముల్, గురుమతితో గ్రహించు నధికం
బోకఁడెయ్యెడ సర్వశాస్త్రముల్, దొరకొని తాఁ
బఠించుఁ గడుఁదోరపులీలఁ దదర్థమాత్మలో,
నరసి సుఖంబు నొందెడుమహాత్ముఁ డొకం డిల
రాజశేఖరా. 48

చ. హరియనుచున్ హరుం డనుచు నంబుజగర్భుఁ
డటంచుఁ గొందఱీ, వరుసను బల్కుచున్ బ్రకృతి
బద్ధులు గావున జ్ఞానహీనులై, పురికొని వాద
మొందెదరు ముప్పురి కవ్వలమూలమౌ పరా,
త్పరు నవికారుఁ గాంచునదె తత్వము శ్రీకర
రాజశేఖరా. 49

చ. హరియె హరుండు శ్రీధనపురాధిపుల కైక్య మ
టంచు వేదముల్, మొరవెడుచుండఁగా వినుచు
మూఢత భేదముసేయనేల దు, ర్భరమగునయ్య
విద్య నెఱవాపి పరాత్పరతత్త్వ మూను సుస్థిర
మతిఁ దా సుఖించును సుధీజనతావర రాజ
శేఖరా. 50

చ. తనువు మనంబు ప్రాణములుఁ దద్దయు నింద్రియ
జాల మైక్యము, న్దనరఁగఁ జేసి భక్తిఁగొని తావక
పాదసరోజచింతనం, బునఁ గడుమోద మొందు
ఘనపుణ్యుఁ డొనర్చిన సర్వధర్మములు, బొనరఁగ
నీకొసంగుచును బొందు భవద్గతి రాజశేఖరా.

ఉ. పావన తావకాంఘ్రియుగభావనయు న్వరసూర్య
దీప్తిలే, కేవరుసక దమఃపటల మ్మగును గేవల
శబ్దబోధచేఁ, బోవునె యెంతయు న్విరతిఁ బొందునె
చీఁకటి దీపవార్తచేఁ, గావున నీదుభక్తి గొనఁ
గావలె శ్రీకర రాజశేఖరా. 52

చ. వ్రతములు దేవపూజ లుపవాసములుం బహు
దానధర్మముల్, క్రతువులు తీర్థయాత్రలును
గన్గొన వేదపురాణశాస్త్రముల్, గుతుకముతో
భవత్పదముఁ గోరిభజించు మహాత్ముఁ బ్రోవ నీ,
యతులితభక్తిఁ బోలవు దయాకర శ్రీకర రాజ
శేఖరా. 53

ఉ. ఆటలచోటనైనఁ బరిహాసపుమాటలనైన నీటు
గాఁ, బాటలనైన భీతిఁగొని పాటలనైనను మాటి
మాటికిన్, నోటను నీదునామము వినోదముగాఁ
గొనిముక్తిబోఁటితోఁ, గూటమునన్ సుఖింతుర
ట గోత్రసుతావర రాజశేఖరా. 54

చ. కలిబలిమిన్ రచించు ఘనకల్మషముల్ వహియించి
చెంగటన్, నిలిచి భజించుభక్తులను నీదు కృపా
రసవారిచేత ని, ర్మలినులఁ జేయుచుండువట
మానక మానుగనీనుపట్టి గో,వులు నవవత్సల
న్బోలెను భూరిదయాకర రాజశేఖరా. 55

ఉ. చారువిలాసవాసముఖసారససారమృదూక్తిమా
ధురీ, భారవిరాజమానరతిభావజభావజచాతు
రీపరీ, తారభటీకటాహవనితాజనతావశులై
నితాంతసం, సారముఁ గోరి నిన్నుఁ గనఁజాలరు
మూఢులు రాజశేఖరా. 56

ఉ. కాలగతుల్ దలంచి భవకల్పితకార్యము లొం
దియు న్నతీ, లోలురుగాక క్రోధ మద లోభము
లెల్ల నణంచి కల్మషో,న్మూలన మాచరించి సమ
బుద్ధివహించి భవత్పదాబ్జభ, క్తాళులు నిన్నుఁ
జెందుదురు హా పరమేశ్వర రాజశేఖరా. 57

ఉ. సాంబకృపావలంబ బుధజాతవినీతపరీతధీలతా,
లంబ నితాంతభక్తినుతిలాలసమోదయుతాంత

సక్తహే, రంబ త్రిశూలచాలనపాటితఘోర
సురారిభీకరా, శంబ భవత్కృపల్ శుభవిడంబన
లీశ్వర రాజశేఖరా. 58

చ. సలలితతావకాంఘ్రిజలజాతయుగాంచిత భక్తుఁ
డల్లఘూర్జల ఘనదుర్మదాంధుల నుతుల్ వినఁబో
ల్లఁడు తా భజించునే, కోలఁది సాలసాలమృదు
కోమలపల్లవఖాదిమత్తకో, కిల చలపత్రపత్రము
లోకించుక శ్రీకర రాజశేఖరా. 59

చ. నరు లెవరేని నీదుభవనంబున కొక్క ప్రదక్షిణం
బు సు, స్థిరమతితో నొనర్చి పదసేవను లై శివశంక
రా శివా, వర వరదా యటంచు బహుభక్తిఁ
బఠింపఁగ దండపాణియుం, దిరముదిగాంచ రెన్నఁ
డును ధీర మహేశ్వర రాజశేఖరా. 60

చ. అమితభవత్పదాబ్జభజనామృతపానవినోదమత్తచి,
త్తము కలనైనఁగోరదుగదా ఖలసేవనలక్ష్మి నియ
న్నదీ, విమలతరంగమాలికల వేడుకతోడను
దూఁగు రాజహం, సము జలశీకరగునె వెసన్న
రమేశ్వర రాజశేఖరా. 61

చ. హర త్రిపురాసురాంతక దయాకర శూలి కపా
లమాలికా, ధర గిరిజాపతీ యని సదా నుతి
లెప్పుడు భక్తకోటివా, దరజము మచ్చిరంబు
నను దాల్తు నటంగకుఁడంచు జంకి కిం, కరులకుఁ

దెల్పుచుండునట కాలుఁడు శ్రీకర రాజశేఖరా.

ఉ. శంకర భక్తమానసవశంకర దుష్టనిశాటఘాట
నా, శంకర శంఖ పంకగుహ చక్ర హలాంకుశ
చాపముఖ్యరే, ఖాంకిత తావకాంఘ్రియుగ మా
దరలీల భజించునట్టి నీ, కింకరుఁ జేర రల్ల యమ
కింకరు లీశ్వర రాజశేఖరా. 63

ఉ. సారెకు ధీరులై సుగుణ సారతమీఁలు భవత్క
థాసుధా, ధారలుఁ గ్రోలుచుం జరణ దాస్య
ము సల్పెడువారి వారినిం, జేరినవారి ద్వారి
కినిఁ జేరకుఁ డంచు యముండు దూతలం, మారు
చుఁ బల్కుచుండు భవదూర దయాకర రాజ
శేఖరా. 64

ఉ. వారక సత్యదూరుల నివారితదర్పులఁ గర్మబా
హ్యాచార్యులం, ఘోరుల బ్రహ్మఘాతకుల గోఘ్ను
ల దుష్టుల దుర్మదాంధులం, వారినిఁ జేరు వారిదరి
వారిని సారెకు మీఁఱి చీరఁగాఁ, జారులఁ బంచు
కాలుఁ డనిశంబు పరాత్పర రాజశేఖరా. 65

ఉ. లాలితభర్మనిర్మితవిలాసభవన్మణిమందిరస్థుం, టా
లపితధ్వనుల్ శ్రుతివిడంబనగా వినుచున్న వా
రల, కాల్కల లులాయకంఠపరికల్పితఘోరిత
రోగ్రఘంటికా, జాలనినాదముల్ వినవు సారగు
ణాకర రాజశేఖరా. 66

చ. లలితభవదుత్తమాంగపరిలంబితదివ్యజటానటద్ధునీ
కలితతరంగఘుంఘుమితకమ్రనినాదము నాలకిం
చువా, రలును యమాలయాంగణవిరాజితవైత
రణీతరంగమా, లలఁ గలస్సైనఁగాంచరు కలాకలి
తాదర రాజశేఖరా. 67

ఉ. ప్రాకటహేమచౌర్యముఖపాపకఠోరభుజంగపా
ళికిఁ, గేకులు నీదునామమునకీర్తనముల్ మధు
పానపాపకిం, పాకరుధారధార లఘుభంజన నీదు
కథాభివర్ణనల్, చేకొనువారు దుష్కృతము
జెందరు శ్రీకర రాజశేఖరా. 68

ఉ. పట్టితి నీపదాబ్జములు భావుకలీల సమస్తసౌఖ్య
ముల్, ముట్టితి జన్మకర్మభవమోచన నీదుపదా
భిలాషిస్నై, మట్టితి లోభమోహమదమత్సరరో
షనికాయ మిత్తటిఁ, గొట్టితి సర్వపాపముల
గోత్రసుతావర రాజశేఖరా. 69

చ. విడిచితి కర్మసంచయము వ్రేల్మిడి నీదుపదార్పణం
బుగాఁ, గడచితి పూర్వజన్మకృతకల్మషవారిధిశత్రు
వర్గముఁ, బొడిచితి జ్ఞానచంద్రికను బూని మదిం
దమమంత వింతగాఁ, దుడిచితి మేరుచాపధర
దుర్జనభీకర రాజశేఖరా. 70

చ. జగమున జీవకోటి శతజాతులనొంది నరత్వ
మూను మా, నుగ నట విప్రజన్మముగొనుస్వహా

పుణ్యము చేత శాస్త్రినై, తగియును నిన్గని న్మది
ని దల్పక తా విడుచు న్బ్రియత్నవా, స్వగతసు
ధారసమ్ముప లేఁ ద త్త్వము శ్రీకర రాజశేఖరా.

చ. సురలు నిశాచరు ల్గలిసి సూటిగఁ బోటిలుదుగ్ధ
వార్ధి మంధరగిరిచే మథింపఁగ నుదారహాలా
హాల ముద్భవించి యత్తఱి జగముల్ గలంచు
నెడ దానిని నీగళమందు నిల్పి శంకరతను నుజ్జ
గంబులను గాచితి వీశ్వర రాజశేఖరా. 72

ఉ. కంజజముఖ్యఖేచరనికాయ మట న్భజియించి
మించి మృత్యుంజయ! తేనమోస్తు భవతోయ
ధినాధర! తేనమోస్తు స్రద్రంజక! తే నమోస్తు
నగరాజసుతాధిప! తే నమో స్తటం, చంజలి జేసి
పల్కె విజయాకర శ్రీకర రాజశేఖరా. 73

చ. పరమమునీంద్ర దేవగణపన్నగ ఖేచర సిద్ధసాధ్యకి
న్నరగరుడోరగాదిగణనాథపరీవృత రాజతాద్రి
సాంద్రిరమణిసింహపీఠయుత ధీరలసన్మృదులాం
కస క్తస, ద్గిరివరకన్యకారచితగీతరసాదర రా...

ఉ. సారెలుమేళవించి విలసన్మణివీణలువూని తుంబు
రుం, డారయ నారదుండును లయాంచితసంగతి
గీతసాహితీ, సారముగా భవత్కథలు సారెకు
గాన మొనర్చి తత్సుధా, ధారలు గ్రోలుచుం
దురు సదా జగదీశ్వర రాజశేఖరా. 75

చ. వితతకృపావలోకనసుధీచిలసద్దరహాసచంద్రికల్,
గుతుక మొనర్చి సేవకచకోరముల న్విలసిల్లఁ
జేయఁగన్, సతతము సత్యవాక్యలితచాతురి
మీఱఁగ సర్వమంగళా, సరసరసోక్తుల స్మనమ్ము
దాల్చెదు శ్రీకర రాజశేఖరా. 76

చ. కరమణికంకణధ్వనులు గ్రాల సలీలసువర్ణదండ
చామరమున వీచుచో నలరి మంజులవాగ్రచ
నాచమత్కృతుల్,సరసహితోపదేశములు సల్పఁ
గఁ బొల్చు నిజాంకసక్తశాం, కరిని గటాక్షవీక్ష
లను గాంచు దయాకర రాజశేఖరా. 77

చ. కనకవిరత్నరత్నమయఘంటలు ప్రాయ నుడా
స్ర మప్యణో, ఘను మణిబాజియున్ గనను గున్న
ను చామరఖా మొదల రహిం,చు నవకల న్నటిం
చు గడుచో దృష్టిఁ బుంగవరాట్పురంగ నెక్కిన
గజఁగుండి సేవ్యకులు కొలిచిను శ్రీకర రాజశేఖరా.

చ. అనయఁగ నొక్క పల్వనళి నప్పణసేయు నిత్యాం
తభక్తి సుస్థిరమతి యింద్ర ముఖ్యులగు దేవతలం
డె చెలంగు సర్వదా, కురియుచుఁ దావకాం
ఘ్రిలను బూజలొనర్చిన సేవకుల్ భవ, ద్గిరినివ
సించు టబ్బురమె విద్యాధునీధర రాజశేఖరా. 79

చ. కరములు నీపదార్చనముఁ గన్నులు తావకది
వ్యమూర్తి సుస్థిరమతి నీకథామృతము జేహ

ము నీదగుసేవ జిహ్వ సా,దరముగ నీదుకీర్తనలు
తద్దయు వీనులు నీచరిత్రలఁ,నిరతముగోరు నిర్మ
రథునీధర శ్రీకర రాజశేఖరా 80

ఉ. చల్లనినీకృపారసము సారెకుఁ గూడిమిమిమా
నాపయిఁ, జల్లినఁ జాలు పూర్వభవసంచితకల్మ
షతాపసంచయం, బెల్లనడంచెద స్థృతినహీనభవ
త్పదభక్తి బీజముల్, జల్లుచు నారుబెంచెదను
సారదయాకర రాజశేఖరా. 81

చ. పతితుఁడనయ్యు నీపతితపావననామ నమశ్శివా
యమం,త్రతరణిచేఁ దరింతునుగదా దురితాబ్ధిత
వారిరాశి స్వర్మతినిహసౌఖ్య మొందుటకు నాను
దిసందియ మొందనైతినో, సతతదయానిధీ! సుక
విసన్నిధి శ్రీకర రాజశేఖరా. 82

ఉ. శంకర సర్వసంపద లొసంగుము సంతస మొంది
శాంకరీ, పంకజగంధి దా నిడు నపారకృపామతి
నెల్లవిద్యలఁ, గొంకక నట్టివేడుకను గోరిక లీరిక
లెత్తమిమ్ము ని, శ్శంక భజించుచుందు నిఁక సాధు
జనాధర రాజశేఖరా. 83

ఉ. వేడుకనైన దాడిఁబడి వేదననైన ముముక్షుపా
ళిత్రోఁ, గూడికనైన భక్తిఁ గొని కొల్చుచునైన
తపస్సమాధులఁ, వీడకనైన శంకరపవిత్రచరిత్ర

యటంచుఁ జేర్కొనఁగన్, దోడిఁక వారికిఁ గాదువు
కుతూహలమేదుర రాజశేఖరా. 84

చ. ఇహపరసౌఖ్యదాయకుఁడ వీవె యటంచు సదా
ముదంబునన్, రహిని భవత్పదాబ్జములు రంజన
మీఱ భజించి సమ్మదా, వహమగు నీకథామృ
తము వారక గ్రోలి సుఖించుచుంటి న, న్నిహా
ముష్మ దత్సుఖంబుగోను వాంఛను శ్రీకర రా.

ఉ. దీనత లేని జీవనము దివ్యకళామయమైన నీపద, ధ్యా
నము పూర్వజన్మభవతారక తావకసత్కథాసుధా
పానము నిచ్చుట న్నది భవద్గతికి న్ననువేళ వేడ
నల్, గాని నిరామయత్వ మొసఁగన్వలె శంకర
రాజశేఖరా. 86

ఉ. భాసురతావ కాంఘ్రివరపంకజపంజరమధ్యవ
ర్తిగాఁ, జేసెద నిద్దె మామకవశీకృతమానస
రాజకీరమున్, శ్వాసకఫాదిరోగములు వారక
కుత్తుకనొత్తువేళ నా, యాసముచేత నీస్మరణ
యాఱెటు లీశ్వర! రాజశేఖరా. 87

చ. సరసుఁడెలుంగు సత్కవనసారము సారెకు సార
సోదరో, త్కరమకరందమానుట కుదారమధు
వ్రత మొప్పుగాక చ, ర్దురము సమర్థమౌనె భవ
దూర! ధరాధరకన్యకావరా! సరసతఁగాంచు కా
వ్యరససారసుధాదర రాజశేఖరా. 88

చ. మదయుతుఁడ న్దురాగ్రహుఁడ మందుఁడ నైనను
సర్వవైభవా, స్పదమగు నీపదద్వయము భావన
సేయుచు నున్నవాఁడనో, సదయగుణాంబుధీ!
దురితసంఘమడంచి సమస్తసౌఖ్యసం,పదల నొసం
గుమీవు పరిశుభ్రగుణాకర రాజశేఖరా. 89

ఉ. గౌళ బిళాహారీ శహన కాఫి కమాచి ముఖారి
నాట భూ, పాల మఠాణ బేగడయు భైరవితోడి
వరాళులన్ శ్రుతుల్, మేళనచేసి యొల్లరఁగ మెం
డుగనీపయి సత్కృతుల్ సదా,బాళినిరంగు రక్తిఁ
దగ బాడుదు శ్రీకర రాజశేఖరా. 90

చ. సరసకలాకలాప విలసత్కవివర్ణ్యమహాద్విలాస
సుం, దర కరుణారసార్ద్రసముదారకటాక్ష భృదీ
క్షణాతి భా, సురముఖమందహాస పరిశోభితహా
ర్మ్యవిరాజమానస, ద్వరగృహా వాకతిప్పపుర
వాస! మహేశ్వర రాజశేఖరా. 91

చ. గురుతరభక్తి భక్తజనకోటి నితాంతము సేవ
సల్పఁగాఁ, బరమకృపామతిన్ దగుశుభంబు
లొసంగి యభీష్టసంపదల్, గురియుచు పార్వతీ
పతినిఁ గూడి సుఖించుచు వాకతిప్పమం,దిరమున
నిల్చి పొల్చు నగధీర మహేశ్వర రాజశేఖరా.

చ. ఘనుఁ డతినీచుఁ జేరి మెలఁగన్ ఘనమంతవొలం
గు నీచుఁడా, ఘనునెడ బాయకున్కి నవఘూఘన

మొందు నిజంబు నావచే,తను శిలలెన్ని యో జల
ధిదాఁటును సూత్రము సూనరాజితోఁ, బనుపడి
యుత్తమాంగమున భాసిలు శ్రీకర రాజశేఖరా.

ఉ. త్రోవఁ దొలంగి దుర్గతులఁ దూగి వధూజన
మోహ మదవ్యముల్, ద్రావి ప్రమత్తుఁడౌట వితతంబగు సంసరణాటవిన్ సదా, తా వసియించు
మూఢుఁడు కదర్యజరామృగరాజుచేతఁ గో,ల్పో
వుటెఱుంగలేడు నతభూరికృపాకర రాజశేఖరా.

చ. శతధృతివాసవాదుల కసాధ్యము నీదుమహాత్వ
మెన్న, దు,ర్మతులకు మా కశక్య మనుమాట లి
కేల భవన్నుతిన్ బవి,త్రత సరిగాఁ దలంచెద
సుధారసమానుటచే సురల్ గుశ్, ప్రతతిఁ బవి
త్రమాటగని భక్తజనాదర రాజశేఖరా. 95

చ. జనకుఁడ వీవె శంకర నిజంబు ధరాధరరాజపుత్రి
మ, జ్జనని పురాణదంపతులు సారకృపామతులైన
మీరు పెం,చిన తనయుండనౌట నుతిచేసితి
తప్పులు గాచి ప్రోచి భూ,జననుత భక్తిముక్తుల
నొసంగుఁడు శ్రీకర రాజశేఖరా. 96

చ. సురుచిరసత్యవోలుకులజుండను వేంకటరాయపు
త్రుఁడన్, ధరణిని సుందరాహ్వయుఁడఁ దద్దయు
మంత్రివరుండ శాంకరీ, వరపరిలబ్ధసారమ్మొదు

వాక్కలితాతతగీతసాహితీ,పరిచయుఁడఁ భవ
చ్చరణభక్తుఁడ శ్రీకర రాజశేఖరా. 97

ఉ. సమ్మతిమీఱ నీశతకసారము గోరి పఠించుచున్న
వా, రిమ్మహి వస్తువాహనమణీభధరారమణీయ
భోగభా, గ్యమ్ములనొంది పొందికల నారవితార
కముఁ సుఖించి నిక్కమ్ముగఁ బుత్రపౌత్రులను
గాంత్రు మహేశ్వర రాజశేఖరా. 98

ఉ. మంగళమందు సూనిజనమానితపాదసరోజ నీ
కిదే, మంగళమందుఁ గావ్యరసమార్గవగీతవిలోల
నీకిదే, మంగళమందు చారుతరమంజులసత్యసు
భాష నీకిదే, మంగళమందు సాధుజనమానససం
చర రాజశేఖరా. 99

చ. హర గిరిజామనోహర సురాద్రిశరాస మహేశ
సాంబ శం, కర పరమేశ్వరా గరళకంధర భూత
పతీ మహానటా, సురగిరిచాప భూతిధర శూలి
గిరీశ భవా మహేశ్వరా, పురహర దేవదేవ పరి
పూర్ణదయాకర రాజశేఖరా. 100

శ్రీ రాజశేఖరశతకము సంపూర్ణము.

పీ ఠి క.

శ్రీ కృష్ణలీలల బెల్పు నీశతకము మాతండ్రిగారి చిరకాలమిత్రులును విజయనగర సంస్థానాస్థానపండితులు నగు శ్రీమాన్ ముడుంబై వేంకటరామనృసింహాచార్య స్వామిగారిచే రచింపఁబడినది. వీరు సజీవులై విజయనగరమునందే యుంటున్నారు. శ్రీకూర్మముదగ్గఱి వంశధారానదీతీరస్థమగు అచ్యుతపురి వీరిజన్మస్థానము. ఈ మనోహారమగు శతకమును శతకసంపుటమునఁ జేర్చుటకు వీరు అనుజ్ఞదయచేసి నందులకు కృతజ్ఞులము.

ఇట్లు,

తండయార్పేట
చెన్నపట్నం.
16-4-26.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు
అండ్ సన్స్.

శ్రీ ర స్తు.

శ్రీరంగేశశతకము.

సీ. శ్రీరుక్మిణీదేవి చెలులతోఁ గూర్చుండి
ముచ్చటింపుచుచుండ వచ్చినీవు
సడియుడిపి సరవి సన్నఁజేసి కనులు
మూసిన ముదితయు ముసిముసినగి
చేతులఁదడిమి నెచ్చెలులార గోవర్ధ
నాచల కషణకిణాంక కఠిన
తరము లివి కఠినస్థలులకే తగునన
నీ నవ్వుఁగనుఁగొని నెలఁతలు సన

గీ. నానె నిజమని చనుమొట్టలంట నీదు
చాతురి నుతింప మాబోటిజనుల కేటుల
నలవియగునని నీకు జోహా రొనర్తు
వీతభవతృష్ణ రంగేశ వేషకృష్ణ. 1

సీ. అడుగు హారంగెల్ల జడజాతముల కిచ్చి
జంఘుల సొంపుల శాలిగర్భ

ములనింపి తోడలసొంపు లనఁటుల కొసంగి
కౌను డాల్వ్రేలి జడకానికిచ్చి
భావుల నిగ్గు నిబ్బరమెల్ల మన్నుమో
సెడు ద్విజిహ్వునకిచ్చి జిగిమొగంబు
సొగసు గురుద్రోహి యగువానికొసఁగి మై
చాయ పయోవాహ సమితికిచ్చి

గీ. యిది తెలియఁబో దెవరికని మదిఁ దలంతొ
తగదుసుమి నన్నుఁ గావక తక్కితేని
రవ్వసేయుదు నిది గట్టి రచ్చఁబెట్టి
పీతభవత్కృష్ణ రంగేశ వేషకృష్ణ. 2

సీ. నెరివిరిసరులు నీకురులు బట్టెనుగద
మణికిరీటమున నీమస్తకంబు
తా కట్టిబడిరొగద రతనపుంబాహు
పురులు నీజిగి బాహువులనుగట్టెఁ
గద నీ వెడఁదఱొమ్ము గమలామహాదేవి
యాక్రమించెనుగద యవనిధరము
సుధ వేగఁ దెమ్మని సురలు నీవీపున
మోపిరిగద యెంత మోసపోతి

గీ. వకట యిటువంటి నిన్ను వేదాంతములు స్వ
తంత్రుఁడ వటంచుఁ బలికిన దారిఁజూడ
నర్థభేదంబు గనపడు నయ్యవారు, పీత... 3

సీ. చల్లనితావులు చల్లు మేల్మల్లెమొ
గ్గలదండ లురమునఁ గ్రమ్మి విరియ
ఘుమ్మని వాసనల్ గ్రమ్ము గులాబీవి
రులసొంపు నెరులపెంపు లలరింప
ధగధగమనీవి జిగి గొను నూనూగు
మీస మత్తరుపూఁత మెఱుఁగులీన
నున్నగన్పడ దువ్వ జొన్నను ల్వేడలి ము
త్యంపుచౌకట్లడా లలవరింప
గీ. బల్కుసుంబాహారంగు నిబ్బరపురంగు
లీను సన్నంపుదువ్వల్వఁ బూని నీవు
సఖులతోఁ గూడి క్రీడించు జాడఁ దలఁతు, వీత.

సీ. మాతల్లి వైదర్భి మమత నీగుణగణ
ములు బలుమారు బుధులవలన వి
ని దినదినమునకు మదనుని వెతలను
గని నీదుభావముల్ గాంచి మదిని
సొగసున కుప్పొంగి సొక్కుచు మాటికి
మ్రొక్కుచుఁ జాలిమిఁ జిక్కుచు సహ
హా యిట్టి ప్రాణేశుఁ డబ్బునా నావంటి
నెలఁత కటంచుఁ గన్నీరొలుకుచు
గీ. నెచ్చెలులకైనఁ జెప్పక నిజశరీర
మెల్లఁ జిక్కఁగ నిలువెల్ల వెల్లఁబారె
నెంత మోహనమూర్తివో యెఱుఁగమయ్య, వీతభ.

సీ. గంధంపు మైపూఁత గనిసి జాల్కొనుఁ లేత
చెమ్మటలే మొకో చెలియ కిపుడు
కమ్మతెమ్మెర వీవు గ్రమ్మఁ గందినరూపు
కనుపట్టు నేమొకో కాంత కిపుడు
అపరంజినెరచాయ లడరెడు వేడిమి
వెలిమారు టేమొకో వెలఁది కిపుడు
కాటుక కన్నీటఁ గరగి జారిన తేట
చూపట్టు నేమొకో సుదతి కిపుడు
గీ. అన్నిటికి నేడు చెలులార చిన్నవోయె
ననుచు నాసామి నిను మనమందుఁ దలఁచి
కుందు రుక్మిణిఁగని జాలిగొనిరి చెలులు, వీతభవ.
సీ. వెలిదమ్మిపూరేకు తెలిడాలుగల వాలుఁ
గనుదోయి రేనిద్రఁ గాంచమరచె
మృదులకేతకిపత్ర సదృశమౌ నెమ్మేను
హంసతూలిక సెజ్జ లంటమరచె
నిండుచందురునిపై దండెత్తు నెమ్మోము
మృగనాభితిలకంబు సొగసు మరచె
తేఁటిమై చకచకల్ దాటు చక్కనికురుల్
గడిదేర గుడిగొమ్మరముడుపు మరచె
గీ. వినుడు చెలు లిది గోపాలు విడనిజాలు
యకటకట యేమిబోధింతు మనుచుఁ బలుకు
చెలిపలుకు వించు రుక్మిణి సిగ్గుగాంచు, వీత...

సీ. పైదానవా నీదు భావంబు దాచఁగాఁ
దగదు నాతల్లి నీదాననమ్మ
నీవెత ల్లని నీకునిల్వఁగా నుంటినే
తేట తెల్లముగాఁగఁ దెలుపుమమ్మ
నీకు నాకును వసంబేక మే గదవె స
న్నెఱుఁగవా యిటు దాచనేలనమ్మ
ముగ్ధ లెంతలు లేరో మొగమోటమెందరో
యీరీతి మే మెందు నెఱుఁగమమ్మ
గీ. తరుణి నీనోటఁ బలికింపఁ దరముగాదె
తెలిసెఁ గృష్ణునిపైఁ గోర్కి కలదుగాదె యు
టన్న వినుదాని సిగ్గెన్న నలవిరన్న, సీత... 9
సీ. మొగమెత్తనీని యీ తొగ తేని నులుకింపఁ
దోయ్యలి వేనలి దువ్వవలదొ
నడుపనీయక రోసపడు నంచ నెదిలింపఁ
జెలువ ధారావాటి నెలఁగవలదొ
పలుకనీయకఁ గోయు చిలుకల నులికింప
నతివ మై సాంకవం బలఁదవలదొ
చూడనీయక కోల లాడించు మరుఁ డుల్కఁ
దెరవ కుంకుమబొట్టు దిద్దవలదొ
గీ. యేమి తెలియని చెలివిగా కేము నేగి
జేయుదుమటు యటన్న నెచ్చెలుల కువిద
యుత్తరంబీదు నినుఁబట్టి యుడుకుపుట్టి, సీత...

సీ. పున్నమరేయేని వెన్నెలల్ తిన్నఁగాఁ
    నేల నాడుదమమ్మ బాల రావె
కేళికావాపికాకూలమ్ములను జక్ర
    ములఁ గవగూర్తము ముదిత రావె
చంద్రుని కాంతిచే సగమైన చుక్కల
    గణియింత మిప్పుడు కాంత రావె
యూర్ణొన్న మనచకోరాళి కాకలిదీర
    లేవెన్నె లిడుదము లేమ రావె
గీ. యనుచు లాలించు చెలు లిటు లనుడు వినుచు
    వత్తు రానను మాను కోపంబుబూను
    రమణి నినుమదిఁ గూర్చి విరాళిఁ జేర్చి, వీత...11

సీ. పలుమారు పిలిచినఁ బలుకదు బింబోష్ఠి
    యగుటచే నేమొకో యతివలార
నెమ్మోము జూపదు నీరేజమృదుపాద
    యగుటచే నేమొకో యతివలార
పాడదు పంచమఘణితిఁ బల్లవపాణి
    యగుటచే నేమొకో యతివలార
వగఁగుల్క మనతోడ నగదు కోకస్తని
    యగుటచే నేమొకో యతివలార
గీ. యనెడు చెలిపల్కు శుకపిక వనజవైరి
    చంద్రికావ్యంజకంబయి చెలియ కకట
    కఠినతరమయ్యె నినుఁగూర్చి కాకఁజేర్చి, వీత...

సీ. చుట్టుజరీమేల్కుసుంబంపురంగుస
న్నంపుటోణీపింజెనాగరికము
మీఱ సగమువిప్పి మేనఁగప్పి మిగులు
సగమును పింజపాటుగను సవ్య
గళపార్శ్వమంటి లేఁగపాలిపత్త్రమువంటి
వీపున జీలాడ విడచి మడమ
లనుదోట్టుపంచకట్టునమణిమయము
లగుపాదుకలనంటి యంటనట్లు
గీ. వెలయు లీలావిహారంబు సలుపు నీరూ
మోహమునఁ గన్నులంగట్టు ముదిత దిట్ట
తనము విడనాడు ననుగావుమనుచు నేఁడు, నీత.

సీ. అపరంజియుట్లు ముత్యాలబల్కంఠితో
నంటి తరతరము నమరుచును జి
లుగు కెంపులరవ జెలువుగిలుకు సరులు
చంద్రహారంబులు చాయలీన
మేన గంధమలంది జానుగా నోరగా
ముడిచిన వెగముడి మొల్లసరుల
దట్టముగాఁ జుట్టి దానిపై శిఖిపింఛ
మలరిచి యమునావనాంతరమున
గీ. మెలఁగు నీమురళీగాన మృదులరీతి
నాతి వినురీతి భ్రమియు నరాతియగు [illegible]
మదనుఁ డేదఁ గ్రాచెఁ బుష్పబాణ [illegible]

సీ. నెమ్మోము చెలియయ్యొ నీరజవైరి వి
రోధింప నకట సరోజతతియు
నైనను గనికరమూనదు మరినేరి
తోడ నేస్తముగట్టు తోయదంబె
శిఖిని త్రోచి దాఁ జీదరఁజేయు స
మీరమైనను హంసవారమైన
నయయొ ధైర్యము జెప్పునవి లేక మీఁదిమి
క్కిలి హాహాకారులై సనియు సాగె
గీ. సామి వైదర్భి నిను మానసమునఁ దలఁప
మిత్రులె శత్రులైరి తచ్ఛత్రులెటుల
మిత్రు లగుదురు చాలు నీమీఁది ప్రేమ, వీత.
సీ. తలిదండ్రులకుఁ దెల్ప ఫలసిద్ధి యగుఁగాని
పరిభవింపుచు లజ్జ పలుకనీదు
ఊఁగకే పరిహాస మొనరింతు రక్కట
చెలులచేఁ జెప్పింప నలవికాదు
యిది చెలుల్ గ్రహియించి రేమొకో రుక్మితోఁ
దెలిపిరా విఘ్నంబు గలుగఁజేతు
నూరకుండెదనన్న ఘోరాశుగములచేఁ
గ్రాచడే పూవుసింగాణిజోదు
గీ. అన్న చేదీశ్వరునికివ్వ నన్నుఁ దలఁచె
నెటులనుండునో యిఁక దైవఘటన యనుచు
నకట మదిఁగుందు నినుఁగోరి సాయొయ్యారి, వీత.

సీ. కృష్ణాయనుచు ముద్దు కీరంబుఁ బలికింపు
మంచుఁ జెల్మిని చెలి ననునయించు
నల్లనివాని నీ నాతి మోహించెనే
యని నవ్వుచెలియపై నలిగి చూచు
గొల్లలేమా దురితో కోమలి వెన్నదొం
గను దెచ్చునని నవ్వఁ గనలియుడుకు
వికటంబులకు నేమి వెలఁదులారా నన్నుఁ
జీదరించకుఁ డంచుఁ జెలులఁబల్కు
గీ. సారనాసామి నిను మానసాబ్జమందు
నిలిపి నీసుగుణంబులె దలఁచుగాని
వేరె యొకమాట వినదు నిండారఁ గనదు, పీత.

సీ. మోము చందురునంటి ముంగురుల్ శ్రమవారి
గురిసి కార్మొగు లనఁ గొమరుమిగుల
నూర్పుదెమ్మెరలచే నుడికి కెందలిరాకు
వంటి వాతెర వసివాడుఁజూప
ముఖవాసనాలోభ మునఁ గ్రమ్ము భృంగసం
తతి నాసగ్రాచఁగాఁ దలఁగిపోవ
మైదట్టముగఁ బూయు మంచిగందము పరి
తప్తమై తుకతుక ధ్వనుల నుడుక
గీ. సఖులమరపించి మదిలోన సంభ్రమించి
విడనితమి సాయమూని నిన్వెతుకఁబూని
విపినములపొంత కలకాంత వెడలె నంత, పీత

సీ. తుమ్మెదల్ ఝుమ్మని గ్రమ్మ దెమ్మెరలు
దుందుమ్మని గమ్మపూదుమ్ముఁ జిమ్మ
కమ్మవిల్దొర నల్మొగమ్ములఁ గ్రమ్ము న
మ్ములజడి యలజడి కలవడి తుద
నెదయదలు చిలుకరొదలు కలవలింపఁ
గోయిలమూఁకలు గొండకూక
ల బలుధాకల యొడల వెడలుకాకల
కాకలకంఠి చీకాకు పడుచు
గీ. ధృతివిడుచు తడబడుచు నేగతి నడచు ను
పాయమెఱుఁగ కపాయము బాపనేర
దకట చెలినేలఁదగదేమి యపుడె స్వామి, పీత...

సీ. మంజీరశింజాసమూహాహూతకలహంసి
గదలనీ నన్నట్లు కాళ్లఁ బెనఁగ
బహువర్ణసుమరజఃపటలచిత్రితకీర్ణ
కేశబంధము కేకిఁ గేళిసేయ
నవనవోదిత్వరోష్ణవిసర్పినిశ్వాస
మలరుజొంపములసొం పవఘళింప
నతికజ్జలమిశ్రితాశ్రునిమ్నగకుచా
భోగఘట్టమునుండి పొంగిపార
గీ. నిను వెతుకఁగోరి వనిఁజేరి ననఁగటారి
దారి నారినెగయుపూలఁ గోరి దూరి
శౌరియని తల్లడిలు మారయొయారి హోరి, పీత

సీ. మొగమెత్తనీదాయె వెగటుతమ్ములపిండు
పలుకనీదాయె రాచిలుకదండు
గళమెత్తనీదాయె గండుకోయిలదాక
సొలయనీదాయె వే సోకుమూఁక
చేయెత్తనీదాయె చిగురుటాకుబిడారు
కాంచనీదాయె వేఁ గల్వబారు
తలయెత్తనీదాయె మలినాళిరింఛోళి
కదలనీదాయె దుర్మదమరాళి
గీ. కలికి గిరివడి గిరిజడి కాకపోక
నిలువలేక యనోకహ నిబిడకేళి
గహనకుసుమపరాగశర్కరలదరల, వీత... 20

సీ. నిండారఁ గాయు రేయెండవేఁడిమిఁ గ్రాఁగి
పదము లెట్టగనీని పచ్చికప్పు
రపుదిప్పలను జెప్పరాని నొప్పి ధృతిద
ప్పి విరాళిఁ ద్రోవదప్పి బలుదప్పి
గొని చివురుల మంటలని దేఁటులను పొగ
లని దెమ్మెరలఁ జిమ్ము ననలధూళి
కణముల విస్ఫులింగములని తలఁచి
హా వనవహ్ని చుట్టెడు ననుచుఁ దేఁటి
గీ. రొదలు వినుచు ననలకీల రొదలెయనుచు
జడుపుగొనుచుఁ జెలియపైకి వెడలు తెరవు
గనుచు నకటకటా యెంత గ్రాఁగెఁ గాంత, వీత.

సీ. గడిసి పైనుండు తుమ్మెదపిండనెడినల్ల
ని దిరిసు దోడిగి బల్మోదలు మొదలు
కొని శ్రాకు దీవియ లనెడి డబ్బాడవా
ల్బిగియించి విరహుల బీరమడఁచు
మావులపేరి యమ్మరుని బందీకొమ్మ
లనుకైల చివురాకులను సనీల
గరపుకొల్బెట్టు చిచ్చరకిల్గు చెవిరంజి
కపు బలుగుడకలు గలుగు పికము
గీ. లను దుపాకుల నెగయింపఁగను వెస లేడు
జోడుగుండ్లన కణకణలాడు కనులు
గనుచు మదినెంత వలవంతఁ గనెర కాంత, వీత.

సీ. తనదు కెంగేలుగవనుగని చివురుల
ని గవయు కోయిలలగముల తన
నెమ్మోము తమ్మియనిదలఁచి గ్రమ్ముతు
మ్మెదలను తన కెంపు పెదవి బింబ
మనివచ్చు రాచిల్కలనుతన కీల్జెడ
ఫణియనిబర తెంచు బర్హిణముల
నారామ మేనేల దూరితినను దూరు
నన విలువవిభూషణములు చిక్క
గీ. బడిన ముత్తెంపుసరులును బారదోలె
గాక తేకున్న నేమానొ కలికిమిన్న
మీఁదెఱుఁగదయ్యొ భామ నీమీఁదిప్రేమ, వీత.

సీ. బంగరు మెఱుఁగుదు వ్వలువతోఁ బిక్కల
దాఁక జీలాడు నిద్దాహారంగుఁ
జేతులతోఁ గెంపువాతెఱ తెలిగప్పు
చిఱునవ్వుతో దానచెలి చెలువము
దిగిచికొన్నట్టి నెమ్మొగముతో సీలంపు
డిమ్మల నిరుక్రేవ దిద్దినట్లు
దోడరు వెడఁదరొమ్ముతో నవలామూక
బోడువ మరుం డోరవెడలిచిన క
గీ. టారి బిలుగుమిటారపుటారుతోడఁ
గన్నులనుగట్టి యావెన్కఁ గానరాక
నింతినలయింప నిచిత్త మెట్టులోర్చె, సీత...

సీ. చనదు ననువిడచి జనఁగ నిలునిలుము
నిను నెనరున సామివనుచు నమ్ము
నాని మదినలజడి గొనివెడవిలుదోర
విడచునన బిలుకుజడికిజడిసి
కలువరాయనికిఁ గోయిలలకుఁ దెమ్మెర
లకుఁ బిలుకలకు......నోడు
గవలనె నీక నను గవయకున్నఁ దాళఁ
జాల నీయాన వేయేల ననుచు
గీ. విరిబోదలబారు వేమారు వెతకఁజేరు
వెతకి వేసారు నొకమారు విధినిదూరు
వెలఁది నీతీరు గనఁగోరు వెతలమీఱు, సీత

సీ. తళుకుటనంటి బోదెలలోన తనసీడ
గని యబ్బతివటంచుఁ గౌఁగలించు
కమ్మపూటీరాల నెమ్మిపింఛముఁగాంచి
డాఁగెదాయనివేగ డాయనేగు
విరిసంపగులసొంపు నెరికగా మదినెంచి
నాయాన నిలుమంచు డాయఁబోవు
నగిసె పూనెరివిప్పు జిగినీదుమెయిగాఁగ
మదినెంచి భ్రమమించి గదియఁదొడరు
గీ. భ్రమవదలి మరల భ్రమియును భ్రమిసిభ్రమియు
నొక్కగడె భ్రమవదలక యుండు చెలువ
బాలుపు నలపుగొలుపుతలఁపుడులుభ్రమిఁక పీత.
సీ. నెచ్చెలిరొయక తె యన్నెలతగాకయంత
వెతకివేసారితిమో వెలఁదులార
వేగరారమ్మ యేమోగాని మనబాల
యిచట లేదమ్మ నేనేమిసేతు
ననిపల్క నింతింత యనరాని దిగులుబ్బ
నందఱు జనుదెంచి యచటనచట
రోయుచు నటఁ గల్వరాయని రాబాట
నడుగుఁ జెమ్మటడాగు లగుటఁ గాంచి
గీ. యివి మిటారియడుగు జిన్నెలి క్రౌరవున
నటివ కేళీవనము జేరెనమ్మరొయంత
మోసమని తల్లడిల్లి రామఁదితశ్లీ క్షీత. . . 27

సీ. చలువ రాచాబాట జనిపువ్వుదోఁట జ
వ్వాని నచ్చటచట నవ్వానితల్లె
కమనీయవాసంతికాకుంజపుంజంబు
లను గుంజదళిపుంజలలితచూత
కలితకాంచనడోలి కలవలమాన మా
రుత మందగమన చారుతర సమప
రాగసైకతముల రతిఁజేనికత్తెళా
లి గోలగోలలబోలుపగు నెలవుల
గీ. వెతకుచు లతాంగిఁగానక వెఱపుబొడమి
గడమిగులు దల్లడంబుల నొడలుబిడలు
పడగఁబడుపాట్లు మాబోంట్లు బలుకుటెట్లు వీత.
సీ. కనుఁగొనలెవ్వడలు వెచ్చనినీరుపయిజారి
తళుకుఁజెక్కులధగద్ధగలుమాన్ప
విరిదుమారమున ధూసరమైననెరిగప్పి
మోముమిటారంబు మోటుపరుప
జారుపయ్యెదనంటు చలువకాటుకడాగు
గుబ్బచన్గవనీటు గొదువసేయ
తనువంటి చిమచిమ మ్మనుగొందలిరుటాకు
వెగరుటావిరిమేని జిగియడంప
గీ. తెమ్మెరలు రేచ పొగలయిదేంట్లుదోఁచ
భగ్గుమను మెట్టుదమ్మిపూటగ్గిడాయు
చెలిగని సఖుల్దటాలున నలమికొనిరి,వీత... 29

సీ. అమ్మమ్మ యెంత సాహసము జేసితివమ్మ
యింకనిను నమ్మరాదెంతమాట
దెచ్చితివమ్మ యిత్తఱిఁగులేనాఁడు మే
మెఱుఁగ మేవేళ కేద మేమి దెలసు
మనుఁగికురించి యామనియను పులిబోంచి
యున్న యీవనికి నిన్నొంటి నెచ్చు
వలవిరిసింగాణి గలజోదునకు నీయు
సురు దగలకపోదు సుదతి గదలి
గీ. వేగరావమ్మ నీమనోవిభుని దెత్తు
మమ్మ యిది నమ్ముమమ్మ మాయమ్మ యనుచు
సఖియ లిటుచూర చెలిబిక్కజరిచె సౌర వీత...

సీ. మొలకగాడ్పులకాక చెలిమోము ఘుమ్మనె
పన్నీరుచిలుకరే పడఁతులార
పూఁదేనె తుంపరల్ బాలఁతికన్నులదూలె
ననుబైఁటనొత్తరే వనితలార
యనఁటి పేడిమిదాకి వనజాక్షి మైగందె
వేగమంత్రించరే వెలఁదులార
యలరుటీనికలు నెచ్చెలి పాదములఁజొచ్చె
మెల్లనదియ్యరే మెలఁతులార
గీ. మనము చెలిమిన్న నీవట్ల గనకజన్న
నకట మఱియెంత మోసవచ్చానోయటన్న
చెలుల కలవిలలట్టె నీవలరఁబుట్టె, వీత... 31

సీ. ఔర వాతాంశుధారహతక మాసఖియ న్మెఁ
గందించెదా యని గసరువారు
శుకము మాసకియ్పై మొక మెత్తినగఁ జేసి
బెదరించెదా యని గదుము వారు
కోయిలా తుదకు నీ కూఁతఁబట్టుట చెలి
నలికింపనా యని యాడువారు
తుమ్మెదా దుశ్శకునమ్ము కోమలి నేఁచఁ
దొడరితివా యని దూఱువారు
గీ. శ్రోవఁబడు పుష్పాదుల దవ్వ దుడుచువారు
జళుకుఁ గొనవలదని చెలిఁ బలుకువారు
నైరి సఖులెల్ల లలన నిన్గోరుకతన, సీత... 32
సీ. పువుటందలములోనఁ బువ్వుఁబోఁడినుంచి మో
తపడంతు లంత మ్రోతలనడంచి
తత్తరంబుగ నెత్త నత్తఱి బిత్తఱి
యొకతె ముందేగి భీతోచితోప
చారోపహారంబుఁ గూరిచి తెచ్చి య
త్తోయజాక్షికి దిగదుడిచి పార
వైవ బిరాలున వనితలు చెలి నంద
లము డించి యొలసి కల్వదొరచట్ల
గీ. మెట్లవెంబడి మెల్లన మేడఁ జేర్చి
చలువ లెన్నేనిఁ గూర్చి రచ్చంచలాక్షి
కౌర యిటువంటివింత లెందైనఁ గలవె, సీత...

సీ. వాఁరములే బరువాయె నన్నంబు వెగటాయె
చెలులపై యలుకాయె చీదరాయె
తలఁపులు మెండాయె వలపు మిక్కుటమాయె
చలువలు సెగలాయె నలసటాయె
నిముసమే యుగమాయె నెమ్మేను సగమాయె
నిలుపు లేదాయె బల్సొలపులాయె
కన్నీరొలుకుటాయె కలవిలపాటాయె
వెఱపు మోపాయె పై వెల్లనాయె
గీ. మరునిపగలాయె వగలెల్ల మంతమాయె
వలచుచెలి నిటువలె వెత గొలిపి తార
సరసుఁడవు లేర నీమేలు చాలుఁజాలు, వీత...

సీ. ఇప్పుడె బంగరుదుప్పటి వలెవాటు
తోఁ దళుక్కుఁగన్నులతో వలంతి
నగవలరేడు ముద్దుమొగముతో నెలమికాఁ
డిటవచ్చెనమ్మ దన్నింతజూచి
గడుసిగ్గునను పరుగిడు నన్ను వెన్నంటి
పడి కౌఁగిటనుబట్టి తొడనిడికొని
చెక్కుముద్దాడి చురుక్కున నామోవి
నొక్కి చొక్కించి దాఁ జొక్కిచొక్కి
గీ. యొచటి కేగెనో కానరాఁ డేమిసేతు
నకట కలయని తోఁచుఁ గాదనియుఁ దోఁచు
నంచు వలవలఁ గన్నీరు నించుఁ జెలియ, వీత...

సీ. ఏమరి యేనున్న యెడఁ దటాలున వచ్చి
మోహనాంగుఁడు కను ల్మూసినట్లు
మూసిన నెఱిఁగియు ముదిత నొచ్చెనో విడు
విడుమమ్మ యనుచు నే వేడినట్లు
వేడిన మారెల్లుతోఁ బ్రాణేశుండు
విడక పేరేమని యడిగినట్టు
లడిగినఁ దెలసి యానాననంచు నగ వీడి
తటుకునఁ దల్పోర దాఁగినట్లు
గీ. దాఁగి కడకేగునెడ నన్ను దమ్మిఁ బ్రేయ
నొచ్చు వగసేయ నయఁ గౌఁగి లిచ్చినట్లు
నెలఁత కలవచ్చెనంచుఁ గన్నీరునించు, వీత...
సీ. అచ్చుగా నీరూప మంతయుఁ బొడకట్టి
ముకురభావము జూచి మోహమొందు
నొంది దిగ్గున లేచి యూరకే చీకాకు
పడి నెచ్చెలులపైకి వెసలఁదోలుఁ
దోలి యద్దపుఁదల్పు లోలి బిగించి పై
పట్టుతట్టుపు తెరల్ బారుసేయుఁ
జేసి యాభావంబు చెక్కులు ముద్దాడి
కడుఁ బ్రేమ బిగ్గనఁ గౌఁగిలించుఁ
గీ. గౌఁగిలించి యొకింత లోఁగరఁగుఁ గరిగి
పల్కవేమను ననిపల్కు నుల్కులేమి
కక్కటక్కట చెలి వెక్కివెక్కి యేడ్చు, వీత...

సీ. కూసెదు కనువెట్టు జేసెదు చాలవో
కాకిశాపులు నీవు కోకిలంబ
అఱచెదు మొగమెత్తుపఱచెదు తెలియదో
త్రుళ్లు మీవారిసంకెళ్లు శుకమ
యార్చెదు ఱెక్కలల్లార్చెదు దొరకునో
కాంచనం బింతైన చంచరీక
గ్రమ్మెదు విరిదుమ్ము జిమ్మెదు గానవో
చిలువవాచిచ్చు దక్షిణసమీర
గీ. రావు ఘనసాంకవామోద హేమగాత్రి
కాలఫణివేణి మూఁచలిగాఁగ నెఱిఁగి
. . తొలఁగ మేలని రపుడు నీచెలియ చెలులు, సీత.

సీ. సత్వసంపత్పూర్ణజనమైన వెలిదీవి
మఱికొంత తేజంబు నెఱపినావు
దివిషదీశానాత్మభవసామ్యసంప్రాప్తి
జనులు సోయగ మెన్న నొనరినావు
తతసహస్రకరప్రతాపంబు చల్లార్చి
యత్యర్జునాభిఖ్య నలరినావు
కరపుష్టి కైలాసధరమందుఁ జూపి యా
ముక్కంటితల కాలఁ ద్రొక్కినావు
గీ. కనుక నిను రావణున కెక్కు డనఁగవచ్చు
నో నిశాచరరాజ యనూనతేజ
. . యనుచు శశిదూరుఁ బలుమారు నతివ బారు, సీత.

సీ. పలుగాకిమూఁకలోఁ బలఁ బుట్టి పెరిగి బ
ల్లండుమీఱినది నీ కొల్బలంబు
పుడమి నాగులపాటుఁ బోషించిగద మఘు
నాముకుండు నీదండనాయకుండు
గాను గాడించినఁ గాని నీయెదుర యూ
ర్తొంటిగుణంబు నీతుంటవిల్లు
మధువెల్లఁ గ్రోవి మైమ నెక్కి తిరుగు నే
త్తేలు నీదు చండాలినారి
గీ. సోకునరదంబు రేఁడోఁచు చోనకుండు
గరచును గుఱ్ఱాలు విషజాతి గద సిడెంబు
భళిర తగు తగునని మారుఁ బడఁతిడూఱు, నీత.
సీ. హరుకంటిసెగంట నిన్నంట నీమామ యీ
వనజారి యొక్కఁడే వ్రక్కలయ్యె
నీకు సేనానియై నెచ్చెలియై ముందు
నడచు వసంతుఁ డేయుడవిఁ గలసె
నిలువెల్ల సారథ్యు వెలుగొందు నీచేతి
తుంటవి ల్లెచ్చట దునిసిపడియె
నొనసి నగంబులైనను పెల్లగించు నీ
చలపాది పవనుఁ డెచ్చటికిఁ బఱచెఁ
గీ. దోలఁగు మిప్పరికరమున గెలువలేవు
పొలఁతి క్రోధాగ్ని పాలయిపో కటంచు
మగువ తెంచివచించి రమ్మరుగుఱించి, నీత... 41

సీ. ఎలుగెత్తుమాత్ర కోయిలపోఁజుఁ దోలఁగించి
పెన్గొప్పునను శిఖిపింఛ మడఁచి
మొగమెత్తి చూమ్మని తొగతేని వెలికొత్తి
నవ్వుచు రేయెండ క్రొవ్వడంచి
పలుకులధాటిచేఁ జిల్కగుటాల్ నిల్పి
చూచి ప్రాముల్కుల సొంపడంచి
ముడిబొమ్మలిడి కేలి వెడవిల్లు దునుమాడి
వేడియూర్పునఁ దేరు వెన్కఁజొనిపి
గీ. శ్రీమగతి మాలతాంగి నిన్ బిలుకుమార్చు
నని యెలుఁగవాక్కొ యెదిరితి వైన నేమి
తొలఁగుమని మరునరి నీచెలియ చెలులు, వీత.

సీ. ఎగసి కో యనుచు కెంజిగురాకుబల్లెంబు
లంటి కోయిలబంటు లడరి నడువ
నలుగడ ల్వేడదమ్రోతలనిండ నురువడి
వసరుతేఁటిపోఁజు ముసురుకొనఁగ
నలరుదుమ్ములు గ్రమ్మ నడుగుమట్టుడులతో
తుమ్మెదకాల్దండు దొమ్మిసేయ
రేరాయువలినిగ్గు వీరపాణపుమస్తు
మొనసి వెన్నెలపుల్గు మొనలుదరుమ
గీ. రాజు ఋతురాజు సూరెలరాగ గాడ్పు
టరదమున వచ్చు మరుఁగాంచి యతివ సొమ్మ
సిలె నకట నీయుపేక్షచేఁ గలిగె నింత, వీత...

సీ. గంబురాపొడి జల్లి కలువరేకులు తెచ్చి
యువిదకందోయిపై నుంచె నొకతె
మోటురేకువదల్చి మొగ్గతమ్ములు తెచ్చి
చెలియపాలిండ్లపైఁ జేర్చె నొకతె
కప్పెల్ల దిగనూడ్చి కలువకాడలు తెచ్చి
సుదతిదండలనిండఁ జుట్టె నొకతె
కలనుపుప్పొడియూని కదళిపత్రము దెచ్చి
కనకాంగివీపుపైఁ గ్రమ్మె నొకతె
గీ. కొమ్మ లిటుచేయుచలువలఁ దెమ్మదేరి
వెలఁది యొకింత కనుదోయి విచ్చి చూచె
నిను వలవనేలొ యీవెతల్గనఁగనేలొ, వీత...
సీ. తనవారు తను చేదిధరణీశునకు నిత్తు
రనియుఁ దన్నిశ్చితమౌ ముహూర్త
మవ్యవహితమయ్యె ననియును దెలిసి లో
నుప్పొంగు వెతలు పైఁ గప్పికొనఁగఁ
దలవంచి మదిఁ గొంతతడవు విచారించి
చెచ్చెర నపుడొక చెలియచేత
కార్యనిర్వహణాధికస్వరచిత్తు న
నున్మత్తు హరిభజనోపయుక్తు
గీ. నెంచి విప్రకుమారుఁ బిల్పించి తెలుపు
నవి యొసంగించి నీమ్రోల కనిపెనుగద
మార్గ్య మెందులకేగెనో మగువకపుడు, వీత...

సీ. మోహనాకారు నెమ్మోము గన్గొని సొక్క
భాగ్య మీనేత్రముల్ బడయునొక్కొ
సారసాక్షుని పాదసరసిజములఁ బట్టు
భాగ్య మీహస్తముల్ బడయునొక్కొ
కమలేశుచేఁ దాళి గట్టించుకొనునట్టి
భాగ్య మీకంఠంబు బడయునొక్కొ
యఖిలలోకేశ్వరుఁ డలమి కౌఁగిటఁ జేర్చు
భాగ్య మీగాత్రంబు బడయునొక్కొ
గీ. విభుఁ డనాలోచిత విశేష వివిధవినత
భూతరక్షకుఁ డఁట నన్నుఁ బ్రోవఁడొక్కొ
యనుచుఁ జెలియందు నరసందియంబుఁ జెందు,వీత.
సీ. అరఁయుడీ మనవిప్రుఁ డచటికేగెనొ లేక
యన్నకుజడిసి తా నాగెనేమొ
చనినను బ్రాణేశు సమయమయ్యెనొ లేక
నరుగ నసందర్భ మాయెనేమొ
వెతలెల్ల నిటుపైని విడువనౌనో లేక
దయమాలి వేరుగాఁ దలఁచునేమొ
మధువైరి నాకోర్కె మన్నించునో లేక
వలదని వార్తలఁ బంపునేమొ
గీ. యేగి జాగాయె విప్రుఁ డదేలరాఁడు
వేరుగాఁ దోఁచుచున్నది చెలఁదులార
యనుచుఁ జెలిసందియముఁ జెందుమనమునందు,వీ.

సీ. ఇది మనయుపవనం బిది యమునాకుల్య
మిది కమలాకరం బిది తటాక
మిది శుద్ధమరుభూమి యిదియ యరణ్యాగ
మిది గిరిపర్వతం బిది హిమాద్రి
యిది మృగయూథ మిల్లిది యుపత్యకసస్య
మిది మెట్టతామర యిది నవాబ్ధి
యిది కుంజపుంజ మిల్లిది బాలసహకార
మిది క్రముకారామ మిదె విదర్భ
గీ. మనుచుఁ దారకుఁ జెలికిఁ గింప నన్ని గనుచు
నేకపీఠుండవై ధరిత్రీశ నిచయ
ఘోరపురబహిరంగంబుఁ జేరినార, పీత... 48
సీ. గురియ నల్లమొయిళ్లు మెఱుఁగొప్ప మొయితళ్కు
పెరవారి కన్నుల కిరులుగొల్ప
తొలుకరి బలుమించువలె మించు దువ్వల్వ
జిగి పగరకన్నుల జిగ్గురనఁగఁ
గడమొగుల రోచల బెడఁగారు చిందంపు
వెడగుమ్రోఁత దారల కడలుగొల్ప
వేలుపువిలుబలె వెలయు సింగిణి రాచ
గడుసు లకటు జిల్కు జడలుదెల్ప
గీ. పడివెడలు తేరుటుండలఁ బుడమిఁ వడఁక
గడగడల గడవెడల నప్పుడచు బడయ
నడచు నినుఁగని మదిఁ దిగుల్ బడరె దొరలు, పీత.

సీ. లేమకు గోళ్లఁడాలే చాలియుండఁగా
యామూలరావట్టె లెవతెమెట్టె
నెలనాగ కంఘ్రిచ్ఛాయే చాలియుండఁగా
యీమోటుజిగిలత్తు కెవతె జొత్తె
నెంతికి వాల్గన్నులే చాలియుండఁగా
యీచవి కలువరే కెవతె దురిమె
నిగురుఁబోణికి మైజిగె చాలియుండఁగా
యీగంబురంగంద మెవతె బూసె
గీ. ననుచుఁ గనువారలెల్ల మో టనుచు నొగుల
పడఁతి గౌరిలు వెలువడి నడచునంత
నెంతమోమూరొయిరా నీకదేమొ కాని, వీత...50
సీ. బోఁటికందోయికిఁ గాటుకే మోటేమొ
లేకున్న నిటు సంచలించునొక్కొ
కొమ్మ కేల్దమ్మికి తమ్మిరేయే కఱకేమొ
గాకున్నఁ గెంజాయ గ్రమ్మునొక్కొ
సుదతిమేనికి వాలుఁజాపులే బరువేమొ
మారైనఁ గేలూతఁ గోరునొక్కొ
సఖికంధరకు చిన్నసరులె బల్వ్రేగేమొ
వేరైన రేఖలు దేరునొక్కొ
గీ. యనుచుఁ గనుజనులమనములందుఁ దోఁచఁ
బడఁతి గౌరిలు వెలువడి నడచి దారలఁ
గనుచు నినుఁగనకట యుస్సురనిరొ నకట, వీత.

సీ. నీసోఁగకనుదోయి నీమిటారపుఁజూపు
　　　నీతళ్కుచెక్కులు నీదుచెవులు
　నీయుంగ్రపుంగురుల్ నీనూఁగుమీసంబు
　　　నీసన్నకనుబొమల్ నీదుమోము
　నీనెఱాచిఱునవ్వు నీకెంపువాతెఱ
　　　నీవెడందయురంబు నీదుగళము
　నీదీర్ఘబాహువుల్ నీపిడికెడుకౌను
　　　నీయొయారపుమేను నీహొరంగుఁ
గీ. జూచి తమిరేచి యుప్పొంగి సుందరాంగి
　మెఱసెఁ దెఱగంటివాల్గంటికరణి నంత
　నెంతమోహనమూర్తివో యెఱుఁగనయ్య, సీత.

సీ. గండభాగమునిండ కుండలప్రభవాని
　　　చెలువారు బంగారుచేలవాని
　శతకోటిభాస్కరద్యుతికిరీటమువాని
　　　డంబారు గిరునామంబువాని
　వనమాలికారమ్యవక్షస్థలమువాని
　　　తళుకుముత్తెపుపేర్లు గలుగువాని
　తరళాంగదద్వయీభాగధగ్యమువాని
　　　నొసలిపై సరిశేషుమిసిమివాని
గీ. నిగనిగను కరిమేని బల్ నిగ్గువాని
　సొగసుకాని నినుం గన సుందరాంగి
　కపుడు మరుపుత్తలికసాబ గబ్బెగదర, సీత...

సీ. దరహాసచంద్రికా ధవళితాధరముతో
నధరరక్తాగ్రదంతాళితోడ
తతకటాక్షారుణీకృతకర్ణమణులతోఁ
గర్ణికాపీతాంశుకళలతోడ
మకుటరుక్పింఛాయమానాలకములతో
నలకశారితకిరీటాభతోడ
చారుకౌస్తుభరంజితోరస్థలంబుతో
స్ఫురదురఃపిహితకౌస్తుభముతోడ
గీ. చెలువలరు నినుఁగని యలిచికుర కపుడు
వెడలు ననవింటిదొరజిల్కు జడియనంగ
నీదు దట్టపుఁజూపులు నిగుడెగదర, వీత... 54

సీ. ఒగి జరాసంధుని మొగము వెల్వెలఁబాఱ
దంతవక్త్రునిగుండె తల్లడిల్లఁ
గాళ్లేతులాడక గడురుక్మి వెగడొంద
వెఱగంది సాల్వుండు కొరడువాఱఁ
గని పౌండ్రకునియొడ ల్గడగడవడకాడ
రుక్మనేత్రుఁడు రిత్త రోసమంద
చైద్యుండు రథముపైఁ జదికిలఁబడి యూర్పు
గాలగాలేమని భీష్మకుండు బలుక
గీ. నెల్లెడల భూమిపతు లట్టు లెత్తిచూడఁ
దేరుదిగివచ్చి రుక్మిణీపారిజాతు
నెత్తికొనిపోవు నీసొబ గెన్నదరమె, వీత... 55

సీ. నిలునిలు కృష్ణ కన్నియఁ గొనిపోవ నీకుఁ
శక్యమే యను జరాసంధుమీఁద
ననుఁ జూడు మిదె యిదె నాబారిఁబడి నీకుఁ
జనవచ్చునే యను సాళ్వుమీఁద
వచ్చితి వెటుఁబోవవచ్చు నీకు నటంచు
ప్రదరముల్ నించు పౌండ్రకునిమీఁద
చుట్టుముట్టుఁడు గొల్లఁ బట్టి చంపుఁ డటంచు
రోషించి పలికెడు రుక్మిమీఁద
గీ. నరశతంబైన లేనిధైర్యంబు స్ఫూర్తి
మొనయు శిశుపాలుమీఁద నీయనుఁగుఁదమ్ము
చిలుకుజడి గ్రుమ్మి కంపలు పండెఁగదర, నీత. ..

సీ. పలువుర హాలమునఁ బట్టి పగ్గర నీడ్చు
పక్కుపక్కున తలల్ పగుల నస్థి
వితతులు ఫళఫళ విరుగ బొళ్ళొళ్ళని
గ్రక్కున నెత్తురుల్ గ్రక్క మెదడు
టసలు తప్తప్పున నవనిపైఁ బడ తుప్పు
తుప్పున పై తల తునుక లెగయ
వలవల నెత్తురువఱదలు వాఱ శ
వంబులు దిభదిభ వసుధఁ గూలఁ
గీ. బట్టి రోకంటఁ బడమోదు నట్టి నీదు
నగ్రజు నుదగ్రతరరణవ్యగ్రవృత్తి
కగ్గమయి బెగ్గడిలరె సాళ్వాదులహహ, నీత.

సీ. నిబిడ నిష్ఠురబాణనిర్ఘాతపాతప
తత్ప్రతీపావనీభృత్ప్రతీక
శశ్వత్ప్రవద్రక్తఝరకర్దమితసమీ
కాంగణాధోవిశదచలచక్ర
రథసమాకృష్టివైపథికసారథికశా
హాతికృచ్ఛ్రవిక్రముదార్ఢ వివిధ
కంకాళనిష్క్రమక్రమనిష్ఫలీకృత
రథికలోకపురస్సరత్కరాళ
గీ. శరవిఖండితసాదినిషాదిపతన
ధావమానాశ్వగజమయ్యెఁ దావకాను
.. జన్మ కోల్తల కనిలోన శత్రుసేన, వీత... 58

సీ. విఘటితరథము విభిన్నమాతంగము
విద్ధపదాతము వికృతహయము
విద్రవద్యూథము విప్లుతయోధము
విచ్ఛిన్నచాపము వికలశరము
విధుతపతాకము వితృతదట్టము
విదళితహస్తము వితతశవము
వికృతజిహ్వాస్యము విలుధత్ప్రతీకము
విగళదస్త్రౌఘము విరతరణము
గీ. నయ్యెఁ గదయయ్య భవదగ్రజానుజన్మ
రూక్షకోదండదండనిర్ముక్తనిబిడ
శరపరంపర కనిలోన శత్రుసేన, వీత... 59

సీ. పటుతీవ్రబాణసంపాతభీతుండయి
బరువంగసాఁగఁడే పౌండ్రకుండు
బలహస్తసముదగ్రహాలము గన్గొని తేరు
పఱలంగఁ దోలఁడే మాగధుండు
భ్రామితాయోగ్రసంభ్రమరథాంకృతికి డస్సి
సమరంబుఁ దొలఁగఁడే సాల్వవిభుఁడు
హలముతోఁ బోటు ప్రయాసంబున మొరంగి
చీకాకు నొందఁడే చేదినాథుఁ
గీ. డిన్ని కన్నారఁగనియు నిన్నెదిరికొనఁగ
నేల తల గొరుగుడుబడనేల రుక్మి
కరయ నిది రుక్మిణికి మఱి నెఱయ సకట, వీత...
సీ. దుష్టమృగంబులఁ దోలు పంచాననం
బన విజృంభించి నీ వఖిలరిపున
రేంద్రబృందంబు నిస్తంద్రవృత్తి నదల్చి
కోమలిఁగొని బలరామ సాత్య
కాత్మజు లిరుగ్రేవ నరుదేర దుందుభి
ధ్వానంబు భూనభోంతరము నిండ
వివిధపతాకికావితతులు విజయసూ
చకములై నలుగడఁ జదలునిండ
గీ. ననుగతాసంఖ్య సైన్యంబు లనుసరించ
వచ్చు నంబుధులన మహావైభవమునఁ
బురిఁ బ్రవేశించు హెచ్చు నాబుద్ధి మెచ్చు, వీత.

సీ. పార్శ్వభాగముల రంభాస్తంభములు నిల్పి
పచ్చతోరణములు పాదుకొల్పి
బలుదట్టముగ నించి పన్నీరు జల్లించి
యెడనెడఁ బడగల నెత్తఁబంచి
మురువుగ ముత్తెపుముగ్గులు బెట్టించి
స్వస్తివాక్యంబులు చదువఁబంచి
మంగళధ్వానము ల్మహి మిన్నుఁ బూరించి
యెదురుగాఁగ నమాత్యు లేగుదెంచి
గీ. మ్రొక్కి నినుఁగూడి రాఁ బ్రోలి ముదితలెల్ల
సౌధములనుండి సేసలఁ జల్ల నీవు
పురిఁ బ్రవేశించు పోడ్కు నాబుద్ధి మెచ్చు, సీత.
సీ. అగ్రంబునను జనకోగ్రసేనుమహీశు
లుచితాసనంబుల నుండుటయును
రెండవచతురాననుం డనఁదగిన గర్గ
సంయమి శుభవిధి జరుపుటయును
బలసాత్యకులు సేయుపనుల సేయించుచు
నుభయభాగములఁ గూర్చుండుటయును
ముదమున దేవకీముఖ్యపుణ్యాంగన
లొక్కకే వఁ గనుఁగొనుచుండుటయును
గీ. తండ్రి యప్పుడు నీవు వైదర్భియనుత
కళుకుటపరంజినెఱతాళిఁ గట్టుటయును
కన్నులనుగట్టు మది నరికట్టు నొట్టు, సీత... 63

సీ. అలసువర్ణనమున కాశ్రయంబగుచేత
గరుణతో గజరాజుఁ గాచుచేత
గురునకు బ్రతికించి కొడుకు నిచ్చినచేత
మురళీవినోదిగా మొఱయుచేత
నఖిలదేవతలకు నాలంబమగుచేత
నస్త్రాదులకు దిక్కైనచేత
గోపికాకుచముల గోరు లుంచినచేతఁ
జెలఁగి పాశ్వన్ని ద్రుంచిలినచేత
గీ. నట్టి గోవర్ధనం బెత్తినట్టిచేతఁ
బట్టి నాతండ్రి కృష్ణుకు పట్టిపదము
సన్నిద్రోక్కించు నీరంతు సన్నుతింతు, వీత...

సీ. మందమారుతచాల్యమానాంకణలతాల
తాంతహిందోళడోలాయితములు
ప్రేయసీసంగసుప్రేమానుగతసాధ
పారావతవిలాసవలయితములు
నిబిడశాఖాదుర్దినితవనీమాధవీ
మంటపశిఖినాట్యమండలికలు
నిష్కుటవాపీవినిద్రారవిందము
రందమత్తమరాళమందగతులు
గీ. కనుఁగొనుచు కృష్ణకేంద్రుని తనయతోడఁ
గూడి క్రీడించు మముఁ గన్నతండ్రి నీకు

నిత్యమంగళ మఖిలసంస్తుత్యచరిత
వీతభవతృష్ణ రంగేశవేష కృష్ణ. 65

క. శ్రీమన్ముడుంబ వేంకట
రామన్నృసింహార్య రచిత రంగేశగుణ
శ్రీమధురకృతికి నఖిలస
భామహితంబైన ప్రథమభాగము ముగిసెన్.

ద్వితీయ భాగము.

సీ. శ్రీధర శ్రీరమా శ్రీసైన్యనాయక
వకుళభూషణనాథ వనజనేత్ర
రామ యామునపూర్ణ రామానుజార్యగో
విందభట్టారక వేదవేద్య
కలివైరి కృష్ణ లోకగురు శ్రీశైలేశ
వరవరస్వాచార్య నిరుపమాన
దివ్యకల్పకపుష్పదీప్తమాలాబహూ
కారంబుఁ జేసెదఁ గాకతీర్చి
గీ. తీఁక మదుజ్జీవనానురూపైకరూప
రూపగుణభూతి లీలానురూపరీతి
గొంచ యకించను నను రక్షించవలయు, వీత...

సీ. చేతనాచేతనశేషి యోవేదాంత
రహస్య సర్వజ్ఞ శ్రీకాంత యనుచు
నిఖిలహేయప్రత్యనీకకల్యాణైక
తాన యోపుణ్యప్రదాత యనుచు
వేద్యపరవ్యూహవిభవాంతరర్చాఖ్య
పంచప్రకారవైభవ యటంచు
కల్పకక్షయము సొక్కఁగుఱుచైన మరల నీ
జగమెల్ల సృజియించు చతురయనుచు
గీ. ఫాలమునఁ ద్రిణయను నాభిపద్మభవుని
నింద్రు ముఖ్యముగాఁ గన్న సర్వేశయనుచు
పాడియాడెదనయ్య నీవాడనయ్య, సీత... 67

సీ. సఖులు కొందఱు రహస్యమున నీవివిధక
ళ్యాణగుణంబుల ననుభవింప
యపుడు నేదగ్గఱి యడిగిన నాప్రేమ
నెఱిఁగి నీకథలు నా కెఱుఁగఁజెప్ప
నదివిని యదిమొదలన్యసంగతిమాని
యంతరంగంబు నీయందె తగిలి
యేయుపాయముఁ దోఁచ కెంతయు రేబవల్
మదిఁగుంది ననుఁజూచి మద్గురుండు
గీ. తేర్చి కరుణించి నీతోడఁ గూర్చెనయ్య
నన్ను విడనాడు టిటువంటి నాయమయ్య
కరుణనేలఁగదయ్య మంగళతరాంగ, సీత... 68

సీ. సన్ముహూర్తంబున సమ్మతంబుగ బంధు
మధ్యంబునను నీకు మద్గురుండు
నను యథావిధి నొసంగిన నగ్నిసాక్షిగ
లీలఁ గైకొని యేలుకొనియు
విడనాడి మఱచి తీవిధము నేనెఱుఁగక
విభుఁడు నన్నేలకో వేగఁ బ్రోవ
నేతేరఁడని మది నెంచి క్షణంబు యు
గంబుగఁ గాలంబుఁ గడిపికొనుచు
గీ. మోహమునకగ్గమై సిగ్గు మోసపుచ్చి
యిటకుఁ జనుదెంచితి పరాకదేలనయ్య
యేలుకొనుమయ్య నేరంబు లెంచకయ్య, వీత.

సీ. సంతసం బొసఁగు నా శైశవం బెడఁబాసి
యిప్పట్టునను ప్రాయ మేలవచ్చె
వచ్చెఁగాక నసౌఖ్య మిచ్చు బుద్ధివికాస
మింతవేగం బెదా నేలబోడమోఁ
బోడమోఁ గాక త్రయీభూషణంబైన ని
న్నెదలోనఁ దలఁపోయ నేలనాయె
నాయెఁగా కకట నీ కఖిలంబుఁ దెలిసియు
నిట్టు నా[illegible] మఱపేల బుట్టెఁ
గీ. బుట్టెఁగాక దయాశాలి బ్రోచుననుచు
నమ్ముకొని వచ్చె ననిదైన నన్నుఁ గన్ను
లారఁ గనవేల యిదిపీల ఛారుశీల, వీత... 70

సీ. నిర్గుణుండవటంచు నిర్లేపుఁడవటంచు
జను లెంతు రది నేఁడు సత్యమాయె
నగ్రాహ్యుఁడవటంచు నతిమాయికుఁడవంచు
జను లెంతు రది నేఁడు సత్యమాయె
నిష్క్రియుండవంచు నిఖిలస్థితుఁడవంచు
జను లెంతు రది నేఁడు సత్యమాయె
మోహనుండవటంచు మోసపుచ్చెదవంచు
జను లెంతు రది నేఁడు సత్యమాయె
గీ. నిఖిలకళ్యాణగుణరత్ననిధివటంచు
పాడియాడెద రదె యిదె పలుకు వేలు
ముందు నీగుణమెఱుఁగక మోసపోతి, సీత. 71

సీ. మోహనాకార నా మోహంబుదీర ని
న్నించి బిగ్గన గౌఁగిలించికొందు
సుమసుకుమార నా భ్రమమెల్లఁదీర నీ
చెక్కిళ్లు ముద్దాడి చెనకికొందు
భామినీమార నా భావమీడేర నీ
మోము మోమునఁజేర్చి ముద్దుగొందుఁ
దతదయాధార నా వెతలు చల్లార నీ
చేదమ్ము లురముపైఁ జేర్చికొందు
గీ. నిగమసంచార నామది బెగడుదీర
నీమృదుపదంబు లౌదల నిలిపికొందు
నిముస మింక నోర్వ నోపను నిజము నిజము, సీత.

సీ. కెందామరలకన్న నందమై యున్న నీ
యడుగు లీచక్కిళ్ల నడువకున్నఁ
దర్పణంబులకన్నఁ దళుకారి యున్న నీ
యలరుఁ జెక్కిళ్లు ముద్దాడకున్న
జొక్కంపువిరికన్న చక్కనై యున్న నీ
మేనట్టి కౌఁగిళ్ళఁ బూనకున్న
కలవరాయనికన్న కళలీనుచున్న నీ
మోము కన్నులఁగప్పి మఱియకున్న
గీ. నెటువలె దురంతసంతాప మింకునయ్య
యేమిసేయుదునయ్య నిల్వలనయ్య
కరుణసేలఁగదయ్య మంగళతరాంగ, నీత... 73

సీ. వనజాక్ష నీచక్కఁదనముఁ జూచినయంత
మనసు నీపయిఁ జాల మరులుగొనిరె
మనసునీపైఁ జాల మరులుగొన్నంతనే
కోర్కె లంతంతకుఁ గొనలుసాగెఁ
గోర్కె లంతంతకుఁ గొనసాగునంతనే
రేయి జాగరణంబు బాయదయ్యె
రేయిజాగరణంబు బాయకున్నంతనే
చెలువంపుమేనెల్లఁ గలయఁజిక్కె
గీ. చిక్కి మదికెక్కెయేమి రుచించదయ్యె
నయి మిగుల డెంద మాలోకభయము దోలకె
నింక యేమగునో సామి యేమిసేతు, నీత...

సీ. నొవ్వకుండఁగ గురుల్ దువ్వి క్రొమ్ముడిఁ దీర్చి
సొగసుగా విరిసరుల్ జుట్టనేర్తు
నునుపున్న మెఱుఁగాని నొసటిపై మృగనాభి
తిలకంబు చక్కఁగా దిద్దనేర్తు
కమ్మకస్తురి కుంకుమమ్ము కప్రముఁ గూర్చి
కలపంబు నెమ్మేన నలఁదనేర్తు
చెలువారు ఫూనీరుఁ జిలుక మెల్లన కేల
విరులవీవనఁ బట్టి విసరనేర్తు
గీ. నేమఱకఁ జుట్టి మడుపు లందీయనేర్తు
చెంతఁబాయక తగుపనుల్ సేయనేర్తు
కోరివచ్చిన నన్నుఁ జేకొనఁగదయ్య, వీత... 75

సీ. నీకట్టివదలిన నెఱిక కన్నులనద్ది
యుత్తరీయంబుగా నుంచుకొందు
నీచుట్టివిడచిన నిరుపమమాల్యముల్
ముదమంది కొప్పులో ముడిచికొందు
నీమహాత్తరపాదనీరేజతీర్థంబు
చేఁద్రావి శిరమునఁ జిలికికొందుఁ
నీనోటికప్రంబు నెఱినీడెమిచ్చుచో
నమృతంబుగాఁ గేల నందికొందు
గీ. నీదుపాదుక లొదలఁ బాదుకొల్పి
చెనఁటిజన్మంబు సఫలత జేసికొందు
నయ్య దాస్య మొసంగఁగదయ్య నేఁడు, వీత...

సీ. వింతగాఁ జూచెద వింతలోనె పరాక
యీముద్ర లెవరు నా కిచ్చిరయ్య
యెఱుకలేదా మంచి నెఱజాణ వాఁడునా
కీకంఠసరు లెవ్వ రిచ్చిరయ్య
మఱచితా యిటుజూడుమూనాఁటి కొనగోఁట
దిలకఁ మెవ్వరు నాకు దిద్దిరయ్య
తెలియదా భళి మంచిదే నిచ్చ నెదఁజేరి
లీల నెవ్వరు బవ్వళించిరయ్య
గీ. చాలు దొరికితి నిఁక వగల్ సాగనీను
బట్టి విరిసరిఁజుట్టి నిన్ గట్టివైతు
నపుడెఱుఁగవచ్చు వర్ధితానంగవిభవ, వీత...77

సీ. దిగనాడి మొగమైనఁ దేరిచూడనివాఁడ
వేల నన్వలపించి యేలితయ్య
యావంతరైన నన్నాదరించనివాఁడ
వేల నాతోఁ గేళిఁ దేరితయ్య
మఱచి ముచ్చటకైన మాటలాడనివాఁడ
వేల నాఁడాబాస లిచ్చితయ్య
యింతగాఁ జలపట్టి యొగ్గుచేసినవాఁడ
వేల వేమాఱు నన్నెంచితయ్య
గీ. వదలి మొగమైనఁ జూపనివాఁడ వయరొ
యేల కలలోనవచ్చి నన్నే చెదయ్య
తగదు తగదిటు కటువోటుతనము సేత, వీత...

సీ. దయవాఁడవంచు నేఁ దలఁచుకొంటినిగాని
యింతనిర్దయుఁడ వౌట యెఱుఁగనైతి
మోహనాంగుఁడవంచు మోహించితినిగాని
యింత నిర్మోహి వౌట యెఱుఁగనైతి
నెమ్మెలాఁడవటంచు నమ్ముకొంటినిగాని
యింత మాయకుఁడ వౌట యెఱుఁగనైతి
నెనరుంతువని చాల నిశ్చయించితిఁగాని
యింత నిర్దయుఁడవౌట యెఱుఁగనైతి
గీ. మోసపోతిని కటకటా మోసపోతి
నేమిసేయుదు నేమందు నెట్టులోర్తు
యింక నాకెద్ది తెరవు నీకెద్ది వెరవు, సీత... 79

సీ. సోఁగకన్నులవాఁడ సొలపుఁజూపులవాఁడ
మొలకనవ్వులవాఁడ ముద్దులాఁడ
జిగి పెన్నురమువాఁడ చిగురువాతెఱవాఁడ
తళుకుఁజెక్కులవాఁడ తక్కులాఁడ
బలు పెన్నెరులవాఁడ పసిఁడిచేలమువాఁడ
చెలువంపుమెయివాఁడ కులుకులాఁడ
కలికిచెయ్వులవాఁడ కళలునేర్చినవాఁడ
వగుటఁ గుల్కెడివాఁడ వన్నెలాఁడ
గీ. డంబుగలవాఁడ మణికిరీటంబువాఁడ
హారములవాఁడ నాప్రాణ మైనవాఁడ
నీవు నన్నిపుడైనను బ్రోవఁదగును, సీత... 80

సీ. వలదు డాయకు రేలు వగలుసేయకు చాలు
దుడుక నాకన్నీరుఁ దుడువరాకు
వెలిపుదెల్పకు కల్ల మరులుగొల్పకు మెల్ల
నక్కునఁజేర్చి నన్నదుమరాకు
వలదు కోపము హెచ్చు వగకు లోపమువచ్చు
చెక్కులుముద్దాడి చెనకరాకు
చనదు మెప్పెదనమ్ము సతము జెప్పెదనమ్ము
నొచ్చె నాకెమ్మోవి నొక్కరాకు
గీ. మనసు విరిగెను నీమీఁది మమత తరిగె
పోర మటుమాయలాడ యప్పాలఁటిఁగాఁడ
నడుమనున్నట్లు విధిపోక నడుచుఁగాక, వీత...
సీ. మొగమాట మొగ్గేమొ మొగమైనఁ గనవేమొ
పలుకైన వినవేమొ పలుకవేమొ
ననుఁ జూడవలదేమొ నెనరుంచఁదగదేమొ
విడెమైనఁ గొనవేమొ విడిచితేమొ
నాజాబుఁ గనవేమొ నను మంచిదనవేమొ
చలముఁజేసితివేమొ చాలునేమొ
మునుబాస లేదేమొ మ్రొక్కితి వినవేమొ
మిగుల నొచ్చితివేమొ తెగడితేమొ
గీ. తగనిపోరేమొ కలనైనఁ దలఁచవేమొ
మరల నాతోడ నేమని మాటలాడ
వచ్చితివి పోర నేనొల్ల వలదు వలదు, వీత...

సీ. నిద్దురన్నది లేక నిముసంబె యుగముగా
దిగులు జెందితి కను ద్దెలుప వటవె
నిజ మాపెత్తోఁగూడ నీకు నిద్దుర లేదు
తార్క్ష్యుణమేల కాదంటివటర
నవ్వులాటల నన్నము సైప కింతగాఁ
జిక్కి తీమేనైనఁ జెప్ప లేదొ
సత్యంబు నగుబాటు జనునె దేనికో జిక్కి
యలసితివని మున్నె తెలిసెఁగదర
గీ. నీవు చెప్పినరీతిగా నిలుతు నిలిచి
నమ్మికలు సేతు నను నీవు నమ్మఁదగదె
నిన్ను నమ్మను పోపోర నిన్ను నమ్మ, వీత... 83
సీ. ఏపదంబులు శేషకోపయోగివరేణ్య
లేపదంబులు సంయమీంద్ర వరాళి
యేపదంబులు యామునేయులకు ధనం
బేపదంబులు గొల్తు రెల్లసురలు
నేపదంబులు సర్వపాపప్రశమనంబు
లేపదంబులు త్రయ్యుదీరితములు
నేపదంబులజలం బీశుండు తలఁదాల్చె
నేపదంబుల తత్త్వ మెఱుఁగుటరిది
గీ. యేపదంబులు మాబోంట్ల కెల్ల దిక్కు
పరమపూరుష యట్టి నీపదము లెపుడు
హృదయమున దాతు నాప్రాణపదముగాఁగ, వీత.

సీ. పుట్టి చచ్చుచు నెంతొ బొగులఁగా దయవచ్చి
యిట్టికళేబరం బిచ్చితీవ
నను మనోవాక్కాయమునఁ గొల్చుటే సుఖం
బిది నమ్ముఁడని శాస్త్ర మిచ్చితీవ
నీవల్ల నించుకేనియు వంచనము లేదు
నాపాప మీాభంగి నడువ నీదు
విషయలోలత దాస్యవిముఖతయును బోక
నంతంత కహహా నా కధికమయ్యె
గీ. తగనిపనిపుట్టి మదిఁ జాల దిగులుపుట్టె
నీవ కరుణించి పాపంబు నిలువరించి
మనుపఁగదవయ్య మనవి చేకొనఁగదయ్య, వీత.

సీ. త్రోవఁ దుప్పలలోన దొండజరాలన్న
భయమంది కడునుల్కిపడినయట్లు
కనులమూసిన నెంత ఘనబుద్ధికైన రె
ప్పలు తనంతనె మూఁతబడినయట్లు
తమశుభాశుభసూచనమునకై యొకవేళ
యవయవంబులు దామె యదరినట్లు
నిదిరించువేళల నిఖిలేంద్రియంబుల
తెలివియెల్లను దానె తొలఁగినట్లు
గీ. బొడము నవశంబుగా నాకు వెడఁగుబుద్ధి
దీని నడఁగింప నీకృపే దక్కఁగాక
తక్క నెద్దియు లేదు సత్యంబు తండ్రి, వీత...

సీ. పరమమువై వ్యూహపతివై విభవరూపి
వై... ... ... యిదియుఁగాల
కర్చాస్వరూపివై యతిరమ్యమగు సహ్య
జాంతరీపావని నవతరించి
నయనగోచరుఁడవై నమ్రుల నేలుచు
నింక జను ల్ప్రీతునన్ గ్రో వెలుఁగరనుచు
వకుళభూషణుఁడవై వరగుణామృత మిచ్చి
గ్రోలుమన్నను జడుల్ గ్రోలకున్న
గీ. నందుకై నీవు రామానుజాఖ్యఁ బొడమి
ప్రోచితివి సర్వజీవుల భూరికరుణ
నిట్టివాఁడ విదేల నన్నేలుకొనవు, వీత... 87

సీ. నీవాఁడనయ్య నిన్నే గొల్తునయ్య నా
కీవె దిక్కయ్య వే రెఱుఁగనయ్య
యార్తుఁడనయ్య నాయార్తిఁ బాపఁగదయ్య
హీనుఁడనయ్య యెగ్గెంచకయ్య
తాళలేనయ్య సత్యంబుఁ జెప్పితినయ్య
యిటుఁజూడుమయ్య యే మెఱుఁగనయ్య
శరణంటినయ్య యీ చలమేలనయ్య జా
లముసేయకయ్య యేలఁగదవయ్య
గీ. తావకపదాబ్జదాసతద్దాసదాస
దాసదాసపరంపరాదాసుగాఁగ
ననుఁ గటాక్షింపుమయ్య యేమనకుమయ్య,వీత.

సీ. నీవె నాతండ్రివి నీవె నాతల్లివి
నీవె నాతోడువు నీవె నీడ
నీవె నాగురుఁడవు నీవె నాసఖుఁడవు
నీవె నాసంపద నీవె ధనము
నీవె నాయేలిక నీవె నాప్రాణంబు
నీవె నాసుగతివి నీవె పతివి
నీవె నాపుణ్యంబు నీవె నాభాగ్యంబు
నీవె నావిద్యయు నీవె ధనము
గీ. నీవె నాదైవ మిదియేల నిఖిల మీవె
నినుఁగొలుచువాఁడ నీవాఁడ నీసుతుండ
నీపరిచరుండ దీనుండ నీదె భరము, సీత... 89

సీ. కనకాంగదములతో ఘనకిరీటంబుతోఁ
జలితాలకములతోఁ జర్పుతోడ
మణికుండలములతో మహితచిత్రకముతో
సిరినొప్పునురముతోఁ జిహ్నతోడ
కౌస్తుభకలికతోఁ గమలనేత్రములతోఁ
జిగురాకుమోవితో నగవుతోడ
శంఖచక్రములతో స్వర్ణచేలంబుతో
నెఱిబన్న సరులతో నీటుతోడ
గీ. రత్నమంజీరములతోడ రశనతోడ
కటితటీకింకిణులతోడఁ గళలతోడ
వేడలు నీదువయ్యాళి సేవింపఁగంటిఁ సీత... 90

సీ. అమ్మమ్మ యెంతసాహస మీపదంబు లా
వికటమౌ శకటంబు విఱుగఁదన్నె
వినువారి మది కెంత వింత యీయడుగు లా
చిలువ బల్దల లెక్కి చిందుద్రొక్కె
చూడఁజూడఁగ నెంతచోద్య మీచేతు లా
బకునిగాటపుముక్కు బట్టి చీరె
నహహ యెంతబ్బురం బౌర యీహ స్త మా
గోవర్ధనం బెత్తి గొడుగుఁబట్టె
గీ. నాఁటి బలునోటుఁదనమును నేఁటిమెత్తఁ
దనముఁ బరికించి పరికించి మనముగరఁగు
నీదుమాయలు నాసామి నీకె తెలుసు, వీత...
సీ. పెదవిఁ బర్వెడు కెంపు పెంపు పల్వరుస పైఁ
గదిసి గాటపు టొట్టికప్పు సేయు
విడువాలుగనుఁగ్రేవ నిగుడుజాయలు కుండ
లములపైఁ గమలరాగముల నించుఁ
దళుకుఁజెక్కుల డిగ్గు దట్టంపువలినిగ్గు
లఱుతముత్తెపుపేరు లగుచు వ్రేలు
నొసటిముంగురులు బల్మిసిమి మాలికిఁ బ్రాకి
నెఱి నీలిపట్టుజాలరు ఘటించు
గీ. నెగసి మీసపునెఱతళ్కు టిరులు విరియ
మొలకనగు పూపవెన్నెలల్ మోహరించు
నౌర నీసోయగముజూడ నలవియగునె, వీత...

సీ. ఏలాగు నినుఁ బాసి యిఁక తాళుకొనవచ్చు
నేలాగు కాల్గాడి యేగవచ్చు
నేలాగు మదిఁ జాలిఁ దేలియుండఁగవచ్చు
నేలాగు మన్నామి న్నాలుఁగవచ్చు
నేలాగు కన్నీటిజా లాపికొనవచ్చు
నేలాగు విరిసజ్జ నెనయవచ్చు
నేలాగు నాహార మింపుగాఁ గొనవచ్చు
నేలాగు మైకాక లెడపవచ్చు
గీ. నేల నేలాగు ప్రాణముల్ నిలుపవచ్చు
నేల నినుఁజూడనారౌ నిక్కెలనారౌ
కామహాతమునిధాటి కేసేయుసేతు, వీత... 98

సీ. ఎల్లవిద్యలు నిల్వ కిడిన నీతొలిరూప
మే సూక్ష్మతరబుద్ధి కిష్టతమము
భవదీయ కైంకర్యపరుఁడు శ్రీకృష్ణార్యుఁ
డేమహాత్మునకుఁ బితామహుండు
నిరుపమానజ్ఞాననిధి రాఘవాచార్యుఁ
డేసత్యగుణవార్ధి కెలమిఁ దండ్రి
ధీరుఁడు మాతండ్రి వీరరాఘవగురుం
డేపుణ్యఖనికి గారాపుపట్టి
గీ. కేశవాశ్రమునికతఁ డేకృతికి నిలయ
మట్టి శ్రీవత్సనాగసింహాచార్యుఁ
గరుణ నినునమ్మి వినుతింపఁ గంటినయ్య, వీత...

సీ. రంగాంబికావీరరాఘవత్వమున న
న్నడుపాఱఁ గని పెంచు నొడయఁ డెవఁడొ
వాత్స్యనృసింహార్య వైఖరి ననుఁగృత
సంస్కారిగాఁ జేయు సదయుఁ డెవఁడొ
రమ్యభారద్వాజ రామానుజార్యాఖ్య
భాష్యార్థమిడు దీనబంధుఁ డెవఁడొ
బంధుకూర్మాచార్యభావంబునను దైశ్య
కృతిశక్తి యొసఁగు సుప్రతిభుఁ డెవఁడొ
గీ. వాని శ్రీరంగవేంకటవారణాద్రి
యాదవాచలములఁ బాద మూదియున్న
నిన్నె గా మదినెఱింగితి నీరజాక్ష, వీత... 95

సీ. శ్రీకూర్మమున కుదీచిఁ ద్రియోజనమైన
వంశధారాతీర వసుధ నమరు
నచ్చుతపురి మంగళాలంబమైన శ్రీ
వత్స ముడుంబ సద్వంశమునను
ననుఁ గృపఁ బొడమించి నరసింహపాదాఖ్యఁ
గావించి నిజవిద్యఁ గఱపి పెంచి
దివ్యదేశములెల్లఁ ద్రిప్పి దర్శనమిచ్చి
తెట్టినేరములున్న నెంచుకొనవు
గీ. మఱియు నను నిరతాత్మకింకరునిఁ జేయఁ
దలఁచి కాఁబోలు నీనాఁటిదాక నచట
నీవు కేశవరూపివై నిలిచినావు, వీత... 96

సీ. సత్సంగమున నీని సంసారరుచి మాన్పి
గురునిప్రాపున రూప మెఱుకపఱచి
బరువాని బంధంబు విరియించి కడవేళ
మంచివాటిని వెల్వరించి యర్చి
రహ్నాద్య పక్షోదయనవత్సరము
దిన కళి విద్యుదబ్ధీశశక్ర
వనజజులను నాతివాహికు ల్మన్నింప
గాంచనాండంబు భేదించి యవల
గీ. విరజ దాటించి వాఙ్మనోవిప్రకృష్ట
పరమపరమాద్భుతాద్భుతపదము పదము
జేతువట భళిభళి యెంత దాత వౌర,నీత...97

సీ. పాపరాశికి నుక్కుపట్టన శాస్త్రీయ
చర్యలకెల్ల నుచ్చాటనభూమి
నతి నికృష్టతమజీవితము నపస్మార
ఫక్కికకెల్ల బల్పట్టుగొమ్మ
నాశాలతకు నిరాఘాలంబనంబు న
నాచారతమునకు ముఖ్యాస్పదంబు
నతిదుర్నయమునకు నాలవాలంబు నీ
ర్ష్యావిషంబునకు మూలాకరంబు
గీ. నేనమాశ్యతిసాయాతి పోయతముని
నన్నుం దరిఁజేర్తువని మది నమ్మఁజాల
నేల కరుణింతు వీప్రతిమాళిజుని, నీత... 98

సీ. అపరాధి నపరాధి నఖిలలోకాధ్యక్ష
యపరాధి నపరాధి నార్తరక్ష
యపరాధి నపరాధి నవనతావనదక్ష
యపరాధి నపరాధి నఘవిపక్ష
యపరాధి నపరాధి నమలతాసంధుక్ష
యపరాధి నపరాధి నతిపరోక్ష
యపరాధి నపరాధి నఖిలైకసంరక్ష
యపరాధి నపరాధి నంబుజాక్ష
గీ. తగను దగ నెదుటనిల్వఁగఁ దగను తగను
జడుఁడ హతకుఁడ దుర్బుద్ధి విడువ కకట
చెడితి నడియాసలేల నీచిత్త మింకను,పీత...99

సీ. మంగళం బెపుడు సోమకదైత్యహరునకు
మంగళంబు బలోఢమంధరునకు
మంగళంబు ధృతోత్తుంగభూతలునకు
మంగళంబు హిరణ్యమర్దనునకు
మంగళంబు బలీంద్రమదనివారణునకు
మంగళంబు కుఠారమండనునకు
మంగళంబు దశాస్యమరణకారణునకు
మంగళంబు ప్రలంబమారణునకు
గీ. మంగళంబు త్రైపురీవ్రతభంగకృతికి
మంగళము దుర్జనమ్లేచ్ఛమదనధృతికి
మంగళము నీకు వాత్సల్యమహితమతికి, పీత...

సీ. ఇది పఠించినవారి కిది ప్రేమవినువారి
కిది లిఖించినవారి కెగ్గు లేదు
ఇది గ్రహించినవారి కిది ధరించినవారి
కిది నుతించినవారి కెగ్గు లేదు
ఇది గణించినవారి కిది యొసంగినవారి
కిది గుణించినవారి కెగ్గు లేదు
ఇది మతంబనువారి కిది ఋతంబనువారి
కిది హితంబనువారి కెగ్గు లేదు
గీ. లేదులే దెపు డెపుడగ్గు లేదు లేదు
కలఁ గనులఁగట్టి యాకృతిఁ బలిమిఁగొనిన
పాహి శ్రీవరదా యేల సంతతయుంబు, శ్రీర..101

క. శ్రీమన్మదుంబ వేంకట
రామనృసింహార్య రచిత రంగేశ గుణ
శ్రీమహితకృతికి భక్త గ
భామహనీయము ద్వితీయభాగము ముగిసెన్.

శ్రీ రం గే శ శ త క ము
సం పూ ర్ణ ము.

పీఠిక.

మాధవశతకమును వ్రాసినది అల్లంరాజు రంగ శాయికవి. ఈయన బహుగ్రంథనిర్మాతయు సుప్ర సిద్ధకవియునగు అల్లంరాజు సుబ్రహ్మణ్యకవివర్యుని కుమారుఁడు. ఉభయభాషాకవి. అవధానవిధానని పుణుఁడు. ఈకవి వ్రాసినయాంధ్రీకరణమగు చంపూ రామాయణమువలన నీయన ఆరామద్రావిడబ్రా హ్మణుఁడనియుఁ బీఠికాపురసమీపస్థమగు చేబ్రోలు నివాసి యనియుఁ దెలియుచున్నది.

మాధవశతకము నీకవి ప్రౌఢవయస్సునందు రచిం చెను. రచనకాలము శాలివాహనశకాబ్దములు 1887 అనుటచే శతక మిప్పటికిఁ బదిసంవత్సరముల క్రిం దటఁ బూర్తిచేయఁబడినటుల స్పష్టమగుచున్నది. ఈశతకము పీఠికాపురవాస్తవ్యుఁడగు కుంతీమాధ వస్వామి కంకితముగా రచింపఁబడినట్లుఁ దొలిపద్య మువలనఁ దెలియనగును. ఈశతకమునందు శ్రీకృ ష్ణలీలలు విపులముగా నభివర్ణింపఁబడినవి. శతకక ర్త జీవత్కవియు విమర్శనిపుణుఁడును నవయుగమున నున్నవాఁడును నగుటచే నీశతకము నాగరకులకు రుచించునటుల భావసమన్వితముగ వ్రాసెను.

ఈశతకమునందలి ప్రతిపద్యము భక్తిరసోద్బోధకమై మృదుమధురభూయిష్ఠమై శ్రావ్యముగ నున్నది. యెనుబదితొమ్మిదవపద్యము మొదలుకొని పండ్రెండు పద్యము లంత్యనియమాలంకారముతో మనోజ్ఞముగా రచింపఁబడినవి. పదజటిలము, నియమపరిపాటి, ధారాసౌష్ఠవము బట్టిచూడ నాయాపద్యములు కృతుల కాశ్వాసాంతములందుఁ జేర్పఁదగినవిగాఁ దోఁచుచున్నవి.

తొలుత నీశతకము కీ॥ శే॥ చెలికాని లచ్చారావుగారి శతకసంపుటములందు ముద్రితమయ్యెను. పిదప మేము ప్రకటింపఁబోవు భక్తిరసశతకముల సంపుటములలోఁ బ్రచురించుటకు అనుజ్ఞనొసంగి మాయుద్యమమునకుఁ దోడ్పడిన శ్రీ అల్లమ్ము రాజారంగశాయికవిగారియెడలఁ గృతజ్ఞులమగుచున్నారము.

చింతాద్రిపేట,
చెన్నపట్నం.
26-1-1926.

ఇట్లు,
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు
అండ్ సన్సు.

శుభమస్తు.

అల్లంరాజు రంగశాయికవికృత

మాధవశతకము.

మ. శ్రీపీఠాపురమందు భక్తులను రక్షింపం దలంపూని
త, ద్వ్యాపారంబులఁ జక్కఁ జేయుచుఁ గిరీటాద్యు
త్తమాలంక్రియల్, దీపింపన్ జిఱునవ్వుమోము
దగఁ గుంతీదేవిచేతం బ్రతిష్ఠాపూజల్ గనియు
న్న నిన్ గొలిచెదన్ స్వామీ హరీ మాధవా. 1

శా. క్రూరుల్ చేసెడి దుష్టకృత్యములఁ బోఁగొట్టంగ
శిష్టావళుల్, ప్రారంభించిన సాధుకృత్యములఁ
గాపాడంగ నూహించి పో, ల్పారన్ యాదవ
వంశమందు జననంబై మున్ను శ్రీకృష్ణుఁడన్,
పేరన్వర్తిలినాఁడ వీవె కద సేవింతు న్నినున్
మాధవా. 2

మ. తొలిధర్మజ్ఞులు పాండునందనులకున్ దుర్యో
ధనుం డెన్నికోం, దలముల్ గూర్పదలంచినన్
భువి భవత్కారుణ్యయుగ్వీక్షణం, బులచే నయ్యా
విగీటణంగుచు శుభంబుల్ వారికెల్లప్పుడున్, గ
లిగెన్ గావున నీవు సాధుజనరక్షన్ జేయుదా
మాధవా. 3

మ. మినుకుల్ వేయుఁక నేల కూళయు నజామీళుం
డు నారాయణా, యనుచుం దాను నిజాత్మజుం
బిలువఁగా నప్పుణ్యాఢ్యు నెంతేఁడయుం, గనుచుం
వానికిం గాలకింకరులసంఘాతంబుచే సంభవిం,
చినబాధల్ దొలఁగించి మోక్షపదవిం జేకూర్చి
తో మాధవా. 4

మ. దురితాత్ముం డగు కైటభుం డనెడు దైత్యుం డెల్ల
లోకంబులం, దురుహింసాన్వితకృత్యముల్ సలు
పఁగా నుద్యన్మహాక్రోధ విస్ఫురితస్వాంతుండ
వౌచు నయ్యసురుని న్బోరన్ వడింగాల్చిభూ,
భరము న్మాన్పినవాఁడ వీవెకద దేవా శ్రీహరీ
మాధవా. 5

మ.ఆలగాఢానలినాయతాక్షిపయినత్యంతానురక్తుం
డవై, లలితంబై సుమనోజ్ఞమైన సరసాలాపంబు
లన్ లీలతోఁ, బలుకన్ డాయుచు యామునాం
బువులలోఁ బల్మాఱు క్రీడావిచే, ష్టలుగావించి
తదంగనామణిని హృష్టంజేసితో మాధవా. 6

మ. కపటస్వాంతము తోడఁ బూతన విషాక్రాంత స్త
నద్వంద్వయై, నిపుణత్వంబున నీకుఁ బాల్గుడుప
నాసించాత్మ ఘోషంబు నీ, వు పరబ్రహ్మమవౌటచే
నెఱిఁగి యాపూఁబోఁడి ప్రాణంబు లా, కర్షరిం

తీర్చి వధించినాఁడవు జగత్కల్యాణుఁడా మా
ధవా. 7

మ. పటుకేయూరపరిష్కృతంబయిన నీ బాహాచతు
ష్కంబు డి, క్తటముల్ నిండినశోభతోనెనయఁ
బద్మాగ్రైనలోకాళి యు, త్కటభారంబువహిం
తు వీవని జనౌఘుం బెన్నునే నీదయా, స్ఫుటవీ
ర్యావళి నోఁక రక్షనిడునంచున్ దెల్పెదన్ మా
ధవా. 8

మ. యమునాతోయములందు గోపికలతో సానంద
మొప్పన్ విహా, రము గావించుచు శీకరంబుల
రుదారన్ జల్లుకొన్నట్టి కా, లమునన్ వారికిఁ
గల్గినట్టిసుఖము ల్వర్ణింప శక్యంబె యా, ప్రమద
ల్చేసినపుణ్య మెట్టిదియొ చెప్పంజాలనో మా
ధవా. 9

శా. శూరుండౌ నరకాసురుండు జగముల్ క్షోభిం
పఁగాజేసి చె, న్నారంగాఁ బదియాఱువేలనృపక
న్యాశ్రేష్ఠలన్ బల్మిచేఁ, గారాగారముఁ జేర్చ
నయ్యసురునిన్ ఖండించి బంధస్థలౌ, వారిన్ నీవు
వదల్చి యందఱ సుఖింపంజేసితౌ మాధవా. 10

శా. నీతోడన్ సహకారులై నిరతముల్ నీసత్కృ
పాపాత్రులై, గోతండంబుల మేపుగోపకులు పె

క్కుల్ గాం భవద్వేణు సం, జాతంబుల్ ఘనగీత
ముల్ విని యతిశ్రావ్యంబులై యుంట సం, ప్రీతిం
బొందిరి వారొనర్చిన తపశ్శ్రీ యెట్టిదో మాధవా.

శా. రాసక్రీడలొనర్ప గోపక వధూరాజ్యంతరస్థుం
డవై, నాసాగ్రంబున మౌక్తికం బమర మంద
స్మేరవక్త్రంబుతో, భాసిల్లంగను దొంటినోముల
ఫలంబా యంచు వా రెన్నఁగన్, నీసాన్నిధ్యము
వారి కబ్బెనుగదా నిత్యంబు శ్రీమాధవా. 12

శా. నీసందర్శన మాచరించిననరుండే మోక్షముం
బొందెడున్, నీసేవన్ సతతం బొనర్చుపురుషుం
డే మంచి ధన్యాత్ముఁడౌ, నీసూక్తుల్ వినినట్టి
మానవులకున్ నిత్యంబు వైకుంఠ సం, వాసంబబ్బు
నటంచుఁ జెప్పఁగఁదగున్ బక్షీంద్రధ్వజా మాధవా.

శా. నిన్నున్ జూడని కన్ను లేల యెప్పుడున్ నీస్తో
త్రమున్ జేయలే, కున్న జిహ్వయదేల నిన్ను
మదిలో నూహించి ధ్యానింపలే, కున్నన్ జిత్త
మదేల నీకుఁ గుసుమవ్యూహంబుచేఁ బూజలన్,
బన్నన్ లేని కరంబదేల యనుచున్ వాక్రుచ్చె
దన్ మాధవా. 14

శా. నీయాలింగన సౌఖ్యముం బొరయ నెంతేఁ గోరు
చున్నట్టి స, త్యాభామామణియున్ మొదల్గలు

గు నజ్ఞాతుల్ నినుంజూచువా, రై యుద్వా
హాముబొంది రట్టిచరితం బాలించు మర్త్యాళికిన్,
బాయున్ సంసృతిపాశబంధములు సంభావిం
పఁగన్ మాధవా. 15

శా. నీనామంబు స్మరించెనేని దురితానీకంబు నిర్మూ
లకం, బౌనంచున్ మదిలోఁదలంచుచును నిత్యం
బున్ భవన్నామము, శ్రీనారాయణ వాసుదేవ
యనుచున్ గృష్ణా స్మరింతున్ జుమీ, దీనుండ
న్ననుఁ బ్రోవుమీ కరుణతో దేవాహరీమాధవా.

మ. తొలి సాధుండగు గజేంద్రుఁ డన్మొసలిచే దుర్వా
రబాధాప్త వి,హ్వలుఁడై నిన్ను హరీహరీయను
చుఁ బ్రోవన్ వేఁడుకోఁగా దయా, కలితస్వాం
తుఁడవైన నీవు మొసలిన్ ఖండించి నాగేంద్రు
నిం, బలరన్ బ్రోచితి వయ్యెడన్ మనుపుమ
య్యా నన్ను శ్రీమాధవా. 17

శా. సోమాదిత్యులు నీదు నేత్రయుగమౌచున్ జీఁక
టింగొట్టియు, ద్దామంబైనవెలుంగు లోకముల
కొందన్ జేయుచున్నారు ము,న్నామందాకిని నీదు
పాదములయందావిర్భవించెంగదా,నీమాహాత్మ్య
ము నాకెఱుంగవశమే నేమూఢుఁడన్ మాధవా.

మ. అలబాణాసురుఁ డాజిరంగమున డాయన్వచ్చి

నన్ వాని దోర్బలదర్పంబు నణంచి తద్భుజస
హస్రంబుం బడంగొట్టి ముక్కలితుంగా ననిరు
ద్ధునిన్ సతి నుషాకన్యన్ వడిన్ దెచ్చితో, తలమే
తావకదోశ్చతుష్కపటుసత్వం బెన్నఁగన్ మా
ధవా. 19

మ. మురదైత్యేంద్రుని సంహరించి మధుఁడన్ పూ
ర్వాసురాధ్యక్షునిన్, దురమందున్ బలిమూర్ఖ
కేశిపలలాంభోనాయకుం గూల్చి ముష్కరుఁడైవ
ర్తిలు వజ్రనాభదనుజున్ జక్కాడి నీవీ వసుం,
ధర నిష్కంటకఁ జేసినాఁడవు మహాత్మా మ్రొ
క్కెదన్ మాధవా. 20

మ. అతిదారిద్ర్యము నొంది విప్రుఁడు కుచేలాఖ్యుం
డు నీబాల్యమి, త్రతనాత్మందలపోసి పిమ్మట భవ
త్సాన్నిధ్యముం జేరి నీ, కతఁ డర్పింపఁగ దెచ్చినట్టి
యటుకుల్ హర్షంబుతో మెక్కి భూ, రితరైశ్వ
ర్యములిచ్చితీ వతనికిన్ శ్రేయఃప్రదా మాధవా.

శా. నీకున్ వాహనమై ప్రవర్తిఁగనుచున్ నిన్ను
న్నిజాగ్రంబునన్, జేకొంచున్ వహించునట్టిఁ
డగు పక్షిస్వామి పుణ్యంబులన్, నాకుం జెర్కొ
నఁగాఁ దరంబె యిపుడుం దల్పంబు దానౌటచే,
నాకాకోదరరాజు పుణ్యము లగణ్యంబుల్ గదా
మాధవా. 22

శా. భూనేతల్ ఘనగర్వయుక్తు లగుచున్ భోషిం
పకున్నా రిఁక, స్థానంబౌనెడ సంతసంబు నవమా
నంబైనచోఁ జింతయు, స్థానంబూని నిను స్మరిం
చెద మదిన్ నాపైఁ బ్రసాదింపు మయ్యా నీవే
గతి నీపదాబ్జముల నేధ్యానించెదన్ మాధవా.

శా. నీవావిష్ణుఁడ వంచుఁదానెఱుఁగమిన్ నీరేజగ
ర్భుండాగిన్, గోవత్సంబుల నాలఁదాఁచఁ గను
గో గోవత్సరూపంబులన్, నీవే దాల్పఁగ నబ్బు
రంబుపడి వాణీజాని నీస్తోత్రముం, గావించెంగ
ద నీదుమాయ దెలియంగా శక్యమే మాధవా.

శా. ధీచాంచల్యము దేవదానవుల కొందింపన్ జగ
న్మోహనం, బౌచున్నట్టి స్వరూపమెత్తి యమృతం
బాదేవతారాజికిన్, బ్రాచుర్యంబుగ నిచ్చి రా
క్షసులకున్ రాకుండఁగాఁ జేసితా, నీచర్యల్
మిగుల న్విచిత్రముగఁ గాన్పించుంగదా మా
ధవా. 25

మ. ప్రకటంబై తగుమల్లయుద్ధ మరుదారన్ జేసిచా
ణూరము, ష్టికులంబట్టి వధించినాఁడ వీఁక దుర్మే
లాన్వితుం గంసునిన్, వికటాకారుని సంహరిం
చితివి పృథ్వీ స్థిపు గోపాలబా, లకరూపంబున
నున్న దేవుఁడవు నిన్ శ్లాఘించెదన్ మాధవా.

మ. వికృతాకారిణి నాత్రివక్రను దయ న్వీక్షించి నీవప్పరో, నికరం బెల్లను మెచ్చుకోఁ దగినదానిం జేసితా ద్రౌపదీ, ముకురాస్యామణి కీవ నిర్మితములౌ వస్త్రంబులం గూర్చి యా, మెకు మానంబును గాచినాఁడవు జను ల్మెచ్చంగ శ్రీమాధవా. 27

మ. కొలువై తుంబురునారదాదులగు భక్తుల్ వల్లకీగాన ము, జ్జ్వలతన్ జేయఁ దదీయగోష్ఠిఁదగుచున్ వైకుంఠమందున్న నీ, యలఘుప్రాభవ సంప దున్నతులఁ గన్నార న్విలోకించు వా, రలకున్ మ్రొక్కినఁ బాపముల్ దొలఁగి దూరం బోగదా మాధవా. 28

శా. నీచారిత్రములం బఠింప శుభముల్ నెక్కొంచు నుండున్ సదా, వాచాకౌశలిచేత నీదునుతులన్ వ్రాక్రుచ్చిన న్వారి కా, రా చేకూరుచు నుండెడిన్ సకలతీర్థస్నానపుణ్యంబులున్, నీచే లోకము లుద్భవస్థితిలయా న్వీతంబులౌ మాధవా.

శా. నీవక్షస్థలమందు బాలరవికాంతిం గేరఁ గాఁజాలుచున్, శీవిన్ భాసిలునట్టి కౌస్తుభమణి న్వీక్షించిన న్వాఁడు మో, హావేశంబులఁ బాసి జ్ఞానకలితుండై మోక్షముం బొల్పొదున్, దేవా నీవుధరించు చిహ్నమయినన్ నిన్బోలు నో మాధవా.

శా. నీకంఠస్థలియందు వ్రేలుచు సుధీనిర్వర్ణ్యసౌరభ్య
శ్రీ, లోకల్పద్రు[illegible] వనమాలా వైజయంతీ
మనో, జ్ఞాకారంబు నెదందలంచినను బుణ్యస్తోమ
ముల్ వానికిం, జేకూరుంగద తన్మహాత్ములు
మనీషిశ్లాఘ్యముల్ మాధవా. 31

శా. ఆదుర్యోధనముఖ్యదుర్జనుల కత్యాశ్చర్య భీతి
ప్రదం, బై దీపింపఁగ సజ్జనుల్ వినుతిసేయన్ విశ్వ
రూపంబునెం, తే దర్శింపఁగఁజేసి యాసమయ
మందే తత్సభఁ వేడ్కనిం, డౌదృష్టిఁ ధృతరా
ష్ట్ర భూపతికి నీవందించితో మాధవా. 32

శా. నీహస్తంబున నున్న శార్ఙ్గధనువున్ నిత్యంబు
ధ్యానించినన్, దేహారోగ్యముగల్గు నందకముఁ
బ్రార్థింప న్సమస్తాఘముల్, నీహారం బినదీప్తిఁ
బోలె నణఁగు న్నిన్ గొల్వఁగా భద్రసం, దో
హంబుల్ సమకూడునంచును దలంతు న్భక్తిచే
మాధవా. 33

శా. నీచక్రంబును సన్నుతించినను వానిం జెందరా
వాపదల్, వైచిత్ర్యం బగునట్లు నీఘనగద న్వర్ణిం
పఁగా వానికిన్, దోఁచ న్నోకదరాతిభీతి జగమం
దున్నీదు శంఖస్తవ, ప్రాచుర్యంబొనరింప సౌఖ్య
ములు గన్పట్టుంగదా మాధవా. 34

శా. నీపాదార్చన మెన్ని జన్మములకైనన్ జేయ నాక
బ్బునే, నీపంచాక్షరమంత్ర సజ్జపము నే నిత్యంబుఁ
గావించెదన్, నీపాదానతభక్తబృందములతో
స్నేహంబు గావింతు న,య్యాపద్భ్రాంతు కృప న్నను
న్మనుపుమా యశ్రాంతమున్ మాధవా. 35

మ. నినుఁగన్నట్టిది దైవమైన దేవకీ పురంధ్రీరత్న మైనయొ
ప్పూ న, వ్వనితాగర్భము పావనంబునొనరింపం
బుట్టి మున్నామె నో, చిననోముల్ ఫలియింపఁ
జేసితివనన్ శ్రీకృష్ణరూపంబుతో, డను గోపాల
కబాలురంగడిసి యాటల్నేర్పితో మాధవా. 36

మ. వసుదేవుండు తపోవిశేషములు పూర్వంబందుఁ
జేయంగ సం, తస మొప్ప న్ఫలియించినట్టిఫల
మీతండంచుఁ జా హృష్టమూ, నసుఁడై నిన్నుల
నందగోపకునియింటన్ జేర్పఁబుత్తెంచుచో, వస
మై యామునతోయమీవరుగఁ ద్రోవంగార్పదే
మాధవా. 37

మ. తనదుగ్ధంబులనిచ్చి పెంచిన యశోదాదేవి పు
ణ్యాళి యిం, తని లెక్కింపఁగ శక్యమే యువని
కేన్ హస్తంబుతో దువ్వచున్, నినునాడించుచుఁ
జంకఁ బెట్టుకొని పానీయంబులం బోయుచుం, డిన
దై యర్మిలి ముద్దుఁ బెట్టుకొనియో స్నేహొప్పఁగన్
మాధవా. 38

మ. అలనందుండు నిజాత్మజుం డవని నీకత్యంతముం
బ్రేమ జొ,బ్బిలఁగ న్భూషలలంకరింపఁగని సంప్రీ
తుండవై గొల్లప,ల్లలతోఁ న్విహరించినాఁడవు
సులీల న్నీ చరిత్రంబు ని,చ్చలు నాత్మందలపో
యువారలకు నాశ్చర్యంబగున్ మాధవా. 39

శా. పాకారాతిదురాగ్రహంబున శిలావర్షం బహో
రాత్రముల్, నీఁకన్ దాఁ గురిపింప నంత మొద
వుల్ భీతిల్ల గోవర్ధనా,ఖ్యాకం బైనగిరీంద్ర
మెత్తివెస నీవాఁగోపగోపాళిక, స్తోకంబైనసుఖం
బొసంగితివి నీదోశ్శక్తిచే మాధవా. 40

మ. పరకాంతా పరవిత్తనిస్పృహుఁడవై స్వామీ
భవద్ధ్యానత, త్పరబుద్ధిన్ విషయోపభోగము
లపై వాంఛ న్విసర్జించి నీ, స్మరణంబే యొనరిం
చుచుంటి నిఁక నీచారిత్రమాలించుచున్, బర
మానందము నొందమం చెనసి నిన్బ్రార్థించెదన్
మాధవా. 41

మ. అలసాళ్వక్షితినేత సౌంభకవిమానారూఢుఁడై
కిన్కచేఁ,గలహంబుం బొనరింపఁగా నతని వైఁ గౌ
మోదకి న్నీ మహో, జ్జ్వలశక్తిం బడవేసి గండ
కాఁచితత్ప్రాణంబులాకృష్ణుడిన్, వోలఁగం జేసితి
నీవకావె సకలాప్తుల్ మెచ్చఁగన్ మాధవా. 42

మ. అనివార్యుం డగునట్టి కాలయవనుం డన్యాఢ్యు
యుద్ధంబొన, ర్చిన వాని న్ముచికుందసంశ్రిత ధరి
త్రీభృద్గుహాంతంబునన్, జనఁగాఁ జేసి మునీంద్రు
చేత నతని న్జంపించి యమ్మౌనికే, ననుకూలస్తు
తు లొందినాఁడవు గదయ్యా శ్రీహరీ మాధవా.

మ. నినుఁ బూజింపఁగ ధర్మనందనుఁడు యత్నింపన్
దదుద్దేశము, న్విని యంతన్ శిశుపాలుఁ డాగ్ర
హాముచే నిన్ దూలగానవ్వాఁడా, తనిశీర్షంబును
ద్రుంచినాఁడవు సభాస్థానంబున న్నసూయ లె, ల్లను
మెచ్చంగ భవద్విదూషకులు నేలంగూలరే
మాధవా. 44

శా. కాళిందీహ్రదమందుఁ గాళియమహాకాకోదరుం
డంబువుల్, క్ష్వేళజ్వాలలనింపఁ జేసి జనుల
న్వేధింప నీవప్పుడా, వ్యాళోద్గర్వమణంచి తచ్ఛి
రములం దంఘ్రిద్వయంబుంచి స, ల్లీలన్నాట్య
మొనర్చినాఁడవు ప్రజల్మెచ్చంగ నో మాధవా.

మ. సమరాజేయపరాక్రముండగు జరాసంధుండు
నీతోడ యుద్ధముఁ గావింపఁదలంచుచున్న తఱిఁ
దద్బాహాసముద్రిక్తగ, ర్వము వారింపఁగ భీము
నిన్ జొనిపి సంగ్రామంబున న్వాని నం, తము
నొందించితి వబ్బురంబుగను క్షుద్రధ్వంసకా
మాధవా. 46

శా. శ్రీరంగంబున రంగనాయకుఁడవై చెల్వొంది
భద్రాద్రిలో, శ్రీరామాఖ్య వహించి నీలగిరి
లో శ్రీమజ్జగన్నాథుఁడవై, పేర న్వర్తిలి శేషశై
లమున దీవి వేంకటేశాఖ్యఁ జెన్నారం బూని
నవాఁడ వీవొకఁడవే రయి యుంటివో మాధవా.

శా. నీకు న్మ్రొక్కెద నీదుసేవకులతో నెయ్యంబుఁ
గావించెదన్, నీకీర్తిం గొనియాడెద న్మనసులో
నీధ్యానముం జేసెదన్, నీకెవ్వారును సాటిలేర
నుచు నే నిత్యంబు వాక్రుచ్చెదన్, నాకు న్మోక్ష
మొసంగఁగావలయు శ్రీనారాయణా మాధవా.

శా. నీవే విద్యల కెల్లఁ దానకమవై నెక్కొంచు
సాందీపభూ, దేవశ్రేష్ఠునిచెంత విద్యలనుబూర్తి
న్నేర్చికొన్నాఁడ విం,కావిద్వన్మణి పూర్వజన్మకృ
తపుణ్యం బెట్టిదో యెరికిన్, భావింప దరమౌ
నె భక్తజనకల్పక్ష్మారుహా మాధవా. 49

శా. ఆపత్కాలమునందు నీస్మరణ మత్యంతంబుఁ
గావించినన్, గాపాడంగఁ దలంతువీవు వనిలోఁ
గార్చిచ్చు వేష్టింపఁగా, గోపస్త్రీలును గోపబాల
కు లనేకుల్ వేఁడఁగా నప్పుడా, యాపత్తు న్హరి
యించి ప్రోచితివి కావా యందఱన్ మాధవా.

శా. చోరుండై తగుసోమకుండు ద్రుహిణశ్రుత్యు

త్కరంబెల్లఁ జెంపార స్ముచ్చిలి వార్ధి డాఁగఁ
గని నీవవ్వేళ మత్స్యంబవై, యారక్షోధిపుఁ జం
పి వేదసముదాయంబు న్వడి న్దెచ్చి యంభోరుహ
జ్జన్మున కిచ్చినాఁడ వతఁడా మోదింపగన్ మాధవా.

మ. అమృతంబు న్మథియింప దేవదనుజుల్ యత్నిం
చి మంథాద్రిఁ గవ్వముగాఁ బన్నగరాజు రజ్జు
వుగ నొప్పంజేయుచు న్బాలసంద్రము బల్మి న్మ
థియింప నీవపుడు కూర్మస్వామివై యానగేం
ద్రము నీకర్పరమందుఁ బూనితివి ధీరగ్రామణీ
మాధవా. 52

మ. అవని న్జాపనుజుట్టినట్లుఁగ హిరణ్యాక్షుండు
చుట్టంగ నీవు వరాహాకృతిఁ దాల్చి యాదను
జుని న్బోరఁ బడింగూల్చి యీభువి నీకొమ్మునఁ
బూని ప్రోచితివి నీభూరిప్రభావంబుఁ జెప్పవ
శం బెవ్వరికైనఁగాదు వికచాబ్జాతాక్ష శ్రీమా
ధవా. 53

మ. అవివేద్యాకృతియుం డాహిరణ్యకశిపుం డత్యుగ్ర
కోపంబుతో, భవదీయాంఘ్రిసరోజ భక్తవ
రుఁడౌ ప్రహ్లాదు బాధింప నరసింహాకృతిఁ
దాల్చి రాక్షసుని పెన్వక్షంబు ఛేదించి భక్తవ
రుం బ్రోచితి నీవకా దురితౌఘధ్వంస శ్రీమా
ధవా. 54

మ. బలిదైత్యాగ్రణి వంచనంబు నొనరింపన్ వామ
నాంగుండవై, యిల మూడంఘ్రులుమాత్రమీ
వడిగి యాపృథ్వీదివ్యోకాలమునన్, దలపై వాని
నింద్రోక్తి నాగభవనస్థానంబునన్ జేర్చితో, జల
జాతాక్ష భవత్ప్రభావము లెఱుంగన్ శక్యమే
శ్రీమాధవా. 55

మ. జమదగ్న్యాత్మభవుండవై సకలరాజన్యాళియు
న్నీదుర్గ్రో,ధమహాగ్నిస్ఫుటకీలకున్ శలభబృందం
బై చనన్వారి ర,క్తము చేతం బితృదేవతర్పణ
ములం గావించి హర్షించితీ, వమరస్త్రీయవ
తారమద్భుతకరం బయ్యెంగదా మాధవా. 56

మ. శమదాంత్యాదులఁ బూని పంక్తిరథ కౌసల్యా
తనూజుండవై, ప్రమథాధీశధనుస్సుఁ గూల్చియ
పుడా వైదేహిఁ బెండ్లాడి దు,ర్దములౌ రావణ
కుంభకర్ణులను యుద్ధంబందుఁ జక్కాడి యీ,
క్షమ నిష్కంటకఁ జేసినాఁడవు సురల్ శ్లాఘిం
పఁగన్ మాధవా. 57

మ. యదువంశంబుముదంబునొంద బలరామాఖ్యుం
డవై రేవతీ,మది రాజీమణిఁ బెండ్లియై ముసల
ముం బల్లాంగలంబూని దు,ర్మదుఁడై నట్టి ప్రలం
బరాక్షసునిఁ బోరఁ ద్రున్మి కాళిందియన్, నది దుర్దిం
చినవాఁడ వీవె జగదానందప్రదా మాధవా. 58

మ. పరమానందము భక్తకోటికి నిడ న్బాబద్ధస్వరూపుం
డవై, దురితధ్వాంత దివాకరుండవగుచు న్దుర్వా
దముల్ మాన్పి సుస్థిరచిత్తంబున నిన్నుఁ గొల్చు
మనుజశ్రేణి సదా ప్రోచుచున్, గరిమన్ లోక
మునేలుచుంటివి కటాక్షంబొప్పఁగన్ మాధవా.

మ. కలికి స్వాకృతిఁదాల్చి దుష్టజనసంఘుధ్వంసముం
జేయ ని, స్తులదోర్విక్రమము న్వహించి విలస
త్తుంగాశ్వరాజంబుపై, లలిఁగూర్చుండి కరంబునం
దుఁ గరవాలంబూని తద్దుష్టని, ర్దళనంబుం బొన
రింతు వెంతయు జగత్సంరక్షకా మాధవా. 60

శా. ఈవే తండ్రివి తల్లివీవె చెలివీవే ప్రాణమిత్రుం
డవుగా, నీవే నాకిఁక సద్గురుండవయిన న్నీవే సహా
యుండవుగా, నీవే యాపదలందు రక్షకుఁడవు
న్నీవేసుమీ భ్రాతవుగా, నీవేగావున నిన్ను భక్తిఁ
గొలుతు న్నిక్కంబుగన్ మాధవా. 61

శా. నీమందస్మిత మాసుధాంశుకిరణానీకస్ఫురచ్చం
ద్రికా, భూమాభిఖ్యఁ దిరస్కరించి కలశాంభో
రాశి సద్వీచికా, స్తోమంబు న్నిరసించి భక్తులకు
నస్తోకానుకంప న్సదా, క్షేమంబు ల్గలుగంగఁ జేయు
ననుచున్ గీర్తించెదన్ మాధవా. 62

శా. నీనేత్రంబులశోభ యొవ్వానికి వర్ణింపం దరంబౌనే

ల, త్క్మీనారీమణికి న్నివాసమగుచుం జెల్వొందిి
త్రైలోక్య ర, క్షానై పుణ్యముం బూని చూపరు
లకు న్సంధించు భద్రంబులన్, గానన్ దానికి
నద్దిరయే సరియనంగ నెల్లునో మాధవా. 63

శా. నీదేహంబును గన్నులారఁగనిన న్నీలాభ్రసంకా
శమై, మోదంబు న్ఘటియించుఁ దావక భుజం
బుల్ చూచిన న్గల్పశా, ఖాదర్పంబు హసింపఁగాఁ
దగి మదిం గౌతూహలం బూన్పు నీ, వే దైవంబ
వటంచుఁ గొల్తు మదిలో నెల్లప్పుడున్ మాధవా.

శా. కామక్రోధముల న్జయించి మదిలో గర్వంబు
వర్జించి ని, న్నేమర్త్యుండు దలంచి కొల్చునో
యతండే శుద్ధధన్యాత్ముఁడై, తా మోక్షంబును
జెంద నర్హుఁడని డెందంబందు నే నమ్ముచున్, నీ
మీఁద న్మదినిల్పికొల్చెదను దంద్రీ ప్రోవుమీ
మాధవా. 65

శా. నీశంఖంబు సుదర్శనంబు మొదలౌ నీదివ్యచిహ్నం
బు లెం, తే శృంగారముగాధరించిననరు న్వీక్షించి
నన్ జ్ఞాన మా, వేశించు న్సుకృతంబుగల్గునని
నే విస్రబ్ధచిత్తుండనై, నీశుంభద్వరచిహ్నముల్
దలఁచెదన్ నీభక్తుఁడన్ మాధవా. 66

శా. పాశంబు న్ధరియించి కాలుఁడు నను న్బాధింప

నూహించుచో, లేశంబైన నిను న్దలంపఁగలనో
లేనో యటం చిప్పుడే, కౌశల్యంబునఁ దావకస్మర
ణముం గావించెద న్భక్తితో, నోశాంతాకృతి
నన్నుఁ బ్రోవుము దయాయుక్తుండవై మాధవా.

శా. తర్కవ్యాకరణాది శాస్త్రములు శ్రద్ధాయుక్తిఁ
జర్చించుచున్, దర్కింపం బనిలేదు దాన యమ
బాధ ల్బాయునే యన్యసం, పర్కం బేనియు లేక
నీచరణసేవాసక్తుఁడై యుండినన్, గోర్కెల్బానికిఁ
జేకురు న్భవవిముక్తుండై తగున్ మాధవా. 68

శా. ఘంటాకర్ణుఁడు యుష్మదాఖ్యను వినంగా రాద
టం చెప్పుడున్, ఘంటల్ కర్ణములందుఁ గట్టుకొ
నుటం గాదే తదంహశ్ఛటా, లుంటాకాత్ముఁడవై
దయారసము వెల్లుల్గ్రమ్మఁగా వాని కీ, వంటం
జేసితివయ్య మోక్షము ననాయాసంబుగన్
మాధవా. 69

శా. శ్రీకాంతామణి భూమియుం బదముల న్సేవించు
చుండంగ నా, వైకుంఠంబున శేషశాయివయి
సద్భక్తుల్ మహాభక్తితో, నీకీర్తి న్వినుతించు
చున్నతఱిన్ నీవైభవం బాత్మలో, నేకాగ్రత్వ
మునం దలంచెదను లోకేశా హరీ మాధవా.70

శా. నీసత్యంబు విభీషణుండె యెఱుఁగు న్శిష్టేష్టహా

ర్థంబునం, దా సుగ్రీవుఁడె సాటి భక్తజనరక్షా
సక్తిఁ బ్రహ్లాదుఁడున్, దాసుండే యగుసాటి
నీయభయదానంబందు సంటింద్రుఁడే, యాసా
టీకృతుఁజెంచుఁ గొల్లు మదిలో నశ్రాంతమున్
మాధవా. 71

శా. ఏలోకంబుననుండి యిచ్చటను దా నేతెంచెనో
యింకఁ దా, నేలోకంబున కేగునో యది రవంతే
నాత్మ భావింపఁగాఁ, జాలం డెన్నిసహస్రముల్
గడచెనో జన్మంబు లెన్నుండగం, దాలోచింప
నరుండునీదుఘనమాయాక్రాంతుఁడై మాధవా.

మ. వినిన స్త్రీచరితంబులే వినవలె న్విశ్రాంతిమై
నెప్పుడున్, గనిన స్త్రీభవన్నైక మోహనకరాకా
రంబె కాంచవలెన్, జనిన స్త్రీరుచిరాలయంబు
లకె యిచ్చుం దాజనంగావలెన్, మనిన స్త్రీపద
సేవచే మనవలె న్మర్త్యుండు శ్రీమాధవా. 73

శా. స్వర్గోకాంచితభోగము ల్మదిఁ దృణప్రాయం
బుగా నెన్నుచున్, నిర్లక్ష్యంబుగఁ జూచి నీదు
పదసాన్నిధ్యంబె నేఁగోరి యం,తర్లక్ష్యంబుగఁ
జేసికొంచు నెదలోనన్నిల్పి ధ్యానింతుఁ జ,
త్పుర్తిల న్ననుఁ గాంచి ప్రోవుమయ యంచు
న్వేఁడెద న్మాధవా. 74

మ. నరజన్మం బతిదుర్లభంబనుచు నెన్నంబోల్చెగా
యందు, భూసురజన్మంబు లభించు టుత్తమ
మటంచు న్వేదవేత్తల్ వచిం, తురుగా కట్టిద్వి
జుండు నీదుపదభక్తుండయ్యెనే న్మోక్షముం, బొర
యు న్భక్తివిహీనుఁ డొందఁగలఁడే మోక్షంబు
శ్రీమాధవా. 75

శా. ఏజాతి న్జనియించిన న్మఱియుఁ దా నెచ్చోట
వర్తించిన, న్సౌజన్యాకలితాంతరంగుఁ డగుచు
న్సద్భక్తిణోసుండి నీ, పూజల్ చేసినమానవుం
డు సతతంబు న్సౌఖ్యముల్ వొందుచు, న్దైజ
శ్శాలియునై చిరాయువుగవర్ధిల్లున్భువి న్మాధవా.

మ. తనయుండజ్ఞతఁ జేసినట్టి యపరాధంబుల్ విలో
కించి త, జ్జనకుండవ్వి క్షమించినట్లుగను యుష్మ
ద్దాసుఁడన్ నేనొనర్చిన నేరంబులున్సైఁచి నాపయి
దయాదృష్టి ప్రసారంబుచే, ననురక్షింపుము
దేవకీతనయ కృష్ణా శ్రీహరీ మాధవా. 77

శా. రంభాదుల్ దన చెంగటన్ నిలిచి యశ్రాంతం
బుఁ గ్రీడింపఁగన్, సంభోగాదృతి లేశమైనవిడ
దా స్వర్గాధిపత్యం బిఁకన్, జంభారాతికిఁబోలె
గల్గినను వృష్ణల్ వీడవట్లాట వి, స్రంభంబొప్పఁ
గఁగొల్చుచుంటిని భవత్సాన్నిధ్యమున్ మాధవా.

శా. అన్యాయాధ్వమునందు వర్తిలకసత్యజ్ఞానయు
క్తుండనై, మనుష్యాద్రేకసుఖంబు లేక గతిసంభా
వించుచున్ నీదు పా, దన్యాసోద్ధితధూళి నాశి
రమునందాల్తున్ హరేయంచునే, నన్యుంగొల్వ
క నీపదాబ్జములనే యర్చించెదన్ మాధవా. 79

శా. నిన్నున్ లోనస్మరించు మాత్రమున వానిన్
సత్కృపాదృష్టిచే, తన్నివెప్పుడుఁ బ్రోచుచుం
దువని పెద్దల్ చెప్పఁగా మున్ను నే, విన్నాఁ
డన్ మణి యార్తరక్షకుఁడ వీవే కాక జేజేలలోఁ,
గన్నాకుల్ మదినెన్న'గాఁగలరె నీకన్నన్ హరీ
మాధవా. 80

మ. జననంబందినతోడనే కలిగెయుష్మన్నామ సంకీ
ర్తనం, బును నీపాదసరోజభక్తియు భవత్పూ
జాపరత్వంబు గా, వున నాకీవనుకూలదైవమవు
గా బుద్ధిన్ వితర్కించుచున్, వినుతింతున్
నినుసంతతంబు మదిలో వేడ్కన్ హరీ మాధవా.

మ. ప్రళయానేహమునందు లోకములు వోవంగా
రహిన్ నీవు ని, శ్చలతేజోమయ రూపదీపిత
విశేషజ్యోతివై యత్తఱిన్, వెలుఁగేకాకృతి
నొందుచున్ జగములీవే వెండిపుట్టింతువో, జల
జాతాక్ష భవత్స్వరూపమె జగజ్జాలంబగున్
మాధవా. 82

మ. వ్రతముల్ దానము లెన్ని చేసినను దద్వారా
ణసీముఖ్య పు, ణ్యతమక్షేత్రము లెన్ని చూచిన
నుఁ బా నాయశ్వమేధాది స, త్క్రతువుల్ చేసినఁ
దావకీన మృదుపద్రాజీవ సేవాసమా, గత
పుణ్యంబునుబోలఁ జాలవని వేడ్కం బల్కెదన్
మాధవా. 83

మ. తులసీదామములన్ ధరించుకొని చేతుల్ మో
డ్చి సత్పుండ్రవ, ల్లులు ఫాలంబునదిద్ది శుద్ధపట
ముల్ శోభిల్లఁగాఁగట్టి ని, చ్చలు నీనామము సం
స్మరించుచు భవత్సంకీర్తనల్ పాడుచున్, బలు
మాఱున్ నినుసన్నుతించు నరుఁడే భక్తుండగున్
మాధవా. 84

మ. జటిరై యుండుట ముండియౌటయును గాషా
యాంశుకంబుల్ ధరిం, చుటయున్ జేతులసత్క
మండలువుఁ గొంచున్ వేషముంబూనుచుం,
డుటయున్ లోనగునవ్విరాట్టులాసఁగు న్మోక్షం
బుతృష్ణన్ జయిం,చుటరౌ నిన్ను భజించుచుండు
టయెయిచ్చున్మోక్షమున్ మాధవా. 85

శా. ఘోరంబౌ కురుపాండవాహవమునన్ గ్రూ
రాత్ములం గెల్వ దో, స్సారంబల్ల కిరీటకిచ్చాసఁగి
నీచాతుర్యముం జూపుచున్, సారథ్యంబొసరిం

చియాతనికిఁ దత్సంగ్రామసీమన్ జయం,బారన్
నీవొసఁ గూర్చినాఁడ వతిసాహాయ్యంబునన్
మాధవా. 86

మ. అమృతం బానిన మానవోత్తమునకున్ వ్యా
ధుల్ జరా మృత్యువుల్, క్రమమొప్పం దొల
గున్ దలంపభవదాఖ్యన్ నిత్యమున్ సంస్మరిం,
చు మనుష్యాగ్రణికుద్భవంబె నశియించున్ సత్య
వైకుంఠ వా, సమెగల్గున్ సుధనీదు నామసమ
మేచందానన మాధవా. 87

మ. అఘవీరుత్తతిదాత్రదాత్రలఘుబల్య స్తోగసన్మం
డిర, ప్రఘణాంఘ్రివిధి పాత్రపాత్రని శభాస్వ
ద్గోత్రగోత్రా సకృ, న్నిఘసాపాదక గాత్రగాత్ర
మరమాని క్షాఘ్యదోశ్శక్తిభా, జ్యఘువత్పుత్రక
మిత్రమిత్ర శశి శుంభన్నేత్ర శ్రీమాధవా. 88

మ. కటిభాగావృతధర్మచేల విలసత్కస్తూరికాచిత్ర
క, స్ఫుటఖండేందు సమానఫాలప్రణత స్తోమ
ద్యుషత్పాల స, ద్వటపత్రాధిశయత్వశీల కమ
లాబ్జాతాననాలోల హృ, త్స్ఫుట చంచత్కరు
ణాలవాల వినమద్గోపాల శ్రీమాధవా. 89

మ. అసితాభ్రోపమ కాయకాయదతి భక్తాంహస్త
మస్సూర్యహా,ర్య సురతాంచిత భావభావభవ

జన్మాథానసై పుణ్యపు,ణ్యసమూహప్రద సత్క
థారవ రసజ్ఞాత్యంతమాధుర్యదా,య్యసమానా
చ్ఛసమాఖ్యమాఖ్యశశభృత్ప్రాంచద్యశామా
ధవా. 90

మ. ఖలగంధర్వ ఖలీనఘోరపల భుగ్వ్యాళావళీపీన
ని,స్తులకారుణ్యనదీ నగోపతరుణీ దోశ్శ్లేషణాధీ
నకుం, దలిరాట్తల్పశయాన యోగిజన బృంద
స్వాంతయుంజానశ్రీ,జలజాతీఘునకౌస్తుభా కలిత
వక్షస్థాన శ్రీమాధవా. 91

మ. కరిరాజార్తి విదారచంద్ర రుచిరంగత్సైరయే
నస్సను,త్కరకుత్కీల శతారదుగ్ధ సరిదీడ్గంభీర
బృందావనా,చరితాపార విహార సర్వజగతీ సం
రక్షణాధారశ్రీ,హరిణాక్షీయుగగారభక్తశుభ
దాయ్యాకార శ్రీమాధవా. 92

మ. పతగాధీశ్వర యానవేల్లదరి షడ్వర్గావరుంధాన
ర,క్షితగీర్వాణ వితాన యాదవకుల శ్రేయోద
నిధానసరా,జితశంఖారి దధానరాత్రి చరహస్తి
శ్రేణి కాలానభ, క్తతతిజ్ఞాననిదాన యోగివర
హృద్వ్యాలీన శ్రీమాధవా. 93

మ. భృతవేధోండ కటాహవల్లవ పురంధ్రీ క్షీరద
ధ్యాజ్యభు,క్త్య తులోత్సాహ విశిష్టజాన్వవథి

బాహానాహ దుగ్ధాబ్ధిమధ్యతలాంచద్వర గేహా
దారిత సుధాంశుశ్శాత్ర వసూర్యాహ ప్రీణిత పద్మ
భక్తసమూహా పాంచజన్యగ్రాహా శ్రీమా
ధవా. 94

మ. రవికోట్యంచిత తేజపాతకతమిస్రశ్రేణికాఘూర్ణకై
రవిణీరాజ పదాంబుజాశ్రితసుపర్వశ్లాఘ్యజలోకేశవా
సవపూజ్యాంఘ్రిసరోజ చారుతరతుళ్సంశోభిచే
తోజ జైత్రవనీలత్తను భాసమాజ సమనుష్య
వ్యాజ శ్రీమాధవా. 95

శా. శ్రీవత్సాంచదురః కవాటజలరాశిస్థాయ మా
నప్రభావా వార్యాశుగఘాట యద్భూషిత
రమ్య ద్వారకావాట ప్రాదావిష్టాష్టదిగ్దలాట
మణిదీవ్యత్కుండలద్వంద్వ శోభావిష్కారికిరీట
సంస్తువద శేషభ్రాట శ్రీమాధవా. 96

మ. ఫణిభుగ్బర్హయుతోత్తమాంగవిపదబ్జవ్రాతమా
తంగ సద్గుణ రత్నాళ్యనుషంగ కోపనివాతక్రూ
రతప పాటాంగ కారుణికాపూర్ణత రాంతరంగ
గరుడారోహక్రియాచంగ మార్గణబృందాక్ష
యసన్నిషంగ పదనిర్యద్గంగ శ్రీమాధవా. 97

మ. నిగమోక్తస్తుతిఘోష కౌస్తుభసుమాణిక్యోల్ల
సద్భూష లోకగణాత్యద్భుతగోపవేష త్రిది

వాకశ్లాఘ్యసద్భావ సౌభగసంయుక్త మనీష
లాలితరమాబాహాసమాశ్లేష పాణిగృహీతీ
తులితొూష దుష్కృతహిమానీపూష శ్రీమా
ధవా. 89

మ. సమరోర్వీజితబాణసేవక సమాజప్రోతకళ్యాణ
దుర్దమరక్షోభయకృత్కృపాణ నిజభక్తత్రాణ
కుర్వాణ స్వర్వమహీంధారధురీణ పాలనకళాపా
రీణ కౌంతేయవిక్రమజాగ్రత్తనువారవాణ కృ
తలోకప్రాణ శ్రీమాధవా. 99

మ. యదువంశాంబుధిసోమ దుష్కృతసమూహక్షో
దకృన్నామ దుర్మదరాత్రించరభీను చంచదసి
తాభ్రశ్యామ వందారుసమ్మదసంధాయిచరిత్ర
ధామ సుమదామ స్తోమ వత్కంఠసీమ దిశా
పూర్ణయశోలలామ నతశుంభత్ప్రేమ శ్రీమా
ధవా. 100

శా. శ్రీకృష్ణాహరి మంగళంబు దనుజారీ మంగళం
బయ్యా స్వత్యాకాంతాధిప మంగళంబు యదు
నాథా మంగళం బచ్యుతా పాకారిస్తుత మంగ
ళంబు గరుడారూఢమంగళం బర్హిలిఙ్గ కొమ్మా
శ్వేత మంగళంబిదిగో మాంగళ్యంబు శ్రీమా
ధవా. 101

మ. ధరణీమండలి శాలివాహన శకాబ్దంబుల్ మహీధ్రా
గ్ని కుంజల శీతాంశులసంఖ్యచేఁ బరఁగఁజంచ
ద్రాక్ష సాంఖ్యాకవత్సరమందున్ దగు జ్యేష్ఠపుం
బహుళపక్షంబందునా సప్తమీ, స్థిరవారంబున
నెల్ల నీశతకముం వెం బూర్తి శ్రీమాధవా.102

మ భువిలో నల్లమరాజవంశ కలాశాంభోరాశి పూ
ర్ణేందుఁ డార్యవరశ్లాఘిత సచ్చరిత్రుఁడగు సు
బ్రహ్మణ్య సంజ్ఞాక సత్కవికిన్ జిన్నమకు న్సు
తుండ నమరంగన్ రంగశాయ్యాఖ్యనా, కవి
నే నీశతకంబు నీకొసఁగితిన్ గైకొమ్ము శ్రీమా
ధవా. 103

మాధవశతకము
సమాప్తము.

పీఠిక.

ఈశతకము ప్రాచీనకవులు బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులు. ఆంధ్రకవులలో సుప్రసిద్ధులని పేరెన్నికగన్న యీకవియుగము రచించిన గ్రంథములను జదువనివారును ఈకవుల ప్రతిభాదికము నెఱుంగనివారును వర్తమానకాలమున జాల యరుదుగా నుండిరనుటలో సాహసము లేదు.

బహుగ్రంథరచయితలు శతావధానులు వివిధ బిరుదాంచితులునగు నీకవులకవిత కేవల ద్రాక్షాపాకముగ మృదుమధురపదగుంభితమై యాదికవులకవితను సర్వవిధములఁ దలపించుచుండును. వీరి యాంధ్రీకరణములగు శ్రీనివాసవిలాసము, బాలరామాయణము, ముద్రారాక్షసము, మృచ్ఛకటికము, స్వతంత్రగ్రంథములగు శ్రవణానందము, బుద్ధచరిత్రము, పాణిగృహీత లోనగు పుస్తకములు భాషావిదులమన్ననకు యువకకవులవరవడికిఁగూడఁ బాత్రములయ్యెననుట వీరి మహాకవితాప్రతిభకు దృష్టాంతములు కాగలవు. వీరికృతులలోని నీకామేశ్వరీశతక మొకటి రచనాకౌశలమును విషయసందర్భమునుబట్టి యీ శతకము వేంకటశాస్త్రిగారు రచించినటులఁ దోఁచుచున్నది. (నా కేదిరోగంబు నీవివిచ్ఛూ నిక్కము

మూడఁ జేసెనవు. కృతిగ్రహీతఁ వు సముత్కర్షం పురోగంబు, సకలాంమయంబులను నెన్ను న్నన్ను సేవించు లోనగుపద్యములవలనఁ గవినాధ్యాధిపీడితుఁడై శతకమున నందు బాధానివృత్తికిఁ గొన్ని పద్యములు రచించిరని తోఁచును. కొన్ని పద్యములు కవికిగల యాత్మగౌరవాభిమానములు, స్వతంత్రభావములు పూర్వాచారప్రీతిని వెల్లడించుచున్నవి. ఈకవుల గ్రంథములవలెనే యీ శతకముకూడ నూతనభావసమన్వితమై వాఙ్మయమున నొక గౌరవ స్థానముగా నొందఁదగియున్నది.

ఆధునికులు సుప్రసిద్ధులునగు శ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులజీవితచరిత్రము, వారి శతావధానసారము, నానారాజసందర్శనము, లోనగుపొత్తములవలనఁ దెలియుటవలనఁ నింతకంటెఁ గవితాప్రశంసయు నితరచరిత్రసందర్భములు జర్చింపక వదలుచున్నారము. ఈశతకమును పునర్ముద్రణము గావించుటకు సెలవొసంగినందుకు వారికిఁ గృతజ్ఞులము.

తండయార్పేట, చెన్నపట్నం. 10. 1. 26	ఇట్లు వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

శ్రీ ర స్తు.

తిరుపతి వేంకటేశ్వరకవికృత

కా మే శ్వ రీ శ త క ము.

శా. శ్రీరామా రమణాదినిర్జర శిరస్సేవ్యంబు సంసార
సా, ఖ్యాగాముంకురదోహదంబు పరితాపా
పార మత్యంతశో, భారమ్యంబు పరార్థదాయక
ము నీపాదంబు మోదంబుదై, వారక గొల్తు నమ
స్కరింతు మది సంభావింతుఁ గామేశ్వరీ. 1

శా. నేరం జేసియు సేయ జేసియును మన్నింపన్ భవ
త్పాద మా, ధారంబౌనని నిశ్చయించికొని
నాతప్పొప్పులం జెప్పి సం, సారాంభోనిధి నుత్త
రించుటకు నిచ్చన్నిచ్చలుం గోరి ని, న్నారాధిం
పఁగఁ బూనినాఁడ దయలేదా? తల్లి కామేశ్వరీ.

మ. అనురాగానుగతాంగనాజితుఁడనై యానందశ
బ్దార్థముల్, వనితా సౌఖ్యపరమ్ముచేసి మనముల్
వారింపఁగాలేని నా, జననం బేమిటికంచు నొక్కొ-
కయెడన్ జర్చించియున్ మాననే, రని నన్నెట్లు
భరించెదో యెఱుఁగఁగా రాదంబ కామేశ్వరీ.

మ. తఱచేనెడ్డు విరాగమందు మదిసంధానింతునన్
మాటనీ, కెఱుఁగన్ రానిదె? అట్టినాదుమది కే

చేనొండు వైకల్యముల్, బొరయఁజేయు నిమి
త్తమేర్పఱచి యేమోహమాంద్యముం గూర్చెదె,
క్ష్మరణిన్నను వరింతుఁ! దెల్పుమిది సౌఖ్యంబా
నా! కామేశ్వరి. 4

మ. చదువన్ లేదొకవిద్యకేనియు యదృచ్ఛాలాభ
మేకాని నే, నొదుగన్ లేదొకజేనికేనియును
నోహో యంటయేకాని నే, వెదకన్ లేదొక
వేశ్యకేనియును దావిందాటయేకాని యి,
య్యది యేరీతిగ నెల్లకార్యములు నాకౌఁగాక
కామేశ్వరి. 5

మ. ధనమార్జించితి నిచ్చితిన్ యశమునందన్ గంటి
భోగమ్ములన్, గనివిన్ జెందితిఁ దృత్కటాక్షమున
విద్యాంసుండనై మించితిన్, జననీ! యెందుగొఱం
త నాకు లవలేశంబైనను లేదునీ, చనవున్న
ప్పుడొకంటరిక్తుఁడగునే సంసారి కామేశ్వరి. 6

మ. జననంబందుట పెద్దయౌటయు గృహస్థత్వమ్ము
గైకొంట నం, దనులంగాంచుట పెండ్లిసేయుట
యిటుల్ నానాఁటికేదేనియున్, బనియున్నట్టులె
ఙ్ఞొఁచునొక్కొకపనిన్ బైపైవిసర్జించి శాం,
తినివేగన్ గనినిన్నుఁగొల్చుటయె ముక్తిప్రాప్తి
కామేశ్వరి. 7

మ. ధనమార్జించుటగాదు సూక్ష్మకలను విద్యల్ నేర్చు
కొన్నందుకే, మ్మనముల్ సత్క్రియలందుఁజొన్ప
వలె సామాన్యమ్ముగా ధర్మమే, తనకృత్యంబని
యెంచికోవలయు సద్ధానల్ బరిజ్ఞానముల్, గాని
నానాఁటికి నిన్నుఁజేరవలెఁ గోర్కె ప్రోడి కా
మేశ్వరీ. 8

శా. దేహాస్వాస్థ్యముకన్న వేఱొకటిము క్తి ప్రాప్తి
కిన్ సాధనం, బూహింపంబడదెందు దానికి మహా
యోగుల్ త్వదీయాంఘ్రిసే, వాహంభావము
హేతువందురది నిన్నర్థించుచున్నాఁడ సం, దే
హంబేటికి! దేహియన్నప్పుడు శక్తీ! తల్లి! కా
మేశ్వరీ. 9

శా. ఆధివ్యాధిపరీతమైన తనకాయం బర్థిఁ బోషించు
చున్, శోధింపన్వలె వేదశాస్త్రములు సంశో
ధించి యద్దానిచే, సాధింపన్వలెముక్తిమార్గము
దియున్ సాధించి మోక్షార్థికిన్, బోధింపన్వలె
జన్మమన్ననదియే హా! దేవి? కామేశ్వరీ. 10

మ. ధనమున్నన్ సతిలేక తత్సుఖము సందర్భించి
నన్ సంతతిం, గనకాభాగ్యముగల్గ వేఱొకటి
యక్కార్యంబు చేకూరనిం, కనునొక్కండదిగ
ల్గనొక్కఁడదియున్ గల్గన్ మఱొక్కండు లేఁన

నుఁగోల్పడు తృప్తియొక్కరణి లభ్యంబౌనా?
కామేశ్వరీ. 11

మ. జననాభావమనుగ్రహింపు మది నీశక్యంబుగా
దేని పై, జననంబందును నాకొసంగుమెటులో
సంగీతసాహిత్యముల్, పనిలేనీయుదరంపుఁ బో
షణకునై భాషాంతరంబుల్ జగ, జ్జననీ! దీనికి
నింతవ్యర్థపుఁ బ్రయాసంబేల! కామేశ్వరీ. 12

మ. ఎవఁడేరీతిని బెట్టిపుట్టునటులే యేర్పాటుగా
వాని వృ, త్తివిశేషమ్ములు దీనికింతమదినుద్రే
కించి తానెక్కుడా, వ్యవసాయంబొనరింపనేమి
యగుఁ! ద్వత్రాప్రణేశుఁడా! బిచ్చమె, త్తవలెఁగ
ర్మముదాఁట నెవ్వరికి సాధ్యంబౌనె! కామేశ్వరీ.

మ. ఇలువేల్పైనను దాతవైనను మఱింకేమైనను
న్నీవెనీ, బలమొక్కించుక కల్గువారలకు నైశ్వ
ర్యమ్ము హస్తస్థితా, మలకప్రాయము నిన్ను
వీడి నరులంబ్రార్థింపఁగాఁ గల్గునే, కలుముల్
ధేనువుగాకదున్న లెటుదుగ్ధమ్మిచ్చుఁ? గామేశ్వరీ.

మ. నరనాథుల్ పలుమంది మిత్రులయియున్నన్
గాని తత్సన్నిధిన్, స్థిరవాసమ్మొనరించునట్టి పని
నాచేఁగాదు నీవంటి స, త్కరుణాశాలిని
పెంపఁగాఁ బెఱిఁగి విద్యాబుద్ధులన్నేర్చి నేఁ, బరు

లన్నిత్యము గొల్చుటొప్పగునె! యంబాదేవి!
కామేశ్వరీ. 15

మ. ఋణబాధల్ వ్రణబాధలంద్రు బుధులా యీ
బాధ నాకుండదా, ఋణమొందారసి లేక త్రిశుద్ధిగ
నపర్ణం శీతలస్నాట ధా, రుణదీర్ఘావత్కటాక్ష
వీక్షణము లారోపించువేళొక్కకా, రణమింకి
ద్యున్నే లేదిదేనిజ మపర్ణా! తల్లి! కామేశ్వరీ.16

శా. నారుంబోసిన దేవుఁ డెట్టిగతినైన న్నీరుదాఁబో
యఁడే, "యేరీతిన్నన కేగుఁగాల"మనిలో నేడ్వం
గనేమౌ! జమీం, దారుల్ మాత్రము సర్వరీ
తులను మోదంబందిరే! లోటులే, దే! రారా
జున్నకైనఁ, దృష్టికలవాఁడే రాజు కామేశ్వరీ.17

మ. "తన పుత్రుల్ స్వమతేతరమ్ములగు విద్యల్ నేర్చి
పోషింతు"రం, చు మతభ్రష్టులఁ జేయు పండితు
లు నీచుల్ గారె! వీరింక ద్ర, వ్యముకై కూఁతుల
రోవెలందులుగఁ జేయర్ లేరె! యెవ్వారిదూ, ర
మతేమౌఁ, గలికాలపున్మహిమ వార్యంబౌనె?
కామేశ్వరీ. 18

శా. ఆచారమ్ములుపోయె వేదములయందాసక్తి లేదా
యెదు, ర్ధీచాతుర్యము హెచ్చె నీచులకు నాధి
క్యమ్ముదావచ్చె సం, కోచంబెందును లే"దిహమ్ము

పర"మఁ గొండాటకుంబోరువా, రేచోటఁ
గనరారు పాపమిదియేమిరా? తల్లి! కామేశ్వరీ.19
మ. మునునుద్యోగులు లేరొ? వారలుధనమ్ముంగూ
ర్పరో? పూర్వప్రవర్తనలఁ మానిరె? ప్రాని రే పలి
నపాధర్మమ్ము వారిట్టు లే,మనవచ్చుఁ బ్రకృత
ప్రపంచగతి వర్ణాచారముల్ మాతె నె, వ్వని
నెవ్వండని నిర్ణయింపఁదగు?నో వామాతః! కామే
శ్వరీ. 20
మ. సకలమ్ముంగొఱిగించుకొందురకటా!సన్యాసులా?
కారు బో, ట్లొకయింతేనియు ఫాలముందిసరదే
మో? ముండలా? కాపువి,ప్రసులోత్తంసులకిట్టి
పాటుకలిగెఁ బైవారిమాటేల? రొయింది,మకులో
కంబిటుమాతె! నీకెఱుఁగరాదో,దేవి! కామే
శ్వరీ. 21
శా. అచ్ఛాఫీసులటంచు వాహనుల నుపాధ్యాయ
త్వమంచుఁ మఱిఁ, వెచ్చఁబిచ్చుడిబచ్చుటిండు
లకడఁ వేదాంతమంచుఁ మహా, ద్విచ్చారి
త్రులు పండితుల్ మెలఁగఁగానయ్యెంగదా?
పొట్టకై, చచ్చుఁ గాలమువచ్చె గౌరవమునా
శంబయ్యెఁ గామేశ్వరీ. 22
మ. "బలిపాడాయె ను గర్జుఁదుఁ జెడిరాయె విప్రస్వా
ములర్థించు కో, ర్కెలనీఁ బూని మతెవ్వఁ

డెట్లునిలుచుఁ బృథ్విస్థలిఁ దాతగా,వల"దంద్ర
జ్ఞాలుగొంద ఱెందుఁగలలాభంబింతగు ర్తింపరి,
క్కాలికాలంబిటు కాలుచున్నయది దిక్కా! మొ
క్కా? కామేశ్వరీ. 23

శా. నానాసీచకృతుల్ పొసఁగ సుతుహాణాప్రక్రి
యాధ్యక్షుఁడో, వానింజేసినఁ "బొట్టకూటికిది
నేర్వంబడ్డ" దన్నట్టి వి, జ్ఞానంబించుకలేక వేద
మనినన్ శాస్త్రములన్న కాసదా, తానిందింపఁగఁ
జొచ్చువాఁడెఱుఁగునే? తత్త్వమ్ము! కామేశ్వరీ.

మ. గురువన్నన్ భయభక్తిసంభ్రమములే కోశమ్ము
నన్ గానరా,వరయన్ శాపాకకొన్నియేనియు
ను మర్యాదాస్థితుల్ హూణావి,ద్యరహిస్నేర్చి
డి బాలురందు భృత్యకోపాధ్యాయతాదోష వి,
స్ఫురణంబియ్యది కాకవేఱుగలదే? మూలంబు
కామేశ్వరీ. 25

మ. ధనమార్జింపదె? వేశ్య యంతకునునింద్యంబొ
నసత్యప్రవ,ర్తనయున్ సేవయు విప్రజాతులకు
మేరా "నశ్వవృత్త్యాకదా,చన" యంచున్ మను
వాఁడఁడా? "యిదియదూష్యంబిట్టికాలమ్మునం,"
దనవర్ణాశ్రమపద్ధతుల్ విడుటయు న్యాయ్యయంబె
కామేశ్వరీ. 26

మ. ఎవఁడేఁగోతినిఁ ద్రవ్వదాని మఱివాఁడేకాక
"తాఁజెడ్డ కోఁతి వనంబెల్ల నుగాల్చురీతిఁ" గల
నీతిం దాఁట శంకించు నట్టి వివేకాత్ములం జూడఁ
ద్రోయుటకుం జాలిగోరు లత్యంతగర్హావిధు
ల్బోధనసేతు రియ్యదియు సహ్యంబౌనె! కామే
శ్వరీ. 27

శా. "పూలల్ద్రవ్వనసుంకఁగావలెనె! యామ్నాయ
మ్ము లంఘింపఁ, దే,! లంఘన జన నేమగుఁ?మ
డికిని స్త్రీబట్టనిందయ్యం బె!" యం, చాలోచింతురు
పూర్వ మెవ్వరును లేరా? యింతపా రక్కటా!,
పాలంబోలుకోలమ్ము వారలకు నిపాళ్లలు? కామే
శ్వరీ. 28

మ. మనధర్మమ్ములు తప్పు లన్యమతధర్మమ్ముల్ ప్రశ
స్తమ్ము లం, చును వాపోరయిడిమూర్ఖులీయుభయ
ము శోధించిరే? పొట్టకూ, టొనరం బెట్టెడివి
ద్యకుం గలదె' యీయుక్తాపయుక్తత్వయో, జన
తానియ్యది వేదమానో! మఱి శాస్త్రంబౌనో?
కామేశ్వరీ. 29

మ. తనధర్మమ్మున కన్యధర్మము విరుద్ధంబెంత యౌనం
తగ్గె, కొని వర్తించిన వ్యావహారికులు తక్ గొట్టిం
చిరే? యింటఁ జే, సినయాచారము వారి నేమిటికి

హింసించుచుఁ ! మహాచారము, నని మాత్ర
మ్మునఁ దాను బెద్దవాఁ డయానా? తల్లి! కామే
శ్వరీ. 30

మ. పెటవారిఁ గిసరించి విత్తముగొనఁగఁ బ్రేరేపణ
ల్సేయు టక్కరుల న్నిక్కము న్యాయవాదులని
పల్కఁగ నప్పు వేశ్యాగుణ, స్ఫురణంబంతయు
వీరియందుఁ గనవచ్చుఁగ వీరలు న్వారలుఁగ,ధర
గేస్తు నైజంబియుఁ గారకులు సత్యంబింత కామే
శ్వరీ. 31

శా. ఈవే యింద్రుఁడ వీవె చంద్రుఁడ వటంచెవ్వా
నినేని న్ధనా, శావేశమ్ము మెయి న్నుతించుకవులా
హా! యెంత మూర్ఖాత్ములో, దేవి! వీరొక కొన్ని
పద్యముల నీతేజమ్ము వర్ణింపరా, దా? విత్తము
నొసంగు దార్ఢ్యమది లేదా? నీకుఁ గామేశ్వరీ 32

మ. కలవారెందఱు? రిక్తులెందఱు? అెవు డిక్కుంజాత
భూసృష్టి నా,ద్యులుబంగారము మెక్కి మృత్తి
కఁదదన్యు లెక్కుచున్నా రె! యి,క్కలుము
ల్నిక్కములో? వయస్సుసతమో? కాయంబునా
పాయమో, కలయేనిక్కలయో మతేలధనికు
ల్గర్వింత్రు కామేశ్వరీ. 33

మ. అతిథు ల్వచ్చిన గారవించుటకుఁ బ్రత్యబ్దమ్మున

స్నిమహా,వ్రతము న్నల్పుటను న్సుఖమ్ముగను గా
ర్హస్థ్యప్రచారమ్ము సం,తతము న్నిగ్గుటను న్న
రాసరి సిరిన్ దల్లి! నినుంగోర ని,చ్చితి వామా
త్రమ చాలు నెందు కధిక శ్రీమత్త! కామేశ్వరీ.

మ. తలిదండ్రుల్ పనిఁబూని బాల్యమున విద్యాబు
ద్ధుల న్నేర్పరే, తెలిసి నద్రివ్యముఁగూర్చి యిచ్చు
టయు లే దీనాను సర్వమ్ము నీ,బలమె కారణమై
రొసంగె జననీ! ప్రార్థింతు నీరీతిగాఁ,గలకాలమ్ము
ను బోవనిమ్మధికముల్ గాంక్షింపఁ గామేశ్వరీ.

శా. ఈ వేళన్ మృతియేని రేపటికి రెండే తాదృశ
మైన యీ,జీవమ్మందును గాయమందును సుత
స్త్రీబంధుగేహాదులం, దేవారేనియు నాసనేయు
టది తప్పేయొక్కచోఁ జేసినన్, భావింపన్వలె
"నెంతసత్య"మనుచుం బల్మారుఁ గామేశ్వరీ. 36

మ. తమ ప్రాయమ్మునఁ బూర్వలోకవులు చిత్తభ్రాం
తిచే స్త్రీసమా,గమముం గూర్చి రచించు నాటక
ములుం గావ్యమ్ములుం జూచి బా,ల్యము నెట్లో
వెడలించి యౌవనము రానా సౌఖ్యమందు న్మ
నిం, గిమనం బిప్పుడిసీ! యటంచును విరక్తిం జెందెఁ
గామేశ్వరీ. 37

మ. అనుమానింపక కల్పనారుచులపై నాస ల్విసా

లించు నెమ్మనముం బ్రివృత్తిగ లేక దుర్విషయము
ల్మన్నించుచు న్నాధునప, జ్ఞనసాంగత్యము వీడినట్టి
పరమజ్ఞాని న్నను న్నుద్ధవ, ర్తనకుం దార్చిన నీకృ
పారస మపారంబంబ! కామేశ్వరీ. 38

మ. మతినూహింప సతీసుతాది గతసంబంధమ్ము సర్వ
మ్ము కల్పిత మవ్వారల పోషణార్థమకదా? లె
క్కింపఁగారాని దుష్కృతులం దేహి యొనర్చు
టక్కటకటా యీబంధ మే యీజగ, ద్ధినతికిం
గావలెనే? మఱొక్కగతి నీచేఁగాదె కామే
శ్వరీ. 39

మ. ఒక కొంతేని నిజమ్ముగాని వనితాయోగంపు సౌ
ఖ్యమ్ము సృష్టికి మూలమ్మనినిర్ణయించుటఁగదా
చేటుపాటువాటిల్లెనీ,వొకటింజేయుమఱొక్క టా
యెనిది యేమో బ్రహ్మముంజూపు నంచకటా! యె
ట్టిమహాత్ములుం జెడుదు రన్యాయంబు కామేశ్వరీ.

శా. జ్ఞానంబించుక లేని కన్నియలతోఁ గైవల్యముం
బొంది బ్రహ్మానందం బిదియంచు నెంచు బుధుల
న్నా? యెంతమాహాత్ము లెంతే నింద్యమ్మని నో
టఁబల్కుచును దేని న్వీడఁగాలేరు విజ్ఞానుల్
హానిఁదలంచిన న్వీడను నాశ్చర్యంబు కామే
శ్వరీ. 41

మ. గృహశృంగారము చేసి చేసి గృహిణీశృంగార

ముం జేసి చేసి హృదంతఃప్రతిబింబితమ్ములగు
నిస్సీమంపుఁ గోర్కెల్ వృథా, బహుళత్వమ్మును
బొందం దన్మయత సంభావింప లేఁ డన్య మీ,
యిహామే శాశ్వతమంచు నెంచుసుజనుండిం
తేనిఁ గామేశ్వరీ. 42

మ. ఎవరేమన్న మతేమి కాని మదిలో నేనిట్లు లూ
హింతు నీ,యవనిన్ స్త్రీయన వేఱు కాదది యొమా
యాపుంజ మద్దాని కేరు వశుల్ గారె! యథా
ర్థము సత్రిమముగా రూపించి పద్మచ్ఛదాం, బువిధి
న్వర్తిలు నేర్పుగన్గొనవలె న్మోక్షార్థి కామేశ్వరీ.

శా. ఎన్నో సంస్కృతు లెందఱో తరుణు లెన్నో శయ్య
లెన్నో గృహా, లెన్నో దేశము లెన్ని యావసతు
లై యీమాయ కాయమ్ము తాఁ, గన్నుల్గానదు
ముం దెఱుంగ దరయంగా లేదు కాలత్రయం,బు
న్నీదౌదయ గల్గు నంతకుఁ గదా? మోహమ్ము
కామేశ్వరీ. 44

శా. ఏయే కార్యములందుఁ దన్మయుఁడనై యేనుం
టినో మున్ను నా, కాయాకార్యములెల్ల నిప్ప
టికి హేయప్రక్రియం దోఁచు నీ,మాయన్
దాఁటుటకు న్త్రిమూర్తులకు సామర్థ్యమ్ము లేద
న్నచో, జాయాపుత్రహితార్థులౌ నొరులకు
న్శక్యంబె? కామేశ్వరీ. 45

మ. ఒకమాట న్వచియింతు మత్సుకృతమే మోఁగా
నినేనెట్టి దు,ష్టకృతి న్మగ్నత చెంది యుండినను
రూషంబై నజ్ఞానమ్ము త,క్కక భక్తి న్భవదీయపా
దయుగళిం గల్పించె నీభక్తి ము,న్నకపో నేర్పునె
ముక్తినాకిఁక దె! యొన్నండేనిఁ గామేశ్వరీ. 46

మ. వ్యసనమ్ము ల్పదివేలుగల్గినను గామాసక్తిఁ జేలా
చ్చుత,ద్రసంసక్తులు దేహగేహములకే రాగిల్ల
రన్నప్పు డొం,డు సౌరన్నేర్పునె ? వారిచిత్త
ముల నేనున్వారిలో నెల్లన,గ్రపరత్వమ్మువహించి
